తాళ్ళపాక పద సాహిత్యము - సంపుటము - 26

శృంగార సంకీర్తనలు




అన్నమాచార్య ప్రాజెక్టు

తిరుమల తిరుపతి దేవస్థానములు

తాళ్లపాక పదసాహిత్యం - సంపుటం - 26

శృంగార సంకీర్తనలు

(తాళ్లపాక అన్నమాచార్య విరచితములు)



ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

1998

తాళ్లపాక పదసాహిత్యం - సంపుటం - 26

శృంగార సంకీర్తనలు


(తాళ్లపాక అన్నమాచార్య విరచితములు)

పరిష్కరణ

కీ. శే. గౌరిపెద్ది రామసుబ్బశర్మ

మరియు

కామిశెట్టి శ్రీనివాసులు



ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు


1998

TTD Re g ous Ser es - 558

ప్రధమ ముద్రణ : 1992
ద్వితీయ ముద్రణ . 1998

ప్రతులు . 2,000

వెల : రు 32-00



ప్రచురణ
శ్రీ M.K R వినాయక్, .A S
కార్యనిర్వాహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

ముద్రణ ·
త్రివేణి ఆఫ్‌సెట్ ప్రింటర్స్
14/264 ఈడేపల్లి
మచిలీపట్నం - 1
ఆంధ్రప్రదేశ్

విన్నపము

ఇందరికి అభయంబు లిచ్చు చేయి
కందువగు మంచిబంగారు చేయి ॥

కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరుని వైభవాన్ని మాహాత్మ్యాన్ని, తత్త్వాన్ని 32,000 అధ్యాత్మ, శృంగార సంకీర్తనలుగా రచించినవాడు తాళ్లపాక అన్నమాచార్యులు. ఇందులో మనకు సుమారు 13,000 సంకీర్తనలు మాత్రమే లభించాయి. వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు మనుమడు తాళ్లపాక చినతిరుమలాచార్యులు పదకవులే ! తాళ్లపాక కవులు క్రీ శ 15-16 శతాబ్దాలకు చెందినవారు. వీరి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లా రాజంపేట తాలూకా తాళ్లపాకగ్రామం.

క్రీ శ 15వ శతాబ్దంలో వైష్ణవమత ప్రచారం కోసం తిరుమలను కేంద్రంగా చేసుకొని శ్రీ వేంకటేశ్వరాంకితంగా వేలకొలది సంకీర్తనలను ఇతర సాహిత్య ప్రక్రియలను రచించినవారు తాళ్లపాకకవులు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి సేవలో తరించిన ధన్యమూర్తులు.

తాళ్లపాక పదకవిత్రయంగా కీర్తిగడించిన తాళ్లపాక అన్నమాచార్యుల, తాళ్లపాక పెదతిరుమ ుయ్య తాళ్లపాక చినతిరుమలయ్యల సంకీర్తనల రాగిరేకులు తిరుమలలో శ్రీవారి ఆలయంలో 'తాళ్లపాక అర'లో లభించాయి.

తాళ్లపాక కవుల సంకీర్తనల భాండాగారం గూర్చిన మొదటి శాసనం క్రీ।శ 1530 సంవత్సరంలో కనిపిస్తుంది. తదుపరి క్రీ శ 1545, 1547, 1554, 1558 సంవత్సరాల నాటి శాసనాల్లోను సంకీర్తనభాండాగారం గూర్చిన ప్రస్తావన కనిపిస్తుంది. ఇవి తిరుమల తిరుపతి దేవస్థానాల శాసనాలు.

తిరుమల తిరుపతి దేవస్థానములవారు క్రీ శ 1922 సంవత్సరం నుండి తాళ్లపాక కవుల సంకీర్తనల ముద్రణకు పూనుకొన్నారు. క్రీ శ 1922 సంవత్సరం నుండి క్రీ శ 1992 సంవత్సరం వరకు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాల ముద్రణలో వివిధ దశలు కనిపిస్తాయి.

1922 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానాలవారు రాగిరేకుల్లోని తాళ్లపాక కవుల సంకీర్తనలను వ్రాతప్రతుల్లో వ్రాయించటానికి పూనుకొన్నారు.

1935-38 సంవత్సరాల్లో తాళ్లపాక లఘుకృతులు, తాళ్లపాక కవుల సంకీర్తనలు సంపుటాలుకొన్ని వెలువడ్డాయి

1947-65 సంవత్సరాల్లో తాళ్లపాక కవుల అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు కొన్ని సంపుటాలు ముద్రించబడ్డాయి.

1947-1965 సంవత్సరాల మధ్యకాలంలో నిరాఘాటంగా కొనసాగిన తాళ్లపాక పదకవుల సంకీర్తనల ముద్రణ తరువాత ఒక దశాబ్దంపాటు కొనసాగలేదు.

1975-1986 సంవత్సరాల మధ్యకాలంలో తాళ్లపాక పదకవుల సంకీర్తనలు కొన్ని సంపుటాలు వరకు, మరియు అధ్యాత్మ సంకీర్తనలు కొన్ని సంపుటాలు పునర్ముద్రింపబడ్డాయి

తదుపరి 1992 సంవత్సరంలో ఒక సంపుటం ముద్రింపబడినది.

ఇంతేకాక తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర, తాళ్లపాక కవుల ఇతర సాహిత్య ప్రక్రియలను ఈ దశల్లోనే తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించింది

ఈ వివిధ దశల్లో తాళ్లపాక పదకవుల సంకీర్తనలను రాగిరేకులనుండి పరిష్కరించిన మహాపండితులు కీ శే సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి పండిత విజయరాఘవాచార్య వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, పి.టి జగన్నాధరావు గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శ్రీయుతులు ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారలు.

తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించినప్పటినుండి తాళ్లపాక అన్నమాచార్య సంకీర్తనలకు దేశవ్యాప్తంగా విశేషవ్యాప్తి ఎర్పడింది తాళ్లపాక అన్నమాచార్యుల ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు సాహితీవేత్తలకు సంగీత విద్వాంసులకు వరకవిత్వ వాణీవీణా నినాదాలైనాయి. ఈ సంకీర్తనలు భక్తులకు మోక్ష మార్గాన్ని తెలిపే విశిష్టరచనలు పరిశోధకులకు సాహిత్యచరిత్రకారులకు కొంగుబంగారమై విలసిల్లుతున్నాయి తాళ్లపాక కవుల సంకీర్తనలకు సంగీత సాహిత్య భక్తలోకంలో నేడువున్న ఆదరణ ఎనలేనిది.

ఈ ఆవశ్యకతను గుర్తించి వివిధ దశల్లో పరిష్కరింపబడి, ముద్రించబడిన తాళ్లపాకకవుల సంకీర్తనలను ఒక్కసారిగా సమగ్రరీతిలో ముద్రించడానికి తిరుమల తిరుపతి దేవస్థానాల యాజమాన్యం సంకల్పించింది

ప్రధమత: తాళ్లపాక కవుల సంకీర్తనలను సమగ్రంగా 29 సంపుటాలుగా లోకానికి అందిస్తున్నాం

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళిక రూపొందించుటలో సహకరించిన శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త) విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందం గారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచార్య కె సర్వోత్తమరావుగారికి (డీన్ హ్యూమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి) డా ఆచార్య ఎం శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరెక్టర్ శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాసంస్థ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యపరంగా నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా ముదివేడు ప్రభాకరరావు M A Ph D గారికి (పరిశోధకులు శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతి) హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు అర్పిస్తున్నాము

దీని తర్వాత తాళ్లపాక కవుల లఘుకృతులు ఇతర కావ్యాలు వెలువరించడానికి ప్రణాళిక సిద్ధంచేస్తున్నాం

ప్రస్తుతం వెలువడుచున్న తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపా కటాక్షంచే భక్తజనామోదం పొందగలవని విశ్వసిస్తున్నాం

M.K.R. వినాయక్

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు

నివేదిక

క్రీ శ 15వ శతాబ్దంలో భక్తి ప్రపత్తి దేహాత్మైశ విచారాదులను తెలిపే అధ్యాత్మసంకీర్తనలు జీవాత్మ పరమాత్మల ఐక్యాన్నిచాటే అమలిన దివ్య శృంగార సంకీర్తనలు రచించినవారు తాళ్లపాక కవులు సకల దేవతా స్వరూపమైన శ్రీ వేంకటేశ్వరస్వామి తత్త్వాన్ని ఎన్నోవేల సంకీర్తనలద్వారా లోకవిదితంచేసి ఆత్మకల్యాణంతోపాటు లోక కల్యాణం సాధించిన వారు తాళ్లపాక అన్నమాచార్యులు వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు మనుమడు తాళ్లపాక చినతిరుమలాచార్యులు శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వంగా భావించి ఉభయ విభూతినాయకుడైన ఆ స్వామి కల్యాణగుణాలను ఎన్నోవేల సంకీర్తనల్లో కీర్తించారు శరణాగతి తత్త్వాన్ని ప్రబోధించారు

క్రీ శ 15వ శతాబ్దంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి నందకాంశ సంభూతుడుగా తాళ్లపాక అన్నమాచార్యులు జన్మించాడు తన పదహారవయేట శ్రీ వేంకటేశ్వరుని సాక్షాత్కారం పొంది స్వామి ఆదేశంతో సంకీర్తనరచనకు శ్రీకారం చుట్టి ఆనాటినుండి జీవితాంతంవరకు దినమునకు ఒక్క సంకీర్తనకు తక్కువ కాకుండా సంకీర్తన రచన సాగించాడు పల్లవి చరణాలతో కూడిన సంకీర్తన రచనకితడు మార్గదర్శకుడై 'పదకవితాపితామహుడ'ని కీర్తి గడించాడు అన్నమయ్య పదాలలో సంగీతం సాహిత్యం భగవద్భక్తి త్రివేణీ సంగమంలా మేళవించాయి

శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వమూర్తిగానే కాకుండా వివిధ ఆగమ సంప్రదాయాల్లో వినుతుడైన వైభవమూర్తిగా కూడా అన్నమయ్య కీర్తించాడు ఆంధ్రవాగ్గేయకారుల్లో అనేక వైష్ణవ క్షేత్రాలను సందర్శించి ఆయాక్షేత్ర మూర్తులపై వివిధ సంకీర్తనలను రచించిన ఘనత తాళ్లపాక అన్నమాచార్యులదే

అన్నమయ్య భగవత్తత్త్వాన్ని అనేక జానపద గేయరీతుల్లో రచించి సామాన్యులకు అందించే ప్రయత్నంచేశాడు అన్నమయ్య గ్రాంధిక శిష్టవ్యావహారిక వ్యావహారిక భాషాశైలులలో సంస్కృతాంధ్ర సంకీర్తనల్ని రచించాడు జానపదుల జీవద్భాషను సర్వతంత్ర స్వతంత్రంగా వాడి సంకీర్తనల రచనాశైలిలో తర్వాతి వాగ్గేయకారులకి మార్గదర్శకుడైనాడు

అన్నమయ్య పదాలు శ్రీ వేంకటేశ్వరముద్రాంకితాలు వీరి బాటను అనుసరించిన వారు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు తాళ్లపాక చినతిరుమలాచార్యులు

ఇహపరశ్రేయోదాయకమైన తాళ్లపాక అన్నమాచార్యులు ఇతర తాళ్లపాకకవుల సంకీర్తనలను భక్తజనానికి అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో సంకల్పించి అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించింది అప్పటినుండి అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే గానంచేయబడిన తాళ్లపాక అన్నమాచార్యుల ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాక ఆంధ్రేతర రాష్ట్రాలలో కూడా బహుళ ప్రచారం ప్రాచుర్యం పొందాయి

అన్నమాచార్య ప్రాజెక్ట్ తాళ్లపాక అన్నమాచార్య ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనల ప్రచారం-పరిశోధన -రికార్డింగ్ శాఖల సమన్వయంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే వేలకొలదిగా సంగీత సభలు పరిశోధకులచే సాహితీసమావేశాలు నిర్వహించింది మరియు తాళ్లపాక కవుల సంకీర్తనలను ఆడియో క్యాసెట్లుగా విడుదలచేసి బహుజనామోదం పొందింది

తిరుమల తిరుపతి దేవస్థానంచే 1949 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం అన్నమాచార్య వర్ధంతి ఉత్సవాలు 1978 సంవత్సరం నుండి అన్నమాచార్య జయంతి ఉత్సవాలు జయప్రదంగా నేటికీ నిర్వహింప బడుచున్నవి మరియు అన్నమాచార్య సంకీర్తనోత్సవాలు కుగ్రామ స్థాయినుండి మహానగరాలస్థాయివరకు జరుగుచున్నాయి అన్నమాచార్య ప్రాజెక్ట్ వివిధ విశ్వవిద్యాలయాల

సమన్వయంతో తాళ్లపాక కవుల సాహితీ సదస్సులు నిర్వహిస్తున్నది తిరుమల తిరుపతి దేవస్థానం 1978సం॥ నుండి తాళ్లపాక అన్నమాచార్యుల ఇతర తాళ్లపాక కవుల సాహిత్యంపై వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధన చేసేవారికి ఉపకారవేతనం ఇచ్చి ప్రోత్సహిస్తున్నది ఈ ప్రణాళిక క్రింద ఇప్పటివరకు దాదాపు 50 సిద్ధాంతవ్యాసాలు సమర్పింపబడ్డాయి

తాళ్లపాక అన్నమాచార్యుల ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలపట్ల నానాటికీ పెరుగుచున్న ప్రజాదరణ మరియు 1935వ సంవత్సరం నుండి వివిధ దశల్లో ముద్రింపబడిన తాళ్లపాక అన్నమయ్య తాళ్లపాక పెదతిరుమలయ్య తాళ్లపాక చినతిరుమలయ్య సంకీర్తనల సంపుటాలు ఏనాడో చెల్లిపోయిన కారణంగా నేడు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు సమగ్రంగా పునర్ముద్రించవలసిన ఆవశ్యకత ఏర్పడింది

పూర్వముద్రణ సంపుటాల్లోని పూర్వపరిష్కర్తల పీఠికలు యథాతథంగా ముద్రింపబడుచున్నాయి పరిష్కర్తచే పీఠికలో సూచింపబడిన సంపుటాల సంఖ్యలు పూర్వముద్రణకు సంబంధించినవి తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు మొదటిసారిగా సమగ్రంగా పునర్ముద్రితమవుతున్నందువల్ల ముద్రణ పాఠకుల సౌకర్యార్థం క్రమపద్ధతిలో వుండాలనే వుద్దేశ్యంతో పూర్వముద్రణ సంపుటాల సంఖ్యలు మార్చబడినవి సంపుటాల సంఖ్యల మార్పులు ప్రత్యేకంగా పట్టికలో చూపబడింది

తిరుమల తిరుపతి దేవస్థానానికి రాగిరేకుల్లో లభించిన తాళ్లపాక కవుల సంకీర్తనలు మొత్తం నేడు ముద్రించబడుచున్నందువల్ల సమగ్రమనే పదం సూచికంగా వాడబడింది

భక్తిభావ విలసితాలైన తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలను సమగ్రంగా ముద్రించుటకు ఆమోదించిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తృత్వమండలి అధ్యక్షులు శ్రీకలిదిండి రామచంద్రరాజుగారికి మరియు ధర్మకర్తృత్వమండలి సభ్యులకు మా హార్దిక కృతజ్ఞతాంజలి

ఈ సంపుటాల ముద్రణకు అధికారికమైన ఆమోదాన్ని తెలిపిన తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం కె ఆర్ వినాయక్ A S గారికి కృతజ్ఞతాంజలి

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళికరూపొందించుటలో సహకరించిన శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు గారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త) విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందంగారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచార్య కె సర్వోత్తమరావుగారికి (డీన్ హ్యూమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి) ఆచార్య ఎం శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరక్టర్ శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాసంస్థ శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యపరంగా నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా॥ ముదివేడు ప్రభాకరరావు M A Ph D గారికి (పరిశోధకులు శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం తిరుపతి) మా హార్దిక కృతజ్ఞతాంజలులు

ఈ సంపుటాల ముద్రణలో సాంకేతికపరమైన సహకారాన్ని అందించిన తిరుమల తిరుపతి దేవస్థానముల ముద్రణాధికారి శ్రీ ఎం లక్ష్మణరావుగారికి వారి సిబ్బందికి తి తి దే పౌరసంబంధ శాఖాధికారి శ్రీ పి సుభాష్‌గౌడ్ గారికి కృతజ్ఞతాంజలులు

డా॥ మేడసాని మోహన్ M A , Ph D

తేది 10-2-98

డైరక్టర్

అన్నమాచార్య ప్రాజెక్ట్

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

తాళ్లపాక పదకవుల సంకీర్తనల సంపుటాలు

సంఖ్యా వివరణ పట్టిక - 1998

సంపుటాలు	మునుపటి సంఖ్య	ఇప్పటి సంఖ్య	సంకీర్తనాచార్యుని పేరు
అధ్యాత్మ సంకీర్తనలు	1	1	తాళ్లపాక అన్నమాచార్యులు
అధ్యాత్మ సంకీర్తనలు	2	2	తాళ్లపాక అన్నమాచార్యులు
అధ్యాత్మ సంకీర్తనలు	3	3	తాళ్లపాక అన్నమాచార్యులు
అధ్యాత్మ సంకీర్తనలు	10+11(1 2భాగాలు)	4	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	12	5	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	4	6	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	13	7	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	14	8	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	15	9	తాళ్లపాక అన్నమాచార్యులు
అధ్యాత్మ శృంగార సంకీర్తనలు	16	10	తాళ్లపాక చినతిరుమలాచార్యులు
శృంగార సంకీర్తనలు	17	11	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	18	12	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	19	13	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	20	14	తాళ్లపాక అన్నమాచార్యులు
అధ్యాత్మ సంకీర్తనలు	21	15	తాళ్లపాక పెదతిరుమలాచార్యులు
శృంగార సంకీర్తనలు	22	16	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	23	17	తాళ్లపాక పెదతిరుమలాచార్యులు
శృంగార సంకీర్తనలు	24	18	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	25	19	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	26	20	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	27	21	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	28	22	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	29	23	తాళ్లపాక అన్నమాచార్యులు

శృంగార సంకీర్తనలు	30	24	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	31	25	తాళ్లపాక అన్నమాచార్యులు
శృంగార సంకీర్తనలు	32	26	తాళ్లపాక అన్నమాచార్యులు
*శృంగార సంకీర్తనలు	33	27	తాళ్లపాక అన్నమాచార్యులు
*శృంగార సంకీర్తనలు	34	28	తాళ్లపాక అన్నమాచార్యులు
*శృంగార సంకీర్తనలు	35	29	తాళ్లపాక అన్నమాచార్యులు

* తాళ్లపాక పదసాహిత్యం మొదటిసారిగా సమగ్రంగా పునర్ముద్రణచేయబడుచున్నది. ఈ సందర్భంగా సంకీర్తనల సంపుటాల సంఖ్యలు క్రమపద్ధతిలో ఉండాలనే వుద్దేశ్యంతో మార్పులు చేయబడి, పై పట్టికలో చూపబడినవి పై పట్టికలోని మునుపటి సంఖ్య వరుసలో సూచింపబడిన 33, 34, 35 సంపుటాలు ఇంతవరకు ముద్రింపబడలేదు. ఇప్పుడు ప్రథమంగా ప్రచురింపబడుతున్నాయి. అయినప్పటికి ప్రస్తుతం 1998 సం లో క్రొత్తగా 1వ సంపుటం నుండి ఇవ్వబడిన క్రమ సంఖ్యలు ఈ ప్రథమ ముద్రణ సంపుటాలకు చేర్చబడినవి. వివిధ దశలలో 5, 6 7 8, 9 సంపుటాలు ప్రస్తుతం 1 2, 3 సంపుటాలుగా గ్రహింప వినతి. వివరములకు ఆయా సంపుటాల పీఠికలు చదువగలరు ఈ మార్పును సహృదయ పాఠకులు గమనించగలరు.

పీఠిక

"కోనేటి దేవుఁడవైతే గుడిలోనే వుందుగాక
చేరి మొక్కివట్టేవారిఁ జెలఁగు వట్టేవా"

(శృం.సం. 32 సంకీ.6)

'నా పాదాల చెంతచేరిన వారిని బ్రోచే భారం 'నాది' అనే ప్రత్యక్ష పరమేశ్వరుడు వేంకటాచలపతి. జీవనాయికల చెరుగువట్టి అంకాన, అక్కున చేర్చుకొనే పరమనాయకుడు శ్రీనివాసుడు. మధుర భావనతో పరతత్త్వాన్ని అందుకోవడానికి మార్గాన్ని ఈ శృంగార పదాలలో చూపుతున్నాడు మహాభక్తుడు అన్నమాచార్యుడు. "అధిభౌతికానుభవములలో అన్నమాచార్యులు ఎక్కువగ భావించింది శృంగారము. దాన్ని కూడ ఆధ్యాత్మికపు మట్టాని కెక్కించిన మహాపురుషుడాయన" [1]

•

తిరుమల తిరుపతి దేవస్థానముల శ్రీకార్యనిర్వహణాధికారి ఎం.వి. యస్. ప్రసాద్‌గారి ఆశయానుసారం, శృంగార సంకీర్తనల సంపుటాలు కీ.శే. గౌరిపెద్దిరామసుబ్బశర్మగారు పరిష్కరించి అసంపూర్ణంగ వదలినవి 'తద్రచనయకా' పూర్తిచేసే భాగ్యం నాకు కలగడం శ్రీనివాసానుగ్రహం. ఆ సంపుటాలలో శృంగార సంకీర్తనల సంపుటం 32 పూజ్యులు గౌరిపెద్దివారు రేకుల నుండి ఎత్తి వ్రాసినది [11-4-79 ఉ. 8-30 గం. నుండి 15-9-1979 శనివారం సా. 4-30 గం.]. పాటలు, అనుబంధాలతో 374 పుటలు. రేకులు 1601-1700 వరకు. మొత్తం పాటలు 599.

---

[1] రా.అ.కృ.శర్మ. చూ. అన్న. సంకీర్తనలు. సం.II. పు. xx కూర్పు. కా.శ్రీ. తి. తి.దే. 1982.

బ్రహ్మశ్రీ గౌరిపెద్ది వారు రేకులలోని పాటల వ్రాతప్రతిని సిద్ధం చేసినారు. శబ్దార్థాలకు సంబంధించిన చర్చ ఆయా పాటల క్రింద సూచించినారు. నా సూచనలను కా.శ్రీ. అనే పుటాక్షరాలతో సూచించినాను. నాకు సందేహం కలిగిన తావుల మూలంతో పోల్చి చూసి వ్రాయసగాని తప్పులను క్రీగీతలో సూచించినాను. ఈ గ్రంథంలో పీఠికతోబాటు, అనుబంధంలో, సూక్ష్మంగ సంకీర్తనల్లోని విశేషాంశాలను చర్చించినాను.

తెలుగులో పదకవితకు అన్నమాచార్యుడు ఆద్యుడు. 1408లో జన్మించిన ఈ మహాపురుషునికి 1424లో వేంకటేశ్వర స్వామి సాక్షాత్కారమైంది; 1503లో తిరువేంగళనాథునిలో ఐక్యమైనాడు.[1] ముప్పదిరెండు వేల సంకీర్తనలు రచించినాడని ప్రస్తుతింపబడిన అన్నమయ్య పాడిన పాటలను రాగిరేకులమీద వ్రాయించిన ఖ్యాతి అతని వంశపురుషులైన పెదతిరుమలయ్య చినతిరుమలయ్యాదులదే.[2] ఈ తాళ్లపాకకవుల సంకీర్తనల రాగిరేకులను తిరుమల దేవాలయంలో సంకీర్తనభండారంలో భద్రపరచినట్లు సాక్ష్యాలున్నవి. తాళ్లపాక కవుల రచనల రాగిరేకులు చాలవరకు కాలగర్భంలో కలసిపోయినవి. రాగం విలువ తెలియని జాతి రాగికోసం వానిని కరిగించుకొన్నది. వేంకటేశ్వరానుగ్రహం వల్ల మనం దక్కించుకొన్నవి కొన్నే.[3]

---

[1] ఈ వివరాలు. అన్నమయ్య సంకీర్తనల తొలిరాగిరేకు అవతారికలో ఉన్నవి.

[2] "పరమతం (మం) త్రములు ముప్పదిరెండు వేలు" సంకీర్తనములు. చూ. అన్న. చరి: 45 తి.తి.దే. 1978.

"హేవళంబి సంవత్సర మార్గశిర శు.౫ బుధవారము తాళపాక చినతిరుమలాచార్యులు ఆనతిచ్చిన అష్టభాషాదండకం తామ్రశాసనస్థవగాను వ్రాయించితిమి" ఒకానొక రాగిరేకు మీద ఉన్న ఈ వ్రాతవల్ల సంకీర్తనల రాగిరేకుల వివరాలు తెలుస్తున్నవి. The Minor works Vol. I. పు. 156 తి.తి.దే 1935.

[3] ఈ రేకుల వివరాలు చూ.శృం.సం. 22. పు. 14 గా.రా. తి.తి.దే.

		రేకులు
అన్నమయ్య	..	2289
పెదతిరుమలయ్య	..	205
చినతిరుమలయ్య	..	37

తిరుమల సంకీర్తన భండారంలో, అహోబలంలో, శ్రీరంగంలో దేవస్థానం యాజమాన్యం సేకరించినవి. ఈ రాగిరేకుల్లో రచనలన్నీ (ఒక్క శృంగార సంకీర్తనలు అన్నమయ్యవి 400 తప్ప) దాదాపు ముద్రణకెక్కినవే. వీనిని సేకరించి పరిష్కరించి ప్రకటించడంలో సహకరించిన పెద్దలు సర్వశ్రీ సాధుసుబ్రహ్మణ్యశాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, పండిత విజయరాఘవాచార్య, ఉదయగిరి శ్రీనివాసాచార్య, పి.టి. జగన్నాథరావు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ తదితరులు. తాళ్లపాక కవుల రచనలన్నీ సేకరించి ప్రకటించాలనే తాపత్రయంతో తిరిగే నాకు వేంకటేశ ముద్రతోటి సంకీర్తనలు కొన్ని తంజావూరు సగస్వతీమహలు తాళపత్రకాంతారంలో కనిపించినాయి.[4] అన్నమయ్య తన సంకీర్తనలను పరమ మంత్రాలుగనే భావించినాడు. వేంకటేశ మంత్రాలవంటి తన సంకీర్తనల్లో 'ముద్రగ' వేంకటేశ శబ్దాన్నే ఆ మహాభక్తుడు స్వీకరించినాడు. తాను వచించిన సంకీర్తనలను వేంకటేశ్వరుని చరణాలకే అంకితం చేసినాడు.

దాచుకో నీ పాదాలకు తగ నే చేసిన పూజలివి
పూచి నీ కీరితి రూప పుష్పము లివి యయ్యా

1975.

[4] వెంకటేశ పదాలు T.M.S.S.M. 465, B. 11658, D. 467 తైలింగపదరాగతాళ సహితం B. 11640 సంగీతం పదాలు. 1974లో నేను సేకరించినవి.

ఒక్క సంకీర్తనే చాలు వొద్దికై మమ్ము రక్షించఁగ
తక్కినవి [5]భండారాన దాఁచి వుండనీ
వెక్కసమగు నీ నామము వెలసులభము ఫలమధికము
దిక్కై నన్నేలితివింక నవి తీరని సాధనమయ్యా.
నా నాలికపై నుండి నానా సంకీర్తనలు
పూని నాచే నిన్నుఁబొగడించితివి
వేనామాల వెన్నుఁడా వినుతించనెంతవాఁడ
కానిమ్మని నాకీ పుణ్యము గట్టితి వింతేయయ్యా.
ఈ మాట గర్వము గాదు నీ మహిమే కొనియాడితిఁగాని
చేముంచి నా స్వాతంత్ర్యము చెప్పినవాఁడఁగాను
నేమానఁబాడేవాఁడను నేరము లెంచకుమీ
శ్రీమాధవ నేనీదాసుఁడ శ్రీవేంకటేశుఁడవయ్యా.

(అధ్యా. సం. 2 (క్రొత్త) - 338.)

"అన్నమయ్య తన జీవిత మందలి తపస్సుకు మూల ద్రవ్యంగ పదకవితను పరిగ్రహించినాడు. సంస్కారసిద్ధమై సహజమైన కవితాశిల్పం, ఎప్పుడూ పదను చెడని భావనాశక్తి కలవాడు. స్వతః ఉద్రిక్తమై భావవేగాలను అణచుకోలేని ప్రకృతి. ధాన్ని సర్వాత్మనా శ్రీవేంకటే శ్వరునికర్పణం చేసినవాడు[5]

---

[5] శ్రీ తిరుమల ఆలయంలో సంకీర్తన భండారము ప్రసక్తి No. 6 of vol. 4. క్రీ.శ. 1530 వివరణకు చూడు. "తాళ్లపాక కవుల కృతులు -- వివిధ సాహితీ ప్రక్రియలు" వే.ఆనం. పు. 84

[5] రా.అ.కృ.శర్మ. అన్నమాచార్యుల సంకీర్తనలు-II. కూర్పు. శా.శ్రీ. పు. xviii తి.తి.దే. 1978.

తాళ్లపాకవారి పదాలు ఎక్కడెక్కడో ఎన్నో రూపాలను, రూపాంతరాలను పొందినట్లు తెలుస్తున్నది. కర్త పేరు తెలియక భిన్న విభిన్న పదకర్తల రచనా సంకలనాలలో చోటు చేసుకొన్నవి. నా దృష్టి కందిన కొన్ని వేంకటేశ్వర ముద్రాంకిత పదాలను ఉద్ధరించే ప్రయత్నం చేస్తున్నాను. మా గురువుగారు శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మగారు[6] "ఆ పాటలు నశించిపోకుండుటకై ఇందుద్ధరించుచున్నాను." అంటూ కొన్నిటిని ప్రకటించి నాకు మార్గోపదేశం చేసినారు. [7] నేను సేకరించిన పాటలని కొన్నింటిని గురువుగారికి వినిపించి వారి ఆమోదముద్రను పొందినవి ఇందు పొందుపరుస్తున్నాను.

1. [8] అదె వచ్చె చెలియ మొయూరంబుతో ప్రియుని
సదనంబు వెడలి తన సఖుల గానకుండా

నుదుటి కస్తురి చెమట పదనై జార చీర
నదిమి వీడిన తురుము కుదురు పరచి
వొదిగొదిగి తనకెవ్వరెదురౌదురో యంటా
పెదవిగంటి మడపు తుద మాటుకొంటా

నునుగుబ్బకవ గోటికొనజీర మరుగుబడ
పెనుకేంపు బంణ సరు లనువుబరచి
తనకింద (దళుకుకన్నుల నిదుర సొలయుగా
వనజము మార్కొని వూర్పుబడి నణచుకొంటా

---

[6] రా.అ.కృ.శర్మ. అన్నమాచార్యుల సంకీర్తనలు-II. కూర్పు. కా.శ్రీ.పు. viii తి.తి.దే. 1978.
[7] శృం.సం. xix సంపుటం. పు 6-8. రా.అ.కృ.శర్మ. తి.తి. దే. 1965.
[8] B. 11640. Copy 1427 a. సంగీతం-పదాలు. పు. 117

అల తత్తరబడుచు అవ్వల నివ్వల గట్టు
ఛలువశాలకలువలు సడలగా
అల శ్రీవెంకటరాయుని కూడిన సరసపు
కలయిక మది తలచుకొంటా

పరిష్కృత పాఠాలతో: తాళపత్రంలో రాగం పేరులేదు.

తాళం: ఖండచాపు

పల్లవి

అదె వచ్చె చెలియ యొయ్యారమ్ముతో ప్రియుని
సదనంబు వెడలి తన సఖులు గనకుండా

చరణాలు

నుదుటి కస్తురి చెమట పదనై జారుచీర
నదిమి వీడిన తురుము కుదురుపరచి
వొదిగొదిగి తనకెవ్వరెదురౌదురో యంటా
పెదవిగంటి మదుపు తుద మాటుకొంటా

నునుగుబ్బకవ గోటికొన జీర మరుగుబడ
పెనుకెంపు బన్నసరు లనువుబరచి
తనకింద ఁదలుకు కన్నుల నిదుర సొలయుగా
వనజము మూర్కొని వూర్పుబడి నణచుకొంటా

అల తత్తరబడుచు అవ్వల నివ్వల గట్టు
చలువశాలకలువలు సడలగా
అల శ్రీవెంకటరాయుని కూడిన సరసపు
కలయిక మది తలచుకొంటా

ఈ క్రింది పాటల్లో మూలపాఠాలను క్రీగీతలో సూచించాను:

2. సౌరాష్ట్రం - అటతాళం

[8]ఇన్నియు కొత్తలు తోఁచె యింతలో చెలి నీకు
విన్నని నిగ్గు జూచి వెరపేఁటి కాయనే

పెట్టిన కస్తురిబొట్టు పెదవిపై కేల జారె
కట్టిన చెంగావి కెంపు కన్నుల కేల యెక్కె
పుట్టిన [9]లెఁజెమటలు పులకలేమిటికి గప్పె
పట్టిన తామెరమొగ్గ పదనేఁటి కాయనే

నిండిన సైరణలకు నిజమేల లేదాయ
పండిన కోరికలకు ప్రాణమేల వచ్చె
కొండలలో నెలకొన్న కోనేటి రాయఁడు గూడె
మెండలేని నీసీడ నీకితవేఁటి కాయనే

3. కేదారగౌళ - ఝంపెతాళం

పల్లవి

నీకే తగునయ్య మా నెలఁత
గోకులాంబుధి రాజ గోవిందరాజ

గొప్ప కన్నులదిరా కొాదమచన్నులదిరా
చెప్పఁజూపరాని మంచి చెలువరా
కప్పురంపు నగమురా కస్తూరిమృగమురా
కొప్పు నీటులరాజ గోవిందరాజ

---

[8] ఈ పాట తాళపత్రంలో తొలుత చరణం తర్వాత పల్లవి సంకీర్ణమై ఉంది.
తాళపత్రంలో పాఠాలు: లేఁజెమటలు

బెళుకు నెమ్మేనురా పిడికెఁడె కౌనురా
నిలువెల్ల అపరంజి నిగ్గురా
యెలమించు దొరకెరా యెంత గరగరికరా
కులుకు గుబ్బలరాజ గోవిందరాజ
క్రమమంత యెరుఁగురా కలికి క్రొమ్మెరుఁగురా
రమణి మంత్రముకాదు రామరా
రమణీయ వాణిరా రతుల సురతాళిరా
కొమరుసేఁతల రాజ గోవిందరాజ.

4. శంకరాభరణం - అటతాళం

పల్లవి

దిష్టిదాఁకీ మా యయ్యకు తెరవేయారే
దిష్టించి యెవ్వరినైన తేరి చూడనీకురే

చరణాలు

చప్పుడు సేయకకి[8] యవసరమాని చెప్పరే
అప్పుఁడు మాజ్ఞాన మాడీనని చెప్పారే
కప్పూరంపు సురటుల విసరే రనరే
అప్పుఁడు సతులు దాను ఆరగించీ ననరే
దంతాపు చవికెలో యేకాంత మాడీననరే
అంతరంగమున నృత్తమాడీ ననరే
దొంతి వేడుక పూలతోఁటలో నున్నాఁడనరే
చెంతాల కేళాకూళీ చెంతానున్నాఁడనరే

---

[8] చప్పుడు సేయకుండుట అని తాత్పర్యం.

పట్టంపు రాణియు తాను పవ్వళించున్నాఁడనరే
రట్టుగా యెవ్వరినైనా రాకు మనరే
యట్టే అలమేల్మంగాధిపతి వేంకటేశ్వరు
యిట్టే వాకరొకరినీ సేవించు మనరే.

5.

సుదతికి మీ రిందరు చుట్టాలైన ఫలము
మదనుని వేడుకోరె మంచిదౌగాని
పొదపైన సంపెంగ పువ్వులు వెదజల్లరే
ఉదుటు[8]తుమ్మెదగుంపు లుదుగుగాని
పది దిక్కులను రఘుపతి పేరుఁదలఁచరే
గుదిగొన్న[9]కోవిలలు కుయ్యకుండుగాని
జలములలో నెల్ల[10]చంద్రకాంతులు జల్లరే
అల దామెరల గర్వమణగుగాని
చలపట్టి వనమెల్ల జవ్వాజి వాసించరే
మలయు చిలుకపలుకులు మందమౌగాని
పాటలలో శంకరాభరణ[11]మాలపించరే
నీటు చల్లగాలి సొంపు నిలుచుగాని
పాటించి యలమేల్మంగపతి పేరుఁదలచరే
పాటించరే యివిగొన్ని జాడలౌగాని.

---

[8] తుమ్మె
[9] కోవిలాలు
[10] చంద్రకాంతలు
[11] ఆలపించరెవి చల్లగాలి

6.

[12]అతివరో శ్రీవేంకటగిరిమీద వీడె
కౌరవుల[13]పాలిటి విశ్వరూపమితడు- వీడె

త్రిపురంబులపైఁబారిన యాఘన[14]తీవ్రబాణ మితఁడు
కపటపు భస్మాసురుని పాలిటికి కాలదండ మితఁడు
విపరీతపు కంభములో వెడలిన వీరసింహమితఁడు
చపలపు[15]బాణునకు మర్మభేదియగు చక్రధరుఁడితఁడు.

ధరణికింద బలినణచిన యాపాతాళశౌరి యితఁడు
దురమున నెదిరిన దనుజకోట్లకును ధూమకేతువితఁడు
ఒరశిన నరకాసురుని పాలిటికి ఉరుమని పిడుగితఁడు
పరచు రావణుని శిరములు ద్రుంచిన ప్రళయవాయువితఁడు

ఇదిగో విధి రుద్రాదుల కెల్లను వెలశిన వేల్పితఁడు
పదిలముగాఁదనుఁగాచిన యాశ్రితపారిజాత మితఁడు
కదలని యా బ్రహ్మాండకోట్లకును కన్నతండ్రి యితఁడు
వెదకి వెదకి మరి వరము లొసగు శ్రీవేంకటపతి యితఁడ

7.

పల్లవి

వేళ కొదవిన వాడె విందు
వేళ లెంచిఁజూచితే వేడుకలబ్బునటే

---

[12] అతివెరో
[13] పాలిటికి విశ్వరూపమితఁడు వీఁడె
[14] తీవ్రబాణ
[15] బాణును

కాంత మోమరవిరిగా జారుకొప్పు విరులు
యింతోటు నీకు జూపి [16]యెట్లుండె నమ్మ
చెంతనే రాహువు తన చెలికాని కదియగా
కంతుడంత సోన[17]గమ్మినట్లుండె

నగము జారు[18]పయ్యెద జవ్వని గబ్బిగుబ్బలు
యెగువ కెంపుల తాళి[19] యెట్లుండె నమ్మ
మగటిమి తమ్ములపై మంచు ముంచుకోరాగా
తగవు కాదని రవి తరమినట్లుండె

అలమేలుమంగ మేన అల తొల్లి విరహమున
[20]యలమి శ్రీ వేంకటప్ప డెట్లుండె నమ్మ
మలయు లేఁదీగె [21]ఎండమావులచే కడువాడగా
పొలశి నీలమేఘము పొడమినట్లుండె

8. శ్రీరాగం - ఝంపెతాళం[22]

పట్టరాదు యీ వలపు పతులకును సతులకును
[22]దోస మెరుఁగదు వలపు [23]దొరతనంబెడ రేఁచు
బాస యెరుఁగదు వలపు బలిమిఁ జెరుచు

---

[16] యట్లుండె
[17] గంమినట్లుండె
[18] పైయద
[19] యట్లుండె
[20] యెలమి
[21] యుండమావులచే -
[22] శ్రీ రాగం-జంప్పె తాళం
[22] దొస మెరుంగదు
[23] దొరతనంబ్బెడ రెంచు

త్రాసు వంటిది మనసు తగిలితే కుంగించు
యీసునకు మొదలైన దెట్టిదో చెలియా

కన్నుల నుండును వలపు కానరాక మందమై
[24]వన్ని పైకొని తిరుగు భయమెరుఁగకా
వెన్నవంటిది మనసు వెచ్చనైతే కరఁగు
యెన్ని విధముల తెలియ దేఁటికో చెలియా

కలిమి యెరుఁగదు వలపు కడు యెమ్మెలై తోఁచు
చలువ లెండై తోఁచు సరసమునను
యెలమి శ్రీ వేంకటేశ యిట్టె నన్ను గూడితివి, నిన్ను
తెలిసె నన్ను తెలియ దేఁటికో చెలియా

9. భైరవి - ఆదితాళం

పల్లవి

తిరుమలయ్య విందు మంచిదే [25]వుండంటే వుంటినమ్మ
సరవిలేని చెంచువారి సంతయేలె తనకును

పరికిదండ పొగడదండ బండిగురిగింజ దండ
బెరకులేని పికిలిదండ బలిదండలన్నియు
మెరసి కానుకియ్యబోతె మేనిదండలడిగెనమ్మ
మరల చెంచువారితోడి మాటలేలె తనకును

---

[24] వమ్మి - ప్రాణభంగం
[25] వుండంట్ట

మునురుతేనె జుంటితేనె ముదిరినట్టి పెరలతేనె
పొసఁగ మించు పూవుతేనె పుట్టతేనె లన్నియు
వొసఁగి కానుకియ్యబోతె మోవితేనె లడిగె నమ్మ
యెసఁగ చెంచువారి యెంగి లేఁటికమ్మ[26]తనకును

వెలగపండు జీడిపండు వెలలేని మోవిపండు
పలుకుదొండపండు పాలపండు కానుకిచ్చితే
చెలఁగి పక్కపండు మంట శ్రీ వెంకటనాయకుఁడు
యెలమి కూడెనమ్మ చెంచు లేఁటికమ్మ తనకును.

10. కాంబోది - అటతాళం

పల్లవి

అవునయ్యా లెస్స తగవాయ మరేమి
[27]తవిలి తప్పొకరిది దండన వొకరిదా.

చరణాలు

దిద్ది నీ చెక్కిట గోరు తీర్చిన వారుండఁగా
అద్దము చూచుకొమ్మంటే అదే నేరమా
[28]వొద్దిక నీ మోవి కెంపులుంచిన వారుండఁగా
అద్ది కప్పురము వెట్టుటే అదె నేరమా

నెరయ నీ మేన చెమట నించిన వారుండఁగా
అరసి సురటి విసరితే అదె నేరమా
శిరిగల నీ కొప్పు బమ్మిన వారుండఁగా
అరుదుగ ముడుచుటే అదె నేరమా

---

[26] తనకు
[27] తవిలి
[28] వొద్దిక

మెలమితో నిన్నలయించిన వారుండఁగా
అలసి వచ్చితివంటే అదె నేరమా
అలమేలుమంగ[29]వేంకటాధీశ కూడితివి
అలుగకు మికనంటే అదె నేరమా. [26]

ఇట్లా నేను సేకరించిన కొన్ని వందల పాటలు ముందు ముందు తర్వాతి సంపుటాలలో ప్రకటించగలను. వీటిని పరిష్కరించి ఒక ప్రత్యేక సంపుటంగ ప్రచురించాలనే సంకల్పము కూడ లేకపోలేదు. అంతా శ్రీనివాసేచ్ఛ.

తమిళ దేశంలో ఆళ్వారులు నానా దివ్యదేశాలను సందర్శించి అక్కడి అధిష్ఠాన దైవతాల గురించి పాశురాలను (పాటలను) గానం చేసినట్లే ఈ తెలుగు ఆళ్వారు అన్నమయ్య దక్షిణాపథంలోని వైష్ణవ క్షేత్రాలను సేవించి సంకీర్తనలు గానం చేసినాడు. ఆంధ్రదేశంలో కడప, చిత్తూరు, అనంతపురం, కర్నూలు, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు మొదలైన ప్రాంతాలలోని ఆలయాలను ఎక్కువగ దర్శించి ఆ దేవుళ్ల గురించి గానం చేసినట్లు ఉపలబ్ధమైన సంకీర్తనల ద్వారా తెలుస్తుంది. అన్నమయ్య జీవిత తపస్సు వేంకటేశ్వరుడు. అతని సంకీర్తనలు వేంకటేశ్వర చరణాంకితాలు. అతడు వావిలి పాటి వీరరాముని పేర్కొన్నా, కడప వెంకటరమణుని పలుకరించినా ఆ దేవతలకు వేంకటాచలం రాక తప్పదు, వేంకటేశ ముద్ర వేసుకోక తప్పదు. శ్రీ వేంకటాద్రి చేరిన వావిలపాటి రామచంద్రుని అన్నమయ్య మనసార, నోరార గానం చేస్తున్నాడు.

---

[29] వెంకటధీశ

[26] 1-10 దాకా ఈ పాటలన్నీ 11640. Copy 1427a సంగీతం - పదాలు, తంజావూరు సరస్వతీ మహలు గ్రంథాలయం నుండి సేకరింపబడినవి.

రామక్రియ

పల్లవి

రాతిఁబతిమ సేసిన రామచంద్ర! నీ
చేతిలోని దాన నింతే శ్రీరామచంద్ర

చరణాలు

వట్టి రట్టు సేయకిఁక వద్దు రామచంద్ర
నెట్టన నేను దూరనోప నిను రామచంద్ర
వొట్టితిఁబ్రేమము నీపై వో రామచంద్ర మమ్ము
వట్టి జాలిఁబెట్టకిఁక వద్దు రామచంద్ర

విన్నపాలు వేయునేల విను రామచంద్ర నా
కన్నులకు నీవె గురి ఘన రామచంద్ర
యెన్నిక నన్నుఁబాయకు మిఁక రామచంద్ర
నిన్ను నన్ను నెంచుకొమ్మి నీవు రామచంద్ర

ఆయము లంటితివి నెయ్యపు రామచంద్ర వొక్క
పాయమే ఇద్దరికిని బలు రామచంద్ర
ఆయెడ వావిలిపాటి హరి రామచంద్ర
చేయూర శ్రీవేంకటాద్రిఁ జెందితి రామచంద్ర

(చూడు. సంకీ. 36)

ఈ సంపుటంలో:

వోగునూతులొోభ శేషుడు.	3
వావిలిపాటి రామచంద్రుడు	22, 34, 37, 38, 39, 40, 41, 44,

	47, 52, 74, 75
కడప వెంకటరమణుడు..	55, 58, 101, 264, 298
మాచనోలి చెన్నకేశవుడు.	64
మారకపురము చెన్నరాయుడు	100
గోవిందరాజస్వామి ..	126
కామలాపురం కంచిరాయఁడు	162
కోన తిరువేంగళనాధుడు.	182
అహోబలేశుడు ..	184
తొండమారేగుళ్ల గోపీనాధుడు	186, 187
ఉద్దగిరి కృష్ణుడు .	278
భూపతిచెర్వు వొద్ది వెంకటేశుడు	280, 281
వూటకూరి కోనేటిరాయడు	299

అన్నమయ్య సంకీర్తనల్లో అపురూపంగ గోదాదేవి మీద పాట ఒకటి ఈ సంపుటంలో గోచరిస్తుంది. ప్రాయశః నా దృష్టికంది నంత వరకు ఇదొక్కటే 'అండాళమ్మ'ను స్తుతించే కీర్తన. [27]'వాడె వెంకటేశుడనే వాడె, వీడు' అనే సంకీర్తనలో 'పెరియాళువారి బిడ్డ పిసికి పైవేసిన విరులదండల మెడ వేసినవాడు' అని ప్రస్తుతిస్తాడు. ద్రవిడ దేశంలో వెలసిన మహాభక్తులు పెరియాళ్వారు. అతని పెంపుడు కూతురు గోద. ఒక మహాభక్తుని సుసంస్కృతమైన తులసీవనంలో పెరిగిన ఆధ్యాత్మికపు మొలక గోద. తండ్రి గ్రుచ్చి కూర్చి శ్రీరంగనాధుని అలంకరణకు సిద్ధం చేసిన వనమాలను తాను ధరించి మురిపాలను

---

[27] చూడ. అధ్య. సం. < సంకీ. 121. పు. 83. తి.తి.దే. 1980

కుమ్మరించి పంపేది. తన భక్తుంౘల మధుర స్పర్శను పొందిన ఆ మాలను ప్రణయానందంతో రంగనాథుడు ధరించేవాడు. ఆ ప్రణయమే గోదా రంగనాథుల పరిణయానికి దారి తీసింది. ఈ మనోజ్ఞమైన కథ ఎందరో మహాకవులకు కావ్యత్వసిద్ధిని చేకూర్చింది. శ్రీ కృష్ణ దేవరాయలు భగవదాదేశంతో ఆ గోదాకల్యాణగాథను 'ఆముక్తమాల్యద' మహాకావ్యంగ ఆవిష్కరించినాడు.

"ఎన్నినుఁగూర్తునన్న విను మే మును దాల్చిన మాల్యమిచ్చు న
ప్పిన్నది రంగమందయిన పెండిలి సెప్పుము మున్నుగొంటి నే
వన్నదదండ యొక్క మగవాడిఁడ నేనుఁ దెలుంగు రాయఁడ
న్గన్నడరాయ యక్కొదువగవ్వ ప్రియాపరిభుక్తభాక్కథన్"
(ఆము. 1-14)

తిరుమల వేంకటేశ్వరుడే శ్రీరంగనాథుడు. ఈ కలియుగంలో రాముడైనా, రంగడైనా ఈ గోవిందుడే. నేటికి తిరుమల దేవాలయంలో ధనుర్మాసవేళ గోదాదేవి అర్పించిన 'తిరుప్పావై' గానం చేస్తారు. బ్రహ్మోత్సవ వేడుకలలో శ్రీవిల్లిపుత్తూరునుండి గోదాదేవి ధరించిన బొందు తోమాలను తెచ్చి తిరుమల వేంకటరమణునికి (మూలవర్లకు) సమర్పణం చేస్తారు. 'అప్పిన్నది' అంపిన సుమమాలను క్రీడాశుకాన్ని ధరించి ఉత్సవాలపెళ్లికొడుకు మురిసిపోతాడు. 'శ్రీ వేంకటేశుడు తానె వచ్చి పెండ్లాడిన మహాలక్ష్మియట చూడికుడుతనాచారి'.

లలిత

చూడరమ్మ సతులాల సోబానఁబాడరమ్మ

కూడున్నది పతిఁజూడికూడనాచారి

శ్రీమహాలక్ష్మియట సింగారాల కేమరుదు
కాముని తల్లియట చక్కఁదనాల కేమరుదు
సోముని తోఁబుట్టువట సొంపుఁగళ కే మరుదు
కోమలాంగి యీ చూడికుదుత నాచారి

కలశాబ్ధి కూఁతురట గంభీరాల కేమరుదు
తలఁప లోకమాతయట దయ మరి యేమరుదు
జలజనివాసి యట చల్లఁదన మేమరుదు
కొలదిమీర యీ చూడికుడనాచారి

అమర వందితయట అట్టె మహిమే మరుదు
అమృతము చుట్టమట ఆనందాలకే మరుదు
తమితో శ్రీవేంకటేశుఁ దానె వచ్చి పెండ్లాడె
కొమెర వయసు చూడికుదుతనాచారి.

(చూదు. సం. 246)

సీతావియోగపరితప్తహృదయుడైన రాముడు లక్ష్మణునితో బావురుమన్నాడు. 'వన వాసంత పవనాలు సీతలేని నన్ను తపింప చేస్తున్నవి. సీత లేక ఒంటరిగ బతుకుతున్న నన్ను ఈ మంద మారుతాలు అగ్నిహోత్రునిలా దహింప చేస్తున్నవి. కమలదళాల వంటి విశాలనయనాలతో ఒప్పు సీతను చూడని నాకు జీవితం మీదనే విరక్తి కలుగుతున్నది' అని సౌమిత్రితో రాముడు వాపోయినాడు.

మాం హ్యద్య మృగశాబాక్షీ చింతాశోక బలాత్కృతమ్
సంతాపయతి సౌమిత్రే క్రూరశ్చైత్రో వనానిలః
(కిష్కిం. స. 1 శ్లో. 35)

ఏష పుష్పవహో వాయుస్సుఖ స్పర్శో హిమావహః
తాం విచింతయతః కాంతాం పావక ప్రతిమోమమ
(కిష్కిం. స. 1. శ్లో. 52)

పద్మపత్రవిశాలక్షీం సతతం పంకజప్రియామ్
అపశ్యతో మే వైదేహీం జీవితం నాభిరోచతే
(కిష్కిం. సర్గ. 1. శ్లో. 66)

[28]రామాయణాన్ని నవంగ ద్విపదలో అన్నమయ్య రచించినాడని చిన్నన్న పేర్కొన్నా దానిని మనం దక్కించుకోలేక పోయినాము. [29]సంకీర్తనా త్మకంగ అన్నమయ్య వినిపించిన రామకథ, చరిత్ర, మహిమలు కొన్నింటినైనా మన భాగ్యవశాన ఆస్వాదించకలుగుతున్నాం.

"చంద్ర మందానిలాదులు, యెరవై మమ్మింత యేఁచీ నేమిసేతు వీనిని" అంగన చూపు చందురు నంటె నా చూపును నంటె అంగజతాప మారదాయఁ జూడు తమ్ముఁడా (చూడు. నం. 74) అని రామయ్య తమ్మునితో నిర్వేదపడతాడు. ఈ సన్నివేశంలో రామ లక్ష్మణుల మధ్య సాగిన సంభాషణ ఒక మనోహరమైన పాటగ మన ముందు నిలిచింది.

శ్రీరాగం

పల్లవి

రా: కానకుంటి మిందాఁకా కంటి మాడకుఁబోదము
ల: కానీలో అందుకేమి కళవళ మేలయ్యా

---

[28]"ప్రవిమల ద్విపద ప్రబంధ రూపమున, నవముగా రామాయణము.." అన్న.చరి. చిన్నన్న పు. 45-46. తి.తి.దే. 1978

[29]'వాల్మీకి రామాయణమెల్ల, రాగంబుతో నమరాగంబుతోడ, బాగుగా గంధర్వుబాగుగఁజదివి' అన్న.చరి.చిన్నన్న. పు. 30. తి.తి.దే. 1978

చరణాలు

రా: తొంగిచూచె నదె సీత తూరుపునఁ దమ్ముఁడా
ల: సంగతిఁ జందురుఁడింతె సతిగాదయ్యా
రా: చెంగట నే వెదకఁగాఁ జేరి నవ్వీఁ జూడరాదా.
ల: రంగగు వెన్నెల లింతే రామచంద్ర చూడుమా

రా: పొంచి చేతఁదిలిచీని పొద దండ నదె సీత
ల: అంచెల తీగె యింతే అటుగాదయ్యా
రా: యెంచనేల దవ్వులను యెలిఁగించీ వినరాదా
ల: పెంచవు నెమలిగాని పిలుపు గాదయ్యా

రా: నిలుచుండి చూచెనదె నిండుఁగొలఁకులో సీత
ల: కలువలింతే ఆపెగాదయ్యా
రా: కలికి శ్రీవేంకటాద్రిఁ గాఁగిలించె నిదె నన్ను
ల: తలఁపులే నాకె నిన్నుఁ దగిలుండునయ్యా (చూడు.సం.105)

అన్నమయ్య సంకీర్తనలకు వర్చస్సు నిచ్చినది శ్రీనివాసుని తిరుమూర్తి అందాలు, ఉత్సవ వైభవాలు, తత్త్వ రహస్యాలు, విశిష్టాద్వైత ధర్మ సూక్ష్మాలు. అన్నమయ్య తిరుమలలో కాపురముండి వేంకటరమణుని నిత్యోత్సవ వైభవాలను ప్రత్యక్షంగ దర్శించి పరవశించి గానం చేసినాడు. స్వామి సుప్రభాతసేవనుండి ఏకాంత సేవదాకా సకల సేవలను కీర్తించినాడు. వేదంలా, ద్రవిడ వేదంలా, అన్నమయ్య సంకీర్తన 'తెలుగు వేదంగా' స్వామి నిత్య సేవా కార్యక్రమాలలో భాగంగ నిలిచిపోయింది. అన్నమయ్య పాట వింటూ తిరుమలపతి నిద్ర లేస్తాడు. అన్నమయ్య పాటవింటూ అలమేలుమంగపతి నిద్రపోతాడు. అన్నమయ్యకు తిరుమలయ్యకు ఉన్న సంబంధమది.

[1] "హరిపూజ హరిసేవ హరికీర్తనంబు
హరి మననము ధ్యాన మనిశంబుఁదనకు"

[2]అన్నమయ్య శృంగార సంకీర్తనలు విని వేంకటపతి మంచి ప్రాయపువాడైనాడట. అన్నమయ్య విశ్వలోకపతికి సాగే తట్టు పునుగు కప్పురకాపుల సేవలను మహిమాలంకార సమన్వితంగ వర్ణిస్తాడు. వేంకటరమణునికి తిరుమలలో ప్రతి శుక్రవారము అభిషేకము. ఈ అభిషేకోత్సవాన్ని అన్నమయ్య మరొకచోట "కంటి శుక్రవారము గడియలేడింట, అంటి అలమేల్మంగ అండనుండే స్వామిని" అని కన్నులకు కట్టినట్లు వర్ణిస్తాడు. తెనాలి రామకృష్ణుడు కూడ 'శుక్రవారపు సాగసుల వాడని' ఈ స్వామిని అభివర్ణిస్తాడు. వర్ణనాతీతుడు, వర్ణాలకు లోబడనివాడు శ్రీవేంకటనిలయమూరితి.

పల్లవి

ఏమని వర్ణించునొకో ఇఁకఁ బురాణములెల్ల
వేమరుఁగొత్తలాయ విశ్వలోకపతికి

చరణాలు

పాలజలనిధిలోన పలుమారుఁ దేలఁగాను
నీలవర్ణమెల్లఁబోయి నిండుఁదెలుపై నట్టు
మేలిమి కప్పురకాపు మేననిండ నించఁగాను
పాలికె వేరొక్కటాయ పురుషోత్తమునికి

---

[1] అన్న. చరి. చిన్నన్న. పు. 30. తి.తి.దే. 197ం

[2] "జగతి నీ శృంగార సంకీర్తనముల కగపడి మంచి ప్రాయపువాఁడవనఁ తి."

వేడుకఁగాళిందిలోన వేమారు నీఁదఁగాను
ఆడనే కమ్మర నలుపైనట్లు
తోడనే తట్టుపుణుఁగు తొప్పఁదోఁగ నించఁగాను
జాడ వేరొక్కటాయ సర్వేశ్వరునికి
అలమేలుమంగ నురమందునే నిలుపఁగాను
అలరి బంగారు వర్ణమైనట్టు
నలుగడ సొమ్ములతో నానావర్ణములు
నిలిచె శ్రీవేంకటనిలయమూరితికి.

(చూడు. సం. 110)

'తిరు తేరుమీద నేఁగీ దేవదేవోత్తముడు' అని అలమేలుమంగతో కలసి ఊరేగే వేంకటాద్రిపతిని (చూడు. సం. 119) వర్ణిస్తాడు. 'పుష్పయాగ' వేడుకలతో మురిసే దేవుని కీర్తిస్తూ 'అలమేల్మంగ తురుము విరులే నీకు, పొరసి నీ వురముపై పుష్పయాగము' (చూడు. సం. 207) అని సాభిప్రాయంగ చెబుతాడు. 'అలర్ మేల్ మంగై' అనే ద్రవిడ శబ్దానికి 'పూవు మీద నిలచిన పదునారేండ్ల యువతి' అని వ్యుత్పత్తి. శ్రీరంగాన్ని భోగమండపమని, కంచివరదుని క్షేత్రాన్ని యోగమండపమని, తిరుమలను పుష్పమండపమని సంప్రదాయజ్ఞులు వ్యవహరిస్తారు. దేవతలు అనుదినం ఆకాశంనుండి పుష్పవృష్టిని కురిపించి తిరుమలలోని స్వయంవ్యక్తమూర్తిని అర్చించేవారట. తిరుమలకు వెళ్లే దారిలో ఒక కుగ్రామం ఉండేది. అక్కడ కురవనంబి అనే కుమ్మరివాడు కుండలు చేయగా మిగిలిన బంకమట్టితో పూలు చేసి తాను కొయ్యతో చేసుకొన్న వెంకటరమణమూర్తిని అర్చించేవాడు. తిరుమల దేవాలయంలోని శ్రీవారిని తొండమాన్ చక్రవర్తి స్వయంగా ప్రతినిత్యం బంగారు పువ్వులతో పూజించేవాడు. ఒకరోజు స్వామి పాదలపైన తాన

ర్పించిన బంగారు పువ్వులు తొలగి బంకమట్టి పువ్వులు నిలిచాయి. భక్త సులభుడు వెంకటపతి రాజును కుమ్మరి భక్తుని వద్దకు వెళ్లి అతని ద్వారా తన సాయుజ్యాన్ని పొందమని ఆదేశిస్తాడు. ఈ సన్నివేశాన్ని తెలిపే అన్నమయ్యపాట.

కాంబోది

పల్లవి

[2]కురవనంబి తిరుమల కురవనంబి, నీ
చరణములే కొలిచి బ్రతికె కిరీటముగలరాజు

దవ్వులామటనుండి నీవు పువ్వులఁబూజించితే అవి
చివ్వన అప్పని యడుగుఁదామెరలపై చెలఁగి యప్పుడే నిలిచె
పువ్వులకు తెక్కులున్నవో లేక పుండరీకాక్షుని మహిమో
నివ్వటిల్లు నీ భక్తియోకాని నేఁడు నాతోఁజెప్పవే.

పొంకపు దోసిటి యదుసున లెస్స పొరలిన గన్నేరుఁబువ్వులు
కుంకుమగంధ మాకల్పములపై కోరి వేడి నిలిచె
బంకమన్నది యెంతవాసనో లేక పారిజాతముల కెక్కుడో
వెంకటపతి కెంత వేడుకో నాకు వివరింపవె అప్పయ్య

దోసిటిలోపలఁబెట్టిన శ్రీతులసి సేవంతిపువ్వులు
వాసిగ జగమెల్ల కుక్షిలో నిడుకొన్న వాని మేనెల్ల నిండె
వేసదారి యలమేలుమంగ శ్రీవేంకటేశ్వరుని మహిమో నీ
దాసరితనము బలమో కాని తలఁపు నాతోఁజెప్పవే.

(శేషాచార్యులగారి వ్రాఁతప్రతి)

---

[2] అన్న.చరి.పీఠిక. పుట 11. తి.తి.దే. 1978. కొండకు నడచివెళ్లే మార్గంలో కురవనంబి కథాశిల్పాలున్నవి. అక్కడ కుమ్మరి మండపం నామ-రూపాలే లేవు.

తిరుమలలో నందనోద్యానవనాలను తొలుత తీర్చిన ఘనత అనం తాళ్వారుదే క్రీ.శ. 13వ శతా భగవద్రామానుజుల ఆదేశంతో తిరు మలలో పుష్పకైంకర్యం చేయడానికి విచ్చేసినారట. ఈ ఆళువారుల తటాక నిర్మాణం, ఉద్యానవనాల తీర్మానం, అలమేలుమంగా శ్రీనివాసుల పుష్పవన విహారాలు దేవాలయ సంప్రదాయంలో భాగంగ నిలిచినాయి. -అనంతాళువారి తిరుమల జీవితం శ్రీనివాసునితో పెనవేసుకొని చరి తార్థమైనది. అనంతాళువారి వంశస్థులకు నేటికీ ఆలయమర్యాదలు సాగుతున్నవి.

అన్నమయ్య 'ఇదం బ్రాహ్మం ఇదం క్షాత్రం' అని గ్రాంధిక వ్యావ హారిక రూపాలను విశృంఖలంగ వాడారు. నానుడ్లను, పలుకుబళ్లను, జాతీయాలను విరివిగ ప్రయోగించినారు. ఏంటికి యెక్కిన వానికేనిగె గుజ్జానో కాదో (సం 31) బూడిదెలో వసంతమా (సం 32) విచ్చిన మేడిపంటి బోనము (సం. 39) సగము నవ్వితి నేను (41) వుప్పగప్పు రమువలె వుండకుండీనా (సం. 86) బూతునందిట్టుదుండుమ్మీ. (సం. 108) మాణికాలఫెట్టె వంటి మగువ నీ నోర (సం. 141) వేడుకకు వెలలేదు వేసాలకు గురిలేదు (సం. 240) తానువలెంపూడితివి (సం. 270) చీటివాసి తన బాస చేతికియ్యరే (సం. 346) కోటికిందడిగెత్తి. (సం. 382) మూటనవ్వులు నవ్వేవు (సం. 396) యెగపోసి దిగపోసి

[2] 'మఱియు ననంతాళువారి చెఱువుగట్ట, మన్నుమోయంగా దెలిసె మీ నటనలు' (శేషాచార్యులవారి వ్రాతప్రతి) అన్న.చరి. పేజి. 25 తి.తి.దే. 1978 'అచ్చపు వేడుకతోడ ననంతాళువారికి, ముచ్చిలి వెట్టికి మన్ను మోచినవాడు'(- అధ్యా.సం. vసం కీ. 93)--శ్రీనివాసుని తొలివనమాలి అనంతయ్యను పేర్కొన్నవే. వీరు రచించిన శ్రీ వేంకటేశ్వర ఇతిహాసమాల పరమ ప్రామాణికమైనది. దీనిని తెలుగు చేసిన వారు సుప్రసిద్ధ పండితులు శ్రీ ఎన్.సి.వి. నరసింహాచార్యులు (చూ. తి.తి.దే. ముద్రణ)

(సె 414) ఇరుమెనసూది (సం. 491) పచ్చి నవ్వు ముంచెను (సం. 508) కన్నులానోర వింటివి (సం. 547). చన్నులు వచ్చిన యంతే జవ్వనము (సం.)

అన్నమయ్య వ్యవహారంలో ఉన్న పదాలను ఉన్నట్లే వాడడం వల్ల అవి కొన్ని వ్యవహారంలో చ్యుతిని పొంది అర్థబోధనలో కొంత ఇబ్బందిని కలిగిస్తున్నవి. తాళ్ళపాక వాఙ్మయానికి ప్రత్యేకమైన నిఘంటువును సిద్ధం చేయవలసిన అవసరమెంతైనా ఉంది. ఈ దృష్టితోనే పూర్వ పరిష్కర్తలు అన్నమయ్య సంకీర్తనల సంపుటాల్లో శబ్దార్థ చర్చలు, సందిగ్ధపదసమీక్షలు చేర్చారు వీనిని దృష్టిలో ఉంచుకొని ప్రధానంగా రాయలసీమ వ్యవహారంతో పరిచయమున్న పండితులతో చర్చించి, పద ప్రయోగసూచికలను సిద్ధం చేసుకొని చక్కని అవగాహనతో ఈ తాళ్ల పాకకవుల ప్రయోగాలకు ప్రత్యేకమైన నిఘంటువును సిద్ధం చేసినప్పుడు ఇటు తాళ్లపాక వాఙ్మయానికి అటు ఆంధ్రసారస్వతానికి ఎనలేని సేవ చేసిన వాళ్లమౌతాము. తిరుపతి దేవస్థానం యాజమాన్యం ఈ దిశలో పయనిస్తూ ఈ నడుమనే సుప్రసిద్ధ అన్నమయ్య వాఙ్మయ పరిశోధకులు ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వాచార్యులైన వేటూరి ఆనంద మూర్తిగారికి ఈ పెద్దపనిని అప్పగించడం ముదావహం. ఈ సన్నివేశంలో 'తాళ్ళపాక కవుల ప్రయోగాలకు ప్రత్యేక నిఘంటువు' అని 24-5-89 ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో నేను వ్రాసిన ప్రత్యేక వ్యాసాన్ని గుర్తుకు తెస్తున్నాను.

తాళ్ళపాక కవుల ప్రయోగాలకు ప్రత్యేక నిఘంటువు

తాళ్ళపాక కవులు 'ఇదం బ్రాహ్మం, ఇదం క్షాత్రం' అని గ్రాంథిక, వ్యావహారిక రూపాలను విరివిగ తమ రచనల్లో వాడారు. వ్యావహారిక

తిరుమలలో నందనోద్యానవనాలను తొలుత తీర్చిన ఘనత అనంతాళ్వారుదే. క్రీ.శ. 13వ శతా. భగవద్రామానుజుల ఆదేశంతో తిరుమలలో పుష్పకైంకర్యం చేయడానికి విచ్చేసినారట ఈ ఆళువారుల తటాక నిర్మాణం, ఉద్యానవనాల తీర్మానం, అలమేలుమంగా శ్రీనివాసుల పుష్పవన విహారాలు దేవాలయ సంప్రదాయంలో భాగంగ నిలిచినాయి. [2]అనంతాళువారి తిరుమల జీవితం శ్రీనివాసునితో పెనవేసుకొని చరితార్థమైనది. అనంతాళువారి వంశస్థులకు నేటికీ ఆలయమర్యాదలు సాగుతున్నవి.

అన్నమయ్య 'ఇదం- బ్రాహ్మం ఇదం క్షాత్రం' అని గ్రాంధిక వ్యావహారిక రూపాలను విశృంఖలంగ వాడారు. నానుళ్లను, పలుకుబళ్లను, జాతీయాలను విరివిగ ప్రయోగించినారు. ఏఁటికి యెక్కిన వానికేనిగె గుఱ్ఱానో కాదో (సం. 31) బూడిదెలో వసంతమా (సం.32) విచ్చిన మేడిపంటి బోనము (సం 39) సగము నవ్వితి నేను (41) వుప్పగప్పరమువలె వుండకుండీనా (సం. 86) బూతునఁదిట్టుదుఁజుమ్మీ. (సం. 108) మాణికాలఫెట్టె వంటి మగువ నీ నోర (సం. 141) వేడుకకు వెలలేదు వేసాలకు గురిలేదు (సం. 240) తాసువలెఁపూడితివి (సం. 270) చీటివాసి తన బాస చేతికియ్యరే (సం. 346) కోటికిఁబడిగెత్తి. (సం 382) మూఁటనవ్వులు నవ్వేవు (సం. 396) యెగపోసి దిగపోసి

---

[2] 'మఱియు ననంతాళువారి చెఱువుగట్ట, మన్నుమోయఁగా దెలిసె మీ నటనలు' (శేషాచార్యులుకాని స్తోత్రప్రతి) అన్న చరి, పేజి, 25 తి.తి.దే. 1978 'అచ్చెపు వేడుకతోడ ననంతాళువారికి, ముచ్చిలి వెట్టికి మన్ను మోఁచినవాడు'(-అధ్యా.సం. 1సం.కీ. 93)--శ్రీనివాసుని తొలివనమాలి అనంతయ్యను పేర్కొన్నవే. వీరు రచించిన శ్రీ వేంకటేశ్వర ఇతిహాసమాల పరమ ప్రామాణికమైనది. దీనిని తెలుగు చేసిన వారు సుప్రసిద్ధ పండితులు శ్రీ ఎన్.సి.వి. నరసింహాచార్యులు (చూ. తి తి.దే. ముద్రణ)

(సె.414). ఇరుమొనసూది (సం 491) వచ్చి నవ్వు ముంచెను (సం. 508) కన్నులానోర వింటివి (సం 547). చన్నులు వచ్చిన యంతే జవ్వనము (సం.)

అన్నమయ్య వ్యవహారంలో ఉన్న పదాలను ఉన్నట్లే వాడడం వల్ల అవి కొన్ని వ్యవహారంలో చ్యుతిని పొంది అర్థబోధనలో కొంత ఇబ్బందిని కలిగిస్తున్నవి. తాళ్ళపాక వాఙ్మయానికి ప్రత్యేకమైన నిఘంటువును సిద్ధం చేయవలసిన అవసరమెంతైనా ఉంది. ఈ దృష్టితోనే పూర్వ పరిష్కర్తలు అన్నమయ్య సంకీర్తనల సంపుటాల్లో శబ్దార్థ చర్చలు, సందిగ్ధపదసమీక్షలు చేర్చారు. వీనిని దృష్టిలో ఉంచుకొని ప్రధానంగా రాయలసీమ వ్యవహారంతో పరిచయమున్న పండితులతో చర్చించి, పద ప్రయోగసూచికలను సిద్ధం చేసుకొని చక్కని అవగాహనతో ఈ తాళ్ల పాకకవుల ప్రయోగాలకు ప్రత్యేకమైన నిఘంటువును సిద్ధం చేసినప్పుడు ఇటు తాళ్లపాక వాఙ్మయానికి అటు ఆంధ్రసారస్వతానికి ఎనలేని సేవ చేసిన వాళ్లమౌతాము. తిరుపతి దేవస్థానం యాజమాన్యం ఈ దిశలో పయనిస్తూ ఈ నడుమనే సుప్రసిద్ధ అన్నమయ్య వాఙ్మయ పరిశోధకులు ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వాచార్యులైన వేటూరి ఆనంద మూర్తిగారికి ఈ పెద్దపనిని అప్పగించడం ముదావహం. ఈ సన్నివేశంలో 'తాళ్ళపాక కవుల ప్రయోగాలకు ప్రత్యేక నిఘంటువు' అని 24-5-89 ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో నేను వ్రాసిన ప్రత్యేక వ్యాసాన్ని గుర్తుకు తెస్తున్నాను.

తాళ్ళపాక కవుల ప్రయోగాలకు ప్రత్యేక నిఘంటువు

తాళ్ళపాక కవులు 'ఇదం బ్రాహ్మం, ఇదం క్షాత్రం' అని గ్రాంథిక, వ్యావహారిక రూపాలను విరివిగ తమ రచనల్లో వాడారు. వ్యావహారిక

ప్రయోగాలను నిర్లక్ష్యంగా లొంగదీసుకొనే ప్రయత్నం కూడా చేసి నారు సమకాలీనమైన శాసనస్థ లిఖిత ప్రమాణాలను వీరి రచనలతో తులనాత్మకంగా పరిశీలించి, పరిశోధించి వానికి అర్థ నిర్ణయం చేయవలసి ఉన్నది. ప్రత్యేక నిఘంటు నిర్మాణానికి ముందు వీరి రచన లన్నింటికీ పదప్రయోగసూచికలు తయారు చేయించవలసిన బాధ్యత ఉన్నది. తరువాత జన బాహుళ్యంలో రాయలసీమ ప్రాంత వ్యవహారంలో జారి పోకుండా నిలిచిన శబ్ద సంపదను దృష్టిలో పెట్టుకొని తాళ్ళపాక కవుల ప్రయోగాలను బేరీజు వేసి, చర్చించి తేల్చవలసిన పని చాలా ఉంది. విశ్వవిద్యాలయాలు బాధ్యతగా స్వీకరించి ఇటువంటి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టకపోతే, మన భాషకు తీరని అపాయం వాటిల్లక తప్పదు.

తాళ్ళపాక కృతులు పరిష్కరించిన పండితులు, తాళ్ళపాక వాఙ్మయ పరిశోధకులు ప్రారంభించిన సందిగ్ధ పద సమీక్షలను స్థాలీపులాకంగా ఇక్కడ పొందుపరుస్తున్నాను. భవిష్యత్తులో తాళ్ళపాక కవుల ప్రయోగాల అర్థ నిర్ణయ ప్రణాళిక కిది సూచన ప్రాయంగా నిలువగలదని ఆశంస.

సంతకూటాల ధర్మపు సంగతి:

(రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ తాళ్ళపాక పాటలు, సం. 11 పు. 7,24 సం. 5, సంకీ. 291)

'సంతాన శ్రీవేంకటేశ పట్టి నీకె శరణంటి
సంతకూటాల ధర్మపు సంగతి నాకేలా'

సంతలలో చేరు గుంపుల నడతల వంటి ధర్మాలు. ఒకరివలె ఇంకొకరు గాక, విరుద్ధంగా కూడా స్వల్ప ఫలానికై, ఫలమే లేక,

నడుస్తుండడం సంతలలో సహజం అటువంటి వాని గొడవ నాకేల? పరమఫలం నీవు చేతి కందునట్లుండగా - అని తాత్పర్యం.

పన్నగపు దోమతెర:

"విన్నపాలు వినవలె వింత వింతలు
పన్నగపు దోమతెర పైకెత్త వేలయ్యా"

(సం. 4 సంకీ. 25.)

"నివాస శయ్యాసన పాదుకాంశుకోపధాన వర్షాతపవారణాదిభిః శరీరభేదైస్తవ శేషతాంగతైర్యథోచితం శేష ఇతీరితే జనైః" అని శ్రీ యామునాచార్యులానతిచ్చినట్లు (స్తోత్రరత్నము. ప. 40) ఆదిశేషుడు శ్రీ మహావిష్ణువుకు పలు విధాలైన భోగోపకరణాలుగా సేవ చేస్తాడు. అలాగే ఆ పన్నగం - పాము - దోమతెరగా కూడా రూపెత్తి సేవిస్తాడు.

అందగారి మాటలు:

(రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, గౌరిపెద్ది రామసుబ్బశర్మ శృం.సం. సంపు. xix, సందిగ్ధపదసమీక్ష సం. 1,31) (శృం.రేకు. 514, సం. xix సంకీ. 82)

"అందగారి మాటలాడి ఆయము లంటి యంటి
యిందుముఖిఁజొక్కించి యేలుకొంటివి"

'అందగాఁడు' అనడానికి కన్నడంలో 'అందగార' అని రూపం. ఇది దాని షష్ఠీవిభక్తికం కాగలదు. తెలుగు వారికి కర్ణాటక సామ్రాజ్యంతోడి పొత్తు గలిగిన ఫలంగా వచ్చిన అనేక శబ్దాల్లో ఇది ఒకటి.

దోమటి:

(శృం.రేకు 505 సం. xix సంకీ. 25)
"ఆమని పులకలలో నాసలు పెసగొనఁగ
దోమటిని వద్దివారితో నవ్వవలెనా"

(శృం.రేకు 532. సం. xix సంకీ. 129)
"పడఁతి నీ పతికె భాగ్యములు
తొడిఁబడ దొరకెను దోమట్లు"

'అన్నము' అని సూర్యరాయాంధ్ర నిఘంటువు శబ్దరత్నాకరము లిచ్చిన అర్థం ఇక్కడ పొసగదు. 'దోమటి దాడుకు' అనే ప్రయోగం శబ్దపల్లవంలా పలుచోట్ల ఇందులో కానవస్తాంది.

అలజాలము:

(గౌరిపెద్ది రామసుబ్బశర్మ, అధ్యా. సం. 1 పు)
(అధ్యా రేకు. సంఖ్య 35. సం. 1. సంకీ. 218)
'తట తటన నీటిమీఁదట నాలజాలంబు
లటునటుఁ జరించవా యీఁది యీఁది'
(అధ్యా. రేకు సంఖ్య. 62. సం. 1 సంకీ. 321)

'అరయఁ జంచలముచే నాలజాలంబు వలెఁ
దిరుగ దొరకొనియెఁ దన దేహము'

ఈ పదం నిఘంటువులలో కానరాలేదు. అలజాలంబు - నీరు దండిగా నిండినప్పుడు, దానిపైన మూతి దగ్గర, తోక దగ్గర రెండు రెండు పొడవైన వెంట్రుకలు కలిగి, సన్నని శరీరంతో (సాలెపురుగులా) ఈదులాడే జలచరమా - అనిపిస్తాంది. నీటి ప్రవాహంలో కోలాహలంగా తిరుగులాడే ఈ జల జంతువుల ఆటే కాబోలు, నేటికి చాలా ఉత్సాహంతో చెలరేగిన కార్యక్రమాన్ని చెప్పేటప్పుడు 'అలజాలంగా ఉంది' అని వ్యవహారంలో ఉంది.

ఈ అర్థాన్ని పాటల్లోని ప్రకరణాన్ని బట్టి మాత్రమే నిర్ణయిస్తారు.

ఆపోదము:

(వేటూరి ఆనందమూర్తి. "తాళ్ళపాక కవుల పదకవితలు భాషా ప్రయోగ విశేషాలు" పు. 402)

తాళ్ళపాక వారీ పదాన్ని ఆసోదము, అసోద్యము, అసోదాలు, ఆసోదకాడు, ఆసోదకత్తె మొదలైన ప్రయోగాలను బ్రయోగించిరి. ఈ పదాన్ని తక్కిన తెలుగు నిఘంటువులు గ్రహించకున్నా, బ్రౌణ్య మిశ్ర మాండలిక పదకోశం మాత్రం 'ఆసోద for అసూదా - N.S. Rest. Respose Refreshment. విశ్రాంతి. సేద దేర్చుకోవడము' అని వివరించింది. పారశీక భాషాపదం Contentment, happiness హోయి, పరితృప్తి అని దీనికర్థం. వీరి ఈ ప్రయోగాలు చూడండి.

"పవ్వళించి నామీఁద పయ్యెదకుంబెనఁగేవు - వెడగు
నీ యాసోదాలు విడు విడవోయి" (3-560)
"కా నీవయ్యా దానికేమి కలది కలట్టయ్యాని
అనుకొని యిఁక నెంత ఆసోదమో"(3-631)

"వాసితోడ సేవలు సేయఁగా
అసోదకత్తెని యందువుగా" (3-126)

"ఆసోద కాఁడవు నీ వన్నిటను
ఆ సుద్దులే మడిగీ నాన తీయవయ్యా" (3-622)

పై ప్రయోగాలలో ఆసోద - వాంఛ, కోరిక అనే అర్థాలు భాసిస్తున్నాయి. "ఆసోదము సం. xix సంకీ. 18" ఆసోదకాఁడవు నీకు నాండ్లుఁబాతా. ఇది 'ఆస్వాద' శబ్దభవమని పండితులొక్కరు సూచించిరి. అచోద్య భవమా? అని మేమనుకొనుచుంటిమి. "రమణీయత" అర్థం కావచ్చును.

—రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ.

'నిరుధాన'

పుట.1. అవతారిక "నిరుధానకు"

"....అది మొదలుగాను శాలివాహన శక వరుషంబులు ౧౪౨౪ అగు నేఁటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బ. ౧౨ నిరుధానకు..."

ఇది సంకీర్తన తొలి రాగిరేకులోని అవతారికలో ఉన్న వాక్యము. "ఈ శబ్దము అపరిచితము. శ్రీ ప్రభాకరశాస్త్రి గారు 'నిరోధానకు?' తిరోధానకు? అని సందేహముతో పాఠము సూచించిరి. 'సరిగా' అను నర్థమున ప్రయోగించినట్లున్నది. ఇది ఇంకను అన్వేక్షణీయము" అని రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు తెలిపినారు. (శృం.సం. xii. పు. 1. 1956. T.T.D.). "నిరుధానము అనగా చనిపోవు అని అర్థమున ప్రయోగించినట్లున్నది." అని అర్చకం ఉదయగిరి శ్రీనివాసాచార్యులు గారు పేర్కొన్నారు. (శృం.సం. xv పు. 1. 1961 T.T.D.) "ఈ పదము నిరోధ శబ్దమునకు సంబంధపడినది. నిర్యాణము = వరకునను నర్థమునఁబ్రయోగింపబడినది. (నిరోధము=వినాశము) అని పి.టి. జగ న్నాథరావుగారు తెలిపినారు. (శృం.సం. xviii పు.1 1964. T.T.D.). "ఈ శబ్దము 'నిరోధ' నిరుద్ధ శబ్దములకు వ్యావహారిక రూపముగ కానవచ్చుచున్నది. అడ్డగింపు, అవధి అని యర్థము. ఆనాఁడు కడపటి దినమని తాత్పర్యము. అవధి అను నర్థములో 'ఈ విరుద్ధమునకుఁ గుశలంబు మాకు' అను తరిగొండ వెంగమాంబగారి ప్రయోగము దీనికి సహాయపడుచున్నది. (విష్ణు పారిజాతము సాహిత్య అకాడెమీ. పు. 55) నేనీ ప్రయోగ మివ్వగా శ్రీమాన్ రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ గారు "నిఱుత్తం" అను అరవపదము కూడ "నిలుపు" అను నర్థముతో దీనికిసహాయపడుననిరి." అని గౌరిపెద్ది రామసుబ్బ శర్మగారు చర్చించి నారు." (శృం.సం. xxii పు.1. 1975. T.T.D.) అన్నమాచార్యుల సంకీర్తనల్లో గాని మరి ఇతర తాళ్లపాక కవుల వ్రాతలలోగాని నిరుధాన శబ్దప్రయోగం నా కంటికి కనపడలేదు. ప్రసిద్ధ నిఘంటువులలోను

పూర్వకవి ప్రయోగాలలోను ఈ శబ్దము కానరాదు. కొన్ని శాసనాలలో 'నిరుధాన' శబ్దం గోచరిస్తుంది.

(i)"......మా (సీమం) జెల్లే నగం బాలికిని ఒడంబడను అథ(న్) ముగొని యాదినం నిరుద్దానకు యాస్తానానకూజెల్లే అటువంటి మానగం (వృత్తి మేర సైతమైన అష్టభోగ తేజ సామ్యతలుంను) ఈ దినం ఆరభ్యంగాను......." (No. 6 (A.C. No. 404 of 1904) చిలుముకూరు, కమలాపురం తాలూక, కడపజిల్లా, అగస్త్యేశ్వరస్వామి కోవెలలో, హరి హరరాయులు II. 1382 A.D.)

(ii) "విరోధి సంవత్సర కాతిన్క మాసం మొదలు నందన సంవెత్సరం ఆషాఢమాస (ని) రుద్దానకు కానికెంగా నమ పిన్ంచిన ౧౯౪౧౦" నైవేద్యానకు సమపిన్ంచిన ౧౫౦ ఉభయం ౧౫౬౫ పితాంబర ౧కి తట్టు ౧ కిన్ని చెఱుగులు నికిన్ని తిరు (మ) హారాల కిచ్చిన....."

(No. 97 (A.C. No 542 of 1919. చిన్నకాంచీపురం, చెంగల్పట్టు జిల్లా అరుళాళ పెరుమాళ్ కోవెలలో అచ్యుత. క్రీ.శ. 1532)

(iii) ".....రం శ్రావణ. బ ౧౦ నిరుధానకు కానికగాను నమ పిన్ంచిన....."

(No 98 A.R.No. 158 of 1924) కాళహస్తీశ్వర దేవాలయం అచ్యుత. క్రీ.శ. 1532)

(iv)"......సదాసివ దేవమహారాయలుంగారు మాకు అమర నాయ కంరానకు పాలించిన మిరుతూరి గ్రామానను స్వామికి పూర్వాన చెల్లివచ్చే క్షేత్రం హస్సాక్షి ప్రమాణం కొలపాటి.... యి నిరుధానకు చెల్లివచ్చే క్షేత్రమును"

(No. 161 (A.R.No. 409 of 1426) మిడుతూరు, కర్నూలు జిల్లా చెన్నకేశవస్వామి కోవెల. సదాశివరాయులు. క్రీ.శ. 1547)

ఈ ప్రయోగాలను పరిశీలిస్తే 'నిరుధాన', 'నిరుద్ధాన' రెండు రూపాలు గోచరిస్తాయి, నాటి వ్యావహారిక రూఢియో లేక వ్రాయసగాని

సంస్కారమో. 'నిరుద్ధమునకు' అనే తరిగొండ వెంగమాంబ ప్రయోగం కూడ దీనితో పోలుతుంది. నిరుద్ధమునకు > నిరుద్ధానకు > నిరుధానకు కావడంలో వింతలేదు. నిరుధ్ ni-rudh, P.Ae-runaddhirunddhe: to hold back, stop, hinder, shit up, confine, restraine, check, suppress, destroy. R.V. etc., etc., to keep away, ward off, resume, R.V. Br., to surround or invest (a place) Rajat; Bh.P., to close (lit. 'a door' or fig 'heart', mind etc.,) M.Bh. Kar & C., to catch or overtake Mrich. i.20 (A Sanskrit English Dictionary - Sir Morein Monie Williams. First Edition. 1899) ఈ చర్చ శబ్దం వరకు సరిపోయింది. అర్థ నిర్ణయం చేయవలసి ఉన్నది. సర్వశ్రీ వేటూరి, రాళ్ళపల్లి, ఉదయగిరి, జగన్నాథ రావుల సూచనలు ఈ శబ్దార్థానికి సరిపడవు. గౌరిపెద్దివారు చేసిన సూచన కొంత సబబైనది. శాసనస్థమైన ప్రయోగాలను పరికిస్తే 'ఈ దినం దాక', 'ఆషాఢ మాసం వరకు,' 'బహుళ దశమిదాకా', 'యీ తిథివరకు' అనే అర్థాలే పొసగుతున్నవి. పైపెచ్చు నిరుధాన శబ్దం దినాన్నో, తిథినో అనుసరించి వస్తున్నది. సంకీర్తన రాగిరేకులోని వాక్యంలో కూడ 'ఫాల్గుణ బహుళ ౧౨ నిరుధానకు' అని తిథిని అనుసరించినట్లే ఉన్నది. ఈ చర్చలను గురువర్యులు శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ గారికి లేఖమూలంగా తెలిపినప్పుడు వారు దయతో పరిశీలించి ఉత్తరం వ్రాసినారు. దాన్ని యథాతథంగ ఇక్కడ పొందుపరుస్తున్నాను. "బెంగుళూరు - 41, 26.7.77 చి.శ్రీ. శ్రీనివాసుల శెట్టికి మంగళాశాసనాలు. ఉభ.రి. నీ జాబు 22.7.77 ది. చేరి చాలా సంతోషించినాను. ఉద్యోగవ్యాజముతో నానా క్షేత్ర తీర్థ సేవ చేయగలిగితివి. ఆ వ్యాజం కూడ నిండుగా నెరవేర్చుకోగలిగినావు. అందుకు నా హార్దాభినందన పూర్వకమైన ఆశీస్సులు. నీ శ్రద్ధా వ్యాసంగాల మూలమున తాళ్ళపాక సారస్వతం పరిపుష్టమై నిలువగలదు. ఇతరులెవరు గమనించినా గమనింపక పోయినా 'తృప్తాం తర్పయిష్యేం' అని పేర్కొనబడిన శ్రీ శ్రీనివాసులు గలరు." నిరుధా

నకు శబ్దార్థం నీ పరిశీలనలో స్థిరమైనది. 'నిఋత్తం' అనే తమిళపదము నిఋతం -నిరుధంగా పరిణమించేది ఆ భాషలో సహజం. నిరోధ-నిరుద్ధ శబ్దాలకు ఆ యర్థంలో సంస్కృత వ్యవహారం కానరాదు. తెలుగులోను క్వాచిత్కముగానే ఒకప్పుడుండి ఊడిపోయిన దనిపిస్తుంది. ఎట్లైనా అర్థభేదం లేదు. ఇట్టి పదాలెన్ని కాలక్రమంలో ఊడిపోయి నవో ప్రాచీన వాఙ్మయం పరిశీలిస్తే తెలుసుకోగలము. తమిళంలోను నాటినేటి మాటలలో ఎక్కడైనా వాడుకలో నుండునేమో పరిశీలింప దగును."

ఇక్కడంతా క్షేమం. శ్రీ శ్రీనివాసుల కృప మీ క్షేమాన్ని తెల్పుము

మంగళాశీస్సులు

(సం.) రా అ.కృ.శర్మ.

ఈ చర్చను ఇంతటితో ముగిద్దాం.

దేవస్థానం యేలుబడిలో ఉన్న రాగిరేకులన్నీ యథాతథంగా ఫొటో స్టాట్ కాపీలు తీసి వీనిని శాశ్వతంగా భద్రపరచవలసి ఉంది. పరిష్కరణ పేరుతో కొన్ని మార్పులు, చేర్పులు కూడ తప్పని సరిగ జరిగినవి. ప్రామాణికమైన పరిశోధనలు జరగడానికి ప్రాథమిక ఆధారమైన ఈ రేకులలోని వ్రాతలను పరిశీలింపవలసి ఉన్నది. దేవస్థానం యాజ మాన్యం చిన్నవి, పెద్దవి అన్నీ కలిసి సుమారు మూడువేల దాకా ఉన్న ఈ రాగి రేకుల ఫొటోస్టాట్ కాపీలు తీయించే ప్రయత్నంలో ఉన్నారు. రేకులోని వ్రాతకు ముద్రణ కెక్కిన పాటలకు ఉన్న తేడాను గమనింపగలరు.



శుభమస్తు। శ్రీమతే రామానుజాయ నమః స్వస్తిశ్రీ జయాబ్ద్యు[1] దయ శాలివాహన శక వరుషంబులు 1346 అగునేటి క్రోధి సంవత్సరమందు తాళపాక[2] అన్నమాచార్యులు అవతరించిన పదారు యేండ్లకు తిరువేంగళ నాథుఁడు ప్రత్యక్షమైతేను అది మొదలుగాను శాలివాహనశక వరుషంబులు 1424 అగు నేటి దుందుభి సంవత్సర ఫాల్గుణ బ. ౧౨ నిరుధానకు తిరువెంగళనాథుని మీఁదను అంకితముగాను తాళపాక[3] అన్నమాచార్యులు విన్నపము చేశిన[4] శృంగార సంకీర్తనలు. శ్రీవేంకటేశాయనమః

శ్రీరాగం వల్లవి యేవ్వారి కేవ్వారు యెక్కడికి నెక్కడ నీవు మాకు నిఁకనేల నిజమైనాఁడెవ్వరా అద్దమ రాతిరి దాఁకా నందు నిందు నుండి వచ్చి వొద్దువోరా నీకు నింత వొలశినొల్లములు[5] నిద్దుర గంటికి లేక నీకు నుండ వారమా వొద్దిక చాలనివారముండినానుండితిమి ౧ వేఁకమైన పరితాప వేదనఁ బొరలలేక కాఁక వుట్టి[6] తిరిగేవు కన్నుగానలేక యేఁకట దీరఁగ[7] నీక నెందరు గలరని వోఁకల వులునుక ఉవులఁ బుచ్చవలెనా ౨ అందగాఁడ తిరువేంకటాద్రీశ పెక్కిండ్ల విందవై నీ వొకతెపై పెచ్చఁదన మున్నదో[8] మందె మేళమున నీతో మాటలాడితిమిగాక కందువ మన్నన చాలు కలకాలమెల్లనూ[9] ౪

భైరవి[10] వల్లవి గందము వూశేవోలే కమ్మని మేన యీ గందము నీమేని తావికంటే నెక్కుడా అద్దము చూచే వేళే అప్ప టప్పటికిని అద్దము నీ మోము కంటే నవురూపమా వొద్దిక[11] తామెర[12]విరి నొత్తేవు కన్నులు నీ గద్దరికన్నులకంటే కమలము ఘనమా ౧ బంగారు పెట్టేవేళే వడఁతి నీమెయి నిండా బంగారు నీ తనుకాంతి వతి వచ్చీనా[13] వుంగరా[14] లేటికినే వొడికవువేళ్ల వెంగలి మణులు నీ వేలి గోరఁబోలునా ౨ నవరమేఁటికినే జడియు నీ నెరులకు నవరము నీ కొప్పు సరివచ్చీనా । యి వలఁజవులు నీకు నేలే వేంకిటవతి నవర నీకెమ్మోవి[15]చవికంటేనా 3 ।

ముద్రిత ప్రతి:

1 జయాభ్యుదయ
2 తాళ్లపాక
3 తాళ్లపాక
4 చేసిన
5 వలసినొల్లములు
6 కాకవుట్టి
7 యేఁకట దీర
8 పెచ్చఁదన మున్నదా
9 కలకాల మెల్లను
10 భైరవి
11 ఒద్దిక
12 తామర
13 ప్రతివచ్చీనా
14 ఉంగరాలేటికివే
15 నవరని కెమ్మోవి

ఇప్పటికే గ్రంథం పెరిగింది. పూజ్యులు గురుతుల్యులు కీ.శే. గౌరిపెద్ది రామసుబ్బశర్మగారితో, వారి పరిష్కరణ కార్యంతో ప్రత్యక్ష సంబంధమున్న నాకు, ఈ విధంగా వారు అసంపూర్ణంగ వదలిన 32వ- సంపుటాన్ని పూర్తిచేసే భాగ్యం కలిగింది. ఆ సౌభాగ్యాన్ని ప్రసాదించిన శ్రీనివాసునికి, ఆ శ్రీవారి ప్రతినిధి శ్రీ ఎం.వి.యస్ ప్రసాద్ గారికి నా కైమోడ్పులు. అన్నమాచార్య ప్రచార కార్యక్రమాలను తొట్ట తొలుత నాతో చేయించిన దేవస్థానం యాజమాన్యం అన్నమాచార్య ప్రాజెక్టు సంస్థాపకసంచాలకులుగ నన్ను నియమించిన అధికారులు, మళ్ళీ మూడవసారి అన్నమయ్య కార్యకలాపాలతో సంబంధాన్ని కలిగించారు. "నేమానఁబాడే వాఁడను నేరము లెంచకుమీ, శ్రీ మాధవ నేనీదాసుడ శ్రీవేంకటేశుఁడవయ్యా" అని అన్నమయ్య గొంతుతో శ్రుతి కలపడమే నేను చేయగలిగిన పని. కొండలయ్య లీలలు ఊహాతీతాలు

ఈ 32వ సంపుటం వ్రాతప్రతిలో శ్రీ గౌరిపెద్ది గారి వ్రాతతో బాటు చి. జూలకంటి బాలసుబ్రహ్మణ్యం చేతి వ్రాత కూడ ఉంది. రేకులతో పోల్చినప్పుడు కనిపించిన వ్రాయసగాని తప్పలను అక్కడక్కడ క్రీగీతతో సూచించినాను పీఠికతోబాటు విశేషానుబంధాన్ని చేర్చినాను విషయవిస్తరభీతితో నేను క్లుప్తంగ శబ్దార్థ తాత్పర్యాల చర్చ చేసినాను. ముందు ముందు సంపుటాలలో మరికొన్ని అంశాలను విపులంగ చర్చించే అవకాశం కలుగుగాక. 1979లో తయారైన ఈ వ్రాతప్రతిని ఇంతకాలం భద్రపరచి పరిష్కరణ ప్రకటనల కోసం నా కప్పగించిన సప్తగిరి సంపాదకులు శ్రీ కె సుబ్బారావు గారి అప్పు తీర్చుకోలే నిది. ఈ సంపుటం ముద్రణ విషయంలో తగు ప్రోత్సాహాన్నిచ్చిన దేవస్థానం పౌరసంబంధాల అధికారి డాక్టర్ రావుల సూర్యనారాయణ మూర్తి గారికి, శ్రద్ధాభిమానాలతో నాకు అనుకూల్యాన్ని కలిగించి గ్రంథ ప్రకటనలో తోడ్పడిన ప్రెస్ అధినేత శ్రీ విజయకుమార్ రెడ్డిగారికి, వారి సిబ్బంది శ్రీ గోవిందరాజ ప్రభృతులకు నా ధన్యవాదాలు. ఈ

ప్రూఫులు దిద్దడంలో నాకు సహకరించిన ఆత్మీయ మిత్రులు చేట్లూరు శేషాద్రికి, నా కుమార్తె చి వైజయంతికి మంగళాశాసనాలు.

ఎన్నో నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టి మావంటి వారిచే ఈ పనులు చేయిస్తున్న దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ తిక్కవరపు సుబ్బరామిరెడ్డిగారికి, సభ్యులకు మరొక్కమారు నమస్కరిస్తూ ఆ అన్నమయ్య జీవనాయికతో పాటు నేనూ పాడుకొంటాను.

ఇంకనైనఁ గరుణించ వేమయ్య శ్రీ
వేంకటేశ మా ఇంటికి విచ్చేయవయ్యా.
చింతాజలధి దాఁటఁజెక్కుచేయి తేపసేసి
కాంత నీకెదురు చూచీఁగదవయ్యా
కొంతవుఁగోరికలనే కొండ వాఁకఁదన జడ
ఇంతలో నిచ్చెన సేసీ నిది చూడవయ్యా
వెడ చింతజీఁకటికి వెలుగుగా నిట్టచూపు
కడఁగి పంజువట్టె రాఁగదవయ్య
అడరి తమకమనే అడవి దాఁట నిట్టూర్పు
యెడ గుఱ్ఱముగఁజేసి యెక్కె నిదె కోవయ్యా.
మదనానలంబార్చ మంతనానఁ జెమటల
నదులు వరపి నిన్ను నవ్వెనయ్య
యిదివో శ్రీవేంకటేశ యింతలోఁగూడఁగ నిన్ను
మదిరాక్షి నీ పొందు మరవలేదయ్యా. (32-17)

భవదీయుడు,
కామిశెట్టి శ్రీనివాసులు.
ప్రాజెక్టు అధికారి, రికార్డింగు విభా
తి.తి. దేవస్థానములు.

తిరుపతి,
25-6-1992.

విశేషానుబంధం

సం.3 అహోబలేశ > ఔభళేశ. అహోబలం ప్రధాన నరసింహ క్షేత్రం. కర్నూలు జిల్లా ఆళ్లగడ్డకు సమీపంలో ఉంది. అహోబలాన్ని 'ఓబులం' అని వ్యవహరిస్తారు. అహోబలం, అహోబిలం అని రెండు పేర్లు ప్రచారంలో ఉన్నాయి. 'భ' మహాప్రాణం 'ళ' మూర్ధన్యం వ్యవహారంలో చేరినవే. 'వోఁగు నూతులు' కడపకు సమీపంలో పులివెందల మార్గంలో ఉన్న నృసింహ క్షేత్రం. అన్నమాచార్యులు ఈ స్వామి మీద చాల పాటలు పాడారు. ఈ క్షేత్రాన్ని నేడు 'వేయి నూతుల కోన' అని వ్యవహరిస్తారు. కడప ప్రజలకిది వనభోజన విహారస్థలము.

సం.6 'మెస్త్రిరా', 'నిలరా' 'పదరా' అన్నమయ్య వ్యావహారిక భాషోద్యమానికి నిదర్శనాలు. 'జగతి కడు చెల్లుబడై నగినగి భాషించునట్టి నానుడి పలుకులు తగదన రహి చెడు'నని వారి విశ్వాసం. 'గుడిలోనే ఉందువు గాక' అని. పురుష బోధక ప్రత్యయం లోపించినది.

సం.13 'తగులఁదీసుట' తగుల తీయుట. తీయు> తీసు +ట భావార్థంలో.

సం.18 'జాజర' చర్చరీ శబ్దభవమని.

"వీణాగానము వెన్నెల తేట
రాణ మీరగ రమణుల పాట
ప్రాణమైన పిన బ్రాహ్మణు వీట
జాణలు మెత్తురు జాజర పాట"

— నాచన సోమనాథుని వైజయంతీ విలాసం

వెన్నెలరేల కన్నెపిల్లలు గుంపులు గుంపులుగ చేరి చప్పట్లు చరుస్తూ చేసే బృందగానం.

సం.26 'తీపులంబెట్టితి' తీపులంబెట్టు. "సీ. తెల్లగ్రుడ్డులు తేలగిల్లి తీపులు పుట్ట దోషముల్ పొందుగందొట్టగిల్ల" కవిక. 5 ఆ. యాతన. (శ.ర.)

సం.37 'బతిమి వొయ్యీనా' బతము వై.వి. వ్రతము కళా.పూ. 'సమీపంలో ఉన్నంత మాత్రాన వ్రతం చెడిపోతుందా' అనే అర్థంలో

సం.39 'ఎక్కినవానికేనిగె గుజ్జె' ఎక్కనంతవరకు ఏనుగ ఎత్తుగనే ఉంటుంది. ఎక్కిన తర్వాత ఏనుగ పొట్టిదే ఔతుంది. 'ఏనిగె' 'ఏనుగ' వ్యావహారిక రూపం.

సం.64 'మాంచనోలు', 'మాచనవోలు' అని వ్యవహారం. అక్కడ అధిష్ఠాన దైవతం చెన్నకేశవస్వామి.

సం.66 'బంటి' లోతు యొక్క ప్రమాణం. (గ్రామ్యం), నీళ్ల కొలదిని దెలిపెడి ప్రత్యయము (శ.ర.) 'చన్నుల బంటి' అనిగూడ ప్రయోగం.

సం.68 'నాచుబొమ్మచారితనము' నాచు: దొంగ (గ్రామ్యం) దొంగ బొమ్మచారి అంటే 'దొంగ బ్రహ్మచారి' బ్రహ్మచర్యము యథార్థం కాదు.

సం.70 'చెతురుండ' 'చతురుండ' వ్యావహారిక రూపం. 'నట్టుకొట్టు' ఆలస్యముచేయు (గ్రామ్యం).

సం.71 'ముగిఇంచ' పదమధ్యంలో 'ఇ' అచ్చుగ వ్రాయడం ఈ రేకులలో సర్వసాధారణం.

సం.86 "పుప్పు గప్పురము వలె వుండకుండీనా". అన్నమయ్య నాటికే ఈ ప్రయోగం ప్రచారంలో ఉంది. వేమన్న నీతి పద్యాలద్వారా ఇది బహుళ ప్రచారాన్ని పొందింది.

సం.87 'పోరచి' వ్యర్థము, నిస్సారము. గ్రామ్యం. భారత ప్రయోగం. ఆది. ఆశ్వా 5. 161. 'నాఁడి ముత్యాలు'

సం.102 నిత్యానపాయిని అలమేలుమంగ ఉరమున కాపురమున్నందుకు ఆమాత్రం స్వామికి ప్రణయసపర్యలు చేయ వలసిందే. అన్నమయ్య మనోహరభావాలకు ఈపాట మచ్చు తునక.

సం.105 'మొఱఁగించి' కంఠస్వరము, కూత

సం.108 'బూతునఁదిట్టుదు' చెడ్డమాటలలో తిట్టడం. బూతు, తిట్టు రెండిటికి చెడ్డమాట అనే అర్థమున్నా నేటి రాయలసీమ వ్యవహారంలో 'తిట్టే'; 'బూతు' లేదు.

సం.112 పతితో పంతములేల ప్రణయానికి ముందుపడవమ్మా అని ఈ భక్తుడు అలమేలుమంగను బుజ్జగిస్తున్నాడు.

సం.117 తాను కరఁగి పతిని కరగించి ఉరమెక్కి నిలిచిన అల మేల్మంగ.

సం.119 అలమేలుమంగతో రథమెక్కి తిరిగే పురుషోత్తముడు, రథోత్సవ వర్ణన.

సం.121 'అంగజ సాముల'చేత అంగజగురుని మురిపించిన అల మేలుమంగ.

సం.124 పతిని మాటలతో, పాటలతో, ఆటలతో సయ్యాటలతో వశం చేసుకొన్నే అలమేలుమంగ.

సం.126 రతులలో తేలి పవ్వళించిన తిరుపతి గోవిందరాజ స్వామిని వర్ణించేది.

సం.134 'ప్రేరేఁతుఁగాని' 'ప్రేరేపించెదవుగాని' అని

సం.136 అన్నమయ్య యశోదమ్మ పిలుపు. చిన్ని కృష్ణయ్య లీలా విలాసాలు.

సం.140 'సుసరమయిన'. సుసారము: సరళమైన. (గ్రామ్యం)

వెన్నెలరేల కన్నెపిల్లలు గుంపులు గుంపులుగ చేరి చప్పట్లు చరుస్తూ చేసే బృందగానం.

సం.26 'తీపులఁబెట్టితి' తీపులఁబెట్టు. "సీ. తెల్లగ్రుడ్డులు తేలగిల్లి తీపులు పుట్ట దోషముల్ పొందుగఁదొట్టగిల్ల" కవిక. 5 ఆ. యాతన. (శ.ర.)

సం.37 'బతిమి వొయ్యీనా' బతము వై.వి. వ్రతము కళా.పూ. 'సమీపంలో ఉన్నంత మాత్రాన వ్రతం చెడిపోతుందా' అనే అర్థంలో

సం.39 'ఎక్కినవానికేనిగె గుజ్జె' ఎక్కనంతవరకు ఏనుగ ఎత్తుగనే ఉంటుంది. ఎక్కిన తర్వాత ఏనుగ పొట్టిదే ఔతుంది. 'ఏనిగె' 'ఏనుగ' వ్యావహారిక రూపం.

సం.64 'మాఁచనోలు', 'మాచనవోలు' అని వ్యవహారం. అక్కడ అధిష్ఠాన దైవతం చెన్నకేశవస్వామి.

సం.66 'బంటి' లోతు యొక్క ప్రమాణం. (గ్రామ్యం), నీళ్ల కొలదిని దెలిపెడి ప్రత్యయము (శ.ర.) 'చన్నుల బంటి' అనిగూడ ప్రయోగం.

సం.68 'నాచుబొమ్మచారితనము' నాచు: దొంగ (గ్రామ్యం) దొంగ బొమ్మచారి అంటే 'దొంగ బ్రహ్మచారి' బ్రహ్మచర్యము యథార్థం కాదు.

సం.70 'చెతురుఁడ' 'చతురుఁడ' వ్యావహారిక రూపం. 'నట్టుకొట్టు' ఆలస్యముచేయు (గ్రామ్యం).

సం.71 'ముగిఞంచ' పదమధ్యంలో 'ఞ' అచ్చుగ వ్రాయడం ఈ రేకులలో సర్వసాధారణం.

సం.86 "వుప్పు గప్పురము వలె వుండకుండీనా". అన్నమయ్య నాటికే ఈ ప్రయోగం ప్రచారంలో ఉంది. వేమన్న నీతి పద్యాలద్వారా ఇది బహుళ ప్రచారాన్ని పొందింది.

సం.87 'పోరచి' వ్యర్థము, నిస్సారము. బ్రౌణ్యం. భారత ప్రయోగం. ఆది. ఆశ్వా 5. 161. 'నాఁడి ముత్యాలు'

సం.102 నిత్యానపాయిని అలమేలుమంగ ఉరమున కాపురమున్నం దుకు ఆమాత్రం స్వామికి ప్రణయసపర్యలు చేయ వలసిందే. అన్నమయ్య మనోహరభావాలకు ఈపాట మచ్చు తునక.

సం.105 'మొఱఁగించీ' కంఠస్వరము, కూత

సం.108 'బూతునఁదిట్టుదు' చెడ్డమాటలలో తిట్టడం. బూతు, తిట్టు రెండిటికి చెడ్డమాట అనే అర్థమున్నా నేటి రాయలసీమ వ్యవహారంలో 'తిట్టే'; 'బూతు' లేదు.

సం.112 పతితో పంతములేల ప్రణయానికి ముందుపడవమ్మా అని ఈ భక్తుడు అలమేలుమంగను బుజ్జగిస్తున్నాడు.

సం.117 తాను కరఁగి పతిని కరగించి ఉరమెక్కి నిలిచిన అల మేల్మంగ.

సం.119 అలమేలుమంగతో రథమెక్కి తిరిగే పురుషోత్తముడు, రథోత్సవ వర్ణన.

సం.121 'అంగజ సాముల'చేత అంగజగురుని మురిపించిన అల మేలుమంగ.

సం.124 పతిని మాటలతో, పాటలతో, ఆటలతో సయ్యాటలతో వశం చేసుకొన్నే అలమేలుమంగ.

సం.126 రతులలో తేలి పవ్వళించిన తిరుపతి గోవిందరాజ స్వామిని వర్ణించేది.

సం.134 'ప్రేరేఁతుఁగాని' 'ప్రేరేపించెదవుగాని' అని

సం.136 అన్నమయ్య యశోదమ్మ పిలుపు. చిన్ని కృష్ణయ్య లీలా విలాసాలు.

సం.140 'సుసరమయిన'. సుసారము: సరళమైన. (బ్రౌణ్యం)

ప్రమాణాలు చూపిన తి.తి.దే. ఆళ్వారు దివ్య ప్రబంధ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి శ్రీ వరదరాజన్‌గారి నివేదిక (19-6-92).

PUSHPA MANDAPAM

Pushpa Mandapam is a name first mentioned for Tirumala in Acharya Hridayam of Acharya Alagiya Manavala Perumal Nayanar (14th Century) while describing the ups and downs of one s caste in doing service to God. Here the commentator Acharya Manavala Mamunigal refers Tirumala as Pushpa Mandapam where Kurumbarutha Nambi did kainkarya by way of offering sand flowers, that was accepted by the Lord. Here the Acharya quotes a line in Nammalvar's Tiruvoymozhi that speaks the greatness of Tirumala and for giving the name Pushpa Mandapam To quote. సిందుప్పూ మగి తిరువేంగడం The famous commentator Acharya Nambillai narrates Alwar's inner thought thus:

Nitya Suris (Celestials) in Paramapada with their King Vishvaksena came down, in their strength, to serve the Lord at Tiruvengadam. Having seen Lord's simplicity (souseelya) in showing His attributes to living creatures like elephants monkeys, lions and so on on the Hill, Nitya Suris get swept off their feet by the Lord's amazing simplicity and the extraordinary (अप्राकृत) flowers/garlands, brought by them to be offered to Lord, drop from their hands unnoticed and scattered on the floor of the Hills and immediately blossomed without fading. Such is the greatness of Tirumala where the flowers even though brought from Paramapada

but for the relationship and naturality of Tirumala it blossomed so beautifully than the buds in plants.

Hence Pushpa Mandapam is the name adorned to Tirumala Kanchi Sri P B A Swami also wrote in his commentary that because of Alwar s description the name Pushpa Mandapam is adorned to Tirumala

In S V Ithihasamala there is a mention that in chapter 9 of Varaha Purana that a flower garden was established by a devotee Ranga Dasa apart from mentioning Nambi story in Tirumala Ozhugu later on by Yamuna Ananthalwar and so on

సం.208 'వుప్పతించి, ఉప్పతించు ఓర్వక ఆడిపోసుకొను 'వోవలు సేసేవు' ఓవు. To fit to be agreeable సరిపడు, ఒవ్వు, (బ్రౌణ్యం)

సం 212 'ఒరయించు' పరీక్షించు

సం.213 'దిచ్చరి' వ్యభిచారి.

సం.215 'ఏరాలిఁ' ఏరాలు. దే.వి. (ఎరవు+ ఆలు) తోడికోడలు (శ ర.). 'కరికుంభజగన' కరికుంభములవంటి జఘనాలు (పిరుదులు) జఘనాన్ని కరికుంభాలకు పోల్చడం విలక్షణం.

సం.246 చూడికుడనాచారి చూడికుడుత నాచారి. తమి. శూడి కుడుత్తనాచ్చియార్. (కురులకు) అలంకరించుకొని ఇచ్చిన (సమర్పించిన) అమ్మవారు

సం.260 'వొడ్డాఁబెట్టా మాటలాడ' ఒడ్డా: పందెమిడుట.

సం 263 'కణజముగాఁగట్టి' ధాన్యం పోసే గాదె

సం.276 ఈ ప్రహ్లాదవరదుడు అహోబల లక్ష్మీనరసింహస్వామి.

సం.277 ఈ విట్ఠలుడు పండరంగి దేవుడో మరేవూరవెలసిన వాడో. అన్నమయ్య సంచారంలో ఎక్కడ తగిలినవాడో.

సం.278 హంపీ విజయనగరంలో వెలసిన కృష్ణయ్య

సం.281 భూపతి చెర్వు. ఇది ఎక్కడో అంతుచిక్కలేదు.

సం.286 'అడియాలపుఁబులక' అడియాలము: గుర్తు, సంకేతం.

సం.299 'వూటుకూరి కోనేటిరాయ' రాజంపేటకు తాళ్ళపాకకు సమీపంలోని గ్రామం. అక్కడి దేవుని అన్నమయ్య కోనేటి రాయుడని వ్యవహరించాడు.

సం.319 'లగ్గదింపులు' Assault bafflers (these were stones kept upon fortresses to be rolled down upon the beseigers) కోటమీద నుంచి శత్రువులపైకి దొర్లించే బండలు (బ్రౌణ్యం).

సం.320 'నాఁటు చేసు' తాఁకుజేసు' తద్ధర్మక్రియలు చేయు > చేసు.

సం.329 'పొస్తకాన' పుస్తకాన.

సం.330 'మలకలు' మెలికలు-వంచన మాటలలో మెలికలు తిప్ప వద్దు.

సం.338 'తెలుతము' తెలియచేయుదుము. తెలుచు ధాతువు తెల్లముచేయు అనే అర్థంలో (బ్రౌణ్యం)

సం.345 'తెక్కలి' వంచకులు

సం.346 'చీటి వాసి తన బాస చేతికియ్యరే' తాను చేసిన ప్రతిజ్ఞ చీటిమీద వ్రాసి యివ్వడం.

సం.347 'సొంట్లు' దోషాలు (గ్రామ్యం) "వెంటనరుదెంచు తన మచ్చెకంటి తీరు, సొంట్లు సోదింపఁగడకంటఁజూచు కొనుచు. శుక 2. ఆ. (శ.ర.)"

సం.355 'చదువుతా' శత్రర్థంలో.

సం.384 పాటలు పాడుతూ అర్థాలు వివరించడం.

సం.404 వేంకటేశ్వరుడు కొండమీది గొల్లపల్లె దేవుడనీ వ్యవహారం.

సం 439 'కైలాటాలు' cf కలసి యిద్దరిలోనఁ గైలాటమిడుచు. అన్న శృం. మం) కైలాటము కయిలాటము. మాయోపాయము (శ ర.) ఈర్ష్యాకలహమని ప్రకరణార్థం.

సం.445 మనికితము. దే.వి. దుఃఖము. వి.పు. 7 ఆ (శ.ర.)

సం.446 ఒందిలి. దుఃఖము

సం.491 'ఇరుమొన సూది' రెండువైపుల పదునే.

సం.494 మేనబావపాట.

సం.533 'వొళవు' ఒళవు మర్మము. (గ్రామ్యం)

సం.540 'యీాణెమెట్లు' వీణమెట్లు.

సం.547 'కన్నులా నోరా వింటివి' సంభ్రమాశ్చర్యాలతో వినడం

సం 563 'నిజము నిష్ఠూరము' నిజము చెపితే నిష్ఠూరము అని వ్యవహారం.

* * *

శ్రీరస్తు

శ్రీ తాళ్లపాక

అన్నమాచార్యుల శృంగార సంకీర్తనలు

౨౬వ సంపుటము

స్వస్తిశ్రీ జయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు ౧౩౪౬ అగు నేఁటి క్రోధిసంవత్సరమందు, తాళ్లపాక అన్నమాచార్యులు అవతరించిన పదారుయేండ్లకు తిరువేంగళనాథుండు ప్రత్యక్షమైతేను, అది మొదలుగాను శాలివాహన శకవరుషంబులు ౧౪౨౪ అగునేఁటి దుందుభిసంవత్సర ఫాల్గుణ బ. ౧౨ నిరుధానకు[1] తిరువేంగళనాథునిమీఁదను అంకితముగాను తాళ్లపాక అన్నమాచార్యులు విన్నపముచేసిన శృంగార సంకీర్తనలు.

రేకు 1601 ముఖారి

పంతగాఁ డప్పటి నన్నుఁ బైకొననేలే
పొంత చెమటలలోనె వుంగుడయ్యేఁగాక | పల్లవి |

---

[1] ఈశబ్దము 'నిరోధ' 'నిరుద్ధ' శబ్దములకు వ్యావహారికరూపముగా గానవచ్చు చున్నది. అడ్డగింపు, అవధి అని యర్థము ఆనాఁడు కడచటిదినమని తాత్పర్యము, కీ. శే. ప్రభాకరశాస్త్రిగారూహించిన "సరియగు" అన్నునర్థము తాత్పర్యార్థము గావచ్చును. 'అవధి' అనునర్థములో "ఈ నిరుద్ధమునకుఁ గుశలంబు మాకు" అను తరిగొండ వెంగమాంబగారి ప్రయోగము దీనికి సహాయపడుచున్నది. సాహిత్య అకాడమీవారి విష్ణుపారిజాతము 55 పుట నే నీప్రయోగ మివ్వగా శ్రీమాన్ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు "నిఋత్తం" అను అరవపదముకూడ "ముగింపు' అనునర్థములో దీనికి సహాయపడునని. (గౌ.రా) 'నిరుధాన' మరికొన్ని శాసనపత్రాలు చర్చ, చూ అనుబంధము (కా శ్రీ.)

మక్కువలేనివిభుఁడు మాటలాడఁ బనియేమే
వొక్కమనసునఁ దానే వుండుఁగాక
చిక్కని నవ్వులతోనే సెలవి గొణఁగనేలే
వుక్కువలపుల నేనే వుమ్మగిలేఁ గాక పంత

మనసురానిపతి మముఁ దిట్టఁబనియేమే
తనరాజసముతోనే దైవారుఁగాక
కనుచూపుఁగోపముతో కాఁకపులకలతోనే
తనరూపు దలపోసి తమకించేఁగాక పంత

అలిగినరమణుఁడు ఆపపడి కూడనేలే
పిలిచినదాఁకా నుండి పెనఁగుఁగాక
చెలఁగి వేడుకతోడ శ్రీవేంకటేశుఁడు దానె
కలఁడు నాకు గతెని[1] కళదేరేఁగాక పంత

కాంబోది

దొడ్డవానితోడిపొందు దొరకినంత చాలదా
గొడ్డేరే మరికొంత కొసరూ వలెనా పల్లవి

తలఁచితి నపుడే తనరూపము మతి
కులికి కన్నులఁ గనుఁగొనవలెనా
బలిమి వీనెలోనఁ బాడితిఁ దనపదాలు
మలసి ఇంకా వేరే మాటలాడవలెనా దొడ్డ

నేసవెట్టితి నపుడే చేతులకొలఁదులను
మూసి మంతనాల నేను మొక్కవలెనా
ఆసల నారూపు వా(వ్రా?)సియంపితిఁ బటమునను
రాసికెక్క నే నింటికి రావలెనా దొడ్డ

---

[1] గతి+అని

కూరిమితో నపుడే కొనగోరఁ జెనకితి
కోరి వేరే కాఁగిట నేఁ గూడవలెనా
అరయ శ్రీవెంకటేశు నంటితి మీ మాఁట వింటి
నేరుపులు మీతోను నెరపఁగవలెనా దొడ్డ 2

సాళంగనాట

ఓభళేశ[1] వోఁగునూతులోభళేశ
శోభనము నీకు నాకు జోడుగూడెఁగాదా పల్లవి

వున్నతి గిరు లెక్కితి[2] వోఁగునూఁతులోభళేశ
యెన్నిక నాకుచగిరు లెక్కరాదా
యెన్నఁగ నిట్టూరుపులతో యేఁటికైనా నలసేవు
అన్నిటా నారతులలో నలయరాదా ఓభ ।

ఆకసము మోవ రూప మందితి విందరిలోన
ఆకసము నానడుము నంటరాదా
పైకొని వెన్నెలలోనఁ బతి గాఁగ నవ్వేవు
మేకొని నానరసాన మించి నవ్వరాదా ఓభ ।

తెరచి నోరు ముయ్యవు తియ్యని ఆసలతోడ
సారిది నామోవి చవిచూడరాదా
అరిది శ్రీవేంకటాద్రి నటు గూడి నేఁడీడ
నరసింహరూపమైతి నాటకము గాదా ॥ ఓభ । 3।

---

[1] అహోబలం సుప్రసిద్ధ నృసింహక్షేత్రం. కర్నూలు జిల్లాలో ఉన్నది. ఈ క్షేత్రాన్ని 'ఓబులం అని' అక్కడి స్వామిని ఓబులేశని స్థానికులు వ్యవహరిస్తారు. (కా.శ్రీ.)

[2] వివరణ అనుబంధంలో

ముఖారి

విన్నపము నాకటే విచ్చేసేది నాకటే
అన్నివనులాయ[1] మమ్ము నంపేవో అంపవో పల్లవి

చిత్తమెల్లా నిగిరించెఁ జెక్కులెల్లాఁ జెమరించె
కొత్తవలపు సతికి గోరమ్రాయను
జొత్తులవిభుఁడ నిన్నుఁ జూచినయప్పటినుండి
వత్తివలెనాయ మేను వచ్చేవో రావో విన్న

పరగ తురుము జారె పచ్చిపులకలు మీరె
పురుటుఁబాయము సతి కొమ్మదాయను
సరసాన నీవు నవ్వు చల్లినయంతటనుండి
యెరవాయ నిద్దురలు యెనసేవో లేవో విన్న

నిట్టూరుపులు రేఁగె నివ్వెరగు లవె మూఁగె
యట్టె కన్నెకాఁగిలి యింతాయను
గట్టిగా శ్రీవేంకటేశ కలసితివి యింతిని
వొట్టె యీడనే యెప్పుడు నుండేవో వుండవో విన్న 4

శంకరాభరణం

ఎక్కువైనదొర దాను యిల్లాల నేను
వొక్కటి గమ్మనీఁ దాను వోయమ్మ వెరతునే | పల్లవి

మొక్కితి నేఁ జేతులెత్తి మోనాన నుండితిని
చిక్కదేరె వింక నేమిసేయుమనీనే
పక్కన నవ్వితి నే నప్పటేఁ దలవంచుకొంట
యెక్కువతక్కువ లింక నిందులోన నేలే | ఎక్కు

[1] అన్ని వనులాయు.

దగ్గరి విడెమిచ్చితి దవ్వులనే నిలుచుంటె
సెగ్గువిడిచింక నేమిసేయుమనీనే
నిగ్గుల నిక్కి చూచితి నే నింటిలోని కేఁగితి
వెగ్గల మింతకు నెరవేసా లేలే ఎక్కు

పాదము లొత్తితిని పానుపుపైఁ బండితిని
సేదదేరె నిఁక నేమిసేయుమనీనే
ఆదరించి శ్రీవేంకటేశుఁ డిటు గూడె
వాదులెల్లఁ దీరె నిఁక వంతువాసు లేలే ఎక్కు 5

రామక్రియ

మేలుమేలు జాణవౌదు మెస్త్రిరా నిన్ను
పోలికెకు నవ్వితేనే యీమెలు సేసేవా పల్లవి

చేరలంతలు కన్నులఁ జిమ్మి తిట్టే విట్టైతే
మారుకుమారు దిట్టేఁబో మానరా నీవూ
కోరేటిదేవుఁడవైతే గుడిలోనే వుందుగాక
చేరి మొక్కినట్టివారిఁ జెఱఁగు వట్టేవా మేలు

నన్నుసేసి బొమ్మలనే జంకించే విట్టైతే
నిన్నుఁ గమ్మర జంకించే నిలరా నీవు
వున్నతపుదొరవైతే వూళ్లేలుదువుగాక
వన్నెలవిడె మిచ్చితే వావి చూచేవా మేలు

సంగడిఁ జేయిముట్టి సరసములాడే విట్టైతే
పంగించి నే నట్టేసేసేఁ బదరా నీవు
రంగుగ శ్రీవేంకటేశ రాజువలె నుందుగాక
వుంగిటి నిన్నుఁ గూడితే వురమెక్కించేవా | మేలు | 6|

రేకు 1602 శంకరాభరణం

తనిసితి మన్నిటాను దలవయ్యా
కనుసన్నలెల్లఁ గంటిఁ గానీవయ్యా పల్లవి

పిలువా నేరుతువు బిగియా నేరుతువు
పలికినపాటే చాలుఁ బట్టకువయ్య
చలమొ పలమొ చనవిమనవు[1] లింకఁ
గలిగినపాటే చాలుఁ గానీవయ్యా తని

కరఁగించ నేరుతువు కాకుసేయ నేరుతువు
వరుస నాఁడే చాలు వద్దువద్దయ్య
సరసమో విరసమో సారెసారె వినయాలు
యిరవైనపాటే చాలు యింతేలయ్యా తని

తత్తరించ నేరుతువు తరితీపు నేరుతువు
బత్తిగలంతే చాలు బాసలేలయ్యా
అత్తి శ్రీవేంకటపతి ఆదరించి కూడితివి
పొత్తు నత్తుఁ గూడె నింక బూటకమేలయ్యా తని 7

ముఖారి

చూతమువో నీబలిమి జోలి యింతేల
కాతరించి పడనేల కానీలే యిఁకను పల్లవి

---

[1] 'చను' ధాతువుపై 'చనువు' కృదంతము 'మను' ధాతువుపై 'మనవి' పోలికతో 'చనవి' వాడినట్లున్నది. లేక 'చనవు+ఈమనవు విశేషము' తోచుట లేదు

రమ్మంటే నలిగేవు రాపుగాఁగ మలిగేవు
నిమ్మపంట వేసితేనే నీకు నొచ్చెనా
వుమ్మడి నాకొనగోర నూఁదితే నేమిసేతువే
యెమ్మెలఁ బంతగత్తె వెందువోయే విఁకను చూత

వంక చూచితే నవ్వేవు వట్టిసటలఁ బెట్టేవు
కుంకుమనీరు చల్లితే గురిదాఁకెనా
బింకపునీకుచములు పిసికితే నేమందుఁనో
తెంకినే యీచలమెల్లఁ దెలిసెఁబో ఇఁకను । చూత

కాఁగిట సిగ్గువడేవు కలిసితే నవ్వేవు
కాఁగినమన సొక్కాలై కళదాఁకెనా
ఆఁగి శ్రీవేంకటపతి నదె మెప్పించితి నిన్ను
చేఁగల నాచలమెల్లఁ జెల్లెఁగదె ఇఁకను చూత 8

లలిత

అన్నిసింగారాలు నీకె అమరుఁగాక
యన్నిటా దేవతలు నిన్నిందుకే మెచ్చేరు పల్లవి

చందురునివంటిమోము జలజాలే కన్నులట
యిందిర నీకే తగు నీ కొత్తలు
గొంది నొకటొకటికిఁ గూడవందు రివి నీకు
పొందై పాలవెల్లి తోడఁబుట్లే కావా అన్ని ।

ముక్కు సంపెంగవంటిది ముంగురులు తేంట్లట
ఇక్కువలు నీకే తగు నీ కొత్తలు
అక్కన[1] వరలక్ష్మివి హరి వసంతమాధవుఁ
డెక్కడా మీ కిద్దరికి యెనయికే కాదా అన్ని

ధర నడుము సింహము తగు గజగమనాలు
తిరమై శ్రీవేంకటేశుదేవి నీకే పో
నరసింహుఁడై యుండి కరిఁగాచినట్టివాని-
సురత మందితిగాన చుట్టము వేక్షివా అన్ని 9

శ్రీరాగం

మంతనపుసన్నలేల మానరమ్మ
చెంతలఁ జేరితే వీఁడు సిగ్గువడీనమ్మా పల్లవి

నుదురెల్లఁ జెమరించె నూఁగుదూలిమేనితో
అదె వీది నాడివచ్చెనమ్మ కృష్ణుడు
కదిసి గోపికలకాఁగిటఁ బెనఁగెనంటా
నిదులఁ[2] గొంద రేఁటికి నిందవేసేరమ్మా మంత

సారె జారేకాసె తోడ చల్లేటి ముద్దులతోడ
అరితేరి బుసకొట్టీనమ్మ కృష్ణుఁడు
తారి వెన్న ముచ్చిలఁగాఁ దరిమితే వచ్చెనంటా
నేరమివేసి మీరేల నిందలాడేరమ్మా మంత

---

[1] ఈ పాదములో ఆభాస విరోధము స్పష్టముగ లేదు వరలక్ష్మి శబ్దముతో శ్రావణమాసము వర్షర్తువూ గ్రహించి వసంత వర్షముందిన్న ధర్మములతో విరోధము చూపి, లక్ష్మి-మాధవ శబ్దములతో పరిహరింపవలెనా
[2] నిదులన్

తేనెగారేమోవితోడ తేఁకువ శ్రీవేంకటాద్రి-
నానుక నిలుచున్నాఁడోయమ్మ కృష్ణుఁడు
కానుకగా నింతులకే కాచుకున్నాఁ డితఁడంటా
నేనే వినఁగ నేల నిందలాడేరమ్మా మంత 10

దేసాళం

పోపో యెందువోయేవో పోయి రారాదా
కోపులవెనుక[1] నన్నుఁ గూడేవుగాని పల్లవి

పక్కన నాతో[2]మాటపలుకు లాడేవుగాని
యెక్కడో పరాకు నీకు నిదెఱుఁగనా
చక్కఁజూచి నాతోనే సటలుసేసేవుగాని
చిక్కనినీమతిలోనిచింత వేరేరా పోపో

యెదురైనవాఁడవై యిటు నిలిచితిగాని
అదన నీతమకము లవి వేరేపో
ముదముల (న?) నూరకైన మోవినె నవ్వేవుగాని
కదిసిననీమేనికాఁక వేరేరా పోపో

కళలు సోఁకఁగ నన్నుఁ గాఁగిలించితివిగాని
తలమోచివచ్చినట్టితమి వేరేపో
యెలమి శ్రీవేంకటేశ యిపు డొక్కటాయఁగాని
కలదాననేని నీకుఁ గడమేది లేదురా | పోపో

---

[1] కోపులు=నిలుకడలేని పోకడలు దంభాలు విసురుమాటలు ఇత్యాద్యర్థములలో మాండ-లికము కోపులు వద్దొద్దు ఇత్యాదివ్యవహారమీనాటికి గలదు

[2] మాటపలుకు=ఈ జంట పదమునకు ముందుమాట్లాడుట-దానికి బదులాడుట అర్థము కాద.

గక్కనఁ గాఁగిలించఁగఁ గళవట్టి వుంటిఁగాక
ఇక్కువఁ బచ్చిసేయఁగ నెంతలేదు
చెక్కునొక్కి కూడితివి శ్రీవేంకటేశ నన్ను
మొక్కితిఁగాక నిన్ను మోసపుచ్చఁదడవా వట్టి ॥

వరాళి

అంగడిఁ బెట్టుకోకు నీయాచారాలు
చెంగట నన్నాడించితే చెల్లఁబెట్టఁ బదరా పల్లవి ।

కానికానితిట్లేల కాఁకలతో వాట్లేల
తేనెవంటినీగుణాలు తెలిపేవేరా
పూని కొంగు వట్టనేల బొమ్మల జంకించనేల
నానఁబెట్టి పరులతో నవ్వవా నీవు అంగ

నిక్కినిక్కి వాదులేల నెలఁతలపోదులేల
మొక్కినట్టే నీతప్పు మోపేవేరా
లెక్కలేనియానలేల లేఁతమాయ లిఁకనేల
చక్కనిసతులతోడ జాణతనాలాడేవా అంగ

సారెసారె సన్నలేల సందిగొంది చిన్నెలేల
బీరమేల నిన్నే మెప్పించేలేరా
అరసి నేఁడు శ్రీవేంకటాధిప కూడితి నన్ను
వోరి నీవింతకతొల్లె వొకరి[1] నెఱుఁగవా అంగ 15

దేసాళం

మాఁటొకటి చేఁతొకటి మతకమై యుందిగాని
మూఁటవలపులే కాని మోహము దెలియరా పల్లవి ।

---

[1] 'వొక్కరి' తాళానుగుణ మేమో?

చిత్తములోపల నీకు చింత యెందున్నదోకాని
గుత్తపుఁగళలు దేరీ గురి నీమోము
యెత్తి(న)[1] విరహానునుండే ఇటునాయలపు చూచి
రిత్త వగచేవుగాని కొత్త లివెక్కడోరా మాఁటా

కాయముమీఁదట నీకుఁ గాఁక యెట్టున్నదోకాని
చాయల చూపుల నీకు సంతసమే పో
పాయముతో (లో?) నిన్నుఁబాసి పడియున్ననన్నుఁ జూచి
మాయల కెత్తితిగాని మచ్చికేమీఁ గానరా మాఁటా

కూడినకూటములోనఁ గోరి కెట్టున్నదో కాని
నీడ నీభావము నివ్వెరగులే
యీడనే శ్రీవేంకటేశ యేకమైతి మిద్దరము
వీడనాడితి నిందాఁకా విరసాలు లేవురా మాఁటా 16

ఆహిరి

ఇంకనైనఁ గరుణించవేమయ్య శ్రీ-
వేంకటేశ మాఇంటికి విచ్చేయువయ్యా పల్లవి

చింతాజలధి దాఁటఁ జెక్కుచేయి తేపసేసి
కాంత నీ కెదురుచూచీఁ గదవయ్యా
కొంతపుఁ గోరికలనే కొండవాఁకఁ దనజడ
ఇంతలో నిచ్చెనసేసీ నిది చూడవయ్యా | ఇంక |

---

[1] 'ఎత్తినవిరహానన్' అన్నంతవరకు కర్మధాయము. 'ఉండే' అనుధాతుజ విశేషణముతో 'ఎత్తి...నన్' అనుదానికి అభానకర్మధారయము. 'ఉండే' అనుధాతుజ విశేషణానికి 'నాయ-లవు' తో కర్మధారయము. మధ్యలో 'ఇటు'కు సంబంధమేమి? యతినిర్బంధముతోవచ్చిన 'ఇటు' సమాసమధ్యపతితమైనది.

మంగళకౌసిక

సవతి చుట్టరికాలు జగతిలోఁ గలవా
వివరించుకొంటఁగాక వినయా లింకానా పల్లవి

వద్దు వద్దు వాదులు వలవనిపోదులు
యిద్దరి జాడలు గంటి మింకానేలే
అద్దో నీవేమిసేతు వాతనివల్లనే కాక
కొద్దిమాలి నే నీతోఁ గొసరే దింకానా సవ

కాతరపుటానలు కడుఁబచ్చిమేనులు
యీతనికి నీకె తగు నింకానేలే
వోతరుణి యేసినవాఁడుండఁగ నమ్మేమిసేయు
తోతో నీకును నాకు దొమ్ము లింకానా సవ

చాలుఁజాలు బాసలు చక్కనాయ రేసులు
యీలకుఁ గుప్ప చాల దివి యింకానా
ఆలరి శ్రీ వేంకటేశుఁ డంతలోనె నన్నుఁ గూడె
వాలుకరెప్పలు నీపె వంచే దింకానా సవ 12

సామంతం

వట్టినేరా లెంచ కిఁక వచ్చేవో రావో
చుట్టరికాలలో యింత సూడుఁబాడుఁ గలదా | పల్లవి

బొమ్మల జంకించితేనే పూఁచి మాటాడుత(ట?)గాదా[1]
కొమ్మకు నీమీఁద నింత కోపమున్నదా

---

[1] చేయు వ్రాయు, కోయు మొదలగు ధాతువులపై 'తజ్' వర్ణము భావార్థమున వచ్చి నట్లు 'ఆడు' ధాతువుపై వచ్చుట సంప్రదాయమునుగాదు. అరనున్నయూ లేదు. అగు ధాతు-రూపాంతరమైన 'అవు' పై 'ఔత'వలెనా?

వుమ్మడిగా నవ్వితేనే వుంకువ వెట్టుత(ట?) గాదా
ఇమ్మల నీతో నాకె యెగసక్కెమాడెనా వట్టి ।

తప్పక చూచినదే తగులఁదీసుటగాదా
అప్పుడే యాకె నిన్ను నదలించెనా
అప్పటి నెదుటనుంటే యాసపడుటగాదా
వుప్పతించి ఆకె నిన్ను నొరయఁగవచ్చెనా వట్టి

సంగడిఁ గూచుండితేనే సమరతి యౌతగాదా
చుంగుల నీతో బలిమి చూపవచ్చెనా
రంగగు శ్రీవేంకటేశ రమణిఁ గూడితి విట్టె
చెంగట నప్పుడే నేను చెప్పినదేకాదా వట్టి 13

కాంబోది

వట్టిజోలి దవ్వనేల వచ్చేవో లేదో
ఇట్టె తారుకాణించ ఇది నాకుఁ దడవా పల్లవి ॥

ముందట నీ వుండఁగాను మొగమోట మంటిఁగాక
ఇందు నిన్నుఁ గోపగించ నెంతలేదు
అంది చేయి వేయఁగాను అన్నీ మరచితిఁగాక
నిందలు నీపై వేయ నేఁడు నాకుఁ దడవా వట్టి ।

ముంచి నీవు నవ్వఁగాను మోహమే చల్లితిఁగాక
యెంచి నీతో నలుగఁగ నెంతలేదు ·
మంచానాకుఁ దియ్యఁగాను మనసుగరిగెఁగాక
పెంచి నీతో మారుకొని పెనఁగఁగదడవా । వట్టి ।

గక్కన@ గా@గిలించ@గ@ గళవట్టి వుంటి@గాక
ఇక్కువ@ బచ్చిసేయ@గ నెంతలేదు
చెక్కునొక్కి కూడితివి శ్రీవేంకటేశ నన్ను
మొక్కితి@గాక నిన్ను మోసపుచ్చ@దడవా వట్టి ||

వరాళి

అంగడి@ బెట్టుకోకు నీయాచారాలు
చెంగట నన్నాడించితే చెల్ల@బెట్ట@ బదరా పల్లవి ||

కానికానితిట్లల కా@కలతో వాట్లల
తేనెవంటినీగుణాలు తెలిపేవేరా
పూని కొంగు వట్టనేల బొమ్మల జంకించనేల
నాన@బెట్టి పరులతో నవ్వవా నీవు అంగ

నిక్కినిక్కి వాదులేల నెల@తలపోదులేల
మొక్కినట్టే నీతప్పు మోపేవేరా
లెక్కలేనియానలేల లే@తమాయ ల@కనేల
చక్కనిసతులతోడ జాణతనాలాడేవా అంగ |

సారెసారె సన్నలేల సందిగొంది చిన్నెలేల
బీరమేల నిన్నే మెప్పించేలేరా
ఆరసి నే@డు శ్రీవేంకటాధిప కూడితి నన్ను
వోరి నీవింతకతొల్లె వాకరి[1] నెఱ@గవా | అంగ 15 |

దేసాళం

మా@టొకటి చే@తొకటి మతకమై యుందిగాని
మూ@టవలపులే కాని మోహము దెలియరా పల్లవి

---

[1] 'వాక్కరి' తాళానుగుణ మేమో?

చిత్తములోపల నీకు చింత యెందున్నదోకాని
గుత్తపుఁగళలు దేరీ గురి నీమోము
యెత్తి(న)[1] విరహానుండే ఇటునాయలపు చూచి
రిత్త వగచేవుగాని కొత్త లివెక్కడోరా మాఁటా ।

కాయముమీఁదట నీకుఁ గాఁక యెట్టున్నదోకాని
చాయల చూపుల నీకు సంతసమే పో
పాయముతో (లో?) నిన్నుఁబాసి పడియున్ననన్నుఁ జూచి
మాయల కెత్తితిగాని మచ్చికేమీఁ గానరా మాఁటా

కూడినకూటములోనఁ గోరి కెట్టున్నదోకాని
నీడ నీభావము నివ్వెరగులే
యీడనే శ్రీవేంకటేశ యేకమైతి మిద్దరము
వీడనాడితి నిందాఁకా విరసాలు లేవురా మాఁటా 16

ఆహిరి

ఇంకనైనఁ గరుణించవేమయ్య శ్రీ-
వేంకటేశ మాఇంటికి విచ్చేయవయ్యా పల్లవి

చింతాజలధి దాఁటఁ జెక్కుచేయి తేపసేసి
కాంత నీ కెదురుచూచీఁ గదవయ్యా
కొంతపుఁ గోరికలనే కొండవాఁకఁ దనజడ
ఇంతలో నిచ్చెనసేసీ నిది చూడవయ్యా । ఇంక ।

---

[1] 'ఎత్తినవిరహానన్' అన్నంతవరకు కర్మధాయము. 'ఉండే' అనుధాతుజ విశేషణముతో 'ఎత్తి...నన్' అనుదానికి ఆభానకర్మధారయము. 'ఉండే' అనుధాతుజ విశేషణానికి 'నాయలపు' తో కర్మధారయము. మధ్యలో 'ఇటు'కు సంబంధమేమి? యతినిర్బంధములోవచ్చిన 'ఇటు' సమానమధ్యపతితమైనది.

వెడ చింతచీఁకటికె వెలుగుగా నిట్టచూపు
కడఁగి పంజువట్టె రాఁగదవయ్య
అడరి తమకమనేఅడవి దాఁట నిట్టూర్పు
యెడ గుఱ్ఱముగఁ జేసి యెక్కె నిదె కోవయ్యా ఇంక

మదనానలం బార్చ మంతనానఁ జెమటల-
నదులు వరపి నిన్ను నవ్వెనయ్య
యిదివో శ్రీవేంకటేశ యింతలోఁ గూడఁగ నిన్ను
మదిరాక్షి నీపొందు మరవలేదయ్యా ఇంక 17

శ్రీరాగం

వాడలవాడలవెంట వసంతము[1]
జాడతోఁ జల్లేరు నీపై జాజర జాజర జాజ[2] పల్లవి ।

కలికి నవ్వులె నీకుఁ గప్పర వసంతము
వలచూపు కలువల వసంతము
కులికి మాటాడినదే కుంకుమ వసంతము
చలమునఁ జల్లె నీపై జాజర జాజర జాజ వాడ ।

కామిని జంకెన నీకుఁ గస్తూరివసంతము
వాముల మోహపు[3] నీటి వసంతము
బూమెల సరసముల (లె?) పుప్పొడి వసంతము
సామజగురుఁడ నీపై జాజర జాజర జాజ వాడ

---

[1] వసంతము=సంబరము, ఆనందము ఇత్యాది కావచ్చు
[2] ఇది గూడ 'జాజర' అనియే యుండవచ్చు కానిపాటంతా అట్లే యుండుటచే 'జాజ' గా నిలిపినట్లున్నది. జాజర శబ్దవ్యాఖ్య చూ: 12 వ సంపుటము ద్వితీయముద్రణ పీఠిక
[3] 'మోహము' కావచ్చు

అంగన యధర మిచ్చె యమృత వసంతము
సంగడి శ్రీవేంకటేశ సతిఁ గూడితి
ముంగిటిరతిచెమట ముత్తేల వసంతము
సంగతాయ నిద్దరికి జాజర జాజర జాజ వాడ 18

శుద్ధవసంతం

అందరునుఁ గన్నపనే అంతే చాలు
గొందికి నన్నుఁ దియ్యకు కోపము వచ్చీని ‖ పల్లవి

చెప్పరాదు నీబత్తి చెక్కులవెంటాఁ గారి
ముప్పిరి జారినకొప్పు ముడిచేవు
దప్పిదేరితి నప్పుడే తనిసితి నీవంక
కప్పర మియ్యకు నాకుఁ గాఁకలు రేఁగీని అంద |

యెంతలేదు నీనిజము యెదుటనే వుట్టిపడి
అంతకంతకె నామీఁద నానవెట్టేవు
చింత వాసె నీవంక సిగ్గులెల్లాఁ దీరితిని
మంతనమాడకు నాతో మచ్చకా లెక్కీని అంద

సాకిరేల నీగుణాలు సరివచ్చి వుండఁగాను
కైకొని కాఁగిట నన్నుఁ గలసితివి
మేకొని శ్రీవేంకటేశ మెచ్చితి నిన్నిన్నిటాను
నాకు నీకు బాసలేల నవ్వులువచ్చీని అంద | 19 |

ఆహిరినాట

ఎవ్వరు నేమి చెప్పేరే యింతులు నీకు
జవ్వనిరో యిద్దరును జంటనుంటే మేలు పల్లవి

యెనసినచోటికిని యెగ్గుదప్పు లెంచనేల
చనవి మనవితోడిసంతమే మేలు
ననుపుగలచోటికి నాయాలకుఁ బనిలేదు
తనలోనే సంతసించె తగుపొందే మేలు ఎవ్వ ।

ఆయములంటినచోటి కనుమానా లిఁకనేల
పాయముతోఁ గరఁగేటిబాగులే మేలు
పాయరానివావులకుఁ బరుల నడుగనేల
చేయిచేతఁ బుట్టినట్టిచెనకులే మేలు ఎవ్వ

వలచినచోటికి వాసివంతు లిఁకనేల
బలిమి చూపక కిందుపడుటే మేలు
యెలమి శ్రీవేంకటేశు నిప్పు డిట్టె కూడితివి
చలము దీరెను మీలో సమ్మతులే మేలు ఎవ్వ 20

గౌళి

లేనివిచారములేల లేవే యింక
మానుపడి వుండనేల మానవే యింత పల్లవి

చెలువుని తురుమిది చెదరితే నేమాయ
వలపు రట్టుసేతురా వద్దే యింత
అలసి సొలసి వుస్సురంటే నిందేమాయ
చలివాయ నాడనేల చాలదా యింత లేని

రమణుఁ డింతటనే పరాకైతే నేమాయ
తమకము చెరుతురా తగదే యింత
అమరినమరురేక లవి యుంటే నేమాయ
కొమరుమిగిలినాఁడు కోపమేలే యింత లేని

వాడుమోము నీయెదుట వంచితేనే యేమాయు
వీడనాడఁ బనిలేదు విడవే యింత
వేడుకతో నిన్నునే శ్రీవేంకటేశుఁ డిటు గూడె
పాడిఁబంతమెల్లాఁ జెల్లె బాసలేలే యింత । లేని ॥ 21

మాకుఁ జూడ వెరగాయు మగువచందము నేఁడు
నేకరముగాⁱ చలము · చెల్లించకుండీనా పల్లవి ।
అందరిలో నిన్ను నేమి ఆడఁజాలకే పో
చెంది చెలి పాదానఁ జిమ్మె నిన్నును
ఇందుముఖికోపమెంతో యేకాంతాన నీవుండితే
చిందరవందర వచ్చిసేయకుండీనా ॥ మాకుఁ ।
సముకాన నిన్ను నిట్టె సంకించలేకపో
తమితో గొణఁగి తిట్టీ తనలోననె
రమణిమైకాఁక యెంతో రతివేళ నిన్నెంతే
జమళిమై వోసరెల్ల(రిల్ల?) సాదించకుండీనా మాకుఁ ॥
కడుమొగమోటమునఁ గాదనలేకె పో
తడయక గుట్టుతోడఁ దగఁ గూడెను
యెడయని శ్రీవేంకటేశ నీపై మోహమెంతో
వడఁతి నీవే తానై భ్రమయించకుండీనా ·। మాకుఁ ॥ 22 ॥

భైరవి

ఉండనిమ్మనవే నన్ను వూరకే యీాడ
వండివడీ నేమన్నా చాయల యీగుణము ॥ పల్లవి ॥

[1] నేటి అనువరములో 'శేఖర' శబ్దమున కిది వ్యావహారికముగానవచ్చు.

తనతో నే నవ్వఁబోతే తలిగొనీ సిగ్గులు
చెనకి చేయంటఁబోతేఁ జెమరించీని
మనసునఁ దలఁచితే మర్మములు గరఁగీ
వెనకటిపొందే చాలు వెలితు నే నీఁకను ఉండ ||

దగ్గరి కూచుండఁబోతేఁ దమకించీఁ దనువు
వెగ్గళించి చూడఁబోతే వెరగయ్యీని
నిగ్గుల మాటాడఁబోతే నిలువెల్లాఁ బులకించీ
అగ్గమైతిఁ దొల్లె తన కాయనాయ నీఁకను ఉండ

రతులు మెచ్చఁగఁబోతే రాఁగీఁ బెదవులు
యితవై కాఁగిలించితే నేకమైతిని
సతమై శ్రీవేంకటాద్రిసరసుఁడు గూడె నన్ను
అతిమోహమున మించెననేల యిఁకను ఉండ 23

సాళంగం

అందితిఁ బొందితి నల్లనాఁడే తన-
కందువ లింకాఁ గడమా నేఁడు పల్లవి

వలవనిజోలిఁక వద్దనవే తన-
తలఁపులోన నుందాన నిదే
బలిమిసేయ నీఁకేఁ బనిలేదు తాఁ
గలఁడు నేఁ గలను కడమా యిపుడు అంది |

వూరకె మాఁటలు వొద్దనవే తమ-
వారము గామా వలసినను
సారెకుఁ బెనఁగఁగఁ జవిగాదు
కారణము గలదు కడమా యిఁకను || అంది ||

తగవు లేమిటికిఁ దగదనవే తా
నగినప్పుడె నే ననిచితిని
పగటు శ్రీవేంకటపతి నన్నుఁ గూడెను మై
గగుర్పొడిచె నిఁకఁ గడమా యిపుడు || అంది || 24 ||

రేకు 1605. శంకరాభరణం

ఏమి గలిగె మీ కిందునను
ఆమనిజవ్వన మణచఁగఁదగునా || పల్లవి ||

చనవున నొకపరి సతి నిన్నుఁ గొసరిన
కనలి నీవు నలుగఁగఁ దగునా
తనువులు బడలెను తగ నిద్దరికిని
మనసులచలములు మానఁగఁదగదా || ఏమి |

అంటకుమని చెలి యటు నిన్నుఁ గొసరిన
నంటునీకు మానఁగఁ దగునా
ఇంటిలోననే ఇద్దరు నలసితి-
రంటినకోపము లాఁపఁగఁ దగదా || ఏమి |

నటనలకుఁ జెలియ నాఁటఁగఁ జూచిన
నటలకుఁ దలవంచఁగ్గఁ దగునా
ఘటనల శ్రీవేంకటపతి కలసితి-
వటుగన చెలితో నవు డిది దగదా || ఏమి | 25 |

నాదరామక్రియ

నిండుఁబాయముఁ గాయము నీసొమ్ము
కొండలరాయఁడ నీవే గురి యింతే కాక || పల్లవి ||

పంతము నీతోడ నేఁ బలికేనా ఆఁటదాన
చెంతఁబుణ్యపాపము నీచేతిదేకాక
యింతగా వలపించితి వెడమాఁట లిఁకనేల
కంతు గురుఁడవు నీవే కనుఁగొంట గాక । నిండుఁ ।

చూపుల నిన్నింకా నే సొలసేనా యింటిదాన
తోపు మూకుడెల్లా నీకే దోసముగాక
తీపులఁబెట్టితి నీవే తిరుగనాడఁగనేల
శ్రీపతి విన్నిటాను నీచిత్త మింతేకాక నిండుఁ

కాఁగిట నిన్నింకా నేఁ గాదనేనా మేనదాన
చేఁగయుఁ జిగురు నీకే సెలవుగాక
వీఁగక కూడితివి శ్రీవేంకటేశ యిటు నన్ను
పొఁగినపతివి నీకే ఫల మింతేకాక నిండుఁ 26

వరాళి

సారె జారుఁబయ్యదతో సతినేల వేల వ్రాసి[1]
గారవించి బుద్ధిచెప్పి కైకొనరాదా పల్లవి

చిత్తములోపలిమాట చెప్పి సిగ్గువడి యదె
జొత్తువలెఁ జెమరించె సుదతిమేను
చిత్తజగురుఁడ యాకెఁ జెక్కునొక్కు నేదదేర్చి
అత్తుకొని నీవు మాట లడుగఁగరాదా సారె

కూడినట్టి మొగమోట కూరిమి గొసరలేక
వాడుమోమై తలవంచె వనిత నేఁడు

[1] వ్రాసేవు కాలోలు

నీడకుఁ జేపట్టి తీసి నిండుఁగాఁగిటఁ నదిమి
వేడక నవ్వు నవ్వించి వింతసేయరాదా సారె ।

రతివేళ తమకాన రాఁపు నిన్నుఁ జేయలేక
మతి మఱచి చొక్కెను మగువ నేఁడు
ఇతవై శ్రీవేంకటేశ యిక్కువఁ గూడితి విట్టె
మితిమీర నాకెచేత మెప్పించుకోరాదా । సారె 27

శుద్ధవసంతం

ఎవ్వరి మెచ్చఁ దగవు యిద్దరిలో రామరామ
రవ్వగా సురలు విచారముసేసే రిందుకే పల్లవి

దశరథు యజ్ఞములో తగ నీవు జనియింప
దశకంఠుమేనఁ బుట్టె దావాగ్ని
వశమైన శాంతితో వర్ణనకెక్కితి నీవు
దశకంఠుఁ డంటి (ది?) నట్టిధర్మ మందె సమసె ఎవ్వ

నెఱిఁ దొల్లి సీతకుఁగా నీవు విల్లెత్తఁగాను
చెఱకు విల్లెత్తె నీపెఁ జేరి మరుఁడు
విఱిగె నీవెత్తినట్టి విల్లయితే నెంతైన
విఱుగ కాతనివిల్లు వెసఁ బెండ్లిసేసెను । ఎవ్వ ।

శ్రీవేంకటాద్రిమీఁదఁ జేరి యెక్కితివి నీవు
ఆవెలఁది నీవుర మట్టె యెక్కెను
దేవుఁడవై ఇందరిలోఁ దిరుగాడుదువు గాని
వోవల నాకైతే[1] నీపై వున్నచోనే వున్నది ॥ ఎవ్వ ॥ 28 ॥

---

[1] ఆకె + ఐతే.

ఆహిరినాట

సతివెఱపు దెలిపి చనవింక నియ్యరాదా
చతురుఁడ నీకాకెతో చలము లింకానా పల్లవి

వనిత నీచెక్కులపై వలపు వా(వ్రా?) యఁగలేక
కొనగోర నేల వా(వ్రా?)సీఁ గోరి కెట్టిదో
ననిచి మరుశాస్త్రము నాలుకఁ జదువలేక
వెనక నీపేరు చదివీఁ బెదవులనె సతి

తరుణి నీకు మదనతంత్రము నేరుపలేక
సిరుల చేసన్నలను చేసుకొనీని
అరుదుగా నీమోహము లెక్కవెట్టలేక
పొరలి చింతలఁ దలపోసీని సతి

చెలియ నీమోము చూచి సిగ్గులు చల్లఁగలేక
మొలకమోవిని[1] లోలో ముంచి నవ్వీని
కులికి శ్రీవేంకటేశ కూడి నిన్నుఁ బాయలేక
నిలువురతులతోడ నిన్ను లాలించీని సతి 29

మంగళకౌసిక

ఎన్నైనఁ గలవు పను లేమనీనే
చిన్నినగవున నాసిగ్గు వాపుమనవే పల్లవి

చిక్కువడ్డనెరులతో చింతతోడి మనసుతో
ఇక్కడ నుందాన నన్ను నేమనీనే

[1]'మొలక' శబ్దము లక్షణతో 'చిగురు' అర్థమునఁ గాలోలు.

వెక్కసాన దనకేకా విరహాన నింతైతి
చక్కజేసి తానే యీసడి వాపుమనవే ఎన్నె

కమ్మజెమటలతోడ గాగినమేనితోడ—
నిమ్మల నుందాన నన్ను నేమనీనే
నెమ్మది దనకొరకే నిప్పైరగున నుందాన
రమ్మని[1] తానే నాతో రావు వలదనవే | ఎన్నె

మనసుకోరికలతో[2] మంచుబులకలతోడ
యెనసితి దనతో నే నేమనీనే
యెనలేక శ్రీవేంకటేశు డిట్టె నన్ను గూడె
తనకేకా యిటులైతి దయజూడుమనవే | ఎన్నె | 30 |

రామక్రియ

ఏటికి యెక్కినవాని కేనిగె గుజ్జానా కాదో
మేటితనపంతమెల్ల మీదాయ జాలదా | పల్లవి

చేసినచేతలు గాక చెలువు డందుకుదోడు
మాసియు మాయనియట్టిమాయలు గొన్నా
మోసము వాదేకాదా మొన్న నలిగినదాన
వాసితో నుండకుండితే వచ్చుబో నేరములు ఏంటి

దయమాలి తా రాక తాపముచేటగాక
నయగారితనముల నవ్వులు గొన్నా
క్రియ నే నెఱుగగాక కిమ్ముల నే నుండగాను
ప్రియము చెప్పగబోతే బిగియక మానునా | ఏటి

---

[1] 'తానే రమ్మని' అని అన్వయము
[2] మనసులోని కోరికలతో — అని విగ్రహము కావచ్చు.

అలసి సొలసి కొమెరాఁక లాఁగుతాఁ గాక
కలసినరతివేళ కతలుఁ గొన్నా
మెలమి శ్రీవేంకటేశు నిట్టె కూడినదాన
పులివచ్చి సేయుకుంటే పొరయఁగఁజెల్లదా || ఏఁటి | 31 |

సామంతం

ఆడనుండి[1] మోవిఁ దిట్టే వంతేకాదా వలపు
బూడిదెలో వసంతమా పోపో అంతేకాదా | పల్లవి |

నేనేడ నీవేడ నీతోడివారమా
ఆనలువెట్టఁగవచ్చే వంతేకాదా
దానికేమి గొరతా తతిలేదు మితిలేదు
మానవుగా జగడాలు మరి యంతేకాదా ఆడ |

దాఁపనేల రాఁపులేల తడవవచ్చితిమా
ఆపెచేతఁ బిలిపించే వంతేకాదా
పైపై నింకానేల పంతనాలు మంతనాలు
మాపుదాకా సరసము మరి యంతేకాదా ఆడ

వన్నెలెంత వాసులెంత వద్దనేటిదాననా
అన్నిటా వేసాలు చల్లే వంతేకాదా
వున్నతి శ్రీవేంకటాద్రి నుండి వావిలిపాటిలో[2]
మన్నించితి రామచంద్ర మరి యంతేకాదా | ఆడ | 32 |

---

[1] ఈ పాటంతా మరీ సంభాషణ శైలిలో నడచినది. అధ్యాహార పదముల అవసరమెక్కువ. రాముణ్ణే కూడా రసికుణ్ణే చేసినవి కొన్ని పాటలు.

[2] ఈ వావిలిపాడు పేరు వాయల్పాడుగ వ్యవహరింపబడుతున్నది. మదనపల్లి తాలూకా, చిత్తూరుజిల్లాలో ఉన్నది. అన్నమయ్య స్తుతించిన రామచంద్రుని మూర్తి. గుడిగోపురాలు చెక్కుచెదరకుండ నేటికి నిలిచి ఉన్నవి (శా. శ్రీ.)

రామక్రియ

పిలువరే వానిఁ బ్రియము చెప్పైన
 పొలసి తానేల పొయ్యీనే ‖ పల్లవి ‖

తలుకునఁ జూచి తలవంచుకొంటి
 అలసి యేమైన నంటినటే
 చెలువుఁడు తానే సిగ్గువడీ నింతే
 యెలమి మాయింటికి యేల రాఁడే ‖ పిలు ‖

ఆడికలు వింటి నట్టె మఱచితి
 తోడుత నేమైన దూరితినా
 వేడుకకాఁడై[1] విచారించీ నింతే
 వోడి వాకిట నేలున్నాఁడే పిలు

కపటాలు దీరె కాఁగిలించుకొంటి
 చపలపుఁదప్పు సాదింతునా
 యిపుడె శ్రీవేంకటేశుఁడు గూడెను
 వుపమలయాన లొద్దేలే[2] పిలు 33

సాళంగం

ఎంతైన మానఁడు పతి యేమోకాక
 ఇంతటఁ దానే పదరె నాడరాదు గాక

పట్టినపయ్యదకొంగు పాయఁదియ్యఁ దడవా
 చుట్టపువరుస గొంత చూచితిఁగాక
 తిట్టినట్టె నావిభునిఁ దిట్ట నాకుఁ దడవా
 మెట్టపెట్టుక మిమ్మెల్ల మెప్పించితిఁ గాక | ఎంతై |

---

[1] వేడుకకాఁడై – వేడుకకాఁడగుటచేత అని హేత్వర్థము కావచ్చు.
[2] ఒద్దు (వద్దు) + ఏలే.

వేడుక చెక్కునొక్కఁగ విదలించఁ దడవా
ఆఁడదానికేలంటా నటు వుంటిఁగాక
లేఁడు నామోవి యంటఁగ నే వొట్టువెట్టఁ దడవా
నాఁడు చేసినచేఁతకు నవ్వుకొంటిఁగాక ॥ ఎంతై

గక్కనఁగాఁగిలించక (చఁగఁ?) కసరుకోఁ దడవా
వొక్క మోహములు చూచి వొప్పితిఁగాక
చిక్కితి వావిరిపాటి శ్రీరఘునాథ నీ కీ-
యిక్కువ శ్రీవేంకటాద్రి నిరవైతిఁగాక ఎంతై 34

బౌళిరామక్రియ

ఊరకే నన్ను రేఁచక వుండనియ్యరా
కోరికెల్లా రాసులైతేఁ గోటానఁగోట్లు పల్లవి

నిత్తము నొచ్చీనంటా సెలవి నవ్వితిఁ గాని
వొత్తి మేనికఁకలైతే వోరువరాదు
బత్తి చెరుచఁగరాక పట్టఁగా లోనైతిఁ గాక
యెత్తిననాసిగ్గులైతే యెన్నైనాఁ గలవు ఊర

మన సెట్టుండునోయంటా మాట నే నాడితిఁగాని
పెనఁగి పెదవులైతే బెండుపడీని
నను పెట్టానోయంటా నాఁటఁగఁ జూచితిఁ గాక
నినువు నాయానలైతే నిండాఁ బండఁగలవు ఊర

వరుసదప్పీనంటా వాసికిఁ గూడితిఁ గాక
సురతపువలపులు జొబ్బిలీ నిదె
గరిమ శ్రీవేంకటేశ కలసితి మిద్దరము
పరవశములయితే పట్టరాదు నాకు ఊర 35

రామక్రియ

రాతిఁ బతిమసేసినరామచంద్ర[1] నీ-
చేతిలోనిదాన నింతే శ్రీరామచంద్ర పల్లవి

పట్టిరట్టు సేయ కిఁక వద్దు రామచంద్ర
వెట్టవ నే దూరనోప నిను రామచంద్ర
వొట్టితిఁ బ్రేమము నీపై వో రామచంద్ర మమ్ము
వట్టిజాలిఁ బెట్ట కిఁక వద్దు రామచంద్ర రాతిఁ

విన్నపాలు వేయునేల విను రామచంద్ర నా-
కన్నులకు నీవె గురి ఘనరామచంద్ర
యెన్నిక నన్నుఁ బాయకు మిఁక రామచంద్ర
నిన్ను నన్ను నెంచుకొమ్మీ నీవు రామచంద్ర రాతిఁ

ఆయము లంటితివి నెయ్యపురామచంద్ర వొక్క-
పాయమే ఇద్దరికిని బలురామచంద్ర
ఆయెడ వావిలిపాటి హరిరామచంద్ర
చేయార శ్రీవేంకటాద్రిఁ జెందితి రామచంద్ర రాతిఁ 36

పాడి

ఆఁడుఁగొల వచ్చుఁ జుమ్మీ ఆచారా లింతైతే
నేఁడు గామించితిఁ జుమ్మీ నిన్ను రఘునాథ పల్లవి

తొంగిచూచి నంతలోనే దోసము వచ్చీనా
అంగవించి వలచిన ఆఁడుదానను
ముంగిట మాటాడితేనే మోనము దప్పీనా
యెంగిలౌనా మోవిపండు ఇంతలోనే నీకును | ఆఁడు |

---

[1] 'ప్రతిమ'కు వ్యావహారికము తద్భవమూ 'పతిమ'. ఇక్కడ ఈ శబ్దమువలన శిలావి-గ్రహము గాక, ప్రకరణముతో సజీవవనితా రూపముగ తోచుచున్నది.

పొదము సోఁకించితేనే పంతములు దప్పీనా
వీదిఁబోతాఁ జెనకినవెలఁది నేను
పొద్దై సంగడినుంటే ఎతిమి వొయ్యీనా
సోదించి కళలు నీకు చొచ్చితిని ఇపుడే ఆఁడు ॥

తొడమీఁద నిడుకొంటే దొరతనము వొయ్యీనా
బడిబడిఁ దిరిగాడే పడఁతి నేను
కడఁగి శ్రీవేంకటాద్రిఘనుఁడ వావిలిపాట
వొడయ రాఘవ కూడె వొద్దికఁ జాయుకుమీ ఆఁడు 37

ఆహిరి

మారుమాట లంత నేర మరి విన్నపాలు నేర
శ్రీరామచందురుని చిత్త మింతేకాక పల్లవి

కన్నుల నెదురుచూచి కరఁగేటిదానఁ గాక
సన్న సేసి పిలువను సరిదాననా
మన్నించి తాఁజూచితేను మనసిచ్చేదానఁగాక
అన్నిటా నే నెడమాట లాడించేదానవా ॥ మారు

ఆనవాలుగా నుంగర మందుకొనేఁ గాక
నేనే పైకొన నంతనీటుదాననా
పూని తా విచ్చేసితేను పొడగనేదానఁ గాక
కానుకలు సారె నంపి కాఁక రేఁచే దాననా ॥ మారు

సోదించి నన్నుఁ గూడితే చొక్కేటిదానఁగాక
కొదుకూడదని దూరఁ గడదాననా
సాదించి వావిలిపాటిజయురామ యేలితివి
ఆదినై శ్రీవేంకటాద్రి నంతదాననా ॥ మారు ॥ 38 ॥

బౌళి

నేఁటఁగాకుండితే రేపే నేరిచీఁ గాక
తేటకన్నులకుఁ గెంపు దెచ్చుకోఁ గలనా   పల్లవి

కానీకానీవే కన్నుల నవ్వీఁ దాను
పైనే, వచ్చినమేడిపంటిబోనము
దానికేమి యింతలోనె తాఁ జేసినందుకెల్ల
తేనెవంటిపెదవుల తెగనాడఁగలనా   ॥ నేటఁ ।

కాదంటేఁ బోదుగదే కాఁకలురేఁచీఁ దాను
పోదిసేయనేల లక్కపూసకపులు
వాదులేల తా నన్ను వలెనని పట్టఁగాను
యీాదెస మెత్తనిచేత నిఁకఁ దోసేనా   । నేటఁ ।

ఆయనాయ నందుకేమి ఆరడిఁబెట్టీఁ దాను
మేమెడ నెక్కినవాని కేనిగె గుజ్జే
ఆయపు శ్రీవేంకటాద్రి నదె వావిలిపాటను
పాయపురాముఁడు గూడె పంతమాడేనా ॥ నేటఁ   39

సాళంగనాట

సిగ్గరి పెండ్లికూఁతుర సీతమ్మ
దగ్గరి సింగారబొమ్మ తలవంచకమ్మా   పల్లవి ।

అల్లనాఁడే రాఘవుఁడు హరువిల్లు విరిచెను
మెల్లి నేఁడే పెండ్లాడీ నిదివో నిన్ను
మెల్లగా జనకుఁడు నిన్నిచ్చీనట వీఁడె
వెల్లవిరి నీమాట వినవమ్మా   ॥ సిగ్గ ।

అదె పెండ్లితెర యెత్తి రండనే వసిష్ఠుఁ డుండి
చదివీ మంత్రాలు సేస చల్లవమ్మా
మొదల రామునికంటె ముంచి తలఁబాలు వోసి
సుదతి యాతనిమోము చూడవమ్మా సిగ్గ

కంకణదారాలు గట్టి కాలుదొక్కితివి మీరు
పొంకాన బువ్వ మందరో పొత్తుల నమ్మ
వుంకువ వావిలిపాట నుండి శ్రీవేంకటగిరి
తెంకుల నిన్నుఁ గూడి తిరమాయనమ్మా సిగ్గ 40 |

రేవగుప్తి

ఔనేఔనే ఆయఁ బని
పూని వలపు మోఁపి పోయీనా తాను పల్లవి

మగిడిమగిడి మమ్ముఁ జూచీనే
మిగులఁ దనాస[1] నామీఁదఁ బారెనా
తగవూ నగవూఁ దా నెఱఁగఁడా
సగము నవ్వితి నేను జాణవునే[2] తాను ఔనే

మలసి మలసి మాఁటాడీనే
అలరి యంతలో నే నాలనైతినా
వలిమి[3] బలిమీ సాదించీనా
యెలమి నిన్నాళ్ళుదాఁకా నెందుండై తాను ఔనే

చేరి చేరి చేయి వేసీనే యిట్టె
సారెకు నముఁ గూడి చవిగనెనా

---

[1] తన + ఆస (కా.శ్రీ.)
[2] జాణ + అవునే (కా.శ్రీ.)
[3] 'వలిమి' చెలిమి అనడానికి (కా.శ్రీ.)

రారె వావిలిపాటిరాఘవుఁడు
ఈరీతి శ్రీవేంకటేశుఁడే తాను ఔనే 41

నాదరామక్రియ

వచ్చెను నీ రమణుఁడు వసంతమాధవుఁడై
ఇచ్చగించి చేకొనవే యెదురేఁగి నీవు | పల్లవి

పూచెఁబో నీ సెలవుల పున్నమ వెన్నెల నవ్వు
కాచెఁబో చన్నుల నిమ్మకసుఁగాయలు
రాచిలుక తెలిఁగించి[1] రమణి నీ పలుకుల
యేచెను వసంతకాల మిదె నీ పాయమున వచ్చె |

చిందెఁబో నీమేన నట్టె చెమటల రసములు
అందెఁబో చేతులకు నీ యాయపుఁజన్ను
మందలాయఁ దుమ్మిదలు మరి నీ తురుమునను
చందపు నీ కోరికలే జాజరవసంతము వచ్చె

పండెఁబో నీకెమ్మోవిఁ బల్లదొర లింతలోనె
నిండెఁబో చల్లనిగాలి నీ వూర్పుల
అండనె శ్రీవేంకటేశుఁ డంతలోనె నిన్నుఁ గూడె
బొండుమల్లెపానుపువో పులక జొంపములు |వచ్చె |42|

వరాళి

కాదనినందుకు నీవు గరితేఁజాలు
నీ దాననైతిఁగాక నించనోప నిఁకను పల్లవి |

చక్కని నీ వదనమే చంద్రోదయము నాకు
చుక్కలేని మోవి మీఁది సూదివాట్లు

---

[1] 'తెలిగింప్ (కా శ్రీ)

వెక్కసపు నీ నవ్వు వెన్నెలపులుఁగములు
వొక్కటైతి నలుగ నేనోప నీతో నిఁకను కాద

నీ మేనిచెమటలు నిండినట్టిమంచు నాకు
ఆమనివూరుపులే పయ్యరగాలి
కోమలపుఁబులకలె కూరిమి గుజ్జనఁగూళ్ళు
యేమిగల్లా నియ్యకొంటి నెదురాడనోపను | కాద ||

కాఁగిననీరతిపొందే కందువరాతిరి నాకు
మూఁగిన పరవశాలే ముంపునిద్దుర
వీఁగక శ్రీవేంకటేశ వేడుక నీసరసమే
పాఁగివట్టైతలఁబాలు పదరకు మికను కాదు 43

ఆహిరినాట

రామా రామా రాజీవనయనా
కామించి నిను(జూచె గక్కన మా చెలియ పల్లవి

యింతి పిలువనంపె వెడమాటలేలా
యింతలో విచ్చేయు ఎన్నికగాక
చెంత నిందులకుఁగా సెలవి నవ్వేలా
పంతముతో నాకెఁ బాలింతు గాక రామా |

తరుణి పూవుల వేసె తలవంచనేలా
సరి నీవు మోహమే చల్లుదుగాక
నిరతి నిందుకుఁగా నివ్వెరగేలా
మరిగి యాకెను నీవే మన్నింతుగాక రామా |

మగువ కాఁగిటఁ గూడె మరి సిగ్గులేలా
వెగటురతుల విఱ్ఱవీఁగుదుగాక

వగల శ్రీవేంకటేశ వావిలిపాటిరామ
మిగుల సీతతో మెఱతువుగాక రామా | 44

కాంబోది

చెల్లఁబో యీ తగవు చెప్పరే మీరు
వెల్లవిరి యిందుకేపో వెరగయ్యీ నాకు || పల్లవి

వూరకుండఁగ నాతో వొద్దిక మాటలాడీని
కారణములేనిపొందు కద్దా బూమి
వూరికెల్ల తా జాణ వుప్పవేసి పొత్తుగూడీ
నారుకొన్నయిందుకేపో నవ్వువచ్చీ నాకు చెల్లఁ

తలవంచుకుండఁగాఁ జిత్తరువులే చూపవచ్చీ
పిలువనిపేరటమ ప్రియమయ్యీనా
బలువు చూడవే వీఁడు బండిగట్టీ చింకలను
తలఁపున యిందుకేపో తమివుట్టీ నాకు చెల్లఁ |

సిగ్గుతో నే నుండఁగాను చెక్కునొక్కవచ్చీని
దగ్గరి చేత మొక్కఁగా తప్పగుందా
నిగ్గుల శ్రీవేంకటాద్రినిలయుఁడు నన్నుఁ గూడె
తగ్గులే కిందుకేపో సంతసమయ్యీ నాకు చెల్లఁ 45

ముఖారి

చెలులాల యీమాట చెప్పరే మీరు
నిలువునఁ గరఁగితి నిజమైతిఁ దనకు పల్లవి

కన్ను సన్న సేయఁబోతే కసరై తోఁచెనేమో
విన్నవించి తోడుకరావే విభుని

మిన్నక నే నవ్వఁబోతే మించి వెంగెమాయనేమో
అన్నిటాఁ దెలుసుకొనీ నలుకేలే తనకు చెలు

గొప్పమాట లాడఁబోతే కోపమైతోఁచెనేమో
చెప్పరే యాతని. కిది చెల్లదని
రెప్పలెత్తి చూడఁబోతే రేసులై తోఁచెనేమో
తప్పులెల్లా వొప్పులయ్యీఁ దడవేలే ఇఁకను చెలు

రతికి మంచమెక్కితే రాజసమై తోఁచెనేమో
యితవుగాఁ దనమతి యెగ్గు వాపరే
సతమై శ్రీవేంకటేశ్వరుఁడు న న్నిటు గూడె
కతలాయ వలపులు కడమేమే తనకు చెలు 46

సామంతం

మానలేనే[1] పొందు మానలేనే నిన్ను మానలేనే ఆ
ఆనెను మోహము నేఁ డంటవే నాదేహము పల్లవి

చక్కఁదనములతేట చల్లనివెన్నెలవూట
వొక్కమాటాడవే నీ వొద్దిక మాట
చక్కెరవింటిలో తూపు జవ్వనములో నీరూపు
గక్కనఁ జూడవే, కడకంటిచూపు మాన

యింపుఁజిగురుఁజప్పర మిన్నిటిలో బిత్తరము
సొంపుగఁ జాఁచవే నీసోగకరము
సంపదల ముజ్జగము చందురునిసోయగము
జంపులేల యెత్తవే నీసవరనిమొగము మాన

---

[1] శ్రీరామచంద్రుడే రసికనాయకుడుగా మాటాడిన పాట యిది. అన్నమయ్య చేతిలో రాముడుకూడ కృష్ణుడైనాడు.

మదనుని తేరుజోక మంచిమెఱుఁగులరేక
యెదురు చూడఁగ వచ్చే విట్టె నీరాక
ఇదె శ్రీవేంకటగిరి నిరవై వావిలిపాటఁ
బొదలిన రాఘవుఁడఁ బొందితి నదె మాన 47

వసంతం

సారె వేరేవను లేడ సంతోసమేకాక
తారుకాణేల విభుఁడ తగులమేకాక పల్లవి

మనసుగలసినచో మరి కోప మేడది
యెనసి యేమిసేసినా యింపులే కాక
చనవుగలుగుచోట సారె వెరపేడది
చెనకినచేఁతలెల్లఁ జెల్లుబడే కాక సారె

సరివలచినచోట చంచలము లేదవి
తరితీపులఁ గరఁగేతములే కాక
అరుదందిచూచుచోట నడ్డాఁక లేదవి
మురిపెపుఁబ్రేమములముచ్చటలే కాక సారె

యిచ్చగించియున్నచోట యెడమాఁట లేదవి
పచ్చిగాఁ గూడినయట్టెపగటే కాక
అచ్చపు శ్రీవేంకటేశ అప్పుడే నన్నేలితివి
తచ్చన లిన్నిఁకనేవి తనియుటే కాక సారె 48

రేకు 1609 శంకరాభరణం

కామినిఏతు కేది కతలాయు
వేమరుఁ జూతువు విచ్చేయువయ్యా పల్లవి

వెడఁగు నిట్టూర్పులు విసరఁగ విసరఁగ
పడఁతినెన్నడుమె బయలాయ
చిదుముడి లోలోఁ జింతించఁ జింతించ
జడిగొను చెమటలు జలనిధులాయ కామి

పారిజవ్వనమునఁ బొరలఁగఁ బొరలఁగఁ
గరిమఁ దురుము చీఁకట్లాయ
విరహపుఁగాఁకలు వెడలఁగ వెడలఁగ
పరగినమనసే పాతాళమాయ కామి

కలయఁ గోరికలు కదుమఁగఁగదుమఁగ
పులకలమొలకలు పోగాయ
యెలమిని శ్రీవేంకటేశ నీవు రతి-
నొలసి కూడఁగా సౌఖ్యమసహాయ కామి 49

దేవగాంధారి

ఏమమ్మ వూరకుండే వెశోదమ్మా[1]
యీ మేఁటిబాలకృష్ణు నేమరకువమ్మా పల్లవి

బండి దన్నెఁ బట్టరమ్మ బాలునిపాదము నొచ్చీ
కొండ యెత్తె నొకచేతఁ గోరి వీఁడు
యెండనె మాఁకులసంది కేఁగకుండాఁ బట్టరమ్మ
దండిబాలుఁ డేమెఱుఁగు దగ్గరుండరమ్మా ఏమ

పాముఁ బట్టీఁ బట్టరమ్మ పసిబిడ్డఁ డేమెఱుఁగు
దామెనకోడెలఁ గొట్టీఁ దానే వీఁడు

---
[1] వూరకుండేవు+యశోదమ్మ. యతిస్థానంలో ఎశోదమ్మ' (కా.శ్రీ)

కామించి మాఁకులెక్కఁ గాదని మానుపరమ్మ
బూమెల యీ బాలునికి బుద్ధి చెప్పరమ్మా ఏమ

గాలికేఁగీఁ బట్టరమ్మ కడుశిశు వేమెఱుఁగు
పాలువెన్నలు దొంగిలీ బాలుఁడు వీడు
ఆలరిమై శ్రీవేంకటాచలము మీఁది కెక్కె
ఆలుఁదాను నున్నాఁ డదె చూడరమ్మా ఏమ 50

సామంతం

ఇంతిభాగ్య మిఁక మేమనఁగల దిదె
సంతస మబ్బెను సరుసనె మీకు | పల్లవి ||

వీనుల కివివో వెలఁదికిఁ దొడవులు
సోనల నీ నిజసుద్దులును[1]
కానుక లివివో కంటెమి చెలిపై
నానినచూపులు నాయకుఁడా ఇంతి |

వాడలికి నివివో వుంకువలు చెలికి
వెడ నీనవ్వులవెన్నెలలు
వుడుగర లివివో వొదిగెను నీ చేతి-
బడిబడి సన్నలు పడఁతికి విభుఁడా || ఇంతి

మనసుకు నిదివో మంచినిధానము
అనుగుఁబానుపున నలము రతి
యెనసితి శ్రీవేంకటేశ యిన్నిటా
చనవిచ్చితి విటు సతికి రమణుఁడా || ఇంతి | 51 |

---

[1] 'నిజసుద్దులు' ఇట్టి చిల్లర దోషముల కీవాఙ్మయమున పట్టింపులేదు.

శుద్ధ వసంతం

వీఁడివో అలవిజయరాఘవుఁడు
పోఁడిమిఁ గొలువునఁ బొదలీఁ జెలియా పల్లవి

రాముఁడు లోకాభిరాముఁడు గుణ-
ధాముఁ డసురలకు దముఁడు
తామరకన్నుల దశరథ తనయుఁ(యుఁ?) డు
మోమున నవ్వీ మొక్కవె చెలియా వీఁడి

కోదండధరుఁడు గురుకిరీటపతి
పొదిగ సురముని పూజితుఁడు
ఆదిమ పురుషుఁడు అంబుదవర్ణుఁడు
నీదెస చూపులు నించీఁ జెలియా వీడి

రావణాంతకుఁడు రాజశేఖరుఁడు
శ్రీ వేంకటగిరి సీతాపతి
వావిరిపాటలో వరమూర్తి దానై
వోవరిఁ గొలువున నున్నాఁడే చెలియా వీడి 52

నాదరామక్రియ

ఏఁటికే మా మాఁట లిటమీఁద
మేఁటిసరసముల మెరసితి విపుడే పల్లవి

కలికె నినుఁ గలయఁ గట్టైను తొలుతనె
పలచని నగవుల బాసికము
నిలువున నీవును నించఁగఁ గైకొనె
సొలపులచూపులసూసకము ఏఁటి

యింతి పెదవులనె యిచ్చెను నీకును
వింతగాఁ వెండ్లివిడేలు
సంతసపు వలపు చల్లఁగఁ గైకొనె
యింతటఁ బులకల నివె తలఁబాలు ఏఁటి

భోగపురతులనె పుప్పము దొడికెను
చేఁగలసేసలే విలుపాలు
యీగతి శ్రీవేంకటేశ్వరుఁడ కూడితి
వాగా సోవాఁ వాడేము నేము ఏఁటి 53

పాడి

మేలు విచ్చిచెప్పరాదు మేడపంటి వానము
కాలమందే కంటి వింటిఁ గత లేఁటికవే పల్లవి

మొక్కెననీ వీఁడు ముందట నిదేమే తొల్లి
మొక్కెనదేవరకే మొక్కమనవే
చెక్కుటది నాచేయి చిత్తిని దనవు రాయి
యిక్కువలు గిరిఁగిని యేమంటునే మేలు

పట్టె నూరికె తాను పయ్యెద నాచెలుఁగు తాఁ
పట్టినవలపు నెల్లఁ బదమనవే
మెట్టినది పాఁతరు మీరి చెప్పె కొండెము
యెట్టైనాఁ జేయునీవే యెదురెవ్వరే మేలు

తగిలీ నూరికె తాను తతిగొని వెంటవెంట
తగిలె మోహము నాకుఁ దనమీదనె
చిగురొత్తి నన్నుఁ గూడె శ్రీవేంకటేశుఁడు
తగవాయఁ బనులెల్లా తారుకాణలేలే మేలు 54

రేకు 1610 సౌరాష్ట్రం

ఏలే యింతేసిచేఁత యీఁతా మోఁతా
వేళ వచ్చినదాఁకా వెరగులే చాలు పల్లవి

తప్పక చూడవెరతు తలవంచుకో వెరతు
అప్పటప్పటి ముద్దులు అవెచాలు
కప్పురము లంటనేల కాఁకలఁ బొరలనేల
తెప్పలచెమటనీటఁ దేలుటే చాలు ఏలే

దగ్గరి రా నేనోప తప్పించుకొననోప
తగ్గుముగ్గలేనిపాటె తగులే చాలు
వొగ్గి తనవిడె మెల్ల వొంగొరగనొల్ల
సిగ్గువడ్డ చెక్కుచేతిచింతలే చాలు ఏలే

మంతనమాడ నేనొల్ల మర్మము చొక్కించనొల్ల
వంతుకు తాఁ బాడేటిపాటే చాలు
కాంతుఁడు శ్రీవేంకటాద్రి కడపరాయఁడు నేఁడు
పంతమిచ్చి నన్నుఁ గూడె భాగ్యమాయఁ జాలును ఏలే ౫౫

శ్రీరాగం

ఎల నన్ను వేఁడుకొనే విటుఁ డీవే నేఁ గాన
తెలుపడ నేర నేను తెలివే కాని | పల్లవి

నగి నగి తిట్టినాను నాతో నలిగినాను
వెగటులేదు నాకు వేడుకే కాని

[1] [illegible] (పా. 2)

మొగిసి మాటాడినాను మోనాన నీవుండినాను
జగడము లేదు నాకు చనవే కాని ' ఏం

కన్నులఁ గొసరినాను కాఁకల విసరినాను
చిన్నఁబోదు నామోము చెలువే కాని
సన్నలనే తిట్టినాను చాయలనవ్వాడినాను
యెన్న నేరాదు నాకు నితవే కాని ఏం

పైకొనక మానినాను పరాకు సేసినాను
నాకెందు నెరవు లేదు నలువే కాని
శ్రీకాంత నేను నీవు శ్రీవేంకటేశుఁడవు
యేకమైతి మెదురేది యిచ్చకమే కాని ఏం 56

భైరవి

వలచిన పతితోడ వాఁడి మాట లాడనోప
మలసి నానవ్వులే మల్లెపూజ గాదా పల్లవి

గొప్పలై నాకుచములు కొండలఁ బోలుచనేలా
ఒప్పగుపతిఁ గాఁగిట నొత్తనేలా
దప్పిదేర నవియే తామరలఁ బోలిచితే
చెప్పన మా యిద్దరికి నిచ్చపూజ గదా వల

మచ్చిక నాకనుచూపు మరునమ్ములననేల
నచ్చుదాఁక నా విభుని నాటించనేల
కచ్చుపెట్టే అవియే కలువలఁ బోలిచితే
మచ్చికైనమాలోని మంచిపూజ గాదా వల

తనువు తీగనేల[1] తక్కక వారడునేల
అనుఁగుఁబూవుఁగోమలిసంటే మేలు
ఘనుఁడు శ్రీవేంకటేశుకాఁగిటఁ గూడితి నేను
చనవున మాలోనిసరిపూజ గాదా ఎం 57

శంకరాభరణం

మాఁటలేల యిఁక మాఁటలేల
మాఁటలేలరా మాయకాఁడా పల్లవి
చూచి చూచే చొక్కించితి
యేచి నీ చేఁత కేమందురా
కాచేఁ జూచెను కాఁగిట చన్నులు
లోఁచి చూడకు లోనైతి నీకు మాఁట
నవ్వి నవ్వే నమ్మించితి
ఎవ్వరును నిఁక నేమనేరు
రవ్వసేసెనీ రాఁపగు వలపులు
తవ్వ కిఁక జోలిదక్కితి నేను మాఁట
చేరి చేరి చేకొంటివి యింత
దూరఁబోతే దోసమిఁక[2]
యేరా శ్రీవేంకటేశ్వరుడా
రార కడపలో రతికెక్కెఁ బనులు మాఁట 58

తెలుఁగుఁగాంబోది

వీధి వీధి జెప్పఁగానే వింటిమి నేము
కాదుగూడదననేల కంటిమిగా కొత్తలు పల్లవి

[1] తీఁగ+అనేల
[2] 'దోసమి' చిలుమెక్కిన భాగము

చెంగావి చూపులును సేమంతినవ్వులును
యింగితానఁ జెలికబ్బె నేడవో కాని
అంగన నింతసేసినయతఁ డెంతజాణఁడో
ముంగిటఁ జూచినదాఁకా ముచ్చటయ్యీ మనసు   వీది

కప్పురపుమాటలును కస్తూరి వూర్పులు
యిప్పుడే కలిగె చెలి కేడవో కాని
దెప్పర మింతసేఁచిన దేవర యెంతటివాఁడో
తప్పక చూచినదాఁకా తమకించీఁ దనువు   వీది

ముత్తేల పులకలు ముంగారు చెమటలు
యిత్తలఁజెలికి నబ్బె నేడవో కాని
చిత్తగించి కూడినాఁడు శ్రీవేంకటేశుఁడట
అత్తి నాకుఁ దొడచూపె ఆసగించి/ గుణము వీది 59

పాడి

చాలదా యీ జన్మము చల్లఁగా మీరిట్లుంటే
పాలుగల ఆకె యెంతభాగ్యము సేసినదో   పల్లవి

సతి[1](నసి?) సేసకొప్పుతోడ చంద్రవంక బొట్టుతోడ
ఇనుమంతనవ్వు చిందె నేఁటికో కాని

[1] ప్రాసభంగము.

అసురుసురయ్యీని అప్పటనుండి నామేను
యెసగ నీకు నాకె యేమౌను చెప్పరా చాల

పచ్చఁబట్టు పయ్యదతో భారపు గుబ్బలతోడ
ఇచ్చట నీవంక చూచె నేఁటికోకాని
వెచ్చనైతి నిది చూచి వేసాలు మాని నాతో
వచ్చేనని యాసవెట్టి వచ్చితివో చెప్పగా చాల

ముత్తేలకమ్మలతోడ ముంజేతిపొమ్ములు చూపి
యెత్తి నీకు సన్నసేసీ నేఁటికో కాని
చిత్తగించి కూడితివి శ్రీవేంకటేశుఁడ నన్ను
హత్తి మా యిద్దరిలోన నొఁగాము లెంచరా చాల 60

రేకు 1611 సాళంగనాట

ఏలే తనకు నాకు నేఁటిమాటలే మమ్ము
తేలించి యెడమాటాడి తీరవలెఁగాక పల్లవి ||

లేవే నేఁ బిలిచితే లెక్క సేసీనా తాను
చావివోయి[1] వుమినాకి చవుతమా ఇఁక(?)
వావాత నేనుఁ దాను వాదించితే నవ్వరా
వేవేలు నాయఁబోయి వెనకకే పొందులు ఏలే ||

బొనె దొరతో నెదురాడవచ్చునా నాకు
మానిపండ్లు రాలితే మానికిందనే
తా నొకటి నే నొకటి తలపోఁత ఇన్నాళ్ల
నానాట మోహములు నాము వేసీఁగాక ఏలే ||

[1] 'చావివోయి వుమినాకి చవుతమా ఇఁక' అని రేకు. కీర్తనలో గల అక్షరములను హ్రస్వ దీర్ఘములుగా మార్చుకొను అవకాశముగలదు. ఎట్లు చేసినా పదస్వరూపమే బోధపడుటలేదు.

వద్దె యింక నాతో వట్టె వట్టె సరసాలు
అద్దో ముంజేకంకణాన కద్దమా యింక
గద్దించి శ్రీవేంకటాద్రి కడపరాయఁడు గూడె
పొద్దు వొద్దుకు వింతైన భోగములే కాక ఏలే 61

బౌళి

ఎంతవేగిరకాఁడవు యేమి సేతువో
పంతగాఁడ ఇట్లయితే పనులెల్లా దక్కేను పల్లవి

నట్టుకొట్టి నాలో నే నవ్వితేఁ దిట్టవచ్చేవు
పట్టితే నేమిసేతువో బాపురా నీవు
వెట్టైన చెమట దీర విసరితేఁ గసరేవు
ఇట్టె గురు లేడవంటే నింక నేమిసేతువో ఎంత

తప్పక నేఁ జూచినదే తగ (గి?) లి యెగ్గులెంచేవు
ఇప్పుడే వెంగేమాడితే నేమిసేతువో
వొప్పుగా సన్న సేసితే వొకటొక టాడేవు
తప్పులే నిన్నుఁ బట్టితే దాని కేమిసేతువో ఎంత

మోవి ఇచ్చినంతలోనే మోనాన సిగ్గువడేవు
యీవల గంటరేఁచితే నేమిసేతువో
వేవేలు వచ్చెను శ్రీవేంకటేశ నీవు నన్ను
కైవసమై కూడితివి ఘనతెంత సేతువో ఎంత 62

దేసాళం

నీవే తెలుసుకొమ్మి నీ వోపిక
యీవల నేఁ గాదనేనా యింత కోపఁగలవా పల్లవి

చిగురాకుఁ గెమ్మోవి చెంచువారము నీకు
వాగరై తోఁచునేమె వొద్దురా నేము
సొగసులేళ్లవంటిచూపులు మావి పెక్కు--
వగలై మిన్నులఁ బారి వంచుకొనఁగలవా నీవే

సరవి కొండలవంటి చన్నులనేము నీ--
వురమెల్ల నొత్తుఁజేసు నొద్దురా నేము
కరికుంభములవంటి[1] కటితటము యీ--
అరిది నడవివారి నాపఁ గలవా నీవే

చిల్లెరతీగెలవంటి చేతులు మావి నీ--
వొళ్లెల్ల నరడుఁజేసు వొద్దురా నేము
మెల్లనే శ్రీవేంకటేశ మేకొలిపి కూడితివి
బల్లిదుఁడ వౌదుగాక పంతమాడఁగలవా నీవే 63

ఆహిరి

పచ్చిసేసి వెచ్చిసేసి పాయ మింత నలఁచనేలా
మచ్చికెల్లఁ జూతుగాని మాపటంత రారా పల్లవి

మాఁచనోలిచెన్నుఁడా మాటలాడి మమ్మునింత
రేఁచనేల వుండవోయి రేలుఁబగళ్లును
దాఁచలేము మోహమును తమక మింత గలిగితేను
యేఁచనేల వీదివీది యింటి కింక రారా పచ్చి

వేణునాదమోహనా వెలిగోరు మోఁపి మోఁపి
జాణతనము లాడనేల చక్కనుండరా

[1] శ్లో పారిక యీ వాక్యమునన అక్కడక్కడ గలదు.

ప్రాణ మింత కోపదూను పలుకులేమి గలిగినాను
వీణెలోనె తెలుతుగాని వెంటవెంట రారా పచ్చి

నందగోపనందనా నవ్వినవ్వి ముమ్ము నేడు
కందువందు చేయివేసి కరఁగఁజేసితి—
విందుగూడినట్టు శ్రీవేంకటాద్రినుండి వచ్చి
దిండుపడితి మూఁచనోల దినదినంబు రారా పచ్చి 64

సౌరాష్ట్రం

ఏమాఁట[1] కే మాఁట యేలరా
నామోము చూడవే నవ్వే నేను పల్లవి

వద్దు వోరా వాదులు వొక్క—
సుద్ది చెప్పే రావే సొలయక
కొద్ది నుండదురా కోపము అయితేఁ
గదు(ద్దు?)లేవే[2] నిన్నుఁ గలసే నేను ఏమాఁ

సారె నేలరా చలము మరి
కోరికెల్లఁ జెల్లె కొంకువాసెనే
మేరమీరేవేరా మెల్లనే తొల్లె
తేరపనులకునుఁదెగువేలే ఏమాఁ |

చెల్లెరా నీ చేఁతలూ
అల్లనాఁడె నే నంటిఁగదె
వెల్ల విరయితి శ్రీవేంకటేశ నిన్నుఁ
గొల్లగాఁ గూడితి కొసర నేలే ఏమాఁ 65 |

---

[1] ఇది వాకోవాక్యము.
[2] ప్రాసభంగము 'కదు' అని పదస్వరూపము సరికాదు

నాదరామక్రియ

ఈఁతగాదు మోఁతగాదు ఇంతేలోతు మోహము
చేఁతసేసే యింకనైనా చెక్కునొక్కవే పల్లవి

వలపు పుక్కిటబంటి వనిత విభునితోడ
మలసి సొలసి యిట్టె మాఁటలాడవే
చలము చంకలబంటి సరసము లాడితేను
కలసి మెలసి యిట్టె కాఁగిలించవే ఈఁత

కోరికె పిక్కలబంటి కొంకుదేరవంపితే
యేరీతినైన నాతనింటి కేఁగవే
తారుకాణ మొలబంటి దగ్గరఁబోయినప్పుడే
కూరిమితో తొడమీఁదఁ గూచుండవే ఈఁత

పాయము రొమ్ములబంటి భావించి చూఁచితేను
ఆయెడ శ్రీవేంకటేశు నటు చూడవే
ఆయము కుత్తికబంటి ఆతఁడిట్టె నిన్నుఁగూడె
మోయుచు మదనమంత్రములు వినిపెంచవే ఈఁత 66

రేకు 1612 కాంబోది

ఏల నన్ను దూరేరే యెందాఁకాఁ బోరేరే
చాలుఁజాలు నన్నిటికి సమ్మతించే నేను పల్లవి

అప్పుడే యాతనితో మాటాడించవద్దు గాని
చెప్పరమ్మ మీ బుద్ధి సేసే నేను
చెప్పరాని చేఁతలెల్లా చెల్లఁబెట్టవద్దు గాని
వొప్పగా మారెందుకైనా వొడఁబడే నేను ఏల

దుట మమ్మిద్దరిని ఇంత రేఁచవద్దు గాని
వొదిగి నీయానలోనే వుండే నేను
ముదిరిన మా కోపములు దిద్దవద్దు గాని
యెదురాడ కెంతకైనా నియ్యకొనే నేను ‖ ఏల. |
నాయము వెట్టిద్దరిని నవ్వించవద్దుగాని
కాయపుఁగోప మారితేఁ గదిసే నేను
ఆయమంటి శ్రీవేంకటాధిపుఁడు నన్నుఁగూడె
వేయునేల మీ మాఁటే వింటిఁగదే నేను ‖ ఏల | 67 |

కేతా(దా?)రగౌళ

మాయలేల రారా మనకేఁటి కలుక
పోయినవల్లాఁ బొల్లు పొద్దువోయ నిఁకను పల్లవి |
పలికితే దోసమా పలుమారుఁ బిలువఁగ
యెలమిని పరకాంత లీడ నున్నారా
వలతునందువు నాకు వారివీరితోడ నేల
కలది లేని దిఁ (దిం?) దే కానవచ్చె నాకు | మాయ |
చూచితేనే దోసమా నే చొక్కి యెదుట నుండఁగ
నాచుబొమ్మ చారితనము దప్పీనా
యేచి మనకూట మిఁక నిందరును మెత్తురు
తాచి నేఁడు ఇందులోనే తారుకాణలాయఁగా ‖ మాయ |
మనసిచ్చితే దోసమా మంచిమాట లాడఁగాను
మినుకునీజవ్వనము మీఁదువోయీనా
చెనకఁగఁ గూడితివి శ్రీవేంకటేశ నన్ను
మునిపితే ముయ్యాయ్య[1] మోహ మెందుఁ గలదే| మాయ |68||

---

[1] ముయి+అయ. ముయి=మాట నింద ఇత్యాదికావచ్చు.

దగ్గరితే నిఁ(నిం?)తసేసె తా నదేమే
యెగ్గుసిగ్గు లెంచఁ జోటు ఇందులో నేదే పల్లవి

తక్కించి పొరుగునను తాను నేను వుండఁగానే
చెక్కిటికి చేయివచ్చె నేసేదేమే
కక్కసించి రాకపోక కన్నుల నే చూడఁగాను
లక్కవంటిమనసాయ లాగు నిఁక నేలే । దగ్గ ।

తాను నేను నొక్కవీధి తగ నడచినంతనే
మానుపడె మేనెల్లా మరిఁకనేమే
నానుపుగా తానునేను నవ్విన యంతటిలోనే
తానకమాయ వలపు తారుకాణ లేలే దగ్గ

తలపోసి తలపోసె దగ్గిరినయంతలోనే
కలసె కాఁగిట నన్నుఁ గత లేలే
చెలఁగి శ్రీవేంకటేశు చేరినఫలములాయ
నిలువే నివ్వెరగాయ నేర మెంచనేలే దగ్గ 69

ముఖారి

అతివ గుట్టుననున్న దందాఁకాను
చెతురుఁడ[1] విఁకనైన సంగడి కేఁగరాదా । పల్లవి

సేసకొప్పు వంచినది చెక్కుచేత నిఁచినది
ఆసగా యేమాటయిన నాడరాదా
మూసిన ముత్య మయినది ముంగిట నిలుచున్నది
మేసుల ఆకెతోడ మేలమాడరాదా అతి

[1]'చతురుఁడ' యతికుదిరేది (తా.శ్రీ)

నిట్టూర్పు నించినది నిండాఁజెమరించినది
నట్టుకొట్టి ఆకెఁ గొంత నవ్వించరాదా
మెట్టి నేల వ్రాసినది మేలు నీకుఁ జెప్పినది
పట్టి యాఁకె పానుపుపై పాలార్చరాదా | అతి |

నివ్వెరగుతో నున్నది నీమనసెల్లఁ గన్నది
రవ్వగా ఆకె నిట్టె రమ్మనరాదా
యివ్వల శ్రీవేంకటేశ యింతసేసి కూడితివి
నివ్వటిల్లఁ గోమలికి నిజమియ్యరాదా || అతి || 70 |


తెలుఁగుఁగాంబోది

ఈవలపు నాకేమో[1] యిందరికి నిట్లానే
దైవముసేసినమాయో తప్ప కిట్టె చెప్పరా పల్లవి |

కన్నుల నిన్నుఁ జూచి కనురెప్ప వెట్టఁజాల
అన్నిటా సతులుఁ బతు లలిగే దెట్టో
సన్నపునవ్వులు నవ్వి చాలునని మానఁజాల
తిన్ననికాంతలు పతిఁ దిట్టే దెట్టో | ఈవ |

మాటలాడి మాటలాడి మాట ముగిశించఁజాల
చాటువగా దంపతులు జంకించే దెట్టో

[1] నాకే+ఓ పూర్వపదాంతమున ద్రుతములేదు. కావున యడాగమమే. నిజమైనచో ఇది 'నాకేవో' అని గాదు. 'వీరేనా బలరామకృష్ణులు' భాగ. స్కం. 10 దీనితో పూర్వపదమునకు ద్రుతము కలిపివ్రాయుటకలదని తోచుచున్నది



కూటపుకాఁగిట నించి కొంత వదలఁగఁజాల
మాటున తెరవేసేటిమంతనము లెట్టో || ఈవ ||

భావరతిఁ గడుఁజొక్కి పక్కనఁ దెలియఁజాల
మోవి గంటిసేతురవేమొక్కుల మెట్టో
వోవల శ్రీవేంకటేశ పురమెక్కించితి నన్ను
వేవేలకు బొందులు వేరనఁగ నెట్టో | ఈవ || 71 |

లాళి

నీ వేమిసేతువయ్య నే వచ్చుటేదోసము
ఈ వేళ వెన్నెలగాసీ నిదియేపో దోసము | పల్లవి ||

వలచినజవరాల వద్దనఁగ దోసము
కలిగినట్టాడకున్నఁ గడు దోసము
యెలమి నీ యంత నీ వెఱఁగవు దోసము
మలసి యింతనేసినమరునిదే దోసము | నీవే ||

చెంగటిచెలులు బుద్ధిచెప్పనిది దోసము
యింగితపుమతి రాయయినది దోసము
కంగించి రానీనియట్టి కాంతలదే దోసము
'ంగార దైవము దయపుట్టించనిదోసము | నీవే ||

తొట్టినసంపదలతో దొరపైన దోసము
పట్టినేరాలు నిన్నెంచేవారి దోసము
ఇట్టె శ్రీవేంకటేశ యింతి గూడితివి నేఁడు
తట్టినట్టిందరికి వింతటఁ బాసె దోసము || నీవే || 72 ||

రేకు 1613 దేసాళం

ఓయమ్మ తనపొందు వొల్లకుందునా
చేయివట్టి తీయనేలే చెలులు నన్నిపుడు || పల్లవి

దగ్గరి మాటాడ నాకుఁ దడవా తనతోను
యెగ్గుదప్పలౌనని యెంచేఁ గాక
నిగ్గులసరస మాడనేరనా కొంతైనా
సిగ్గరితనాన కేనేఁ జింతించేఁ గాక | ఓయ

సొలవుఁ జూపులఁ దన్నుఁ జూచు టరుదాతన-
తలఁపు దెలియలేక దాఁగేఁ గాక
సెలవినవ్వు దనపై చిలికించనేరనా
కొలఁదిమీరునోయని కొంకే గాక ఓయ

కాఁగిలించి ఇట్లనె కరఁగించ హా
మూఁగినయాసలు చూపి మోఁపితిఁగాక
తోఁగెను చెమట నాకుఁ దోడనె శ్రీవేంకటేశ
అఁగి రతిఁ జొక్కించితి వందుకే కాక || ఓయ | 73

శ్రీరాగం

సరస మాకొకపాత్తే చంద్రమందానిలాదులు
మెరపై మమ్మింత యేఁచీ నేమిసేతు వీనిని పల్లవి

చెంగటఁ జల్లనిగాలి సీతనంటి వచ్చినా
యుంగమంటేయును నింకా నారదు కాఁక
అంగనచూపు చందురు నంటె నాచూపును నంటె
అంగజతాప మారదాయఁ జూడు తమ్ముఁడా || సరు

యెనసి అఖదువిరులే ఇద్దరిని సోఁకినవి
ఘనమై మానవు తమకము లింకాను
వొనరె మనసులలో వొకరొకరి రూపులు
కనుఁగొనియు రతులఁ గరఁగవు మేనులు | సరు

కట్టితి లంకపట్టము గట్టితి చింతాజలధి
అట్టె సీతఁగూడితిఁ బాయుదు చెమట
గట్టిగా వావిలిపాట ఘనశ్రీవేంకటగిరి
జట్టిగా నున్నాడఁ రామచంద్రుఁడ నే నిదివో | సరు 74

శంకరాభరణం

అవి నాకాఁగిట నమరీనా
జవళిమాఁటలకు జాణవుగదరా పల్లవి

పలుకవదేమే పడఁతీ | నా–
పలుకులు చిలుకలపలుకులె పో
యిల నీరూపున కెనయౌనా యిటు
పొలఁతులఁ జిలుకలఁ బోలుచరటరా అవి

చూపులఁ జూడవె సుదతీ నా–
చూపులు మదనుని తూపులెరా
యేపున నీ కందుకేమివనె[1]
పోపో ఆనరి పోల్తురు గదరా || అవి |

అలమవె కాఁగిట నతివా
అలమీఁ దీఁగెలై ఆమారు

[1] వన్నె(?)లేక ఏమి+ఇవి+అవె

కలసితి శ్రీవేంకటవిభుఁడను నే
పొలిఁతి నీలతలనె పొల్తురుగదరా || అవి || 75 ||

సాళంగనాట

తాపసులడవి యేడ తరుణి యేడ
బాపు బాపు రామచంద్ర భావించి చూడుమా || పల్లవి ||

సీతఁ బాసి బంగారు సీతఁ బెండ్లియాడితివి
ఆతలఁ బరస్త్రీల నంట వందురు
చేతులార ముత్తేలసేస వెట్టె నీకు ఆ--
చేతనుఁజెక్కు మోఁపి చింతించే కొరకా || తాప ||

వెంటనే భూమిజఁ బాసి వేరేభూమి చేకొంటి
జంటనే సత్యముగలజాణ వందురు
వింటివంక నీకు నాకె వేడుకఁ జేరి మఱు--
వింటిబారిఁబడి యొంటి వేఁగేటికొరకా || తాప ||

కొడుకులవంకఁ బెండ్లికొడుకవై జానకి--
నడరి కమ్మరఁ బెండ్లియాడితివి
తొడరి శ్రీవేంకటాద్రిఁ దోడనె వావిలిపాట
కడఁగి రాముఁడవై కరుణించే కొరకో | తాప || 76 ||

బౌళి

ఏదుముల్లుచెంచెతా[1] ఏఁటికే యింతా
వాదులకు నీవు రాకు వద్దు వద్దు ఇఁకను || పల్లవి ||

వీఁకవింటి చెంచెతా వీఁచి కోసేవేఁటివే
వోఁకలవిడేలువో వొగరుగాని

---

[1] ఇది సంభాషణాత్మకము.

ఆఁకపొలముగదే అందుకు లోనైతివే
యేఁకలైతేఁ[1] జాలుఁగాని యేరుకోరా నీవును   ఏదు

పీలిచుంగుచెంచెతా పేరు అవి యేఁటివే
వోలి నవి జీడివివో వొమ్మవు గాని
చాలి నాకు నియ్యఁగదే చవిగొన నోపుదును
యేలరా తొల్లె ఇవి యెంగిలాయఁగదరా   ఏదు

మోవితేనె చెంచెతా మొగిఁ బూసేదేఁటికే
కావిరాతిగందము వో కాఁకవుఁగాని
నీవు నన్నుఁ గూడితివి నీసొబగు నాకు నంటె
శ్రీవేంకటేశ్వర చిక్కులింకా నేలరా   ఏదు   77

పాడి

అడుగరే చెలులాల ఆమ్మాఁటే ఆతని
విడువక పంతగాఁడై విట్టవీఁగీఁ దాను   పల్లవి

నెమ్మి యమునలో నీఁదనేరిచినవాఁడు నాతో
ఇమ్ముల వలపుమడు గీఁదఁగలఁడా
దిమ్మరై అడవులెల్ల తిరిగినగోపాలుఁడు
సొమ్ములనా జవ్వనము[2] చొరఁగలఁడా   అడు

---

[1] ఏఁకలైతేఁ ('ఏకాలైన' రూపాంతరము) కావచ్చు కాని ఈ పాదభావము [illegible] లేదు.

[2] ఇచ్చట పాటలోని అర్థక్రమమును బట్టి 'జవ్వనము' శబ్దములో ఏకదేశమైన 'వన' శబ్దమునకు అర్థము గ్రహింపవలసియున్నది లేదా 'జడియు+వనము'=(జడియునట్లు చేయువనము) జవ్వనము అని [illegible]లాది గ్రంథములో చేర్చినట్లు సాధింపవలసియున్నది

బొందినే గోవర్ధనపుకొండ లెత్తినట్టివాఁడు
యిందులో నాచన్నుఁగొండ లెత్తఁగలఁడా
పందెమాడి గోపికల బడలించినట్టివాఁడు
అందపురతుల నన్ను నలఇంచఁగలఁడా ॥ అదు ।

మించుఁబిల్లఁగోవి మోవి మెరసినవాఁడు నా-
చుంచుఁ బిల్లఁ గోవిమోవి సోఁకఁగలఁడా
యెంచఁగ శ్రీవేంకటేశుఁ డింతలోవిచ్చేసి కూడె
ఇంచు భావబంధాల కీయకొనఁగలఁడా ॥ అదు ॥ 78।.

రేకు 1614 ముఖారి

ఇంకనైనా రమ్మనవే యిట్టె తాను
అంకెలఁ బొందైనచోట నంతేలే తాను పల్లవి

కన్నులఁ జూచినచూపు కలువరేకై తాఁకె
యెన్న నది మరుబాణ మెఱఁగఁడా తాను
సన్న సేసినట్టిచేయి జలజలమై మీఁదఁబారె
మున్నిటి యమ్ముకుఁ దోడు ముంచినా తాను ఇంక

మచ్చిక నవ్వినవ్వు మామిడిపువ్వయి తాఁకె
ఇచ్చఁ జిత్తజునమ్మోత ఎఱుఁగఁడా తాను
అచ్చపు బొమ్మజంకెన లశోకమై తాఁకె
కొచ్చి మరియు నంపె పైకొసరా తాను ఇంక

కప్పురము వంటిమాట కమ్మని జాజై తాఁకె
యెప్పుడు పంచబాణాల నెఱుఁగఁడా తాను
ఇప్పుడే శ్రీవేంకటేశుఁ డేఁగివచ్చి నన్నుఁ గూడె
కప్పి కానివి మంచివికాఁ జేసె తాను ॥ ఇంక । 79 ।

భైరవి

సమ్మతించినాచోటికి[1] చవిగా దాకరి బుద్ధి
నెమ్మది నాకె తలఁపు నీవే యెఱుగవయ్యా | పల్లవి ||

ఆకె నీపైఁ గన్నువేసె నందుకు నీ వియ్యకొంటి-
వేకచిత్తమైనచోట నెడమాఁటలా
యేకత మేమిగల్లా నిట్టె నీవు విచ్చేసి
ఆకెతో నాడుకోవయ్య అయ్యో నే మోపము సమ్మ

కూడి మాడి వుండుదురు గుణములు మీ కొక్కటే
యీడ మాచేఁ దీరిపించే వింతిని నీవు
పాడిఁబంత మెఱఁగవా పడఁతిని నోరినిండా
ఆడనే పిలువవయ్య అయ్యో నేము నేరము సమ్మ

నిక్కి సన్నసేసితివి నెలఁత సెలవి నవ్వె
వొక్కటై ;గోట నింకా నొడఁబాట్లా
చక్కని శ్రీవేంకటేశ సతిఁ గూడితివి యాకు
ఇక్కువ మడిచీవయ్య యీవేళ దగ్గరము సమ్మ 80

దేసాళం

పేరఁబేర వలపులు పెంటలయ్యీని
నేరుపులు లోలోనే నింతముగాని పల్లవి

తేనెగారేమోవిమీఁద తీపుమాట లాడకువే
మోనమున నాకు గడుమొగచాటాయ
నూనెగారేచెక్కులపై నున్నఁజే యుడకువే
సోనలై జీరుకువారీఁ జూపులకు నాకు పేరఁ

---

1 సమ్మతించిన+ఆ చోటికి

తళుకుదంతాలమీఁద తగ నవ్వు చిందకువే
 తెలువు రేయివగలుఁ దెలియనీదు
 చిలుకుఁజూపులలోన సిగ్గులు నించకువే
 తలపోఁత నా మనసు తగిలి పోనీదు ॥ పేరఁ ॥

పిక్కటిల్లఁ జన్నులతో బిగువున వీఁగకువే
 మక్కువ నాకాఁగిటికి మారుకొనీని
 యెక్కువైన శ్రీవేంకటేశుఁడ నేఁ గలసితి
 మొక్కకువే సారె నట్టె మోఁవులై నిండీని ।పేరఁ। 81।

కన్నడగౌళ

ఇంతసేసెఁగా మాయ ఇద్దరిమాయెడను[1]
 చింతించే నిందుకే పతిచిత్త మెటులుండునో పల్లవి

తప్పక తాఁ జూచినాను తలవంచి చూడనైతి
 'అప్పుడే రాఁడాయునని ఆ కోపాన
 చిప్పిలఁ దా నవ్వినాను సెలవిని నవ్వనైతి
 చెప్పేడుమాటలు విన్న చిత్తపుఁగోపానను । ఇంత ।

కాలు దాఁకినాను నేను కడఁగి మొక్కనైతి
 చాలి వొట్టువెట్టుకొన్నచలానను
 కేలువట్టి తీసినాను కినిసి లోఁగా నైతి
 జాలిమనసెఱఁగనిసందేహమునను ఇంత ॥

మచ్చికఁ దాఁ జెనకఁగా మారు నేఁ జెనకనైతి
 పచ్చియైన సిగ్గుమీఁది పరాకున

[1] 'మాయిద్దరిమెడను' అనుట సహజము. యతి నిర్బంధము కాబోలు.

తచ్చి శ్రీవేంకటపతి తానే నన్నిటు గూడె
యిచ్చకమైతి నిప్పుడే యెక్కువ మోహానను ||ఇంత||82||

శంకరాభరణం

చెలులాల బలిమిసేసేరు గాని
బలిమి వలచితే పసలేదు సుమ్మీ | పల్లవి

ఆడినమాఁటకును నడ్డము చెప్పక
కూడేఁగాని కొరతసుమ్మీ
వోడక పిలువఁగ వూఁకొంటిఁ గాని
జాడతో గదిసిన చవిగాదు సుమ్మీ చె. |

తానే యీవేళ తగులఁగ నలుకలు
మానేఁ గాని మఱచు. సుమ్మీ
పూని మొక్కఁగా పొదిగితిఁగాని
కానీలే తనమతి గానఁ జుమ్మీ చెలు

కాఁగిట నించఁగ కదిసేఁ గాని
చేఁగ పంతములు చెల్లె సుమ్మీ
వీఁగక యిటు శ్రీవేంకటపతిగాన
నాఁగువార నే నవ్వేఁ జుమ్మీ చెలు 83

మధ్యమావతి

తనసొమ్మై వున్నదాన తమకమేలే
ననుపైనదే చాలు నగితి నే ననవే పల్లవి
తేనెలమాఁటలు నాఁడె తీపులాయ తనవల్ల
కానిపొట్లతో నేఁడు కారములాయ

వూ (వూ?) ని యింక నేమన్నా నాగరానో చేఁదానో
మోనాన నుండుటే మేలు మొక్కితి నే ననవే తన

అల్లనాఁటితనచూపు లప్పటికి నీడలాయ
యిల్లిదె తన్నుఁ బాయఁగ యెండలాయను
వెల్లిగా నిఁక నేమన్నా వేఁడానా[1] వాండ్లానో
వెల్లవిరి సేయనేల వెరగైతి ననవే తన

పొందినపొందులు నాఁడె పూఁపలాయఁ బిందెలాయ
చెంది నేఁడె దోరలాయ చేరికూడఁగా
అందిన శ్రీవేంకటేశుఁ డంటితేనె పండ్లాయ
మందెమేళ మింతచాలు మరవకు మనవే తన 84

రేకు 1615 సామంతం

చింతతోడ నన్నుఁ జూచి సిగ్గుపడుకొంటిగాక
యింతలో నీతెరువు రా మిందుకేల కోపము పల్లవి

చెక్కునఁ జేయిడఁబోతే శిరసుపువ్వులు రాలె
అక్కరతో నవ్వితిఁబో అందుకే నేను
నిక్కిచూచి జంకించేవు నిన్ను నేఁ దడవితినా
చక్కని వో రమణుఁడ చాలుఁజాలుఁ గోపము | చింత

నిట్టూరుపు నించఁబోతే నిండ మేను చెమరించె
అట్టె కసరుకొంటేఁబో అందుకే నేను
నెట్టన దూరే వందుకు నీతో నలిగితినా
వట్టినేరా లీడ లేవు వద్దు వద్దు కోపము చింత

[1] 'వేండ్లానో' అనిన బాగుండునేమో

కాఁకల నొరగఁబోతే కందువ నీ మేను సోఁకె
అఁకల బెదరితిఁబో అందుకే నేను
యేఁకటతో శ్రీవేంకటేశ యిట్టె కూడితివి
వూఁకొనఁగఁ జోటులేదు వుడివోయఁ గోపము   చింత 85

సామంతం

అప్పటి బలిమిసేసే రయ్యో మీరు
వుప్పు గప్పురముఁవలె వుండకుండేనా   పల్లవి
పైతరవు లింతయేల పట్టకురే చెలులాల
ఆతఁడేడ నేనేఁడ అయ్యో మీరు
రాతి రింటిపొందులెల్ల రాతిరికే అయఁబోయ
యాతల వేగఁ బొద్దు ఇష్టుడుండేనా   అప్ప
చందమామగుటుకలు సారెసారెఁ జెప్పఁబోతే
అందునిందు నెడతాఁకే రయ్యో మీరు
నిందవచ్చెఁ దనకుఁగా నిండెను రేకలు మేన
సందేహమెల్లఁ జాసె నవివచ్చినా   [అప్ప
చిత్తమునెంచరి దిరి శ్రీవేంకటేశు నన్ను
హత్తించితిరి మేలు అయ్యో మీరు
పొత్తులచుట్టాలు మీరు భోగములు మాను నచ్చె
కొత్తలాయ నవ్వులు కొలఁతయ్యీనా   లప్ప   86

ముఖారి

చేసినంతఁ[1] జెల్లఁబోరా చేతికి నే లోనైతి
రాసికెక్కినంతమీఁద రంతులు వంతులునే   పల్లవి

---

[1] చేసిన + అంతయున్ = చేసినంతన్. ము లోపము. చేసినవెల్లను - ఉపేక్షము లంత పనిలేదు

కోరి దవ్వులఁ జూచితే కొండలెల్ల నున్ననే
చేరువైతే చెట్లూనుఁ జేమలింతే
పోరచివోరమఁనుఁడ పొందుదాఁక వినయాలె
తారుకాణ లటమీఁదఁ దాఁటలుఁదూఁటలునే చేసి

మక్కువఁజూచిన నెండమావులెల్లఁ జెరువులే
నిక్కము వెదకఁబోతే నేల మిన్నే
చక్కఁగా మాటాడుదాఁక చల్లనివే నీ గుణాలు
వొక్కటైన మీఁద మరి వొలసీనొల్లములే చేసి

కడఁజూడ జలధికె కల్లలు బుల్లలునే
నడుమ నాఁడెముత్యాలు[1] నవరత్నాలే
యెడయఁగా శ్రీవేంకటేశ నిన్ను నంటేఁగాని
బడి నన్నుఁ గూడితివి బాగులు లాగులునే | చేసి | 87 |

సాళంగనాట

చెల్లుబడి యింతగాఁ జేసితివమ్మా
పల్లదాన నుట్లకుఁ బందుగాయునమ్మా పల్లవి

కోలలెత్తుక వుట్లు గొట్టీ నేఁ డల్లవాఁడె
మేలు మేలు యశోద మీబాలుఁడు
బాలులఁ గూడుక వీదిఁ బారాడీ నల్లవాఁడె
బేలుఁదనమున లెస్స పెంచితివోయమ్మా చెల్లు

ఇంటివారు వుండఁగానే యిండ్లు చొచ్చీ వాఁడె
దంటతనా లివి మీకు తగునమ్మా

[1] ముత్యాలు

అంటఁబారి పట్టుకొంటే ఆయములు దాఁకించె
జంటితేనెమోవు లివి చూడవమ్మా   చెల్లు

కాదుగూడదనఁబోతే కాఁగిలించీ నిదె వీఁడె
ఆదెస నీదేఁటినవ్వు లవునమ్మా
సాదై శ్రీవేంకటాద్రి సరసమాడీనమ్మా
యీదెస మమ్మిటు గూడె నేమిచెప్పేవమ్మా   చెల్లు 88

ధన్నాసి

పదియుఁ[1] బదియుఁగాను పతి నీకె వలచెను
పొదిగి నీరమణుని భోగించవమ్మా   పల్లవి

రెప్పవెట్టక చూచెను తప్పక లోఁ జింతించె
చప్పరించె దొండపండు సరి మోవెంటా[2]
కప్పి నీ సింగారాలు కడుమెచ్చి లోనాయ
అప్పటనుండి పిలిచీ నాడకు రావమ్మా   పది

తాపమున వేఁడుకొనీ తల్లినైనఁ గోపగించీ
యేపొద్దు నిన్ను వెదకి యెడసివుండీ
యేపున నీడకు వచ్చె నిదివో నీకుఁ గానె
పైపై నెదురుకొని పచ్చి సేయవమ్మా   పది

మానుపడ్డట్టె వుండె మరి నీ కాఁగిట గూడీ
అనుకొని రాతిగుండెయై నిలిచెను
కానిమ్మని శ్రీవేంకటపతి కొడఁబడె
ఔనె వురమెక్కితి వంతదానవమ్మా   పది 89

---

[1] ఇందు దశావతార సమన్వయము కలదు.
[2] మోవి వెంటా

శ్రీరాగం

ఎట్టున్నదో మీ చిత్త మెవ్వ రెఱుఁగుదురు
జట్టిగొని యింతలోనే జాగులేఁటికయ్యా ॥ పల్లవి ॥

మనసిచ్చి నీతోను మాటలెల్లా నాడెఁ జెలి
చనవిచ్చి యేమన్నా సమ్మతించెను
తనువిచ్చి నీయెడకుఁ దగినకాఁగిటఁ గూడె
తనియ వేమిచ్చినాను తమకించేవయ్యా ఎట్టు

పేరుకొని నీమీఁదివిరహపుఁ బదాలు వాడె
తేరకొని నిన్నుఁ జూచి తేలివెచ్చెను
మారుకొని సరసాన మక్కాఁట్లకే మాఁటికి నవ్వె
కోరుకొని వుంటె వింక కొసరేఁటికయ్యా ॥ ఎట్టు

పులకించెఁ దనమేను పొందిన నీ రతులలో
చిలికించె వలపులు చెక్కులునొక్క
పలికించె నీవు రతిఁ బరవశమైతేను
వులికించేవు శ్రీవేంకటోత్తముఁడ గోరను ఎట్టు 90

రేకు 1616 దేశాక్షి

వనిత జవ్వనమున వసంతకాలము వచ్చె
ననిచి నీవు రాకుంటే నాయముగాదయ్యా పల్లవి ॥

పట్టపగలె యిటు పంకజాలు ముకుళించె
ఇట్టె విచారించ విది యేలయ్యా

వెట్టన వేసవిలోన నీరు[1] చిమ్ము గానెఁ దీగె
పట్టి విచారించకుంటేఁ[2] బాపమయ్యా || వనిత ||

వుండుండె యకాలాన వూరకె హేమంతి వూనె
అండనట్టి తన్నడుగ నదేలయ్యా
వెంటఁ జంద్రుఁ డుదయించె వెక్కసపు కలువ లదె
దంటి విభుఁడవు నీకుఁ దగదయ్యా || వనిత ||

అర్ధరాతిరి[3] గాకె అదె దిరిసెము వూనె
సుద్దులెల్ల మాని వెలిఁ జూడవయ్యా
వొద్దిక శ్రీవేంకటేశ వునికిఁ గూడితి నిట్టె
పొద్దు వొద్దు వున్న్యలు నీ పూజలయ్యా || వనిత || 91 ||

రామక్రియ

ఊరకే వోరుమూసుక వుండలేము చూచిచూచి
చేరి నేము చెప్పినట్టు సేయవయ్య నీవు || పల్లవి ||

పాయకురమణి గాన పంతానకే పెనఁగిని
చేయిపట్టి తీసినా చేరఁగరాదు
ఆయము సోఁకినమాట ఆడితే నీకేమాయ
వోయయ్య నీ కోపమున కోపమయ్య నేము || ఊర ||

సిగ్గువడేనతిగాన శిర వట్టె వంచిని
వొగ్గి పేరఁ దలచిన నూరకున్నది
దగ్గరి నీవు పైకొంటే తగవు నీకేమి దవ్వ
వెగ్గలించేరాజసము వెలుతుమయ్యా | ఊర |

---

[1] నీరుచిమ్ము 'నీటిదాహము' కావచ్చు
[2] 'విచారించకుంటే' వ్రాయునగాని తప్పు (తా.శ్రీ.)
[3] అర్ధరాత్రివేళ దిరిసెనపువెట్టు పూచునట. క్రొత్త ప్రకృతి రహస్యము.

నాఁగివరమణిగాన కడు బడలియున్నది
అఁగి నేమేమిచెప్పినా నడ్డమాడదు
దాఁగక శ్రీవేంకటేశ తరుణిఁ గూడితి నీవే
యేఁగుఁబెండ్లి అయి నేఁడు యియ్యకొంటిమయ్యా ॥ఊర 92

ఆహిరి

ఎందాఁకాఁ జలమింక నియ్యకోవయ్య
కందువ నీచెప్పినట్టె కానీవయ్యా ॥ పల్లవి

కోపగించఁగలందుకుఁ గోపగించితిమి మీతో
నావనికి నింక నీతో నవ్వేనయ్య
తీపుల నీచేఁతలకుఁ దెగి పంతాలే యాడితి
మోపిచూపి ఇఁక నీకు మొక్కేనయ్యా ॥ ఎందాఁ ।

అట్టె నీవు రానందుకు నవ్వలి మోమైతి నాతే
యెట్టు పిలిచిన వచ్చే నిదిగో వయ్యా
చుట్టపువరుసలెల్లఁ జూచిచూచి సొలపితి
బట్టి నీవేమి సేసినానమ్మతించేనయ్యా ॥ ఎందాఁ ॥

అప్పటావేగిరమున అన వెట్టుకొంటి నేను
యిప్పుడు లేదనవయ్య యేమయ్యా
వొప్పుగ శ్రీవేంకటేశ వొనగూడి రతులను
మెప్పించఁగ నే నిన్ను మెచ్చితినయ్యా । ఎందాఁ । 93 ।

కాంబోది

ఎవ్వరిఁ దలఁచితివే ఎక్కడ మోహించితివే
చివ్వనఁ జెప్పవే నాతో సిగ్గువడనేఁటికె పల్లవి

చెక్కులేల చెమరించె చెలియ నీ కదె నేఁడు
వెక్కసపుటెండలతో వేసవి రాదు
గక్కున నీమేనేల కదుఁ బులకించె నేఁడు
వక్కణింప నింక జడివానలు రావు | ఎవ్వ

వెలువెల్లఁబారనేలే వెన్నెలబొమ్మవలె
అలరు శారదసమయంబు గాదు
పలికేనీమోవి నేల పక్కులుగట్టె నేఁడు
కలికి యిప్పుడు మంచుకాలము గాదు | ఎవ్వ

కప్పనేల వయ్యెదను కాలమిది చలి గాదు
చెప్పలేదు వసంతము చిగిరించెను
దప్పిదేర నిటు గూడె తగ నిన్ను నింత చేసె
యిప్పుడా శ్రీవేంకటేశుఁ డేడనున్నాఁడే | ఎవ్వ 94 |

ఆహిరినాట

ఇంతకుమిక్కిలి మాఁట యేమియు నాడకుమనె
అంతయు నీవెఱుఁగుదు వటమీఁదననుచు పల్లవి

పడఁతి నీకుఁ గప్పురపలుకు గానుక యంపె
వడి నీ మాఁటలు నీకే వచ్చెనంటాను
తడయక మరి మొల్లదండలు నీవద్ది కంపె
నడుమనే తనపాటు నవ్వులాయ ననుచు | ఇంత

పుచ్చిననీలాలదండ గొబ్బున నీకు నంపె
మచ్చిక నీచూపు నీకె మరలెనంటా
అచ్చపుబంగారుబొమ్మ నదియును నీ కంపె
యిచ్చితిఁబో తనదేహ మిదె కొమ్మనుచు | ఇంత ||

తోడనే చెలియ నీకు దొంతరపువ్వులు నంపె
కూడినకూటములకు గురుతంటాను
యీడనె శ్రీవేంకటేశ యిద్దరుఁ గూడితి రిట్టె
వేడుక తొల్లిటివెల్లా వీడుకు వీడనుచు || ఇంత || 95 ||

తెలుఁగుఁగాంబోది

చెలులాల కోరిటు చేరి నుతించఁగ
అలమేల్మంగకు నమరినది | పల్లవి |

పూవుబాణములు పొదినేసె మరుఁడు
కావవి నవ్వులు కాంతవి
భావించ మందపవనుఁడు మలసెను
తావివూరు పిది తరుణిది చెలు |

మొదల నారదుఁడు మోయించె వీణెను
అదిగాదు మాఁట లంగనవి
చదల నదివో యరసంజ వొడమె నిటు
మదరాగము లవి మానినివి | చెలు

మెఱుఁగులు మెరిచీ మింటను మేఘము
యెఱుఁగలేరు కళ లింతివి
అఱిముఱితిరిగె మాకంటెను కా దింతి
యెఱుకల శ్రీవేంకటేశునిఁ గూడె చెలు 96

కు 1617 రామక్రియ

అప్పుఁ జెల్లెండ్ల మింతే అతఁడు నవ్వీ నంతనె
ఇప్పుడు వేరుగఁ జూచే విది యేమే నీవు || పల్లవి ||

వోరగండ్లఁ జూచేది వొక్కొక్కమా టాడేది
యీరసాలువలెఁ దోఁచీ నిదేమే నీవు
కేరి కేరి నవ్వేది కేరడము లాడేది
నేరుచుకొంటివి నాతో నీకేలే వొరట । అప్పఁ

బొమ్మలు ముడివెట్టేది పొరపొచ్చము సేసేది
యెమ్మెల రేసులు దోఁచీ నిదేమే నీవు
దిమ్ములఁ జెమరించేది తిగెసాగ నూఁకొనేది
కమ్మరఁ గమ్మర నీకు గలిగెఁగా నేఁడు వ్వఁ

ముక్కున నుసురనేది మొగము వంచుకొనేది
ఇక్కువసేఁతలు దోఁచీ నిదేమే నీవు
తెక్కుల శ్రీవేంకటాద్రిదేవుఁ డిట్టె నన్నుఁ గూడె
వొక్కమనసున నింక నుండవే నీవు అప్పఁ 97

ఆహిరినాట

అప్పుడే యెంతకు వచ్చె నదేరా నీవు
రెప్పలు నే వంచితేనే రేసు వుట్టెఁ బనులు పల్లవి

శిరసువంచి తిట్టి సిగ్గులుమోవఁ జెనకి
అరగన్ను మోడ్చి చూచే వదేరా నీవు
గరిమ నిన్ను జొక్కించి కళలంటి యిందు మారు
సరికిసరి నవ్వితే చక్కనయ్యెఁ బనులు అప్ప ।

బొమ్మల నే జంకించి పోకుండా నానలు వెట్టి
అమ్మరో కోపము రేఁచే వదేరా నీవు
తమ్మిమోము సోఁకఁజేసి తలఁ పెల్లా మరపించి
కమ్మర సూదు వట్టితే కానవచ్చె బనులు అప్ప

చిగురుఁగాఁగిట నించి పెదవిఁబెదవి మోఁపి
అగడుసేఁతలు సేసే వదేరా నీవు
జిగిదీర నేను నట్టె శ్రీవేంకటేశ నిన్ను
మగుడఁ గూడితి నింక మంచిదాయఁ బనులు అప్పు 98

పాడి

మగువ నీవే మాతో మాటలే యాడవుగాని
తగవాయఁ బనులెల్ల తనిసితి మమ్మా పల్లవి

పూచెఁ బూచె వెన్నెలలు పున్నమచంద్రుని వద్ద
రాచిలుకలందు దోఁచె రంతు వనాన
వీచె నిదె చల్లగాలి వేడుక ముంగిట నిదే
యేచి మరురాజ్యమాయ నేవి గడమమ్మా మగు

కుందనపుఁజెక్కువలు కుంకుమలే కురిసీని
ముందుముందె లతలను ముత్తెలుపండె
కందువతో నాకసము గెంటు ఎదటె నింతలో
కందువ నామని మించె గడ వేఁటదమ్మా మగు

తుమ్మిదలు చెంరేఁగెఁ దొడరి యూడకాడను
వుమ్మడి నుగ్గుదేసియు లుట్టిపడెను
కొమ్మరో శ్రీవేంకటేశుకూట మిదె గాఁవోలు
నెమ్మతించితిమి మేము చాలదా వోయమ్మ మగు 99

భైరవి

వద్దు వద్దు బలిమి వచ్చె మాకుఁ జెలిమి
పెద్దరిక మింతే చాలు పేరడయ్యాఁ జుంము పల్లవి

మాటలాడనేలరా మాణిక్యాలు రాలీని
తేటలనీకన్నుల తేలింపే చాలు
వాటము సేయకురా వలపులు మామీఁద
కూటములు చాలకుంటే కొసరలేము   వద్దు

చెక్కులు నొక్కకురా చిత్తమెల్లాఁ జిల్లులై (లా?)
తక్కరితనాలయెడతాఁకులే చాలు
తొక్కకురా పాదమున తొల్లె అన్నియు నాయ
అక్కడనుండి చేలుల నంపినదే చాలు   వద్దు

నవ్వులు నవ్వకురా నారుకొన బులకించి
పువ్వుళ్లూర సంగడిఁ గూచుండుటే చాలు
రవ్వలాయ మారకపురముచెన్నరాయఁ నేఁడు
యివ్వల శ్రీవేంకటాద్రి నిటు నన్ను గూడఁగా వద్దు 100

సామంతం

చెల్లెఁ జెల్లెఁ బనులెల్లఁ జేఁత లింకేలే
కొల్లలాయ వలపులు కొసరు లింకేఁటికే   పల్లవి

చెక్కటఁ బెట్టిన చేత సేసవెట్టితివి నివు
యెక్కడా రమణి నీకు నేలే చింత
ముక్కునబెట్టినవేల ముదమంది మెచ్చితివి
చక్కనాయఁ బనులెల్ల జాణతనా లేఁటికే   చెల్లెఁ

తిట్టినపెదవిపైనే తేటనవ్వు లవె నిండె
పట్టినచలము చెల్లె వదర నేలే

మార్కాపురం చెన్నకేశవస్వామి [illegible]

(తా శ్రీ)

కొట్టఁగొన తలఁపులు కోరి మొదలికి వచ్చె
చుట్టపువరుస మించె సోఁకనాడనేఁటికే   చెల్లెఁ

వాడిన వదనమున వడి గళలెల్లా నిండె
వేడుకలే దైవారె వేసట లేలే
కూడితి శ్రీవేంకటేశుఁ గూరిమిఁ గడపలోన
పాడిఁబంతాలెల్లఁజెల్లె పచ్చిసేయ నేఁటికే   చెల్లెఁ 101

శ్రీరాగం

ఒంటి నూరకేలుందాన[1] వోయమ్మ పతి
జంట నిన్నుఁ జేయివట్టి సంగడి నుండవమ్మా   పల్లవి

అంగన నీచెక్కు లివి హరికి నద్దములమ్మ
ముంగిటెనవ్వులు మంచిముగ్గు లోయమ్మా
అంగవించిననీచూపు లతనికి సొమ్ములమ్మ
పొంగారు మాటలు తేనె వోనము లోయమ్మా   ఒంటి

అతివ నీ వూరుపులె ఆలవట్టము లోయమ్మ
తతి మేనిమెఱుఁగు లారతులమ్మా
మితిలేని నీకుచాలు మెత్తని యొరగులమ్మ
అతనికి నీకొను వయ్యాళి బయలమ్మా   ఒంటి

తరుణి నీ కరములు తామరల పూజలమ్మ
ధర నీభావ మాతని తల పోయమ్మా
మరిగిన యలమేలుమంగపు శ్రీవేంకటేశుఁ-
డురముపై హారముగా నునిచె నిన్నమ్మా   ఒంటి 102

[1] ఊరక + ఏల + ఉందానవు

కరికె శ్రీవేంకటాద్రిఁ గాఁగిలించె నిదె నన్ను
తలఁపులో నాకె నిన్నుఁ దగిలుండునయ్యా కాన 105

రామక్రియ

పట్టకు నన్ను బలిమిఁ బదవే నీవు
అట్టె యానలు వెట్టె వదేవే నీకెంత పల్లవి

కడు నిందరియెదుట కాకుగాఁ బేరెలువక
ఒడి నన్నుఁ బిలువక వదవే నీవు
యెడసెలిగతినంటా[1] యాడ కాతనిఁ బిలిచే-
వడిని వద్దన్న మాన వదేవే నీకెంత పట్ట

మచ్చిక మగవాని మాపేరు దలఁపించి
మెచ్చ వచ్చేఁగాని వదవే నీవు
పొంచేతి నిమ్మపండు దూరుగా నా కిచ్చేవు
అంచేవు మా మనసు అదేవే నీకెంత పట్ట

గట్టిగ శ్రీవేంకటేశుఁ గూరిచితి విటు నన్ను
పట్టినచలము చెల్లెఁ బదవే నీవు
వొట్టి చానతనా లొకటాకటె యాతనితోడ
అట్టె కేరుచుఁ జెప్పేవు అదేవే నీకెంత పట్ట 106

శుద్ధవసంతం

ఊరకున్న యాఁటదాని నొరయుటెల్ల
కూరిమితో రతిసేయఁ గోరుటే కాదా పల్లవి

---
[1] ఎడసి+ఎలిగితినంటా

మాటలాడించినదే మతిలోనియాస గాదా
నాటఁజూచుటే వలపు ననుచగాదా
తేట నవ్వులే పొందుల తెరువు చూపుట గాదా
పాట వాడుటే తమి పైఁ జల్లుట గాదా | ఊర

గక్కనఁ బొలయుటలు కాఁకలుసేయుట గాదా
అక్కరఁ గొనెట (గొనుట?) మే[1] గుట్టరయఁ గాదా
తక్కరి జాణతనాలే తగులవేసుట గాదా
ఇక్కువఁ బేరడుగుటే ఇంపు రేఁచఁ గాదా ఊరు |

కొప్పునెరుసు దీసుటే కూడేటి భావము గాదా
యెప్పుడూ వద్ద నుండుటే ఇన్నియుఁ గాదా
వొప్పుగ శ్రీవేంకటేశ వొకటొకటే సేసి
కప్పి కలసితి విదే కడు నేర్పు గాదా ఊర | 107

బౌళి

వద్దు సుమీ చెప్పితిమి వాసిగల దొరవు
ముద్దు ముద్దు వలె నీకు మొక్కితినేను పల్లవి

నిమ్మపంట వేతుఁజుమీ నిందలు వెట్టుదుఁజుమీ
యెమ్మెలకు నీవు మమ్ము నేమన్నాను
వొమ్ముల జంకింతుఁ జుమీ మాతునఁ దిట్టుదుఁజుమీ
చిమ్ముచు నీవేమి మమ్ముఁ జెనకినాను వద్దు

కడకంటఁ జూతుఁ జుమీ కాఁకలు చల్లుదుఁ జుమీ
వడిగా మావెంట నీవు వచ్చితేను
కొడిమ లెన్నుదుఁ జుమీ కోపాన సాదింతుఁజుమీ
బడలివుందానఁ గొంగు పట్టితేను || వద్దు

[1] మే=మెల్లా 'మెయి' యొక్క రూపాంతరము కావచ్చు.

ఆహిరి

అందుకేపో నిన్ను తూరనాడితి మిందరిలోనా
ఇందుముఖిభావ మిది ఇఁకను నీ చిత్తము || పల్లవి ||

చిత్తము నీపై నిలిపి చెలితో ముచ్చట చెప్పి
తత్తరించి తనమాఁట తా మరచె
కొత్తగా మోవిని నవ్వి కోపమే బొమ్మల నించి
చిత్తరు పతిమవలె చేఁతలెల్లా మరచె || అందు ||

చెప్పినముద్దులే చెప్పీ సేసినచేఁతలే సేసి
అప్పు డేమంటినోయని అడిగేఁ దాను
రెప్పల తుదల సిగ్గు రేసులై నిట్టూర్పులను
దప్పిదేరేమేనితోడ తడఁబాటుఁ బొందెను | అందు

అంతలోనే నిన్నుఁ జూచి అంగన కన్నీరు నించి
పంతపుఁ గోరిమితో నీపై సారగాను
ఇంతసేసి నాడితివి ఇప్పుడే శ్రీవేంకటేశ
వింతగాఁ గలఁ గ్రొక్కి వేడుక వలసెను |అందు 103|

దేసాళం

దగరి ఇంకానేల తలపోఁతలు
వెగ్గళపు మోవిఁదేనె వెల్లివిరియఁగను పల్లవి

చెక్కు చేయి ఇఁక నేలే సిగ్గు వంచఁగనేలే
అక్కరతోఁ బతి నిప్పు డాదరించఁగ
చక్కఁ జూడ విరహపు చలము లింకానేలే
వొక్కటై నీమందరము నొడఁబరచఁగను దగ్గ |

వాడుమోము ఇఁకనేలే వలవని మోహమేలే
ఊడనే విభుఁడు నీతో ఇంత నవ్వఁగా
ఆడుకొన నింకనేలే అప్పటి వేసటలేలే
మేడలేని తమకము లెద నుండగాను | దగ్గ |

కన్నులు మురియ్యఁగనేలే కాఁకలఁ బొరలనేలే
అన్నిటా శ్రీవేంకటేశుఁ డండ నుండఁగా
పన్నిన మాయ లివేలే పంతపు బిగువు లేలే
వున్నతపు మీమోహా లొద్దికై కూడియుండను|| దగ్గ || 104 ||

శ్రీరాగం

కానకుంటే[1] మిందాఁకా కంటే మాడకుఁ బోదము
కానీలే అందుకేమి కళవళ మేలయ్యా | పల్లవి

తొంగి చూచె నదె సీత తూరుపుకొండ దిమ్మఁడా
సంగతిఁ జందురుఁ డింతె సతి గాదయ్యా
చెంగట నే వెదకఁగాఁ జేరి నవ్విఁ జూడరాదా
రంగగు వెన్నెల లింతే రామచంద్ర చూడుమా కాన

పొంచి చేతఁ బిలిచీని పొద దండ నదె సీత
అంచెలఁ దీగె ఇంతే అటుగాదయ్యా
మెంచనేల దవ్వులను యెరిఁగించి వినరాదా
పెంచపు నెమలి గాని పిలుపు గాదయ్యా కాన

నిలుచుండి చూచె నదె నిండుఁగొలఁకులో సీత
కలువ లింతే ఆపెగాదయ్యా

---

[1] సీతను బాసిన రామయ్య లక్ష్మణునితో. ఈ సంభాషణాత్మక సంకీర్తన విలక్షణమైన సుందరము (కా. శ్రీ)

కలికి శ్రీవేంకటాద్రిఁ గాఁగిలించె నిదె నన్ను
తలఁపులో నాకె నిన్నుఁ దగిలుండునయ్యా కాన 105

రామక్రియ

పట్టకు నన్ను బలిమిఁ బదవే నీవు
అట్టె యానలు వెట్టె వదేవే నీకెంత పల్లవి

కడు నిందరియెదుట కాకుగాఁ బేరెలుపున
బడి నన్నుఁ బిలువక పదవే నీవు
యెడసెలిగతినంటా[1] యీడ కాతనిఁ బిలిచే-
వడరి వద్దన్న మాన వదేవే నీకెంత పట్ట

మరిగి మరవాసి మాపేరు దలఁపించి
పరి వచ్చేఁగాని పదవే నీవు
వారచేతి నిమ్మపండు దూరుగా నా కిచ్చేవు
అరసేవు మా మనసు అదేవే నీకెంత పట్ట

గట్టిగ శ్రీవేంకటేశుఁ గూరిచితి విటు నన్ను
పట్టినచలము చెల్లెఁ బదవే నీవు
వొట్టి చాణతనా లోకటొకటే యాతనితోడ
అట్టె కేరుచుఁ జెప్పేవు అదేవే నీకెంత పట్ట 106

శుద్ధవసంతం

ఊరకున్న యాఁటదాని నొరయుటెల్ల
కూరిమితో రతిసేయఁ గోరుటే కాదా పల్లవి

---

[1] ఎడసి+అలిగితినంటా

మాటలాడించినదే మతిలోనియాస గాదా
నాటఁజూచుటే వలపు నను చగాదా
తేట నవ్వులే పొందుల తెరువు చూపుట గాదా
పాట వాడుటే తమి పైఁ జల్లుట గాదా ఊర ||

గక్కనఁ బొలయుటలు కాఁకలు సేయుట గాదా
అక్కరఁ గొనెట (గొనుట?) మే[1] గుట్టరయఁ గాదా
తక్కరి జాణతనాలే తగులవేసుట గాదా
ఇక్కువఁ బేరడుగుటే ఇంపు రేఁచఁ గాదా ఊరు

కొప్పు నెరుసు దీసుటే కూడేటి భావము గాదా
యెప్పుడూ వద్ద నుండుటే ఇన్నియుఁ గాదా
వొప్పుగ శ్రీ వేంకటేశ వొకటొకటే సేసి
కప్పి కలసితి విదే కడు నేర్పు గాదా ఊర || 107 ||

బౌళి

వద్దు సుమీ చెప్పితిమి వాసిగల దొరవు
ముద్దు ముద్దు వలె నీకు మొక్కితినేను పల్లవి ||

నిమ్మపంట వేతుఁజుమ్మీ నిందలు గట్టుదుఁజుమ్మీ
యిమ్మెలకు నీవు మమ్ము నేమన్నాను
బొమ్మల జంకెంతుఁ జుమీ పాతునఁ దిట్టుదుఁజుమీ
చిమ్ముచు నీవేమి మమ్ముఁ జెనకినాను | వద్దు

కడకంటఁ జూతుఁ జుమీ కాఁకలు చల్లుదుఁ జుమీ
వడిగా మావెంట నీవు వచ్చితేను
కొడిమ లెన్నుదుఁ జుమీ కోపాన సాదింతుఁజుమీ
బడలివుందానఁ గొంగు పట్టితేను | వద్దు ||

[1] మే=మెల్లగా 'మెయి మొక్కు పాఠాంతరము కావచ్చు.

జీరవారఁ దితుఁజుమీ సెలవి నవ్వుదుఁ జుమీ
పేరుకొని నీవు మమ్ముఁ బిలిచితేను
యేరా శ్రీవేంకటేశ యేమన్నా మానక కూడి
ఆరీతి నేలితి విఁక నట్లే అవుఁ జుమ్మీ ॥ వద్దు ॥ 108 ॥

దేవగాంధారి

కోపముఁ దీరినమీఁదఁ గూడేఁగాని
యీ పొద్దు కెదిరిమెచ్చు కింత చాలురా । పల్లవి ॥
సెలవి నీవు నవ్వఁగాఁ జేరి నేను నవ్వేఁగాని
అలరి నామతినైతే నలుకలేరా
నిలిచి నీవు చూడఁగా నేనూఁజూచితిఁగాని
బలు దొరవైన నీతో బాడి గాదురా ॥ కోప ।
మాటలాడఁగా నీతో మాటలు నే నాడేఁగాని
మాటి మాటికి నాకు నమ్మతిగాదురా
కూటమిఁ బిలువగా నే గుట్టున నూఁకొంటేఁగాని
యీటునఁ గూడినదాఁకా నెరపెరవేరా కోప ॥
కాఁగిలించఁగా నిన్నుఁ గాఁగిలించేఁగాని నేను
కాఁగిన నామేనిమీఁదికాఁక చూడరా
దాఁగక శ్రీవేంకటేశ తలఁపులో చింతవాసె
ఆఁగిన నీరతిలోన నలసితిరా కోప 109

దేసాళం

ఏమని[1] వర్ణించునాకో ఇఁకఁ బురాణములెల్ల
వేమారుఁ గొత్తలాయ విశ్వలోకపతికి పల్లవి ।

---
[1] ఇది అధ్యాత్మ కీర్తనలో వుంచవలసినది

పొంజలనిధిలోన పలుమారుఁ దేలఁగాను
నీలవర్ణమెల్లఁ బోయి నిండుఁ దెలుపైనట్టు
మేలిమి కప్పురకాపు మేన నిండఁ నించఁగాను
పోలికె వేరొక్కటాయ పురుషోత్తమునికి ఏమ

వేడుకఁ గాళిందిలోన వేమారు నీఁదఁగాను
ఆడనే కమ్మర నలుపైనట్టు
తోడనే తట్టుపుణుఁగు తొప్పఁదోఁగ నించఁగాను
జాడ వేరొక్కటాయ సర్వేశ్వరునికి || ఏమ ||

అలమేలుమంగ నురమందువే నిలువఁగాను
అలరి బంగారువర్ణమైనట్టు
నలుగడ సొమ్ములతో నానావర్ణములు
నిలిచె శ్రీవేంకటనిలయమూరితికి || ఏమ || 110 ||

పాడి

నీడ నుండి తులసేవు నిక్కి చూచి పొలసేవు
తోడైనపతికింతాఁ జూపరాదా నీవు || పల్లవి ||

కప్పురపుఁ బలుకులు కలికి నీ పలుకులు
ముప్పిరి జెమటవాన మోహపుసోన
చిప్పిలునీమోవితీపు చిత్తజునివింటకోపు
ఇప్పుడీ భావానఁ బతిఇంటికి రారాదా || నీడ ||

జక్కవ పిట్టలతీరు సతి నీవయ్యెద జారు
చెక్కిట ముత్యాలముగ్గు చెలి నీసిగ్గు
చొక్కపు వెన్నెల పువ్వు సుదతి నీ లేత నవ్వు
చుక్కలనీపతి వద్దఁ జూపవద్దా యిపుడు నీడ ||

కామిని నీతొంగి చూపు కారుమెఱుంగులరూపు
దోమటి నీకొప్పుతీరు తుమ్మిదబారు
ఆమని శ్రీవేంకటేశు నంతలోనె కూడితివి
వేమరు నాతని మీఁద విట్టపెఁగెవమ్మా నీద 111

దేవగాంధారి

హరి నిన్నుఁ బిలిచీని అదిగో వమ్మా
తెరమఱుఁగేకనేల తియ్యవమ్మా పల్లవి

చిత్తరు పతిమవంటి చెలియా
యిత్తల పతికి విడె మియ్యవమ్మా
కొత్తమెఱుఁగుఁ బోలిన కోమలి
మొత్తమి కూరిమిఁపతిమోము చూడవమ్మా హరి

బంగారుబొమ్మవంటి పడఁతి
అంగవించి పతితో మాఁటాడవమ్మా
అంగజు శరమువంటి లతివె నీవు
సంగతన మిది యూలు నవ్వవమ్మా హరి

పంచల చిగురువంటి పవ్వని
కొంచక శ్రీవేంకటేశుఁ గూడితివమ్మా
మించుఁదమ్మిలోని యలమేలుమంగా
యెంచి యిద్దరును మమ్ము నేలరమ్మా హరి 112

శంకరాభరణం

ఎన్నఁడు నెఱుఁగమమ్మా యిటువంటి కొత్తలు
కన్నె ముద్దరాలో కాక కాంతుని మోహనమో పల్లవి

హరి చెక్కుటద్దములయందుఁ దనరూపు చూచి
పరసతిఁ దెచ్చెనంటాఁ బతి దూరీని
అరుదుగఁ దానే నవ్వి యాకె గందవొడి చల్లె
సరివచ్చె నిదియంటా జంకించె బొమ్మలను[1] | ఎన్న॥

పతి కంఠమునఁ జంద్రాభరణము వెట్టె నే-
సతి చంద్రవంకలంటా సాదించీని
తతిఁ దనచూపులందుఁ దామెరలై నిండేతేను
రతి నాకె వేసెనంటా రమణుని దూరెను | ఎన్న॥ |

కాంతుని కాఁగిటఁ దనకమ్మవాస నంటెతేను
వింతవాస నేడదంటా వెరగందెను
యింతట నా శ్రీ వేంకటేశుఁ డన్నిఁ దెలుపగా
చెంత నలమేలుమంగి చేకొని తా నవ్వెను ఎన్న॥ 113

ముఖారి

వారాఁపు లిఁకనేల రావే నీవు
పారెనుఁ బతి విలువఁ జలమ్మా నీను | పల్లవి

వేడుకలు దైవారె వెన్నెల నవ్వులు గారె
యేడకేడ పతిమాఁట లియ్యకొనవే
కూడుటే కావలె నొండె కోపమే కావలె నొండె
వీడనుండే యెండ దాఁకి నీకుఁ జెల్లునా వారాఁ ॥

మొక్కిన చేతులు రానె మొకమోటములు వానె
యిక్కువ విభునిచేఁత లియ్యకొనవే
మక్కువైయుండుట వొండె మత్సరివైయుండు టొండె
వెక్కసాలు వినయాలు వెలయించఁ జెల్లునా వారాఁ ॥

[1] 'బొమ్మలను' బిదా [illegible] (వా. శ్రీ.)

చిత్తములు సరివచ్చె సిగ్గులెల్లా గురివిచ్చె
యెత్తి శ్రీవేంకటేశుమే లియ్యకొనవే
యిత్తల గూడితిరి మీరిద్దరును నొండొండె
మత్తిలి తొల్లిటిపొందు మరవఁగఁ జెల్లునా ॥రారా॥ 114

రేకు 1620 పాడి

చెక్కుచేయి నీకేలే చెలులతోఁ జెప్పనేలే
చక్కనివిభునితోనే యంటు నుందు గాక ॥పల్లవి॥

వలచిన నీకు నింక వాసులును జెల్లునటె
కొలఁదిగా నవ్వు సేసుకొనుట గాక
చెలిమి నాటినమీఁద సిగ్గులును జెల్లునటె
యెలిమి నాతనికంటెఁ జైకొందు గాక ॥చెక్కు॥

మాట పట్టిచ్చినచోట మతకాలు చెల్లునటె
వోటైనా నందాలు సేసుకొనుట గాక
యీటున సరసమాడి యెగులెంచఁ జెల్లునటె
కూటమితే గురిసేసుకొను టంతే కాక ॥చెక్కు॥

కాఁగిటఁ గూడినవేళ కళవళ మిఁకనేలే
వీఁగనిరతుల విఱ్ఱవీఁగుదు గాక
ఆఁగితి శ్రీవేంకటేశు నలమేలుమంగ నీవు
లోఁగనేలే యిన్నిటికి లోనౌట గాక ॥చెక్కు॥ 115

వసంతవరాళి

మగవాఁడు తాను మానిని నేను
తగవులఁ బెట్టి యిందు తననుఁ గొట్టేదే ॥పల్లవి॥

నిక్కి నిక్కి తాఁజూచె నే నందుకు నవ్వితిని
యెక్కువైన. రమణుఁడు యేమనీనే
వెక్కసపు నిమ్మపంట వేసె నేఁ బులకించితి
తక్కిన సుద్దులేల్ల తడవీనే తాను || మగ ||

రమ్మని పేరఁ బిలిచేరంతున నే నూఁకొంట
యెమ్మెలకు విభుఁడు నన్నేమనీనే
కమ్మరఁ దా సన్నసేసె కాయము నే మరచుంటి
అమ్మరో యింకా నన్నాడ జోటేదే || మగ ||

కందువఁ దాఁ గాఁగిలించె కరఁగితి నట్టె నేను
యిందుకు శ్రీవేంకటేశుఁ డేమనీనే
అంది తానె మోవి ఇచ్చె నలమేలుమంగ నేను
ముందువెన కెంచిచూడ మేరఁ గిందుఁ గలదా |మగ| 116 |

భూపాళం

అప్పు డెంత చొక్కితివో అది నా మతిఁ దలఁచి
ఇప్పుడే వెరగందితి నింతలో పోనది | పల్లవి |

కనకపుటందెలతో కలలోన నొకసతి
ననుపు నీ చేయి వట్టె నవ్వినది
మునుపు నీ మోము చూచి ముచ్చటెల్లఁ దీరనట్టె
మనసెచ్చి నీతో నొక్కమా టాడినది | అప్పు |

కీలుగంటు వేసుకొని కేలు చాఁచి నీ మీఁద
వలవేసె వలపుల నొరగినది
పొలించి నీకుఁగాఁ బూనుకవచ్చొకతెతో
అలరితనాక్క వాదులడేచినది || అప్పు ||

కాఁగిలించి నీ మేను కరఁగించి తాఁ గరఁగి
పొఁగిన పై చెమటలుఁ బెరిగినది
దాఁగక శ్రీవేంకటేశ తతి వదె నిక్కలాడు
ఆఁగె నీ వురాన నాకె అలమేల్మంగయునది |అప్పు 117|

మధ్యమావతి

బాళేరా నీ గుణము అరిగిన వానివలె
తేలించె నీ తమకము తెలిసెఁబో నాకును పల్లవి

సుద్దులు చెప్ప వదేర పొందిన నీమోవి మీఁద
అద్దిన కెంపులు రాఁగిననని యుంటానో
అద్దొ కన్నులఁ జూచి ఆదరించ వదేర
నిద్దుర కన్నుఁగొనల నిండెనంటానో | బాళే

దగ్గరి కూచుండవేర తగు వింతవాసనలు
బగ్గన నా మీఁద నిట్టె పారెనంటానో
సిగ్గునఁ దలవంచేవు చెల్లఁబో నీవిదియేర
అగ్గలపు మోము కళ లవి గరేనంటానో || బాళే

కాఁగిలించవదియేర గక్కున నేఁ గూడఁగాను
కాఁగిన నీమేని కాఁక గనేనంటానో
వీఁగక శ్రీవేంకటాద్రి విభుఁడ కూడితి రతి
మాఁగినవే నలమేలుమంగ నంటానో బాళే | 118

సాళంగనాట

పురుషులలోనెల్లా పురుషోత్తముఁడు వాఁడె
తిరుతేరు మీఁద నేఁగె దేవదేవోత్తముఁడు | పల్లవి

చెక్కులు మెరవఁగాను చేసముత్యాలు రాలఁగా
యెక్కువైన తేరుమీఁద నేఁగీవాఁడె
యిక్కువలు గరఁగుచు యిరుమేల నొరగుచు
చిక్కని నవ్వులు నవ్వి చెలులతో వాఁడె | పురు

నిమ్మపంట వేసుకొంటా నిక్కి నిక్కి చూచుకొంటా
యెమ్మెలకుఁ దేరిమీఁద నేఁగీ వాఁడె
తమ్ములము సారెఁ జేసె తగవల్లెవాటువేసి
చెమ్మఁజెమట గందాలఁ జెలరేఁగీవాఁడె పురు

అలయుచు సొలయుచు నలమేలుమంగఁ గూడి
యెలమిఁ దిరుతేరుపై నేఁగీ వాఁడె
బలిమి శ్రీవేంకటాద్రిపతి యీ పెండ్లికొడుకు
నిలువుఁ జక్కఁదనాన నిండుకొని వాఁడె| పురు | 119

శంకరాభరణం

వద్దు వద్దు మాతో వాదులుఁ బోదులు
పొద్దు వోయ నిఁకఁ బోరాదా పల్లవి

పట్టకు పట్టకు పయ్యద దొలఁగీ
అట్టె వుండి మాఁటలాడు నాతో
నిట్ట చూపు చూచి నీవేల నవ్వేవు
పొట్టఁ బొరుగునఁ బొద్దు వోదా వద్దు |

పిలువకు మమ్ముఁ బెను వేసటయ్యీ
నిలిచితేఁ జాలు నీ వెదుట

నిలిగి[1] నిలిగి నీవేల దూరేవు
యెలమి నీకెవ్వ డిదే పనా వద్దు
నొక్కకు నాచెక్కు నునుగోరు నాఁటీ
మొక్కినంతెచాలు మున్ను నీవు
యెక్కుడు శ్రీవేంకటేశ కలసితి
యిక్కువ మొఱఁగులు యిఁకనేలా వద్దు 120

రేకు 1621

దేశాక్షి

ఇందాఁకాఁ బొడగాన మిటువంటివి
ఇందిరారమణి భావ మిప్పుడే సొంపెక్కెను పల్లవి
మగువ నెమ్మోము తామరపువ్వు వికసించె
తగు విభుఁడనే సూర్యోదయవేళను
నిగిడి నెన్నడుమనే నెమలియుఁ జెలరేఁగె
మిగుల విభునికాంతి మేఘోదయమున ఇందాఁ
సతి కనుఁగవలనే చకోరములు నిక్కె
అతనిన్న(న?) వ్వువెన్నెలలామనివేళ
జతనాన పెరుఁదనే సైకతముః నీరుపట్టె
రతి రమణుని కృపారసవేళను ఇందాఁ
అంగనదేహవల్లి అంతయునుఁబులకించె
రంగగు శ్రీ వేంకటేశురతివేళను
ముంగిట చెలి చెమటముంగారు లవెముంచె
అంగజపాములచేత[2] నలసినవేళను ఇందాఁ 121

---

1 నిలిం నిలిం (తా శ్రీ)
2 అంగజ పాముల వంటి మచ్చసెమాంకం మొదలయిన పిల్లర దోషముల కీవాక్యయమున పట్టింపులేదు

మంగళకౌసిక

ఎక్కడ పరాకుసేసే వేఁటి సుద్దులు చెప్పేవు
    చెక్కుచేయి దీసి యిట్టె సేస చల్లరాదా   పల్లవి

మించుమణిదంతములు మెరువఁగ మాటలాడీ
    చెంచెలాక్షి[1] నీతోడ సారెసారెకు
    వంచిన మోవితేనె వడియఁగా నవ్వు నవ్వీ
    యించుకంత చెలిదిక్కు యిటు చూపరాదా   ఎక్క

కమ్మఁ దామెరలవంటి కరములు చాఁచిచాఁచి
    కొమ్మ నిన్ను సన్నసేసీఁ గూరిమితోడ
    వుమ్మ పన్నీటి చెమట నుసురనురనుకొంటా
    దిమ్మరేఁచీ వలపులు దిష్టించరాదా   ఎక్క

పచ్చని తీగెలవంటి బాహామూలముల నిన్ను
    పుచ్చి కాఁగిలించి పట్టీ కోమలి నేఁడు
    ఇచ్చెరిఁగి శ్రీవేంకటేశ కూడితివి ఇట్టె
    ముచ్చటసిగ్గిఁకనేల మోము చూపరాదా   ఎక్క   122

ఆహిరి

ఎక్కడౌతా నెఱఁగదు ఇంతి నీమీఁది యాసల
    చెక్కులెల్లఁ బులకించె చెల్లఁబో నీవలపు   పల్లవి

గుబ్బలపై పట్టంచుకొంగు జారుతెఱఁగదు[2]
    అబ్బురపడి మాటాడీఁ ఇప్పటి నీతో

---

[1] 'చంచలాక్షి

[2] జారుటఎఱఁగదు. భావార్థంలో త' ప్రత్యయం ఇట్లానే 'పీడుత' మొదలైనవి (కా.శ్రీ.)

గొబ్బున సంపెఁగలకొప్పు వీడు తెరఁగదు
నిబ్బరాన నవ్వే చెలి నిండెఁబో నీ వలపు   ఎక్క ||

చెమట కస్తూరి బొట్టు చెదరిన దెరఁగదు
తమకాన నిన్నుఁ జూచీ తప్పక మోము
బిమలివడ్డాణము జారినది యెఱఁగదు
కొమరె నీమాట విని కూడెఁబో నీవలపు   ఎక్క

అందెలు దిక్కుల గల్లురనే దది యెఱఁగదు
ఇందుముఖి కాఁగిలించీ ఇంపురతుల
విందుగఁ గూడితివి శ్రీవేంకటేశ మాసతిని
ముందువెన కెరఁగదు ముంచెఁబో నీ వలపు ||ఎక్క 123

రామక్రియ

మించి దేవాంగన లిట్టె మెచ్చేరమ్మ
యెంచ నలమేలుమంగ యెంతదానవమ్మా || పల్లవి

మాటలనే వూరడించి మచ్చికలఁ బొద్దు వుచ్చి
నీటునఁ బతిఁ దేలించ నేరుతువమ్మ
పాటలనే కరఁగించి పంతములు మరిగించి
చాటువ నాతనిఁ గూడ జాణవమ్మా   మించి

నగుతానే రప్పించి నటనల మెప్పించి
తగుఁబతి దక్కఁగొన దంటవమ్మా
పగటుల భ్రమయించి బడినుండే వలపించి
చిగిరించఁ జేయఁ బతిచిత్తము వత్తువమ్మా   మించి

కాఁగిటనే చొక్కించి కందువల మొక్కించి
అఁగి పతియురమెక్కే నప్పుడే యమ్మ
పొఁగిన శ్రీవేంకటేశు పట్టపురాణివి నీవు
నీఁగని వేడుకతోఁచ నీవారమమ్మా మించి 124

ముఖారి

ఇంత చాలదా నాకు యిందరిలో రమణుఁడ
సంతసాన నీకు మొక్కే సరసుఁడ విందుకు పల్లవి

చింతలన్నియును(బాసె సిగ్గు లన్నియును(దేరె
ఇంతలోనే విభుఁడ నీ వీడకు రాఁగా
మంతనాలు సరివచ్చె మర్మములన్నియుఁగొచ్చె
దొంతులైన మాటలు నాతో నాడఁగాను ఇంత

కపట మింతయుఁ బాసె కాఁకలెల్ల చల్లనారె
ఇపుడు నా చెక్కు నొక్కి యెనయఁగాను
తపమెల్లా ఫలియించె తలఁపులు సరిగూడె
అపురూపముగ నాతో నంది నవ్వఁగాను ఇంత

వలపులు దైవారె వాడికెలు తుదమీరె
వెలయ నాపై చేయి వేయఁగాను
కలికి శ్రీవేంకటేశ కాయము లొక్కటి యాయ
సొలపు రతుల నన్నుఁ జొక్కించఁగాను ఇంత 125

కాంబోది

ఒయ్యనే దగ్గరరమ్మ వుూడిగపుసతులు
అయ్యో విసరరమ్మ అలసున్నవాఁడు పల్లవి

మెఱయుఁజెమటలతో మెత్తని పరపు మీఁద
పొఱగి పవ్వళించినాఁ డొత్తగిలి
జిఱియుమాటలతోడ చాఁచిన పాదములతో
గుఱియైన సతులతో గోవిందరాజు ఒయ్య

తెల్లని కన్నులతోడ తేనె గారేమ్మోవితోడ
చెల్లుబడిఁ బవ్వళించె శేషునిమీఁద
వెల్లిగొను వూర్పులతో వెన్నెల నవ్వులతో
కొల్లవలపులు చల్లీ గోవిందరాజు ఒయ్య

బొడ్డు వూప కొడుకుతో పుక్కిటి వీడెము తోడ
వొడ్డిన రతులలోన నోలలాడీని
వెడ్డువెట్టి కూడెను శ్రీవేంకటేశుఁ డింతులను
గొడ్డువోని వరముల గోవిందరాజు ఒయ్య 126

రేకు 1622 రామక్రియ

ఏమీఁ దన్నుఁ దడవము ఇదివో తాను
సోమాన నుండిన నాతోఁ జలమా తాను పల్లవి

వొద్ద వచ్చికూచుండేది వూరకైనా నవ్వేది
వద్దన్నా మానఁ డిదేఁటి వలపే తాను
సుద్దులు చెప్పవచ్చేది చూపులఁ దేలించేది
చద్దికి వేఁడికి నాతోఁ జలమా తాను ఏమీఁ

పువ్వులు పైఁ జల్లేది బొమ్మల జంకించేది
యెవ్వరి ముందరనైనా నిదేమే తాను
రవ్వగాఁ బేరుకొనేది రమ్మని చేయివట్టేది
జవ్వనులతోడ నింతచలమా తాను ఏమీఁ

గక్కనఁ గాఁగిలించేది కప్పుర మియ్యవచ్చేది
అక్కర నిన్నిటా జాణఁడౌనే తాను
యెక్కువ శ్రీవేంకటేశుఁ డిప్పు డిట్టె నన్నుఁగూడె
జక్కవకుచము లంటీఁ జలమా తాను ఏమీఁ 127

సామంతం

తడవాయ నేము వచ్చి తతి వచ్చెఁ జెలియకు
కడుదక్కె రావయ్య కాంతభాగ్యములు పల్లవి

పూచెను జవ్వనము పొలఁతి మైపులకల
కాచెను నిమ్మపండ్లు ఘనకుచాల
వాచవుల దొండపండు వడిఁ బండెఁ గెమ్మోవి
చూచివత్తురావయ్య సుదతి భాగ్యములు ॥ తడ ।

పలికెఁ జిలుకలు పడఁతి మాటలలోనె
తొలఁకెఁ జల్లని గాలి దొమ్మి పూర్పుల
వలపుల కందువల వసంతకాలము వచ్చె
తెలిసివత్తు రావయ్య తెరవ భాగ్యములు తడ ।

చెమటల కొలఁకులు చెలిమేన దైవారె
తమి నవ్వువెన్నెలలు దట్టమాయను
అమర శ్రీవేంకటేశ అంగనఁ గూడితి విట్టె
రమియింతు రావయ్య రమణి భాగ్యములు ॥తడ 128

బౌళి

ఎంత చెప్పినా మానవు ఇది యేఁటికే
వింతసేసి రమణుని వెంగెమాడ నేఁటికే పల్లవి ॥

చెక్కునొక్కి నీవు బుద్ధి చెప్పరాదా తొలుతనె
ఇక్కడ నాతని తప్పు లెంచనేఁటికె
చక్కనిపతిని నీవు జంట వాయకుండరాదా
నిక్కిచూచి నేఁడతని నిందలాడ నేఁటికే || ఎంత

ఆయమంటి మొదలనే అనవెట్టించుకోరాదా
వాయితప్పి యిప్పు డీఁక వాదు లేఁటికే
చేయివేసి కాఁగిటనే చిక్కించుకొనరాదా
బాయిటికిఁ దీసి వేరె పగచాటనేఁటికే ఎంత

యెదుట శ్రీవేంకటేశు నిన్నియు నడుగరాదా
అదన నాతనిపై వేగంపనేఁటికే
వుదుటురతులఁ గూడి వొక్క బుద్ధినుండరాదా
అదివో వురమెక్కియు ననుమేఁటికే ఎంత 129

ముఖారి

వనిత నిన్నిటా నీవు వహించుకోక పోదు
వెనక ముందరి కిదె విన్నపము సుమ్మీ పల్లవి

జవ్వన భారమెల్లా సతికుచముల నిండె
మువ్వంక విభుఁడ నీకు మోవక పోదు
చివ్వన మోహరసాలు చెమటలై దైవారె
వువ్విళ్లూరుచు నీకు నోలలాడవలసె వని

కామిని కోరికెలెల్లా కనుచూపులై మెఱసె
దీమసాన నది నీవు తీర్చక పోదు
ఆమనిగుణాలు మోవియందుఁ దేనెలై వుబ్బె
గోమున నీవిది చవిగొనక పోదు వని

పొంచిన తమకములు పులకముత్తెములాయ
యెంచి నీమై నవి సింగారించక పోదు
చంచల శ్రీవేంకటేశ సతిఁ గూడితివి యిట్టె
కంచవు పొత్తులు మీకు కలయఁగఁ గలిగె | వని || 130 |

సింధురామక్రియ

ఇందరు బుద్దులు చెప్పే దిందాఁకానే
కందువఁ గూడితి రిదె కాఁక లిందాఁకానే పల్లవి |

యేఁటి కిఁక మాఁటలు యెదురైతి రిద్దరు
గాఁటపుటలుకలు దగ్గరుదాఁకానే
నాఁటెఁ దొల్లె మోహము నవ్వులఁ బొద్దు గడప
చోటులేదు చలములు సోఁకినందాఁకానే ఇంద

వొద్దు వొద్దు కొసరులు వొక్కటైతి రిద్దరును
సుద్దులెల్లా మేనులు సుక్కుదాఁకానే
కొద్దిమాలె కోరికెలు కొంకులుఁగొసరు లిఁక
పొద్దు లేదు పంతములు పొందినందాఁకానే ఇంద

చాలు చాలు సిగ్గులు సమ్మతైతి రిద్దరును
తేలింపులన్నియు మీలో తేరుదాఁకానే
ఆలరి శ్రీవేంకటేశ, అలమేలుమంగానీవు
వేళతోఁగూడితిరి యీవేడుకొదాఁకానే | ఇంద | 131

సాళంగం

నీ వెఱఁగనివి లేవు నెఱజాణవు
మోవితేనె కదునైతే మొగచాటౌనయ్యా పల్లవి

దగ్గరి కూడుట కంటె తలపోఁతలే ఇతవు
వెగ్గళమైతేఁ గాదు విడువవయ్యా
సిగ్గుతో నవ్వుటకంటే చిమ్ముఁదిట్టులే యితవు
బక్కన నీకు మొక్కేము పదరకువయ్యా నీవె

మొనసివుండుటకంటే మొరవెరపే యితవు
పనిలేదు పెనఁగక పదవయ్యా
తనిసి మాటాడుకంటే దవ్వులమాఁటే యితవు
కొనకెక్కె వలపులు కొసరకువయ్యా నీవె

కాఁగిట నిద్రించుకంటె కాఁకఁ బొరలు టితవు
తోఁగితిఁ జెమటలచే తొలవయ్యా
వీఁగక శ్రీవేంకటాద్రి విభుఁడ కూడితి విట్టె
దాఁగ వీఁక వేడుకలు దక్కితి నోయయ్యా నీవె 132

రేకు 1632 శంకరాభరణం

ఎంతైన మాన వివి యేమి సేతునే
వింతల నాలోని గుట్టు వెళ్లవేసీఁబాయము పల్లవి

మనసులోపలి మాట మతిలోనే దాఁచితేను
తనువునఁ జెమటలై దైవారీనే
మునుకొన్నసిగ్గులెల్ల మోవిపై నణఁచితేను
వెనక నవ్వువెన్నెలై వెల్లి విరిసీనే ఎంతై

గక్కనఁ గోరికలెల్ల కాయములో దాఁచితేను
చిక్కుల పులకలై చిగిరించీనే
మక్కువనా వలపులు మరుగునఁబెట్టితేను
చిక్కని నిట్టూరుపులై చేగలు దేరీనే ఎంతై

తమకములకుఁ గాక తలవంచుకొంటేను
జమళిఁ బరవశమై జాజు కొసినే
అమరి శ్రీవేంకటేశుఁ డంతలోనె కూడఁగాను
గముల్తైన సంతసాలు కళలు మీరీనే ఎంతై 133 ।

సాయంతం

ఆసోదపుదాననన్నా నంటివిగాని
పాసి వుండలేఁ జుమ్మీ పాయకుందు గాని పల్లవి

సారె(చాల?)[1] నీతో మాటలాడి చాలించఁ జాల నేను
తేలించి యొక్కమాఁటే తీతుఁగాని
ఆలించి నీతోడి నవ్వు అలసియు మానలేదు
కేలిఁ దలఁచి తలఁచి కేరుదుఁగాని । ఆసో

తగిలి నీవద్దనుండి తనియె(యు?) దు నా మనసు
సొగిసి నీమోము సారెఁ జూతుఁగాని
బిగువుఁగాఁగిట నిన్నుఁ బెనఁగియుఁ దమివోదు
అగప డప్పటప్పటి కప్పళింతుఁగాని ఆసో

గక్కన నీరతిఁ జొక్కి కంటికి నిద్దుర రాదు
పెక్కు రతిబంధములఁ బ్రేరేఁతుఁగాని
ఇక్కువ శ్రీవేంకటేశ ఇట్టె యెంత గూడినాను
అక్కరై నీమోవితేనె కాస గింతుఁ గాని ఆసో 134

ముఖారి

అంత మమ్ముఁ జెనకకు మందుకేమి
ఇంత నీతోఁ జెప్పనేల ఇప్ప డందుకేమి పల్లవి

---

[1] ప్రాసభంగము

వాములుగా బొంకనేర వట్టిపంతా లాడనేర
అమాటే మఱవకు మందుకేమే
నీ మచ్చము లెంచ రాము నిన్నుఁ దడవఁగ రాము
అముకొని మమ్ము నవ్వే వందుకేమి అంత

తప్పులు వట్టఁగనేల తారుకాణించఁగనేల
అప్పుడే చెప్పేఁగాని అందుకేమి
రెప్పలెత్తి చూడవద్దు రేసులు వుట్టించవద్దు
చప్పఁ జేసేవు వలపు సారె నందుకేమి అంత

కొంగువట్టి తియ్యలేదు కూరిమి గొసరలేదు
అంగవించి కాఁగిలించే వందుకేమి
రంగగు శ్రీవేంకటేశ రవ్వసేయ నిఁకనేల
యెంగిలి సేసితి మోవి యిఁక నందుకేమి అంత 135

దేవగాంధారి

పిలువరే కృష్ణుని పేరుకొని యింతటాను
పొలసి యారగించే పొద్దాయ నిపుడు పల్లవి

వెన్నలారగించఁబోయి వీదులలోఁ దిరిగీనో
యెన్నరాని యమునలో యీఁదులాడీనో
సన్నల సాందీపనితో చదువఁగఁబోయినాఁడో
చిన్నవాఁడాఁకలి గొనె చెలులాల యిపుడు పిలు

మగువల కాఁగిళ్ల మఱచి నిద్దిరించీనో
సొగిసి యావులఁ గాచే చోట నున్నాఁడో
యెగువ నుట్లకెక్కి యింతులకుఁ జిక్కినాఁడో
సగము వేఁడికూరలు చల్లనాయ నిపుడు పిలు

చెంది నెమలి చుంగుల సింగారించుకొనీనో
ఇందునే దేవరవలె ఇంటనున్నాఁడో
అందపు శ్రీవేంకటేశుఁ డాడివచ్చె నిదె వీఁడె
విందుల మాపొత్తుకు రా వేళాయ నిపుడు పిలు 136

సామంతం

ఆకె నీకే తగు నమరుఁ బెండ్లికి
పోఁక ముడిచితిమి పొలఁతికి నేము పల్లవి ।

కొండల వంటివి కోమలి కుచములు
బండగు రాలురవ్వలుఁ గావు
దండనే నెమ్మోము తామెరవంటిది
గుండుమూఁకరేకులవలెఁ గాదు । ఆకె

మెలుఁతనెరిఁదురుము మేఘము వంటిది
అలరు గాలిగొట్టది గాదు
చెలువపు నడుమిది సింహమువంటిది
పొలసి అడవిఁగాఁపురమటు గాదు ఆకె ॥

సతిమేను మెఱుఁగు చాయ వంటిది
తతితో మెరిచటు దాఁగదు
యితవగు శ్రీవేంకటేశ యీ షెలికిఁ
బతివై కూడితివి పలుకెడగాదు । ఆకె ॥ 137 ॥

శంకరాభరణం

ఏమిగట్టుకొంటి వింతి యేమనె నిన్ను
తామసించక నీ బాస తలఁచుకోరాదా ॥ పల్లవి ॥

యింటికిఁ బిలువవచ్చె యిటు నీవు రాకుండఁగా
వెంటనే కోపముమాని విచ్చేయరాదా
నంటున నీ మోము చూచి నవ్వునవ్వెనిదె యాకె
దంటతనమునఁ గొంత తలయెత్తరాదా ఏమి

కన్నులఁ దప్పక చూచీఁ గొంత నీ వూరకుండఁగా
పన్ని నీవే యెదురేఁగి పైకొనరాదా
మిన్నకైనా నీ మీఁద మెలపు మాటలు చల్లీ
వున్నతి నీ వందుకెల్లా నుత్తరువీరాదా ఏమి

గక్కనఁ జెలియ నిన్నుఁ గాఁగిలించె ముందుముందె
చెక్కునొక్కి యాచనవు చెల్లించరాదా
మక్కువ శ్రీవేంకటేశ మంకుదేరి కూడె నాకె
అక్కడ మీముచ్చటలే యాడుకొనరాదా ఏమి 138

రేకు 1624 ఆహిరి

అంటినా తన్నేమైనా నావగింజంతైనా మాట
కంటిచూపు తాఁ జాచె కన్నులలో నున్నవి (ది?) పల్లవి

ఆయలేవే తనమాట కందాలు[1] చెప్పఁగవచ్చీ
చాయసేసుకొన్నఁ బోఁడు సాదించీని
చేయూరఁ దనమేనిచిన్న లివె చేనిపంట
కోయిలకాలే[2] చెప్పీఁ గోప మేఁటికనవే అంటి

పోనీవే తనుఁదానె పొగడీఁ దన నిజము
మానేనన్నాఁ బోనీఁడు మళ్లఁదీసీని

[1] 'అర్థాలు' కావచ్చునేమో. వ్యంగ్యముగ దెప్పుటలో 'అందాలు' కూడ సహజమే
[2] పైరుకోయగా మిగిలిన మొదళ్లకు కొయ్యలు కొయ్యలకాళ్లు కోలెలు అని నేటికిని వ్యవహారముగలదు. వానితోపాటు ఇదొకటి

అనలేలే తనగుణ మదె గొండంటి మెత్తన
నానఁగానే కానవచ్చి నయమైతేఁగనక || అంటి |

కద్దులేవే తనకాఁక కాఁగిటనే చూపవచ్చి
వొద్దన్నా మానఁడు నాపై వొళ్లు వేసీని
వొద్దికె శ్రీవేంకటేశుఁ డొనగూడె తననేర్పు
తిద్దనేల నీరుకొలఁది. తామెర గాదా || అంటి || 139 |

రీతిగౌళ

ఇతవైనప్పుడే పతి యీడకు వచ్చీఁ గాని
చతురుని నిందుకుఁగా జంకించనోపనే || పల్లవి |

చనవుగల్లుమాట చక్కనై యున్నిటాఁ జెలులు
మనసెనసిన పొందు మఱవుఁ గాదు
ననుపులేనిచోట నగవులకైనాను
పెనఁగితేఁ జలమెక్కు పిలువ నేనోపనే | ఇత ||

ముసిపి దీరనిచోట మోనమైనా నింపులే
సుసరమయిన చోటి సుద్దులే చవి
కసిగాటు మోహముతో కలగంప వలపులు
పిసికితేఁ బసురౌను పిలువ నే నోపనే | ఇత |

చేరి సరసపు వేళఁ జేసినదెల్లాఁ జేఁత
యీరీతి శ్రీవేంకటేశుఁ డిటు గూడెను
వూరకే యిట్లఁ గాక వొకరీతి నైతేను
పేరుకొని సారెసారెఁ బిలువ నేనోపనే || ఇంత || 140 ||

హిందోళవసంతం

సింగారరసములోనఁ జీకాకులేలే
అంగన నీవే నేను అనుమాన మేలే . పల్లవి ।

మాణికాల పెట్టెవంటి[1] మగువ నీనోర నన్ను
జాణనిష్ఠూరా లిన్నేసి చల్లఁదగదే
అణిముత్యాల చిప్పలయంతలు (ల?) గన్నుల నన్ను
రాణించు వేఁడిచూపుల రమణి చూడకువే సింగా

చల్లనిచందురువంటి సతి నీ మోమున నన్ను
చల్లు పెడబొమ్మలను జంకించనేలే
యెల్లగాఁ జిగురువంటి వివిగో నీ కరములు
వెల్లవిరిగాఁ బట్టితే విదిలించనేలే । సింగా

బంగారువోవరివంటిపడఁతి[2] నీ కాఁగిటిలో
చెంగలింపు సిగ్గులనే చీఁకటు లేలే
రంగగు శ్రీవేంకటాద్రిరాయఁడఁ గూడితి నిన్ను
ముంగురుల నీలాలమునుఁ గింకనేలే ॥ సింగా 141

దేసాళం

పట్టుఁవే చలమింత పైపై నీవు
యెట్టయిన నీవు నేను యిద్దరము నొక్కటే । పల్లవి

---

[1] మాణికాల పెట్టెవంటిది నోరు. "మాణికాలపెట్టె నోరు" పదముల మధ్య 'మగువ' సంబోధనము మాటిగ లేదు. అసాంప్రదాయకమైన సమాసమును ఈ వాఙ్మయమున క్రొత్తకావు.

[2] 'బంగారు వోవరివంటిది కాఁగిలి'యగుట సహజము. ఆ వోవరి 'పడఁతిలో' అన్వయించినది. ఈ రెండు తావుల యతి నిర్బంధము సాహిత్య- సమాస సంప్రదాయములను భేదించినది కాలోలు.

చూడకువే వాఁడిచూపు చురుకనీ నా మనసు
అడకువే వేఁడిమాఁట ఆయమంటీని
యేడనైనఁ గర్మఫల మెదిరికిఁ జేసినంత
తోడనే మరలివచ్చు దోసమిది వలెనా ॥ పట్ట ।

దాఁచకువే నీ గుణము తమకించీ విన్నదాఁక
కాఁచకువే కుచయుగముల కాఁకరేఁగీని
యేఁచకు ముయికి ముఇ యేడనుండినాఁ బోదు
రేఁచినదే వమ్ముక నేసీ రిచ్చల యీమాయ । పట్ట ॥

నవ్వకువే నీవు నన్ను నాఁగువారీ వలపులు
దవ్వులఁ జేయి చాఁచకువే తతి వచ్చెను
యివ్వల నిన్ను శ్రీవేంకటేశుఁడఁ గూడితి నిట్టె
జవ్వనము నీకు నాకు సరియే యీతగవు । పట్ట । 142 ॥

ఆహిరినాట

చలువకు వేఁడికిని సరి సరి యింతేకాక
అలయించి మీఁది పొందు లవియేలే నాకు । పల్లవి ।

పిలిచినప్పుడు రాక బిగిసి వెనక వచ్చి
యెలమిఁ బైకొనఁగా నదేఁటికే నాకు
తొలుత రాళ్లవేసి తోడఁ బూవుల వేయఁగ
కలదా అందేమైన కానీవే తాను । చలు ॥

నవ్వినప్పుడు నవ్వక నాతో మర్నాఁడు వచ్చి
ఇవ్వల సరసమాడీ నేఁటికే నాకు
నెవ్వగా నీరువట్టైతే నేయి చేతికివచ్చేఁడున్నట్లే
అవ్వలఁ బన్నీరిచ్చితే అనువౌనా తాను ॥ చలు ॥

చూపులనే కరఁగక సోఁకులఁ గాఁగిటఁ గూడి
యేపునఁ గరఁగఁగా నదేఁటికే నాకు
పైపై శ్రీవేంకటాద్రి పతితో నే నొక్కటైతి
కోపాన నేనంటి నింతే కొసరేలే యిఁకను చలు 143

భైరవి

మేలు మేలే జవ్వని మెచ్చితిఁ బో నిన్నును
తాలిమిఁ దెలిసెఁగాక తారుకాణ లేఁటికే పల్లవి ||

కప్పుర మిచ్చె నంటివి కాఁకరేఁగె నంటివి
యెప్పటి కెప్పటి మాఁట యేది నిజమే
రెప్పలు మూసితివి రేసులుఁ జేసితివి
గుప్పెటి నీ వలపులు కొలఁదెంచఁగలనా | మేలు |

కాలుఁ దాకించితివి గక్కున మొక్కితివి
యేల నీ కింత పగటు యేమందమే
యీలీల నీకు గొణఁగు యిందులోనే సణఁగు
లేలే నీ సుద్దు లివి లెక్కవెట్టవసమా | మేలు

చెఱఁగూ బట్టితివి సేసాఁ బెట్టితివి
యెఱిఁగిన నీ చనవు నియ్య కొంటినే
మెఱయ శ్రీవేంకటాద్రి మేఁటినై నిన్నుఁగూడితి
తఱి నీ చేఁతకుఁజేఁత తఱివచ్చెఁ గదవే | మేలు 144 |

రేకు 1625

పళవంజరం

అందుకే తా నెగ్గువట్టే నంతేకాక
పొందిన పతికి మీరే బుద్ధి చెప్పరమ్మా || పల్లవి |

కోపగించితినటవే కొంగవట్టి[1] తియ్యఁగాను
    వోపనంటాఁ బెనఁగితి నూరకే నేను
    పైపైఁ దిట్టితినటే పచ్చిమాట లాడఁగాను
    కోపులఁ బెదవులనే గొణఁగితిఁ గాక | అందు

కైకోనటవే నేను గబ్బితనాల నుండఁగ
    ఆకడ నే నవ్వలి మోమైతిఁ గాక
    జోకఁ దాఁ బిలిచినట్టి చోటికి రానటే నేను
    యేకతానఁ దా నుండఁగా ఇంట నుంటిఁగాక | అందు

కూడివుండనటే నేను గొబ్బున నమ్మగించఁగా
    వాడుచు వాకిటికేఁగి వంతనుంటిని
    వేడుక శ్రీవేంకటాద్రివిభుఁడు నన్నిటు గూడె
    పాడిపంతా లెఱఁగనా భ్రమసితిఁ గాక | అందు | 145

పాడి

ఓపమే చాలును యింతకోపమే నేము
    చేపట్టి యిద్దరి సరిసేసీ దాను పల్లవి

వడఁతిపైకోపాన పతి నేమైనా నందు
    అడరి నిష్ఠూ (ష్టూ?) రిఁ జేయకురే నన్ను
    ముడికాఁ డిద్దరిమీఁద మొకమోటమే తనకు
    అడఁచీనా యిద్దరివా దాడకేలే నేను | ఓప |

పట్టకురే నన్ను మీరు పలుమారు రమ్మనుచు
    అట్టె సవతివద్ద నాతఁ డున్నాఁడు

---

[1] 'కొంగువట్టి' వ్రాయువానిదని తప్పు

ఇట్టె కల్లఁగలిగితే యెవ్వరిఁ గోపించలేదు
అట్టిట్టు విభుని కెదురాడఁ దతి గాదు || ఓప |

అంత గలితే మీరు ఆకెను రాకుండఁజేసి
చెంతలఁ దోడుకరారే శ్రీవేంకటేశు
యింతలో నా ఇంట నుండె యీతఁడిదె నన్నుఁగూడె
వింతసతులఁ గంటేను వేసటయ్యీ నాకు | ఓప | 146

భైరవి

పట్టివిడిచినమాట పడితాళించే నిదివో
యిట్టె నోరారుతువు నీ వెందరినైనా | పల్లవి |

చాలులేరా నేఁడె నాకు సరివచ్చె నామతికి
కాలమందే నమ్మినట్టి కల్ల గలదు
కోలగాచి పందెమాడి కోపగించఁ జాలఁగాక
వోలి నీవురాన సతి వున్న దది గాదా పట్టి

కద్దు లేరా నావొళ్లి కల్లలే నీ వేమి సేతు
వొద్దఁ గాచుకుండకుంటే వూరకుందురా
చద్దికి పేఁడికి వాదు చవిగాదనుచుఁగాక
.అద్దివో నీ వీఁపు మీఁద నంగన గాదా | పట్టి |

తగులేరా నీకు నాకు తారుకాణించఁగ నేల
మొగమోట నున్నదే నా మోసము గాదా
నగుతా శ్రీవేంకటేశ నన్నుఁ గూడితివి నేఁడు
నిగిడి నీ శిరసుపై నేనే కాన | పట్టి || 147 |

పూర్వగౌళ

ఆతనితలఁపు గంటి రంత చాలదా నేఁడు
చేతిచెక్కుతోడ పట్టి చింతనకేలమ్మా పల్లవి

పీడెమిచ్చెఁ జాలదా వేగించితే నేమాయ
తోడ మాటలాడకుంటే దోసమా యేమి
వాడికాయ సందడినే వలపింత చాలదా
నూడుఁబాడు వంతాలకుఁ జోటేదమ్మా ఆత

అలనైతిఁ జాలదా అలిగుంటే నేమాయ
కాలుదొక్కని దొక్కటే కడమింతే పో
వేలు వెట్టి యిమ్ముగొనె వెనకకే చాలదా
నాలుక బెల్లాలు చూప నాయము గాదమ్మా ఆత

యింటికివచ్చెఁ జాలదా యేడ నున్న నేమాయ
వొంటి మోవి పిప్పెయిన[1] దొక్కటె కాక
అంటి పట్టి శ్రీవేంకటాద్రిపతి నన్నుఁగాడె
వెంటఁ బాయలే మిఁక వెలితి లేదమ్మా ఆత 148.

సాళంగనాట

వేళలేదు పొద్దులేదు వేగిరించీని
వోలవేసీఁ జూపులనే వూరకున్న మానఁడు పల్లవి

అంతేపో వోయమ్మ అదేమే వీఁడు
వింతవావి నామీఁద వేసి నవ్వీని
యెంతయినఁ బోనీఁడు యెంగిలిమోవి మాఁటలు
దొంతులు వేరుచవచ్చీ తొలమన్నా మానఁడు వేళ

---

[1] పిప్పి + అయిన (కా.శ్రీ.)

హోహో అదేడమాఁట పొద్దువోదటే
రేపుమాపు రమ్మంటా రేసు చల్లీని
వోపనన్నఁ బోనీఁడు వుంబడిపొత్తు చేతుల
మోఁపవచ్చి నాకుచాల మొక్కీనాను మానఁడు వేళ

తగునే యేమని చెప్పె తానే వీఁడు
మొగమోడితేనే చేయి ముంచి కూడెను
నిగిడి శ్రీవేంకటాద్రినిలయుఁడు నన్నుఁ గూడి
నగము సరసమాడి చాలునన్న మానఁడు వేళ 149

సౌరాష్ట్రం

కడు నిన్ను దూరనోప కానీవయ్యా
కడమలిన్నియుఁ బాసెఁ గానీవయ్యా పల్లవి

నీ కితవై తేఁజాలు నీనెలఁత లేమన్న
కైకొనేవఁ అందుకేమి కానీవయ్యా
ఆకెకు నవు వలవు ఆకె నీకు వలవనీ
కాకు సేయకుంటేఁజాలుఁ గానీవయ్యా కడు ।

యింటికి వచ్చిన మేలు యేడ నుండినా మేలు
కంటిమి నీగుణమెల్లాఁ గానీవయ్యా
నంటున నిట్టె నవ్వు నవ్వకుంటే యాకెఁ జూపి
కంటకాళ్ళాడకు చాలుఁ గానీవయ్యా । కడు ।

మాఁగినకోపము దీర మాఁటల బుజ్జగించితి
కాఁగినకాఁకలు జారెఁ గానీవయ్యా
పాఁగి నాకు సతమయి పరచిత్తము మానితి
కాఁగిన శ్రీవేంకటేశ కానీవయ్యా । కడు ॥ 150 ॥

రేకు 1626 **వేళావళి**

ఏమనిన మామాట యెగ్గులౌనో తప్పులౌనో
కామిని వొద్దనె ఇన్నిఁ గందువు రావయ్యా పల్లవి

ముత్తెపుఁ జిప్పలలోన ముంగారు లవె ముంచె
పొత్తుల గాలి నువ్వుఁ బువ్వునఁ బుట్టె
నిత్తెమిది గాలిమాటో నీలిమాటో కానరాదు
అత్తి చెలి ఆనతిచ్చీ ఆడకు రావయ్యా ఏమ

చెలఁగు నద్దాల మీఁద చిగురాకు లవె పుట్టె
పులుగు జక్కవలపై పూవులు వూచె
వలరాజుమాయ లివో వలపు మిక్కుటమిదో
తలఁచుకొందువు చెలిదండకు రావయ్యా ఏమ

అందుకోలై దొండపంట నమృతరసము పుట్టె
చిందఁబోసె తీఁగెమీఁద చిమ్ముఁగళలు
అందపు శ్రీవేంకటేశ అంగనఁగూడితి విట్టె
దిందుపడ సతిఁ గూడ దినము రావయ్యా ఏమ 151

బౌళి

బాపు బాపు కృష్ణా బాలకృష్ణా
బాపురే నీ ప్రతాప భాగ్యము లివివో పల్లవి

బాలుఁడవై రేపల్లెఁ బాలు నీ వారగించఁగ
పాల జలనిధి యెంత భయపడెనో
ఆలించి తొదలుమాట లాడనేరుచుకొనఁగ
యీలీల నసురసతు లెంత భ్రమసిరో ॥ బాపు

తప్పటడుగులు నీవు ధరమీఁదఁ బెట్టఁగాను
తప్పక బలీంద్రుఁ డేమి దలఁచినాఁడో
అప్పుడే దాఁగిలిముచ్చు లందరితో నాడఁగాను
చెప్పేటివేదాలు నిన్నుఁ జేరి యెంత నగునో ॥ బాపు

సందడి గోపికల చంకలెక్కి వున్ననాఁడు
చెంది నీ వురము మీఁది శ్రీసతి యేమనెనో
విందుగ శ్రీవేంకటాద్రి విభుఁడవై యున్న నేఁడు
కందువైనదేవతలఘనత యెట్టుండునో బాపు 152

పాడి

మీఁద మిక్కిలి పనులు మీ చిత్తము
యీఁదితిని మోహజలధిప్పుడే నేనయ్యా పల్లవి

కన్నులఁ జూచినంతనే కరఁగితిని యిఁక
నిన్ను నేము సోదించనేరమయ్య
యెన్నిలేవు నాయాస లెంచఁబోతేను నీవు
మన్నించినకొలదీ మాకుఁ జాలునయ్యా మీఁద

నవ్వులు నవ్వినంతనే నలిచితిని ఇఁక--
నవ్వలిపనులు నిన్ను నడుగనయ్య
యెవ్వ రేమిబుద్ధి చెప్పే రిటమీఁదను నీవు
అవ్వలివ్వలినుం డెప్పుడైనా రావయ్యా । మీఁద

ఇంటికి వచ్చినంతనే యెనసితిని
వొంటి నిన్నుఁబాసి వుండనోపనయ్యా
నంటున శ్రీవేంకటేశ నన్నుఁగూడితి నీ
వంటి నన్ను జెక్కునొక్కి తది చాలునయ్యా మీఁద 153 ।

వరాళి

ఏమన్నాఁ జేయవయ్య ఇయ్యకొనే నిఁక నేను
నీ మనసు నేఁ దెలియనేర కింతే కాక | పల్లవి |

కామించి చేయివట్టఁగఁ గాదనేనా నేను
యేమందురో మావారనే దిందుకే కాక
దోమటి నానవెట్టఁగఁ దోసేనా ఇట్టె నన్ను-
నామని సిగ్గులు ముంచె అందుకింతే కాక || ఏమ |

కొంగువట్టి తియ్యఁగాను కోపగించేనా నిన్ను
పొంగేటి సవతులచే పోరుకే కాక
చెంగటఁ బిలువఁగాను చేరని నా గర్వమా
అంగవుఁ జమట నిన్ను నంటీనని కాక | ఏమ ||

మించిన నీ కాఁగి లిట్టె మెచ్చుకున్న దాననా
ఇంచుక పరవశమై యిందుకే కాక
అంచెల శ్రీవేంకటేశ ఆదరించి కూడితివి
మంచిదానఁ గానా వొక్కమాఁట కింతే కాక |ఏమ|154||

సామంతం

కందమువో ఇఁకమీఁద కడమదొడమలెల్ల
చెంది నావద్దనే వుంటేఁ జెల్లదా పంతము పల్లవి ||

తా నాడఁగ నేనాడఁగఁ దారుకాణ లీడనేల
పోనీవే కడుఁగడుఁ బొద్దు వోయను
మేని మీఁది గురుతులు మేనిమీఁదనుండఁగాను
నానఁ బెట్టీ నిజములు నవ్వరాదా ఇందుకు | కంద ||

తా ముట్టఁగ నే ముట్టఁగఁ దడబాట్లేడనేల
యేమినేసీ జేయనీవే ఇంతలోనేమి
దోమటేఁ దనచేఁతను దొంతులనే వుండఁగాను
యేమరించి కాఁగిలించీ నిది మేలుగాదా కంద

తాఁగూడఁగ నేఁగూడఁగ తమకము లిఁకనేల
చేఁగదేర రతులెల్లఁ జెప్పఁగ నేల
వీఁగక శ్రీవేంకటాద్రి విభుఁ డిట్టె నన్నుఁ గూడ
మూఁగిన మోవితేనెల ముయికిముయి గాదా ।కంద 155

లలిత

ఏ మంద మీకెతోడ నిందుకే వెరగయ్యా
యీామై పాదాలు గదుగ నిదియు నేమైనది పల్లవి

ఇదివో కృష్ణుడు మా ఇంటిపాలు నేయిఁద్రాగి
చెదర రుత్తకుండలు నేసి పోఁగాను
యెదుట యశోదఁ దెచ్చి యిటె (ట్టె?) చూపఁబూతేను
అదన నీరాళ్లుఁ గూరా శ (ళ్ల?) న్నియుఁబాలైనది ఏమం

అల్లవీది వొకలేమ అమ్ముడుఁబండ్లగంప
కొల్లలాడీ(డె?) కృష్ణుఁడని కోరి చెప్పఁగా
చుల్లరపు టాగడాలు చూపఁబోతే గంపనిండా
పెల్లుమాణికా లున్నవి బేలుపోయె మాఁటా ఏమం

పంతపు శ్రీవేంకటాద్రి పతియైన కృష్ణుడు
యెంతటి మాయలవాఁడో యేమిమందులో
అంతటిబాలుని పట్టియారడిఁ బెట్టితిమని
చెంతల యశోద గూర చిన్నఁబోవవలసె ఏమం 156

రేకు 1627 గౌళ

ఇందుకేఁగాఁగంటివమ్మ[1] యిట్టిదయ్యమును నీవు
కందువ నిందుకు నాజ్ఞ గలదో లేదో | పల్లవి

వెన్నలెల్ల తా మెసఁగి వేళ్లు తా క్రిష్ణుఁ డా ఇంటి-
చిన్నికోడలిమూఁతి నించి కే చమరె
వెన్న మూఁతి చూచి అత్త వేగమె కోడలిఁ గొట్టె
ఇన్నేసి ఆగడాలు యీతని వోయమ్మా ఇందు

వొకరింటి పెరుగు దా గొగి రుత్తబాన లెల్ల
యొగ(క?)[2] సక్కెలకుఁ బొరుగింటఁ బెట్టెను
వొకరొకరి మొత్తిరి హోరాహోరిగాఁగాను
కకపిక నవ్వుకొంటా కడనుండె నమ్మా ఇందు

వొట్టుచు బాలునినోర వొకబానెఁడు జున్ను
పెట్టి తురిగి వచ్చె వూపిరి వెళ్లదు
యెట్టయిన నీవె సుమ్మీ యీపిన్నవానికిని
పట్టీశ్రీవేంకటపతి[3] బలువుఁడో యమ్మా ||ఇందు|157||

పాడి

మోఁపవోకు రమ్మలాల ముందెరిఁగి కృష్ణుఁడు
ఆనల[4] నవ్వే రెవ్వరి నంత పచ్చి సేసెనో | పల్లవి |

---

[1] 'ఇందుకే' అను అవధారణముపై ద్రుతమునకు ప్రసక్తిలేదు. 'ఇందుకేనా' అనియుం-డవచ్చునేమో. వీరేనా బలరామకృష్ణులు. భాగ. దశమస్కంధం ప్రయోగం వలె. కావచ్చు లేక 'ఇందుకుఁగా' అనియైన కావచ్చు.

[2] ప్రాసభంగము.

[3] పట్టు + ఈ శ్రీవేంకటపతి.

[4] 'కృష్ణుడు' దగ్గరనుండి ఈ రెండవపాదము పై చరణముల అర్థముతో అంత సులభాన్వయముకాదు.

యేకతానఁ జెవిలోన యెవ్వరికిఁ జెప్పరాని[1]
  పైకొని బూతు లాడీని బాలుఁడావీఁడు
వోకాంతపండ్లాని[2] వొడి గొప్పై వున్నదంటా
  చేకొని చేచాఁచీని శిశువా వీఁడు మోస

ముంచి ముద్దువెట్టేనంటా మోవి నేమో సేయవచ్చె
  పంచనుండేదుష్టుగాక పడుచా వీఁడు
అంచెల నప్పలప్పలని వచ్చి కాఁగిలించి
  చంచుల మేనెల్ల గీరె నన్నమా వీఁడు మోస

చలిగోనీనని వచ్చి నరి నాపయ్యెద గప్పి (ప్ప?)
  చెలఁగి కోకెల్లాఁ దీసె చిరుతా వీఁడు
తెలసి శ్రీవేంకటాద్రికృష్ణుఁడు ఇందరి నిట్టె
  కలగొనె మూలమూల కతకారి వీఁడు । మోస 158

సాళంగం

కావలసినపనులు కాకమానీనా నీవు
  కావరాన ముకుఁదాట కాలుగుచ్చేవేలరా పల్లవి
కానీ కానీ నీవేమన్నాఁ గాదనరా యిట్టె
  ఆనించక పిలువవద్దంటి మింతేరా
మేనవావి నీకు నాకు మెరసెఁ దొల్లె నేఁడె
  నానఁబెట్టి సెలవుల నవ్వవలెనటరా కావ

---

[1] 'చెప్పరాని' అను ధాతుజ విశేషణము 'బూతుల'తో సమసింపవలసియున్నది. సమాస మధ్యమున 'పై కొని' పదముతో వ్యవధానము ఇట్టి స్వతంత్ర సమాస పద్ధతు లక్కడక్కడ గలవు.

[2] ఓకాంత ఒకకాంత?

ఆయనాయ నిందరిలో ఆరడేలరా నీవు
చాయలకు మొక్కఁగానే చాలునంటిరా
పోయినపొద్దులు వోయఁ బొందకుండేమా నీవు
చేయి మించి ఇంతలోనే చెనకనేఁటికిరా కావ

కంటిఁగంటి నీమాట కల్ల గాదురా । నీవే
ఇంటికి వచ్చితి వన్నీ నియ్యకొంటిరా
నంటున శ్రీవేంకటేశ నన్నుఁ గూడితి ఇఁక
బంట (టు?) పంతమా ఇది ప్రతిన లేఁటికిరా కావ 159

గుజ్జరి

అవ్వలిమో మిదియేల అలుక లింకా నేల
జవ్వని మీఁదఁ బ్రియము చల్లఁగదవయ్యా పల్లవి

చెవి నీపై చింతకు చెక్కిటిచేయే సాక్షి
కలవిరహానకు మెయికాఁకే సాక్షి
నెలకొన్నయాసలకు నిట్ట చూపులే సాక్షి
తెలుసుకొందువుగాని ద్రిష్టింపవయ్యా అవ్వ

నిండుఁగాఁతాళమునకు నిట్టూర్పులే సాక్షి
దండి తమకమునకు తబ్బిబ్బు సాక్షి
చండిపడ్డ కోరికెకు జాగరములే సాక్షి
వుండవెల్లా నింకనేల వొకటి గావయ్యా ॥ అవ్వ

కాఁగిటికి లాచుటకుఁ గదిసియుండుటే సాక్షి
మూఁగినమనసునకు మనసే సాక్షి
పాఁగిన శ్రీవేంకటేశ పడఁతిఁ గూడితి విట్టె
నాఁగువారి వేడుకలు నవ్వు నవ్వవయ్యా |అవ్వ 160||

దేవగాంధారి

బలిమిసేయక నీవు పదవమ్మా
చెలియ నా మన విది చేకొనవమ్మా పల్లవి

ననువు లేనిచోట నవ్వకుంటెను
జానిఁగి వాదులడుఁచుట సుఖము
మనసురానిచోట మాటలాడుట కంటె
మునుపనే తనలోన మోనమే సుఖము. బలి

ప్రేమలేనిపతిఁ బిలుచుటకంటెను
సోమరై వేగించుట సుఖము
కామించనిరతిఁ గరఁగుటకంటె
ఆమారు కంబము నలముట సుఖము బలి

వొల్లమి సరిఁగూచుండుటకంటె
చల్లఁగఁ దొలఁగుట నను సుఖము
యెల్లగ శ్రీవేంకటేశుఁడు నన్నుఁ గూడె
కొల్లగ నిదియే కోరుట సుఖము | బలి 161 |

పాదరామక్రియ

అన్నియు నే నెఱుఁగుదు నందుకేమి
నన్ను నేసీ యూకె నిన్నుఁ జక్కఁ జూడరాదా పల్లవి

కప్పురమిచ్చి యూకె గైకొనఁగ రాదా
అప్పుడే నా మోము చూచే వందుకేమి
చెప్పియంపినది యేమో చెలియి(య?) మాటలు విను
యెప్పుడు నీవద్ద నుండు దెందు వొయ్యే నేను అన్ని ||

మొక్కులు మొక్కి ఆకెముచ్చట దీరుచరాదా
యెక్కుడు నాతో నవ్వే విందుకేమి
దిక్కులనే కోపగించి తిట్టే నిన్నదిగో
అక్కడి దీవెనఁ బొందు అరిగేనా నేను ॥ అన్ని ॥
కాఁగిలించి ఆకె నిట్టె కరఁగించరాదా
ఆఁగి నన్నుఁ గూడితివి అందుకేమి
మూఁగుచుఁ గామలాపురమునఁ[1] గంచిరాయఁడవై
చేఁగదేర నేలితివి శ్రీవేంకటేశుఁడా ॥ అన్ని ॥ 162 ॥

రేకు 1628 ముఖారి

చాలుఁబో యీ పొందే చవులు నీకును
ఆలించి యేమి సేసినా ఆయము సోఁకీని ॥ పల్లవి ॥
అచ్చపు గుట్టున నుండవయ్య నీవు । నీతో
హెచ్చి నిజమాడరాదు యీకాలము
ఇచ్చకము లాడువారే ఇతవు నీకు । నిన్నుఁ
బచ్చిగా నేమన్నాను పసురుపేసీని ॥ చాలు ॥
అంటిముట్టి సరసా లేలయ్యా నీవు
యింటిపెట్టు మందు గాదు యీకాలము
వెంటఁదిరుగాడువారే వేడుక నీకు । నిన్ను
దంటవై నేనేమన్నాఁదగవు దప్పీని ॥ చాలు ॥
అలయించేవు రతి నేలయ్యా నీవు
మెలిమిఁ గాఁగిలే చాలు నీ కాలము
బలిమి శ్రీవేంకటేశ పట్టి గూడితివి నన్ను
తొలఁగి నిన్నేమన్నాను దోసము వచ్చీని ॥ చాలు ॥ 163 ॥

---

[1] ఈ కమలాపురం కడపజిల్లాకు చెందినది. (వా. శ్రీ.)

రామక్రియ

ఆడఁబోతే వచ్చి దోఁచీ నంతే చాలు
యీడ నాకుఁదెలియుట కింగితమే చాలు | పల్లవి

చెప్పరానిమాఁటలకు సెలవినవ్వే గురుతు
అప్పటి నిన్నడిగేనా అంతే చాలు
వుప్పతిల్లే కూరిమికి వున్సురనుటే గురుతు
ముప్పిరిఁ గొసరకుమీ మొదలిదే చాలు ఆడ

వక్కన రమ్మనుటకు వవ్వరించుటే గురుతు
యెక్కుడు సుద్దుల కేమి యింతేచాలు
చిక్కి నాకు వేఁగుటకు చిరుఁజెమటే గురుతు
నిక్కి చూడకుమీ ఇఁక నేల్రాఁతే చాలు ఆడ

దిమ్మరతిఁ జొక్కుటకు తేలగింపులే గురుతు
కమ్మర నలయించేనాకాఁగిలే
నెమ్మది శ్రీవేంకటాద్రినిలియుఁడనైన నన్ను
వుమ్మడిఁ గూడితివి యీ వాడఁబాటే చాలు ఆడ 164

సామంతం

ఇంకానా నేనూ యిస్సి రోఁత · తన-
వంకలాడేవారిపొందు వదలకుమనవే పల్లవి |

అప్పడే నేనాడనా అడకు నే రానని
యిప్పడే పిలువనంపె యిదేమో కాక
చెప్పరమ్మ చెలులు చిల్లులాయఁ జిత్తము
తప్పనితొంకనివాఁడు తాఁదానే కదవే ఇంకా |

కంటా నే నవ్వనా కాంతాఁ దానుఁ గూడుండఁగ
ఇంటికిఁ దానేల వచ్చె నిదేమో కాక
అంటకురమ్మ మీరు ఆయనాయఁ దగవులు
తుంటరి తన బాసలు తొల్లిటివే కదవే | ఇంకా ||

దగ్గరితే మొక్కనా తనతో నే మొకమోడి
యెగ్గుదీర బుజ్జగించీ యిదేమో కాక
అగ్గమై శ్రీవేంకటేశుఁ డంతలోనె నన్నుఁ గూడె
సిగ్గరి పెండ్లికొడుకు చేలువుఁడే కదవే ఇంకా | 165 ||

శంకరాభరణం

మూల నున్నవారి నీవు ముంగిట వేసితి | నీవే
నారికాఁడ నేము నీతో నవ్వవచ్చితిమా పల్లవి ||

యెగ్గువట్టేవాఁడవు ఇంటికి రమ్మననేల
బగ్గన నీయంత నీవే బదుకరాదా
సిగ్గువడేవాఁడవు చేయి మాపైఁ జాఁచనేల
కగ్గి దవ్వుల నుండఁగఁ గాదు గూడ దంటిమా | మూల |

అంతకోపగాఁడవు ఆయము లంటగనేల
కొంత దొరతనముతోఁ గూచుండరాదా
పంతమాడేవాఁడవు బడిబడి రానేల
కొంతపు నీకు బత్తి గొట్టానఁ బెట్టితిమా | మూల |

కాఁగిలించేవాఁడవు కాఁకలు సేయఁగనేల
నీఁగని మంచితనమే నెరప రాదా
దాఁగక శ్రీవేంకటేశ దక్కఁ గూడితివి నన్ను
పాఁగినరతుల నిన్నుఁ బచ్చిగా నాడితిమా | మూల |166|

వేళావళి

తనసంది నాసందిఁ దలపోఁతలా
వెనకముందు మరి వినుకొనేఁగాక | పల్లవి

వద్దనేనా నేనూ వడిఁ దా విచ్చేసితేను
గద్దరిమా కోపమెంత కటా కటా
అద్దలించఁగలమా ఆతనితో బలిమా
తిద్దరాని తనమేలు తెలిసేఁగాక | తన |

యెదురాడేనా నేను యేమని తాఁజెప్పినాను
గదరుకోఁజోఁటేది కటకటా
పదరేటిదాననా పతియాత గాననా
అదనైన యందాఁకా నాలకించేఁగాక తన |

వొల్ల ననేనా నేను వూరకే తాఁగూడఁగాను
కల్ల దాఁ జేసెనంటినా కటకటా
యిల్లిదె శ్రీవేంకటేశుఁ డిదె నన్నుఁ గాఁగిలించె
చెల్లించెఁ దనచనవు చెప్పకొనేఁ గాక | తన | 167 |

నాదరామక్రియ

చేతనైనపాటిసేవ సేయఁ గలదాన నింతే
ఆతల నీచిత్తమెట్టో అది నే నెఱఁగను పల్లవి |

నిద్దిరించేవో కొంత నీ కన్ను లెఱ్ఱనున్నవి
వొద్దనే మంచమూ నదె వోవరీ నదె
తిద్దుకొనేవో కస్తూరి తిరుమణి చెదరెను
అద్దమిదె మొకమదె అవ్వల యెఱఁగను || చేత |

జలకమాడేవో నీవు సారె మేను చెమరించె
కొల నదె తడియొత్తఁ గోకలూ నవె
వలెనో విడెము నీకు వాడి మోవి తెల్లఁబారె
కలయడప మదివో కడమ యెఱఁగను | చేత
విసరుకొనేవో నీవు అసురుసు రయ్యేవు
వసనైనసుర టిదె బయలూ నదె
పొసఁగ శ్రీవేంకటేశ పొందితివి నన్ను నిట్టె
పొసఁగితి నెసఁగితి బూటకా లెఱఁగను | చేత 168

రేకు 1629 వరాళి

వేళలేదు పొద్దులేదు వేగిరించే వింతలోన
నీలాగు లెఱఁగరు నిందలాడేరు | పల్లవి
చెక్కులు నొక్కకుమీ చేతిగోరు నాటుఁజేసు
యెక్కువ మావారు చూచి యేడదనేరు
పక్కన నవ్వకుమీ పడఁతు లిందరున్నారు
చక్కఁగా నిందరిలోన సందేహించేరు వేళ
మించి పై నొరగకుమీ మేనితావు లంటుఁ జేసు
అంచెలఁ జుట్టాలు పక్కా లాడుకొనేరు
మంచానకుఁ దియ్యకుమీ మరి తురుము చ (చె?) దరి
చుంచుల మాయత్తవారు చొప్పవట్టేరు | వేళ
బెట్టిమాట లాడకుమీ పిమ్మట రట్టాఁ జేసు
పొట్టఁ బొరుగువారెల్లఁ బొంచు వినేరు
గట్టిగా శ్రీవేంకటేశ కాఁగిటఁ గూడితి విట్టె
పట్టి నీ మాయ కిందరు భ్రమశున్నారు[1] ||వేళ| 169||

[1] భ్రమసి+ఉన్నారు (కా.శ్రీ.)

ఆహిరి

బలుగుండెదానఁగాన బదికేఁ గాని
    మలసి నివ్వెరగైతి మనసు నీదనవే   పల్లవి

యెడమాటఁ గొంత వొద్దు యెదురుండి కొంతవొద్దు
    కడపితిఁ దను నేఁ గలసేనంటా
    అడియాసలే నిండె అంతటాఁ దా రాడాయ
    పడలేను విరహానఁ బ్రాయము నీదనవే   బలు

తనుఁ దలపోసి కొంత తనరూపు వాసి కొంత
    పెనఁగితి నన్నుఁ దాఁ బిలిచీనంటా
    వినుకలే ఘనమాయ విడెమూఁ దా నంపఁడాగు
    దిన మొక్కయేఁడాయ దేహము నీదనవే   బలు

కలలోనఁ గూడి కొంత కమ్మలు నడపి కొంత
    నిలిపితి దీమనము నీవే వేనంటా
    పలికి శ్రీవేంకటాద్రిపతి దా విచ్చేసి కూడె
    చెలఁగితి సంతసాన చిత్తము నీ దనవే   బలు   170

లలిత

తారుకాణ నివి ఇట్టె తప్పదు గాక
    తారి తారి తమకానఁ దమకించేఁ గాక   పల్లవి ।

తరుణి విలువఁబోయి తానుసించి రాదాయ
    వరుసెరిఁగి నాపతి వచ్చీనో కాక
    అరిది నాయెడమక న్నదరీ నేఁ డివు డిట్టె
    పొరిది నాప్రాణేశుఁ జూచేనో కాక   । తారు ॥

మక్కువఁ బతిఁ దలఁచి మర్మములు గలఁగె నే-
నక్కడఁ బతికిఁ దలఁపైతినో కాక
ఇక్కువైనదంతపుటింటిలోనే చప్పుడయ్యీ
వుక్కుమీరి యీడనే తా నున్నాఁడో కాక తారు

పరగఁ బరపుపై నాపతి కాఁగిటిలోఁ గూడె
గరిమ నిందాఁక కలగంటినో కాక
యిరపై శ్రీవేంకటేశుఁ డితఁ డెంతమాయలాఁడు
సరసములే నాతో జరపెనో కాక | తారు 171

శంకరాభరణం

నీళ్లడిచితే నేఁడేల రెండయీ(య్యీ?)
నోళ్లు మాలోనే నొడిగితిమి పల్లవి

దాపగుమేనులే దవ్వుల నున్నవి
చూపు లొండొరుల సోఁకినవి
మాపుదాఁకా నేము మాటల నెడాడి[1]
పైపై నూరకె బడలితిమి నీళ్ల

పెనఁగేవంతాలే బిగిసివున్నవి
మనసులు రెండు మాఁగినవి
పనిమాలి నేమే బాసలుసేయుచు
తనివోక తిట్టే దప్పిగొంటిమి | నీళ్ల ||

కందువ మోహాలే కాఁగిళ్ల నున్నవి
అంది మోవికెంపు లంటినవి

[1] ఎడ+అడి=ఎడాడిదూరముచేసి మాటలాడి 'మాటలన్' అనుదానికి 'ఎడాడి' లోని 'అడి'తో అన్వయము కాదేమో.

యెందును మీగుట్టు యెఱఁగమైతిమి
చెందితివి చెలి శ్రీవేంకటేశా | నీళ్ల || 172 ||

శ్రీరాగం

ఘనుఁడా నీమన సెంతగట్టో కాక
నినుఁజూచి వెరగంది నేననేఁగాక పల్లవి

నిట్టూర్పుగాలిచేత నిలువఁ గలదా యింతి
నెట్టనఁ జనుఁగొండలే నిలిపెఁగాక
పుట్టిపడుమదనాగ్ని కోరువఁగలదా మేన
బెట్టేఁజెమటయేరులే చల్లార్చెఁగాక ఘనుఁ

తుఱుము చీఁకటి ముంచె దూరఁగలదా యింతి
నెఱయు మోముచంద్రుఁడు నెగడెఁగాక
తఱిఁ బులకవాములు తరుణి మోయఁగలదా
పిఱిఁదిబాశి గలుగ బీరమెక్కెఁ గాక | ఘనుఁ

వలవనేనాపెఁ కి వనిత యేమైనఁగాదా
బలిమధరామృతాన బతికెఁగాక
నెలపై శ్రీవేంకటేశ నీవిట్టె సతిఁ గూడఁగ
తెలిసి నీవురముపైఁ దిరమాయఁ గాక ఘనుఁ | 173 ||

నాదరామక్రియ

పాటి పాటి జగడాలు పనిలేదయ్యా
మాటలే మీఁదటిమాఁట మీకుఁ జెప్పేనయ్యా పల్లవి

యిట్టె కోపగింతుగాని యింటికి రాకుండలేవు
వొట్టులు సత్యాలు నీకు నొమ్మవయ్యా

పట్టినటలే కాక వావిచడ మందుగద్దా
బెట్టి నిన్నుఁ బిలువఁగఁ బెనఁగకువయ్యా | పాటి ||

వెంగేనఁ దిట్టుదుగాని వేఁడుకొనకుండ లేవు
చెంగటి బొమ్మలజంకె చెల్లదయ్యా
అంగవించితే నీళ్లడచితే రెండౌన
కొంగువట్టి తియ్యఁగాను గుట్టు నీకేలయ్యా | పాటి |

గరిమె మెఱతుగాని కాఁగిలించకుండలేవు
పొరపొచ్చా లిఁక నీకుఁ బొసఁగదయ్యా
ఇరవై శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
తెరమఱుఁ గిఁకనేల తెలిసితివయ్యా | పాటి || 174 ||

రేకు 1630 ముఖారి

ఏమని విన్నవించేము ఇంతిభావ మిదివో
నీ మనసుకొలఁ దిఁక నెలఁతకుఁ బ్రియుఁడా | పల్లవి |

గంధాన బొట్టువెట్టఁగఁ గాంతకు నిట్టూర్పు రేఁగె
పొందగుగాలికి నది పుట్టినిల్లంటా
విందుగాఁ దామెరిచ్చితే విరహ సూర్యుఁడు మించె
అందులోఁ బుట్టరికము లమరునంటాను | ఏమ ||

కలికి మేఘవన్నె గప్పితేఁ జెమటవాన
గలిగె నదియే తమకాలమంటాను
బలిమిఁ జిగురుపాన్పు వరచితేఁ బులకలు
వెలిఁ బూచె వసంతవువేళ వచ్చెననుచు || ఏమ ||

కాంత చంద్రశాల కేఁగ కన్నుఁగలువలు విచ్చె
పొంతనే వొండొకటికిఁ బొందౌనంటా
ఇంతలో శ్రీవేంకటేశ యిటు నీవు గూడఁగాను
సంతసాలు దైవారి చవులాయ నివియె | ఏమి || 175 ||

రామక్రియ

ఏడనేడ నెవ్వతెచే యేమిచేఁతఁ బడితివో
నీడలు యెండలు నాతో నీవు నడపకురా పల్లవి

అక్కరై మాటలాడేవు అనురునురు ననేవు
యెక్కడ నున్నది చిత్త మిది యేమిరా
పక్కన నవ్వునవ్వేవు పరాకు సేసుకొనేవు
కక్కసపునీవలపు కానరాదురా ఏడ

దగ్గరి విడెమిచ్చేవు తలయు వంచుకొనేవు
యెగ్గుసిగ్గు ననుమానా లెంతగద్దురా
వొగ్గి కళలు చూపేవు వూరకైన వాడేవు
దిగ్గన నీవిధమేదో తెలియఁగరాదురా ఏడ

కాఁగిటనే కలసేవు కన్నులును మూసేవు
సీఁగని నీ పొందులకు నిజమేదిరా
పాఁగినశ్రీవేంకటేశ భ్రమయించి కూడితివి
వీఁగవు రతుల నిఁక విహరించరాదురా ఏడ | 176 ||

పాడి

అంగడిఁ బడెను వాదు లతివకు నీకుఁ బోదు
బెంగిలినటలు మాతోఁ జాలు రారాదా || పల్లవి |

వెన్నెల సెలవిఁ గారీ వేడుకలు దైవారీ
యెన్నేవు చెలియకోప మిందులో నేది
కన్నులనే కప్పురాలు కరముల నుప్పురాలు
వన్నెకెక్కఁ జెలియందు వడఁబడనేఁటికి ॥ అంగ ॥

మేనిపైఁ గమ్మనితావి మించీ తేనెలు మోవి
యీ నెలఁత నీ మీఁద నీరసమేది
మోనముతోడి గుట్టు ముదితకు వట్టిరట్టు
కానఁబడి వుండఁగానుఁ గడమేలెంచేవు ॥ అంగ ॥

మాటలోనివెరగు మరునియింటిపొరుగు
చాటువ నింతికి నబ్బె చల మిందేది
పాటించి శ్రీవేంకటేశ పైపైఁ గూఁడితివింక
యేఁటికి వట్టి సుద్దులు యియ్యకోలు మాకు ॥అంగ।177॥

గుండక్రియ

నీకునీవే పదరేవు నేనేమీననను.
కైకొని యేరా నీవు కన్నులు మూసేవు ॥ పల్లవి ॥

చేరలంతలుకన్నుల చేరి జంకించితినో
కోరి నిన్నుఁ బెదవుల గొణఁగితినో
కేరి సెలవుల నవ్వి కేరడమాడితినో
యేరా సిగ్గుపడేవు యింతలోనే నీవు ॥ నీకు ॥

జక్కవ చన్నుల నిన్ను సారె. నొరసితినో
వెక్కసపు మాఁటలు వెంగెములాడితినో
మక్కువ నీమేనిమీఁదిమచ్చము వట్టితినో
తక్కక యేరా నీవు తలవంచేవిపుడు ॥ నీకు ॥

కాఁగిలించి నీమేన ఘాతలు సేసితినో
తోఁగినరతుల సరిదూఁగనైతినో
దాఁగక శ్రీవేంకటేశ తగ నన్నుఁ గూడితివి
మాఁగుచు నేరా నీవు మఱచేవు మేను నీకు 178 ।

భైరవి

చల్లఁగా బతుకవయ్య సమ్మతైనపాటే చాలు
వొల్లకున్నా బుద్ధిచెప్పే వొడఁబాటు లేలా పల్లవి ।

తొలుత రానికోపాన దూరితిఁగాక నిన్ను
వలపుగలంతేకాక వచ్చేవా నీవు
తలఁచి తలఁచి నీకే తగ వొప్పగింతుఁగాక
అలయించి నిన్నుఁదెచ్చేయంత బలిమేలా చల్లఁ

తత్తరించి కొంగువట్టి తమి రేఁచితిఁ గాక నీ-
చిత్తము వచ్చినఁగాక సేసేవా నీవు
పొత్తులకూటమి నీకే పుణ్యము గట్టుదుఁగాక
బత్తి గొట్టాన బెట్టేటి పంతము నాకేలా । చల్లఁ ॥

యెదుట నుండఁగా నిన్ను ఇన్నియు నవ్వితి నేను
అదనైనఁదాఁకఁగాక అంటేవా నీవు
ఇదివో శ్రీవేంకటేశ ఇప్పుడే కలసితివి
ముదమైన రతి చాలు మొక్కులములేలా చల్లఁ । 179 ॥

వరాళి

వద్దు వద్దు మాతోడ వైతాళాలు
వొద్ద నిన్నుఁ జెనకితే వొల్లననఁగలవా । పల్లవి ।

అనము దించని మాఁట లాడితే నాడుదుగాని
పేసికి పేసికి వొట్టు పెట్టుకోకురా
పసురు వేసీ మోవి పలచనిచిగురాకు
కసిగాటు సేసితేను కాదనఁగఁగలవా ॥ వద్దు

చెల్లినదొరతనాలు సేసితేఁ జేతువుగాని
కెల్లురేఁగి నీవు కోపగించుకోకురా
వుల్లు ముంటనే తిరీ ముసలమేఁటికి నే-
నిల్లిదె కాలుదొక్కితే నెదురాడఁగలవా ॥ వద్దు ॥

గుట్టునఁ గాఁగిట నన్నుఁ గూడితేఁ గూడుదుగాని
నట్టుకొట్టి నీవంత నవ్వవద్దురా
ఇట్టె శ్రీవేంకటేశ యేలితివి రతులను
పట్టి కళదాఁకించితే భావించఁగలవా ॥ వద్దు ॥ 180 ॥

రేకు 1631. మాళవి

అరగించి కూచున్నాఁ డల్లవాఁడె
చేరువనే చూడరె లక్ష్మీనారసింహాఁడు[1] ॥ పల్లవి ॥

ఇందిరనుఁ దొడమీఁద నిడుకొని కొలువిచ్చి
అందవునవ్వులు చల్లీ నల్లవాఁడె
చెందినమాణికముల శేషునిపడగెమీఁద
చెంది వరాలిచ్చీ లక్ష్మీనారసింహాఁడు ॥ అర ॥

బంగారుమేడలోన పచ్చలగద్దియలమీఁద
అంగనలయాట చూచీ నల్లవాఁడె

---

[1] రేకులో అంతటా 'సింహ్వాఁడు' అనియే

రంగగుసొమ్ములతోడ రాజసపువిభవాల
చెంగట నున్నాడు లక్ష్మీనారసింహుఁడు ఆర

పెండెపుఁ బాదము చాఁచి పెనచి వొకపాదము
అండనే పూజలుగొనీ నల్లవాఁడె
కొండల శ్రీవేంకటాద్రి గోరి యహోబలమున
మెండుగాను మెరసీ లక్ష్మీనారసింహుఁడు ఆర 181

రామక్రియ

వేఁగిరమా కోనతిరువెంగళేశ నిండెఁ
దేగపు వలపు కోనతిరువెంగళేశ పల్లవి

కాయమెల్లఁ బులకించె గక్కన నీచేయి నాపై
వేయఁగానే కోనతిరువెంగళేశ
బాయిటనే ఇదె నా గుబ్బలపై పయ్యదకొంగు
తీయకుమీ యంత కోనతిరువెంగళేశ వేఁగి

కొల్లున నీవు నవ్వితే కొప్పువిరులు పైరాలె
వెల్లవిరిఁ గోనతిరువెంగళేశ
చెల్లెనీకు నామేనఁ జేసినచేఁతలు తేట-
తెల్లమాయ నిదె కోనతిరువెంగళేశ వేఁగి

భావించి కూడితి విట్టె పంతములు వచ్చె మాకు
వేవేలుఁ గోనతిరువెంగళేశ
శ్రీవేంకటాద్రి మీఁద చిత్తమెల్లా గంటి నిదె
దేవుఁడ విన్నిటాఁ గోనతిరువెంగళేశ । వేఁగి 182 ।

సామంతం

అప్పుడే యెగ్గులు వట్టీ నలిగితినా
తప్పకుండా మెదల సూత్రపు బొమ్మనా పల్లవి

యేమన్న నూరకుందాన[1] నిఁక నేమి గావలెనే
దోమటిఁ దా నవ్వితే నే తోడు నవ్వేదా
తా మాటలాడెనంటా దగ్గరి నే మాటలాడ
కోమలమయినపెద్ద కొండసెలనా అప్ప

తలవంచుకున్నదాన తనతో నేఁ గోపమేదే
నిలిచి తాఁ జూచెనంటా నిక్కి చూచేదా
అలసి తాఁ జేయివేసె నట్టె నేనూఁజేయివేయ
బలిమిఁ బంతాలతోడ పందమాడేనా అప్ప ।

అఁగి తనకొమరాఁక నట్టె వుండఁగ తాను
కాఁగిలించినప్పుడే నేఁగాఁగిలించేదా
చేఁగదేరఁ గూడె నిట్టె శ్రీవేంకటేశ్వరుఁడు
యేఁగించె (చ?) వెంట నే యింత తోడునీడనా అప్ప 183

బౌళి

ఆననుమ్మీ యిఁక నీకు నౌభళేశ
మోనమేల మాఁటలాడు మొక్కే నౌభళేశ । పల్లవి ।

కాయమెల్లఁ జెమరించె కడుబడలితి విదె
ఆయనాయఁ జాలుఁ గోప మౌభళేశ

[1] ఊరకున్న+దాన (కా శ్రీ.)

ఆయములు గరఁగించి అండకు వచ్చితి నేను
మాయలేల నవ్వరాదా మాతో నౌభళేశ అన

మెఱుఁగుమోవి వాడె మిక్కిలి బుసకొట్టేవు
అతిమితి మఱపేల యౌభళేశ
గుఱిగా నీకొనగోరు గుబ్బలు సోఁకించితి నీ--
మఱపులు చెల్లవిఁక మాను మౌభళేశ అన

కలసితి మిద్దరము కన్నులనె కెంపుదేరె
అలయకు మిఁక నీవు ఔభళేశ
తలపోఁతలు మనకు తారుకాణ లివె వచ్చె
బలిమి శ్రీవేంకటాద్రిపతి యౌభళేశ అన 184

సామంతం

సంగడిజాణతనాల నటకాడ
అంగడివలపు చల్లే వడ్డమాడనోవరా పల్లవి

కన్నులనే నవ్వినవ్వి కడుఁగొవ్వ దువ్విదువ్వి
వెన్నెలమాయలు సేయ వస్తివా వోరి
చన్ను లంటకుమీయంటే చాఁచేవు మానానకు
ఇన్నేసి నేరకుండితే నెట్టు బతికేవురా సంగ

చెక్కులిటు నొక్కి నొక్కి చేతులు పై వేసివేసి
మక్కువనీచేఁత లిందు మాపే (నే?) వా వోరి
తొక్కకుమీ పాదమంటే దొరసె వావి యనేవు
యెక్కువమాఁటలు దయ్యు మిచ్చేఁగా వోరి | సంగ

పానుపుపైఁ జేరిచేరి పైఁ గొంగు వేసి వేసి
పూనిన కళలు రేఁచి పొందేవా వోరి
మోనాన నే నుండుమంటే మొక్కుమొక్కి కూడితివి
కానిలే శ్రీవేంకటేశ కైవసమైతివిరా ॥ సంగ ॥ 185 ॥

దేసాళం

కుందనపుఁబిల్లఁగోవి గోపీనాథా[1] |[1] మాపైఁ
జిందేవు మోహరసాలు చిన్నిగోపీనాథ ॥ పల్లవి ॥

కొలనిలోపలిమాతో గోపీనాథా | యేల
కులికి నవ్వు నవ్వేవు గోపీనాధా
కొలువు మొక్కు మొక్కేము గోపీనాధా | నీ-
చలము చెల్లితేఁ జాలు జాణ గోపీనాథా ॥ కుంద ॥

గొబ్బన మాచీరలిమ్ము గోపీనాథా | మా
గుబ్బలపైఁ గొఁక రేఁగె గోపీనాథా
గుబ్బతిల్లీఁ దమకమే గోపీనాధా | నీ-
కబ్బితి మేమైనఁ జేయవయ్య గోపీనాథా ॥ కుంద ॥

కుప్పవడె మాసిగ్గు గోపీనాథా | మా-
కొప్పు జారె ముదువుఁగా గోపీనాథా
చొప్పుగ శ్రీవేంకటాద్రినుండి వచ్చి కూడితివి
అప్ప తొండామారేగుళ్ల ఆదిగోపీనాథా ॥ కుంద ॥ 186 ॥

---

[1] 'గోపీనాథ' అనుటయే యిటు కనుకూలమేమో? ఈ పాటలో తర్వాతి పాటలోను అంతటా ఇంతే.

రేకు 1632. లలిత

కానకెక్కె వలపులు గోపీనాథ । మన-
మనసొక్కటాయ నింక మదనగోపీనాథా ।పల్లవి।

కొమ్మలుపదారువేల గోపీనాథా[1] నీకుఁ
గుమ్మెలాయ మోమెల్ల గోపీనాథా
కుమ్మరింపురాగాల గోపీనాథా । అంత
చిమ్మకు నీపంతములు చిన్నిగోపీనాథా కాన

కోరినకోరికె చెల్లె గోపీనాథా యింకాఁ
గూరిమేల కొసరేవు గోపీనాథా
గోరు సోఁకనీయకుమీ గోపీనాథా సమ-
తారుకాణలాయ నిన్నుఁ దగు గోపీనాథా కాన ।

కొండుకపాయాలు సరి గోపీనాథా యిఁక
గుండెవట్టి వుండరాదా గోపీనాథా
కొండల శ్రీవేంకటాద్రి గోపీనాథా పొందు
తొండమారేల్ల గూడె దొర గోపీనాథా కాన 187 ।

సామంతం

ఏమని పొడఁబరచే పెట్టు నేసేవో కాని
సోమరి వలపులలో సుడిగొనున్నాఁడు పల్లవి

దంతపు వెన్నెలలోఁ దగ నీవు మాటలాడఁ
గొంతవు నీ చూపులైతేఁ గొచ్చిపారీని

[1] 'పదారువేల కొమ్మల గోపీనాథా' అనుట సహజము 'గోపీనాథ'లోని 'గ' యతిస్థానము కావున 'కొమ్మలు' ముందుబడినారు. 'కొమ్మలు' వ్రాయనగాని తప్పు (కా. శ్రీ.)

యింతలో నీ చక్కఁదన మిటు దారామోనఁ జూపె
పంతపు నీ రమణుఁడు భ్రమసి వున్నాఁడు | ఏమ |

సెలవి నవ్వుల నీవు సేమంతులు చల్లఁగాను
మొలకచన్నులు పైపై మొనలెత్తిని
మెలుపు నీ సొమ్ములెల్లా మృదువులో వాఁడి చూపె
వెలినేమీననలేక వెరగైయున్నాఁడు | ఏమ

కందువకాఁగిట నీవు కలసి మెలఁగఁ గాను
ముందరనే నీ తురుము ముడి వీడీని
చెంది పురుషోత్తమాన శ్రీవేంకటేశ్వరుఁడు
అందునిందు వచ్చి కూడి యలసివున్నాఁడు |ఏమ|188

శంకరాభరణం

ఇంతి సేసినమేలు కిదియా నీవు
వంతుకు వంతే పైపోఁ గాక పల్లవి

వెన్నెలరేకులు వెదచల్లీనదె
కన్నుల నీపయిఁగలికి
సన్నపు బొమ్మల జంకెన చీఁకటె
వన్ని నీ వేఁటికిఁ బతి[1] చల్లేవు ఇంతి

తామెరచేతులఁ దగఁ బూజించీ
నామనిసన్నల నతివ
వేమరు సిగ్గులవెడమంచపుడే
గోమునఁ బతిగాఁ గురియించేవు | ఇంతి

[1] ఈ 'పతి' 'ప్రతి'కి వికృతి. ఈ పాటంతటా అంతే.

వెలఁతకుచంబుల నిమ్మపండు లవె
చలఁగి కానుకిచ్చెను నీకు
బలిమి శ్రీవేంకటపతి విటు చేకొని
వలచనికెమ్మోవి వతి యిచ్చితివి || ఇంతి | 189 |

ముఖారి

పొత్తులమగఁడుగన వూనుకవచ్చితి నేను
బత్తిసేయ వద్దంటినా పట్టకుమంటేఁగాక || పల్లవి |

పొలసి కన్నులఁ బతిఁ జూడఁగా వద్దంటినా
అలిగి వుప్పతించవద్దంటి గాక
మలయుచు నీవు మంచిమాటాడవద్దంటినా
వలవనినేరా లెంచవద్దంటేఁగాక || పొత్తు |

కడ లేక పొందుసేయఁగా నే వద్దంటినా
వడిపెట్టి పెనఁగఁగ వద్దంటేఁ గాక
చిడుముడిఁ గొలువులు సేయఁగా వొద్దంటినా
వడదాఁక వెంటఁ దివ్వవద్దంటేఁ గాక | పొత్తు ||

కాంత యీతనికాఁగిటఁ గలయువొద్దంటినా
వంతల గుబ్బల నొత్తవద్దంటేఁ గాక
యింతలో శ్రీవేంకటేశుఁ డీతఁ డిట్టె నన్నుఁగూడె
వంతు వద్దంటినా జోలి వద్దంటేఁగాక | పొత్తు | 190 ||

బౌళి

నిజములే వచరించు నెమ్మది నిన్నాళ్లఁ దాను
భజన నన్నియు నేఁడు బట్ట బయలాయనే | పల్లవి ||

పొద్దు వోయినఁదాఁకా పొలఁతితో మాటలాడి
నిద్దిరించి వుండినది నే నెఱఁగనే
సుద్దులు చెప్పేనంటా చూచి మేలుకొలిపితే
ఇద్దరు నన్నుఁ జూచి తామేల సిగ్గువడేరే || నిజ |

చిడుముడి నిందాఁకా చెలికి సింగారించి
బడలి తానున్నది భావించనే
వడిఁ దలుపు దెఱచి వద్దికి నే వచ్చితేను
తడవి తమలోఁదాము తలలువంచేరే || నిజ ||

యింపుల శ్రీవేంకటేశుఁ డీవనితరతిఁ గూడి
సొంపుమొగచాటైనది చూడనైతినే
జంపులేక నే వచ్చి సరిఁగాఁగిలించుకొంటే
ముంపులఁ జూచి తామేల మొనసి నవ్వేరే ||నిజ| 191 |

కాంబోది

మగఁడు చెప్పినపని మగువకుఁ జేయవలె
తగవులన్నియు నేఁడు తలఁచుకో నీవే | పల్లవి |

ఇప్పుడేల లోఁగేవు యింతిఁ దోడుకరమ్మని
అప్పణగా నీవు నాతో నానతియ్యవా
చెప్పుట మరచితివో చింతతోఁ బరాకైతివో
తప్పులేదు నావల్ల తలఁచుకో నీవే | మగఁ||

వెఱగులేల వడేవు విడె మాపె కిమ్మని
జఱసి కొలువులోన నన్ను నేయవా
మఱి దొరతనమో మగువల మొరఁగేవో
తఱి యెఱఁగనా నేను తలఁచుకో నీవే || మగఁ ||

తెలుపుమనే వాకెం దెరవేయుమనెనని
పలుకంగ సిగ్గువడి భావించుకోవా
యిల నేలితివి మమ్ము నిద్దరి నీజాడలెట్టో
తలర శ్రీ. వేంకటేశ తలంచుకో నీవే ॥ మగం । 192 ॥

రేకు[1] 1633. రామక్రియ

ఎడసిన నొకసకి యెనసిన నొకసకి
పడంతికి నెటువంటిభాగ్యమో కాని ॥ పల్లవి ।

చింతాజలధిం బాసి చేరె నినుం జెలి యంటే
వంతచెమటజలధి వచ్చె నొకటి
చెంతల నీ విరహపు చీంకటిం బాసె నంటే
కాంతకు తురుముచీంకటి ముంచుకొనెను ఎడ

కొండలంత కోరికెలు గొచ్చి నినుం గూడెనంటే
అండనే చనుంగొండ లక్షమాయను
వెండివలె దేహమెల్లా వెల్లంబారి మానెనంటే
వెండి కంటెం దెల్లనాయం వెలందికి కన్నులు । ఎడ ॥

మరునమ్ముల కంతలు మాని నినుం బొందెనంటే
సిరులపులకలచే చిల్లులాయను
సరుగ శ్రీవేంకటేశ సతిం గూడితివి నేండు
ఇరవై తొల్లిటివెల్లా నియ్యకోలే ఆయను । ఎడ । 193

శంకరాభరణం

నవ్వువచ్చీ మాకైతే నాంటకపునిన్నుం జూచి
రవ్వలాయ నీ కతలు రాంగారాంగాను । పల్లవి ॥

---

[1] ఈ రేకు అక్కడక్కడ చిల్లులు పడినది. అక్షరములు చెడలేదు.

రమణుఁడు వచ్చెనంటే రాగము కన్నుల నుబ్బె
కొమరె పాయపు సిగ్గే కొసరీఁగాని
కమలాక్షి నీ గుట్టు కంటిమి నేమింతలోనే
చెమరించె చెక్కు లింకాఁ జెప్పవేమే మాకు నవ్వు

పతి యెలుఁగు వింటేనే పచ్చి దోఁచెఁ గళలెల్ల
కతకారి మోనమేలో కదిమీ నిన్ను
సతి నీ వలపు మా యిచ్చటనె వెల్లవిరాయ
ఇతవై మై పులకించె నేల దాఁచే విపుడు నవ్వు

అతఁడు దగ్గరితేనే ఆడితివి సరసము
కాతరాన నీకుచాలే కప్పేవుగాని
యేతరి శ్రీవేంకటేశుఁ డిట్టె నిన్నుఁగూడె
యీతల నివ్వెరగైతి వెంతనేరుపరివే నవ్వు 194

పాడి

[1]కూడి సుఖించుటకంటె కూడుదమనేదే ఇంపు
తాడుపడి వుండుకంటే తరితీపే ఇంపు పల్లవి

దగ్గరి వుండుటకంటే దవ్వుల నినుఁ దలఁచి
అగ్గలపురతిఁ జొక్కే ఆసలే ఇంపు
సగ్గక పానుపుమీఁద చలివాసె వుండుకంటె
సిగ్గుతోడఁ గొనచూపు చిమ్ముటే ఇంపు కూడి

సరికి బేసికి నీతో సరసములాడుకంటె
మరుగుచునుండే యెడమాటలే ఇంపు

---

[1] దివ్యమూర్తియగు వేంకటేశ్వరునితో ప్రత్యక్ష కామసౌఖము అనుభవించుటకు వీలులే-
దని అన్నమయ్య మనోభావమే ఈ పాటగా వెలువడినదేమో.

నరుగ నీ మీఁదఁ జేయి చాఁచి కాఁకఁదీరుకంటె
వరుసఁ బూవుల చెండువాట్లే ఇంపు కూడి

అగపడ్డరతులచే వలసి నిద్రించుకంటె
బిగువుఁ గాఁగిటిలోని ప్రియమే ఇంపు
నిగిడి శ్రీవేంకటేశ నీవు నన్నుఁ గూడితివి
పగటుల నుండుకంటే పచ్చిసేయు టింపు కూడి 195

. ముఖారి

వింతవారివల్లనైతే వెసనిన్నీ నమ్మతౌను
చెంతల నావల్లనైతే చిత్తమెట్టువచ్చునో పల్లవి

తప్పకుండా నీ వార్లి తగవులే నెరపేవు
చెప్పరాదా నీమాట చెలులతోను
అప్పుడే ఃాౖ తెలిపే రాఁగాములెల్లా నీకు
చిప్పిల నే నేమనినా చిత్తాన నెట్టుండునో । వింత

వోపికతో నీకునీవే వూరకే మెచ్చుకొనేవు
చూపరాదా నీ నేఁత సుదతులకు
రూపించేరు వారే నీనేరుపులెల్లా నొక్కమాఁటే
దీపించ నే నేర్పరచితే నేమందువో వింత

నిలువఁబెట్టేవు నీ నిజములే పలుమారు
తెలువరాదా నీహొద్దితెఱవలకు
మెలమి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
వెలయ నేఁ గొసరితే వేదు కెంతవుట్టునో । వింత। 196।

నాదరామక్రియ

ఊరకేల భ్రమసేవు వొగినేల పొగడేవు
నేరమా నేమందరము నీకే తెలిసీని ॥ పల్లవి ॥

కతలు తొల్లె భూమిఁ గలవె కావా నేఁ డీ-
సతి నీతోఁ జెప్పఁగానే చవులాయను
గతులైన చూపులు కన్నుల సాజమే కాదా
తతి నాపె చూడఁగా నీమతి నాటేఁగాక ॥ ఊర ॥

అందరిచ్చేకానుకలు అరచేతిలోవే కావా
ఇందుముఖి యియ్యఁగా నీ కింపాయఁగాక
చిందేటి నవ్వు లింతులసెలవులవే కావా
చెంది యాపె నవ్వఁగా నీ కందమాయఁగాక ॥ ఊర ॥

వింతమొక్కులు లోకులవినోదములే కావా
యింతి మొక్కఁగా రతికెక్కఁగాక
ఇంతలోన శ్రీవేంకటేశ నన్ను నేలితివి
చెంత నాపెఁ గూడఁగా నచ్చెరువాయఁగాక ॥ఊర॥197॥

గుజ్జరి

సారె సారె మమ్మునేల సాకిరివెట్టేవు నీవు
ఆరజముగా నిన్ను నొఁగాదనఁగలమా ॥ పల్లవి ॥

చెప్పేటి మాటలెల్లాను చెవులొగ్గి వింటాగాక
తిప్పిచెప్పి నీ గుణాలు తిద్దఁగలమా
అప్పటప్పటికి యిచ్చలాడ నోపుదుముగాక
చొప్పలెత్తి నిన్నింతేసి సోదించఁగలమా ॥ సారె ॥

సూటిగా నీ సేసేచేఁత చూడఁగల మింతేకాక
సాటికి బేటికి నిన్ను సాగించేమా
యీటువెట్టి వొకమాటు యెచ్చరించు టింతే కాక
గాఁటమైన నీ మనసు కరఁగించఁగలమా సారె

వంటున నీ వునికికి నవ్వేటే తగవుగాక
అంటిముట్టి యేమైనా విన్నాడఁగలమా
ఇంటిలో శ్రీవేంకటేశ యింతి నీవు గూడితివి
జంటలమిమ్మిద్దరి మెచ్చక మానఁగలమా సారె 198

రేకు 1634. ఆహిరి

వనిత నీకుఁ గడవారము గాము
వొనరిన వలపులు వొక్కసరే సుమ్మీ పల్లవి

వంచిన నా కనుఁగలువలకు చుట్టము నేఁడు
అంచెల నీమోముచంద్రుఁ డదియే సుమ్మీ
యించుకంత అనుమాన మిఁకనేల నీకు నాకు
కంచపు పొత్తులు మోవిఁ గలసుఁ జుమ్మీ వని

నెలఁత నీ నడపు నెమలికి చుట్టము
మెలుపు నా నీలవర్ణమేమే సుమ్మీ
పలుకుల చిలుకలు పడఁతి నీకును నాకు
కులము పొఁగెన నొక్క గూఁటివాయ సుమ్మీ వని

వనిత నా జవ్వన వసంతునికి చుట్టము
దినము నీ బాహులనే తీఁగెలే సుమ్మీ
యెనసితి శ్రీవేంకటేశుఁ డను నే నిదె
తనువులుఁదనువులు తారుకాణ సుమ్మీ వని 199

రామక్రియ

ఎండమావి నీరుసేసే వేమే నీవు
అండనుం డోఁగాక దవ్వులైతే నవిగావా | పల్లవి

అతఁడు నిన్నుఁ దలఁచీనదిగదె నాకుఁ
బలిఁగాఁజిలుకలే పలికీఁ బోవే
తలి నిందుకే యతఁడు తా నవ్వీనే అట్టె
వెతకితే నందు మారువెన్నెలలు గావా | ఎండ ||

తప్పకచూచీఁ గదె తగ నతఁడు | నా--
ముప్పిరిఁ జూపుల మారు మొల్లలే పోవే
చెప్పి చేయిచాఁచి సన్నసేసీఁగదే
చిప్పిలు నాచేతి మారు చిగుళ్లుఁ గావా | ఎండ |

అలమీఁ గాఁగిట నిన్ను నాతఁడే కదే నేఁ
గలసినట్టే తీగెలు కలసీఁ బోవె
బలిమి శ్రీవేంకటాద్రిపతి నిన్నుఁ జొక్కించె
నిలువునఁ జొక్కించేనానేరుపులే కావా | ఎండ |200|

వరాళి

నెలఁత నేమిచెప్పేవు నిన్నే చెప్పవలెఁ గాక
తిలకించి ఇటువలె దిద్దుకొన వశమా | పల్లవి ||

కన్నులవే మాటలాడి కప్పరాన వేసె నిన్ను
కన్నెఁ దెచ్చి యింతకల్కిగాఁ జేసితివి
సన్నల చాయలనే చల్లె వలపులు నీపై
పిన్ననాఁడివి వెన్నతోఁబెట్టించితివేమో | నెలఁ ||

వేలనే మెచ్చులు మెచ్చి విరులు నీపై (పైఁ?) గుప్పె
బాలఁదెచ్చి యింతనేరువరిఁ జేసితి
వాలిక చూపులు నీపై వంచె నొక్కమాటె నేఁడు
పోలికలు నాఁడె నూరిపోసితివేమో | నెలఁ ||

పిడికిట విడెమిచ్చి బిగువుఁ జన్నుల నొత్తి
వడుచుఁ దెచ్చిఁ దిట్టఁగాఁ గడుఁ జేసితి
అడరి శ్రీవేంకటేశ అట్టె నన్నుఁ గూడితివి
బెడఁగుటాస మొలవఁ బెట్టితివేమో | నెలఁ || 201 ||

భైరవి

విరహతాపముచేత విసిగె విందాఁకాను
యిరవై మొక్కులు మొక్కీ నిదివో నీ దేవుఁడు | పల్లవి ||

చెంపలఁ జెమటఁగారీ సెలవుల సిగ్గు లూరీ
గుంపుగట్టి మూఁపుమీఁదఁ గొప్పజారీని
పెంపుడుఁజిలుక చేత పీఁటమీఁదఁగూచున్నది
ఇంపుతోడఁ జిత్తగించు ఇదివో నీ దేవుడు || విర ||

మోమునఁ గళలు మూఁగీ ముక్కున నిట్టూర్పు రేఁగీ
వేమరుఁ జన్ను లురాన విఱ్ఱవీఁగీని
తామెరపువ్వు ధరించి దండనె కాచుకున్నది
యేమని మాటాడవయ్య ఇదివో నీ దేవుఁడు || విర ||

కాయమెల్లాఁ బులకించీ కాఁగిలిరతికిఁ బొంచీ
తీయని కెమ్మోవిమీఁద తేనెలు మించీ
పాయపు శ్రీవేంకటేశ పానుపుపై నిన్నుఁగూడె
యీయెడ నలమేల్మంగ ఇదివో నీ దేవుఁడు ||విర||202||

పాడి

వెలయు నానతివయ్యా వినే నేను
తలపోఁతలో నీకుఁ దమకము గలదో || పల్లవి ||

పంచనున్న నీ సతితో పంతాలు నే నాడఁగాను
మంచి మాటలెల్లా నీవు మాతో నాడేవు
పొంచి ఎవ్వరైనా నిన్నుఁ బొగడఁగవలెనో
నించి నీదయ నాపై నిజాలకుఁ గలదో || వెల ||

చాయలకు నీ ఇంతితో చలము సాదించఁగాను
సేయరాని వినయాలు సేసేవు నీవు
వాయుగాఁడవుగనక నమ్మించవలయునో
యీయెడ నిట్టే నీవు నన్నేలుకొనేవిధమో || వెల ||

అలమేల్మంగ నీచెలి ఆపెకు నే మొక్కఁగాను
సులభుఁడవై నాకు సొమ్ములిచ్చేవు
యెలమి శ్రీవేంకటేశ యెవ్వరైనాఁ జెప్పిరో
వలెనని నీవు నాకు వలచిన తెరఁగో || వెల || 203 ||

బౌళి

ఎంత బాసలు సేసినా యెవ్వరును నమ్మరు
చెంత నీ మచ్చము ఆపెచేత నుంది గనక || పల్లవి ||

నీ వేలి వుంగరము నెలఁత దాఁ బెట్టుకొని
వావి చెప్పి నీకుఁదాను వదినంటాను
కావిరి నీవిఁక లోనుగాక వుండినాను నీ-
దేవులనే ఆడుదురు తెలివ లిందరును || ఎంత ||

గద్దించి నీ మెడనున్న కంఠమాల దాఁ బెట్టుక
సుద్దులెల్లాఁ జెప్పీని చుట్టమనంటా
బద్దుగాదనుచు నొడఁబరచి యేమిచెప్పినా
అద్దుక నీ పొందుదని ఆడుదురు సతులు || ఎంత |

కడియాలు నీ చేతివి గక్కనఁ దాఁ బెట్టుకొని
అడియాలాలు చెప్పీని ఆల నంటాను
అడరి శ్రీవేంకటేశ అలమేలుమంగను
జడియఁ గూడితి వాకెసవతెందు[1] రింతులు |ఎంత| 204|

[2] రేకు 1635. బౌళి

వదరంగవచ్చుఁగాని వంతమియ్యరాదు మరి
పొదిగి ఇంతేసి నీకు బుద్ది చెప్పవలెనా పల్లవి |

అలుగఁ బోతే నీకే ఆదరించవలసీని
బలిమి చెల్లదు నీకుఁ బక్కన మాతో
తలవంచుకొంటేను తమకించ వలసీని
తెలిసినదే తేటతెల్లమిగావలెనా || పద |

వుల్లసాన నవ్వఁబోతే వొడఁ బరచవలసీ
కల్లగా దివ్వటియట్టు గాదు మీఁదను
వొల్లక బిగియఁబోతే నుస్సురనవలసీని
యెల్లవారుఁ జూడఁగాను ఇంతేసి వలెనా || పద ||

---

[1] ఆకెసవతి + అందురు.

[2] ఈ రేకులో కుడి ప్రక్కన క్రింది భాగములో రెండు వైపుల రేకులు బిగించి అతికినారు. అక్షరములకు భంగములేదు. మొదటనే రేకు చిరిగియుండుటచే చేసినపని కావచ్చు ఇది. దీనివలన ఈ రేకులో ఐదు పాటలే చెక్కినారు.

కాలుఁ దొక్కఁబోతేను కడు మొక్కవలసీని
చాలుఁ జాలు నిఁకనేల చలపాదాలు[1]
యేల యింక శ్రీవేంకటేశ నన్నుఁ గూడితివి
మేలు మేలు సారెసారె మేలమాడవలెనా ‖ పద ‖ 205

ముఖారి

నీమన సింకా రాదు నే నేమి సేతురా
యేమాట కేమాట ఇంతేల దూరులు ‖ పల్లవి ‖

అంటినా నిన్నేమైన నందరిలోఁ బచ్చిసేసి
కంటకములాడితినా కపటాలెత్తి
వెంట వెంట నీ గుట్టు వెల్లవిరిసేసితినా
ఇంటిలోన నున్నదాన నిఁక నేలదూరులు ‖ నీమ

రమ్మంటినా నిన్ను రమణివద్ద నుండఁగ
సొమ్మల మోవికెంపులు చూడఁబోతినా
నెమ్మది నీ యానలలో నేఁదప్పవట్టితినా
వుమ్మడినే వున్నదాన నూరకేల దూరును ‖ నీమ ‖

యీడ నన్నుఁ గూడి చిత్త మేడ నున్నదంటినా
వాడుమోము తెల్లఁ బారవద్దంటినా
యీడులేక శ్రీవేంకటేశ కూడితివి నన్ను
వేడుకతో నున్నదాన వేయేల దూరుదు ‖ నీమ ‖ 206 ‖

---

[1] 'చలము, చలపాది, చలపాదితనము,' సహజములే. 'చలపాదము' అపురూపమే, అట్లైనగాని 'చలపాదాలు' రూపము ఏర్పడదు.

దేసాళం

పూజ లందరుఁ జేసేదే పుష్పయాగము
అజి నర్జునుఁడు చేసినది పుష్పయాగము పల్లవి ।

మొదల శ్రీసతిచేతి మోహనకమలమే
పొదల నీకెపుడును పుష్పయాగము
గుదిగొన మిమ్మిద్దరిఁ గూడించే మరువిరులు
పొదిగి పూజించిన పుష్పయాగము । పూజ ॥

మాలాకారుఁ డిచ్చిన[1] మధురలో పూదండ
పోలింప నీకు నదె పుష్పయాగము
కేలితో నారదుఁ డొసగిన పుష్పయాగము
భూలోకమున నీకుఁ బుష్పయాగము । పూజ

తొరలి అలమేల్మంగతురుమువిరులే నీకు
పొరసి నీవురముపై పుష్పయాగము
సిరులతో మునులెల్ల శ్రీవేంకటాద్రీశ నీకు
పొరిఁ బొరిఁ జేసేరు పుష్పయాగము పూజ । 207 ॥

రామక్రియ

ఎంత ఆట్టునేసుకొనే విందుకుఁ గాను
వింతలుగా నన్ను నెట్టు వేఁడుకొనేవు పల్లవి ॥

అట్టె యాడనుండితేనే అలిగిన జాడలా
బెట్టిమాఁట లాడితేనే పెనుఁగోపమా

---

[1] 'ఇచ్చిన' అను ధాతుజ విశేషణము 'పూదండ'తో సమసించి 'ఇచ్చిన పూదండ' గావలసియుండెను. సమాసమధ్యములో 'మధురవో' అనువ్యస్తపదము చొరబడినది. ఇట్టి అసహజ సమాసములు ఈ వాఙ్మయములో కొల్లలు.

పొట్టఁ బొరుగున నుంటే పొంచులు వినుటలా
యిట్టె నట్టె వట్టి దూరు లేల దూరేవు ఎంత

తప్పక చూచితేనే తగఁ దొప్ప వెదకుటా
నెప్పన నెందుంటివంటే నేరమెంచుటా
యిప్పుడు లోన నుండితే యెలయించిన చందమా
వుప్పతించి మమ్ము నేల వోవలు సేసేవు ఎంత ।

సెలవుల నవ్వితేను చేరి యెగసక్కెమా
కలువల వేసితేను కాఁతాళమా
అలమేలుమంగ నేను అట్టె శ్రీవేంకటేశ
యెలమి నన్నుఁ గూడితి వేల సాదించేవు ।ఎంత॥208

నాదరామక్రియ

తప్పితారినపనికి తగ నేమిసేయవచ్చు
చిప్పిల నేఁ గంటినంటా సిగ్గువడనేఁటికి ॥ పల్లవి ।

చెక్కుపై చెమట చెలి చేతఁ దీసివేసితేను
మిక్కుటమై నంగడి నీమేన నిండెను
అక్కజపు గందవొడి యందుపైఁజల్లుకోవయ్య
చొక్కపు సతులు నీపై చొప్పలెత్తకుండాను ॥ తప్పి ।

కొప్పు వేఁకము గాఁగాను కొమ్మ విదలించితేను
వుప్పతిల్లి విరులు నీవొళ్లిపై రాలె
దుప్పటి మఱఁగుగాను తోడనే కప్పుకోవయ్య
ముప్పిరిఁ గాంతలు నిన్నుఁ దప్పలెంచకుండాను ॥ తప్పి ॥

నిన్ను నలమేలుమంగ నెమ్మదిఁ గాఁగిలించితే
చన్నుల మీఁది కుంకుమ చాలా నంటెను
యిన్నిటా శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
పన్నీరు చల్లుకోవయ్యా కన్నె లాడకుండాను తప్పి 209|

రేకు 1636 శ్రీరాగం

ఉమ్మడినే వుండినట్టే వుండనియ్యరా
కమ్మి యేమైనఁ బైఁడికత వో నా పొందులు పల్లవి |

మట్టులేక నీవు నన్ను మాటలాడించకురా
గట్టి వజ్రపుదంతాలగని మానోరు
చెట్టముట్టి నీవు నన్నుఁ జెమరింపించకురా
వెట్టయయిన వలపులవెల్లి వో నామేను ఉమ్మ |

మాటలాడి నీవు నన్ను మరిగింపించకురా
కాటుక కన్నుల గీము గందు నామోము
ఆఁటదానఁ బెనఁగి నన్నలయింపించకురా
గాఁటపుటెత్తిని గోళ్లగాతలు నాచేతులు | ఉమ్మ |

బచ్చెనరతుల నన్ను భ్రమయింపించకురా
మచ్చుల పాయములోని మంపు నామతి
ఇచ్చట శ్రీవేంకటేశ యిటు నన్నుఁ గూడితివి
నిచ్చ కల్యాణమునకు నెలవు నా పంతము ఉమ్మ |210|

పాడి

ఇంక నేలే కొసరు ఇదె అసురుసురు
సంకెదేరె. తనకిన్నీ సరివచ్చె ననవే | పలవి ||

పనిలేనిపిలుపు బయలీఁతవలపు
వొనర నెంతసేసినా వొల్లనొల్లనే
మనసుముట్టనిమాఁట మాయామృగము వేఁట
తనకె ఇన్నియుఁ జెల్లు తతి వచ్చె ననవే ॥ ఇంక ॥

వచ్చి వెచ్చి నవ్వులు పసలేని రవ్వలు
తచ్చి వేసీ నా మీఁదఁ దనిసితినే ।
నిచ్చ నిచ్చ ఆసలు నెరులపై సేసలు
అచ్చుపడెఁ దన కిన్నీ నడ్డము ళేదనవే ॥ ఇంక ॥

చెల్లుబడియానలు చెమటలసోనలు
కల్లగాదు యిందుకు నేఁ గరఁగితినే
యిల్లిదె శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁగూడె
మొల్లమాయ రతులివి మొక్కితి నే ననవే ॥ఇంక॥211॥

గౌళ

అందువల్లఁ గానవచ్చీ నన్నివేడుకలు నీకు
నందునుడిమోహమెల్లా చవిగొనరాదా ॥ పల్లవి ॥

సవతుల నిద్దరిని సరిఁ బెనఁగు మనేవు
యివల నీ కందువంక నేమివచ్చెను
జవళి నొకరొకరినత్వ చూడవలసితే
తివిరి నీ కాఁగిట సోదించి చూడరాదా ॥ అందు ॥

పొలఁతుల మిద్దరిని పూఁచి పందేలాడించేవు
యెలమి నీ కందువంక నేమి వచ్చెను
నెలకొని వారివారి నేర్పు(ర్పు?) చూడవలసితే
కలదెల్లా యేకతానఁ గనుఁగొనరాదా ॥ అందు ॥

ఇంతుల నిద్దరి నొరయించేవు శ్రీవేంకటేశ
ఇంతసేయఁగా నీకు నేమి వచ్చెను
పంతాన నన్నేలితివి బత్తి వారిపయిఁ గలితే
అంతలోనే నీవు పెండ్లాడి చూడరాదా || అందు || 212 ||

సామంతం

ఏమీ ననఁ బనలేదు యియ్యకొనుటే మేలు
కామించినవాఁడవు కలయఁగ నేరవా || పల్లవి ||

గట్టిగా నీవు సేసిన కల్లలైనా నిజముగా
నెట్టన నిలువఁబెట్టనేరవా నీవు
దిట్టపై వాడలోసతిఁ దెచ్చుకొన్నవాఁడవు
చుట్టరికాలు కలయఁ జూపి చెప్పనేరవా || ఏమీ ||

వచ్చి వచ్చి యాపె నెరవాదిఁ జేసినవాఁడవు
నిచ్చలునుఁ గొనియాడ నేరవా నీవు
కచ్చు పెట్టి వల పొడిఁగట్టు కొన్నవాఁడవు
దిచ్చరిపై మమ్ము నమ(మ్మ?) తించఁజేయనేరవా || ఏమీ ||

పుక్కట నన్నిటా నీవు భోగించినవాఁడవు
నెక్కొని ప్రియము చెప్పనేరవా నీవు
యిక్కువ శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
గక్కన నామోము చూచి కదు నవ్వనేరవా ||ఏమీ||213||

హిందోళం

తానేల దూరీని దంటదాన నంటాను
మోనాన నుండితేను మమ్మాటికి మొక్కనా || పల్లవి ||

చలములు సారె సారె సాదించ వద్దు గాక
తలఁపుకొలఁది నుంటే తగదనేనా
బలిమిఁబెనఁగితేను పంతమాడుకొందుఁ గాక
పిలిచి లాచించితేను ప్రియములు చెప్పనా | తానే |

ఆయములు ముట్టి ముట్టి అలఇంచవద్దు గాక
చాయసేసుక వుంటేను సమ్మతించనా
రాయడిఁ జన్ను లంటితే రవ్వగా జంకింతుఁగాక
నాయములు నడపితే నమవుతో నవ్వనా | తానే ||

బానతెల్లాఁ జేసి చేసి భ్రమయించవద్దు గాక
ఆసయిచ్చి కూడితేను అట్టె మెచ్చనా
సేసవెట్టి కూడినాఁడు శ్రీవేంకటేశ్వరుఁడు
వేసరక వుండితేను వేడుక చెల్లించనా | తానే 214 ||

ఆహిరి

ఏరాలిఁ బొగడఁగా యేమీ ననము గాక
మీ రింతేసిబాణలు మీకే తెలుసునే || పల్లవి ||

జక్కవలు చన్నులట చందురుఁడు మోమట
పక్కణించి సింగారము వర్ణించేదేమే
ముక్కు సంపంగిపువ్వట మొగిఁ గొప్ప తేఁటులట
మిక్కిలితగవరులు మీకే తెలుసులే || ఏరా ||

కరికుంభజగనట ఘన సింహమధ్యయట
ఇరవుగా నెరి గిది యెట్టు వోల్చేరే
సరిగురు లురులట చకోరాలు కన్నులట
మెరమెచ్చుమాటలు మీకే తెలుసులే || ఏరా ||

చేతులు తామరలట చెమట లేమంచట
యేతులకు బురుణించ నింత యేఁటికే
యీతల శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్ను నేలె
మీతరుణి బాగులెల్లా మీకే తెలుసుతే | ఏరా | 215 |

రేకు 1637 శంకరాభరణం

ఎంతనేర్చెనే యీ కలికి
ఇంతులకేఁటికే ఇంతేసి పగటు || పల్లవి ||

చలములు నెరపుచు సవతుల దూరుచు
సరిగెలఁ బొరలీ జవరాలు
చెలువుని సొలయుచు చేతులు చాఁపుచు
కెలవుల నగవులఁ గెరలీని || ఎంత ||

సొటికిఁ బెనఁగుచు సణఁగులు రాల్చుచు
నీటున మురిసీ నెరజాణ
మాటల గునియుచు మదమున మొరయుచు
జూటుఁదనంబునఁజూచీని | ఎంత ||

మంతనమాడుచు మలయుచు నవ్వుచు
పంతములాడీ పసలాఁడి
యింతలో శ్రీవేంకటేశుఁడు నన్నేలె
పొంతనుండి ననుఁ బొగడీని || ఎంత || 216 ||

నాదరామక్రియ

చిత్తగించవయ్య నీకు సిగ్గులు వడఁగనేల
కొత్తగాను తనలోనికోరి కెంతగలదో || పల్లవి ||

వాలుకచూపులు నీపై వంచి మాటలాడీఁ జెలి
తాలిమిలేని మనసుతమి యెట్టిదో
వేళగాచి విన్నవించీ వేసర దెంతైనాను
వాలాయించి నీయెడకు వల పెటువంటిదో చిత్త

చన్నులొరయఁగను నీ సంగడిఁ గూచుండీఁ దాను
సన్నల నీతోడిరతిచవి యెట్టిదో
తన్నుఁదానె నవ్వునవ్వీ తనియఁదెంతైనాను
యిన్నిటా నీమీఁదటియేఁకట యేలాగుదో | చిత్త |

గక్కనఁ బాదాలొత్తుతా కాఁగిలించీ నీ దేవుఁడు
వెక్కసమైన తన వేడు కెట్టిదో
యిక్కువ శ్రీవేంకటేశ యీకెను మన్నించితివి
మొక్కుతానే నెంచి మెచ్చీ ముదము బొందినదో |చిత్త 217|

వరాళి

అమరఁ జెప్పే వప్పటి అందరితోడా నీవు
తిమురుచు నీ సుద్దులు తేట పడకున్నవా | పల్లవి |

అందెలరవళితోడ ఆపె వెంటరాఁగాను
విందువలె నా చప్పుడు వినకున్నారా
కందువ సొమ్ముల మాణికములు వెలుఁగఁగాను
అందులో చీఁకటితప్ప అణఁచఁగ వచ్చునా || అమ ||

కోవిలఁకూతలతోడ కోరి యీపె మాటాడఁగా
ఆవల పొరుగువారు ఆలకించరా
వావిరి పుష్పకోమలి వాసనలు నిండుకోఁగా
మూవంకల నీచేఁతలు మూసి దాఁచవశమా || అమ ||

గుట్టున నీవద్దనె కొలువై ఆపె వుండఁగా
చుట్టరిక మందరును చూడకున్నారా
ఇట్టె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
అట్టు తొల్లిటాపె పొందాలడి కెక్కఁ దగదా |అమ |218

సాళంగనాట

ఎవ్వరికిఁ జెప్పేవే యీ సుద్దులు
నవ్వు వచ్చీ నిన్నుఁ జూచి నాకు నాకే యిపుడు || పల్లవి ||

చనవరిదానవు సముకానఁ బతికి నీ-
మనవులు చెప్పేవు మాటిమాటికి
వనిగల దానవు పాదాలు పట్టుకొని
పెనఁగే వాతనితోను పెద్దరికమునను | ఎవ్వ |

నందునుడిదా. ప్పు చప్పన వుప్పన చేసి
విందులు చెప్పవచ్చేవు విభునికిని
పొందుగలదానవు వూసుకవాసుకవచ్చి[1]
గందము వూసేవు మేన కడు బత్తితోను | ఎవ్వ |

చుట్టరికపు దానవు సొలసి కాఁగిలించేవు
యిట్టె నీవు శ్రీవేంకటేశ్వరుని
పట్టూడిగపుదానవు[2] వడి నన్ను నీతఁడేలె
మట్టుమీరి మెచ్చేవు మాకు నితవరివి || ఎవ్వ || 219 ||

---

[1] వూసుక + వాసుక.
[2] పట్టే + ఊడిగపుదానవు

హిందోళవసంతం

జఱయుచు మీ వలపు సరిబేసులాయ నేఁడు
  గుఱిగాఁ బెఁ (బెం?) జెమటలు గురిసీ మేనులను |పల్లవి|

కొంకక నీ వ్రూఁదినట్టి కొనగోరుతాఁకులకు
  జంకెన చూపులు నీపైఁ జల్లీఁ జెలి
  కొంకపు పయ్యదకొంగు పొరలఁదీసినందుకు
  మంకుల వొట్టువెట్టి మారుకొనీని || జఱ ||

నంగడిఁ జన్నులమీఁద చాఁచిన నీపాదాలకు
  ముంగిటి సిగ్గులు పై పై ముంచీఁ జెలి
  ముంగురులు వట్టి తీసి మోవి చవిగొన్నందుకు
  కెంగేలు గీలించి గిలిగించిని | జఱ |

శ్రీ వేంకటేశ కాఁగిట చిమ్మి రేఁగిన యందుకు
  నీ వదనాన బాగాలు నించీఁ జెలి
  చేవమీర నింతలోనె చేరినన్ను నేలితివి
  భావించి మెచ్చి మెచ్చి పంతమాడీని || జఱ | 220 ||

మేఁచబౌళి

వట్టి విచారములేల వాడలు దిరుగనేల
  చుట్టమవయ్యేవుండి సూదువట్టరాదా || పల్లవి |

యింతితోడ నవ్వినవాఁడ వింటికి రారాదా
  చెంతలనే యాడ రచ్చ సేయఁగ నేల
  పంతగాఁడ పైతేఁగన పడఁతులనెల్లాఁ గూర్చి
  చింతదీర తగవులు చెప్పించుకోరాదా || వట్టి ||

మోము చూచినవాఁడవు మొగిఁ గూచుండఁగరాదా
సాము లేమిసేసేవు సటలకును
నేమముగలితేఁగన నెలఁతలఁ గూడపెట్టి
కామ శాస్త్రములు చూచి గతి గనరాదా | వట్టి |

మోవి యిచ్చినవాఁడవు ముచ్చటాడరాదా
శ్రీవేంకటేశ యేల సిగ్గు వడేవు
కావరమెక్కితేఁగన కాంతలను మందడిగి
భావములో కసటెల్లా బాపుకొనరాదా | వట్టి | 221 |

రేకు 1638 బౌళి

చెప్పకుండితేఁ బోదిఁక చెలికత్తెలము నేము
కప్పి అన్నిటి కాపెనే కాఁగిలించరాదా పల్లవి

తవిలి ఇంతులతోడ తారుకాణకు వచ్చేవు
వువిద నీ ఇంటిలోన నున్నది లేదా
వివరించి నిజములే వేమారు నెరపేవు
అవల నీ మేన నున్న దాపె సొమ్ముగాదా | చెప్ప |

వోపుదునంటా నీవు వొట్లు వెట్టుకొనేవు
మాపుదాఁకా నాపెతోడ మాటలాడవా
పైపై నిట్టె మాతో బాసలు సేసేవు గాక
యేపొద్దు నాపె చింత నీయెదలోనఁగాదా | చెప్ప ||

పలుమారు యీ నేమమే పచారించవచ్చేవు
యెలమి యీమోవి ఆపె యెంగిలి గాదా
నెలపై శ్రీవేంకటేశ నేఁ డీకెఁగూడితి
అలరి యీపొందు లాపె అనుమతే కాఁ 222 |

లలిత

మేలయ్యా నీభాగ్యము మెచ్చితి నేను
పోలించి మిమ్ముఁ జూచి పొగడేరు సతులు || పల్లవి ||

కొండలు(ల?) వంటి చన్నులు కొమ్మకుఁ గలిగితేను
నిండుఁ గళలు దేరీ నీ నెమ్మోమునను
దండి వేఁక మాపెకును తగు సంతోసము నీకు
వొండొరుల కెటువలె నొనగూర్చె దైవము || మేల |

తీపులతో నాకె మోవి తేనేలు గారఁగాను
వోపికెతో మిక్కిలి నోరూరీ నూకు
రూపమెల్లా నాపెకు రుచులెల్లా నీకును
యేపున నిద్దరికిని యెట్టు గూర్చె దైవము || మేల |

పెంపుడరఁటులవంటి పెందొడ లాపెకుఁగల్తే
ముంపునఁ బులక లెట్టు మొలచె నీమై
సంపద లాపెకు నాకు సమరతి నీకును
ఇంపుతో శ్రీవేంకటేశ యెట్టు గూర్చె దైవము |మేల||223|

పాడి

నాకేల వెరచేవు నడుమ నీవు
నీ కిచ్చకురాల నింతే నిన్ను మీరేనా || పల్లవి |

సారె జారేపచ్చడము చక్కఁగప్పవచ్చితిఁగా-
కీరితి నీమేనఁ జొప్పలెత్తఁగవచ్చితినా
గోర దిద్దఁగ నామము కూరిమిఁ జూచితిఁ గాక
పోరి నొసలి లత్తుకబొట్లు చూచితినా | నాకే ||

ఆకుమడిచి నీమోవి కంది నే నిచ్చితిఁగాక
రేకగా మోవికెంపులు రేఁగఁగ నిచ్చితినా
పైకొని నీ చెమటలు పయ్యెద నొత్తితిఁగాక
కాకుసేసి నిన్ను చన్నుఁ గవల నొత్తితినా నాకే

కందువ నీచెవిలో నేకతము లాడితిఁగాక
నిందలు గడించి నేఁడు నీతో నాడితినా
యిందునె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
అందాలు సేసితిఁగాక యాఱడి సేసితినా నాకే 224 ।

రామక్రియ

తొల్లిటి నాకంటెను దొడ్డదా తాను
పల్లదాలు నేర్చితేనే బలిమి గలిగీనా పల్లవి ।

రమణునియెదుటనే రాజసముచూపీని
తిమురుచు నిందుఁగాని తేటపడదా
తమకించి మురిసీని తా నిన్నాళ్లదేకాదా
కొమరె వయసైతే నెక్కుడుగర్వ మెక్కెనా । తొల్లి ॥

మగఁడు లినఁగానే మాట లెన్ని యాడీనే
పగ టిందుఁగాని యేరుపడదాయనా
నగీ నూరకయైనా నాతులలోనెల్లాను
మిగులా వలచితేనే మేర మీరవలెనా । తొల్లి ।

శ్రీవేంకటేశువద్దనే చేఁత లెన్ని సేసీనే
కావర మిందునఁగాని కానిపించదా
యీవేళఁ దన్నుఁగూడి, యీతఁడే నన్ను నేలె
వావి చెప్పి దీనివల్ల వన్నెఁ వచ్చెనా తొల్లి । 225 ।

శంకరాభరణం

నే మేమనేము నిన్ను నీకేల సిగ్గువడ
దీమసాన మీరిద్దరుఁ దెలుపుకోరే పల్లవి ||

చెలపల చెమటలు చెక్కుల పులకలు
వలపుకొలఁదిఁగాక వచ్చీనటే
మలకలమాట లాడి మాతోనేల మొరఁగేవు
అలవాఁడే నీ విభుఁడు ఆడుకోఁగదే || నేమే ||

కనుఁగొన చూపులును కడలేనియాసలును
ననుపు కొలఁదిఁగాక నాటేనటే
మనసుమర్మాలు చెప్పి మమ్మేల నమ్మించేవు
పనివడి మగనికే బాస తీయఁగదవే || నేమే ||

నయగారి నేఁతలును నవ్వుల సొలపులును
ప్రియము కొలఁదిఁగాక పెరిగీనటే
నియతాన నీవు గూడి నేఁడు నన్నేలించితివి
క్రియ శ్రీవేంకటేశుకే కెరలించవే || నేమే || 226 ||

నాదరామక్రియ

తనుఁ దడవితేనే తడవఁగ వలెఁ గాక
చనవిచ్చి మిగులాను సాదించీ తాను || పల్లవి ||

అందరు సతులు మాటలాడుకోఁగా నీతఁడు
మందలించి నందునుండిమా టాడీఁదాను
పొందుగాఁ గొమ్మలు వంచి పువ్వులు గోయఁగాను
మందెమేళమునను వేమరు నవ్వీఁదాను || తనుఁ ||

చెలు లొక్కరొకరే సింగారించు కొనఁగాను
అలరుచువచ్చి చీర లందిచ్చేఁదాను
పొలయుచు నేఁడు వనభోజనాలు సేయఁగాను
అలమి పొత్తుల నుండి ఆరగించేఁదాను తను ॥
మేరమీరి చెలులెల్లా మేడమీఁద నుండఁగాను
కోరి వరుసవెట్టుక కూడేఁదాను
యీరీతి శ్రీవేంకటేశుఁ డీమెయింటికి రాఁగా
పేరుకొని సేసలెల్లాఁ బెట్టేఁదాను ॥ తను ॥ 227 ॥

రేకు 1629 లలిత

నే మంత నేరుతుమా వేరుపులు తనతోను
గామిడి సతులయందే కనుఁగొను మనవే పల్లవి
బలిమిఁ జేసేపనులు పంతగత్తెలకుఁగాక
కలుపుకోలు గలుగుకాంతలకేలే
చలము సాదించేది మచ్చరపు వారికిఁగాక
సులభులై యుండిన చుట్టాలకేలే నేమం ॥
రా రాఁపుఁదనములు రవ్వలవారికిఁగాక
సారె నోజగలిగిన సతులకేలే
బీరములు నెరపేది బేసబెల్లులకుఁగాక
మేరతోఁ బెండ్లాడినమేనవారికేలే ॥ నేమం ॥
అలయించి కూడేది గయ్యాళిమేంట్లకుఁగాక
వలచిన గుట్టుతోడి వనితకేలే
యెలమి శ్రీవేంకటేశుఁ డీతఁడిట్టె నన్ను నేలె
సొలపులు మావంటి సుదతులకేలే ॥ నేమం ॥ 228 ॥

మంగళకౌసిక

ఏమయ్య చూచినవారు ఇందరును నగరా
  నీ మనసు గరఁగితే నిండుకుండ రాదా ‖ పల్లవి ‖

చెప్పరాని విన్నపాలు సేసుకొంటి నల్లనాఁడె
  అప్పటి నేమిటికాడే వా మాటలు
  చిప్పిలుఁజెమటలతో చేతులెత్తి మొక్కితిని
  ఇప్పుడేల చేయిచాఁచే వింకా నీవు ‖ ఏమ ‖

ఇవల నీసేవసేసి ఇన్నిటా మండాడుకొంటి
  అవియేల తలఁచేవు ఆసుద్దులు
  చివురుఁ జేతులను నీ చెక్కు నొక్కి వేడుకొంటి
  జవళి నేమిటికి సానలఁబెట్టే విప్పుడు | ఏమ |

ముట్టకుమనుచు నీతమ్ములము నేఁ జవిగొంటి
  అట్టె విడువరాదా ఆకతలు
  నెట్టన శ్రీవేంకటేశ నేఁడు నన్నుఁ గూడితివి
  చుట్టమ నయితి నెంత చొక్కులఁ బెట్టేవు ‖ఏమ‖229‖

దేసాళ

నీవెంతసేసినా నీకె నిన్ను మీరీనా
  కావరించేవు మచ్చము గనేనంటా నీకెను ‖ పల్లవి ‖

చలపట్టి నీవేల సాదించవచ్చేవు
  నలినాక్షి గోర నూఁదె నవ్వుతా నిన్ను
  మలసి యంతేసి దిమ్మరితిట్లు దిట్టేవు
  చలిగొనఁ బన్నీరు చల్లెనంటా నీపెను ‖ నీవెం ‖

చెలు లొక్కరొకరే సింగారించు కొనఁగాను
అలరుచువచ్చి చీర లందిచ్చీఁదాను
పొలయుచు నేఁడు వనభోజనాలు సేయఁగాను
అలమి పొత్తుల నుండి ఆరగించీఁదాను తనుఁ ||

మేరమీరి చెలులెల్లా మేడమీఁద నుండఁగాను
కోరి వరుసపెట్టుక కూడీఁదాను
యీరీతి శ్రీవేంకటేశుఁ డీమెయింటికి రాఁగా
పేరుకొని సేసలెల్లాఁ బెట్టీఁదాను | తనుఁ 227

రేకు 1629 లలిత

నే మంత నేరుతుమా నేరుపులు తనతోను
గామిడి సతులయందే కనుఁగొను మనవే పల్లవి

బలిమిఁ జేసేపనులు పంతగత్తెలకుఁగాక
కలుపుకోలు గలుగుకాంతలకేలే
చలము సాదించేది మచ్చరపు వారికిఁగాక
సులభులై యుండిన చుట్టాలకేలే | నేమం

దా రాఁపుఁదనములు రవ్వలవారికిఁగాక
సారె నోజగలిగిన సతులకేలే
బీరములు నెరపేది బేసబెల్లులకుఁగాక
మేరతోఁ బెండ్లాడినమేనవారికేలే | నేమం |

అలయించి కూడేది గయ్యాళిమేంట్లకుఁగాక
వలచిన గుట్టుతోడి వనితకేలే
యెలమి శ్రీవేంకటేశుఁ డీతఁడిట్టె నన్ను నేలె
సొలపులు మావంటి సుదతులకేలే | నేమం | 228 |

మంగళకౌశిక

ఏమయ్య చూచినవారు ఇందరును నగరా
నీ మనసు గరఁగితే నిండుకుండ రాదా || పల్లవి ||

చెప్పరాని విన్నపాలు సేసుకొంటి నల్లనాఁడె
అప్పటి నేమిటికాడే వా మాటలు
చిప్పిలుఁజెమటలతో చేతులెత్తి మొక్కితిని
ఇప్పుడేల చేయిచాఁచే వింకా నీవు | ఏమ ||

ఇవల నీసేవసేసి ఇన్నిటా మండాడుకొంటి
అవియేల తలఁచేవు ఆసుద్దులు
చివురుఁ జేతులను నీ చెక్కు నొక్కి వేడుకొంటి
జవళి నేమిటికి సాసలఁబెట్టె విప్పుడు | ఏమ |

ముట్టకుమనుచు నీతమ్ములము నేఁ జవిగొంటి
అట్టె విడువరాదా ఆకతలు
నెట్టన శ్రీవేంకటేశ నేఁడు నన్నుఁ గూడితివి
చుట్టమ నయితి నెంత చొక్కులఁ బెట్టేవు ||ఏమ||229||

దేసాళ

నీవెంతసేసినా నీకె నిన్ను మీరీనా
కావరించేవు మచ్చము గనేనంటా నీకెను || పల్లవి ||

చలపట్టి నీవేల సాదించవచ్చేవు
నలినాక్షి గోర నూఁదె నవ్వుతా నిన్ను
మలసి యంతేసి దిమ్మరితిట్లు దిట్టేవు
చలిగొవఁ బన్నీరు చల్లెనంటా నీపెను || నీవెం ||

పంతములాడఁగ నేల పలుమారు నాకెతోను
వింతవింతమాటలాడే వేడుకకును
పొంతనుండి పూరకైనా బొమ్మల జంకించేవు
దొంతిఁబెట్టి పాదములఁ దొక్కెనంటా నీపెను | నీవెం ||

వానులేల నెరపేవు వడి నలమేల్మంగతో
రేసువోఁ బొట్టరికమే పూసె నీకును
అసవెట్టి శ్రీవేంకటాధిప కూడితి విట్టె
నేసకొప్పు వంచి బత్తిసేసెనంటా నీపెను|| నీవెం | 230 ||

పాడి

పలుమారు మాకె(కు?) మాకె బాఁతిపడే మింతేకాక
తలఁకేవే కోరికలు దక్కివున్న విపుడు | పల్లవి |

శిరసుపై నేసెవెట్టి చేత విడెమిచ్చి చెలిఁ
దెరవేసి రతికిని దిద్దుకొంటివి
తొరలించి యెవ్వరు పొందులు నీతో జేయకున్నా
సిరులతో వెలిచేవా చేతఁజిక్కె వేడక | పలు |

పక్కఁబెట్టు కాపెతోడ పచ్చిమాటలెల్లా నాడి
చెక్కునొక్కి కైవశము నేసుకొంటివి
తక్కించి యెవ్వతె నీకుఁ దరితీపు సేసినాను
కక్కదలేవా నీకు కదుఁ దనివొందెను || పలు ||

మంచముపై నిడుకొని మనసు రంజిల్లఁ జేసి
పెంచి యలమేలుమంగఁ బెండ్లాడితివి
యెంచి నన్నుఁ గూడితివి యిప్పుడే శ్రీవేంకటేశ
పొంచేవా నీవలపులు కొల్లలాయ నెదుట || పలు || 231 |

నాగవరాళి

ఊరకుండితేఁ గనక వుడివోవు పాయము
దూరి బుద్ది చెప్పి పతిఁ దోడితేఁగదరే || పల్లవి ||

బడి వాయకుండితేనే భావములు గరఁగును
వొడలు సోఁకితేఁ దమి వుట్టిపడును
విడువక చూచితేనే వేడుకలు పెచ్చురేఁగు
చిడుముడి మాఁటాడితే సిగ్గు గొంత దేరును || ఊర ||

నెలవుల నవ్వితేనే చేఁ(చెం?)గరించు మోహము
పిలిచి పేరుకొంటేనే ప్రియము వుట్టు
వలపులు చల్లితేనే వాడికలు దైవారు
చెలిమి సారెఁజేసితే చేతికి లోనౌను || ఊర ||

సరసము లాడఁగానే చవులు వెగ్గళమవును
గరిమలఁ బెనఁగితే కళలు నిండు
యిరవై శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁ గూడె
తిరమై వుండితే మోమితేనెకు[1]నోరూరును ||ఊర||232||

రామక్రియ

ఇటమీఁద నీవు మరి యేమిసేసేవు
చిటుకన నేమే అక్కచెల్లెండ్ల మైతిమి || పల్లవి ||

తతిగాని చెప్పేవు తగవులు నీకు నీవే
యితవరివలెనే యీకెకు నాకు
మతకారివాఁడవు నీ మర్మము నేనెఱుఁగుదు
సతుల మిద్దరమును సంతమైతి మిపుడు || ఇట ||

---

[1] 'మోవి తేనెకు' వ్రాయువాని తప్పు.

పంతములాడఁగ నేల పలుమారు నాకెతోను
 వింతవింతమాటలాడే వేడుకకును
పొంతనుండి పూరకైనా బొమ్మల జంకించేవు
 దొంతిఁబెట్టి పాదములఁ దొక్కెనంటా నీపెను || నీవెం ||

వానులేల నెరపేవు వడి నలమేల్మంగతో
 రేసువోఁ జుట్టరికమే పూసె నీకును
ఆసపెట్టి శ్రీవేంకటాధిప కూడితి విట్టె
 సేనకొప్ప వంచి బత్తిసేసెనంటా నీపెను|| నీవెం | 230 |

పాడి

పలుమారు మాకె(కు?) మాకె బాఁతిపడే మింతేకాక
 తలఁకేవే కోరికలు దక్కెవున్న విపుడు || పల్లవి |

శిరసుపై సేసెపెట్టి చేత విడెమిచ్చి చెలిఁ
 దెరవేసి రతికిని దిద్దుకొంటివి
తొరలించి యెవ్వరు పొందులు నీతో జేయకున్నా
 సిరులతో వెలిచేవా చేతఁజిక్కె వేడక || పలు |

పక్కఁబెట్టు కాపెతోడ వచ్చిమాటలెల్లా నాడి
 చెక్కునొక్కి కైవశము సేసుకొంటివి
తక్కించి యెవ్వతె నీకుఁ దరితీపు సేసినాను
 కక్కదలేవా నీకు కడుఁ దనివొందెను || పలు ||

మంచముపై నిదుకొని మనసు రంజిల్లఁ జేసి
 పెంచి యలమేలుమంగఁ బెండ్లాడితివి
యెంచి నన్నుఁ గూడితివి యిప్పుడే శ్రీవేంకటేశ
 పొంచేవా నీవలపులు కొల్లలాయ నెదుట || పలు || 231 ||

నాగవరాళి

ఊరకుండితేఁ గనక వుడివోవు పాయము
దూరి బుద్ధి చెప్పి పతిఁ దోడితేఁగదరే || పల్లవి ||

బడి వాయకుండితేనే భావములు గరఁగును
వొడలు సోఁకితేఁ దమి వుట్టిపడును
విడువక చూచితేనే వేడుకలు పెచ్చురేఁగు
చిదుముడి మాఁటాడితే సిగ్గు గొంత దేరును || ఊర ||

సెలవుల నవ్వితేనే చేఁ(చెం?)గలించు మోహము
పిలిచి పేరుకొంటేనే ప్రియము వుట్టు
వలపులు చల్లితేనే వాడికలు దైవారు
చెలిమి సారెఁజేసితే చేతికి లోనౌను || ఊర ||

సరసము లాడఁగానే చవులు వెగ్గళమవును
గరిమలఁ బెనఁగితే కళలు నిండు
యిరవై శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁ గూడె
తిరమై వుండితే మోమితేనెకు[1]నోరూరును ||ఊర||232||

రామక్రియ

ఇటుమీఁద నీవు మరి యేమిసేసేవు
చిటుకన నేమే అక్కచెల్లెండ్ల మైతిమి || పల్లవి ||

తలిగొని చెప్పేవు తగవులు నీకు నీవే
యితవరివలెనే యీకెకు నాకు
మతకారివాఁడవు నీ మర్మము నేనెఱుఁగుదు
సతుల మిద్దరమును సంతమైతి మిపుడు || ఇట ||

---

[1] 'మోవి తేనెకు' వ్రాయసగాడి తప్పు.

నెట్టుకొని సాకిరై నిలిచేవు నీవే వచ్చి
చుట్టము వలెనే వుండి సొరిది మాకు
గట్టువాయువాఁడవు నీ కతలు నే నెఱుఁగుదు
గుట్టున బాసలు సేసుకొంటిమి నే నిపుడు ॥ ఇట ॥

యీవేళ పొందులు విడె మిచ్చేవు చేత నీవే
భావ మరఁటి[1]వలెనే పైపై నీవు
శ్రీవేంకటేశ్వరుని చిత్తము నేనెఱుఁగుదును
యీవర నవతులమై యీడేరితిమిపుడు ॥ ఇట ॥ 233 ॥

రేకు 1640 సామంతం

ఎంత తమకపడేవు యింతలో నీవు
వింతగాఁ జెనకి తెరవేయఁగవలెనా ॥ పల్లవి ॥

బలిమేల సేసేవు పయ్యదేల ముట్టేవు
అలరి మాట గరితే నానతిరాదా
పిలువఁగా వస్తి నింతే పెనఁగినదానఁ గాను
కలయు లోనికిఁ దీసి గడెవెట్టవలెనా ॥ ఎంత ॥

సన్నలేల సేసేవు సారెనేల నమ్మించేవు
చెన్నుగా వలసినట్టు సేయఁగరాదా
మన్నించఁగా నవ్వే- నింతే మట్టుమీరేదానఁ గాను
మిన్నక నావొడి వట్టి మేడ యెక్కవలెనా ॥ ఎంత ॥

గోరనేల దూరేవు కొప్పేల దువ్వేవు
కూరిమిఁ బెండ్లాడితివి కూడఁగరాదా

[1] అరఁటివలె='పిల్లలు పెట్టినట్లు' అని యర్థము కాబోలు

యీరీతి శ్రీవేంకటేశ యెడసేటిదానఁ గాను
చేరి పచ్చడము గప్పి చెక్కు నొక్కవలెనా॥ ఎంత ॥ 234 ।

ఆహిరినాట

ఇందాఁకా నోరిచితి ఇంత చాలదా
కందువలెల్లాఁ దారుకాణించవలెనా ॥ పల్లవి ।

కక్కన మేమిటికే కదు నవ్వనోపనంటే
వొక్కరీతి చాయసేసు కుండఁగవద్దా
తక్కరీఁడు తనచేఁత తనమనసే యెరుఁగు
వెక్కనమై నేనే యింత విచ్చి చెప్పవలెనా । ఇందాఁ ।

వేగిర మేమిటికే వెనకఁ బలిచేనంటే
చేగదేరకుండా గుట్టుసేయఁగవద్దా
ఆగడీఁడు తనసుద్దులవి దలఁచుకొమ్మను
తీగెసాగ నందరిలో తెలుపఁగ వలెనా । ఇందాఁ ।

చలము లేమిటికే విచారించుకొనేనంటే
కొలఁదితో నందు కియ్యకొనవద్దా
అలరి శ్రీవేంకటేశుఁ డంతలోఁ దా నన్నుఁ గూడె
మెలఁగి యింతలోఁ దన్ను మెచ్చు మెచ్చవలెనా। ఇందాఁ 235

శ్రీరాగం

చెలులాల విభునికిఁ జెప్పరే బుద్ది
చలపట్టి తను నింత సాదించవచ్చునా । పల్లవి

మాటలు పొంకములాయ మనసు లొక్కటులాయ
గాఁటపునేర్పు తనవందే కానవచ్చెను

వోటలేక తనతో నే నూఁకొనేటిదాననా
యేఁటికిఁ జెప్పీ సుద్దు లెంతవడ్డైనాను | చెలు ||

నేసలు కొప్పున నిండె సెలవుల నవ్వు నిండె
ఆసలువెట్టఁగ తానే అన్నిటా జాణ
వేసరక చేఁతలు భావించి చూచేదాననా
వోసరించి నను నెంత వొరసీఁ దా నిపుడ | చెలు |

కోరికలు దైవారె కూటములఁ దెల్లవారె
సారెకు వలపు తానే చవిసేసెను
యీరీతి శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్ను నేలె
పేరడి నింకా నెంత పెనఁగీ రతులకు చెలు | 236 |

కురంజి

ఎట్టు మఱవఁగవచ్చు నిటువంటి నీసుద్దులు
చుట్టమవైతివిగా సులభాన నిపుడు || పల్లవి

నిగిడి నిన్ను జంకించి నే నాడినమాటలకు
నగితివిగా[1] నీవు నాతోను
జిగి నీబుజాలమీఁద చేతులు చాఁచినందుకు
మొగము చూచితిగా మోదముతో నేఁడు || ఎట్టు ||

ఇచ్చకముతో నీకుఁ జేమొత్తి మొక్కినయందుకు
మెచ్చితివిగా నీవు మీఁదమీఁద
పచ్చిగా పానుపుమీఁద పాదములొత్తినందుకు
కుచ్చితివిగా కాఁగిట గురుతుగా నన్నును | ఎట్టు |

---

[1] ఈ పాదము వ్రాఁత చిన్నగా లోపమున్నది

[1]వొక్కటై ఇందాఁకా కొలువులు సేసినయందుకు
తొక్కితివిగా పాదము దోమటిగాను
ఇక్కువ నన్నేలితివి ఇంతలో శ్రీవేంకటేశ
చిక్కితివిగా నాపాల చెల్లుబడి నివటా ॥ ఎట్టు ॥ 237 ॥

ముఖారి

బాపు బాపు మెచ్చితినే పడఁతి నిన్ను
రేపు మాపు నితనినే మరిగించుకొంటివి ॥ పల్లవి ॥

సేయరానివినయాలు సేసిసేసి రమణుని
చాయకుఁ దెచ్చుకొంటివి జాణవౌదువే
పాయకుండాఁ జెప్పరానిబాస సేఇంచుకొంటివి
నీయంతటి దెవ్వతె నెలఁతలలోనను ॥ బాపు ॥

కడలేనికతలును కారణాలుఁ జెప్పి పతి-
నొడఁబరు[2]కొంటివి వొద్దికాయనే
జడియక సేవసేసి చన విప్పించుకొంటివి
కడు నీగుణములు పొగడ నెట్టు వచ్చునే ॥ బాపు ॥

పలుమారు మోవితేనెపదనులు చూపి చూపి
వెలయఁ గూడితివి శ్రీవేంకటేశ్వరు
మెలమితో నన్ను నేలె యీతఁడే అప్పటి నేఁడు
బలిమి నీతో నెట్టు పచరించవచ్చునే ॥ బాపు ॥ 238 ॥

---

[1] 'ఒక్కటి'లో అచ్చుస్థానమైన 'వొ'కును, 'కొలువు' లో హల్లైన 'వు' కును యతి
[2] 'ఒడఁబరచుకొంటివి' వ్రాయువగాని తప్పు. (కా. శ్రీ.)

దేశాక్షి

కడవారు చెప్పితేను కడువెంగెమై వుండు
అడరి నీచేతులనే అంటి చూచుకోవయ్యా ॥ పల్లవి ॥

వనితచెవుల నున్న వజ్రాల కమ్మలవొత్తు-
లొనర నీచెక్కులపై నున్నవి నే డు
మునుకొన్నవలపుల ముద్రలవలె నున్నవి
తనర నీకు నివే(దే?) యద్దము చూచుకోవయ్యా । కడ ॥

కాంతనుదుట నున్నకస్తూరి వట్రువ బొట్టు
అంతలోనే నీనొసల నంటివున్నది
చెంత నీరతికి నీలచ్చైన[1] గురుతై వున్నది
వింతగా గోర గీరి నీవే చూచుకోవయ్యా ॥ కడ ।

కలికికన్నుల నున్నకాటుకరేకలు నీ-
పలచనికెమ్మోవి పొంగి వున్నవి
అలరి శ్రీవేంకటేశ ఆపె నన్నుఁ గూడితివి
చలివాయ నీపెదవి చాఁచి చూచుకోవయ్యా । కడ॥239।

రేకు 1641 వరాళి

నాతో నేమినవ్వేవు నడుమ నే వద్దనేనా
కాతరాన, నియ్యరాదా కప్పురబాగాలు ॥ పల్లవి ॥

వేడుకకు వెలలేదు వేసాలకు గురిలేదు
ఆడవయ్యా మాటలెల్లా ఆపెతోడను

1 క్రీగీతగల యక్షరములు బాగా చిలుమెక్కినవి.

వాడిక రట్టైఱఁగదు వలపు సిగ్గెఱఁగదు
చూడరాదా ఆపెమోము సూటిదప్పకుండాను | నాతో ||

పాయము తప్పించదు భావము కొంచమెంచదు
సేయవయ్యా ఆపెవద్ద సేఁతలెల్లాను
కాయము తనివందదు గర్వము భయమందదు
వేయరాదా పందె మాపె వేయుమన్నట్టెల్లాను | నాతో |

కోరిక చాయకు రాదు గుణము కొనితేరాదు
చేరవయ్యా రతి కాపె చిత్తము రాను
యీరీతి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
మేరమీరకుండరాదా మెచ్చినందాఁకాను || నాతో 240

గౌళ

ఇప్పటనుంటి మాటలేలరా వోరి
కొప్పువట్టి తీసినఁగా కోపము మానేది పల్లవి

చెక్కులపైఁ జేఁతలెల్లాఁ జేసినయప్పుడుగా
తక్కక నే నాడినపంతము వచ్చేది
పిక్కటిల్లు నీమోవి పిప్పి సేసినప్పుడుగా
చిక్కించి నామనసు నెంజెరివి దీరేది | ఇప్ప

సిగ్గు వాపి ప్రియములు చెప్పించుకొన్నప్పుడుగా
తగ్గ కిందరిలో నాఁటదాన నయ్యేది
వొగ్గి చెప్పరానిపని కొడిగట్టించితేఁగా
నిగ్గుల నా కోరికలు నెరవేరేది || ఇప్ప |

పాదాలపై యానకు లోఁబరచినప్పుడుగా
కాదనక నాచలము గానవచ్చేది
యీదెస శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిటు
మోదమున నేఁడుగదా మొక్కులు చెల్లేది ||ఇప్ప||241||

దేసాళం

కన్నులపండుగపై కానవచ్చె మీనుద్దులు
అన్నిటాఁ గడమ లేదు అనుమానాలేలా || పల్లవి ||

వెలఁది శిరసుమీఁదివిరులు నీపై రాలె
అలరి నీ చెమటలు ఆమెపైఁ జిందె
కలగంపలాయ మీ కందువైన వలపులు
యెలమి నప్పటి మాఁట లింకానేలా || కన్ను ||

ముదితకరకంకణ ముంజేతఁ దగిలె నీకు
అదె నీ కంటసరులు ఆపెపై నిండె
యెదురుబ్బి పెంచె ఇద్దరి మీసింగారాలు[1]
కొద దీరె మనసులఁ గొంచించనేలా || కన్ను ||

పువిదచన్నులు నీపురముపై వెలవెట్టె
కవనీకరము[2] లాకెకాఁగిట కెక్కె
యివల శ్రీవేంకటేశ యిప్పుడే నన్నేలితివి
చవులాయ మీరతులు చాటి చెప్పనేలా || కన్ను || 242 ||

---

[1] 'మీ యిద్దరి సింగారాలు' అనుట సహజము.
[2] 'నీకరముంటిని' అనుట సహజము.

శ్రీరాగం

చొక్కులఁబెట్టీ నేఁడు చూడవే తాను
పక్కన నిందరిలోన బయట వేతునా || పల్లవి ||

తను నేమో అంటినంటా తారుకాణించుమనీని
వెనకటినుద్ది వెల్లవిరిసేతునా
కొనచూపులఁజూచితే కొంగువట్టి పెనఁగీని
పనువడ్డతనచేఁత వచ్చి సేతునా || చొక్కు ||

వొడి వట్టితినంటాను వూరకే సోదనిచ్చీని
కడలేనిదొర తన్ను కాకుసేతునా
తడవి నవ్వితినంటా తగిలి యానవెట్టీని
అడఁకువ తనగుట్టు ఆరడిఁబెట్టుదునా || చొక్కు ||

అట్టె చేయి వట్టితేను అడియాలా లిచ్చీని
రట్టుసేసి తన్ను రచ్చ నిట్టె వేతునా
యెట్టైన శ్రీవేంకటేశుఁ డింతలో నన్నేలినాఁడు
బెట్టి తనమోవియంతా పిప్పిసేతునా || చొక్కు || 243 ||

రామక్రియ

ఇందరు నీపెద్దరికా లెఱుఁగుదురే
నందడి [illegible] చలమరి వాదువే || పల్లవి ||

ఫెంతనుండి యుంటిముట్టి సేవలెల్లాఁ జేసేవు
యెంతచనవరివే యీతనికిని
బంతినుండి కూరలవలుచవులు చెప్పేవు
కాంతునిపై ఇంత బత్తిగలదాన వాదువే || ఇంద ||

పట్టివేసాలఁ బూసుక వాసుక వచ్చే వీతని-
కట్టు నిట్టుఁ జుట్టమవు నౌదువే నీవు
బట్టబయలు నడుమఁ బలుమారు మురిసేవు
బిట్టువాగెలఁ బెండ్లిపేరటాల వౌదువే || ఇంద ||

కందువఁ బాన్పుపై నుండి కాఁపురాలు సేసేవు
చెంది దేవులతనము చెల్లునే నీకు
ఇందునే శ్రీవేంకటేశుఁ డేలె నను నీకతాన
పందెమా డీతని నింతవనిగొంటి వౌదువే ||ఇంద||244||

సామంతం

ఎటువంటి దొరతన మేమి నేరుచుకొంటివి
తటుకన నీకు నీవే తగ వెంచవలదా || పల్లవి ||

అరగించ రమ్మని ఆపె నిన్నుఁ బిలువఁగా
చేరి నీసతికి విందు చెప్పుమనేవు
నేరుపుతో వలచిన నీకుఁ బ్రియ మింతేకాక
యీరసపువనితలు ఇంత కోపఁగలదా ఎటు ||

వేడుకతో నప్పటిని విడెము నీకియ్యఁగాను
కూడా నున్నచెలి నందుకొమ్మనేవు
అడ నీవదినెయైతే ఆపె నీకు దొడ్డుగాక
యీడుజోడు సవతులు యింత కోపఁగలరా || ఎటు ||

ఆకె నీకాఁగిటఁ గూడి అట్టె నిన్ను మెచ్చఁగాను
మేకొని నీ దేవులనే మెచ్చుమనేవు
యీకడ శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
యీకడాకడిసతులు యింత కోపఁగలరా || ఎటు || 245 ||

రేకు 1642 లలిత

చూడరమ్మ సతులాల సోబానఁ బాడరమ్మ
కూడున్నది పతిఁ జూడికుడనాచారి[1] | పల్లవి |

శ్రీమహాలక్ష్మియట సింగారాల కేమరుదు
కాముని తల్లియట చక్కఁదనాల కేమరుదు
సోముని తోఁబుట్టువట సొంపుఁ గళ కేమరుదు
కోమలాంగి యీ చూడికుడుతనాచారి చూడ |

కలశాబ్ధికూఁతురట గంభీరాల కేమరుదు
తలఁప లోకమాతయట దయ మరి యేమరుదు
జలజనివాసియట చల్లఁదన మేమరుదు
కొలఁదిమీర యీ చూడికుడనాచారి || చూడ

అమరవందితయట అట్టె మహి మేమరుదు
అమృతము చుట్టమట ఆనందాల కేమరుదు
తమితో శ్రీవేంకటేశుఁ దానె వచ్చి పెండ్లాడె
కొమెరవయసు చూడికుడుతనాచారి | చూడ || 246 ||

బౌళి

నమ్మితిఁగదవే నిన్ను నాకుఁ జెల్లెలవంటాను
కమ్మర నాతనితోడ కాకు సేతురటవే | పల్లవి ||

వింటినే నా చెవులను విభునితో నీ వాడఁగా
అంటలేదనుచునేల ఆనవెట్టేవే

[1] చూడికుడుత్త నాచ్చియార్ అని తమిళము. 'ఆముక్తమాల్యద' గోదాదేవిని స్తుతించే సంకీర్తన (కా.శ్రీ.)

దంటవు నీవామాట తలఁచుకొనవే నీవే
నంటున నే నాడేనంటే నాకే సిగ్గయ్యీని | నమ్మి ||

ఇట్టె కంటినే నాకన్నులెదుట సన్న సేయఁగా
గట్టిగా నాకేల మతకము సేసేవే
రట్టడివి నీవే యీగుట్టు దెలుసుకోవే
వొట్టి నే నడిగేనంటే వొగి నవ్వు వచ్చీని || నమ్మి ||

నెఱఁ బట్టుకొంటిఁగదే నీవు లేక లంపఁగాను
గుఱిగాక యేల మఱుఁగులు వెట్టేవే
తెఱఁగి శ్రీవేంకటేశుఁడిద్దరి నేలినాఁడు
మఱి చూచుకొనేనంటే వెఱగయ్యీ నాకు నమ్మి||247||

వరాళి

వొద్దఁ గూచుండఁ గదవే వొడివట్టి తీసీని
గద్దించి సొలతురా కాంతునితోను || పల్లవి ||

చెలువుఁ డేమిసేసినా చేతికి లోనౌట గాక
చలము సాదింతురా సారె సారెకు
పిలిచి మాటాడితేను ప్రియము చెప్పుట గాక
బలిమిఁ బెనఁగుదురా పంతముతోను || వొద్దఁ ||

[1]జఱశాతఁ డేమనినా సమ్మతించుట గాక
కఱకఱిఁ బెట్టుదురా కాఁతాళానను
పఱపుపైకి రమ్మంటే బత్తి సేయుదురు గాక
వెఱగుతో జంకింతురా వేసటతోను || వొద్దఁ ||

---

[1] జఱపి+అతఁడేమనినా (కా.శ్రీ.)

శ్రీవేంకటేశుఁ డేలితే చేకొని మెచ్చుట గాక
యీవలిమోమోడుదురా ఇంతసిగ్గుతో
వేవేగ నవ్వఁగాను వేడుకపడుటగాక
పూవులచెండునఁ గొని పొంచిపొంచి వేతురా ||వొద్దఁ||248||

కాంబోది

ఇచ్చకురాలఁ దొలుతే యేఁటికి లోఁగే నేను
నిచ్చ నాతో సరసము నేఁడుగాక యెన్నఁడే || పల్లవి ||

వొత్తి గుబ్బలు విసికే వొద్దన్నా మానఁడు
చిత్తము వచ్చినయట్టు సేయుమనవే
హత్తి వలచినదాన నొఁగాదనఁగరాదు
తత్తరపునావయసు తన సొమ్ము గాదా || ఇచ్చ ||

లవి మోవి పిప్పిసేసీ లావణ్య మెఱఁగఁడు
అలరి తా నాడినదే ఆట యనవే
కులమునాలను తనకోరిక మానుపరాదు
తలఁప నాభావమెల్లా తనసొమ్ము గాదా | ఇచ్చ ||

మనసు గరఁగించిని మట్టుతోడ నిలుపఁడు
యెనసినాఁ డేఁకఁ దనయిచ్చ యనవే
అనుగు శ్రీవేంకటేశు కడ్డమాడఁగరాదు
తనర నాసంతోసము తనసొమ్ముగాదా || ఇచ్చ | 249 ||

కురంజి

నేరుతువే అన్నిటాను నెపానవే వలపించ
మేరమీరే వింతలోనే మెచ్చులాఁడి వాదువే || పల్లవి ||

తెరలోని కిట వచ్చి తీగెసాగ మాటలాడి
వొరసేవే రమణుని వూరకే నీవు
సిరిమించ నవ్వు నవ్వి చేఁతల నట్టే కదిసి
సరమాడే[1] వప్పటి జాణవాదువే ॥ నేరు ॥

చెంతలనే కూచుండి చేతులఁ బాదా లొత్తుతా
మంతనాన యీతనిమర్మము లంటేవు
కొంత మోవిసన్న చూపి గుబ్బలు మెయి సోఁకించి
దొంతిఁబెట్టేవు పొందులు దొరవాదువే ॥ నేరు ॥

వీడెము చేతికిచ్చితే వెసఁ బచ్చడము గప్పి
కూడేవు శ్రీవేంకటేశుఁ గూరిమితోను
యీడ నన్నేలె యీతఁడే యెఱుకలు సేసుకొని
జోడువాయ వెప్పుడును సుగుణవు నాదువే ॥ నేరు ॥250

ఆహిరి

చల్లఁగా బతుకవయ్య జాణతనాలు నేర్తువు
యెల్లచోట నీకఁ దప్పు లెంచేమా నిన్నును పల్లవి

నేను విన్నవినికికి నీవుండేవునికికి
కానీలేరా అన్నీఁ దారుకాణ వచ్చెను
అనలేల పెట్టేవు అమరనేల చెప్పేవు
దానికేమి యెవ్వరైనాఁ దడవేరా నిన్నును ॥ చల్లఁ ॥

చేరి నావూహలకు చేసేటి నీ చేఁతలకు
సారెకు నౌరా నేఁడు సరివచ్చెను

[1] 'సరసమాడే' వ్రాయునగానితప్పు.

యీరీతేల కిందుపడే విచ్చకాలేల సేసేవు
నీరపమైతే నాఁగాక నిలిపేరా నిన్నును ॥ చల్లఁ ॥

యిట్టె నేఁ గూడినందుకు యెన్నిక నీరతులకు
గట్టాయరా నీగుణాలు కతలాయను
నెట్టన శ్రీవేంకటేశ నీ వెంతవేఁడుకొనేవు
చుట్టమవైతివి యిఁక సోదించేరా నిన్నును ॥చల్లఁ 251॥

రేకు 1643 ముఖారి

ఎఱఁగవచ్చెనే నేఁడు యెమ్మెలెల్లాను
తఱియాయ విభునిపాదము లొత్తఁగదవే ॥ పల్లవి ॥

చలపాది తనమైతే సంగడిఁ గూచుండనేల
తలఁపు మానలేనికాఁతాళము గాక
అలుకే నిజమైతే అసలు చూపఁగనేల
కలిగిన వలపుల గతులు గాక ॥ ఎఱఁ ॥

కోపమే కలిగితేను కొసరు మాటాడనేల
రూపులేని కోరికలరుచులు గాక
రాఁపుల మచ్చరమైతే రమ్మని పిలువనేల
ఆఁపరాని తమకపుటలమట గాక ॥ ఎఱఁ ॥

సిగ్గులే నిజమైతే సేవలు సేయఁగనేల
అగ్గలపురతుల చయ్యాటము గాక
యెగ్గులేక శ్రీవేంకటేశుఁ డిట్టె నిన్ను నేలె
బగ్గన నిదెల్లా నీ భాగ్యమే కాక ॥ ఎఱఁ ॥ 252 ॥

కడఁగి శ్రీవేంకటేశ కమ్మర నన్నేలితివి
విడెమందుకొన్నవారు వియ్యమందకుందురా |నాతో||255|

సాళంగం

చేయవే యతనివద్ద సేతలెల్లాను
దాయనే నీతో నేను తప్పు లెంచేనటవే | పల్లవి |

చెలువుని సొలసేవు చేరి మాట లడిగేవు
కలికితనాలు నీకు గలవే కదే
పలుమారు నవ్వేవు పానుపుపైఁ గూచుండేవు
చలమున యీవిద్యలు సాదించితివి గదే చేయ

కన్నుసన్నలు సేసేవు కాఁపురాన మెప్పించేవు
అన్నియు నీమేనికి నమరుఁ గదే
వన్నెలు వెట్టుకొనేవు వద్దఁ గూచుండవచ్చేవు
పన్నిలమాయలకు నేర్పరివి గదే చేయ

మోవితేనె లడిగేవు మొక్కులెల్లా మొక్కేవు
రావాడిరతులకు రాజవు గదే
యీవేళ శ్రీవేంకటేశుఁ డేలినాఁడు వన్ను నిట్టె
దేవుళ్లిందరికిని దేవరవు గదవే | చేయ | 256

సామవరాళి

ఇద్దరము సరిగాదా ఇదివో నీకు
పెద్దరికా లెక్కించేవు ప్రియమా నీకు || పల్లవి ||

మగువకు ననమిచ్చి మాటలెల్లా నాడించి
తగవు దిద్దవచ్చేవు తగునా నీకు

యెగసక్కేల కిద్దరి నెదురుబడి నిలిపి
జిగిఁ బంతాలు రేఁచేవు చెల్లునా నీకు | ఇద్ద ||

వెంటఁ బెట్టుకొని వచ్చి వెలఁది నెనకొలిపి
జంటలు సేయవచ్చేవు చలమా నీకు
దంటతనములు నేర్చి తారసిల్లఁ జేసి మమ్ము
వొంటి సిగ్గువరచేవు వుచితమా నీకు || ఇద్ద ||

పానుపుపై నాకేఁ బెట్టి బలిమి నన్నుఁ గూడేవు
పూని శ్రీవేంకటేశ అబ్బురమా నీకు
ఆనుకొని యిద్దరిని అక్కఁ జెల్లెండ్లఁ జేసి
నానఁ బెట్టేవు వలపు నగవా నీకు || ఇద్ద | 257 |

కు 1644 మేఘరంజి

నెట్టన రెంటికి వచ్చు నీ జాడలు
గట్టువాయతనమో కరుణించు విధమో | పల్లవి |

చిత్తము రంజిల్లఁ జేసి చెక్కులఁ గస్తూరి వ్రాసి
హత్తి యెంత బుజ్జగించే వాఁటదానిని
ఇత్తలఁ జేసినకల్ల యేమైనాఁ దొల్లి కలదో
కొత్తలైన నీమంచిగుణ మిట్టిదో || నెట్ట ||

భావము సోఁకఁబలికి పన్నీరు పైఁ జిలికి
మూవంకలాఁ జొక్కించేవు ముద్దరాలిని
ఆవల మర్మములు నీయందు నేమైనాఁగలవో
నీవొళ్లఁ గలిగిననేరు పిటువంటిదో || నెట్ట ||

చేసిన సేవకు మెచ్చి చేతికి విడెమిచ్చి
బాస ఇచ్చి కూడితివి వంతగత్తెను
ఆసల శ్రీవేంకటేశ అది నీ వినోదమో
వాసికి నిందరి నిట్టె వలపించేసాజమో ॥ నెట్ట ॥ 258 ॥

హిందోళం

నెమ్మది నలుక దీర్చు నీవైనాను । ఆపె-.
నిమ్మపండు చేత నంటు నీవైనాను । పల్లవి ।

యెఱిఁగియు చిత్తములో యేఁటికో చింతించీ నీకె
నెఱవుగా నవ్వవయ్య నీవైనను
తఱి గందమిచ్చితే చేతనే పట్టుకవున్నది
నెఱవూఁత వూయువయ్య నీవైనాను ॥ నెమ్మ ॥

వొయ్యనే తలవంచుక వూరకే తా నున్నది
నెయ్యపుమా టాడవయ్య నీవైనాను
వయ్యదలోఁ దెచ్చినట్టిబాగా లట్టె వున్నవి
వియ్యంత[1] విడెమీవయ్య నీవైనాను ॥ నెమ్మ ॥

యెలమిఁ బానుపుమీఁద ఇంత గుట్టుతో నున్నది
నెలకొని కూడవయ్య నీవైనాను
కలసి శ్రీవేంకటేశ కాచుకున్నది సేసకు
నిలువునఁ బోయువయ్య నీవైనాను ॥ నెమ్మ ॥ 259 ।

---

[1] 'వీఱంతవియ్యంత' వింతప్రశసంధి. 'నీయంతకు నీవే' అని అర్థము.

గౌళ

అది లెస్స తెలుసుకో అప్పుడు విడువరాదు
వెదకి నాపైఁ జేయివేసేవు నేఁడు పల్లవి ।

వోపుదువా ఆపెతోను వొడ్డాఁ బెట్టా మాటలాడ
యీ పొద్దున మా ఇంటికి యెట్టు వచ్చితి
ఆఁపఁగలవా కోప మాపె నిన్ను జంకించితే
చూపుల నన్ను దప్పకచూచేవు నీవు । అది ।

సేయనోపుదువా ఆపె చేరి బాస సేయుమంటే
యీయెడ నా చనుఁగవ యిట్టె అంటేవు
నాయానకు రాఁగలవా నమ్మనంటే ఆపెతోను
చేయిమీఁదుగా నాపై సేసలు వెట్టేవు । అది ।

నిలువఁగనోపుదువా నేర మాపె యెంచితేను
కొలఁదిమీరఁగ నన్నుఁ గూడితివి
యెలమి నాపెకు పంతమియ్యకుండఁ గలవా
నలి శ్రీవేంకటేశుఁడ నవ్వేవు నాతోను అది । 260 ॥

రామక్రియ

కానీలే అందుకేమి కద్దా వోయి
వూని యూకె నీ యింట నున్నదని వింటిమి ॥ పల్లవి ॥

పాలించ నీ కాపెకునుఁ బొందు గద్దని వింటిమి
ఆలించి ఆమాట దోయువని వింటిమి
యేలేనని నీవు బాసలిచ్చితివని వింటిమి
శీలముతో విందారగించితివని వింటిమి ॥ కానీ ॥

నంటున నాపెగోరు మేన నున్నదని వింటిమి
అంటువాయని చుట్టమవని వింటిమి
యింటిలో నేపొద్దు కాఁగి లెడయవని వింటిమి
దంటతనపు మీయేకతములెల్ల వింటిమి | కానీ |

సేయరాని వినయాలు సేయుదువని వింటిమి
ఆయాలు మోచినరతు లవి వింటిమి
యీయెడ శ్రీవేంకటేశ యెనసితి విటు నన్ను
చాయల నన్ను మన్నించే సంగతులు వింటిమి |కానీ|261||

వరాళి

మనసులో గుబ్బతిల్లీ మర్మము లెల్లా
కొనవేసీ చూపరాదు గురిలేని ఆస పల్లవి |

చేరి నీమోము చూచితే సెలవుల నవ్వువచ్చీ
వూరకే తలవంచుక వుండఁగరాదు
ఆరీతి నీవు దొరవు ఆఁటదాన నే నింతే
తారుకాణించఁగరాదు తలఁపులోవలపు | మన ||

చెవి నీమాటలు వింటే సిగ్గులెల్లాఁ జిమ్మిరేఁచీ
తవిలి పరాకుసేయఁ దగవు గాదు
యివల నీవు మగఁడ విటు నీకు నే నాలను
రవళి నాడుకోరాదు రతులలో సుద్దులు | మన ||

అంటి కాఁగిలించుకొంటే ఆయములెల్లా గరఁగు
అంటిననాతమకము అణఁచఁజాల
యింటిలోన శ్రీవేంకటేశ నన్ను నేలితివి
వెంట వెంట మాన్పరాదు వేవేలు వేడుకలు మన||262||

శంకరాభరణం

చిత్తగించు మిదె చెలువుఁడవు
మొత్తపు వలపులు ముంచీని ‖ పల్లవి ‖

వుత్తడిఁ బోలినపొలఁతి నీ రూపము
చిత్తరువున వ్రాసీ నిదివో
గుత్తపు గుబ్బల గురిగా మోపుచు
బత్తులు చేసీఁ బలుమరును ‖ చిత్త ‖

వలరాజు ప్రతిమవంటిది నీపేరు
చలములఁ బలకలఁ జదివీని
అలరి వురంబున అచ్చుగా నొత్తుచు
సులభాన మోహము చూపీని ‖ చిత్త ‖

చక్కెర బొమ్మయినసతి నీకాఁగిలి
గక్కన కణఁజముగాఁ గట్టి
యిక్కువ శ్రీవేంకటేశ నిన్నెనయుచు
అక్కరదెలిపీ ననువుగను ‖ చిత్త ‖ 263 ‖

రేకు 1645 రీతిగౌళ

నామోము చూచి చూచి నన్నేమి బుద్దెడిగేవు[1]
కాముకునకు నీతి యెక్కడనైనాఁ గలదా ‖ పల్లవి ‖

నెమ్మది నీతో నేను నేరుపుల మాటలాడి
వుమ్మడి వుండేఁ గాని వొరయనోప

[1] బుద్ధి + అడిగేవు = బుద్దెడిగేవు.

కమ్మటి నీకు నిచ్చకపుఁ జేఁతలెల్లాఁ జేసి
సమ్మతి మొక్కేఁ గాని సాదించనోప || నామో ||

అప్పటప్పటికి నీతో నంకెలకు నవ్వు నవ్వి
కొప్పు దువ్వేఁగాని కడుఁ గొసరనోప
యెప్పుడు చూచినా నీకు యెవ్వతెనైనాఁ దెచ్చి
నెప్పున మెప్పించేఁగాని నీరవ మెంచనోప || నామో ||

వూడినట్లనే[1]కూడి కొలువులోపన నీచే
వీడె మందుకొనేఁగాని వెంగనకోప
యీడనే శ్రీవేంకటేశ యేలితివి కడపలో
పాడి నెరపేఁగాని పంగించనోప || నామో || 264 ||

బౌళి

చూపవయ్యా నాకాపెను సోద్యమయ్యీని
మోపుగట్టీ వినయాలు మోహమెంతగలదో || పల్లవి ||

తెరమఱఁగున నుండి తియ్యని మాట లాడి
తరితీపు సేసీని తా నెంతటిదో
విరులు నీపైఁ జల్లి వేడుక నవ్వులు నవ్వి
తరవుపెట్టీ వలపు తగ నెంత నేర్చెనో || చూప ||

పానుపుపైఁ బవళించి పదనుగా సన్న సేసి
నానఁ బెట్టీఁ దమకము నను పెట్టెరో
సోనలచూపులు చూచి చొక్కుల మొక్కులు మొక్కి
సొనఁబట్టీఁ గొనగోళ్ల చల మెంతగలదో || చూప ||

---

[1] 'కూడినట్లనే' వ్రాయుటగాని తప్పు (కా.శ్రీ.)

బలిమిగాఁ గాఁగిలించి భావము గరఁగఁజేసి
మొలపించీఁ బులకలు ముదమెట్టిదో
అలమె శ్రీవేంకటేశ అలమేలుమంగ యీకె
వెలయించె నీకరుణ వినోద మెంతటిదో ॥ చూప ॥ 265 ॥

పాడి

రమణుఁడ నేఁడు నీరపమాయను
తమకించే విది మంచితగవాయను ॥ పల్లవి ॥

పొరిది నీవు సేసినచొప్పు లెత్తి యాడఁగాను
విరులఁగొని యీపెను వేసేవు నీవు
మరిగి విన్న కతలు మర్మములు సోఁకితేను
మరునమ్ములు నడుమ మనికాయను ॥ రమ ॥

తలకొన్న నీ కళలు తరుణి చూడఁగాను
జల జలఁ బన్నీరు చల్లేవు నీవు
[1]చలరేఁగినయాసలు చిమ్మిరేఁగి మొలచితే
చలపాది వెడమంచు నందడించెను ॥ రమ ॥

కదిసిన నీ రతులు కాంత గదు మెచ్చఁగాను
. వొదిగి గందము మేనఁ బూసేవు నీవు
పొది జవ్వనవన ముప్పొంగితే శ్రీవేంకటేశ
చెదరక పట్టిమాకు చిగిరించెను ॥ రమ ॥ 266 ॥

[1] 'చెంరేఁగిన' యతి గమనించేది (కా.శ్రీ.)

కాంబోది

ఏఁటికి ననుమానము యెందాఁకాను
కూటమిగలచోటికి గుట్టు సేయగలదు || పల్లవి ||

వరుసకు నాపె నేఁడు వచ్చెఁగా నీవద్దికి
వెరవేది లోపలికి విచ్చేయరాదా
పరగ నాపై వలపు పండి పొల్లవోయీనా
దొరపాటివానికి దోసమే లేదు || ఏఁటి ||

ఆసతో నీమోము చూచీ నదివో యీ జవరాలు
సేసవెట్టి పెండ్లాడి చేకొనరాదా
బాసలు నాకిచ్చితేనే పరిసిపోయీనా
ఆసరిఁ గోడెకానికి నంటుముట్టు లేదు || ఏఁటి ||

పొరుగుపోరచి వచ్చి పొలసీ నీనేస్తగత్తె
గరిమ నీ పచ్చడము గప్పఁగరాదా
యిరవై శ్రీవేంకటేశ యెనసితి విటు నన్ను
సిరులుగలవానికి చింతించఁదగదు || ఏఁటి || 267 ||

ద్రావిళ భైరవి

నీతలఁపు లీడేరె నెలఁత నీకు దక్కె
రాతిరిఁ బగలు నింత రవ్వలేలా || పల్లవి ||

ఆపెతో మాటలాడితి వందుకొంటివి కానికె
పైపైఁ గొంకుదేరెను పలుకులేలా
మోవులుగా నవ్వితివి మొగము చూచితివి
మావుదాఁకా నిఁక వట్టిమాఁటలేల || నీత ||

సతిఁ గొంగువట్టితివి సరసములాడితివి
సతమాయను మనువు సాదించనేల
యితవులు చేకొంటివి యింటి కిట్టె వచ్చితివి
కతలెల్లాఁ జెప్పి నిన్ను. కాతరించనేల ॥ సీత ॥

కూటములు మెచ్చితివి కొమ్మఁ బెండ్లాడితివి
నూటికెక్కె వలపులు నుద్దు లింకేల
యీటున శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
గాటాన నన్నేలితివి గరిసించనేలా ॥ సీత ॥ 268 ॥

నాదరామక్రియ

అప్పుడే కానఁగవచ్చి నోఁగాము లెల్లాను
చిప్పిలు జవ్వనముపై చేయివెట్టరాదా ॥ పల్లవి ॥

చండి పోరి నీవు నాతో సాములేల సేసేవు
వుండఁ బట్టదా నీకు నోజితోడను
కండగర్వ మెంతే నీకు గలిగితేఁగనక యీ—
కొండలవంటి చన్నులు కుచ్చి యెత్తరాదా ॥ అప్ప ॥

గుట్టుతోడ నవ్వు నవ్వి గురులేల వేసేవు
పట్టరాదా నీవొళ్లిపాయము నేఁడుఁ
బట్టబయ లీఁదేనని పంతము నీకింత గ్రత్తె
కిట్టి నా నడుము పిడికిటఁ బట్టరాదా ॥ అప్ప ॥

తలపోసి నన్ను నిట్టె తమకించి కూడేవు
నిలుపరాదా మనసు నీయంత నీకు
యెలమి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
అలమేలుమంగ నేను అక్కున నించరాదా ॥అప్ప॥269॥

రేకు 1646 సామంతం

మన్నించు మామాటలు మగువను దయనేలు
నన్నల రాఁపుసేయకు జవరాలిని ॥ పల్లవి ॥

చలపట్టి యెంచరాదు నడిఁబెట్టఁగారాదు
చెలరేఁగి కడుమోహించినకాంతను
అలఱంపించఁగవద్దు ఆన చెరుచఁదగదు
పిలువకే వచ్చినప్రియురాలిని ॥ మన్నిం ॥

చిమ్మిరేఁచఁ బాడిగాదు సిగ్గువరుచ దోసము
నమ్మతించి కాచుకున్న జలజాక్షిని
పమ్మి నవ్వనీదగదు పైకొనకుండు టొచ్చము
నెమ్మది సరసమాడే నేరుపరిసతిని ॥ మన్నిం ॥

బాసియ్య నది నేరమి పరాకుసేయుట నీతి
నేసపెట్టి కూడిన మచ్చిక సతిని
వాసితో వేంకటేశ వడి నలమేల్మంగను
తానువలెఁ గూడితివి తగిన యీయింతిని ॥మన్నిం॥270॥

దేసాళం

తప్పులు వట్టఁగనేల తరుణులను
కప్పురముమోవి నిచ్చి కాఁగిలింతురు ॥ పల్లవి ॥

పెనఁగుచు రమణుఁడు ప్రియములు చెప్పినాను
చనవుగలసతులు జంకింతురు
తనిసి తమతమపంతము లీడేరినమీఁద
వెనక నప్పటి మరి వేఁడుకొందురు ॥ తప్ప ॥

యెడయక నాయకుఁడు ఇచ్చక మాడినాను
కడుపొందైనవారు కాఁతాళి తురు
తడయక రతులను తమకు లోనైనవేళ
చిదుముడిఁ జేయరానిసేవలెల్లాఁ జేతురు ॥ తప్పు ॥

ఆసల శ్రీవేంకటేశ ఆయాలు నీ వెంతంటినా
నేసలు వెట్టినవారు చిమ్మిరేఁతురు
నీసరి నలమేల్మంగ నీవుర మెక్కినమీఁద
వాసుల నందరు నిట్టె వంతులకు వత్తురు ॥తప్పు॥271॥

ఆహిరినాట

తగునా నీ కింతవేసిదంటతనాలు
నగినంతలోనె యావలు వెట్టఁజెల్లునా ॥ పల్లవి ॥

కళికి తనపతికి గందము కానుకంపితే
బలిమిఁ దీసి యేల కంబానఁ బూసేవే
వెలయ నప్పటి నాపె పిడెము వెట్టి యంపితే
పలుమారుఁ జెలులకు పంచిపెట్టనేఁటికే ॥ తగు ॥

మంచిపువ్వుదండ లాపె మగనికి నంపితేను
కొంచకేల నీమంచముకోటఁ జుట్టేవే
మించుఁగడియా లాకె మెలుఁతచే నంపితేను
పించెపు నీపాదమునఁ బెట్టవచ్చునటవే ॥ తగు ॥

యెనసి శ్రీవేంకటేశుఁ డిట్టె పాన్పు వేయించితే
మొనసి నీవేల పాదమునఁ దొక్కేవే
అనిశము నేలె నీతఁ డలమేలుమంగవు నిన్ను
తనిసి యాపెకు నింక దాఁచవచ్చునటవే ॥ తగు ॥ 272 ॥

శంకరాభరణం

అన్నిటా జాణఁడ వైతే నౌదువుగాని
కన్నచోటనెల్లాను కాంతను దూరకుమీ || పల్లవి ||

పంతములేలాడేవుఁ బయలేలీదించేవు
యింతేసికి నోపునా యీపె నీతోను
చెంత మోము వంచుకొని సిగ్గువడి నున్న నింతే
జంతల నాడినయట్టు సకియ నాడకుమీ || అన్ని ||

వేసాలేల సేసేవు వెగ్గళించేల నవ్వేవు
గాసిఁబెట్టితే నోర్చునా కామిని గోల
మూసినముత్తెమువలె మోనమున నున్న దింతే
యీసడపువారివలె నీకె నెంచకుమీ || అన్ని ||

జాగులేల సేసేవు చలమేల సాదించేవు
యీగతి నలమేల్మంగ యిచ్చగించునా
బాగుగా శ్రీవేంకటేశ బత్తితోఁ గూడె నింతె
భోగపు టింతులవలె పొలఁతిఁ జేయకుమీ || అన్ని || 273 ||

సామంతం

అంతటి బలువురాల వౌదువే నీవు
చెంత నుండి మచ్చికలు సేయించుకొంటివి || పల్లవి ||

వలసినచోటికి వాను లెంతురటవే
పిలిపించుకొంటివి ప్రియునిచేత
మలసే నీ పంతాలు మగనితోడనా
యెలమిఁ జేతికి విడె మిప్పించుకొంటివి || అంత ||

ఆసపడి వున్నచోట అలయింతురటవే
బాస సేఇంచుకొంటివి పతిచేతను
యీసట లీతరితీవు లిక్కడఁ జూపుదురా
రాసికెక్క నింటికిని రప్పించుకొంటివి ‖ అంత ‖

వొక్కటైనచోటికి వొడ్డించుకొందురటవే
చెక్కు నొక్కించుకొంటివి చెల్వునిచేత
వెక్కసపునేర్పులు శ్రీవేంకటేశుకొరకా
మిక్కిలి యీతనిచేత మెప్పించుకొంటివి‖ అంత ‖ 274 ‖

ముఖారి

ఇందాఁకా రాఁడంటా పతినేల దూరేవే
కందువ నెదురుకొని కాఁగిలించుకొనవే ‖ పల్లవి ‖

పగవారికైనాను పంతములిచ్చుట మేలు
మొగమోట మతిలోన ముంచుకొంటేను
జగడములాడినాను నగుతా నుండుట మేలు
పగటుఁ జుట్టరికము పాయరాకుండితేను ‖ ఇందాఁ ‖

కడుఁగోపినైనాను కనిపొగడుట మేలు
వడి నందుఁ బనిగొనవలసితేను
తడవవచ్చినఁ దానె తప్పించుకొనుట మేలు
వొడఁబాటు బాసలు వొనరి వుండితేను ‖ ఇందాఁ ‖

వె[1]క్కసియైన దొరను వేఁడుకొనుటే మేలు
యెక్కడా సుకము తన కెడపైతేను

[1] వెక్కసము+ఇ=వెక్కసము కలవాడు

చక్కని శ్రీవేంకటేశ్వరుఁడు నిన్నిదె కూడె
మొక్కుటమేలు రతి ముచ్చటైతేను ॥ ఇందాఁ ॥ 275 ॥

రేకు 1647 మాళవి

వాఁడు గదె ప్ర[1]హ్లాదవరదుఁడు
నాఁడాడినమాటలకు నవ్వీని చూడరే । పల్లవి ॥

పంతములెల్లాఁ జెల్లించె ప్రహ్లాదవరదుఁడు
వంతుకెక్కించెఁ బ్రహ్లాదవరదుఁడు
బంతి విడేలు వెట్టెను ప్రహ్లాదవరదుఁడు
ఇంతటి నారమణుని నేమని చెప్పదునే ॥ వాఁడు ॥

బలిమిఁ జన్ను లంటె నీ ప్రహ్లాదవరదుఁడు
వలపు నించెఁ బ్రహ్లాదవరదుఁడు
పలుకుఁబంత మీఁడేర్చెఁ బ్రహ్లాదవరదుఁడు
అలరించె నిన్నిటా నేమని పొగడుదునే ॥ వాఁడు ॥

పన్నుగ శ్రీవేంకటాద్రి ప్రహ్లాదవరదుఁడు
వన్నెగాఁ గూడెఁ బ్రహ్లాదవరదుఁడు
పన్నినమాయ దెలిపె ప్రహ్లాదవరదుఁడు
యిన్నిటా నీతనిసుద్దు లె[2]న్నని నే మెత్తునే ॥వాఁడు॥276॥

దేసాళం

విరులదండలతోడి వి[3]ట్ఠలేశా। నీవు
మెరవులేనివాఁడవు యెపుడు విట్ఠలేశా ॥ పల్లవి ॥

---

1 'ప్రంహ్లాద' అనియే రేకులందంతటా కలదు
2 ఎన్ని+అని
3 'విఠలేశా' అనియే రేకులో కలదు. 'విఠలా' అనియు వ్యవహారమున గలదు

విచ్చేయు మా ఇంటికి విట్ఠలేశా। నీకు
 విచ్చనవిడాయ నిది విట్ఠలేశా
 విచ్చి చెప్పే నిటు నీకు విట్ఠలేశా। నాకు-
 నిచ్చినబాస దప్పకు మిఁక విట్ఠలేశా ॥ విరు ॥

వీడె మియ్యఁగదవోయి విట్ఠలేశా। కడు-
 వేడుకకాఁడవు నీవు విట్ఠలేశా
 వీడుజోడాయ వలపు విట్ఠలేశా
 పాడిఁ బంతాలెల్లఁ జెల్లె బాపు విట్ఠలేశా ॥ విరు ॥

విడిచేవు పోఁకముడి విట్ఠలేశా। యెంత
 వెడమాయకాఁడవయ్య విట్ఠలేశా
 కడఁగి శ్రీవేంకటాద్రిఁ గలసితివి
 అడియాలముగ నన్ను నౌర విట్ఠలేశా ॥ విరు ॥ 277 ॥

రామక్రియ

చూడఁ జిన్నవాఁడుగాని సుద్దులైతే వేవేలు
 వోడక వింతలుసేసీ వుద్దగిరి[1] కృష్ణుఁడు ॥ పల్లవి ॥

సెలవినవ్వులతోడ చెలులమోములు చూచి
 పలికీ ముద్దుమాటల(లు?) బాలకృష్ణుడు
 చలపాదిగొల్లెతల చనుఁగొండలతోడుత
 తులఁదూచీఁ వలపులు దొంగాడుఁ గృష్ణుఁడు ॥ చూడ ॥

తప్పటడుగులతోడ తరుణలకెల్లాను
 చిప్పిల ముద్దులువెట్టీ చెన్నకృష్ణుఁడు

---

[1] వుద్దగిరి='ఉదయగిరి' కావచ్చు

ముప్పిరియాసలఁ బొంది ముదితలవాడిలోన
వొప్పగఁ జేతులు చూఁచీ నుద్దగిరికృష్ణుఁడు ॥ చూడ ॥

గట్టి వెన్నముద్దతోడ కాంతలను మరిగించి
పట్టపగలే కూడీ గోపాలకృష్ణుడు
ఇట్టె విజనగరాన యెమ్మెలెల్లాఁ జూపీని
చిట్టకపుఁ జేఁతల శ్రీవేంకటకృష్ణుడు ॥ చూడ । 278 ॥

బౌళి

అదరిపాటు వచ్చి అప్పుడే నీవు
పదిమారులును యేల పంతాలాడేవే ॥ పల్లవి ॥

వలపు నిలుపలేక వద్దనున్న చెలులతో
కలికితనాల నెంత కాఁతాళించేవే
బలువుఁడాతఁడు నీపై బత్తి చూచుకొంట గాక
సొలసి మలసి యేమి సోదించేవే ॥ అద ॥

విరహ మోఁపఁగలేక విభని[1] మొగము చూచి
మరులుకొలిపి యేఁటిమాట లాడేవే
సరసుఁ డాతఁడిచ్చినచనవే చూచుట గాక
తిరిగి తిరిగి యెంత తెలుపవచ్చేవే ॥ అద ॥

మనసు వారించలేక మచ్చిక శ్రీవేంకటేశుఁ
బెనఁగి కాఁగిట నెంత బిగియించేవే
నను నిట్టె యేలినాఁడు ననుపే చూచుటగాక
పనివడి యింకా నెంత పచారించేవే ॥ అద ॥ 279 ॥

---

[1] 'విభుని' వ్రాయువగాని తప్పు (కా.శ్రీ.)

నాదరామక్రియ

బుద్ధి చెప్పవయ్య నేను పూఁచి వినేను
గద్దరిఁ గా నెపుడు సిగ్గరిదాన నేను || పల్లవి ||

అమగువకు నీవు అన్నిటా మోహింతు వంటె
యేమనవలెను నానతివయ్యా
గామిడిదానఁ గాను కతలు నీవే నేరుపు
కామించి వచ్చిన వాసికత్తెనే నేను || బుద్ధి ||

చాయల నాపెకు నీకు సరిఁ బొందు సేసితి
సేయవలసినపని చెప్పవయ్యా
రాయడించేదానఁ గాను రచ్చలఁబెట్టకు నీవే
పాయముతోడిమానాపతిదాన నేను || బుద్ధి ||

కూడా నీతోనున్నాపెకూటములు చూచితి
చూడవలసిన వింకాఁ జూపించవయ్యా
వోడక భూపతిచెర్వువొద్ది శ్రీవేంకటేశ్వర
జోడ నన్నేలితివి యిచ్చకురాల నేను || బుద్ధి || 280 ||

శుద్ధవసంతం

చెప్పవయ్య నాతోను చెలి నీకెంత. చుట్టమో
తెప్పల భూపతిచెర్వు[1] తిరువెంగళప్పఁడా || పల్లవి ||

ముంచి తేనెలుగారేమోవినే మాటలాడీని
అంచగమన యెవ్వతో అదె నీతోను

---

[1] భూపతిచెర్వు=కోనేరు. కోన్+ఏరు. 'కోన్' అనగా 'ప్రభువు' అని తమిళము. 'ఏరి' అనగా చెరువు. అదియే తెలుగులో 'కోనేరు'. దానికి సంస్కృతీకరణమే "భూపతిచెర్వు" (స్వామిపుష్కరిణి) (గా.రా.). ఇది చింత్యము (కా.శ్రీ.)

చంచుల కనుఁదమ్ముల సారె సన్నలు సేసీని
యెంచరానివేడుకతో యిదె నీతోను | చెప్ప ||

చిప్పిలఁగ నోరూర సెలవుల నవ్వు నవ్వీ
అప్పటిని నే డెవ్వతో అదె నీతోను
వొప్పగ శిరసు వంచి వూరకే సిగ్గులువడీ
యిప్పు డిందరుఁ జూడఁగ యిదె నీతోను || చెప్ప ||

మొగిఁ జిమ్మరేఁగ చన్నుమొనల మోహము చల్లీ
అగడుగ నెవ్వతో అదె నీతోను
జిగి నన్నుఁ గూడితివి శ్రీవేంకటేశుఁడ
చిగిరించ మొక్కి మెచ్చీ నిదె నీతోను || చెప్ప | 281 ||

రేకు 1648 సాళంగం

ఏమిసేసు నాతఁడు యెందరికని వోపును
నేమములు నేర్పకురే నెలఁతలాల || పల్లవి ||

అక్కడనుండి వచ్చి ఆ పరాకైవున్నాఁడేమో
కక్కసించకురే వో కాంతలాల
నెక్కొని యలసి వచ్చి నిద్దురతో నున్నాడేమో
పక్కన లేపకురే పడఁతులాల || ఏమి ||

వలపు చవుల సోఁకి వడిఁ జొక్కివున్నాఁడేమో
బలిమిసేయకురే భామలాల
యెలమి నాపెకు బాస ఇచ్చి వచ్చినాఁడేమో
చలము సాదింకురే జలజాక్షులాల || ఏమి ||

తగిలి వారిరూపులు తలఁచుకొనీనో యేమో
అగడుసేయకురే యంగనలాల
జిగి శ్రీవేంకటేశుఁడు సింగారవనములోన
నగి కూడెఁ గోనేటిలో నన్ను నింతులాల|| ఏమి || 282 ||

వరాళి

ఎంతేసి నేరిచినాఁడు ఇటు చూడరే
కాంతలాల దాఁగీ వీఁపు గానరాఁగా నీతఁడు || పల్లవి ||

చెక్కులపై వడిసేటి చెమటలు చూడరే
చక్కనిమోములో సిగ్గు చల్లీఁ జూడరే
నెక్కొనఁగ బుసకొట్టే నేరుపులు చూడరే
పక్కనఁ దన నిజము పచరించీ నీతఁడు | ఎంతే ||

కడలేనితనమేనికళలెల్లాఁ జూడరే
అడియాలపుఁబులక లటు చూడరే
బెడిదమై జారిన పెనుఁదురుము చూడరే
వొడఁబరచీ నన్ను వొద్దికతో నీతఁడు || ఎంతే ||

తెల్లనికన్నుల మించుతేటతెలివి చూడరే
తొల్లిటిమోవిపై గురుతులు చూడరే
యిల్లిదె శ్రీవేంకటేశుఁ డిప్పుడు దా నన్ను గూడె
కల్లలు నిజముసేసి కరఁగించీ నీతఁడు || ఎంతే || 283 ||

బౌళి

ఏల రట్టుసేసేవోయి యిదిగో ఆపె
తాలిమి సిగ్గరిదాన దండనున్నదాపె || పల్లవి ||

కోలుముందై మన మాదుకోనేటిమాటలెల్లాను
ఆలకించి వినవచ్చె నదివో ఆపె
వోలి సదమదములై వున్న మనపొందులెల్లా
వాలిమితోఁ జూడవచ్చె పొరుగున నాపె || ఏల ||

యీరీతి నేకతమున ఇద్దరము నుండఁగాను
కేరడాన నవ్వవచ్చెఁ గెరలి యాపె
సారె నొకరొకరము చనవులు మెరయఁగా
మేరమీరఁ దానువచ్చె మిక్కిలి నాపె || ఏల ||

యిత్తల నీవును నేను యెనయుచు నుండఁగాను
పొత్తులుగలయ వచ్చె పొదిగి యాపె
బత్తితో శ్రీవేంకటేశ పైకొన్న మేనవారము
కొత్తవావి చెప్ప వచ్చెఁ గొసరి యాపె || ఏల | 284 ||

గౌళ

ఏమిసేతునయ్యా నీ విందరికి సముఁడవు
అముకొని నిమ్మ జూపి అందరి దూరీని || పల్లవి ||

యెట్టకేలకుఁ [illegible] య్యెన్నఁడో నవ్వితివంటా
వట్టిసరిగెఁ బొరలీ వంతుకు నాపె
గుట్టున నొకకడ [illegible]లువు సేసితినంటా
బట్టబయలు గర్వించి [illegible]రచీ సవతుల || ఏమి ||

తెరమఱఁగున నీవు ద్రిష్టించి చూచితివంటా
[illegible] దోడన యాపె
ఇరవెఱ్ఱగక నీవేమో మాటాడితివంటా
బెరసి పెచ్చు పెరిగి ప్రియురాండ్లతోను || ఏమి ||

వూరకే యెప్పుడో పాదా లొత్తించుకొంటివంటా
తేరకె వేసాలుసేసీ దిక్కుల నాపె
గారవించి నేఁడు శ్రీవేంకటేశ నన్నేలితివి
దూరఁజూచీ నీ పట్టపుతొయ్యలులఁ దాను॥ ఏమి ॥ 285 ॥

సాళంగనాట

ఇదివో నీ భాగ్యము లిన్నిటా మెరసెనమ్మ
సదరాన నిటువంటి జన్మము గావలదా ॥ పల్లవి ॥

చెంతనుండి యాతఁడు నీ చెప్పినట్టు సేయఁగాను
పంతాలాడుకొనవేలే పడఁతి
యింతటి సవతు లింద కియ్యకొని వుండఁగాను
సంతతము నీకుఁగల చలము లీడేరెనే ॥ ఇది ॥

సారెకు నాతఁడు నీ చనవు చెల్లించఁగాను
యీరీతి నెమ్మెలు చూప నింకా నేలే
నేరుపున సరివారు నీకింద నడవఁగాను
కూరిమితో నీవుగోరే కోరికె ప(ఫ?) లించెనే ॥ ఇది ॥

కుచ్చి శ్రీవేంకటేశుఁ డక్కున నిన్నుంచకుండఁగా
ఇచ్చకొలఁది నవ్వేవు యింతేసి యేలే
వొచ్చము లే కింతులెల్లా వూడిగాలు సేయఁగాను
తచ్చి నీవు పట్టిన వ్రతములు చేకూరెనే ॥ ఇది ॥ 286 ॥

ముఖారి

ఏమిగాఁ జూచినాఁడే ఇప్పుడు నన్ను
వేమారు తను నంత వేసరించేదాన్ననా ॥ పల్లవి ॥

కొప్పు దువ్వి న న్నితఁడు కొసరి వేఁడుకొనీని
అప్పటిమాటలకు నే నలిగేనటే
తప్పకచూచి నన్ను తగ నవ్వు నవ్వించీ
తప్పు లెంచి నేఁ దనతో తమకించేదాననా | ఏమి

పెనఁగి నావొడివట్టి ప్రియములు చెప్పీఁ దాను
వెనకటి నేఁతలకు విసిగే నటే
కనుసన్న సేసి నన్ను కమ్మటిఁ జొక్కించీని
మనసు సోదించి తనమర్మాలెత్తే దాననా | ఏమి |

చేతులు చాఁచి నన్నుఁ జెనకి కాఁగిట నించీ
రా[1]తిరి పంతములకు రా[2]వాడేనటే
యీతల శ్రీవేంకటేశుఁ డీతఁడిట్టె నన్నునేల
యేతులకు నేఁ దనతో యెదురాడేదాననా| ఏమి | 287

రేకు 1649

పాడి

అన్నిటా జాణఁడు దాను అదెఱఁగఁడా
కన్నెపాయపుమదము కారుకొనె ననరే | పల్లవి |

చెలులచే నేనింకాఁ జెప్పిపంపవలెనా
తలఁపులోపలిమాట తా నెఱఁగఁడా
చెలప చెమట నిండె చెక్కు లునుఁబులకించె
కొలఁదిలేని వలపు గుబ్బతిల్లీ ననరే || అన్ని

[1] 'రాత్రి' శబ్దము 'రాతిరి' కాగా దాని కడపటి వర్ణమునకు ఔపవిభక్తికమగు 'టి' ఆదేశముగా వచ్చినది కాబోలు. ఇది అపురూపము.

[2] రావు+ఆడేను. రావు=రాజసము, గాంభీర్యము ఇత్యాది అర్థములతో నేటికి వ్యవహారమువగలదు. రావైన మొగము ఇత్యాది వ్యవహారము సుప్రసిద్ధమే.

జిగిఁ గడితాన వ్రాసి చేతి కియ్యవలెనా
తగఁ జేసేపనులెల్లా తా నెఱఁగఁడా
నిగిడె నివ్వెరగులు నిట్టూర్పు లివె రేఁగె
చిగిరింపుఁదమకము చిమ్మిరేఁచీ ననరే || అన్ని ||

యితవైనరతులెల్లా యెచ్చరించవలెనా
తతి నాప్రియములెల్లా తా నెఱఁగఁడా
సతమాయఁ గూటము లిచ్చటఁదా శ్రీవేంకటేశుఁ-
డతి సంతోషము నాకు నలవడె ననరే || అన్ని || 288

కాంబోది

ఊరకుండఁగదరే వువిదలాలా
మేరతోడివారికి మితిమీరవచ్చునా || పల్లవి ||

సలిగెగలవారికి సరసములాడవచ్చు
బలిమిగలవారికి పైకొనగవచ్చు
వలపుగలవారికి వాడికలు చూపవచ్చు
అలవోకవారికెల్లా ఆయా లంటవచ్చునా || ఊర ||

చుట్టరికపువారికి సుద్దులు చెప్పఁగవచ్చు
దిట్టతనపువారికి దీకొనవచ్చు
నెట్టుకొన్నవారికి నేరుపులు చూపవచ్చు
కొ[1]ట్టఁగడవారికెల్లాఁ గొఁతాళించవచ్చునా || ఊర ||

తగులుగలవారికి తమకము లెంచవచ్చు
సొగిసినవారికి సొలయవచ్చు

---

[1] కడ+కడ=కట్టగడ. అరసున్న విచార్యము.

అగపడి శ్రీవేంకటాధిపతి నన్ను నేలె
వెగటైనవారికెల్లా వేసరించ వచ్చునా || ఊర || 289 ||

సాళంగం

వేళైనదాఁకా మా విడిదికిఁబోయివచ్చే
దాలుమీర సిగ్గులు వడఁగనేల యిఁకను || పల్లవి ||

కొలువులో నుండి చెలి కొసరి మాటాడఁగాను
కలకల నవ్వు నవ్వి కాఁగిలించేవు
తిలకించి యిద్దరును తెరవేసుకొనరాదా
వలవనిజోలి యీడ వద్దు వద్దు ఇఁకను || వేళై ||

యేకతాన నుండి యీపె యెగసక్కేలు సేయఁగా
దాకొని తొడలపైఁ బాదాలు చాఁచేవు
లోకులు మెచ్చఁగ మేడలోనికైనఁ బదరాదా[1]
కైకొని పూరకుండఁ దగవు గాదు ఇఁకను || వేళై ||

గక్కన శ్రీవేంకటేశ కాంత నిన్నుఁ గూడఁగాను
ఇక్కడ నన్నేలితివి ఇంతలోననే
మక్కువ మీకు గలితే మా యింటికి రారాదా
పిక్కటిల్లీ వలపులు పెనఁగకు మిఁకను || వేళై || 290 ||

రామక్రియ

ఇద్దరును నొకటైతి రిఁకనేఁటికి
బుద్దులు బోధించఁబోతే వొసఁగీనా ఇప్పుడు || పల్లవి ||

---

[1] 'పోవు' ధాతువు రూపమైన 'పద' పై 'రాదా' అను ఘటకక్రియ చేర్చుట వింత. 'పోరాదా' వలె ఇది.

చేయెత్తి నీకు మొక్కి చెలియ కానుకలిచ్చె
చేయరాని విన్నపాలు సేసె నీతోను
నాయకుఁడ నీవాకెను నమ్మించితి వన్నిటాను
నాయములు చెప్పఁబోతే నవ్వు రాదా ఇఁకను || ఇద్ద ||

చేరి యూపె కూచుండె చిత్తము రా సేవసేసె
కూరిమి వేఁడుకొంటాఁ జెక్కులు నొక్కెను
నేరిపితి వీకతలు నీసొమ్ము సేసుకొంటివి
కారణా లడుగఁబోతే కడమ యేదిఁకను || ఇద్ద ||

సేసవెట్టె నీపై నాకె చెలరేఁగి విడె మిచ్చె
ఆసతో శ్రీవేంకటేశ అక్కునఁ జేర్చె
వాసులెంచి నీవు నన్ను వలెనని కూడితివి
రాసికూటా లెంచఁబోతే రవ్వగాదా ఇఁకను ||ఇద్ద||291||

కాంబోది

చెక్కుచేయిఁ దియ్యరాదు సిగ్గులువడక పోదు
ఇక్కువ నా తడఁబాటు నేమిసేతునే || పల్లవి ||

మొక్కఁగా వీడినకొప్పు ముడుచుకొనఁగఁబోతే
పక్కనఁ జన్నులమీఁదివయ్యెద జారె
దక్కెఁ దనవంతము తలఁచినట్టె ఆరు
యెక్కువనా తమకము నేమిసేతునే || చెక్కు ||

మీటఁగా గట్టినవీడెమెట్టు చక్కఁబెట్టఁబోతే
పాటించి బాహుమూలాలు బయటఁబడె
నూటిఁబడఁ దననేర్పు చూచిన చూపు లీడేరె
యీటులేనినావలపు నేమిసేతునే || చెక్కు ||

వొరయఁగా వదలిన వొడ్డాణము పట్టఁబోతే
మురిపెపునాపోకముడి వీడెను.
సరుస శ్రీవేంకటేశు సరసము నెరవేరె
యిరవైన పరవశ మేమిసేతునే || చెక్కు || 292 |

శంకరాభరణం

చూడవయ్య నీ సుదతివిలాసము
వేడుకకాఁడవు విభుఁడవు నీవు | పల్లవి |

పున్నమవెన్నెల పోగులువోసీ
సన్నపు నవ్వుల జవరాలు
వన్నెలఁ గుంకుమ వసంతమాడీ
యిన్నిటాఁ గళలతో యీ మెఱుఁగుఁబోఁడి || చూడ |

పాటించి తుమ్మెదపౌఁజులు దీర్చీ
కాటుక కన్నుల కలికి
సూటి జక్కవల జోడలరించీ
నాటకపు గతుల నాభిసరసి || చూడ ||

అంగజు రథమున హంసలు (ల?) నిలిపీ
కంగులేని ఘనగజగమనా
యింగితపు శ్రీవేంకటేశ నిన్నెనసె
పంగెన సురతపు పల్లవాధరి || చూడ || 293 ||

రేకు 1650

శ్రీరాగం

వెన్నెలఁ గాయఁగాను వేసపందురా[1]
మన్ననలు చేకొని నెమ్మది నుండఁగదవే || పల్లవి ||

పగటున నాతఁడు పకపక నవ్వఁగాను
యెగసక్కెలెల్లా నీవు యేలాడేవే
తగినట్టెల్లా నప్పటిఁ దగవులు నెరపఁగ
సొగిడ నీ వింతలోనే నింద వేతురా || వెన్నె ||

పొదిగి నీ శిరసున పువ్వుల ముడువఁగాను
గుదిగొని నీ వతని గోర గీరేవే
వెదకి యతఁడు నీ వెంట వెంటఁదిరుగఁగా
పదిలాన మంచముపైఁ బవ్వళింతురా | వెన్నె |

శ్రీవేంకటేశుఁడు నిన్ను జేరి కాఁగిలించుకోఁగా
చేవమీరి నీవేల సిగ్గు వడేవే
భావించి పెక్కురతులఁ బచారించి కూడినాడు
తావుల నీ నేర్పు చూపి తమకింతురా || వెన్నె 294 ||

మాళవిగౌళ

తనకేమే చెలియా దండకు రమ్మనవే
జునిగి తెరలో తొంగిచూడ నింత యేఁటికే || పల్లవి ||

వినఁగదె యీ మాట విభుఁడు యెవ్వతెతోనో
చెనకి గరిడీసాము సేసెనట

[1] వేసవి + అందురా = వేసవందురా.

కొనగోరు సోఁకెనట గొబ్బునఁ జెక్కులమీఁద
వొనరి సిగ్గున లోన నున్నాఁడట || తన ||

చూడవే యీతఁడే మరి సొగిసి పేరాకతోఁ
వేడుక వసంతములాడినాఁడట
వీడక ఆకె తీగెట[1] వెంట్రుకలఁ జిక్కెనట
వోడ కొకరితోఁ జెప్పకున్నాఁడట || తన ||

అడుగఁగదె శ్రీవేంకటాధిపతి నాతోనే
యెడయక చెప్పి నన్ను నేలె నేఁడు
అడియాలాలాయనట అండనే యిద్దరి పొందు
జడియక యిన్నిటాను చలివాసినాఁడట || తన || 295 ||

బౌళి

మేలు మేలు కాంతలకు మేకుసేయ నేరుతువు
తాలిమితో నన్నిటా నాదరించనేరుతువు

పంతగాఁడ వౌదువు పదారువేలు సతుల
బంతిఁబెట్టి వొక్కమాటే భ్రమయించితి
యెంతవాఁడవైనా నౌదు పెమ్మెలకు సీతాదేవి-
నంతవట్టువారుఁ[2] జూడ నగ్గి బాస గొంటివి || మేలు

అలరుక్మిణిఁ బెండ్లాడి ఆకెయున్నను బోదిం (డిం?)చి
లలి సంతోసముగా నెలవు నేసితి
పొలసి సత్యభామకు పూవు దెచ్చి చేతికిచ్చి
యెలమి సవతులలో నెక్కుడు నేసితివి || మేలు ||

---

[1] తీగె+అట (కా.శ్రీ.)
[2] అంతవట్టువారుస్ = ఆ సమయమునకా ప్రాంతము నందున్నవారందరును

వీఁపున భూకాంత నిల్పి వేడుకతో శ్రీలక్ష్మిని
మోపుగా నే పొద్దు నురమున నించితి
కాపాడి మిక్కిలి నను(గరుణించి కాఁగిలించి
యేపున శ్రీవేంకటేశ యేలి మన్నించితివి ||మేలు||296|

ఆహిరి

తలఁచిన తలఁపులు తలకూడీఁ గాక ఇఁక
కలిగిన నీ బత్తి కడమవడీనా || పల్లవి |

యెవ్వతె రానికోపమో యెదలోనఁ బెట్టుక నే
నవ్వినాను వూరక వున్నాఁడవు నీవు
తవ్వితే నిసుకపాఁతరవంటిది వలపు
మవ్వపు వేడుకతోడ మాటలాడవయ్యా || తలఁ |

వుమ్మడి నెందుకేఁగేవుద్యోగ మున్నదో నీకు
రమ్మని నేఁ బిల్వఁగాఁ బరాకు మానవు
చిమ్మిరేఁగి వూరేటిచలమవంటిది తమి
యెమ్మె చూప నెంతలేదు యింటికి రావయ్యా || తలఁ ||

అక్కడ నెక్కడిమాఁట లాలకించుకున్నాఁడవో
యిక్కువలు నే నంటినా యేమీ ననవు
చక్కని శ్రీవేంకటేశ జలధివంటిది యాస
యెక్కువ నన్నేలితివి యిట్టె వుండవయ్యా ||తలఁ||297||

దేసాళం

రట్టడి కడవరాయఁ డిట్టె వీఁడు
గట్టిగా నేఁడిపుడు తగవు దేర్చరే || పల్లవి ||

చలము సాదించరాదు సముకాన(గొంచరాదు
వలుమారు మాటలాడి వదరీ వీ(డు
మొలకచన్నులు నావి మొనలెత్తీ(దనమీ(ద
చెలులార మాకు బుద్ధిచెప్ప(గదరే | రట్ట ||

పందెములడువరాదు పంతము విడువరాదు
కందువలు చూపి పొత్తుగలసీ వీ(డు
అందవు నాచూపు లివి అంటుకొనీ(దనమీద
చందవు మావలపులు చక్క(బెట్టరే || రట్ట ||

తమక మా(ప(గరాదు తాలిమి చూప(గరాదు
అమర గూడె శ్రీవెంకటప్ప(డు వీ(డు
చెమటల నామేను చే(తనేసీ(దనమీ(ద
జమళి మమ్మిద్దరిని సారె మెచ్చరే | రట్ట | 298 |

సామంతం

కోరికె లీడేరె నే(డు కోనేటిరాయ | ఇట్టె
కూరిముల వూటుకూరికోనేటిరాయ పల్లవి ||

కుమ్మరించేవు సిగ్గులు కోనేటిరాయ | యీ—
కొమ్మలెల్ల(జూడ(గాను కోనేటిరాయ
కొమ్ముమవంటి కొనగోర(గోనేటిరాయ | మేను
కుమ్మెలుగా నొత్తకుమీ కోనేటిరాయ || కోరి ||

కొప్పగడు వెడజారె కోనేటిరాయ | నిండా
గుప్పేవు సెలవినవ్వు కోనేటిరాయా
కుప్పలింపు(జెమటలగోనేటిరాయ యెంత
గొప్పవాడవయ్య నీవు కోనేటిరాయ || కోరి ||

కొండికపాయ మమరేఁ గోనేటిరాయ । పైఁడి-
గొండెలవచ్చడముతో గోనేటిరాయ
అండనే శ్రీవేంకటాద్రి నలరి నన్నేలితివి
కొండలలో నెలకొన్న కోనేటిరాయ ॥ కోరి ॥ 299 ॥

రేకు 1651 కాంబోది

ఏమి సేఖంచుకొంటివి యేమందు నిన్ను
కామించినవారికెల్లా కాఁతాళము పుట్టదా ॥ పల్లవి ॥

చీటి వ్రాసి యెవ్వతే నీ శిరసునఁ జెక్కినది
చాటువగా నేనది చదువుకొంటి
తాటించి నీ మోవెల్లా తన యెంగిలేయుట
ఆఁటది యీ మాట వింటే అంట సిగ్గు గాదా ॥ ఏమి ॥

కోరి ముద్దుటుంగరము కొంగుతోఁ గట్టినది
తేరి చూచి ఇది నేఁ దెలుసుకొంటి
బోరున నీమేను తానే భోగించినదనియేమో
బారచాఁచె నీకాఁగిలిపైఁ బంతము గాదా ॥ ఏమి ॥

పూవులదండ నీ మెడఁ బూఁచి సింగారించినది
శ్రీవేంకటేశుఁడ నేను భావించుకొంటి
నీ వొళ్లెల్లాఁ దనకే నిర్మాల్యమనుటిది
యీవేళ నన్నేలితివి యింకఁ గొత్తగాదా ॥ ఏమి ॥ 300 ॥

ముఖారి

ఇందాఁకా నేడ నుంటివి యెదురుచూచె నీకు
చిందీ సెలవి నవ్వు చిమ్ముకేఁగుచు ॥ పల్లవి ॥

ముద్దుల పెదవిమీఁద ముక్కర గదలఁగాను
 వుద్దండపు మాట లాడె నువిద నిన్ను
 కొద్దిమీరి నొసలిపై కుంతలా లల్లాడఁగాను
 గద్దించి బొమ్మల నీపై కాతరాననను ॥ ఇందాఁ ॥

మెఱుఁగుఁ జెక్కులమీఁద మించుఁజెమటలు నిండ
 వుఱిముఱిమి చూచీని వొరసి చెలి
 జఱసి చన్నులమీఁద జారుఁబయ్యదతోడ
 గుఱిగాఁ జేతులు చాఁచి కొసరీ బీరాననను ॥ ఇందాఁ ॥

చక్కనిమేననెల్లా జొజుకొనఁ బులకించి
 మిక్కుటమై కూడె నలమేలుమంగ
 ఇక్కువ లంటి శ్రీవేంకటేశ నిన్ను మెప్పించి
 చొక్కించె రతుల నేఁడు సులభాననను ॥ ఇందాఁ ॥ ౨01 ॥

లలిత

నీ వల్లనే యీ చేఁతలు నెట్టన బాయిటఁ బడె
 కావరించఁ జుమ్మీ ఇచ్చకము సేసితిఁగాని ॥ పల్లవి ॥

నవ్వులించి వుండఁగాను పక్కనఁ దెరవేసితే
 నవ్వు లేమి నవ్వేవు నాతో నీవు
 యెవ్వతెకుఁ గాచుకుండే దెరఁగఁ జుమ్మీ నేను
 చివ్వన నుపచారము సేసితిగాని ॥ నీవ ॥

వేళతో వేగించఁగాను విడేలు వద్దఁ బెట్టితే
 ఏల సిగ్గులువడేవు యింతలో నీవు
 వాలాయించి వేరొకతె వచ్చేది యెఱఁగఁజుమ్మీ
 మేలిమి నా వూడిగాన మెప్పించితిఁగాని ॥ నీవ ॥

వురాన నలమేల్మంగ వుండఁగా నీకు మొక్కితే
వెరవు లేమి యెంచేవు వేసాన నీవు
నిరతి శ్రీవేంకటేశ నే నిన్నుఁబెండ్లాడితి
విరసముగాదు సుమ్మీ వేడుకగాని ॥ నీవ ॥ 302 ॥

బౌళి

నెరవేరెఁ బనులెల్లా నీ భాగ్యమాయ నిఁక
వెరగుపడి నీవేమి విచారించేవయ్యా ॥ పల్లవి ॥

నెట్టుకొని జవరాలు నీ పాదాలు గుద్దఁగాను
చుట్టి యెవ్వతె కెదురు చూచేవయ్యా
ముట్టి మడిచినయాకు మోవికి నందియ్యఁగాను
గుట్టున లోలో నేమి గోరేమయ్యా ॥ నెర ॥

సమ్మతించి నీతో నాపై సరసములాడఁగాను
కిమ్ముల నే మాట లాలకించేవయ్యా
కుమ్మెలుగా నురమున కుచముల నొత్తఁగాను
పిమ్మట నెక్కడ పెండ్లిపీఁట యెక్కేవయ్యా ॥ నెర ॥

అలమేలుమంగ నిన్ను నదె కాఁగిలించఁగాను
అలరి యేఁటికి వెరగందేవయ్యా
యిల శ్రీవేంకటేశ నన్నీకె యేలించఁగాను
నలువంక మరియేమి నవ్వు నవ్వేవయ్యా ॥ నెర ॥ 303 ॥

వరాళి

వెంగెమాడఁ బనిలేదు వెస నొకరొకరికి
సంగతాయ నీ పొందు జమళి యిద్దరికి ॥ పల్లవి ॥

పొత్తులఁ గూచుండి యాపె పూఁచి చేతికియ్యఁగా
ఇత్తల నీ వందిచ్చేవు ఇదివో నాకు
బత్తి నీవు నాపైని పడఁతికి నీ మీఁదను
హత్తి వున్న యిద్దరిపుణ్యములు మంచివే || వెంగ ||

ఆకె ధవళొడమీఁద నటు నిన్నుంచుకొనఁగ—
నీ కడ నీతొడపై నన్నిడుకొంటివి
నీకు నేను ప్రియమైతి నీ వాపెకు బాఁతైతివి
పైకొని ఇద్దరి తపః ఫలములు మంచివే || వెంగ ||

వెలినుండి వచ్చి యాకె వేడుక నిన్నుఁ గూడితే—
నలమేల్మంగనైన నన్నలమితివి
వలతువు నీవు నాకు వనిత నీకు మోహించె
యెలమి శ్రీవేంకటేశ యారెండు మంచివే ||వెంగ||304||

హిందోళం

ఇందు కాపెను రప్పించు యెవ్వరైరేమి
విందులకుఁ దిరుగఁగా వెంగెమాడేనా || పల్లవి ||

యీపొద్దు వొంటె నుండఁగా యింటికి రమ్మంటిఁగాక
ఆపెతో మాటలాడఁగా అదేలనేనా
యేపున నీతలఁపోత యెఱఁగ కాడితిఁగాక
కాపురాలు సేయఁగాను కాదనేనా || ఇందు ||

నివ్వెరగుతో నుండఁగా విన్నెంచరించితిఁ[1] గాక
యెవ్వతెకు మోహించినా యేఁటికనేనా

[1] 'విన్నెవ్వరించితి' అని కాలోలు (కా.శ్రీ.)

నివ్వటిల్లు నీ గుణము నిశ్చయించనైతిఁ గాక
అవ్వలఁ బెండ్లి పనికి ఆరడి సేసేనా || ఇందు ||

పానుపుపై నుండఁగాను పాదము లొత్తితిఁగాక
యేనెలఁతకుఁ బొంచినా యెదురొచ్చేనా
కానిమ్మని నన్ను శ్రీవేంకటేశుఁడ కూడితివి
మానని చుట్టరికము మఱపించేనా || ఇందు || 305 ||

రేకు 1652 సాళంగనాట

సంతకూటాలవారెల్లా సతమయ్యేరా
మంతుకెక్కిన నామేలు మఱవకు మీఁకను || పల్లవి ||

పంతమాడేదానఁ గాను పలుమారు నీతోను
రంతుసేయని ఇచ్చకురాలఁ గాని
బంతికూటిసతులెల్ల పనికివత్తురా నీకు
వంతుకుఁ, బెండ్లాడినటువంటివారే కాక || సంత ||

కక్కసించేదానఁ గాను కాదుకూడదని నీతో
దక్కివుండే చిత్తములోదానఁ గాని
పక్కఁ గూచున్నవారెల్లా బందుగులౌదురా నీకు
గక్కన నీకు మేనరికపువారే కాక || సంత ||

వేసరించేదానఁగాను వేడుక శ్రీవేంకటేశ
ఆసతో నిన్నుఁ గూడిన అలఁగాని
వేసాలపారుగువారు వేళకాదిగేరా నీకు
వాసి వింట(టి?) వరుసకు వచ్చేవారే కాక ||సంత||306||

సామవరాళి

ఇంత గద్దా పట్టి రట్టు యెందాఁకాను
పంతము నెఱపుదురా పతితోను || పల్లవి ||

పిలిచితే రావలె ప్రియము చేకొనవలె
చలపాదితనమేలే సతికి
సులభాన నవ్వవలె మాటికిఁబెనఁగవలె
బలిమి చూపుదురా పతితోను || ఇంత ||

కదుఁబొందు సేయవలె కనుసన్న నుండవలె
గదుసుఁదనము లేలే కాంతలకు
అడరి మాటాడవలె అంకెకు లోఁగావలె
బడి బడి సొలతురా పతితోను || ఇంత ||

యింగిత మెఱఁగవలె ఇచ్చకము సేయవలె
వెంగలితనము లేలే వెలఁదికి
అంగవించి కూడితివి అలమేల్మంగవు నీవు
పంగింతురా శ్రీవేంకటపతితోను ఇంత | 307 ||

రామక్రియ

కంటిమి నేఁ డీకొత్తలు కన్నుల పండుగలాయఁ
జంటలైన మీలోని జాణతనా లెట్టివో || పల్లవి ||

కోమలపు నీకాంత గుబ్బలపై మెఱుఁగులు
మోమున నీకు గళలై ముంచుకొన్నవి
యేమి సూత్రమోకాని - ఇందుకునందుకు నేఁడు
తామర మొగ్గల సొంపద్దముపై నిలిచెను || కంటి ||

కడు మంచి జవరాల కనుగవతేటలు నడుమ
నడుమ నీమోవిమీఁద నవ్వులాయను
యెడయక యీరెంటికి నేమిగారణమోకాని
అడరి కలువలనిగ్గంటెఁ జిగురులను ॥ కంటి ॥

అలమేలుమంగ నీయండఁ బాయకుండితేను
నెలవై శ్రీవేంకటేశ నీవు గూడితి
యెలిమి నాపై నీకు నెన్నటి పొందోకాని
కలసి మెఱుఁగుదీవె కల్పకముఁజెందెను ॥ కంటి ॥ 308 ॥

దేసాళం

అన్నిటా భాగ్యవంతుఁడ వౌదు వయ్యా
సన్నలు సేసీ నిదె చక్కని జవరాలు ॥ పల్లవి ॥

మోము చూచి నీ మీఁద మోహము చల్లీ నేఁడు
ప్రేమగలసేసపాల పెండ్లికూఁతురు
చేముట్టి సరసమాడి సేవలెల్లాఁజేయఁజొచ్చె
ఆమని నవ్వులతో మోహపు దేవులు ॥ అన్ని ॥

మల్లాడి యడుగులకు మడుగులు వరచీని
చెల్లుబడిగలిగిన చెలిమికత్తె
వుల్లము గరఁగను నీ ఒడివట్టి పెనఁగీని
బల్లిదురాలైన నీ పాయరాని చుట్టము ॥ అన్ని ॥

గక్కన నిన్నుఁజూచి కాఁగిటఁ బాయక కూడె
మిక్కిలినేర్పుల యలమేలుమంగ
ఇక్కువతో శ్రీవేంకటేశ నన్ను నేలితివి
పక్కఁ బాయ దక్కుమీఁది బంగారు పతిమ ॥ అన్ని ॥ 309 ॥

సామవరాళి

ఇంత గద్దా పట్టి రట్టు యెందాఁకాను
పంతము నెఱపుదురా పతితోను || పల్లవి ||

పిలిచితే రావలె ప్రియము చేకొనవలె
చలపాదితనమేలే సతికి
సులభాన నవ్వవలె నూటికిఁబెనఁగవలె
బలిమి చూపుదురా పతితోను | ఇంత ||

కడుఁబొందు సేయవలె కనుసన్న నుండవలె
గడుసుఁదనము లేలే కాంతలకు
అడరి మాటాడవలె అంకెకు లోఁగావలె
బడి బడి సొలతురా పతితోను | ఇంత ||

యింగిత మెఱఁగవలె ఇచ్చకము సేయవలె
వెంగలితనము లేలే వెలఁదికి
అంగవించి కూడితివి అలమేల్మంగవు నీవు
పంగింతురా శ్రీవేంకటపతితోను | ఇంత | 307 ||

రామక్రియ

కంటిమి నేఁ డీకొత్తలు కన్నుల పండుగలాయ:
జంటలైన మీలోని జాణతనా లెట్టివో || పల్లవి ||

కోమలపు నీకాంత గుబ్బలపై మెఱుఁగులు
మోమున నీకు గళలై ముంచుకొన్నవి
యేమి సూత్రమోకాని - ఇందుకునందుకు నేఁడు
తామర మొగ్గల సొంపద్దముపై నిలిచెను | కంటి ||

కడు మంచి జవరాల కనుగవతేటలు నడుమ
నడుమ నీమోవిమీఁద నవ్వులాయను
యెడయక యీరెంటికి నేమిగారణమోకాని
అడరి కలువలనిగ్గంటెఁ జిగురులను ॥ కంటి ॥

అలమేలుమంగ నీయండఁ బాయకుండితేను
నెలవై శ్రీవేంకటేశ నీవు గూడితి
యెలిమి నాపై నీకు నెన్నటి పొందోకాని
కలసి మెఱుఁగుదీవె కల్పకముఁజెందెను ॥ కంటి ॥ 308 ॥

దేసాళం

అన్నిటా భాగ్యవంతుఁడ వౌదు వయ్యా
సన్నలు సేసీ నిదె చక్కని జవరాలు ॥ పల్లవి ॥

మోము చూచి నీ మీఁద మోహము చల్లీ నేఁడు
ప్రేమగలసేసపాల పెండ్లికూఁతురు
చేముట్టి సరసమాడి సేవలెల్లాఁజేయఁజొచ్చె
ఆమని నవ్వులతో మోహపు దేవులు ॥ అన్ని ॥

మల్లాడి యెడుగులకు మడుగులు వరచీని
చెల్లుబడిగలిగిన చెలిమికత్తె
వుల్లము గరఁగను నీ వొడివట్టి పెనఁగీని
బల్లిదురాలైన నీ పాయరాని చుట్టము ॥ అన్ని ॥

గక్కన నిన్నుఁజూచి కాఁగిటఁ బాయక కూడె
మిక్కిలినేర్పుల యలమేలుమంగ
ఇక్కువతో శ్రీవేంకటేశ నన్ను నేలితివి
పక్కఁ బాయ దక్కుమీఁది బంగారు పతిమ ॥అన్ని॥309॥

మాళవిగౌళ

దేవ దేవ జగన్నాథ దివ్యమూరితి
చేవదేరే సింగారాన చిత్తగించు మీఁకను ‖ పల్లవి ‖

కలికి పిఱుఁదు నీకు ఘనచక్రముల తేరు
బలుచనుగుబ్బల[1] పైఁడి కుండలు
అలరిననడపులె హంసవాహనములు
కెలన నీకెఁగైకొని గెలువుము మరుని ‖ దేవ ‖

వరుస మించుఁ బయ్యెద వ్రాతలపెనుటెక్కెము
యిరుదెసల చెక్కులె యివె యద్దాలు
మొరయుగంటలతోడిమొలనూళ్లె పగ్గములు
వరగ నీకెఁ బెండ్లాడి వచారించు పంతము ‖ దేవ ‖

కొదలేనిహారమునే కుచ్చుల పూదండలు
చదల నలమేల్మంగే సామ్రాజ్యము
యెదుట శ్రీవేంకటేశ యీకె నిట్టె కూడితివి
వదలక మన్నించి వన్నెకెక్కు రతుల ‖ దేవ ‖ 310 ‖

బౌళి

కాంత వద్దనే వున్నది కాఁగిలించుకొమ్మనవే
వంతల నెవ్వరైనాను వలదనేరా ‖ పల్లవి ‖

యెన్ని వేసాలు సేసీనే యీతఁ డాకెకు వలచి
వెన్నెలలు వేఁడులంటా వెరగందీని

---

1 'గుబ్బలె'. అవధారణమున అకారము ఏకారో అరుదు

విన్నవారుఁ గన్నవారు వెస నవ్వేదెఱఁగఁడు
వన్నెల పూవుటమ్ములువాండ్లనీని || కాంత ||

యింత బూటకములేలే యీపె భ్రమలకు లోనై
కంతుఁడు దోసకారెని[1] కడు దూరీని
చెంతల నిందరిలోనా సిగ్గువడ నేరఁడు
పొంతనున్న చలిగాలి బూత మనీని || కాంత ||

అగడాలు నేర్చెఁగదె అలమేలుమంగఁ గూడి
సోగ కన్నులను నవ్వి సొంపు మీరీని
యీగతినె శ్రీవేంకటేశుఁ డిదె నన్నుఁ నేలె
బాగుగా బెక్కురతుల పంతమాడీని || కాంత || 311 ||

రేకు 1653 శుద్ధవసంతం

ఎంతకు నేరవు నీవు యేమిచెప్పేది
చెంతల నీ వేసాలకు సిగ్గయ్యీ నాకు || పల్లవి ||

తెలమఱఁగున నాపె దిష్టము కత చెప్పఁగా
వరుస మాచెలి విని వచ్చెను నేఁడు
శిరసెత్తి నీమాటలే చెల్లఁబెట్టే వప్పటివి
అరుదయ్యీ నిన్నుఁ జూచి అంతలోనే నాకు || ఎంత ||

సంగడిఁ గూచుండి యీపె సరసములాడఁగాను
చెంగటఁ జూచివచ్చి చెప్పె మాసతి
అంగడిఁబడ్డవలపు అంతలోనే దాఁచేవు
వుంగిటి నీహోజకు నవ్వులు వచ్చీ నాకు || ఎంత ||

---

[1] దోసకారి + అని.

గక్కనఁ బాన్పుపై నాకె కాఁగిట నిన్నుఁగూడఁగా
ఇక్కువఁ దెలిసివచ్చె నిదె మాకాంత
వొక్కటై శ్రీవేంకటేశ వాగి నన్నుఁ గూడితివి
చొక్కి యలమేల్మంగను సొద్యమయ్యీ నాకు ||ఎంత||312||

కాంబోది

అడుగరే ఆతనినే అవునోకాదో
వెడ వెడ మాటలెల్లా వేడుకలౌనా || పల్లవి |

మనసురానిచోట మగుడి మగుడి వచ్చి
చనవులు నెరపితే సంగతులౌనా
పెనఁగుతా నుండఁగాను ప్రియములు పచారించి
చెనకఁబోతేఁ దనకు చేతికి లోనాదురా || అడు ||

చలము సాదించేవేళ చవులు సేసుకొని
పిలిచి విందుచెప్పితే ప్రియము లౌనా
వలపు చాలకుండఁగా వడివెట్టి వడివెట్టి
బలిమిఁ గాఁగిలించితే బత్తి సేతురా || అడు ||

సిగ్గువడివుండఁగాను చెక్కునొక్కి వేఁడుకొని
వొగ్గి విడెమిచ్చితేను వొడఁబాటౌనా
అగ్గమై శ్రీవేంకటేశుఁ డలమేల్మంగను నేను
కగ్గులేక కూడె నేఁకఁ గపటము లెంథురా ||అడు||313||

పాడి

అడకుఁ బోయిరావయ్యా అన్నీ విన్నవించేఁగాని
యీడ మాతోడిపొందులు యేకాలముఁ గలవే || పల్లవి |

చిత్తము రంజిల్ల నీవు చెప్పినట్లెల్లాఁ జేసి
మెత్తనిమాట లాడి మెప్పించె నాపె
గుత్తపు గుబ్బలు సోఁక కొప్పు నీకుఁ జిక్కఁబెట్టి
చిత్తజకేళికి నిన్నుఁ జిమ్మిరేఁచె నాపె ॥ ఆడ ॥

తనపైఁ బరాకుసేసి తమి నీకు బుట్టించి
వినయములనే దక్కఁగొనె నిన్నాపె
కొనగోళ్ల మోవ చెక్కులను జవ్వాది మెత్తి
కనుసన్న రతులకుఁ గైకొలిపె నాపె ॥ ఆడ ॥

తెరమఱఁగుకుఁ దీసి తియ్యనిమోవి యొసగి
మరిగించె నలమేలుమంగే యాపె
గరిమ శ్రీవేంకటేశ కలసితి విటు నన్ను
సరసపునవ్వులను చవిచూపె నాపె ॥ ఆడ ॥ 314 ॥

సామంతం

ఆపెకు నీకుఁ దెలుసు నంతరంగపు సుద్దులు
కోపగించఁ బనిలేదు గోవిందరాజ ॥ పల్లవి ॥

యెంత చనవిచ్చితివో యీపెకు నీవు నేఁడు
వంతులు వాసులుఁ బట్టీ వడిగా నీతో
వంతగత్తె గానోపు వలుమారు నీకె నిన్ను
కొంతవుఁ జూపులఁ జూచీ గోవిందరాజ ॥ ఆపె ॥

యేరీతి వాడఁబాటో యీకెనీనందిఁ దొల్లి
మేరతో మాటాడి మందెమేళముఁ జూపీ
నేరువరి గాఁబోలు నిన్నుఁ గడుఁబచారించి
కూరిములు గొనరీని గోవిందరాజ ॥ ఆపె ॥

బానలేమి సేసితివో పలుమారు నీకె నీతో
రాసికెక్కఁ గూడి మేరలు మీరిని
వేసాలది గాఁబోలు శ్రీవేంకటాద్రి నన్నేలఁగా
గోన నానచేసీని గోవిందరాజ ॥ ఆపె ॥ 315 ॥

కాంబోది

ఊరకే గుట్టుతోడుత నుండుటగాక
కూరిములు పచరించి కొనరఁగవచ్చునా ॥ పల్లవి ॥

దయదలఁచుక నీవే దండకు వచ్చితిగాక
నయాన నిన్ను రప్పించ నావసమా
నియతవు నీ బాస నెరవేర్చుకొంటిగాక
ప్రియమున నీ గుణము భేదించవచ్చునా ॥ ఊర ॥

లోకము మెచ్చవలసి లోనైతివిగాక
నాకు చేకొని నిన్ను గరఁగించే దాననా
యీకడ నీ కీర్తికి ఇటు నన్నేలితిగాక
దాకొని చిత్తము రా నేస్తము సేయవచ్చునా ॥ ఊర ॥

తగవెంచుకొని నన్ను తతిఁ బెండ్లాడితిగాక
తగుఁబొంతనాలు నీకు తలఁపించేనా
నగుతా శ్రీవేంకటేశ నన్ను మన్నించితిగాక
మిగులా నిన్నొరయుచు మెప్పించవచ్చునా ॥ ఊర ॥ 316 ॥

లలిత

మందలించి యతనికి మంచిదానివలెనే
యిందులోనే చూపేవే ఇతవు లెల్లాను ॥ పల్లవి ॥

అవ్వలి నీరమణుని నాడఁగలవెల్లా నాడి
నవ్వితివనే వవునే నాలికత్తెవు
పువ్వులను నొవ్వవేసి పుప్పొడి మోమునఁ జల్లి
నివ్వటిల్ల వసంతము నే నాడితివనేవు || మంద ||

చెనకులు మేన నిండా సేయఁగలవెల్లాఁ జేసి
పెనఁగితి వనేవేమే బేసబెల్లివి
కొనచూపులనుఁ జూచి కొంగువట్టి చేతఁ దీసి
ఒనువుగా వేఁడుకొంటినని యాడేవేమే || మంద ||

అలయించి రతిఁగూడి అంగము లెంగిలిచేః
వలచినజాడనేవే వైపులాఁడివి
యెలమి శ్రీవేంకటేశు నిటు నన్ను నౌనగూర్చి
తెలిపి యందరికిని దిష్టము చూపేవే || మంద || 317 ||

రేకు 1654 వరాళి

నవ్వు వచ్చీ మిమ్ముఁ జూచి నాకు నేఁడు
కువ్వలై వలవు గుదివచ్చినట్లాయమ || పల్లవి ||

పెట్టినవయ్యెదకొంగు పెనుచెమటలచేత
గుట్టుతోడనే చెలికి గుబ్బల నంటె
పట్టరానిసిగ్గుతో నీ పచ్చడము గప్పకొనె
నెట్టుకొన్న రమణుఁడ నీ భాగ్యము లాయెను || నవ్వు ||

మోవిదొండపండు సతిముంజేతి చిలుకచే[1]
కావరించి తొడుకఁగా[2] గంటి వడెను

[1] 'చిలుకచే = చిలుకచేయి' కావలె.
[2] 'తొడుకఁగా' అనునది అంతర్భావిత ప్రేరణార్థకముగానైన కావలె.

వావిరి సిగ్గుతో నీ వదనానఁ జిక్కించె
రేవగలు విభుఁడ కోరిన కోర్కు లాయను || నవ్వు ||

జలజాక్షి నిలువెల్లా జవ్వనమదముచేత
చెలరేఁగి పులకలు చిమ్మిరేఁగెను
కలికి సిగ్గుతో నిన్నుఁ గాఁగిలించుకొనె నేఁడు
నెలవై శ్రీవేంకటేశ నీకు వేడుకాయను |నవ్వు||318||

పాడి

చెప్పరాదు నీవు వలచిన సొంపులు
లప్పలై రాలె గందము లగ్గదింపులు || పల్లవి ||

కలికి నీపైఁ జల్లీ కనుచూపులు
తలపోయ నేకవి తరితీపులు
తొలఁకించీఁ జన్నులను తోదోపులను
మలసితే మారుకొనీ మరుతూపూలు || చెప్ప ||

చెంది నెలవులఁ జిమ్మీ చిఱునవ్వులు
యిందరిలో నీకు నవి యెడదవ్వులు[1]
కందువ నీతో సిగ్గులు కమ్మఁ బువ్వులు
దిందుపడ్డయీపెకొప్ప తేఁటికొవ్వులు | చెప్ప ||

కెరలి చేకొనీ నీ కాఁగిటిపొందులు
మరుగకు నీకు నవి మాటుమందులు
మురిపేనఁ గూడి యిచ్చె మోవివిందులు
యిరవై శ్రీవేంకటేశ యిదె సందులు || చెప్ప | 319 ||

---

[1] యెడదవ్వులు = హృదయమును తవ్వుటలు.

రామక్రియ

నిరతపుజాణ వవుదు నేరుపరి వౌదువు
సరసమెంతాడేవు చాలు నుండఁగదవే || పల్లవి ||

వుక్కువంటిది నీగోరు వొగి నాటుఁజేసుఁ బతి
చెక్కులేల నొక్కేవే చెలియ
మొక్కకు అప్పటి నీ ముద్దుటుంగర మాతని-
చక్కనిపాదము లొత్తిఁ జాలు నుండఁగదవే || నిర ||

కొండలు (ల?) వంటి చన్నులు కుమ్మెలుగాఁ దాఁకుఁ జేసు
అండనేల కాఁగిలించే వతివా
పండే వాతని పక్కను బంగారువంటినీమేను
చెండిగాఁ గాఁకలు సేసీఁ జాలు నుండఁగదవే || నిర ||

అమ్ములవంటివి కన్ను లాయము లంటుఁ జేసు
పమ్మి యాతని చూచేవు పడఁతి
ఇమ్ముల శ్రీవేంకటేశుఁ డిటు నన్ను నేలినాడు
నమ్మతిగాఁ గూడితివి చాలు నుండఁగదవే || నిర || 320 ||

సామంతం

సిగ్గువడి నీలో నీవే చిరునవ్వేల నవ్వేవు
అగ్గలమై మాతోనైనా నాలోచించరాదా || పల్లవి ||

వెలఁది నీచెవిలోన విన్నవించినయందుకు-
నలరి మారుత్తరము లానతీరాదా
చలివాయ గోర నూఁది సన్న సేసినయందుకు
తిలకించి యీపెచేతఁ దెలుసుకోరాదా || సిగ్గు ||

చీటి వా(వ్రా?) సి నీచేతికి చెలి యిచ్చినయందుకు
పాటించి యర్థములు చెప్పఁగరాదా
తాటించి ప్రియములు చెప్పి తప్పక చూచినందుకు
జూటరితనాన మేను సోద నియ్యరాదా ॥ సిగ్గు ॥
కాఁగిటిలో వినయాలు కాంత సేసినయందుకు
చేఁగదేర నిందరిలోఁ జెప్పకోరాదా
వీఁగక శ్రీవేంకటేశ వెస నన్నుఁ గూడితివి
మాఁగిన మోవి యిచ్చి మన్నించరాదా ॥ సిగ్గు ॥ 321 ॥

ఆహిరినాట

ఇటు నీకు మగఁడైతే నిది యులవాటులా
కటకటా జంకించేవు కనుగందదా ॥ పల్లవి ॥
సన్నలకు లోనైన జవ్వనపు మగవాని
కన్నుల నింత చూచితే కాఁడి పారదా
పిన్నదానవైనుండి బెట్టిమాట లాడేవు
చెన్నుఁడాతని వీనులు చీదరలు గానవా ॥ ఇటు ॥
యేఁకటతోనుండేటి ఇచ్చకపురమణుని
కాఁకలనవ్వు నవ్వితే గరివడదా
వీఁకతో నీ నాయకుని వెసఁ జన్నుల నొత్తేవు
తేఁకువ నాతనిమే నొద్దికఁ గాయుగావదా ॥ ఇటు ॥
చిత్తము కోమలమైన శ్రీవేంకటేశ్వరుని
తత్తరించి పొందితిని తమి రేఁగదా
యిత్తరి నన్నేలినాఁడు యిందరిలోపల నేఁడు
కొత్తలు సేసితే మతి గుబ్బతిల్లదా ॥ ఇటు ॥ 322 ॥

శంకరాభరణం

ఏమే యిది నీ వెఱఁగనిదా
కామించి సొలయుఁగాఁ గనరుదురా || పల్లవి ||

నంటున నీతో నవ్వేరమణుని
గొంటుఁదనంబున గుంపింతురా
అంటుచు నీచన్ను లటు గని మొక్కఁగ
పెంటగా నానలు పెట్టుదురా || ఏమే ||

తమకపు టాసల తప్పక చూచితే
సముకానఁ బతిని జఱయుదురా
ప్రమదంబున నీ పాదము దొక్కఁగ
జమళి బొమ్మలను జంకింతురా || ఏమే ||

శ్రీవేంకటేశుఁడు చేరి కూడె నిను
లావగురతుల నలయింతురా
కావరించి మరీఁ గాఁగిలించఁగా
అవలఁ బంతాలాడుదురా || ఏమే || 323 ||

రేకు 1655 గౌళ

నీ గుట్టు దెలియరాదు నిండుక వున్నాఁడవు
యేగతి నీసేవ సేతు మెటిఁగించవయ్యా || పల్లవి ||

చెక్కులపైఁ జెమటలు జిగిమించి వూరఁ జొచ్చె
యెక్కడఁ దలఁచితివో యెఱఁగ నేను
చక్కని నీ కెమ్మోవి జడియుచు వసివాడె
వెక్కుమాట లెవ్వతెతో బెఱసి యాడితివో || నీగు ||

నిలువెల్లాఁ బరాకులె నెయ్యమునఁ గానుపించె
వల పెందునున్నదో నీవైపు దెలియ
తిలకింప నీ కన్నులతేటలలో కెంపు మీరె
తలఁక కెవ్వతెదిక్కు తప్పక చూచితివో || నీగు ||

సిగ్గులు మోమున ముంచి సెలవుల నవ్వు దేరె
వొగ్గి యెవ్వతెఁ గూడితివో ఇదెంచను
యెగ్గులేక శ్రీవేంకటేశ మమ్ము నేలితివి
కగ్గుదేరె నెటువంటికతలు నేర్చితివో || నీగు || 324 ||

దేసాళం

నే మెఱఁగమా అది నీవు చెప్పనేమిటికి
కాముకుఁడైనవాఁడవు కఱఁగఁగ నేరవా || పల్లవి ||

వక్కణతో నాపెకు వలచినవాఁడవు
గక్కన నింతేసి పొగడనేరవా
చిక్కించుక సేవలెల్లాఁ జేయించుకొన్నవాఁడవు
మిక్కిలి నీ వాపెను మెచ్చనేరవా || నేమెఱఁ ||

కోరి వేఁడి యాపెఁ దెచ్చుకొనిన యట్టివాఁడవు
గారవించి మన్నించ మిక్కడ నేరవా
కారుకమ్ముఁ బచ్చడము గప్పిన యట్టివాఁడవు
సారె సారె సిగ్గులెల్ల జరపఁగ నేరవా || నేమెఱఁ ||

చలమున నాకెమోవి చవిగొన్నవాఁడవు
సొలసి సొలసి లోలోఁ జొక్కనేరవా

కలసితి విటు శ్రీవేంకటగిరీశ్వర నన్ను
తలఁచి ఇద్దరిని సంతము[1] సేయనేరవా || 325 ||

బౌళి

నీమాటలు నిన్నె మోచె నెలఁతపంతము చెల్లె
యేమనేవు మాతో నానతియ్యవయ్య యిపుడు || పల్లవి ||

వలచి యాపె నీమై వడిఁ జేఁతలు సేసితే
చెలితో మారుకుమారు సేసే నంటివి
సెలవి నవ్వులతోడ చేతులెత్తి మొక్కె నీకు.
మలయుచు నీ వింక మారు మొక్కఁగలవా | నీమా ||

గుట్టుతో నాపె నిన్నుఁ గోరి తిట్టు దిట్టితేను
అట్టె మాటకుమాట లాడే నంటివి
బెట్టి యెలుఁగెత్తి నిన్ను ప్రియము చెప్పిపొగడె
పొట్టఁ బొరుగున నాపెఁ బొగడఁగఁ గలవా || నీమా ||

ఇచ్చగించి యాపె నీకు యెంగిలిమోవి ఇచ్చితే
ఇచ్చినందుకును సరి ఇచ్చేనంటివి
కొచ్చి శ్రీవేంకటేశుఁడ కూడి మడిచి యాకిచ్చె[2]
నిచ్చలు నిట్టె యాపెకు నీవూ నియ్యఁగలవా ||నీమా||326||

రీతిగౌళ

అన్నిటా నాగుణమెల్లా నాతఁ డెఱుఁగు
నిన్ను మెప్పించనేర్చిన నెరజాణ నేను || పల్లవి ||

---

[1] 'సంతము' శాంతశబ్దభవము కాబోలు. అర్థమూ అదే.
[2] ఆకు + ఇచ్చె.

రెప్పలెత్తి చూచి నీవు రేసులు వుటించకువే[1]
యెప్పుడు రమణునికి ఇల్లాల నేను
చప్పనిమాట లాడి చవులు దప్పించకువే
చిప్పిల నీతో సొగుసేసిన దాన నేను || అన్ని ||

సెలవుల నవ్వునవ్వి సిగ్గులువరచకువే
తలఁపులో నుండే మేనదాన నేను
బలిమిఁ బట్టి పెనఁగి బయలీఁదించకువే
చలములకైతే నీతో సరిదాన నేను | అన్ని ||

మరిగించి నీ వింత మనసు సోదించకువే
తిరమై శ్రీవేంకటేశుదేవుల నేను
ఫారి నీ వాతనిఁ గూడి పొత్తులు గలపకువే
సిరుల నీ కొద్దికైన చెల్లెల నేను || అన్ని || 327 ||

నాదరామక్రియ

సవతివి నీ విన్నిటా జాణవైతివి
వువిదరో యింటిలోన నుండె తనిసితిమే || పల్లవి ||

చనవరివౌదువే సంగడిఁగూచుందానవు[2]
ననిచెనే మీ పొందులు నవ్వే రిద్దరు
యెనసి మేమైతేను యింతేసి నేరమైతిమే
మొనసి పెండ్లాడినందె మొగిఁ దనిసితిమే || సవ ||

పొందైనదాన వౌదువే పూనుక వచ్చేవు నీవు
ముందే చుట్టాలవుదురే మొక్కులాడేరు

---

[1] 'రేసులు వుట్టించకువే' వ్రాయుటగాని తప్పు (కా.శ్రీ.)
[2] ఉన్న+దానవు = ఉందానవు (కా.శ్రీ.)

పందేలు వేసి నీవలె బయలీఁదించ మైతిమె.
కందువఁ గంకణములు గట్టి తనిసితిమే || సవ ||

బత్తిగలదానవె పైపై సేవలు సేసేవు
పొత్తు మీకుఁ గలసునే బువ్వా ళందేరు
యిత్తల శ్రీవేంకటేశుఁ డిటు నన్ను నేలినాఁడు
హత్తి సేసలువెట్టినయందె తనిసితిమే || సవ || 328 ||

కాంబోది

పడఁతి నింతె నన్నేల పచ్చిసేసీనే
తడఁబడ నీ సుద్దులు తనకే యమరునే || పల్లవి ||

బగ్గన నాలిమగనిఁ బలకలో వా(వ్రా?)సి తెచ్చి
సిగ్గువడఁగానే నాచేతి కిచ్చీనే
యెగ్గులేక యిది దన కెవ్వతె నేర్పెనో కాని
అగ్గమైన దొరలకు నవి వోజలటవే || పడఁ ||

గబ్బియాడోమాఁటలు చిల్కలకెల్లాను నేరిపి
వుబ్బించి మాయింటికాడ నొప్పగించీనే
జొబ్బిల నే పొస్తకానఁ జూచుకొనెనోకాని
నిబ్బరపుజాణనికి నేమ మిదియటవే || పడఁ ||

చప్పుడు సగినాల మంచముపై నన్నుంచుకొని
కప్పి తలవంచుకోఁగాఁ గాఁగిలించీనే
ఇప్పుడె శ్రీవేంకటేశుఁ డెక్కడఁ దెచ్చెనోకాని
తప్పులేని ఘనునకు తగ నిదౌనటవే || పడఁ || 329 ||

రేకు 1656 ఆహిరినాట

ఇంతి నేలుకోవయ్య యిది మొదలు
వంతు(త?)లకు బెట్టీ నిదె వలపుల వెదలు || పల్లవి ||

మగువ నీకుఁ గొనెమరులు
వెగటుగఁ గాముఁ డేసె విరులు
నిగిడీ వీడెఁ గొప్ప నెరులు
తగ నీకుఁ గానుకిచ్చె తనకుచగిరులు | ఇంతి ||

సుదతి నీ కెదురంపెఁ జూపులు
తుద నొక్క టొకటిపై తో దోపులు
మదితలపోత రేపుమాపులు
కదియ కింత సేతురా కడుఁ దరితీపులు || ఇంతి |

మోవి నిండెఁ జిరునవ్వు మొలకలు
పూవకపూచె మేనఁ బులకలు
యీవేళ శ్రీవేంకటేశ యెనసితివి
సోవగా మాటలలోనఁ జుట్టకు మలకలు || ఇంతి | 330

తెలుఁగుఁగాంబోది

విరిదమ్మివాఁడేయు[1] విరహము వేఁడేయు[2]
పరగ నాతనికి పంతమియ్యరాదా | పల్లవి ||

వేఁడుకొనేవు చెలుల విభునిఁ గూరుచుమని
వేఁడుకోరాదా ఆ విభుని నీవే

[1] వాఁడి + అయు.
[2] వేఁడి + అయు.

పోఁడిమిఁ బగవట్టేవు పున్నమచందురు మీఁద
నేఁడే యీతని పాదాలు నీవు పట్టుకోరాదా || విరి ||
మరుని మీఁదుదీసి మరి మొక్కుకొనేదాన-
వరసి మొక్కఁగరాదా ఆతనికిని
బెరసి కోవిలలకు ప్రియముచెప్పేదానవు
సిరుల నాతనికే చెప్పరాదా ప్రియము || విరి ||
మంతనానఁ జిలుకతో మాటలాడేదానవు
ఇంతలో మాటాడరాదా యీతనితోనే
అంతటా శ్రీవేంకటేశుఁ డాతఁడే నిన్నుఁ గూడె
రంతు సేసేటిదానవు రతి సేయరాదా || విరి || 331 ||

పాడి

తలఁచుకోఁడుగాక తనలాగులు
ఇల రెంట దెప్పరాన ఇతనౌనా వలపు || పల్లవి ||
మనసేల రేఁచినే మర్మమేల దాఁచినే
చనుఁగవకేల చెయ్యి సారెఁ జాఁచినే
మొనసి యొకతె నురమునఁ బెట్టుకొన్నాఁడు
ననిచి యీపెయినాను[1] నగదా ఇందుకును || తలఁ ||
తరితీపేల సేసినే తమి యేల మూసినే
విరుల నేఁటికి నన్ను వేసినే
శిరసుపై నొకతెను చేరి మొక్కించుకొన్నాడు
అరసి యీపెఇనా[2]వెంగేలాడదా ఇందుకును || తలఁ ||
నన్నులనేల పొంచినే చలమేల వెంచినే
కన్నచోటనెల్లానేల గరిసించినే

---

[1] యీపె+అయినాను (కా.శ్రీ.)
[2] యీపె+ఇనా (కా.శ్రీ.)

నన్ను శ్రీవేంకటేశుఁడు నమ్మించి బుజాన మోచె
చిన్నిగోలదైనా రట్టు సేయదా యిందుకును ||తలఁ||332||

ముఖారి

అన్నియు వేసాలే మీకు నలు కేడది
మన్నించు మా ముందరనే మతకము లేఁటికి || పల్లవి ||

వుప్పతిల్ల నాకె నీవు వొకరొకరి మొకాలు
రెప్పలెత్తి చూడఁగాను రేసులేడవి
తొప్పఁదోఁగుఁ జెమటలతోడ మీసెలవుల
చిప్పిల నవ్వఁగాను చింతలేడవి || అన్ని ||

సంగతిగా మీలోమీరు సరసములాడుకొంటా
కొంగులు వట్టుకుండఁగా కోపాలేడవి
యెంగిలి మోవులతోడ యేకమై పానుపుమీఁద
సంగతిఁ బెనఁగఁగా మచ్చరములేడవి || అన్ని ||

కైవసమై యిట్లనెను కనుసన్నలకు లోలో
భావములు గరఁగఁగా పంతాలేడవి
యీవల శ్రీవేంకటేశ యెనసితిరి రతుల
చేవదేరఁ బనులెల్లా సిగ్గులేడవి || అన్ని || 333 ||

దేసాళం

అట్టేకానీ అందుకేమి అవునోయి
తొట్టివున్నది మదము దొరవౌదువోయి || పల్లవి ||

నిన్నుఁ బిలువవచ్చిన నెచ్చెలి చెక్కుపై గోరు
వున్నతి నేల తీసితివోయీ నీవు
అన్నిటా నీపాలిటికి ఆపె నేనైతినా
కన్నులార నీ సుద్దులు కానవచ్చెనోయి || అట్టే ||

చేదివ్వె తెచ్చిన నాచెలి చన్నులమీఁద-
న్నా దెస నేమో వా(వ్రా?) సితి వౌనావోయి
దాదాత నాపెకాంక్ష దానిపైఁ జూపితివా
వేదుగా నీసేఁత వెల్లవిరియాయ నోయి || అట్టే ||

చేకానుకిచ్చిన నాచెలియ మోవిమీఁద
కాకుగాఁ జేసితివట కద్దా వోయి
యీకడ శ్రీవేంకటేశ యిద్దరి మమ్మేలితివి
దీకొని నీ యాసోదాలు తెలిసితిమోయి || అట్టే || 334 ||

నాదరామక్రియ

ఎంతలేదన్నా నవి ఏల మానీని
చెంతల నీవేడుకలు చెల్లింతువుగాక || పల్లవి ||

పఱపుపై నీకు నాపె పాదములు గుద్దఁగాను
తఱితోడి వలపులు దైవారవా
నెఱి సురటి విసరి నిన్ను నిట్టే చూడఁగాను
గుఱిలేనికోరికలు గుబ్బతిలవా || ఎంత ||

వేసరక సారెసారె విడెము నీ కియ్యఁగాను
ఆసలు నీమతిలోన నల్లుకొనవా
రాసికెక్క నీతో సరసములెల్లా నాడఁగా
పోసరించి తమకము పొరిఁ బిక్కటిల్లదా || ఎంత ||

పాయక యేపొద్దు నాపె పక్కనే పండుండఁగాను
ఆయాలంటి పరవశమందదా మేను
యీయెడ శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
చాయల నీజవ్వనము సఫలము గాదా || ఎంత || 335 ||

రేకు 1657 ఆహిరి

చలమేల వద్దు వద్దు జాణఁడవు యీ పొద్దు
యెలుఁగెత్తి విన్నవించే ఇంటికి రారాదా || పల్లవి ||

మమ్ము నేల లోఁచేవు మర్మా లేల రేఁచేవు
కమ్మర మాపై నేల కాలు చాఁచేవు
తమ్మిపువ్వు కదువాఁడి దండనే వెన్నెల వేఁడి
ఇమ్ముల నింతటనైనా ఇంటికి రారాదా || చల ||

సన్నలేల చేసేవు సడి యేల వేసేవు
చన్నులపై వాఁ(వ్రాఁ?) తలేల సారె వా(వ్రా?) సేవు
చిన్నిగాలికాఁక బెట్టు చిలుకలపలుకు రట్టు
యెని(న్ని?)[1]మాయలు సేసేవు ఇంటికి రారాదా || చల ||

ఆసలేల పెట్టేవు అట్టె కొంగేల పట్టేవు
వాసికి నాపాద మెంత వడి మెట్టేవు
వేసరక నన్నును శ్రీవేంకటేశ కూడితివి
యీసుద్దులన్నియు వింటి నింటికి రారాదా ||చల||336||

నారాయణి

పులకల మొలకలపున్నమ[2] తోడనె కూడె
అలివేణి నీపతితో నాడవే వసంతము || పల్లవి ||
మాటలు తీగెలువారె మక్కువలు చిగిరించె
మూటలకొద్దినవ్వులు మొగ(గ్గ?) లెత్తెను

[1] ప్రాసభంగము.

[2] వైశాఖ శుద్ధ పూర్ణిమకు 'మొలకలపున్నమ' యని వ్యవహారము. చూ: 12 వ సంపుటము. పీఠికలో జాజర క్రింద. పుటసంఖ్య

వాఁటపు జవ్వనానకు వసంతకాలము . వచ్చె
ఆఁటదానవు పతితో నాడవే వసంతము | పుల |

చెమటరసము లూరె సిగ్గులు పూవక పూచె
తిమురుఁ దరితీపుల తేనె లుబ్బెను
క్రమమునఁ దమకముగద్దియ మదనుఁ డెక్కె
అమర నీపతితోడ నాడవే వసంతము || పుల ||

కడుగోరితాఁకులు కాయము కాయలుగాచె
బడినే కెమ్మోవిని పండు వండెను
యెడలేక శ్రీవేంకటేశుఁడిట్టె నిన్నుఁ గూడె
అడరి నీపతితోనే ఆడవే వసంతము | పుల | 337 |

పాడి

ఎందు వోయీా మనబత్తి యెప్పుడునుఁ గలదె
వొందిలిఁ గొంతదడవు వూరకుండఁగదవే || పల్లవి |

చనవుగల్గుకాంత జంకించి పతిఁ దిట్టితే
గునిసి నీవేల ఆపెఁ గోపగించేవే
వనజాక్షి! తలపోయ వారువారు నొక్కటే
వొనర నన్నీఁ జూతము వూరకుండఁగదవే | ఎందు ||

బాసలుకొన్నకామిని పైకొని పెనఁగితేను
యీాసుతోడ నడ్డాలు నీవేల వచ్చేవే
ఆసల నిద్దరికిని అన్నీ సమ్మతులే
వోసరించి తెలుతము వూరకుండఁగదవే || ఎందు ||

సిగ్గులు విడిచినాపె శ్రీవేంకటేశుఁ గూడితే
యెగ్గులు వట్టుచు నీవేల నవ్వేవే

తగ్గుమొగ్గు లేమీ లేవు తమలోన నింపులే
వొగ్గి మనములాఁ[1] గూడె నూరకుండఁగదవే ||ఎందు||338||

వరాళి

నవ్వేవారి నెఱఁగవు నాలుగుదిక్కులా నుండి
యివ్వల వాసి వద్దా ఇంతిరో నీకు || పల్లవి ||

సెలవి నవ్వులు నవ్వి చేసన్నలు సేసి
కలువపువ్వుల వేసి కాతరించేవు
వలవనిపతిమీఁద వట్టి బత్తి సేయఁగాను
కలిగినదేమే యిందు కాంతరో నీకు నవ్వే ||

ఆయములు గోర నంటి ఆరజపుమాట లాడి
కాయము చేత నిమిరి గరిసించేవు
చాయకాని కింతలేసిచవులు వుట్టించఁబోతే
ఆయెడ నేమి లాభము అతివరో నీకు || నవ్వే .

కప్పరపు విడె మిచ్చి కాఁగిటిలో రతిఁ గూడె
చిప్పిల శ్రీవేంకటేశుఁ జిమ్మి రేఁచేవు
అప్పడే నన్ను నేలె ఆతనిపైఁ గొసరఁగా
చెప్పవే కూడినదేమి చెలియరో నీకు నవ్వే 339 ||

మాళవిగౌళ

నూటిగాఁ దప్పక మోము చూడవయ్యా
చాటున నీ విందుకెంత జడిసివుండేవు || పల్లవి ||

---

[1]'మనములాన్' అనునది 'మనములన్' అనుటకు సంగీత దీర్ఘము కావచ్చు. లేక 'మన-ములోన్' అనియైనా వుండవచ్చు.

జిగిమించు సిగ్గులేల సెలవుల నవ్వులేల
మగువతో మొగమెత్తి మాటాడరాదా
మొగనక్కలకు నిన్ను యేమీ నన్నది గాదు
నిగిడి ఇంటిలోనే నీవేల లోఁగేవు ॥ నూటి ॥

ముంగిటివెరవులేల మొగమోట యింతయేల
అంగన యిచ్చినకాను కందుకోరాదా
వెంగేనకు నిన్ను నీకై పైస రట్టుసేయదు
సెంగట నీ విందుకేల చింతించుకొనేవు ॥ నూటి ॥

బట్టబయు లీఁధనేల భావించుకొననేల
గుట్టుతో నాపె నిట్టె కూడఁగరాదా
రట్టుగా శ్రీవేంకటేశ యిట్టె యాపె పంగించదు
మట్టుతో నేలితి వనుమానించనేమిటికి ॥ నూటి ॥ 340 ॥

పాడి

ఇంకనేలే మరఁగులు ఇన్నియునుఁ దేటపడె
వంకించి నివ్వెరగులు పడనేలే ॥ పల్లవి ॥

పొందైనయాపె సుద్దులు బొంకక చెప్పమంటేను
అందగారిమాటలేల ఆడీనే తాను
విందమంటా నే ననేకవేడుకతో నుండఁగాను
చెంది యందరిలోఁ దాను సిగ్గులు వడుదురా ॥ ఇంక ॥

పెల్లున నాపె నిందుకుఁ బిలిపించుకుండఁగాను
చెల్లఁబో వట్టిగుట్టే సేసీనే తాను
చల్లఁగా నిద్దరిఁ జూచి సంతోసించుకొందమంటే
పల్లదానఁ దలవంచి పరాకున నుందురా ॥ ఇంక ॥

చెలరేఁగి యీపెచేత సేసలు వెట్టించగాను
నలువంకఁ జూచి యేల నవ్వీనే తాను
యెలమి శ్రీవేంకటేశుఁ డిటు తానే నన్నుఁ గూడె
వలపు పొగడఁగాను వద్దందురా || ఇంక | 341 ||

రేకు 1658 మాళవి

నిన్నమాపే తనకు నేను లోనసరే
యెన్ని చేసినాఁ జేసె ఇఁకనేలే వెలుపు | పల్లవి ||

పొలఁతు లిందరు దను పోది సేసి పొగడఁగా
అలయుచు నే వెంగేలాడే దాననా
పలుమారు వద్దివారు బత్తులు సేయఁగాను
నెలఁత నే నొక్కతెనే నిష్ఠూరినా | నిన్న ||

ఇంటికాడిసతులెల్లా యిచ్చకము సేయఁగాను
జంటనుండి నేనే కడుఁ జెండి పోరేనా
వెంటనే చుట్టరికాలు వీరెల్లాఁ జెప్పఁగాను
గొంటరితనాన నేను గొరబు సేసేనా || నిన్న ||

సేసవెట్టినవారెల్లా చేకొని పంతాలియ్యఁగా
యీసున నేనే యెలయించే దాననా
ఆనల శ్రీవేంకటేశుఁ డట్టె తా నన్నుఁగలసె
పొసరించి తనకు నే బుద్ధి చెప్పేదాననా|| నిన్న || 342 |

మంగళకౌశిక

ఎక్కడెక్కడోసుద్దుల కెంత సేసేరు
నిక్కి యీపెఁ జూచితేను నింద నీపై వేయురా || పల్లవి ||

జవ్వనితో నీ వొకసన్న సేసితివంటాను
రవ్వలుగా నాడేరు రమణులెల్లా
వువ్విళ్లూర నీవుగన వొద్దఁ బెట్టుకుండితేను
చివ్వన సోబానఁ బాడి సేసవెట్టకుండేరా ‖ ఎక్క ‖

ఆపెమీఁద నీ చూపు లటు గొంత నాటెనంటా
మూపులు మూఁడై కొంగులు ముళ్లు వేసేరు
యేపునఁ దొడపై నీవు యీపె నెక్కించుకొంటేను
కాఁపురపు బాసికాలు కట్టకమానేరా ‖ ఎక్క ‖

పమ్మి యీపెపై నీవు పాదాలు చాఁచితివంటా
దిమ్మరైఁగి ఇందరు నీదేవు లనేరు
ఇమ్ముల శ్రీవేంకటేశ యేలితివి మమ్ము నిట్టె
కమ్మర నందురును నీ కైవశమే యనరా‖ ఎక్క ‖ 343 ‖

బౌళి

కొమ్మ కెంత ఆసోదమో కొలువులు సేయవచ్చె
రమ్మని చేరఁబిలిచి రతిసేయరాదా ‖ పల్లవి ‖

చుట్టి చుట్టి నీతో నాకె సుద్దులు చెప్పఁగ వచ్చీ
బట్టబయలెమ్మెలు చూపఁగ వచ్చీని
గుట్టుతో నుండఁగా నీకు కొప్పులు వెట్టఁగవచ్చీ
అట్టె లోనికి బిలిచి ఆదరించరాదా ‖ కొమ్మ ‖

కమ్మటి నింటిలో నెల్లా కాఁపురాలు దిద్దవచ్చీ
చిమ్మిరేఁచి ఇచ్చకాలు సేయవచ్చీని
తమ్మిపువ్వు గానుకిచ్చి తలఁపులు చెప్పవచ్చీ
సమ్మతించి ఇయ్యకొని చనవియ్యరాదా ‖ కొమ్మ ‖

చెలరేఁగి యీపెచేత సేసలు వెట్టించగాను
నలువంకఁ జూచి యేల నవ్వీనే తాను
యెలమి శ్రీవేంకటేశుఁ డిటు తానే నన్నుఁ గూడె
వలపు పొగడఁగాను వద్దందురా । ఇంక 341 ॥

రేకు. 1658 మాళవి

నిన్నమాపే తనకు నేను లోనసరే
యెన్ని చేసినాఁ జేసె ఇఁకనేలే వెఱపు । పల్లవి ।

పొలఁతు లిందరు దను పోది సేసి పొగడఁగా
అలయుచు నే వెంగేలాడే దాననా
పలుమారు వద్దివారు బత్తులు సేయఁగాను
నెలఁత నే నొక్కతెనే నిష్ఠూరినా । నిన్న ।

ఇంటికాడిసతులెల్లా యిచ్చకము సేయఁగాను
జంటనుండి నేనే కడుఁ జెండి పోరేనా
వెంటనే చుట్టరికాలు వీరెల్లాఁ జెప్పఁగాను
గొంటరితనాన నేను గొరబు సేసేనా ॥ నిన్న ॥

సేసవెట్టినవారెల్లా చేకొని పంతాలియ్యఁగా
యీసున నేనే యెలయించే దాననా
ఆసల శ్రీవేంకటేశుఁ డట్టె తా నన్నుఁగలసె
పోసరించి తనకు నే బుద్ధి చెప్పేదాననా॥ నిన్న । 342 ।

మంగళకౌశిక

ఎక్కడెక్కడోసుద్దుల కెంత సేసేరు
నిక్కి యీపెఁ జూచితేను నింద నీపై వేయురా ॥ పల్లవి ॥

జవ్వనితో నీ వొకసన్న సేసితివంటాను
రవ్వలుగా నాడేరు రమణులెల్లా
వువ్విళ్లూర నీవుగన వొద్దఁ బెట్టుకుండితేను
చివ్వన సోబానఁ బాడి సేసవెట్టకుండేరా || ఎక్క ||

ఆపెమీఁద నీ చూపు లటు గొంత నాఁటెనంటా
మూపులు మూఁడై కొంగులు ముళ్లు వేసేరు
యేపునఁ దొడపై నీవు యీపె నెక్కించుకొంటేను
కాఁపురపు బాసికాలు కట్టకమానేరా || ఎక్క ||

పమ్మి యీపెపై నీవు పాదాలు చాఁచితివంటా
దిమ్మరై రేఁగి ఇందరు నీదేవు లనేరు
ఇమ్ముల శ్రీవేంకటేశ యేలితివి మమ్ము నిట్టె
కమ్మర నందురును నీ కైవశమే యనరా|| ఎక్క || 343 ||

బౌళి

కొమ్మ కెంత ఆసోదమో కొలువులు సేయువచ్చె
రమ్మని చేరఁబిలిచి రతిసేయరాదా || పల్లవి ||

చుట్టి చుట్టి నీతో నాకె సుద్దులు చెప్పఁగ వచ్చి
బట్టబయలెమ్మెలు చూపఁగ వచ్చిని
గుట్టుతో నుండఁగా నీకు కొప్పలు వెట్టఁగవచ్చి
అట్టె లోనికి బిలిచి ఆదరించరాదా || కొమ్మ ||

కమ్మటి నింటిలో నెల్లా కాఁపురాలు దిద్దవచ్చి
చిమ్మిరేఁచి ఇచ్చకాలు సేయువచ్చిని
తమ్మిపువ్వు గానుకిచ్చి తలఁపులు చెప్పవచ్చి
సమ్మతించి ఇయ్యకొని చనవియ్యరాదా || కొమ్మ ||

చలరేఁగి చలరేఁగి[1] సేవలు సేయఁగవచ్చి
మొలకనవ్వులు నవ్వి మొక్కవచ్చీని
యెలమి నన్నేలితివి యిప్పుడే శ్రీవేంకటేశ
బలిమి నాపెనుఁ గొంత పనిగొనరాదా|| కొమ్మ || 344 ||

భైరవి

నెలఁతరో రమణుని నేరమెంచనేఁటికే
చలము సాదించవచ్చే సతులకుఁగాక || పల్లవి ||

మగనాలికేటికే మంకుఁదనాలవొట్లు
తెగనాడే వీరిడికత్తెలకుఁగాక
మొగమోటదానికేలే మొనగోరితాఁకులు
అగడైనరతుల గయ్యాళిదానికిఁగాక || నెలఁ ||

గుట్టుతోడిదానికేలే గొరబు బొమ్మజంకెలు
రట్టడితనముల కరాలికిఁగాక
చుట్టపుదానికేలే సూదుఁబాడు సొలపులు
దిట్టతనమున నవ్వేతెక్కలికిఁ గాక || నెలఁ ||

పెండ్లికూతురుకేలే పెనఁగొన్న పంతములు
ధండితనాలను మేనదానికిఁగాక
అండనే శ్రీవేంకటేశుఁడాతఁడే నిన్నుఁ గూడె
బెండుసేయ నీకేలే పెరవారికిఁ గాక || నెలఁ | 345 ||

దేవక్రియ

తానేతలఁచుకొని దయఁ జూచీని
ఆనించి కానుకలెల్లా నందియ్యరే || పల్లవి ||

---

[1] చెంరేఁగి చెంరేఁగి (తా.ప్రే.)

మాటల ప్రేమిసేసీ మచ్చికగలితేఁ జాలు
పాటించి రమణుఁడే పంతమిచ్చీని
గాఁటాన నాతనినేల గాసిసేసేరే మీరు
చీటివా(వ్రా?)సి తనబాస చేతికియ్యరే ॥ తానే ॥

నడతప్రేమిసేసీ నమ్మిక గలితేఁ జాలు
విడువక తానే వచ్చి వేఁడుకొనీని
వడిఁబెట్టి మీరేల వట్టిదూరులు దూరేరే
ముడె[1]గట్టి తన నవ్వు ముంగిటనే పెట్టరే ॥ తానే ॥

తివనతప్రేమిసేసీ తానే కూడితేఁ జాలు
యివల శ్రీవేంకటేశుఁ డిట్టె యేలీని
తవిలి యీతనినేల తగవులఁ బెట్టేరే
జవకట్టి తనమేలు చాటి చెప్పరే ॥ తానే ॥ 346 ॥

నాదరామక్రియ

మంచివాఁడవయ్య నీవు మమ్మేల రట్టు సేసేవు
ముంచి నీకు మొక్కేము మన్నించవయ్యా యిపుడు ॥పల్లవి॥

పలికినట్టే నీతోఁ బలుకుమనేవు నన్ను
మెలుఁత కింతేసి మందెమేళమేఁటికి
బలిమితో వసంతము పైఁజల్లుమని యాడేవు
వలపులు గనమైతే వరుసదప్పదురా ॥ మంచి ॥

సరికి బేసికి నీతో సారెఁ బెనఁగు మనేవు
తరుణిని నాకింత వుద్దండాలేఁటికి

[1] ముడెగట్టి=మూటగట్టి (ముడియునట్లుగా కట్టి) కావచ్చు.

వరగ బాఁజాలాడి పంద(దె?)ము గొనమనేవు
మురిపెము గనమైతే మొక్కళము లెంతురా ॥ మంచి ॥

మెట్టినట్టి నీపాదము మెట్టుమనేవు నన్నిటు
పట్టపురాణి నాకింత పంతమేఁటికి
యిట్టె శ్రీవేంకటేశ యెనసితివి రతుల
చుట్టరికము గలితే సొంట్లు సోదింతురా॥ మంచి ॥ 347 ॥

రేకు 1659 భూపాళం

నావంక దోసము లేదు నలినాక్షులాల మీరు
కేవలమై ఇందుకు సాకిరినుండీ ఇపుడు ॥ పల్లవి ॥

విందులు[1] చెప్పవచ్చిన వెలది మోవి తీపంటా
అందుకొని చవిగొనీ నదివో తాను
ఇందు కిట్టె తమయక్క యెరిఁగితే నేమియును
ముంద రెరఁగఁడు తాను మొక్కలీఁడు చూడరే॥ నావం ॥

నిమ్మపండ్లు చేతికీరే గానికియ్యఁగా నాచన్నుఁ
నిమ్మపండ్లు మంచివంటా నిక్కి తిసీనే
వుమ్మడి నీ సుద్దులు మాయమ్మ వింటే నేమియును
కొమ్మలాల యీతఁడు కక్కూర్తికాఁడు గదరే ॥ నావం ॥

చేరి పిల్వవచ్చినచెచ్చెలి తనపేదుకంటా
యీరీతి నన్ను శ్రీవేంకటేశుఁడు గూడె

[1] ఈ చరణములన్నిటిలో మూడవ పాదమందు వరుసగా "యెరిఁగితే, వింటే, వింటే" అన్నవి చెలికత్తెవాక్యములు. దానికి తరువాతి "ఏమి" అనునది నాయకుని మాట. చేదర్థములకు ముందున్నవాక్యములన్నీ నాయకుని గడుసుదనమును తెలిపే చేతలుగలవి.

సారె నిది మాయేలికెసాని వింటే నేమియును
కారుకొన్నజాణకాఁడుగదరె నేఁగిసాఁడు॥ నావం ॥ 348. ॥

ధన్నాసి

ఇక్కడ నేమి సేసేవు ఘెంతవని గద్దు నీకు
గక్కన నాపెమేలు కందువు రారాదా ॥ పల్లవి ॥

చెక్కుచేతితోడిచింత చిరిచేఁదులవంత
ముక్కుమీఁది వేలు మరుముంగిటివాలు
అక్కజపుతలపోఁత అజుఁడు వా(వ్రా?)సినవా(వ్రా?)త
చొక్కపు నీసతిలాగు చూతువు రారాదా ॥ ఇక్క ॥

తప్పక చూచేటి చూపు తడఁబాటుతోదోపు
ముప్పిరిశిరసువంపు మోచిదింపు[1]
చిప్పిల సిగ్గులమొక్కు చిత్తజుఁ డిడిన చిక్కు
చొప్పగ నీఇంతిలాగు చూతువు రారాదా ॥ ఇక్క ॥

చెదరునిరిఁగురులు చిమ్ముఁగూటవుగురులు
పొదిగొన్న అడియాస వూఁచినసేస
యిదివో శ్రీవేంకటేశ యింతలో బెండ్లాడితివి
సుదతి, నీదేవిలాగు చూతువు రారాదా ॥ ఇక్క ॥ 349 ॥

గౌళ

ఎన్నిలేవు నీవిద్య లేమి సేసేది
ఇన్నిటా నీ మోహము నా యెడనే వూసేవు ॥ పల్లవి ॥

సందడించే వూడిగపు సతులెల్లా నుండఁగాను
గొందినుండి నన్ను నేల కొంగువట్టేవు

---

[1] మోచిదింపు='బరువుదించుట' కావచ్చు.

విందలకు వెఱచేవా నేమము నీకున్నదా
ఇందులో నీ పెద్దరిక మిప్పుడే చూపేవు || ఎన్ని ||

కప్పములు దెచ్చుకొన్న కాంతలెల్లా నుండఁగాను
చిప్పిల నామీఁదనేల చేయి చాఁచేవు
తప్పఁగులము లెంచేవా తగురూపాలు చూచేవా
ముప్పిరి నీ దొరతనములు పచారించేవు || ఎన్ని ||

కోరి కొలువులు సేసే కొమ్మలెల్లా నుండఁగాను
పేరుకొని వచ్చి నన్నే పెండ్లాడేవు
యీరీతి శ్రీవేంకటేశ ఇంతేసి విచారించేవా
గారవించి నన్నుఁ గడు కాఁగిట నించేవు|| ఎన్ని || 350 ||

శుద్ధవసంతం

చెప్పఁగదె మీసుద్దులు చెవులార వినేము
తప్పక వలపులెల్లా తారుకాణ వచ్చెనా || పల్లవి ||

వేఁగినంతా నేకతాలు విభునితో నాడితివి
చేఁగదేర విడేలు సేసితివి
యీగతిఁ జుట్టరికా లిద్దరికిఁ గలసెనా
భోగపురతులకెల్లా పొంతనాలు గూడెనా || చెప్పఁ ||

యెదురుబడి నుండి యింపులుగా నవ్వితివి
మొదలఁ జూచుకొంటిరి మొకమొకాలు
సదరాన మీలో మీకు సగినాలు లెస్సాయనా
మదనతంత్రముల మీమనసు లెనసెనా ||చెప్పఁ||

గక్కనఁ శ్రీవేంకటేశుఁ గాఁగిలించుకొంటివి
చిక్కించుక సేవలెల్లాఁ జేసితివి
యిక్కువ నీతఁడె నన్ను యిచ్చగించి రతిఁగూడె
చొక్కపు మీపెండ్లికి సోబానఁ బాడిరా॥ చెప్పఁ ॥ 351 ॥

హిందోళం

నీకే తెలుసునే నెలఁత యీ గరిమలు
దాకొని నీలోనీవే తలఁచుకోఁగదవే ॥ పల్లవి ॥

పిలిచి యాతనిముందు పేరుకుచ్చి దూరనేల
వెలయఁగ నంతలోనే వేఁడుకోనేలా
చలువయు వేఁడియును సరి నొక్కచో నుండునా
చలరేఁగి మరుఁడు చేసినచేఁతగాక ॥ నీకే ॥

పిక్కటిల్లఁ దొలిసారి బీరములాడఁగనేల
పక్కన నీవాతనికి పంతమీనేలా
నెక్కొని చీఁకటియు వెన్నెలాఁ గూడించవచ్చునా
చిక్కించుక మరుఁడు చేసినచేఁత గాక ॥ నీకే ॥

పొదిగి శ్రీవేంకటేశుఁ బొం దెలయించనేల
ముదమున నింతేసి మొక్కఁగనేల
కదిసి కల్లా నిజము గాడిఁగట్టవసమా
చెదరక మరుఁడు చేసినచేఁత గాక ॥ నీకే ॥ 352 ॥

సాళంగనాట

అవులేవే యెమ్మెలేమి ఆడుకొనేవే
చివురైన మీఁద మరి చేవగాకపోదు ॥ పల్లవి ॥

నగవచ్చుఁగాని మరి నగినట్టే తమలోన
  శిగిమీరఁ బొందులు సేయరాదు
మొగమోటలుఁ గలవు ముంచి యంకెకు రాకుంటే
  జగడు సేసేకోపము లణఁచఁగరాదు || అవు ||

మాటలాడవచ్చుఁగాని మాటలాడినట్లానే
  మేటియైన రతులను మెప్పించరాదు
పాటించి మొక్కఁగఁదగు పంతములు మీరితేను
  నీటునఁ జొట్టరికాలు నెరపఁగరాదు || అవు ||

పెనఁగఁగవచ్చుఁగాని పెనఁగినయట్లానే
  చనవులు చెల్లించి జరపరాదు
యెనసితివి శ్రీవేంకటేశు కరుణయు మించె
  ననునేలె నీతని మానఁగ నిఁక రాదు || అవు || 353 ||

రేకు 1660 ఆహిరి

నీవిభుఁడు నిన్నుఁ జూచి నివ్వెరగుతో నున్నాఁడు
  వేవేగఁ గాఁగిలించవే మోహనాంగి || పల్లవి ||

తియ్యనిమాటలతోను తేనెలేల చిందేవే
  చయ్యాటపు సణఁగులచక్కెరబొమ్మ
నెయ్యపు చన్నుల పైఁడి నిగ్గులేల దులిపేవే
  పుయ్యాల మంచము మీఁద నో మెరుఁగుఁబోఁడి || నీవి ||

పువ్వుల తురుములోను పుప్పొడి యేల రాల్చేవే
  నవ్వుల మొల్లల మోహనపు లతిక
జవ్వనపు మదమున జాజర లేలాడేవే
  రవ్వలైన వసంతపు రాజీవనేత్రి || నీవి ||

వడిగా నిట్టూర్పుల వాసన లెంత నించేవే
కడుఁ జల్లఁదనమున కప్పురగంది
అడరి శ్రీవేంకటేశుఁ డాతఁడే నిన్నేలినాఁడు
కడఁగి యేలలసేవే[1] కరికుంభ జఘన || నీవి || 354||

మంగళకౌశిక

ఈ సుద్దు లెఱుఁగుదునా యిల్లాల నేను
నాసరున నుండి యేమి నవ్వేవు నీవు || పల్లవి ||
నేమముతోఁ గాచుకుండి నీ కొలువు సేసె నీకె
యేమి వోజలు నేర్పెనో యిందాఁకా నీకు
గామిడివి నీవు దొల్లె కతలకారి యాపె
నామోము చూచి యేల నవ్వేవు నీవు || ఈసు ||
చనవరై పొస్తకాలు చదువుతానుండె నీకె
మనసెందు మరపెనో మచ్చికె నీకు
యెనయ నాసోదకాఁడ వేల యింపులాఁడి యాకె
ననిచి నాతో నేమి నవ్వేవు నీవు || ఈసు ||
పానుపుపై నీవుండఁగా పాదాలు పిసికె నీకె
పూని యెంతలయించెనో పొందుల నీకె
అనుక శ్రీవేంకటేశ అట్టె నన్నుఁ గూడితివి
నానఁబెట్టి నాతో నెంత నవ్వేవు నీవు|| ఈసు || 355 ||

గుజ్జరి

మంచివానితో నింత మంకులేఁటికి
కంచము పొత్తు గలసి కైకొనఁగరాదా || పల్లవి ||

---

[1] ఏల+అలసేవే

పట్టపుదేవులనంటా పాయపుదాననంటా
అట్టుగా దూరనేలే యాఁడి పతిని
గుట్టుతోడివాఁ డతఁడు గుణము కోటిసేసును
చుట్టరికమే నెరపి సొంపు మీరరాదా | మంచి ||

అయ మెఱుఁగుదునంటా అతఁడు బాసిచ్చెనంటా
చేయివట్టి తియ్యనేలే చెలువునిసీ
దాయగాఁ డతఁడు మంచితనమే నిలువెల్లా
చాయసేసుకొని మోవి చవిచూపరాదా | మంచి |

భావ మెఱుఁగుదునంటా పచ్చిగాఁ గూడితినంటా
కావరించనేలే శ్రీవేంకటేశ్వరుని
యీవల నన్నేలినాఁడు యీతనికి సరిలేరు
వావులు గలయఁజెప్పి వద్ద నుండరాదా|| మంచి || 356 ||

రామక్రియ

వనితలతోనేల పట్టెగుట్టు
చనవిచ్చితే వలపు చవ్వనయ్యీనా || పల్లవి ||

చెక్కు నొక్కినవాఁడవు సేసవెట్టితే నేమాయ
తక్కక నిమిఁదట తప్ప మోచినా
మొక్కరించుకొన్నవాఁడవు మోవి ఇచ్చితే నేమాయ
వెక్కసపు నీ పంతము వెలితయ్యీనా || వని ||

కరఁగించినవాఁడవు కాలుదొక్కితే నేమాయ
వొరయ నీగుణము వేరొక్కటయ్యీనా
సరి నవ్వినవాఁడవు చన్నులంటితే నేమాయ
గరిమఁ జుట్టరికము గడ్డెము వేసేరా || వని ||

పెండిలాడినవాఁడవు పెనఁగితే నేమాయ
దుండగవుఁదమకాన దొమ్మిసేసేరా
అండ శ్రీవేంకటేశ నీ వటు మెచ్చితేనేమాయ
కొండుకపాయపు నిన్ను కొంగువట్టేరా ॥ వని ॥ 357 ॥

వరాళి

నీకే[1] తెలుసు నివి నీవు చేసిన చేఁతలు
జోకతే నీ మహిమలు చూడమఱచితిని ॥ పల్లవి ॥

చెక్కులమెఱుఁగు చూచి చిత్తానఁ దలఁచుకొంటా
ఘుక్కువ నీ కొప్పు చూడ మఱచితిని
చక్కని నీమోవి చూచి సంతోసానఁ దనివొంది
చొక్కపు నీగళరేఖ చూడమఱచితిని ॥ నీకే ॥

కచ్చుపెట్టి నీ నుదుటి కస్తూరి నామము చూచి
మచ్చపు నీమోవి చూడ మఱచితిని
అచ్చపు సింగారాల నమరిన రూపు చూచి
చొచ్చి నీమేను సోదించచూడ మఱచితిని ॥ నీకే ॥

నెట్టుకొన్న కళలతో నీనిలువెల్లాఁ జూచి
మట్టున నీ బుజాలు చూడమరచితిని
ఇట్టె శ్రీవేంకటేశ యిటు నిన్నుఁ గూడి చూచి
చుట్టి చుట్టి మర్మాలెత్తి చూడ మఱచితిని॥ నీకే ॥ 358 ॥

పాడి

మాకేలయ్యా ఇంత నీతో మారుకొనను
చేకొని ఇట్టె అందాలు సేసుకొంట గాక ॥ పల్లవి ॥

[1] ఇది ఒకపాటి అధ్యాత్మ కీర్తనలతో వుండదగినది.

చెక్కులపై చెమటలు చిగిరింపుఁ బలకలు
యెక్కడి[1] వనెడిగితే నేమందువో
ముక్కున నిట్టూరుపులు ముంచిన మోముకళలు
నెక్కొనె నీకనియుంటే నీచిత్త మెట్టుందునో || మాకే ||

కనుఁగొనల నిద్రలు కాయముపై యలపులు
ఘనమాయనంటే నెంత కాఁతాళింతువో
వెనుకొన్న సన్నలును వేవేలు తమకములు
పెనగొనీనంటే యెంత బీరములాడుదువో | మాకే ||

పెదవిపై వసివాడు పిక్కటిలుఁ బరాకులు
యిదివోయని చూపితే నెంత మెత్తువో
అదన శ్రీవేంకటేశ అట్టె నన్నుఁ గూడితివి
కదిసి గరిసించితే కైవస మెట్టాదువో || మాకే || 359 ||

రేకు 1661 దేవగాంధారి

పలుకులు[2] నేర్చితివే పడఁతి
పలుకులు కప్పురపుభరణిలో నున్నవి || పల్లవి ||

విన్నపము చేసుకోవే విభునికిని తాల్లె
విన్నసుద్దు లిఁకనేలే వేమారును
సన్నలైనాఁ జూపవే సముకానను
సన్నలు వెట్టుదురా సారె వలపులకు | పలు ||

మొక్కవే చేతులెత్తి ముమ్మారును
మొక్కలీఁ డతఁడు చూడ మొగమెత్తినా

[1] ఎక్కడివి+అని+అడిగితే.
[2] ఇది వాకోవాక్యము.

మిక్కిలి కాఁగిలించవే మేటివిభుని । యివె
మిక్కిలి తీరిచెనే యిమ్మెయిఁ జనుజక్కవలు ॥ వలు ॥

బంతికిఁ బిలువవే నీపతిని । నేఁడు పూ-
బంతినే వేటులాడితి బలుమారును
చింతదీరఁ గూడితివి శ్రీవేంకటేశు-
చింతనీడ చల్లఁగదె చెప్పరే మీరు ॥ వలు ॥ 360 ॥

తెలుఁగుఁగాంబోది

మగువభావము చూచి మన్నించవయ్యా
వెగటుగా మోవితేనె విందువెట్టీని ॥ పల్లవి ॥

చెక్కుమీఁదఁ జేయివెట్టి సెలవుల నవ్వు నవ్వి
తక్కక తనమోహము దాఁచీఁ జెలి
వక్కనఁ బాపట దువ్వి వరాకులు పచరించి
గక్కనఁ దనసిగ్గులు గాదెఁ బోసీని ॥ మగు ॥

వాలుకరెప్పలు వంచి వదనానఁ గళరేఁచి
చాలా నీపైఁ దమకము జరపీఁ జెలి
తాలిమి నిట్టూర్పు చల్లి తలపోఁతలెల్లాఁ బెంచి
వోలిఁ దనయాసలెల్లా వొడిఁగట్టుకొనీని ॥ మగు ॥

పయ్యద జారఁగఁదీసి పలుమారుఁగాఁగిలించి
నెయ్యమెల్లా నీమీఁద నెరపీఁజెలి
యియ్యెడ శ్రీవేంకటేశ యేలితివి యీకె నిట్టె
చయ్యన రతులెల్లాను చట్టి సేసీని ॥ మగు ॥ 361 ॥

గౌళ

ఇంతటివాఁడవయ్యా నిన్నెట్టు గెలువఁగవచ్చు
కాంతల భ్రమఇంచేకనుకట్టువాఁడవు || పల్లవి ||

ముప్పిరి హస్తలాఘవములనే ఇంతి చన్నుల
చిప్పగతులాడేటి సిద్ధుఁడవు[1]
తప్పక మదనమంత్రాలనే చెమటవాన
రప్పించనేరిచిన ఇంద్రజాలపువాఁడవు || ఇంత ||

పలుమణులు సోఁకించి పడఁతిమైఁ బులకలు
వెలయఁగ మొలపించే విద్యవాఁడవు
పలచని కొనగోరిబదనికలు సోఁకించి
కళలు రేఁచి చొక్కించేగబ్బిటొళికాఁడవు | ఇంత ||

చిత్తజభూతము బంపి చెలుల నాకరిషించి
తత్తరించి కూడేటి భూతనాథుఁడవు
మత్తిలి శ్రీవేంకటేశ మన్నించితి విటు నన్ను
వుత్తమ వినోదాల యోగిపురుషుఁడవు | ఇంత || 362 ||

భైరవి

ఎంచ నెట్టు వచ్చు నమ్మ ఇలమీఁద నీకొత్తలు
పంచశరు బలములే భామ సింగారములు || పల్లవి ||

తామరల విరులపైని తగుశాలిగర్భములు
ఆ మీఁద నరఁటులును అంగజు తేరు
చీమకదొంతరకొన సింహపుఁగౌదమ వా(వ్రా?)లె
యేమని పొగడవచ్చు నింతిసింగారములు | వించ ||

---

[1] ఈ సిద్ధుడు విప్రవినోదియా?

జక్కవల సరుసనే జంటతామరతూండ్లు
అక్కడ శంఖముమీఁద నమరెఁ బోక
చొక్కపు చిగురులును జోడైన యద్దములు
ఢొక్కువల కెక్కుడాయ నింతి సింగారములు || ఎంచ ||

ఇరవై సంపెఁగపువ్వు ఇరువంక శ్రీకార్ధాలు
అరచంద్రుఁడుఁ దుమ్మిద లన్నిటిమీఁద
నిరతి శ్రీవేంకటేశ నీకాఁగిటిలోపల
గరిమఁ గీర్తన కెక్కె కాంత సింగారములు ||ఎంచ||363||

ఆహిరి

ఆనతియ్యవే మాతో నానతిమన్ననలెల్లా
వూని సంతోసాన నిన్నుఁ బొగడేము గాని || పల్లవి ||

జల జలఁ జెమరించె జాజుకొనఁ బులకించె
తలఁపులోనివలపు దాఁచనేఁటికే
కళలు మోమున రేఁగె కానవచ్చెఁదమకము
చెలుల మింతే మాతో సిగ్గువడ నేఁటికే || ఆన ||

కొప్పు గదువెడఁజారె గురుతు లాడాడ నిండె
చిప్పిల నేఁడే పరాకుసేయనేఁటికే
దప్పిదేరెఁ బెదవుల దగదొట్టె నూర్పుల
యెప్పుడును నీవారమే యిఁక నేలే మఱఁగు || ఆన ||

కన్నుల నిద్దుర దేరె గందపు బేంట్లు రాలె
సన్నలా చాయలా వట్టిసట లేఁటికే
యిన్నిటా శ్రీవేంకటేశుఁ డిదివో నిన్నుఁ గూడె
యెన్న నూడిగపువార మిఁక వేసాలేఁటికే || ఆన || 364 ||

రామక్రియ

చెల్లఁబో[1] సిగ్గు లేదటె చెల్లెల
అల్లన నిన్నెంచుకోవే అక్కరో నేఁడు ॥ పల్లవి ॥
నేసకాప్పేల వదలె చెల్లెలా
ఆసుద్ది బావ నడుగు మక్కరో నీవు
నేసితివే బలుచేఁత చెల్లెలా
ఆస నీవంటిదే కాదా అక్కరో నాకు ॥ చెల్లఁ
చెంది నిన్ను నమ్మితిఁగా చెల్లెలా
అందుఁ బాలు గద్దు గదె అక్కరో నాకు
చిందువందాయ వావులు చెల్లెలా
అంది నీమారే నేను అక్కరో నేఁడు చెల్లఁ
చిన్నదానవంటా నుంటిఁ జెల్లెలా
అన్నిటా నీవే పెంచితి వక్కరో నన్ను
చిన్నలు నీమేన నిండెఁ జెల్లెలా
అన్నిటా శ్రీవేంకటేశుఁ డక్కరో కూడెనో చెల్లఁ ॥365

రేకు 1662 సౌరాష్ట్రం

నీవంటివారమే కామా నేమెల్లా నింత నేసేమా
కావరించి కడునేల గయ్యాళించేవే ॥ పల్లవి
సిగ్గువడ్డదానవు శిరసు వంచుకుండఁగ
వొగ్గి పతితోనేల వొడ్డారించేవే
వెగ్గళించి ఇవేఁ గొన్నివేసాలు నేసేవుగాక
యెగ్గులేని సతులకు నివి వోజలటవే ॥ నీవంటి ॥

[1] ఇది అక్కా చెల్లెండ్ల సంవాదము. ఇద్దరికీ శ్రీవేంకటేశుడే నాయకుడు.

పంతపుదానవు నీ వప్పటి గుట్టు చూపక
కాంతుని నింతేసి యేల గరిసించేవే
యెంత లేదు ఇవిఁ గొన్నియెమ్మెలు నేసేవుగాక
ఇంతలోఁ జూచినవార లిది మెత్తు రటవే || నీవంటి ||

వొట్టు వెట్టుకున్నదాన వూరకే వుండుటగాక
కిట్టి శ్రీవేంకటేశుఁ గాఁగిలింతురటే
గట్టిగా న న్నితఁ డేలె కతలు చెప్పేవుగాక
యిట్టె సవతులకు నింత దగునటవే || నీవంటి || 366 ||

రామక్రియ

ఈతని గెలుచుటకు నిదే వుపాయము
నీ తగవులెల్లాను నెరపవే నీవు || పల్లవి ||

మనసు వచ్చినప్పుడు మాటలాడీఁగాని తాను
మునుప నాతనికిని మొక్కవే నీవు
ననుపైనవేళను నవ్వులు నవ్వీఁగాని
వొనరఁగ వద్దనే గూచుండవే నీవు || ఈత ||

యితవైతేఁ గనక తా నింటికి వచ్చీఁ గాని
చతురత నేసలు చల్లవే నీవు
తతిగాని మోవితిపు తానే చూపీఁగాని
మితిమీరఁ బొగడుచు మెచ్చవే నీవు || ఈత ||

తమకము రేఁగితేను తానే పెండ్లాడీఁ గాని
అమర నాతని గోర నంటవే నీవు
సమరతి శ్రీవేంకటేశ్వరుఁ డిదె నిన్నుఁ గూడె
సముకాన చేఁతలు పచారించవే నీవు || ఈత || 367 ||

ముఖారి

ఇంకానేల వట్టియాన లేమిటికిఁ బెట్టేవు
అంకెఁ జూచితే గురుతు లద్దములో నున్నవి || పల్లవి ||

యీతల నాపై నీవు యెదిరించినప్పుడే
చూతమువో మీలోని సుద్దులెల్లాను
మాతో నింతేసి యేల మరఁగులు వెట్టేరు
కాతరపుమీచేఁతలు కాయలుగాచున్నవి || ఇంకా ||

మనసిచ్చి మీరిద్దరు మాటలాడినప్పుడే
వినేముగా వీనుల మీ వేడుకలెల్లా
పెనఁగి మావద్దనేల బేరి జోకొట్టవచ్చేరు
దినము మీ సరితలు తీగెలు వా రున్నవి | ఇంకా ||

అలమేలుమంగ నీవు నంటికూడినప్పుడే
తెలియరాదా మోములతేటలెల్లాను
మలసి శ్రీవేంకటేశ మమ్ము నెంత మన్నించేరు
వలపులమీరతులు వాండ్లెక్కివున్నవి | ఇంకా || 368 ||

హిందోళవసంతం

ఎటువంటివాఁడవయ్యా యేమయ్యా
తటుకన మొక్కితేను తలవంచేవు | పల్లవి ||

కొసరితే దోసమా కూరిమి గలుగుసతి
యెసగ సాదించేవు ఇందరిలోన
పుసురనఁదగదా పుడివోని విరహాన
కసుగాటు మాటల గరిసించేవు || ఎటు ||

చెనకఁగరాదా చేతికిలోనైనయాపె
పనివడి జంకించేవు పంతమాడుతా
తనిసి యులయురాదా తమకపుఁగాఁకలకు
పెనఁగుచు బీరానఁ బెచ్చురేఁగేవు ॥ ఎటు ॥

అలమితే నేమాయ అలమేలుమంగ నిన్ను
చలరేఁగి గుంపించేవు శ్రీవేంకటేశ
తలపోయవలదా తగిలినరతులను
పలుసోఁకులనుఁ గడుఁ బచ్చి సేసేవు ॥ ఎటు ॥ 369 ॥

ఆహిరినాట

వట్టి విచారములేల వడఁబడ నిఁక నేల
నెట్టన నన్నేలుకొనే నేరుపు నీ దిఁకను ॥ పల్లవి ॥

కన్నుల నిన్నుఁ జూచితి కానుక చేతికిచ్చితి
యెన్నికలు మరియేమీ నెఱఁగ నేను
విన్నపముఁ జేసితి వేవేగ నీకు మొక్కితి
పన్ని నన్ను రక్షించేటి భారము నీ దిఁకను ॥ వట్టి ॥

ఇంటికి వచ్చితి నీకు నిచ్చకము లాడితి
దంటతన మెఱఁగ నీ తరుణి నేను
నంటునను వేఁడుకొంటి నయమే పచరించితి
వెంటగా నన్నమన్నించే[1] ప్రియము నీ దిఁకను ॥ వట్టి ॥

పొగడితి నన్నిటాను పొందులెల్లాఁ జేసితి
తగినవుపాయాలు దలఁచ నేను
నిగిడి శ్రీవేంకటేశ నే నలమేలుమంగను
మొగి నన్నుఁ గూడితివి ముదము నీ దిఁకను ॥వట్టి॥370॥

---

[1] 'నన్ను మన్నించే' వ్రాయుననాని తప్పు. (కా.శ్రీ.)

శంకరాభరణం

చుట్టమైతే యాతనికి జోడై వుందువుగాక
జట్టి గొని ఇఁకనేమి సాదించేవే ॥ పల్లవి ॥

యెదుటఁ జిత్తమురానే యిచ్చకమాడుదుగాని
పదరి మాటాడకువే పలుమారును
మొదలఁ బదారువేలసుదతులవాఁ డతఁడు
వెదకి నీ విఁకనేమి వెంగెమాడేవే ॥ చుట్ట ॥

సెలవుల నవ్వుతానే సేవలు సేతువు గాని
మలసి చేచాఁచకువే మాటిమాటికి
తలఁకక చీఁకటి తప్పు చేసేవాఁ డతఁడు
చలపట్టి యిఁకనేమి చక్కఁ బెట్టేవే ॥ చుట్ట ॥

కైవసమై నీ విట్టె కాఁగిటఁ గూడుదు గాని
చేవమీరి యిఁక రట్టు సేయకువే
శ్రీవేంకటేశుఁడు సర్వ జీవాంతరాత్మకుఁడు
దేవులవు యిఁకనేమి తిద్దుకొనేవే ॥ చుట్ట ॥ 371 ॥

రేకు 1663 ముఖారి

కానీవయ్యా అందుకేమి కాదనేమా నిన్నును
నానఁబెట్టి యిందరితో నవ్వేవు నీవు ॥ పల్లవి ॥

చిత్తము నీకొకవంక చిమ్ముఁ జూపు లొకవంక
మత్తిలి యిప్పటి మాతో మాటలాడేవు
బత్తి నీ కెక్కుడనని భావించి నమ్మఁగవచ్చు
పొత్తులవిభుఁడవై పొదిగేవు నీవు ॥ కానీ ॥

చెనకు లోకరితోడ చేసన్న లోకరితోడ
పెనఁగులాట నాతో బెరయించేవు
ననుపు నీ కెందునని నలి నేర్పరపవచ్చు
తనివోనిచుట్టమవై తగిలేవు నీవు || కానీ ||

వలపులు వాడలోన వాడికలు వూరిలోన
కలసేవు నీవు నా కాఁగిటిలోన
యెలమి శ్రీవేంకటేశ ఇంపు లెట్టు గానవచ్చు
తలఁపు కొద్దివాఁడవై తనిసేవు నీవు || కానీ || 372 ||

ద్రావిళ భైరవి

నీవల్లనే కంటిమే నేఁడు యీ కొత్తలెల్లాను
భావించుక పైకొనేటి పడఁతియుఁ గలదా || పల్లవి ||

మగఁడు నాలుఁ గూడి మంతనము లాడేవేళ
యెగసక్కేలకు తొంగి యేల చూచేవే
సొగిసి మరుతంత్రానఁ జొక్కివుండేటివారి--
నగడుసేసేయట్టి అఁటదియుఁ గలదా || నీవల్ల ||

కందువఁ దామిద్దరును కాఁగిలించుకొన్నవేళ
గొంది నీవు వద్ద నేల కూచుండేవే
పొంది పానుపుమీఁద భోగించేయట్టివారి
అంది సిగ్గువరచేటి అతివయు గలదా || నీవల్ల ||

అట్టె శ్రీవేంకటేశుఁ డలమేల్మంగఁ గూడఁగ
గుట్టునఁ జన్నుల నెంత గుచ్చియెత్తేవే
తొట్టుకొని మోవులవిందులు చవిచూచేవారి
నెట్టనఁ బచ్చిసేసేటి నెలఁతయుఁ గలదా ||నీవల్ల||373||

బౌళి

ఎంతరాతిమనసో నీకెప్పు డిఁకఁ గరఁగినో
పొంత సిగ్గువడీ నీతోఁబొందేటి వేడుకను | పల్లవి ||

కొప్పు వీడు[1] తెఱుఁగదు కొంగు జారు టెఱుఁగదు
తప్పక నిన్నుఁ జూచీఁ దరుణి
దప్పిదేరీఁ బెదవుల తడఁబడీఁ దత్తరాన
అప్పటనుండి మాటలాడీ నిబ్బరానను || ఎంత ||

చెలులనుఁ దలఁచదు చింత నిల్లు దలఁచదు
కొలువులు నీకుఁ జేసీ కొమ్మరి
పులకలు మేన నించీ పొంగుఁ జెమటల నీఁదీ
బలిమి నీతోఁ బెనఁగీ పంతపుటాసలను || ఎంత ||

వెస నలయికెంచదు వెనకముం దెంచదు
పొసఁగ నిన్నుఁ గూడుచుఁ బొలఁతి
యెసగ శ్రీవేంకటేశ యేపురేఁగి రతులను
పసగా సరవమాడీ బహుపరాకునను || ఎంత | 374 ||

దేశాక్షి

అంతదొడ్డదానవా అందరికంటె నీవు
మంతుకెక్క నీవే ముందు మాటలేలాడేవే | పల్లవి ||

వంతులకే పెనఁగేవు వాసులకే వచ్చేవు
ఇంతయుఁ గానవచ్చె నీ యెమ్మెలు నేఁడు
బంతినే సతులకెల్ల బాగా లాతఁ డియ్యఁగాను
చెంత నీవు ముందే వచ్చి చెయ్యేల చాఁచేవే || అంత ||

---

[1]వీడు టెఱుఁగదు. భావార్థంలో 'త' ప్రత్యయం (కా.శ్రీ.)

తప్పక మోము చూచేవు తగవులే వెదకేవు
చెప్పరాదే నీపగటు చెలులలోన
అప్పటిఁ బొత్తుల నాతఁ డందరిని నిడుకోఁగా
కప్పి ముందే కడి నీవు గక్కన నే లెత్తేవే || అంత ||

గారతనాలు సేసేవు తొంటివావులు చెప్పేవు
సరవి నన్నిటా నీవు జాణవౌదువే
యిరవై శ్రీవేంకటేశుఁ డిందరినిఁ గూడఁగాను
వురమెక్కి ముందే రతి నోలలాడేవే || అంత || 375 ||

కాంబోది

ఉడుగరే చెలులాల ఆతనినే యీమాట
బడి వాసి వచ్చితేను బాసగొనవలదా | పల్లవి ||

చెలిమి వేరొకతెతోఁ జేసిన యీరమణుని
పొలసినఁగాక యీసులు దీరీనా
వెలినుండి వచ్చి వట్టివినయాలు సేసేవాని
చలములు సాదించక సమ్మతియ్యీనా || అడు |

తగ నావద్దనుం డావెఁ దలఁపోసే మగవానీ
మొగసక్కెలాడక యింపు వుట్టీనా
అగడుఁజేఁతలు సేసి యమరఁ జెప్పేవాని
నిగిడి పంగించక నెఁ(నెం?) జిరివి దీరునా | అడు |

యెందునైనా భోగించి యెంగిలై వుండినవాని
అంది పన్నీట గడుగ కఁ(కం?) కె వచ్చీనా
జెంది నాతో నా సుద్దులు చెప్పేటి శ్రీవేంకటేశు
నందడిఁ గూడి నవ్వక చవి గానవచ్చునా | అడు||376||

మాళవిగౌళ

పట్టపుదేవులము ప్రాణేశ్వరి వీతనికి
రట్టు సేసితే నవ్వరా ఇట్టె ఇందరును || పల్లవి ||

యెనసి నీపతి బాస లెవ్వతెకో చేసెనంటా
మనసునఁ బెట్టుకొని మాటలాడేవు
పనివడి ఇఁక నొడఁబడక దిద్దఁబోతేను
నిను మోచిరాదా ఆనేరుపు నేరములు | పట్ట |

యెఱఁ గెవ్వతోమేనిసా[1] మ్మీతనిపై నుండఁగ
గుఱుతుగాఁ బట్టుకొని గుంపించేవు
వెఱపు దెలుపుకొని వెల్లవిరిసేయఁబోతే
మెఱయువా యిట్టైతే మీఁదఁ బుణ్యపాపాలు పట్ట ||

శ్రీవేంకటేశుఁ డెవ్వతోచేతికి[2]లోనాయనంటా
కావరించి యీతనితో కాఁతాళించేవు
వేవేగ నిన్నుఁగూడె నీ విభునిఁ జూచి నవ్వితే
చేవదేర వానియందే చేఁతమోఁతలును | పట్ట 377. |

రేకు 1664 సామంతం

నీవు చేసిన చేఁతలు నీవే తలఁచుకొనేవు
కావరించి నీతోఁ దాఁకుకొణెంచనేమిటికి | పల్లవి ||

---

[1] 'ఎవ్వతెషేమిసొమ్మో' అనుట సహజము. సమాసాంతమునందు రావలసిన సందేహవాచకస్వరము (ఒ) సమాసమధ్యమున 'ఎవ్వతె' శబ్దముపై కూర్చుట అన్నమయ్య స్వాతంత్ర్యము. సందేహము 'సొమ్ము' పైగాక 'ఎవ్వతె' లోనే చూపదలచెనేమో?
[2] ఇదియు నంతే

ఇచ్చకమాడినందుకు ఇయ్యకొనవలెఁగాక
అచ్చట గరిసించి ని న్నడుగనేల
కుచ్చి కాఁగిలించఁగాఁ జేకొని లోఁగావలెఁగాక
మెచ్చువెరుగుచు నీతోఁ బెనఁగనేమిటికి | నీవు |

చెక్కులు నీవు నొక్కఁగా చెలరేఁగవలెఁగాక
వెక్కసించి నీతో విఱ్ఱవీఁగనేల
గక్కనఁ బాదము దొక్కఁగా మొక్కవలెఁగాక
మిక్కిలి జంకించి మితిమీరఁగనేమిటికి || నీవు ||

కడు నీవు మన్నించఁగా కలయఁగవలెఁగాక
బడి బడి వట్టి సిగ్గు వడఁగనేల
కడఁగి శ్రీవేంకటేశ గక్కన న న్నేలితివి
అడరి మెచ్చుటగాక అలయనేమిటికి || నీవు || 378 ||

హిజ్జిజి

నన్నేమి యడిగీనే నాయకుఁడు నాకుఁ దాను
నన్నలఁ దన్ను దిద్దుక చాయకు దేవసమా || పల్లవి |

వూరఁ జుట్టమైనవాఁడు వొదిగి వుండఁగనేలే
ధీరత యిండ్లవెంట్లఁ దిరుగుఁగాక
జీరదీయించుకొన్నాఁడు సిగ్గులువడఁగనేలే
వోరలేనివలపుల కోడిగట్టుఁ గాక || నన్నే ||

ఆనలు వెట్టినవాఁడు అనుమానించఁగనేలే
సేసవెట్టించు కందరిఁ జెనకుఁగాక
బాసలిచ్చినాఁడు ఇంకాఁ బంతాలు నెరవనేలే
వేసాలు మాని విచ్చనవిడి నుండుఁగాక || నన్నే ||

వేడుకపడినవాఁడు వెలుపు మఱపులేలే
వాడిక కిందరి గూడి వచ్చుఁగాక
యీడనె శ్రీవేంకటేశుఁడేలినాడు నన్ను నేఁడు
తోడఁ దోడ రతులకు దొరకొనుఁగాక ॥ నన్నే । 379 ॥

బౌళి

కదు నిన్ను దూరవద్దు గర్వము తగవెంచదు
బడినున్నతరితీపు పంత మెంచదు ॥ పల్లవి ॥

మిక్కుటపుఁ దమకము మీఁదుగిందు మెంచదు[1]
వెక్కసపుటడియాస వేసటెంచదు
యెక్కువైన మోహము యెగ్గుసిగ్గు లెంచదు
పిక్కటిల్లినచలము ప్రియ మెంచదు ॥ కదు ॥

వీడనిచుట్టరికము వింతతన మెంచదు
వేడుక యెదిరివల్ల వెరపెంచదు
వోడక పైఁబైఁ బెు మొగమోటమేమీనెంచదు
యీడైన కూటమి అలయిక నెంచదు ॥ కదు ॥

మనసులో తలపోఁత మరియేమీనెంచదు
గొనకొన్నరతికేళి కొలదెంచదు[2]
యెనసితి విటు నన్ను యిదివో శ్రీవేంకటేశ
తనివోని సరసము తప్పేమీనెంచదు ॥ కదు ॥ 380 ॥

శ్రీరాగం

చూడవే వో చెలియరో జూట రీతఁడు
వేడుకలకు నవ్వులు వెదచల్లీ నీతఁడు ॥ పల్లవి ॥

---

[1] 'మెంచదు' వ్రాయుటగాని తప్పు (కా.శ్రీ.)
[2] కొలది+ఎంచదు.

వొప్పయిన తనవేలివుంగరము నీదె యంటె
అప్పటి నానలువెట్టీ నానే యాతఁడు
కుప్పెతోడిసవరముగురుతు నేఁ బట్టితేను
తప్పకచూచి నన్నుఁ దగునే తా నీతఁడు ‖ చూడ ‖

కట్టిన కంఠహారము కడుఁ గొత్త యిది యంటే
వట్టితారుకాణలకు వచ్చీ నీతఁడు
కట్టుకొన్న దిది దట్టి గాదు చీర యంటే
యిట్టె యీవిగా నాకు నియ్య వచ్చీ నీతఁడు ‖ చూడ ‖

కేలనున్నవూబంతి భోగించినది యౌనంటే
సోలిఁ దననేమములే చూపీ నీతఁడు
కోలాటపు వతిమల గొప్పసుర టేడదంటే
వేళతో నన్నుఁ గూడె శ్రీవేంకటేశుఁడు ‖చూడ‖381‖

పాడి

ఇందుకంటె నేమిసేలు నింకా నేను
నింద నీపైఁబడీఁ జుమ్మీ నీ చిత్త మిఁకను ‖పల్లవి‖

కొమ్మ నీ చూచినచూపే కొండ సేసుకొని నమ్మి
కమ్మి తలపోసుకొంటాఁ గాచుకున్నది
రమ్మన వెరచుఁగాని రాక కెదురుచూచీ
నెమ్మది నెరిఁగించితి నీచిత్తమిఁకను ‖ ఇందు ‖

కొచ్చి మీనవ్విన నవ్వే కొంగుముడియగా నెంచి
కచ్చుపెట్టి తమితోడఁ గాచుకున్నది
అచ్చులాన జలిమిసేయదుగాని పొందుగోరీ
నిచ్చలు నీపై వరాకే నీచిత్త మిఁకను ‖ ఇందు ‖

కోరి నీవాడినమాటకుఁ గోటికిఁ బడిగెత్తి
గారవానఁ బానుపుపైఁ గాచుకున్నది
యీరీతి శ్రీవేంకటేశ యిట్టె నీవు గూడితివి
నీరూపే తప్పక చూచి నీచిత్తమింకను ॥ ఇందు ॥ 382 ॥

మధ్యమావతి

సవతిగనక నీ జాడలెల్లాఁ గానవచ్చె
జవళిమాపొందు లివి సతమాయనిపుడు ॥ పల్లవి ॥

కాంతుఁడు నేనుఁ దారుకాణకు వచ్చితే నీవు
సంతసాకిరి చెప్పేవు జాణవౌదువే
వంతుల నిద్దరికిని వావి గూడునాయంటే
పంతము కొలఁదినేవు బాపురే నీవు ॥ సవ ॥

వొల్లనే మాలో బాసలవోడఁబా టడిగితే
గొల్లదోమటి సేసేవు గుణివా[illegible]వే
ఇల్లిదె వొండొరులకు నీడౌనా యని యంటే
చెల్లుబడెంతేయనేవు[1] చెప్పరాదె నీవు ॥ సవ ॥

నమ్మి శ్రీవేంకటేశ్వరు నన్నుఁ గూరుచుమంటేను
దొమ్మి నవ్వులు నవ్వేవు దొరవౌదువే[2]
సమ్మతించి నేమే కూడి సరివయసులాయంటే
మిమ్ముఁ జూచుకొమ్మనేవు మేలుమేలే నీవు ॥ సవ ॥ 383 ॥

రేకు 1665 దేసాళం

ఇంకనేది వుపాయము యెంచిచూచుకొనవయ్యా
పంకపుఁజెమటల గుబ్బతిలుతా నున్నది ॥ పల్లవి ॥

---

[1] చెల్లుబడి+అంతే+అనేవు.
[2] 'దొర' శబ్దము స్త్రీ పురుషోభయసాధారణమా?

కిన్నెర వాయించుకొంటా కెరలి తానములకు
తన్నుఁదానె మెచ్చి చొక్కుతా నుండఁగా
వున్నతి నీ వంతలోనె వొద్దికి వచ్చితేఁ జూచి
చెన్నుమీరఁ దలవంచి సిగ్గువడి వున్నది || ఇంక ||

పదములు చెప్పతాను పాడి యాయర్థములెల్లా
సుదుతులకెల్లాఁ జెప్పిచూపుచు నుండి
యెదుట నీమోము చూచి ఇంతలోనె మొఱఁగుచు
మదిరాక్షి చెక్కు చేయిమాటు చేసుకొన్నది || ఇంక ||

రతి చిత్తారు వా(వ్రా?)యుచు రాఁపువినోదములకు
అతిమదనకళల నలరి ఇట్టె
కతగా శ్రీవేంకటేశ గక్కన నిన్నుఁ గూడి
మితిమీరి సంతోసాన మెరయుచు నున్నది ||ఇంక||384||

ముఖారి

నీయంతవట్టుకు మేలు నెమ్మి నిరువంకలాను
హాయము నెఁ(నెం?) జెరువులు భామలకిద్దరికి || పల్లవి ||

వొట్టి తన మగఁడంటా వొడివట్టె నిన్నొకతె
చెట్టవట్టి తీసీని చేరి యొకతె
పొట్టఁ బొరుగున వలపులు తీవులఁబడె
చుట్టము వెవ్వఁడు నీవు సుదతు లిద్దరికి || నీయంత ||

వేడుకకాడవంటా విందువెట్టె నీకొకతె
వాడికెకు వీడెమిచ్చె వడి నొకతె
ఆడికెకు నడుమ నందతుకులాయఁ బ్రియాలు
కూడేటి నిధానమవు కొమ్మలకిద్దరికి || నీయం ||

మేనవాఁడవంటాఁ దాను మెచ్చి కూడె ని న్నొకతె
  వూని కాఁగిలించుకొనె పొంచి యొకతె
  నేను నీవుఁ గూడఁగాను నేరుపు నాపాలఁ జిక్కె
  వూని శ్రీవేంకటేశుఁడ వువిదలిద్దరికి ‌| నీయం | 385 ||

వరాళి

చూచి చూచి మాకు నేఁడు సోద్యమయ్యీని
  యేచి నీమొగము చూచి యేమీనననఁజాలనే పల్లవి ||

చొప్పలెత్తి మాటలాడి సోగకన్నులనుఁ జూచి
  వుప్పతించి పతి నెంత వొరసేవే
  తప్పఁడు బొంకఁ డతఁడు తగవెరిఁగినవాఁడు
  ఇప్పుడు నిన్నుఁ బెండ్లాడి ఇంత రట్టుకెక్కెనే || చూచి ||

పుక్కట సన్నలుసేసి బొమ్మలను జంకించి
  చక్కనియీతని నెంత సాదించేవే
  మొక్కలీఁడు గాఁడు పోఁడు మొగమోట గలవాఁడు
  వెక్కసాన నితనితో వెల్లవిరియాయనే | చూచి ||

తరితీపులఁ జెనకి తమకము గడురేఁచి
  ఇరవై శ్రీవేంకటేశు నెంత గూడేవే
  తరలఁడు మరలఁడు తగ నన్ను నేలినాఁడు
  సరసము నీతో నాడి సదమదమాయనే| చూచి | 386 ||

శుద్ధవసంతం

ఏల యెఱఁగవోకాక యీకె నింత సేసితివి
  నీలీల లిన్నియును నిన్ను మోచిరాదా || పల్లవి ||

పచ్చిమాటలాడి ఇంతిభావము గరఁగఁజేసి
ఇచ్చట సిగ్గులెల్లా బాయిట వేసేవు
రచ్చల సవతులెల్లా రమణి నాడుకొంటేను
నిచ్చలు నిదింతయును నిన్ను మోచి రాదా || ఏల ||

చెప్పరానిచేఁత సేసి చిప్పిలఁ జొక్కఁగఁజేసి
చొప్పులెత్తి మర్మాలు సోదించేవు
వుప్పతించి యిందుకుఁగా వువిదలు నవ్వితేను
నెప్పన నీ మహిమలు నిన్ను మోచి రాదా || ఏల ||

వెడరతులనుఁ గూడి వెరగందఁగాఁ జేసి
చిడుముడి వలపులఁ జిమ్మిరేఁచేవు
యెడనెడఁ దోడివారు యెగసక్కెలాడితేను
నిడివి శ్రీవేంకటేశ నిన్ను మోచిరాదా || ఏల || 387 ||

సాళంగనాట

తక్కినవారి కింత తగునా నేఁడు
వెక్క[1](క్క?)సిగనక నిన్ను వేమారు దూరీని || పల్లవి ||

సరిగెగద్దు గనక సతి నీతో మారుకొని
మలసి వొడ్డాఁ బెట్టా మాఁటలాడీని
బలిమికత్తెగనక పైకొని పెనఁగి నీవు
తలకొని చెనకఁగాఁ దప్పించుకొనీని || తక్కి ||

---

[1] 'వెక్కసముగలవాడు' అనునర్థములో 'వెక్కసి' అను తద్ధితరూపము ఈ వాఙ్మయమున అక్కడక్కడ గలదు. (చూడు పా. 275). 'వెక్కాసి' అనురూపము ప్రమాదభరితమేమో?

మనసెఱుఁగుఁగనక మగువ మర్మములెత్తి
కనుసన్నలనె తిట్టి గద్దించ్చి[1] ని
మునుపటాలుగనక మొగిఁజన్నులంటితేను
వొనర సిగ్గున నీకు నొట్లువెట్టీని || తక్కి ||
బాసగొన్నదిగనక బడి నలమేలుమంగ
ఆసలిచ్చి రతిఁగూడి అలయించీని
సేసవెట్టితివి నాకు శ్రీవేంకటేశ్వర
వోసరించ కప్పటి నీవురముపై నిక్కీని | తక్కి | 388 ||

దేవగాంధారి

ఎన్నిపోలికలకు నీ విరవైతివి
వన్నెల పెండ్లికొడుకువలె నుంటివి || పల్లవి ||
పొలఁతులు నీవుఁ గూడి పువ్వుల వసంతమాడి
లలి సింగారపుఁ దోటవలె నుంటివి
బలువుగా నప్పటిని పన్నీట వసంతమాడి
తొలుకరికాలమువలె నుంటివి || ఎన్ని ||
కడలేనివేడుకతో కప్పురవసంతమాడి
వడిఁ జుక్కలలో చంద్రునివలె నుంటివి
జడిగొని కుంకుమవసంతములు సారెనాడి
గుడిగొని మాణిక్యాల కొండవలె నుంటివి || ఎన్ని |
తిరముగ నీవు ముత్తెములవసంతమాడి
వరుసఁ బాలజలధివలె నుంటివి

---

[1] పూర్ణబిందువని తెలపడానికి తర్వాతి హల్లును ద్విరుక్తం చేసి వ్రాయడం రాగిరేకు వ్రాతలో సంప్రదాయం. 'గద్దించీని' రూపం (కా.శ్రీ.)

నిరతి శ్రీవేంకటేశ నీవు నలమేల్మంగయు
సురతవసంతమాడి సోనవలె నుంటివి || ఎన్ని | 389 |

రేకు 1666 లలిత

ముందరనున్నవలపు మొగిచా ట్లాయఁగాక
పందెమువేసితే నాపాటిదయ్యీనా | పల్లవి ||

తెరవేసుకొని నీతో తియ్యనిమాటలాడి
తరితీపు పుట్టించె తరుణి
మరిగి యందుకే నీవు మరులు కొంటివిగాక
సరివట్టి చూచితే నాసాటి వచ్చీనా | ముంద ||

తలుపుమాటున నుండి తటుకనఁ దొంగిచూచి
తలఁపులోఁ దమిరేఁచీ తక్కరిచెలి
పలుమారు నందుకే బాఁతి పడితివిగాక
సరిగె చూపితే నా సవతు రాఁగలదా | ముంద |

పచ్చడములోను చొచ్చి పక్కనఁ గాఁగిలించి
గచ్చుల ని న్నెలయించెఁ గరికి
అచ్చపు శ్రీవేంకటేశ అలమేల్మంగనయి నేను
ఇచ్చగించి కూడితే నాయీడు వచ్చీనా|| ముంద | 390 ||

పాడి

ఏల నాకు బాఁతిపడి యెంత వొడఁబరచీని
ఆలరీఁడు తను నెట్టు ఆసలఁబెట్టీనే || పల్లవి |

యెదురు మాటాడరాదు యేమని అడుగరాదు
కదిసి తనచే నెట్టు కత వినేనే

కదిమి వొత్తఁగరాదు కాలు చేయి వేయరాదు
పదపడి నేనెట్టు పక్కఁబండేనే || ఏల ||

దారిదప్పి నవ్వరాదు తమ్ములమీఁదఁగరాదు
పేరడిగా తన్ను నెట్లు పెండ్లాడేనే
గోర గీరరాదు కడుఁగొసరి తిట్టఁగరాదు
యీరీతివానితో నెట్టు యేకత మాడేనే | ఏల |

తప్పక చూడఁగరాదు తను బాసగొనరాదు
ఇప్పుడే శ్రీవేంకటేశు నెట్టు వంచేనే
కప్పి యలమేల్మంగ నే కడు నలఇంచరాదు
దప్పిదేర నన్నుఁ గూడె తన్ను నెట్టు మించేనే | ఏల||391

బౌళి

ఎటువంటపరాకో యెరఁగలేవైతివి
తటుకన నిప్పు డిట్టె తలవంచుకొనేవు || పల్లవి ||

అండను న్నాపెఁ జూడక ఆవల వేరొకాపెను
కొండసేసి సారెసారెఁ గొనియాడేవు
దండిగా నది విని యీతరుణి జంకించితేను
వెండియు నీమోము వెలవెలఁజేసుకొనేవు || ఎటు ||

పాదాలొత్తే ఆపెను భావించక మరపున
మోదించి వేరొకాపెను ముద్దాడేవు
ఆదెస నది చూచి నిన్నాకె యెరిఁగించుకొంటే
కాదనఁ జాలక నీవు కడు సిగ్గువడేవు | ఎటు |

అలమేలుమంగ పురమందు నీకు నుండఁగానే
కెలసి భూకాంతఁ గాఁగిట నించేవు
అలరి శ్రీవేంకటేశ అందుకిట్టె నవ్వితేను
లలి నిద్దరితోను మేలములాడేవు || ఎటు || 392 ||

వరాళి

ఇన్నాళ్లు నింత యెఱఁగ విప్పడే నేర్చుకొంటివి
చిన్నదాననై ప్రియము చెప్పించుకోవలెనా || పల్లవి ||

మక్కువల నీవు నాతో మాటలాడినంతలోనె
చిక్కని మోవితేనె చిందీనటవే
చెక్కుచేతితోడ పట్టిసిగ్గులువడే వప్పటి
యెక్కుడుగా నిందువల్ల నేమి గూడపెట్టేవే || ఇన్నా ||

నాతో నీవంగవించి నవ్వు నవ్వితే నేమాయ
ఆతల నీవాసి గొంత అరగీనటే
కాతరించి చెలులతో కడునేకాంతా లాడేవు
యేతుల నేకాలము నీకివే వోజలటవే || ఇన్నా ||

యింకనైనా నేనన్నట్టె యియ్యకొనఁగదవే
జంకించి నీతోడివారు జరసేరటే
అంకెల శ్రీవేంకటేశుఁ డలమేల్మంగవు నీవు
లంకెలఁ గూడితివి ఈలాగు లివే మేలే|| ఇన్నా || 393 ||

సౌరాష్ట్రం

నే నీకు వింతదాననా నీకేల వెఱపు
పూని యిచ్చకము సేసి పొదుగఁగరాదా || పల్లవి ||

పడఁతి నీకు నింతబాఁతియైతేఁ జాలుఁగాక
తొడిఁబడ నీవొద్దికిఁ దోడితెచ్చేరా
అడరి యేమి చూచేవు అల్లార్చి యాపెదిక్కు
అడియాలమేమైనా నాడకు నంపరాదా । నేనీ ॥

వెలయ నీ కాపెమాట వేడుకైతేఁ జాలుఁగాక
పలుమారు నాడ నొడఁ బరపించేరా
పిలిచి పేరుకొనుచు ప్రియము లెంత చెప్పేవు
చెలరేఁగి వొక్కమాటే సేసవెట్టరాదా । నేనీ ॥

సరి నాపెరతి నీకు చవులైతేఁ జాలుగాక
తొరలించి తెచ్చి నీ పొత్తునఁ బెట్టేరా
ఇరవై శ్రీవేంకటేశ ఇటు నన్ను నేలితివి
అరసి యాకెచే విడె మందుకొనరాదా ॥ నేనీ॥ 394 ॥

దేసాళం

చూచేము మీ వేడుకలు సోబానఁ బాడేము నేము
యేచిన మీకోరికలు యీడేర్చుకోరయ్యా । పల్లవి ॥

మంతనమాడేటివేళ మరఁగులు వెట్టుదురా
చెంత నొనగూడె నిఁక సిగ్గులేడవి
పంతాలు మీకు నీడెరె పాడివెట్ట నిఁకనేల
బంతినే మీ వలపులు పచారించుకోరయ్య ॥ చూచే ॥

సరసమాడే యప్పుడు జంపులకుఁ బనిలేదు
తెరవేసుకొంటిరి సాదించేదేమి
వెరవులెల్లా గంటిమి వేరే యిఁకఁ బొంకనేల
తరితీపుమీరతులు దక్కించుకోరయ్యా ॥ చూచే ॥

వీడెము లందుకొనియు విచారాలు సేతురా
జోడై వున్నారు ఇఁక సోదించనేల
యీడన శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
తోడఁదోడ మీ యెమ్మెలు తొరలించుకోరయ్యా |చూచే| 395 |

రేకు 1667 పళవంజరం

ఎక్కడ నేరుచుకొంటి విటువంటికతలు
మొక్కలపుదలపులు మోచుకొనఁగలవా | పల్లవి

పొత్తులమాట లాడేవు పూఁచి యేడ నేర్చితివో
బత్తితో నెవ్వరివని పంచుకొందుము
మొత్తమై యందరుఁ గూడి మొనచన్నుల నొత్తితే
పుత్తలపడక నీవు వోరువఁగలవా | ఎక్క

మూఁకలచూపులు చూచే[1] మోపులకొలఁదులుగ
తేఁకువ నెట్టేర్పరచి తీసుకొందుము
కాఁకల నిన్నొకమాఁటే కాంతలు కాఁగిలించితే
యేఁకట వేసరక నీ వెదురుకొనఁగలవా ఎక్క

మూఁటనవ్వులు నవ్వేవు మొగి విచ్చకుండాను
యేఁట యెందు మోచునని ఇయ్యకొందుము
కూటమి నిన్నిందరముఁ గూడి పెండ్లాడితిమి
పాటించి శ్రీవేంకటేశ బాసలియ్యఁగలవా ఎక్క 396 |

---

[1] 'మాతువు – మాచెదవు' అనుగ్రాంథికరూపముల 'వు' వర్ణకమునకు వైకల్పికముఁ లోపము వచ్చినట్లే, నాటి వ్యావహారిక రూపమగు 'మాచేవు' లో గూడ 'వు' వర్ణకలోపమా? లేక వ్రాతలో లోపించెనా?

తోండి

నేను తనకు నెదురా నేరుపరి కదుఁ దాను
రానంటా నన్నేల దూరీ రతివిరహమున | పల్లవి ||

పంతములాడేటివాఁడు బలిమి చూపుమనవే
మంతనాన విరులేసే మరునితోను
రంతులు నాతోనేల రవ్వగా వాదించుఁగాక
చింతలురేఁచేయట్టిచిలుకతోను || నేను ||

మేరతోనేల సాదించీ మించి కోపించుమనవే
సారె వెన్నెలల వేఁచే చందురుపైని
గోరడి నన్నేల కొని గుంపెంచి పైకొనుఁగాక
సారెకును విసరేటి చలిగాలిపైని || నేను ||

పెనఁగి కూడేటివాఁడు బీరము చూపుమనవే
కినిసి తొడరేవసంతునియెదుటా
యెనసి శ్రీవేంకటేశుఁ డెమ్మెలు మెరయుఁగాక
వెనకముందరితనవెలఁదులయెదుటా || నేను || 397 ||

ఆహిరి

విన్నదాఁకా తహతహ విడువదేమోకాని
పన్ని సిగ్గువడైతే పచారించ నిన్నును | పల్లవి ||

ఇప్పుడేమేకతమాడె ఇంతి నీతో నిందాఁకా
చెప్పరానిమాటలైతేఁ జెప్పవలదు
తప్పక చూచె నదేమి దండ నుండి యూపె నిన్ను
కప్పి యది దాఁచేదైతే గాసిఁబెట్ట నిన్నును || విన్న ||

విన్నలేల సేసె నీతో జలజాక్షి ఇందాఁకా
మిన్నక రహస్యమైతే మీలో నుండనీ
చిన్ననవ్వు నవ్వె నేమీ సెలవులఁ దానే యాకె
విన్ను సోఁకివచ్చేదైతే నే నడుగ విన్నును ॥ విన్న ॥

కానుక లేమిటికిచ్చె కలికి నీ కిందాఁకా
పూని గుట్టు సేసేదైతే పోరాడవద్దు
ఆనుక శ్రీవేంకటేశ అదేమీ నన్నేలితివి
కానియాకె అప్పణయితే కాఁతాళించ విన్నును ॥విన్న॥398॥

ఆహిరి

ఏల తలవంచుకొనే వింతలో నీవు
నీలాగు నే నెఱుఁగుదు నీకేల వెఱపు ॥ పల్లవి ॥

తగవులఁ బెట్టేనా తారుకాణించవచ్చేనా
మొగము చూచి యాపెకు మొక్కితివంటా
మొగసక్కెలాడేనా మొరుకసేసుకొనేనా
పగటున నటు కొంగుపట్టితివంటాను ॥ ఏల ॥

తప్పులు నీపై వేసేనా తగుల విన్నాడేనా
యిప్పుడే యాపెకుఁ గానుకిచ్చితివంటా
చొప్పులెత్తి చూపేనా సొంట్లు సోదించేనా
వొప్పగునీమోవి నెంగి లున్నదంటాను ॥ ఏల ॥

నెపములు వెదకేనా నీచేఁతకు నవ్వేనా
వుపమించి యాడానాడా నుండితివంటా
కృపతో నన్నేలితివి కెరలి శ్రీవేంకటేశ
నిపుణత నేరసేనా నివ్వెరైతివంటాను ॥ ఏల ॥ 399 ॥

ఛాయానాట

చెల్లఁబో తపసు వండి జడవేలయ్యా
కొల్లగా వలపు లక్ష్మిఁ గొనుకొనవయ్యా ‖ పల్లవి ‖

జలసి బెరసి యాపె సగసములాడఁగాను
నెలిఁ బరాకైవుండేవు నీవదేమయ్యా
తలితోడ రతులకుఁ దరవులు వెట్టఁగాను
మలొకతెతో మాటాడ మరేలయ్యా | చెల్లఁ |

చేయిముట్టి నిన్ను నాకె చెనకుచునుండఁగాను
యేయెడ చూచేవు నీవు యిదేమయ్యా
ఆయములు సోఁకించి ఆసలెల్లఁ జూపఁగాను
చాయసేసుకున్నాఁడవు సరి[1] నదేమయ్యా చెల్లఁ |

యెచ్చరించి నిన్ను నాకె ఇట్టె కాఁగిలించఁగాను
పచ్చినవ్వులు నవ్వేటిపని యేమయ్యా
ఇచ్చట శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
యిచ్చకుఁడ విద్దరికి నెట్టయితివయ్యా చెల్లఁ | 400

రామక్రియ

వలపు సిగ్గెఱఁగదు వడి నేమిసేయవచ్చు
అలసి యాడికలకుఁ గలఁగదు మనసు | పల్లవి |

పిలిచి నీవైతేను ప్రియములు చెప్పే వాపెకు
చెలి నిన్నాడేమాటైతేఁ జెప్పరాదు
బలిమి నిందులకెల్లా పడిగెమట నీమోవి
వెలయ నీకెది విని విరుగదు మనసు వల ‖

---

[1] సరిన్ = ఎదుట కావచ్చు.

అడుగులకు మడుఁగు లటు నీవు వరచేవు
బడి నాపెగర్వమైతే పట్టరాదు
అడరి నీవు రాఁగాను ఆపె పాన్పుపై నున్నది
చిడుముడు నిది చూచీఁ జెదరదు మనసు | వల |

నిగిడి మొగమోటలు నీవు నడపేవుగాని
తగ నాపెపంతాలైతేఁ దలఁచరాదు
నగుతా శ్రీవేంకటేశ నన్ను నిట్టె గూడితివి
తగిలి నీ కాపెరతిఁ దనియదు మనసు || వల | 401 |

రేకు 1668 ముఖారి

ఏఁటికి గేలిసేసేవు ఇందరిముందరా మమ్ము
గాఁటాన నవ్వఁదడవా కాదనికాక | పల్లవి |

జంకెనచూపుల నిన్ను సాదించఁదడవా
మంకుఁదన మేఁటికనేమాటకుఁగాక
కంకణాలచేయి వేసి కాకురేఁచఁ దడవా
అంకెల నాఁటది గబ్బియందురనికాక || ఏఁటి |

వలపించి నిన్ను నిట్టె వంచుకొనఁదడవా
చలమరి ఇదియనేసడికిఁగాం
పెలుచుఁదనాన నీతో పెనఁగఁగఁ దడవా
యిల నాలుమగఁడనే యెన్నికకుఁ గాక || ఏటి ||

పంతములు నీతోను పచరించఁ దడవా
ఇంతరట్టు సేసేది యేలనికాక
చెంత నన్నుఁ గూడితివి శ్రీవేంకటేశుఁడ
యెంతైనా మెచ్చఁదడవా యెమ్మెలని కాక ||ఏటి|402||

పూర్వగౌళ

పొందినవారము నేము బుద్ధులు చెప్పక పోదు
పందెములు వేసి మీరు పంతాలు మెరయరే ॥ పల్లవి ॥

అగడుగా జగడించే రాతనికి నీకును
తొగవు చెప్పే రావే తరుణి
మగవాఁడు పట్టఁజెల్లు మగువ దిట్టఁగఁ జెల్లు
మెగటువ మీలో మీరు వెనకతియ్యకురే ॥ పొంది ॥

వుమ్మడివే పెనఁగేరు వుద్దండాలు మెరయుచు
సమ్మతించఁ జెప్పే రావే సకియ
దిమ్మరితన మాతనిది దిట్టతనము నీది
నెమ్మది నింకా మీరు నేర్పులు మెరయురే ॥ పొంది ॥

తత్తరించి అలిగేరు తమకించి కూడేరు
పొత్తునఁ గూ పే రావే పొలఁతి
ఇత్తల శ్రీవేంకటేశుఁ డితఁడు నన్నేలె మేలు
హత్తి యిద్దరు నిద్దరే అంకెల సాదించరే ॥పొంది॥403॥

శ్రీరాగం

ఆపెలాంచనము మోయనర్హమా నీకు నేఁడు
యేపున మీపొందు మాకు నెరిఁగించవలెనా ॥ పల్లవి ॥

కోమలిగుబ్బలమీఁదిగురిగింజపేరు
నీమెడ వేసుకొంటివి నేరుపుతోను
ఆముకొన్నమగవాఁడ వాఁటదానవయ్యేవా
యేమిటి కొకరిసొమ్ము ఇయ్యవయ్య ఇఁకను ॥ ఆపె ॥

కలికినౌసలమన్న కప్పురుబేగడబొట్టు
వెలుచపై నీనుదుటఁ బెట్టుకొంటివి
చెలఁగి బలుదొరవు చెంచుదాన వయ్యేవా
యెలమి వెరపులపా మ్మియ్యవయ్య ఇఁకను ॥ ఆపె ॥

అంచగమన తురుమునందుండేపికిలికుచ్చు
మించఁగ నీకొప్పుమీఁద నుంచుకొంటివి
కొంచక శ్రీవేంకటేశ గొల్లదాన వయ్యేవా
యెంచఁగ నన్నేలితివి పామ్మియ్యవయ్య ఇఁకను ॥ఆపె॥404॥

పాడితం

ఇన్నాళ్లదాఁకా నీ వెందువోతివే
మన్ననలు మెఱయక మామదురతే ॥ పల్లవి ॥

నెట్టన నాతనిమీఁద నిందలాడేదానవు
ఇట్టె తారుకాణిచ కేలుందానవే
పట్టపగలాయ నీతో పంతాలాడే విట్టె
కట్టుమట్టులు సేసే దిఁక మరియెన్నఁడె ॥ ఇన్నా ॥

పైకొని పిమ్మటనే పదరేదాన వెదుట
దీకొన కటు వెనకటితురటవే
కాకు సేసేనంటాను కాచుకున్నదానవు
యీాకడ మొకమోటలు యిఁకనేఁటికే ॥ ఇన్నా ॥

యెగ్గులేవట్టినంటా నెంచుకున్నదానవు
సిగ్గువడి యింత జాగు సేతురటవే
అగ్గమై శ్రీవేంకటేశుఁ డాతఁడిదె నన్నుఁ గూడె
కగ్గదేర నీమొఘ్మలు కానవచ్చెనే ॥ ఇన్నా ॥ 405 ॥

ఇరవై శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
పురుఁడించి కాముఁ డిట్టె బుద్ధి చెప్పెనా ||ఇంత||408||

పాడి

మీరైనా బుద్ధిచెప్పరే మెలుఁతలాల
దార దప్పనివానికి తగవులౌనటవే || పల్లవి ||

మంతనమాఁడేటివాఁడు మరేల రాదసేసీని
వంతగాఁడయినవాఁడు పైకొననేలే
వంతులు వెదకేవాఁడు వాసులెంచవలెనటె
ఇంతా విచారించుకొంటే నివి వోజలటవే || మీరై ||

చుట్టమైవుండేటివాఁడు చొక్కులఁ బెట్టనేఁటికే
వెట్టుకొన్నవానికి నేరమేడదే
జట్టిగొన్నవాఁడట చలము సాదింతురటే
దట్టపు దొరైనవాఁడు తమకించునటవే | మీరై ||

రతుల మెప్పించేవాఁడు రవ్వసేయనేఁటికే
చతురుడయినవాఁడు చలమేఁటికే
ఇతవై శ్రీవేంకటేశుఁడే నలమేలుమంగను
గతియై నన్నేలినాఁడు కాఁతాళించునటవే ||మీరై||409||

బౌళి

మతకరితనములు మాతో నేమిటికి
తతివచ్చినందుమీఁద దాఁచవచ్చునా || పల్లవి |

నను నడుగనేఁటికి నంటున నీ సుద్దులు
మనసెరఁగనికల్ల మరి వున్నదా

వెనకచుట్టరికము విచారించవచ్చేవు
తనవుపోఁకని యట్టి తగులాయ మున్నదా మత

నేరుపుల నీమాటలు నేఁడు నాతో నెరపేవు
వోరెరఁగనియట్టి నుదువున్నదా
దారదప్ప నెవ్వతెను దలఁచనని యాడే
కోరికెకులోనుగాని కూరి మున్నదా మత

గిరిలించినా నీవు కేలిఁ బంతాలు చూపేవు
సెలవినవ్వుల రానిసిగ్గులున్నవా
నిలిచి శ్రీవేంకటేశ నే వలమేలుమంగను
కలసితివి నీవల్లఁ గడమున్నదా | మత | 410

సామంతం

ఆతఁడే మన్నించేఁగాక అందుకేమె చెలులాల
కాతరించిపైకొంటే కడువేసటగాదా | పల్లవి ||

వేడుకతో నుంటేనే విన్నవించవచ్చుఁగాక
యేడో పరాకైవుంటే నెందుకెక్కును
కూడేబత్తి గలిగితే కొసరఁగఁ జెల్లుఁగాక
వీడు జోడై వుండఁగాను వెక్కసమైతోఁచదా || ఆతఁ ||

మచ్చికై తా నుండితేనే మాటలాడవచ్చుఁగాక
ఇచ్చగించకుండఁగాను ఇంత యేఁటికి
పచ్చిదేర నవ్వితేనే పట్టిపెనఁగుటగాక
మెచ్చుకుందు లాడఁగాను మెరవులే కావా || ఆతఁ

హిందోళవసంతం

ఇల్లాలిచేఁతలా యివియెల్లాను
కొల్లకత్తెవలెఁ బుచ్చుకొంటివి వుంగరము ॥ పల్లవి ॥

మందెమేళమున నీమగనితో సారెసారె
పందెము వేయుచు పకపకనవ్వేవు
చెంది నీమీఁది కతనిఁ జేయివట్టి తీసుకొంటా
కందువ లంటేవు యెంతగబ్బివే నీవు । ఇల్లా ।

కమ్మటి గర్వమున నాగడములాడి యతని
దొమ్మిసేసి పెనఁగుతా తొడ యెక్కేవు
కమ్మఁబూవుబంతిని కళదాఁక వేసుకొంటా
చిమ్మేవు నీకొనగోర నెంత చేఁతలాడివే । ఇల్లా ।

పిక్కటిల్లు మదమున బిగువుఁజన్నుల నొత్తి
చెక్కునొక్కి బుజముపై జీరదీసేవు
అక్కరతో శ్రీవేంకటాధిపుఁడు నన్నుఁ గూడె
కక్కసించే విపుడెంతకలికివే నీవు । ఇల్లా । 406 ॥

గౌళ

నేనా విన్నవించితి నీ చిత్తముకొలఁదిఁక
పేనిపట్టె వానితోడఁ బెనఁగఁగఁగలవా । పల్లవి ॥

కొప్పదువ్వేనంటాను కోరి వేడుకపడేవు
ముప్పిరి మరునమ్ములమూఁక లున్నవి
నెప్పునఁ గస్తూరిబొట్టు నెన్నుదుట దిద్దేవు
కప్పి బొమ్మలవిండ్లు కాచుకున్నవి ॥ నేను ॥

మోవితేనియలనుఁ గమ్ముకొని యాసగించేవు
భావజుని చిగురాకుఁబట్టె మున్నది
మోవరాని మొగపులమొలనూ ళ్లంటేవు
తావుకొని చక్రము లాదండనే వున్నవి || నేనా ||

పంతముతో మూసినపయ్యెద జారఁదీసేవు
వింతలై జక్కవ. లవే వేగు లున్నవి
యింతలో శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
సంతోసాలు మనసులో చాలుకొన్నవి || నేనా || 407 ||

రేకు 1669 ముఖారి

ఇంతవోలపక్షము నీవేల సేసేవు
పొంత[1] నీమరుఁడే మీకు వూఁటవడెనా || పల్లవి ||

మగువ లింద రుండఁగ మనసిచ్చి యాకెతోనె
మగిడి మగిడి నీవు మాటలాడేవు
తగులున ఇద్దరిని తతిగొని మదనుఁడు
పొగరుఁబువ్వుల నేసి పొందుసేసెనా || ఇంత ||

సవతులందరు నీతో సరసములాడఁగాను
నవముగా నాపెతోనే నవ్వు నవ్వేవు
కవగూడి మీలో మీకే కైవసము సేసేనని
జవళితోఁ గంతుఁడు బాసలు సేసెనా || ఇంత ||

వోరయుచు నీదేవుళ్లు వూడిగాలు సేయఁగాను
కరుణతో నీవాకెను కాఁగిలించేవు

---

[1] పొంతన్ + ఈమరుఁడే. పొంత + అని = పొంతని అని విరిస్తే వీరిద్దరికి, పొంత = సామీప్యము, పొందుకలదని చెప్పవచ్చు.

ఇరవై శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
పురుడించి కాముఁ డిట్టె బుద్ధి చెప్పెనా ||ఇంత||408||

పాడి

మీరైనా బుద్ధిచెప్పరే మెలుఁతలాల
దార దప్పనివానికి తగవులౌనటవే || వల్లవి ||

మంతనమాఁడేటివాఁడు మరేల రాదనేసీని
పంతగాఁడయినవాఁడు పైకొననేలే
వంతులు వెదకేవాఁడు వానులెంచవలెనటె
ఇంతా విచారించుకొంటే నివి వోజలటవే || మీరై ||

చుట్టమైవుండేటివాఁడు చొక్కులఁ బెట్టనేఁటికే
వెట్టుకొన్నవానికి నేరమేడదే
జట్టిగొన్నవాఁడట చలము సాదింతురటే
దట్టపు దొరైనవాఁడు తమకించునటవే || మీరై ||

రతుల మెప్పించేవాఁడు రవ్వసేయనేఁటికే
చతురుడయినవాఁడు చలమేఁటికే
ఇతవై శ్రీవేంకటేశుఁడే నలమేలుమంగను
గతియై నన్నేలినాఁడు కాఁతాళించునటవే ||మీరై||409||

బౌళి

మతకరితనములు మాతో నేమిటికి
తతివచ్చినందుమీఁద దాఁచవచ్చునా || వల్లవి ||

నను నడుగనేఁటికి నంటున నీ సుద్దులు
మనసెరఁగనికల్ల మరి వున్నదా

వెనకచుట్టరికము విచారించవచ్చేవు
తనవుసోఁకని యట్టి తగులాయ మున్నదా ॥ మత ॥

నేరుపుల నీమాటలు నేఁడు నాతో నెరపేవు
వోరెరఁగనియట్టి నుదువున్నదా
దారదప్పి నెవ్వితెను దలఁచనని యీాడే
కోరికెకులోనుగాని కూరి మున్నదా ॥ మత ॥

గిలిగించినా నీవు కేలిఁ బంతాలు చూపేవు
సెలవినవ్వుల రానిసిగ్గులున్నవా
నిలిచి శ్రీవేంకటేశ నే వలమేలుమంగను
కలసితివి నీవల్లఁ గడమున్నదా ॥ మత ॥ 410

సామంతం

ఆతఁడే మన్నించీఁగాక అందుకేమె చెలులాల
కాతరించిపైకొంటే కడువేసటగాదా ॥ పల్లవి ॥

వేడుకతో నుంటేనే విన్నవించవచ్చుఁగాక
యేడో పరాకైవుంటే నెందుకెక్కీను
కూడేబత్తి గలిగితే కొనరఁగఁ జెల్లుఁగాక
వీడు జోడై వుండఁగాను వెక్కసమైతోఁచదా ॥ ఆతఁ ॥

మచ్చికై తా నుండితేనే మాటలాడవచ్చుఁగాక
ఇచ్చగించకుండఁగాను ఇంత యేఁటికి
పచ్చిదేర నవ్వితేనే పట్టిపెనఁగుటగాక
యెచ్చుకుందు లాడఁగాను యెరవులే కావా ॥ ఆతఁ ॥

తలఁపు గలిగితేనే తమకించవచ్చుగాక
చలముతో నుండఁగాను చవి యేడదే
యెలమి శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁగూడె
అలమేలుమంగ నేను ఆస గడు మీరదా |అతఁ |411|

వరాళి

ఇల్లాలఁగనక నిన్నేమీననోపను
వుల్లములో బెట్టుకొని వుండితేనే చాలును | పల్లవి |
అంతరంగములుగాను ఆపె నీవు నాడుకొన్న-
వింత వింత మాటలెల్లా వింటిమి నేము
చెంతల నీతో నవి చెప్పఁబోతే సిగ్గయ్యీని
మంతనానఁ దలఁచుకో మరి నీకు నీవే | ఇల్లా |
చెంది మీరిద్దరు లోలోఁ జేసుకొన్న చేఁతలెల్ల
కందువ గన్నులెదుటఁ గంటిమి నేము
అందరిలోఁ జూపఁబోతే అవి గడుఁ బచ్చిదేరీ
పొందులుగాఁ గనుకో ఇప్పుడు నీకు నీవే | ఇల్లా |
అట్టుగా మీకాఁగిటియూఁడి నింతయు
నెఱిఁగి గుట్టున బైకొని నవ్వుకొంటిమి నేము
నెట్టన శ్రీవేంకటేశ నే నలమేలుమంగను
అట్టె నన్నేలితివి పాయకు నీకు నీవే | ఇల్లా | 412 ||

దేసాళం

చెల్లఁబో యెన్నాళ్లైనాఁ జిన్నదానవా
వొల్లనె నీవాతని వొడివట్టరాదా || పల్లవి ||

వలపేల దాఁచేవే వాసులేల రేఁచేవే
వెలయఁ బతికి విన్నవించరాదా
తలఁపేల మఱచేవు తమియేల విరిచేవు
పిలిచి అయాలుసోఁక బెనఁగరాదా || చెల్లఁ ||

సిగ్గులేల పెంచేవే శిరసేల వంచేవే
వొగ్గి నీ చనుమొనల నొత్తరాదా
తగ్గి యేఁటి కలసేవు దానికేల సొలసేవు
వెగ్గళించి పొందు వెల్లవిరిసేయరాదా || చెల్లఁ ||

నేమమెంత సేసేవా నేలలేమి వా(వ్రా?)సేవే
ఆముకొని సరసములాడఁగ రాదా
వేమరు శ్రీవేంకటేశు వెస నీవు గూడితివి
-భామయు నలమేల్మంగ విరవుకోరాదా || చెల్లఁ || 413 ||

రేకు 1670 సామవరాళి

ఈపాటివాఁడవు నీ కిఁకనేల వెఱవు
అపనులకే నీవు ఆసపడేవు || పల్లవి ||

తప్పక నిన్నుఁ జూచి తలపులో భావించి
చిప్పిలఁగఁ జెమరించేఁ జెలియ
ఇప్పుడు నీ వది చూచి యెగపోసి దిగపోసి
దప్పిదేరి వుస్సురంటాఁ దమకించేవు || ఈపాటి ||

నీచేయి వట్టుకొని నిలువున్నఁ గరఁగుచు
పూచినట్టు పులకించెఁ బొలఁతి
ఆచాయలకే నీవు అనలెల్లాఁ బెడరేఁచి
తాచిన కళలతోనే దైవారేవు || ఈపాటి ||

మాటలు నీతో నాడి మచ్చికలఁదనివొంది
మేఁటికాఁగిలిచ్చి నలమేలుమంగ
యీటున శ్రీవేంకటేశ ఇందుకే రతి మెప్పించి
సాటికి బేటికిఁ గదుసంతసిల్లేవు ॥ ఈపాటి ॥ 414 ॥

నాదరామక్రియ

ఏల వేసాలు సేసీనే యిప్పుఁడు మాతోఁ దాను
వోలి నన్నిఁటికి నోర్చి వూరకుండుఁగాక ॥ పల్లవి ॥

చెక్కుపై గోరిడితేను సిగ్గువడఁ దనకేలే
అక్కడివారు తన్ను నాడుకొనేరా
వెక్కసవు మగవాఁడు వెలితురా సతులకు
వుక్కుమీరి చట్టువలె నుండవలెఁగాక ॥ ఏల ॥

మోవి గంటిసేసితేను మూసుకొనివుండనేలే
తావు లెవ్వరైనాఁ జూచి తన్ను నవ్వేరా
చేవమీరిన దొర చెలులకు లోఁగుదురా
వావిరి నన్నిటా మాకువలె నుండుఁగాక ॥ ఏల ॥

వురముపై నెక్కితేను వుదుటులు తనకేలే
తరుణులెవ్వరైనానుఁ దగదనేరా
ధర నలమేల్మంగను తాను శ్రీవేంకటేశుఁడు
అరిదిఁ బువ్వును వాసనానై యుండుఁగాక॥ ఏల ॥ 415 ॥

ఆహిరి

ఇచ్చకమే సేయవలె ఇన్నిటికి లోఁగావలె
తచ్చి ఇదె నీతి సుమ్మీ దంపతులకెల్లాను ॥ పల్లవి ॥

తగవులఁ బెట్టరాదు తమకించి యాడరాదు
మొగము చూచి చూచి మగవానిని
అగడు సేయఁగరాదు అలమటఁబెట్టరాదు
నగి నగియైనాను నాథుడైనవానిని ॥ ఇచ్చ ॥

ఆరజము సేయరాదు అలుకలే పెంచరాదు
నేరములే పై వేసి నిండు దొరను
గోర గీరఁగరాదు కోపము సేయఁగరాదు
కోరి వినోదానకైనా గుణియైనవానిని ॥ ఇచ్చ ॥

వేసరుకొనఁగరాదు వింతగాఁ జూడఁగరాదు
ఆసుద్దులకు శ్రీవేంకటాద్రీశుని
సేసతోఁ గూడితివి మించి యలమేల్మంగవు
బాసిచ్చి నిన్నేలిన యీపాయరాని వానిని॥ ఇచ్చ ॥ 416 ॥

దేసాళం

సేయవయ్యా చేయఁగల చేఁతలెల్లాను
నీయంత లేనితగవు నేరువఁగవచ్చునా ॥ పల్లవి ॥

తలఁపులు రూపించి ముందరఁబెట్టవచ్చునా
వలపు లంగడిఁబెట్టవచ్చునా తెచ్చి
పలుకులు మూటగట్టి బండారించవచ్చునా
చలమరి నీగుణాలు చక్కఁబెట్టవచ్చునా ॥ సేయ ॥

పట్టరానివయసున బయలీఁదవచ్చునా
ఘట్టినవ్వులెల్లా నానఁబెట్టవచ్చునా
కట్టఁగడ వావులెల్లా గాదెఁ బోయవచ్చునా
దట్టమైననీయాసలు తలఁగించవచ్చునా ॥ సేయ ॥

పుడివోనివిబాసలు వొడిఁబెట్టవచ్చునా
చిడుముడి నీరతులు చెప్పవచ్చునా
అడరి శ్రీవేంకటేశ అలమేలుమంగనేను
యెడయక నన్నేలితి విఁక దూరవచ్చునా॥ సేయు ॥ 417 ॥

ముఖారి

చెలులాల మీకేలే చెల్లఁబో వొలపక్షాలు
మలసి సరిగాఁ జూచి మమ్ము నొడఁగూర్పరే ॥ పల్లవి ॥

ఆడనే వున్నాఁడు తాను ఆసలాసలనే పెట్టి
యేడలేని బుద్దులు మీరేల చెప్పేరే
వేడుకకు వలవఁగా వెన్నెలలు వేఁడులాయ
యీడనుండే యెంత బయలీఁదించేరే ॥ చెలు ॥

కన్నులఁ దప్పక కాఁకలే రేఁచీఁ దాను
ఇన్నియుఁ దెలిసి యేల యెడలాఁకేరే
చెన్నుమీరఁ దలఁచఁగా చిగురులు వాండ్లాయ
సన్నల నావొడివట్టి చవులెంత చూపేరే ॥ చెలు ॥

ఇప్పుడే యీడకు వచ్చి ఇంటిలో బందుండీఁ దాను
కప్పురమిచ్చి మీరేల గడెవెట్టేరే
తప్పనెలమేల్మంగను[1] తాను శ్రీవేంకటేశుఁడు
అప్పుడే నన్నేలె నెంత ఆఱడిఁబెట్టేరే ॥ చెలు ॥ 418 ॥

పాడి

కాంతలాల యెటువంటిగామిడితనాలవాఁడే
కొంత గోర గిరితేనే గొబ్బునఁ దిట్టేనే ॥ పల్లవి ॥

---

[1] తప్పని+అలమేల్మంగను. ఈ వ్యావహారికపందులుకు తంవాఙ్మయములో కొల్లలు.

వొప్పగాఁ బదారువేలువువిదల నెట్టెలెనే
కొప్పువట్టి నేఁ దీసితే కొచ్చి చూచీని
అప్పటి భూకాంతమగఁడటవే. తా నిన్నిటాను
కప్పి నా చనుఁగొండలు కదువేఁగు లవీని || కాంత ||

యెడలేనిగొల్లెతల కెట్టు మగఁడాయనే
వేడుకఁ దమ్మ యిడితే వెడవీఁగీని
పాడితోడ నెనమండ్రు పట్టపుదేవుల్లటవే
కూడి నేఁ దొడెక్కితే సిగ్గులు వడీని || కాంత ||

వీఁపునా రొమ్మునా నెత్తి వెలఁదుల మోచెనట
పై పై నేఁ గాలు దొక్కితే బడలీఁ దాను
యేపున శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁ గూడె
తీపుమోవి చవిగొంటే తేనెలూరించీని.|| కాంత || 419 ||

రేకు 1671 మాళవి

పచ్చిమాట లాడేవు బయకాఁడా
గచ్చులు సేతురా నీవు కాతరీఁడా || పల్లవి ||

తలుపేల మూసేవు తమియేల రేఁచేవు
వెలలేని వలపుల వేడకకాఁడ
చెలుల నేలంచేవు సిగ్గులేల ముట్టేవు
కొలఁదిలేని రతుల కోడెకాఁడా || పచ్చి ||

కొప్పేల దువ్వేవు కొంగేల వట్టేవు
దప్పిదేరేకాఁకలదాయగాఁడా
తప్పక యేల చూచేవు తవనలేల పెట్టేవు
ముప్పిరిఁ గళలు రేఁచే మొక్కలికాఁడా[1] || పచ్చి ||

---

[1] మొక్కలము+ఇ+కాఁడు. ఒకే అర్థమున తద్ధితముపై తద్ధితము.

నవ్వులేల నవ్వేవు నయములేల చూపేవు
జవ్వనపుమదముల జాజరకాఁడ
యివ్వల శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
నివ్వటిల్లు చేఁతల నీటుకాఁడ ॥ నవ్వు ॥ 420 ॥

తెలుఁగుఁగాంబోది

నిండినజవ్వనమెల్లా నీచేతిది
చండిపెట్టి చూచి నిన్ను జంకించేనా ॥ పల్లవి ॥

వెలయఁగ నీవు నన్ను వేడుకఁ బెండ్లాడితివి
చలపట్టి నే నిన్ను సాదించేనా
చెలఁగి యెవ్వతెపొందు చేసినాఁ జేతువుగాక
తలఁపున నీపైఁగాఁతాళించేనా ॥ నిండి ॥

కందువ దొల్లె నీవు కంకణము గట్టితివి
యెందుకైనా నేనీతో నెదురాడేనా
విందవై యెవ్వరితో నవ్వినా నవ్వేదుగాక
నిందవేసి నిన్నుఁ గడునేర మెంచేనా ॥ నిండి ॥

కామించి నీవు నన్నుఁ గాఁగిలించి కూడితివి
యేమిసేసినా నదియేఁటి కనేనా
యీమేర శ్రీవేంకటేశ యెట్టున్నా నుందువుగాక
వేమారు నిన్ను నిఁక వెగ్గళించేనా ॥ నిండి ॥ 421 ॥

కన్నడగౌళ

ఇందుకు నీ చిత్త మిఁక నెట్టున్నదో
కందువ జోలిఁ బెట్టక కరుణించవయ్యా ॥ పల్లవి ॥

తెరదీసి మోముచూచి తీపుమోవికే లాసి
సరసపుఁగాఁకల చలిగాసీని
తరుణి నీ కింతగాను తపములు చేసి చేసి
వెరవులు వెదుకుచు విరుల వేసీని ‖ ఇందు ‖

చేయివట్టి సన్నసేసి సిగ్గులెల్లాఁ గూడపెట్టి
దాయపు వలపులను దండగట్టీని
కాయజకేలికి నీకుఁ గమ్మటి వేడెలువెట్టి
ఆయములు ముట్టి ముట్టి యానలు వెట్టీని ‖ ఇందు ‖

కప్పురము నోరికిచ్చి కాఁగిటిరతుల మెచ్చి
యిప్పుడే పానువు మీద యెడమిచ్చీని
నెప్పున శ్రీవేంకటేశ నిన్ను నిన్నిటాఁ దచ్చి
చెప్పరానిచేఁతలెల్లాఁ జేసి పెచ్చీని ‖ ఇందు ‖ 422 |

ఆహిరి

వేగిరమా యిప్పుడేమి విభుఁడవు నీవు నాకు
భోగించేయప్పుడే నీవు పొసఁగి వుండేవు ‖ పల్లవి ‖

ఘనుఁడవు నిన్నుఁ గడు కరకరించ నేఁటికి
మనసువచ్చినప్పుడే మాటలాడేవు
పనివడి గిలిగించి బడలించనేమిటికి
ననిచినప్పుడే నీవు నవ్వు నవ్వేవు | వేగి |

వెంట వెంటఁ దగులుచు విన్నవించనేమిటికి
యింటికి వచ్చినప్పుడే యియ్యకొనేవు
దంటతనమున నీతోఁ దమకించనేమిటికి
నంటుగలయప్పుడే నావాఁడ వయ్యేవు | వేగి ‖

శైవనము గమ్మనుచు కాంతాళించనేమిటికి
భావించి చూచినప్పుడే పైకొనేవు
శ్రీవేంకటేశుఁడవు చిమ్మిరేఁచనేమిటికి
యీవేళ నన్నేలితివి యింకఁ నిట్టే మెచ్చేవు॥ వేగ ॥ 423 ॥

రామక్రియ

తొల్లే నీయాల నేను దోసానకు లోనుగాను
చల్లనాయ నామనను జరయనేలయ్యా ॥ పల్లవి ॥

బాసికము గట్టితివి భామకాలు మెట్టితివి
చేసినచేఁతలు నీకుఁ జెల్లెనయ్యా
బాసలెల్లా నీడేరె పచ్చినవ్వులు దైవారె
యేనుద్దులు విన్నవించ నికనేలయ్యా ॥ తొల్లే ॥

పెండిలిపీఁ టెక్కితివి ప్రేమఁ జెక్కునొక్కితివి
అండనే సతికిఁ బతివైతివయ్యా
దుండగాలెల్లా దక్కె సంతోసాలు చేచిక్కె
చండిపెట్టి నిన్ను నంత సాదించనేలయ్యా ॥ తొల్లే ॥

వీడెము లందుకొంటివి వెలఁదిఁ గైకొంటివి
తోడనే నీకోరికెలు దొరసేనయ్యా
యీడనె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
వోడక రతుల నిన్ను నొరయ నేలయ్యా॥ తొల్లే ॥ 424 ॥

సామంతం

వేఁడుకోఁగాఁ జెలులతో విజ్ఞవీఁగే వింతేకాక
నేఁడాపె తానే వచ్చితే నీకేమన వచ్చును ॥ పల్లవి ॥

చలపాదితనములు సతులకు నింతేకాక
వలచినయట్టిమగవాని కేఁటికి
చెలరేఁగి యీపె నిన్ను చెనకి పైకొంటేను
నిలువున గరఁగక నీ వోర్వఁగలవా ॥ వేదు ॥

పనిమాలినవొట్లు పడఁతుల కింతే కాక
నవిచినయట్టిప్రాణనాథు కేఁటికి
మనసిచ్చి యీపె నీ మర్మములు ముట్టితేను
తనివోని తమకము దాఁచుకొనఁగలవా ॥ వేఁదు ॥

దిట్టతనపు మాటలు తెఱవల కింతేకాక
నెట్టన శ్రీవేంకటేశ నీకేఁటికి
గట్టిగా నిన్నాపె గూడి కాఁగిట నిట్టెవుండితె
గుట్టెల్లాఁ జెప్పక మతి బెట్టుకొనఁగలవా॥ వేదు ॥ 425 ॥

రేకు 1672 రీతిగౌళ

సరి నిచ్చకమాడితే చాయకువచ్చుఁ బనులు
నిరతపువారి కివి నేరుచుకొనవలయు ॥ పల్లవి ॥

సరిగెలఁ బొరలేటిసతితోను రమణుఁడు
చలము సాదించఁబోతే చండిపడును
పెలుచుగుణముదానిఁ బిలిచి పెనఁగితేను
చలరేఁగి పంతములే చిమ్మి రేఁగును ॥ సరి ॥

మందెమేళపుటింతిని మన్నించవలెఁగాని
ఇందరిలో జంకించితే యీసురేఁగును
సందుసుడికత్తెకు నానలు చూపవలెఁగాని
గొందుల నణఁచఁబోతే గొణఁగుచుఁ దిట్టును ॥ సరి ॥

మొగమోట సతితోను ముచ్చటలాడుటే మేలు
వెగటు బంతాలైతే వేసటౌను
నిగిడి శ్రీవేంకటేశ నే డీకె నేలితివి
వగటులు నెరపితేఁ బచ్చిదేరుఁ బ్రియము ॥ వరి ॥ 426 ॥

భైరవి

ఇంకనైనా రాఁగదవే ఇదె నీ విభుఁడు వచ్చె
లంకెలఁ బెనఁగితేను సంకెలేక వుండును । పల్లవి ।

చనవులు గలిగితే చలము పనికిరాదు
మనసు లెనసితేను మంకులు మాను
తనువులు సోఁకితేను తలతో సిగ్గులు వీడు
కనుచూపులు నాటితే కాఁకలు చల్లారును ॥ ఇంక ।

పలుకు లొడఁబడితే భయమేమియును లేదు
వలపు లోనఁగూడితే వాసులుండవు
కొలువులు గలిగితే కోరి యెడమాట లొద్దు
నెలవి నవ్వు లూరితే చింతలు పొదలవు । ఇంక ॥

ఆయములంటితేను అరగొరలే లేవు
పాయక వద్దనుండితే పంగెము గాదు
యీయెడ శ్రీవేంకటేశు నెనసితి విపు డిట్టె
చేయిచ్చి నేసవెట్టితే సెలుగెల్లాఁ బాసును॥ ఇంక ॥ 427 ॥

బౌళి

ఆయులే నటలేఁటికె నవ్వటె నీవు
ఆయములు గరఁగినా ఆతె వుండఁగాను ॥ పల్లవి ॥

సేవలు సేసేనంటే సెలవయ్యీనా నీకు
అవల వేరొకతెపై నాస వుండఁగా
మోవితేనె లడిగితే మోహము వుట్టీనా
తావుకొని యాపె నీదండ నుండఁగాను ॥ అయ ॥

చెక్కు లెంత నొక్కినాను సిగ్గులు మానీనా
చొక్కించి సతులెదుటఁ జూడఁగాను
మక్కువ నే జల్లితేను మనసు వచ్చీనా
చక్కఁగా నాపె చెయ్యి చాఁచుకుండఁగాను ॥ అయ ॥

వంతుకు నే నవ్వితేను వలపుల రేఁగీనా
సంతతము నాకె రతి చవి చూపఁగా
యింతలోనె శ్రీవేంకటేశ నన్ను నేలితివి
వింతగా నాకెఁ గూడవా వెనవే నుండఁగాను ॥అయ॥428॥

బౌళి

ఓరుచుక ఇన్నిఁటికి నూరకుండుటే మేలు
యేరీతి వంచుకోవచ్చు నిటు నిన్ను విభుఁడా ॥ పల్లవి ॥

చందమామగుటకలు సారె నీ మంచితనాలు
పందెమాడే చెరకులు పనులు నీవి
సందెకాడమఱఁగులు చక్కని నీ చేఁతలు
యెందుకని దూరేము ఇఁక నిన్ను విభుఁడా ॥ ఓరు ॥

యెండమావులనీళ్లు ఇటు నీతో సరసాలు
వండవండనట్లు నీవలపులెల్లా
పండినబూరుగులు నీవచ్చిదేరే సిగ్గులు
చండిపెట్టనేల నిన్ను చలమరివిభుఁడా ॥ ఓర ॥

తంగేటిపై జున్నులు తచ్చన నీ పొందులు
ముంగిటినిధానాలు మోవితేనెలు

చెంగటఁ గూడితి విట్టె శ్రీవేంకటేశుఁడ నన్ను
వంగించనేల నిన్ను పాయరాని విభుఁడా ॥ ఒర ॥ 429 ॥

సామంతం

తన కొక చింత నాతలఁ పదిగాదుగాని
కనలి సవతులచే గాసిఁబడనోపనే ॥ పల్లవి ॥

దప్పిదేరేమోముతోడ తలవంచుకున్న నాకు
కప్పురమిచ్చి యాతఁడు కళరేచినే
అప్పటిఁ బానుపుమీఁద నసురుసురనఁగాను
చిప్పిల మర్మములంటి సిగ్గువుట్టించినే ॥ తన ॥

పట్టిన చలముతోడ పంతముతోనున్న నన్ను
బట్టబయలు మాఁటాడి పలికించినే
దిట్టతనముసేసుక తెరవేసుకుండఁగాను
చుట్టరికాలు నెరపి చొక్కించవచ్చినే ॥ తన ॥

యెవ్వరి ననఁగలేక నివ్వెరగై నుండఁగాను
ఇవ్వల శ్రీవేంకటేశుఁ డిటు గూడెనే
నవ్వులకు నే నిటు నన్నలు సేసి మొక్కఁగాను
పువ్వుల వేయుచుఁ గడు పొందెలెల్లా జేసినే॥ తన ॥ 430 ॥

శ్రీరాగం

ఊరకున్నవానినేల వొడివట్టుకొమ్మనినే
మేరమీరి యాతగవు మీరే యెరుఁగుదురే ॥ పల్లవి ॥

నగినపతితో మారునగితే నమరునే
తగిలి చేయిచాఁచితే తమకించవచ్చునే

మొగము చూచితేను మొక్కవచ్చునేమరి
మొగి నింటికి వచ్చితే మోహించఁ జెల్లునే || ఊర ||

వొనరఁ దిలిచితేను వూఁకొనఁగఁదగునే
మనసు రా మాటాడితే మాటాడఁబోనఁగునే
యెనసి పొందుసేసితే ఇచ్చగించఁబాడియౌనే
చెనకితే వలపులఁ జెలరేఁగు టొప్పనే || ఊర ||

కాఁపురము సేసితేను కానిమ్మనఁ జొప్పడునే
పై పై నాసగించితే బాఁతిపడనగునే
యేపున శ్రీవేంకటేశుఁడింతలోఁ దానన్నుఁగూడె
తివ్పులమోవి యొసఁగితే మెచ్చఁగూడునే|| ఊర || 431 ||

రేకు 1673 దేసాళం

నేఁడు గొత్తలా నాకు నీ సుద్దులు
వేఁడి చూపితే వెన్న వేవేగఁ గరఁగదా || పల్లవి ||

కొసరక నీ చేఁతలు గుట్టుసేయవలెఁగాక
పిసికితేఁ గడుఁగడుఁ బసురుగాదా
పొసఁగ నీ గుణములు పొగడఁగవలెఁగాక
ముసుఁగులు వెట్టితేను ముగ్గు[1] వేయదా || నేఁడు ||

పాయరానినీమాటల బయలీఁదవలెఁగాక
నాయానకుఁ దీసితేను నాముకొనదా
చాయులకు నీ ప్రియము చవిగొనవలెఁగాక
రాయడించ జూచితేను రాఁపుకెక్కదా . || నేఁడు ||

[1] ముగ్గు=ముగ్గిన పావన

కూడిననీకూటములు కూడపోయవలెఁగాక
అడా నీడా నెరపితే నంటుకొనదా
యీడనె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
అడుకొనఁబోయితే నానందము గాదా ॥ నేఁడు ॥ 432 ॥

రామక్రియ

ఎంత బలిమికత్తెవు యేమే నీవు
మంతనమాడకుండాను మానిపేవా నీవు ॥ పల్లవి ॥

కామించి యాతఁడు నాసంగడి గూచుండెనంటాను
యేమేమి మాటలాడేవే యింతలో నీవు
నీ మగఁడే నాచేతికి నిమ్మపండిచ్చెనఁటాను
గామిడిచేఁత చేసేవు కానీవే నీవు ॥ ఎంత ॥

ఇంతలో నాతఁడు మా ఇంటికి వచ్చెనంటాను
యెంతేసి నవ్వులు నవ్వే వేమే నీవు
దొంతరవలపుతో నా తొడపైఁ బండున్నాఁడంటా
పంతములే నెరపేవు పైకొనుచు నీవు ॥ ఎంత ॥

కడఁగి పాన్పుపై నన్నుఁ గాఁగిలించుకొనెనంటా
యెడచొచ్చి కూడేవు యేమే నీవు
అడరి శ్రీవేంకటేశుఁడాతఁడు నీవాఁడంటా
బడివాయక వుండేవు పచ్చిదేర నీవు ॥ ఎంత ॥ 433 ॥

పాడి

ఇంత పచ్చిసేయనేల ఇల్లాల నేను
అంత వలసితే వెలయాండ్ల నడుగరాదా ॥ పల్లవి ॥

ముప్పిరి నాడఁగరాక ముంచి నే సిగ్గువడఁగ
చెప్పరానిమాటలకు చెవియొగ్గేవు
అప్పటిని వేడుకైతే[1] నంగజశాస్త్రములెల్ల
తప్పకుండాఁ జదువుక తనివందరాదా || ఇంత ||

యేడా రట్టుసేయక ఇన్నియు నే దాఁచఁగాను
చూడరానిచేఁతలకు సూటి చూచేవు
తోడనే నీకితవైతే తొయ్యలుల యంగాలెల్లా
వేడుగా నాటకసాలఁ జూచుకొనరాదా || ఇంత ||

పాయపు మదముతోడఁ బట్టి నేఁ బెనఁగఁగాను
సేయరానిపనులకు జేఁచాఁచేవు
యీయెడ శ్రీవేంకటేశ యేలితివి నన్నునిట్టె
ఆయాలు చెలికత్తెల నాలోచించరాదా || ఇంత || 434 ||

సామంతం

చేతికొద్దివాఁడ అఁదుచెలియరో నీకు
రాతిరిఁబగలుఁబొంది రాఁపుసేయరాదా || పల్లవి ||

అండనుండి సొలసేవు అంతలోనె అలసేవు
నిండుఁ దగవరివైన నీరమణుని
వండివెట్ట నోపుదువు సాదించనేరుతువు
బొండుమల్లెపాను పదె భోగించరాదా || చేతి ||

ంతములే మెరసేవు పలుమారు జరసేవు
మంతనాన నుండినట్టిమగవానిని
వంతులు వెదకుదువు వాసికిఁ బెనఁగుదువు
దొంతిబోనా లివిగో పొత్తుల నుండరాదా || చేతి ||

---

[1] 'వేడుకైతే' వ్రాయసగాని తప్పు (కా.శ్రీ.)

కప్పురము లిచ్చేవు కాఁగిటనే పుచ్చేవు
కప్పినయాసల శ్రీవేంకటేశ్వరుని
యిప్పుడు దా నిన్నుఁ గూడె యీతఁడిట్టె నన్నునేలె
చిప్పిలుఁగెమ్మోవి యిదె చేకొనఁగరాదా ॥ చేతి ॥ 435 ॥

ముఖారి

ఇద్దరము మన్నారము యెవ్వరి మగఁడవయ్యా
వొద్దికఁ[1] బందేలు వేసుకొ(కు?)న్నార మిపుడు ॥ పల్లవి ॥

హత్తి నేము తగవు ని న్నడుగఁగవచ్చితేను
పొత్తులమాట లాడి పొదిపేవు
ఇత్తల నీవే కావా ఇంతసేసినవాఁడవు
బత్తిగలవాఁడు(వాని?)వలె పరాకు సేసేవు ॥ ఇద్ద ॥

జంట నొకరొకరము చనవులు మెరసితే
యింటిలోనే సరిగాను యింపు చల్లేవు
రెంటికి గురై వలపురేఁచినవాఁడవు నీవే
అంటి అయిములుముట్టి ఆసలు చూపేవు ॥ ఇద్ద ॥

వరుస నే మొకమాటే వావులు నీకుఁ జెప్పితే
కెరలి మమ్మిపుడే కాఁగిటఁ గూడేవు
నిరతి శ్రీవేంకటేశ నీవే తగిలితివి
పరగ నాపై మన్ననే పచారించేవు ॥ ఇద్ద ॥ 436 ॥

---

[1] ఈ పాదములో 'ఒద్దిక' లోని 'ఒ'కు 'వేసుకొన్నా'లో కకారోపరి ఒకారమునకు యతి చెల్లవలసియున్నది. అది సహజముకాదు.

నాదరామక్రియ

ఏమయ్యా తాఁకితలఁచ విదివో నీవు
నేమపుఁ జెలిపై దయ సించే రిందరును . పల్లవి

పంతములాడదు నీతో బాసలు నిన్నడుగదు
యెంతేసి ప్రియాలు చెప్పీ నిందరిలోన
చెంతల నెప్పుడు నీ చిత్తమెట్లానున్నదో
కాంతఁ జూచితే మనసు గరఁగీ నందరికి | ఏమ

చలములు మెరయదు జగడించదెపుడును
చెలిమి యెంత నెరపీఁ జెలి నీతోను
యెలమి నీ విటమీఁద నెటువలె మన్నించేవో
పొలఁతి భావము చూచి పొగడే రందరును | ఏమ

వెనఁగ దెంతైనాను బిగిసి మాటాడదు
యెనసి కాఁగిటఁ గూడె యిట్టె నిన్ను
ఘన శ్రీవేంకటేశ నీకాయ మెంత చొక్కెనో
వనితఁజూచి మొక్కవచ్చే రిందరును || ఏమ || 437

రేకు 1674 ధన్నాసి

తగుఁదగు నీకు నివి తప్పుగాదు
జగడించేనా నేను సారెఁగొంచనేఁటికి || పల్లవి |

చలరేఁగి నీవాపెకుఁ జెప్పిపంపిన సుద్దులు
యెలమి నాపె నాకు యెరిఁగించెను
కలిగినపను లివి కమ్మటి దాఁచఁగనేల
వలదనేనా నేను వట్టి మఱఁగేఁటికి | తగుఁ ||

సుదతికి నీవిచ్చినసొమ్ము లన్నియును నాకు
ముదమున జూపి కడు ముచ్చటాడెను
గుదిగొన్న వలపులు గుట్టు సేయఁగనేల
యెదుటఁ గోపగించేనా ఇఁకఁ గొంకనేఁటికి ॥ తగుఁ ॥
మగువఁ గాఁగిటఁ గూడి మన్నించినమన్ననలు
పగటున మెచ్చి నాతోఁ బచారించెను
నిగిడి శ్రీవేంకటేశ నీవు నన్నుఁ గూడితివి
యెగసక్కె మాడేనా యిన్నిబాసలేఁటికి ॥ తగు ॥ 438 ॥

రామక్రియ

కైలాటాలు వెట్టవద్దు కాంతల మిద్దరము
మేలము లాడుచు నిన్ను మెప్పించుకోరాదా ॥ పల్లవి ॥
నగ వెంతైనా నీవు నాలికాఁడ వడిగితే
తగవైనాఁ జెప్పరాదా దయతో మాకు
వొగి నీమాటకు లోను వొట్లు వెట్టుకొన్నారము
మొగమిచ్చి నవ్వి మాచే మొక్కించుకోరాదా ॥ కైలా ॥
చూడవు కాను్కదిక్కు సొరిదిఁ బట్టుకుండఁగా
వీడెమైనా నియ్యరాదా వేడుకతోను
జాడతో నీవారమై సమ్మతించి వున్నారము
జోడు గూడి మాకు నిట్టె చుట్టమవు గారాదు ॥ కైలా ॥
మానవు నీ పంతములు మాతో శ్రీవేంకటేశ
తెనెమోవైనా[1] నీరాదా దిష్టము గాను
అనుకొని కూడితివి అంతలో మ మ్మిద్దరిని
తానకమై నీరతులు తలఁపించుకోరాదా ॥ కైలా ॥ 439 ॥

---

[1] 'తేనెమోవైనా' వ్రాయవలెనని తప్పు

పాడి

ఇచ్చకము సేసుకొని ఇయ్యకొనుటగాక
రచ్చలోన సారె సారె రవ్వసేయనేల || పల్లవి ||

దొరయైనపతి సవతుల నెందరిఁ దెచ్చినా
యెరవులేని ఇల్లాలి కేల కోపము
సిరుల క్రొనగోరిలచ్చెన లెన్ని నించుకొన్నా
విరసము చేసుకొని వెంగెమాడనేల || ఇచ్చ ||

చలపాదిమగఁడు విచ్చనవిడిఁ దిరిగితే
వలఁచినదేవులకు వాదించనేల
వొలసి యెందరిచే సేవలు సేయించుకొన్న
బలిమితోడుత కడుఁ బంగించనేలా || ఇచ్చ ||

జిగి శ్రీవేంకటేశుఁడు చేరి యెంత పెండ్లాడినా
మిగులాఁ బంతకత్తెకు మీఱఁగనేలా
నగుతా నిన్నుఁ గూడె నాయకుఁ డీతఁడే నేఁడు
వెగటైన సిగ్గులకు వెరగందనేలా || ఇచ్చ || 440 ||

ఆహిరి

ఆకెకు నీకుఁ దగు నన్నిటా మెచ్చితి మిమ్ము
వాకున నేరుపరచి వక్కాణించనేలా || పల్లవి ||

సన్నలా చాయలా నాపె సణఁగులు రాల్చఁగాను
విన్నకన్నదుట్టనీకు వేడుక గాదా
వన్నెలాను వాసులాను వలపు నీపైఁ జల్లఁగా
ఇన్నిటా సంతోసము లింకఁ జెప్పనేలా || ఆకె ||

ఆకడా నీకడా నీతో నాపె పంతాలాడఁగాను
కైకొన్న పతివి నీకు ఘనతగాదా
మేకులకు మెచ్చులకు మేలము నీతో నాడఁగ
ఢోకగాఁ దరితీపులు చూపిచెప్పనేలా || ఆకె ||

మునుపా వెనకా నీకె మోహించి నిన్నుఁ గూడఁగా
ననుపై నేఁడు నీకు నవ్వులు గావా
ననుఁ గూడితివి నేఁడు నంటున శ్రీవేంకటేశ
వినయాలుః పలుమారు వెనఁ జెప్పనేలా || ఆకె || 441 ||

ముఖారి

చెప్పరాదే నీ మోహము చెలియ నేఁడు
కప్పురవిడేలలోనే కంటిమి యిన్నియును || పల్లవి ||

పొనుఁగ కాతనితోడ పొందుసేసితేనెట్టో
వినుకలికే యింత వేడుకపడేవు
చనవిచ్చి యప్పటిని సరసమాడితే నెట్టో
కనుకలినే ఇంత కడుఁదమకించేవు || చెప్ప ||

పరగ నేకతమున బానగొంటే నింకనెట్టో
తొరలింపుమాటకే హత్తుకోఁ జచ్చేవు
సరవితో ననుపైతే జట్టిగానే దిఁకనెట్టో
చొరవలకే ఇంత చొక్కి మెచ్చేవు || చెప్ప ||

తేనెమోవి సోఁకితేను తిరమయ్యె(య్యే?) దిఁకనెట్టో
పొనుపు చేరినందుకే పసమించేవు
యీనెపాన నిన్ను నన్ను నేలె శ్రీవేంకటేశుఁడు
అనుక నవ్వినందుకే అరుదందేవు || చెప్ప || 442 ||

దేవగాంధారి

అందరికిఁ గలచాలే[1] యంగనలాల
పొందుసేయవలెఁగాక పోరాడనేఁటికే || పల్లవి ||

పట్టఁగరాదు మనసు పాయరాదు చెలిమి
ఇట్టి బుద్దులు చెలు లేమిచెప్పేరే
జట్టి గొన్నవాఁ డతఁడు సమ్మతైనదాన నేను
చుట్టాలింతే మీరు మమ్ముఁ జోడువాపనేఁటికే || అంద ||

మచ్చిక మానుపరాదు మర్మాలు దాఁచఁగరాదు
రచ్చవేసి నన్నునేల రాయడించేరే
మెచ్చి పెండ్లాడె నతఁడు మేనదానఁదొల్లె నేను
నెచ్చెలు లింతె మీరు నేరాలెంచనేఁటికే || అంద||

ఆస విడిపించరాదు ఆనంద మాఁపఁగరాదు
వేసరించి నన్నునేల వెంగేలాడేరే
సేసవెట్టి నన్నుఁ గూడె శ్రీవేంకటేశ్వరుఁడు
నాసరివారె మీరు నవ్వు నవ్వనేఁటికే| అంద || 443 ||

రేకు 1675 దేసాళం

తెలుసుకోవయ్యా నీవే తెల్లమిగాను
అలివేణితో నవ్వి ఆదరించు మిపుడు || పల్లవి ||

మొక్కలాన నొకమాట మించి యాపె సొలసితే
వెక్కసాలాడేవు నీవు వెల్లవిరిగా
యెక్కువైన కోవిలల యెలుఁగులు నిడివైతే
చక్కఁగా మరు నందుకు సాదించఁదగవా || తెలు ||

[1] సాలు లేక చాలు= 'వంశము, సంప్రదాయము, పద్ధతి, వరుస' అని లోకవ్యవహారము.

జవ్వనమదాన నాకె జంకించి చూచితేను
పువ్వులచెండునఁ దాఁకఁ బూఁచివేసేవు
పువ్వులెల్లా నమ్ముకలపొదులలో బాణాలైతే
నివ్వటిల్ల వసంతునినేర మెంచఁదగవా || తెలు ||

తమకించి యాపె నిన్ను దండిగుబ్బల నొత్తితే
అమరఁ గాఁగిటిలోనే అలయించేవు
జమళి శ్రీవేంకటేశ జక్కవలు మదించితే
ౘమిరి యాచెలిని సాదించ నీకుఁదగవా || తెలు || 444 ||

వరాళి

ఎంతవాఁడైనాఁగాని యేమాయ నేఁడు
పొంత నీకు వలపించి పొత్తునఁ బెట్టెనే || పల్లవి ||

మాటలాడితేఁజాలు మట్టుకుఁదెచ్చే నతని
యేఁటికి మనికితము ఇంతిరో నీకు
నూటిగా నామో మతఁడు చూచితేఁజాలుఁగాని
వాఁటముగా నతని నీవసము చేసేనే || ఎంత ||

అండనిలిచితేఁజాలు అతని నొడఁబరచే
నిందుఁగాఁతాళ మేఁటికే నెట్టన నీకు
చండిసేయక కానుక చయ్యన నంటితేఁజాలు
పండిన మనసులోనిపంపు సేయించేనే || ఎంత ||

చెవులొగ్గితేఁ జాలు చెప్పి నీతోఁ బొందుసేసే
తవల విచారమేలే ఇప్పుడు నీకు
తవిలి వచ్చి కూడెను తానె శ్రీవేంకటేశుఁడు
తవనఁ దప్పక నీకు దక్కి వుండఁజేసేనే|| ఎంత || 445 ||

కాంబోది

అందుకే తల్లడమందీ నంతరంగము
పొందరినే పవ్వళించివున్నాఁడు లోనను || పల్లవి

మెసఁగి నే నొప్పనంటె బిగిసినదానఁగాను
మనసున నెట్టుండెనో మగనికిని
వినయాన మీరైనా విన్నవించరే చెలులు
పెనఁగఁగఁ జిన్నఁబోయివున్నాఁడు లోనను || అందు

ఒట్టైరా సిగ్గువతితి[1] నలిగినదానఁగాను
చుట్టని మాఁడుకొనునో ఇందరితోను
గుట్టుతో నీతని వేఁడుకొని సారెకు మొక్కరే
పొట్టుకొన్నచింతతోడ నున్నాఁడు లోనను || అందు |

ఏఁగ నాఁగిటఁ గూడితి చలపాదిదానఁగాను
ఇంపై శ్రీవేంకటేశు కెద్ది ప్రియమో
పెరిగి దినకు నిట్టై పంతమీయరే మీరు
పొంసి తా నవ్వుకొంటా నున్నాఁడు లోనను ||అందు| 446

వరాళి

ఎంత కకర్త్యాంతికాఁడే యీ రమణుఁడు
వింతైన తన వయసు వేడుకే నెరపీని పల్లవి

చెంప చెమటలు మైఁ జిప్పిలీనఁగానే
ఆలరి పెనఁగులాడుమనీ నీతఁడు
చలువైన తనమేను సరతయ్యో[2] దెలుఁగిఁడు
వలచినయట్టి కళవళమే చూచిని || ఎంత |

---

[1] 'సిగ్గువతిని' వ్రాయుటగాని తప్పు (కా.శ్రీ.)
[2] సరతు=చెమట అని మాండలిక వ్యవహారము.

జవ్వనమదాన నాకె జంకించి చూచితేను
పువ్వులచెండునఁ దాఁకఁ బూఁచివేసేవు
పువ్వులెల్లా నమ్ముకలపాదులలో బాణాలైతే
నివ్వటిల్ల వసంతునినేర మెంచఁదగవా || తెలు ||

తమకించి యీపె నిన్ను దండిగుబ్బల నొత్తితే
అమరఁ గాఁగిటిలోనే అలయించేవు
జమళి శ్రీవేంకటేశ జక్కవలు మదించితే
ఎమిరి యీచెలిని సాదించ నీకుఁదగవా || తెలు || 444 ||

వరాళి

ఎంతవాఁడైనాఁగాని యేమాయ నేఁడు
పొంత నీకు వలపించి పొత్తునఁ బెట్టెనే || పల్లవి ||

మాటలాడితేఁజాలు మట్టుకుఁదెచ్చె నతని
యేఁటికి మనికితము ఇంతిరో నీకు
నూటిగా నామో మతఁడు చూచితేఁజాలుఁగాని
వాఁటముగా నతని నీవనము చేసేనే || ఎంత |

అండవిలిచితేఁజాలు అతని నొడఁబరచే
నిండుఁగాఁతాళ మేఁటికే నెట్టన నీకు
చండిసేయక కానుక చయ్యన నంటితేఁజాలు
పండిన మనసులోనివలపు సేయించేనే || ఎంత ||

చెవులొగ్గితేఁ జాలు చెప్పి నీతోఁ బొందుసేసే
ఇవల విచారమేలే ఇప్పుడు నీకు
తవిలి వచ్చి కూడెను తానె శ్రీవేంకటేశుఁడు
తవనఁ దప్పక నీకు దక్కి వుండఁజేసేనే|| ఎంత || 445 ||

కాంబోది

అందుకే ఎల్లడియైంది నంతరంగము
పొందులనే పవ్వళించివున్నాఁడు లోనను పల్లవి |

పెనఁగ నే నోపనంటె బిగిసినదానఁగాను
మనసున నెట్టుండెనో మగనికిని
వినయాన మీరైనా విన్నవించరే చెలులు
పొనరఁగఁ జిన్నఁబోయివున్నాఁడు లోనను | అందు |

ఒద్దిరా పెగ్గువతితి[1] నలిగినదానఁగాను
చుట్టని జూడుకొనునో ఇందరితోను
గుట్టుతో నీతని వేఁడుకొని సారెకు మొక్కరే
పొట్టుకొన్నచింతతోడ నున్నాఁడు లోనను || అందు |

పసఁ గాఁగిటఁ గూడితి వలపాదిదానఁగాను
ఇంపై శ్రీవేంకటేశు కెట్టి ప్రియమో
పసిగఁ దనకు నిట్టె పంతమీయరే మీరు
పొసఁగె తా నవ్వుకొంటా నున్నాఁడు లోనను |అందు| 446

వరాళి

ఎంత కకర్యారతికాఁడే యీ రమణుఁడు
వింతైన తన పనుపు వేడుకే నెరపీని | పల్లవి |

వెలవ చెమటలు మైఁ జిప్పిలిననఁగానే
అలరి పెనఁగులాడుమనీ నీతఁడు
వలుపైన తనమేను సరతయ్యె[2] దెలుఁగిఁడు
వలచినయట్టి కళవళమే చూచీని | ఎంత ||

---

[1] 'పెగ్గువతిత' వ్రాఁతప్రతి తప్పు (కా.శ్రీ.)
[2] సరతు=చెమట అని మాండలిక వ్యవహారము.

యిదివో తేనెలమోవి యెంగిలినో రనఁగానే
అదన మాటాడుమనీ నప్పటిఁ దాను
పదరి అంటుముట్టని పరులాడే దెఱఁగఁడు
కదిసేటితన తమకమే యెంచుకొనీని || ఎంత ||

రతుల నా చన్నులు గీరకుమీ నీ వనఁగానే
తతిఁ గూడుమనుచుఁ గాఁతాళించీని
మితిమీర ననుఁగూడె మేను వొత్తేది యెంచఁడు
మతి శ్రీవేంకటేశుఁడు మదమే చూపీని|| ఎంత || 447 ||

శ్రీరాగం

ఒక్కమనసుగా నీకె వొడఁభాటయ్యీఁగాని
అక్కరతోడుతఁ గడునండకు రావయ్యా || పల్లవి ||

చెలియసిగ్గులకును చెక్కిటిచేయిమాటు సాక్షి
లలి సంతోసాలకు పులకలే సాక్షి
చలివేఁడి ఆనలకు సన్నపు నవ్వులు సాక్షి
చలమేల మా మాటకు సరిచూచుకోవయ్యా || ఒక్క ||

నెట్టుకొన్నకాఁకలకు నిట్టూర్పులే సాక్షి
చిట్టకపు చింతలకు చెమటే సాక్షి
దట్టపువలపులకు తడఁబాటే సాక్షి
గట్టిగా మామాట తారుకాణ చూచుకోవయ్యా || ఒక్క ||

తిరనికరఁగులకు తేటలచూపులు సాక్షి
మేరతోడిపొందులకు మెచ్చులే సాక్షి
యీరీతి శ్రీవేంకటేశ యేలితివి కాంత నిట్టె
సారపు మామాటల నిజము చూచుకోవయ్యా ||ఒక్క||448||

పాడి

ఎంతనేరుపరివి నిన్నేమిచెప్పేది
వింతవానివలెనే భావించేవా నీవు || పల్లవి ||

సారెకుఁ జూచేవాఁడవు సన్నలు నేసేవాఁడవు
ఆరమణిపేరు నన్ను నడిగేవా
గారవించి యుట్టె వుడుగరలంపేవాఁడవు
యీరీతిఁ దల(న?)కుశ(ల?)ము తెలుఁగవా నీవు || ఎంత ||

యింటికి రప్పించేవాఁడ విచ్చకమాడేవాఁడవు
అంటే నాతో నాపెసుద్దు లరసేవా
వొంటె నేకతములాడె వొరసి నవ్వేవాఁడవు
వెంటనే యీపె గుణాలు వెదకేవా నీవు || ఎంత |

సరి నెడమాటలను సతులనంపేవాఁడవు
తరుణి చెల్లెలంటా నిందలు గట్టేవా
సిరతి శ్రీవేంకటేశ నే నలమేలుమంగను
సరతి నన్నేలితివి చక్కటి దిద్దేవా || ఎంత || 449 ||

1676 దేవగాంధారి

ఏమని పొగడే మిదె నీరమణిని
కోమలపువయసుకోకిలవాణి || పల్లవి ||

దొంతులువెట్టేఁ దోడనె వలపులు
కొంతపుచూపులకోమలి
సంతన సేసే సరసపుమాటల
వింతవేడుకల వెన్నెల పతిమ || ఏమ ||

విందులుచేసీ వేమరుఁ బ్రియముల
కందువనవ్వులకలకంటి[1]
ఒందెల నించీపెకగుసిగ్గులు[2]
మందె మేళముల మదనునిశరము | ఏమ

పైరులు విత్తీ బలుతమకంబుల
మేరతో రతి నలమేల్మంగ
యీరీతి శ్రీవేంకటేశ నిన్నెనసె
సారపుగుణములజమళి మెఱుంగు || ఏమ || 450 ||

ఆహిరినాట

ఏమిచేసినాఁ జేసితి విన్నిటా నీవేలికవు
నేమముమీఱి తిట్టఁగ నీతియౌనా నాకు | పల్లవి

కొలువులో నాపెను కొంగువట్టితివంటాను
చలము సాదింతునా సారెసారెకు
మలసి నేఁ జూడఁగానే మర్మములంటితివంటా
అలుగవచ్చునా నీతో ఆలనైన నాకు || ఏమి ||

చన్నులంటి యుప్పటెని సరసమాడితివంటా
చెన్నుమీర నిటు రట్టు సేతునా నేను
నన్నలుసేసి మోవి చవులుచూపితివంటా
నిన్నును జంకించ నిఁక నేరుపౌనా నాకు || ఏమి ||

గక్కననుఁ దెరవేసి కాఁగిలించుకొంటివంటా
వెక్కసమాడుదునా శ్రీవేంకటేశుఁడా

[1] 'కలకంఠి' శబ్దములో ఏకదేశమైన ఉత్తర పదమునకు తద్భవీకరణమా? ఇది.
[2] నించి+ఈపెకు+అగుసిగ్గులు.

అక్కర నలమేల్మంగనయిన నన్నుఁ గూడితివి
దక్కితి వింకఁ గొసరఁ దగవౌనా నాకు॥ ఏమి ॥ 451 ॥

సాళంగం

ఇంత యేల దాఁచేవు నేమెఱిఁగితే నేమాయ
పంతాలకే కాదా నిన్నుఁ బచ్చిసేసేది ॥ పల్లవి ॥

తరితీపులకె కాదా తరుణి నీవద్ద నుండి
పరి పరి విధముల పందె మాడేది
వొరటులకే కాదా వొడివట్టి తీసి నిన్ను
సరసములాడుతానే జంకించేది ॥ ఇంత ॥

పెద్దరికాలకెకాదా పెనఁగులాడుతా నిన్ను
గద్దించి నవ్వులు నవ్వి కాఁగిలించేది
వుద్దండాలకే కాదా వొరికొట్లను నిన్ను
పెద్దబెట్టుగా నూరకె పేరఁదిలిచేది ॥ ఇంత ॥

యెమ్మెలకేకాదా రతి నెనసి యలమేల్మంగ
వుమ్మడిఁ బాయక కొలువులు సేసేది
నెమ్మది శ్రీవేంకటేశ నీవు నన్ను నేలితివి
ముమ్మాటికి గాదా నీ మోము చూచేది॥ ఇంత ॥ 452 ॥

బౌళి

నాటిమాట నాటికాయ నాలితన మిపుడేల
కూటమికి యొక్కానవే గురుతాయఁ బనులు ॥ పల్లవి ॥

చెప్పినట్టల్లాఁ జేసి చెలువుఁడు వేఁడుకొనె
తప్పలెంచకువే[1] ఇఁకఁ దరుణి

---

1 'తప్ప లెంచకువే' వ్రాయసగాని తప్పు (కా.శ్రీ.)

దప్పిదేరే మోముతోడ దయవుట్ట మాటలాడీ
వుప్పతించి దూరకువే వొనగూడెఁ బనులు || నాటి ||

ఇచ్చకము నీకుఁ జేసి ఇంటికి వచ్చెనితఁడు
పచ్చిసేయకువే ఇఁకఁబడఁతీ
ఇచ్చె నీకు బాసలెల్ల నిందరుఁ జూడఁగానె
తచ్చనలు మరియేలే తలకూడెఁ బనులు || నాటి ||

తగవులెల్ల నెరపె తగిలె శ్రీవేంకటేశు-
డెగసక్కేన కోపునా ఇందువదన
నగుతానే నినుఁగూడె నయములు వచరించె
వెగటు లిఁకనేఁటికే వేడుకాయఁ బనులు| నాటి || 453 ||

దేసాళం

ఎట్టు గెలువఁగవచ్చు నింతవాఁడవు
గట్టిగా నీవే మమ్ముఁ గరుణించవయ్యా || పల్లవి ||

చలము మెరసి నిన్ను జంకించేనంటేను
మలసేటిబీరపుమగవాఁడవు
వలపురేఁచి నిన్ను వంచుకొనేనంటేను
కలికికాంతలు వెక్కుగలవాఁడవు || ఎట్టు ||

పంతములాడి నిన్ను భ్రమఇంచేనంటేను
మంతుకెక్కిన రట్టడిమాసటీఁడవు
ఇంతలోనే మోవి లంచమిచ్చి చొక్కించేనంటేను
అంతకంతకును నీవు ఆసోదకాఁడవు || ఎట్టు ||

పట్టపుదేవులనె బలిమిఁ బెనఁగేనంటే
మట్టులేనిరతులదిమ్మరివాఁడవు
యిట్టె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నీవె
గుట్టుసేసేనంటే మేకుల యెమ్మెకాఁడవు॥ ఎట్టు ॥ 454 ॥

పూర్వగౌళ

చూతమువో నీ బలిమి సుదతిబలిమియును
యీతలానాతలా మీరిద్దరు నున్నారు ॥ పల్లవి ॥

మంతనాన నాపె నీతో మాటలాడినప్పుడుగా
పంతములెల్లా నీవు పచారించేది
పొంతనుండి యప్పటినిపూఁచి నవ్వినప్పుడుగా
చింతదీర నీవాపెకు సేసవెట్టేది ॥ చూత ॥

శిరసెత్తి నీవంక చెలి చూచినప్పుడుగా
పొరిఁబొరి పొందుసేసి బోదించేది
సరుగన మాటలాడి చలివాసినప్పుడుగా
తరవాతి పనులకుఁ దమకించేది ॥ చూత ॥

తతి నిన్నుఁ గూడి యీకె తనిసినప్పుడుగా
చతురతఁ బవ్వళించి కతచెప్పేది
యితవై శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
మితిమీరినయప్పుడుగా మెచ్చు మెచ్చేది॥ చూత ॥ 455 ॥

రేకు 1677 వరాళి

చెలులము నేము నీకుఁ జెప్పేబుద్దులు వినవే
చలివాసి వుండానవు చల మెటువంటిదో ॥ పల్లవి ॥

తప్పక చూచినవాఁడు దయసేయకమానీనా
ఇప్పుడేలే వేగిరము ఇంతిరో నీవు
ముప్పిరిగొన్న చెమట మోమెల్లా నిండె నీకు
కప్పి నీ మనసులోనికాఁతాళ మెట్టిదో | చెలు ||

మక్కువచేసినవాఁడు మన్నించకమానీనా
వెక్కసాన దూరకువే వెలఁది నీవు
గక్కనను గెంపుదేరె కన్నుల తుదల నీకు
కక్కసించి తమకపుకాఁక యెంతవున్నదో || చెలు ||

చేయిచాఁచినవాఁడు సిగ్గుదేర్చకమానీనా
రాయడించకువే యిఁక రమణి నీవు
యీయెడ శ్రీవేంకటేశుఁడీతఁ డిట్టె నిన్నుఁ గూ-
చాయల మై పులకించె సంతోస మేరీతిదో|| చెలు || 456 ||

ముఖారి

వలచినదాని కింత వాసులెంచనున్నదా
యెలయ నీవే పతికి విడెమియ్యఁగదవే || పల్లవి ||

సెలవుల నవ్వితేనే సిగ్గులు వడుదురా
అలమి చన్నులు చేత నంటితేఁగాక
పిలిచినంతటిలోనె పెనఁగులాడుదురా
తిలకించి కొంగువట్టి తీసితేఁగాక || వల ||

సన్నలు సేసితేనే సణఁగులాడుదురా
వున్నతితోఁ గొనగోర నూఁదితేఁగాక
కన్నులఁ జూచితేనే కాఁకలఁ దిట్టుదురా
పన్ని నీ మర్మాలు సోఁక బలికితేఁగాఁక || వల ||

పచ్చడము గట్టితేనే పక్కన నలతురా
కొచ్చి సదమదముగాఁ గూడితేఁగాక
ఇచ్చ నిన్ను శ్రీవేంకటేశుఁడేలె మిాఁదురా
అచ్చపులలమేల్మంగ వారదైతేఁగాక ॥ వం ॥ 457

కాంబోది

ఇటువలెఁ జేసుఁబో యెంతవారిని వలపు
ఓటుకన గుట్టుచూపి దప్పులు దేరీని ॥ పల్లవి ॥

తలవంచుకొన్న యాపె తమక మాఁపఁగలేక
బలిమి నీ మోము తప్పక చూచీని
తొలుతనే సిగ్గువడి తొయ్యలి ఆసలచేత
వెలుచుమాటల నీకుఁ బ్రియము చెప్పీని ॥ ఇటు ॥

వంతములాడినయాపె పాయమువట్టఁగలేగ
ఇంతలోననే నీకు జేయెత్తి మొక్కీని
వంతువాసు లెంచుకొని వనిత కమ్మటి నేఁడు
ఇంతలోనే పిలువకే ఇంటికి వచ్చీని ॥ ఇటు ॥

యెడమాటాడించేయాపె ఇట్టె ఆస మాన్పలేక
తొడిఁబడ తానే నీపొందులఁ గూడీని
అడరి శ్రీవేంకటేశ అలమేలుమంగ నీకు
వుడివోనిరతి యిచ్చి వురమెక్కీని ॥ ఇటు ॥ 458 ॥

రామక్రియ

ఏమే చిన్నదానవా యింతిరో నీవు
నీమగనిఁ జూడరాదా నిన్ను మెచ్చఁగాను ॥ పల్లవి ॥

శిరసేల వంచేవే సిగ్గులేల పెంచేవే
బెరసి యాతఁడు నీతోఁబెనఁగఁగాను
మరగి యేల పట్టేవే మాటలేల చుట్టేవే
అరుదై యాతఁడు సుద్దు లడుఁగఁగాను || ఏమే ||

చన్నులేల్ల మూసేవే సన్నలేల సేసేవే
చెన్నుమీర నిన్నితఁడు చెనకఁగాను
వున్నతి నెంత లోఁగేవే వొడ్డుక యేల వీఁగేవే
వన్నెల నితఁడు నీకు వలవఁగాను || ఏమే ||

బలిమినేల నవ్వేవే పంతములేల తవ్వేవే
యెలమి శ్రీవేంకటేశుఁ డెనయఁగాను
అలమేలుమంగవు నీ వక్కున నెట్టారసేవే
మలసి యీతఁడు నీకు మరుగఁగాను || ఏమే || 459 ||

ఆహిరినాట

ఈతనిమనసెల్లా నీ వెఱఁగనిదా
ఘాతల సోదించి యేల కాకుసేసేవే || పల్లవి ||

పొలసి యువ్విధితోనుఁ బొందుసేయ ననఁగానే
చలపట్టి పతి నెంత సాదించేవే
అలుగననుచు నీతో నానలువెట్టుకోఁగానే
సొలపుమాఁటలో నేల సూదు వట్టేవే | ఈత ||

మక్కువఁ గడవారితో మాటలాడననఁగానే
వెక్కసాన నీవేల వెంగెమాడేవే
చొక్కి తనమేను నీకు సోదనలియ్యఁగానే
నెక్కొని యిప్పటి నేల నిందవేసేవే || ఈత ||

బెరసి నీమీఁద మరి పెండ్లాడననఁగానే
పరకాంతఁ దెచ్చి యేల పైఁదోసేవే
యిరవై శ్రీవేంకటేశుఁ డింతలోనె నిన్నుఁ గూడె
తారలి నవ్వఁగా నేల ద్దొమ్మి సేసేవే ॥ ఊత ॥ 460 ॥

కాంబోది

చెప్పఁగదరే యీమాట చెలువునికి
ఇప్పుడు తనవుంగర మిదె నాచే నున్నది ॥ పల్లవి ॥

బాసలు సేయఁగనేల బయలీఁదించఁగనేల
ఆసకొలిపి నామగఁడై నాఁడు తాను
వేసాలు నేనేమీనేర వెక్కసము లాడనేర
సేసపా లివిగో నా శిరసుపై నున్నవి ॥ చెప్ప ॥

చెక్కులు నొక్కఁగనేల సిగ్గు విడిపించనేల
వొక్కటై నాయింటిలోన నున్నాఁడు తాను
పక్కనఁదన్నుఁ దడవ పాడిపంతాలు దడవ
చక్కఁగాఁ దన ముద్రలు చన్నులపై నున్నవి ॥ చెప్ప ॥

కలువల వేయనేల కడు వేఁడుకొననేల
నలి శ్రీవేంకటేశుఁడు నన్నేలెఁ దాను
బలుములు చూపవద్దు పట్టి పెనఁగఁగవద్దు
చలఁగి తనసుద్దులు చిత్తములో నున్నవి ॥ చెప్ప ॥ 461 ॥

రేకు 1678 రామక్రియ

దానికేమిదోసము తప్పు లెంచఁ జెల్లదు
అనుకొన్నమగవాని కాదరించవలయు ॥ పల్లవి ॥

మనసులు సోదింతురు మచ్చికలు చూపుదురు
కనుసన్న గావింతురు కాఁక సేతురు
గునుతురు సొలతురు గుట్టు దెలుసుకొందురు
వనితలు పతిమీఁద వలఁపు చల్లుదురు | దాని ||

ఆసలెల్లా రేఁతురు ఆయము లంటుదురు
బాస సేయించుకొందురు భ్రమయింతురు
పాసివుండ రొరతురు పైకొని పెనఁగుదురు
వాసి నింతు రిట్లానే వలపు చల్లుదురు | దాని |

కడు సేవలు సేతురు కాఁగిటఁ గూడుదుగు
బడివాయకుందుదురు పైకొందురు
యెడయక శ్రీవేంకటేశ నన్నుఁ గూడితివి
వడె నావలె నిందరు వలపు చల్లుదురు దాని 462 |

నాట

ఎట్టు నమ్మవచ్చు నిన్ను నింత కాతరీఁడవు
యిట్టె యేపొద్దును నాయింటనే వున్నాఁడవు || పల్లవి |

అప్పుడే బాససేసితి వాపె ఇటు పొలసితే
తప్పక చూచేవు మతి దలపోసేవు
ముప్పిరిఁ దలవంచేవు ముదిత పాట పాడితే
కుప్పళించి పెంజెమట గురిసేవు మేనను || ఎట్టు |

ఆయెడఁ బంతమాడితి వాకె దండ గూచుండితే
కాయము సోఁకించేవు కరఁగేవు
నాయములు నడపేవు నడుమ నాపె నవ్వితే
పాయపు మదముతోడ భ్రమసేవెదుటను | ఎట్టు ||

అడరి నన్నేలితివి ఆస లావె చూపితేను
కడుసిగ్గు విడిచేవు కాఁగిలించేవు
బడినే శ్రీవేంకటేశ పాయ కావె నిలిచితే
్రడివోని రతులను వొరసేవు సారెను || ఎట్టు || 463 ||

భైరవి

పతితో విరహమంది పాడి పాడి సొలసేవు
అతనినీతగవులు అటువలెఁగదవే || పల్లవి ||

జక్కవలె చన్నులట చందురుఁడె మోమట
యెక్కుడి చుట్టరికమే యీరెంటికి
నిక్కి అలులే కురులు నీ నాసికమె సంపెంగ
వెక్కసపు నేస్తాలు వెగటాయఁగదవే || పతి ||

కరికుంభాలే పిరుఁదు ఘనసింహమే నడుము
సరిఁ బొందు లెటువలె జరగీనే
అరిది నెమలినడక అదివో నీ యూరు పాము
గరిమఁ జెలిమి యెట్టు కడతేరీనే || పతి ||

తామెరలె కన్నులాయ తగునీనవ్వే మంచాయ
ఆముకొన్నకూటము లెట్టబ్బునే యిఁక
శ్రీమహాలక్ష్మివి నీవు శ్రీవేంకటేశుఁడతఁడు
నేమపు పొంతనా లెట్టు నెరవేరెనే || పతి || 464 ||

మధ్యమావతి

మగవాఁడు భ్రమసితే మగువలు దెలిపేరా
తగులై వుండఁగానె తలఁచకుండుదురా || పల్లవి ||

కడుఁ జల్లనిచూపుల కాంత నిన్నుఁ జూడఁగాను
యెడలేనికాఁకలు నీకేల రేఁగెను
పుడివోనికొనగోర నూఁది యెచ్చరించఁగాను
అడరి నివ్వెరఁగులు అమరునా నీకు || మగ ||

సంతోసపుమాటలు సతి నీతో నాడఁగాను
ఇంతలోనే వెడచింత లేల వచ్చెను
వింత వింత నగవులు వేమారు నవ్వఁగాను
చెంతనుండి పంతములు చెల్లునా నీకు || మగ ||

వాడికకాఁగిట నిన్ను వనితఁ గూడఁగాను
యేడలేనితమకము లేల వచ్చెను
యీడనె శ్రీవేంకటేశ యీకె నిన్ను మెచ్చఁగాను
ఆడుకోలు బీరములు అందమౌనా నీకు || మగ || 465 ||

శుద్ధదేశి

మొగమోటము దరచు మొదల నాకు
యెగసక్కే లాడనోప నీతని నేమందునే || పల్లవి ||

కడుఁ బ్రియాలు చెప్పఁగా కాదని పెనఁగరాదు
అడరి పైకొనఁగాను అలుగరాదు
విడియ మొసగఁగాను వేసారుకొనఁగరాదు
యెడసి ఇప్పుడు వచ్చె నీతని నేమందునే || మొగ ||

మోముచూచి నవ్వఁగాను మొనసి తిట్టఁగరాదు
దోమటి దొడుకఁగాను తొలఁగరాదు
చేముంచి చెనకఁగాను సిగ్గులు వడఁగరాదు
యేమరించి కాఁగిలించీ నీతని నేమందునే || మొగ ||

చనవు నాకియ్యఁగాను సమ్మతించననరాదు
పనులు చెప్పఁగాను ఓపననరాదు
యెనయుచు శ్రీవేంకటేశుఁ డిట్టె నన్నుఁ గూడె
యినుమడించె వలపు లీతని నేమందునే ||మొగ||466||

ఆహిరి

ఎట్టోరుచుకున్నాఁడవో ఇటువంటివలపులు
దట్టపు నీశాంతానకు దయవుట్టీనాకు || పల్లవి ||

యెక్కడ నెప్పుడు నిన్ను నెవ్వతె సేసెనో నీ-
చెక్కులరేకలు చూచి చిమిడీ మతి
మొక్కలాన నప్పటి నీముంగురులు నొసలిపై
చిక్కువడ్డవెల్లాఁ జూచి చెమరించీ నేను || ఎట్టో ||

బెడిదమై మరెవ్వతె పెనఁగి నిన్నోడించెనో
కడునీయలపు చూచి కంపించీ నేను
తొడిబడ నగె మోవితుదనున్నగంటి చూచి
కడలేని చింతతోడ కంటగించీ మొగము || ఎట్టో ||

జట్టిగాని మరెవ్వతె చన్నుల నిన్నొత్తెనో
గట్టి నీవురము చూచి కరఁగీ గుండె
యిట్టె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
నెట్టన నీరతి చూచి నిగిడీ నానందము || ఎట్టో || 467 ||

రేకు 1679 శ్రీరాగం

ఎటువంటిరాతిగుండె యీ చెలియది
ఇటులా బుద్ధిచెప్పినా నెంతైన గరఁగదు || పల్లవి ||

మగవాని నెంతకైనా మట్టుపెట్టుకొనవచ్చు
మగువల చలములు మానుపరాదు
నగుతానే పంతగాని నయానకుఁ దేవచ్చు
జగడగత్తెను మరి చాయకుఁ దేరాదు ॥ ఎటు ॥

జాటరిపతిఁ జొక్కించి చుట్టముఁ జేసుకోవచ్చు
ఆఁటదానికోపము అణఁచరాదు
నీటున నుద్దండీని నేమానకుఁ దేవచ్చు
మేటిమొక్కళపుదాని మెప్పించరాదు । ఎటు ॥

శ్రీవేంకటేశ్వరునిఁ జెనకి కూడఁగవచ్చు
భావించి సవతి నొడఁబరచరాదు
యీవేళ నన్నేలె నీతఁ డీతనితో నవ్వవచ్చు
కావిరి గర్వపు కాంతఁ గరఁగించరాదు ॥ ఎటు ॥ 468 ।

కేదారగౌళ

మంచిదాయఁ గానీవే మనభాగ్యమాయ నది
కంచముపొత్తు లెటులాఁ గలసెనో కాని ॥ పల్లవి ॥

సెలవుల నవ్వు లూరె సిగ్గులు మోమునఁ గప్పె
అలరుచుఁ జెలులు యేకాంతమాడఁగా
తెలియరాదు మాట దీకొని యడుగరాదు
పలుకుఁబంతము లెట్టు ఫలించెనోకాని । మంచి ॥

నిక్కెను మేనఁ గళలు నిలువెల్లాఁ బులకించె
చక్కఁగా లేకలు లోలో జదువుకోఁగా
పక్కన సోదించరాదు బలిమిసేయఁగరాదు
ఇక్కువ వలపు లెట్టు యీడేరెనోకాని ॥ మంచి ॥

చన్నులఁ జెమట నించె చవులు మోవి నెసఁగె
కన్నుల శ్రీవేంకటేశుఁ గనుఁగొనఁగా
యెన్నిక లూహించరాదు యెరుకసేసుకోరాదు
వున్నతిరతు లివెట్టు వుప్పొంగెనోకాని ॥ మంచి ॥ 469 ॥

శంకరాభరణం

ఇద్దరును నొకటే యెప్పుడును
బుద్ధులు చెప్పఁగఁ బొలఁతుల పసమా ॥ పల్లవి ॥

చక్కనిపతితో జరయుచు నాడేవు
యెక్కుడిమాట లివేమిటికి
లక్కవంటివె లలనలమనసులు
గక్కునఁ గరఁగును కరకరి యేలే ॥ ఇద్ద ॥

కందువ నాతనిఁ గడుజంకించేవు
యెందాఁకాఁ జల మేమిటికే
పొందగువయసులు పొద్దగు వింతలు
బిందెలఁ దగులొ పెనఁగఁగనేలే ॥ ఇద్ద ॥

శ్రీవేంకటేశ్వరుఁ జెనకుచుఁ గూడేవు
యీవలఁ బంతము యేమిటికే
వేవేలు సిగ్గులు వెన్నెలవంటివి
చేవలుదేరును చిడుముడి యేలే ॥ ఇద్ద ॥ 470 ॥

వరాళి

ఆఁటది గూళయైతే నందేమున్నది
మాటుసేసుకొని ఆకుమడిచిచ్చేవేమే ॥ పల్లవి ॥

బత్తిసేసి నావద్ద పాయ కితఁ డుండఁగాను
పొత్తుల మాటాడి నీవు పొదిగేవేమే
గుత్తపుగుబ్బల నన్నుఁ గుచ్చి కాఁగిలించఁగాను
హత్తి వూడిగాలు సేసే వప్పటి నీ వదేమే | ఆఁట |

పాడితోఁ బగడసాలపందే లాతఁ డొడ్డఁగా
ఆడుమనుచుఁ బాసిక లందిచ్చేవేమే
వీడెము నా చేతికిచ్చి విందుల మో వియ్యఁగాను
నోడలఁ[1] బెట్టి పతికి నోరూరే వేమే | ఆఁట

శ్రీవేంకటేశుఁడు నన్ను చిత్తగించి కూడఁగాను
వావులు చెప్పేవు సారె వాకిట నేమే
ఆవేళ దయసేసి ఆతఁడు నిన్నేలితేను
దేవులవై వచ్చి నాతో దికానేవేమే | ఆఁట | 471

సౌరాష్ట్రం

ఇచ్చకపుమాటల యిల్లాల నేను
దిచ్చరిమాటలు నేర తెలుసుకో నీవే పల్లవి

యిమ్ములఁ జేసేపనులెల్లాఁ జేసివచ్చి నాతో
సమ్మతించఁ జెప్పితివి చాలదా యిది
అమ్మరో యింకా నిన్ను నౌఁగాదనేదేమి
దిమ్మరేఁగె వలపులు తెలుసుకో నీవె | ఇచ్చ

చల్లఁగా నానావిధాన చవులెల్లాఁ జూచి వచ్చి
చెల్లఁబెట్టేవు[2] సుద్దులు చింత యేఁటికే(కి?)

[1] నోడలన్ =
[2] 'చెల్లఁబెట్టేవు' వ్రాయసగాని తప్పు (కా. శ్రీ.)

వెల్లవిరి నింద నీపై వేయఁగా వచ్చేదేమి
తెల్లమాయఁ బనులెల్లా తెలుసుకో నీవే ఇచ్చ ॥

భూమెల్లాఁ దిరుగులాడి పొందులెల్లా నేర్చి వచ్చి
కామించి నన్నేలితివి కడమ లేవి
గోమున శ్రీవేంకటేశ కొసరఁగా నీకనేమి
దీమసాన నే నవ్వితి తెలుసుకో నీవే ॥ ఇచ్చ ॥ 472 ॥

హిజ్జిజి

ఏల మమ్ముఁ జెనకేవు యెంతటివారము నేము
మూలనుండి నీవారమై మొక్కేము గాక ॥ పల్లవి ॥

యెగసక్కేలాడరాదు యెదురు మాటాడరాదు
నగనోపుదుమా నీతో నయముగాను
తగవులఁ బెట్టరాదు తారుకాణించఁగరాదు
జగడించఁగలమా చాయలా సన్నలను ॥ ఏల ॥

వరుసలడుగరాదు వలపుచల్లఁగరాదు
సరసములాడేమా సమ్మతిగాను
తరవులు వెట్టరాదు తమకించి దూరరాదు
బెరసి కాఁగిట నిన్ను బిగిఇంచఁగలమా ॥ ఏల ॥

గుట్టు సేసుకుండరాదు కూడితే మానఁగరాదు
బట్టబయలీఁది నిన్ను పనిగొనేమా
యిట్టె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
పట్టినచల మీడేరె పచారించఁగలమా ॥ ఏల ॥ 473 ॥

రేకు 1680 రామక్రియ

ఇంతసేసినఁగాక నీవేల చిక్కేవు
చెంతనే నే మున్నారము చేకొనఁగరాదా || పల్లవి |

తెరవేసుకొని యాపె తేనెలమాటలాడితే
కరఁగుచుఁ గూడెనంటా కాఁతాళించేవు
విరులచెం డప్పటెని వెలి నీపై వేసితేను
తరితీపునఁ జేఁబట్టి తమకించేవు | ఇంత ||

సోరణగండ్ల నాకె సొలసి నిన్నుఁ జూచితే
మేరతో లోనికిఁబోఁ దిమిరి తూరేవు
గారవించి నయముగా కలకలనవ్వితేను
ఆరసి మదనరతి కటు పదరేవు | ఇంత ||

అట్టె కొనగోర నిన్ను నవ్వులనుండి వ్రాదితే
గట్టిగా పా పుచేరి కలసితివి
యిట్టె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
గుట్టు సేసితే సారెకు కోరి వలచేవు | ఇంత || 474 ||

నాదరామక్రియ

ఇయ్యకొంటి నీ మాటలు యింకానేల
నెయ్యమెల్లాఁ గానవచ్చె నేర మెంచనేఁటికె | పల్లవి ||

వెలయ నందరితోడా వేసరక నవ్వేవు
చలమరిపరసాలు సాజమే నీకు
పిలువకతొల్లె వచ్చి పీఁటమీఁదఁ గూచుండేవు
బలిమి తమకములు పచ్చిదేరె నీకు || ఇయ్య ||

సొరిది నెందరినైనా సూటిగానే చూచేవు
తరితీపుల యాసలు తగవే నీకు
మరిగి నాతో నీవు, మాటలు నన్నాడించేవు
సురతాన నూరికెల్లఁ జుట్టమవే నీవు || ఇయ్య ||

కమ్మిక యెందరినైనాఁ గాఁగిలించి కూడేవు
యిమ్ముల నిచ్చసోబనా లితవే నీకు
కమ్మర శ్రీవేంకటేశ గక్కన నన్నేలితివి
నెమ్మది నీ కీరితి నిండుకొనె నిపుడు || ఇయ్య || 475 ||

ద్రావిళభైరవి

కడఁగి యాతఁడు నీకుఁ గాచుకున్నాఁడు
వుడివోనిరతిఁ గూడి వోలలాడఁగదవే || పల్లవి ||

వెలయ మాటాడవలె విభునితో నవ్వవలె
చలపాదితనమేలే సతులకును
తలవంచుకొననేల తప్పులు వెదకనేల
పిలిచీ నాతఁడు నిన్నుఁ బ్రియముచేకొనవే || కడఁ ||

అంకెలో మెలఁగవలె ఆయము లంటఁగవలె
మంకుదన మింతయేలే మగువలకు
జంకెనలు చూపనేల సడిఁ బెట్ట నంతయేల
పొంకాన నెదురుచూచి పొత్తు కిట్టె రావే || కడఁ ||

గుట్టున నుండఁగవలె కూరిమిఁ బెనఁగవలె
పట్టి బింకా లివియేలే వనితలకు

చిట్టకములేల నిన్ను శ్రీవేంకటేశుఁడు గూడె
గట్టేయు[1] మీయెన్నికలు కాఁగిలించు'నవే ||కడఁ |476||

దేసాళం

ఏల వొడఁబరచేవు యెందాఁకా మమ్ము
చాలుకొన్న మీగుణాలు సరియుబేసియునే | పల్లవి ||

నిందుక ఇందరిలోనా నీవు మంచివాఁడవే
కొందుకనీచేఁతలే గొరబు గాని
కొండలెల్లా నున్ననే కోరి దగ్గరి చూచితే
మెందుకొన్నరాలును మిక్కుటపు మాకులే | ఏల ||

అలరిననీమోవి అమృతమువంటిదే
అలవోకమాటలే అగడుగాని
జలనిధియంతా మీరే చవిగొని చూచితేను
వొలుగులువారఁ గడునుప్పలై వుండును | ఏల

శ్రీవేంకటేశుఁడ నీవు చింతించ దేవరవే
ఏవేళా నీకృప గడు నెక్కుడు గాని
భావింప నన్నేలితివి బలిమి తెంకాయమీఁదు
చేవదేరు లోపలెల్లా జిగిమించుఁ దీపులు | ఏల | 477 |

సాళంగం

నీకెట్లితవాయనో నే నెరఁగను
ఆకడ నిన్నాడుకోఁగా నరుదాయ నాకు || పల్లవి ||

[1] గట్టి + అయు.

కొత్తగా వేరొకసతి కొంగు నిన్నుఁ బట్టఁగాను
చిత్తమెల్లా నీరాయ సిగ్గున నాకు
వొత్తి యుటమీఁద నీకు నొట్లెల్లాఁ బెట్టగాను
మత్తిలి కోపము రేఁగె మచ్చరాన నాకు || నీకె ||

దాయక పాయక నిన్నుఁ దగవుకుఁ బిలువఁగా
కాయమెల్లాఁ జెమరించె కాఁకల నాకు
చేయిచాఁచి చేయరాని సేఁతలెల్లాఁ జేయఁగాను
చాయల పంతములెక్కె సముకాన నాకు || నీకె ||

అవ్వల నిన్నాకె గూడె అట్టె నన్నుఁ గూడితివి
నవ్వులు నెలవిఁ దేరె నంటున నాకు
దవ్వులనుండే తాను తమకము రేఁచఁగాను
చివ్వన శ్రీవేంకటేశ చిమ్మిరేఁగె నాకు | నీకె || 478 ||

ఆహిరి

ఏమిటికి వెరవవు యెంత గట్టువాయువు
బూమె లింత నేరకుంటే పొద్దెట్టు వేఁగీని || పల్లవి ||

సొలసి నిన్ను నేఁ జూచి చొప్పలెల్లా నెత్తితేను
వలపు చల్లితినంటా వడి నవ్వేవు
తలపోసి నీచేఁతలు తారుకాణ చేసితేను
నలి నిజమాడేనంటా నన్ను మెచ్చేవు | ఏమి ||

శిరసు ముట్టఁగా, నేను చేత నిన్నుఁ దోసితేను
సరసమాడితినంటా చనవిచ్చేవు
తెరవేసుకొని వొంటిఁ దేఁకువతో నుండితేను
సరవిఁ గూడఁ బిలిచే నన్ను లనేవు || ఏమి ||

దగ్గరఁ గూచుండి నేను తలవంచుకుండితేను
సిగ్గువడివున్నదంటాఁ జెప్పకొనేవు
యెగ్గులేక శ్రీవేంకటేశ కాఁగిలించుకొంటే
బెగ్గిల నీరతుల మెప్పించితి ననేవు | ఏమి | 479 |

ముఖారి

వింత వింత రుచులనె వేడుక వుట్టించవలె
ఇంతులనుఁ దోడుచూడు మిందు నొక్కొక్కతెనె | పల్లవి ||

జాడల నీవెంత నాతో సరసము నెరపినా
ఆడినమాటలు సారె నాడరాదు
వాడికె రతులకును వడి నప్పణ ఇచ్చితే
కూడినట్లనె మరి కూడరాదు వింత |

సేసవెట్టి నీ వెన్నిసేవలు సేయించుకొన్నా
చేసిన సేఁతలు మరి సేయరాదు
మోసలేక నీవు మర్మములు గిలిగించితేను
రాసి నవ్వినట్టు మరి రతి నవ్వరాదు | వింత ||

యేచిన చక్కఁదనాన యెదుట నీ వుండితేను
చూచినట్లనె మరి చూడరాదు
చేచేత శ్రీవేంకటేశ చేకొని నన్నేలితివి
లాచి మెచ్చినట్లా వొల్లఁగె[1] మెచ్చరాదు |వింత| 480

సాళంగనాట

ఊరకుండగానే యేల వొక్కొక్కట గడెయించేవు
మేరతో నుండితేనే మెచ్చనిదాననా | పల్లవి |

---

[1] ఒల్లఁగె =

వొడయఁడ వందరికి వొకతెఁ జూచి నీవు
నడుమ నవ్వితే నేను నవ్వవచ్చునా
పడఁతినింతే నేను పక్కన వినయముతో
అడఁకువ నుండితేనే అలిగినదాననా || ఊర ||

వొనర మోహించి నీవు వొకతెగుణము లిట్టె
కొనియాడితే నేనుఁ గొనియాడేదా
నినుఁ బెండ్లాడినదాన నేను కడుసిగ్గుతోడ
'గొనరఁ దలవంచితే కినిసినదాననా || ఊర ||

వొక్కపై కాఁగిటఁ గూడి వొకతెకుఁ బ్రియపడి
మొక్కితే నేను నాపెకు మొక్కవలెనా
నిక్కపు శ్రీవేంకటేశ నీవేలినదాన నేను
చొక్కివుంటి నాపైపై నీసున నున్నదాననా ||ఊర |481|

బౌళి

నీవే ఆలవైతివా నెయ్యమున నీతనికి
వావులు నేఁ జెప్పితేను వంకలొత్తేవేమే || పల్లవి ||

యిట్టె నాపతిమాటలు యెగ్గులు వేనెంచితేను
వట్టే చక్కట్లు చెప్పవచ్చే విదేమే
దట్టపుఁగాఁకలతోడ తప్ప కాతనిఁ జూచితే
పెట్టేవు మాటుగా జేయి బింకాన నిదేమే || నీవే ||

తగిలి యాతనిచేఁత తారుకాణసేసితేను
బిగిసి లేదని యానపెట్టే విదేమే
నగుతా నాతనిమేను నాట గోర నూఁదితేను
వగచి మందులు పెట్టవచ్చే విదేమే || నీవే ||

కందువ నాతనిమేను కాఁగిలించి కూడితేను
సందడి నలపార విసరే విదేమే
యిందులో శ్రీవేంకటేశుఁ డీతని నే నవ్వితే
అందుకోలు జాణతనా లాడి మెచ్చే విదేమే ||నీవే |482|

కాంబోది

ఏమిటికే చెలులాల యెంత నన్ను సోదించేరే
ప్రేమపునారమణుని బెడఁ బాయనోపనే | పల్లవి |

మొగమోట గలిగితే మోవ నెంతాడినాను
నగవులే సెలవి నున్నతి మించును
తగవే నడపేనంటే తప్పుఁదోవకుఁ దీసితే
వొగరై తోఁచుఁగాని వొడఁబాటై వుండదు | ఏమి ||

చుట్టరికమైనచోట సొల్లెంత మోపినాను
మట్టులేని సంతోషమే మతిఁ దోచును
అట్టె తాలిమి గలితే ఆయములు నాటించినా
బుట్టుకే లోనౌఁగాని గుణము విడువదు | ఏమి ||

కూడివున్నవేళను గురుతు లెన్ని చేసినా
వేడుకలైవుండుఁగాని వెత రేఁగదు
యీడనె శ్రీవేంకటేశుఁ డేలినాఁడు నన్ను నేఁడు
జోడుగూడే వుండుగాని సూటిదప్పు దెపుదు |ఏమి| 483 |

వరాళి

పాయపువాఁ డతఁడూ పడుచుఁదనము నీది
చేయరాని వినయాలఁ జెలఁగఁగాను || పల్లవి ||

సిగ్గులు పడుదురటే చెలువుఁడు మాటాడితే
వొగ్గి తాఁ జేతికిలోనై వున్నాఁడు నీకు
వెగ్గళింతురటవే వెన నిట్టె మోహించి
తగ్గులేనిరతులకుఁ దమకించఁగాను || పాయ ||

శిరసువంతురటే చెనకి యీతఁడంటితే
సొరిది నిట్టె యెదురుచూచి నీకు
గరిసింతురటవే కాఁకల నాతఁడు వొంది
పొరిఁబొరి నీ గుణాలు పొగడఁగాను || పాయ ||

చిన్నఁబోఇవుందురటే చేరి యీతఁడు గూడఁగా
కన్నులఁ జూచినంతనే కరఁగీ నీకు
ఇన్నిటా శ్రీవేంకటేశుఁ డేలినాఁడు విన్నింతల
పన్ని పెనఁగుదురటె బాఁతిపడఁగాను || పాయ || 484 ||

పాడి

కాంతలాగు ఇంకా మీఁదఁ గనేవు నీవు
చెంత నుండి నే నీకు చెప్పేతి నీ సుద్దులు || పల్లవి ||

బలిమిఁ గొసరెనట వంతమాడెనట ఆపె
చెలి నీతో అమాట చెప్పదాయనా
చలము సాదించెనట సాటికి బెనఁగెనట
వెలదిసుద్దులు నీవు వినవా ఇంకాను || కాంత ||

యెద దట్టుకొనెనట యెమ్మెలల్లాఁ జూపెనట
యిదెల్లా నీ వంపినాపె యెచ్చరించదా

పుదుటున నవ్వేనట పూరకె జంకించెనట
కొదలేకివి[1] దెలుసుకొనవా ఇంకాను || కాంత ||
లోనికిఁ దా వచ్చెనట లోలో నిన్నుఁ గూడెనట
తానే నీ దూతిక మూసిదాఁచదాయనా
పూని శ్రీవేంకటేశుఁడ పొందితివి నన్ను నేఁడు
సోనల చంద్రకళలు చూడవా ఇంకాను || కాంత || 485 ||

రేకు 1682 ముఖారి

ఆఁటది చేసినమేలు అది విచారించవైతి
గాఁటానఁ బెనఁగుదురా కాతరానను || పల్లవి ||
సింగారించుకొని యిట్టె చెలి నీ యండకు రాఁగా
ముంగురులంటుదురా మొక్కలానను
సంగతిగా మోవి చూపి చవులు పుట్టించఁగాను
కొంగువట్టి తీతురా గొరబుగాను || ఆఁట ||
పుక్కిటివిడెముతోడ పొలఁతి నీతో నవ్వఁగా
పక్కనఁ దిసుకుదురా పాలిండ్లు
అక్కరతో నీకు విడె మందియ్యరాఁగాను
తక్కక గిలిగింతురా తత్తరానను || ఆఁట ||
కడు మోహమున నిన్నుఁ గాఁగిలించుకొనఁగాను
బడల నలయింతురా వచ్చిదేరను
అడరి శ్రీవేంకటేశ అంగన నిన్నుఁ గూడఁగా
తడవి పేగిరింతురా దప్పిదేరను || ఆఁట || 486 ||

[1] కొదలేక' + ఇవి

దేసాళం

కూడుదు రారా ఇఁకఁ గొరతలేల
వేడుకలు దైవారీ విడెమైనా నియ్యరా || పల్లవి ||

కద్దురా నీసుద్దులు కడఁగడల వింటిమి
వద్దురా యింతేల మమ్ము వెలఁబెట్టేవు
ఇద్దరము వేగినంతా యిటువలె నుండఁగాను
నిద్దుర కన్నులఁ దేరీ నీవు నన్నుఁ జూడరా || కూడు ||

మేలురా నీగుణములు మిక్కిలిజాణ వౌదువు
యేలరా నావద్దనుండే యెంతసేసేవు
కేలు రాజసాన నీవు గిలిగించి పట్టితివి
చాలు రాయిడిసేసి చన్నులు ముట్టకురా || కూడు ||

పోకురా ఇఁకనెక్కడా పొంచి నన్నుఁ గూడితివి
యీకురా పరకాంతల కిట్టే చనవు
చేకూర నన్నేలితివి శ్రీవేంకటేశుఁడ
నీకు రమణి నేనైతి నెయ్యమెల్లాఁ జూపరా ||కూడు||487||

బౌళి

నీవేల వంకించేవు నీకు నీకే
యీవలఁ బొడిమలు నీ కింకాఁ గట్టేరా || పల్లవి ||

కందువ నిప్పుడు వచ్చి కతలెల్లాఁ జెప్పేవు
అందరు నెఱఁగరా అ సుద్దులు
చెంది యాచారాలెల్లాఁ జేసుకొనే ముందరను
నింద లెవ్వరైనా నీ మీఁద నాడేరా || నీవే ||

నలిరేఁగి యందరిలో నవ్వులెల్లా నవ్వేవు
చెలులకుఁ గొత్తలా నీచేఁతలెల్లాను
చలువలు పుట్టఁ గడు చదువులే చదివేవు
నిలువున నిన్ను నిఁక నేరము లెంచేరా || నీవే ||

యీడనే కాఁగిట నించి యింతలో నన్నుఁగూడేవు
వాడవా రెరఁగరా నీ వలపెల్లాను
పాడిపంతాలు చెప్పేవు పక్కన శ్రీవేంకటేశ
యేడనైనాఁ గల్లలనా లెంచేరా నీమీఁదను || నీవే || 488 ||

శంకరాభరణం

అలిమగనికి నాఁగాము లేదవి
మేలుగలిగితే మెచ్చుటగాక || పల్లవి ||

జంకించనేఁటికి సారెకు నే నీ—[1]
వంకలాడి కదు- వలచితివి
మంకు గొల్లెతలు మందనుండి రాఁగా
కొంకక కూడితేఁ గూడితిగాక || అలి ||

అలుగనేఁటికి యిప్పుడే నే నీ—
పలుకులకే భ్రమసితి
బలువ నీతల పదారువేవుర
కలిమిఁ గైకొంటేఁ గైకొంటిగాక || అలి ||.

సాదించనేఁటికి చొక్కి నిన్నుఁ గూడి
సాదించి నీమోవి చవిగొంటి

---

[1] 'నీవంకలు + ఆడి' అని భిన్నపదములే. 'నీవంకలు = నీలోని లోపములు, ఆడి = ఎత్తిచూపి' కావచ్చు. ఇక్కడ వగలాడివలె వంకలాడి రూపము, అప్రసిద్ధముగా తోచెడిని.

యీడెన శ్రీవేంకటేశ నీ వెవ్వరి
బోదించి పొందినాఁ బొందుదుగాక || అరి || 489 ||

సాళంగనాట

కానీలేవే నీ విందరికంటె నెక్కుడా
నానఁబెట్టి పరిఁగాఁగ నవ్వు నవ్వవలెనా || పల్లవి ||

వంతులకే పెనఁగేవు వాసులకే తిరిగేవు
యింతటిలో నీకు నేఁడు యెమ్మె వచ్చెనా
కాంతలెల్లా వ్వాడిగాలు కడుఁ బలికిఁ జేయఁగా
దొంతరై నీ వితనితోడ యెక్కవలెనా || కానీ ||

మురిపెమే చూపేవు ముద్దులే గుని (రి?) సేవు
దొరతనములే నీకు తొట్టుకొనెనా
వరుసకు నాడువారు వచ్చి నిలుచుండఁగాను
వొరసి యీతనిమీఁద నూఁదుకొనవలెనా || కానీ ||

కప్పురమే యడిగేవు కాఁగిటనే కూడేవు
దప్పితో రతులు మీకుఁ దడఁబడెనా
ఇప్పుడె శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్ను నేలె
అప్పుడె యీతనివురమందు నుండవలెనా || కానీ || 490 ||

వరాళి

ఇరుమొననూదివలె నెందుకొను నీమనను
వొరసి నట్టనడుమ నున్నాఁడవు గాక || పల్లవి ||

చెనకి గోరనూఁదుచు చెప్పేనదె నీతోను
చనవులు మనవులు సారెకు నాపె

మన సక్కడనే కాక మామీఁద నున్నదా నీకు
చొనిపి కమ్మల మమ్ముఁ జూచేవు గాక || ఇరు ||

నందడిఁ బమ్మల నొత్తి చవులు చూపీ నీతోను
పొందులును విందులును బోరున నాపె
కందువ లాడనేకాక కదునాస ఇందున్నదా
నందు సుడివలపులు చల్లేవు గాక || ఇరు ||

కూడి కాఁగిటిలోననే కూడపెట్టీ నీతోను
వాడికలు వేడుకలు వరుస నాపె
యీడనె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
వోడక రతుల వింకా నొరసేవు గాక || ఇరు || 491 ||

రేకు 1683 లలిత

ఎవ్వరుండుటా నెఱఁగ వెంత సిగ్గువిడిచేవు
దవ్వు చేరువల వెంత తగవురా నీది || పల్లవి ||

వలిరేఁగి వూరకైనా నవ్వులు నవ్వ వచ్చేవు
వెలఁగి యెవ్వతె నీకుఁ జెప్పెరా యిది
చలమున నీచేతులు పాలెకుఁ జైవేసేవు
తలపోయ నెటువంటితమిరా నీది || ఎవ్వ ||

కమ్మరఁగమ్మర విట్టె కాఁతాళాలే వెరసేవు
నెమ్మది నెవ్వతె యింత నేర్పెరా యిది
వుమ్మడి విందరిలోనే వొడివట్టి పెనఁగేవు
వమ్మి నేఁడు యెటువంటి బలువురా నీది || ఎవ్వ ||

కలువుకోలుగ విట్టె కాఁగిలించి కూడేవు
పొలసి యెవ్వతె యెగపోసెరా నీకు

అలమేలుమంగను నే నవుర శ్రీవేంకటేశుఁడ
మొలచిన దేటువంటి మోహమురా నీది ‖ ఎవ్వ ‖ 492 ‖

దేవగాంధారి

ఎంతటిమోహమో యేమని చెప్పేదు
వింతరతులఁ గడువెలయించేవు ‖ పల్లవి ‖

చెలవ చెమటలు చెలిపైఁ దొరుగఁగ
వలపులు చల్లేవు వరుఁడవు
మొలకల పులకల మోసులు నాటఁగ
కెలయుచు నిటు కాఁగిట నించేవు ‖ ఎంత ‖

నిట్టూర్పు సురటుల నెలఁతకు విసరుచు
గుట్టున వలపులు గురిసేవు
తెట్టెలమోవులతేనెలు గారఁగ
తొట్టుకొనఁగ విందులు పెట్టేవు ‖ ఎంత ‖

వెలయఁగఁ గాఁగిలి విడిదలసేయుచు
చెలఁగి కాఁపురము సేసేవు
అలమేల్మంగను అదె శ్రీవేంకట-
నిలయుఁడ పొందులు నెరవేర్చేవు ‖ ఎంత ‖ 493 ‖

సింధురామక్రియ

మేలు మేలు నీ సుద్దులు మేనబావా
వోలవేయు కేఁక మాపై నో మేనబావా ‖ పల్లవి ‖

బచ్చన మాటలాడి పలుమారు నవ్వఁగాను
మెచ్చితిఁగా నే నిన్ను మేనబావా

లచ్చెనలు మేనవించి లావులఁ బెనఁగఁగాను
వొచ్చెము లేదంటిఁగా నీ కోమేనబావా ‖ మేలు ‖

దట్టమై నావొద్దనె సందడి నీవు సేయఁగాను
మెట్టితిఁగా నీ పాదము మేనబావా
చుట్టమపై నాకు నీ సొమ్ము లెల్లాఁ బెట్టఁగాను
వొట్టు లేదంటిఁగా నీ కోమేనబావా ‖ మేలు ‖

తాలిమితో వెంటవెంటఁ దగిలి నన్నేలితివి
మేలుగా శ్రీవేంకటాద్రిమేనబావా
అలనంటాఁ బొగడేవు అలమేలుమంగ నేను
వోలివెట్టితివి నాకు నోమేనబావా | మేలు ‖ 494 ‖

శంకరాభరణం

ఎగ్గులుగాఁ బట్ట కిఁక నీవూ
అగ్గలిక చెల్లు నాఁటదానికి ‖ పల్లవి ‖

కూరిమి గొసరి కొమ్మ నీమీఁదను
సారెకు వలపులు చల్లీ నదె
పేరుకొని యట్టె పిలిచీఁ గమ్మర
మేరతో నగఁదగు మేనదానికి ‖ ఎగ్గు ‖

అంటఁ గాఁగిలించి ఆయాలు సోఁకఁగ
నంటున నీతో నవ్వీ నదె
వెంటవెట్టుకొని వెన్నఁగి నింతలో
వెంట రా నమరు యింటిదానికి ‖ ఎగ్గు ‖

అట్టె నిన్నుఁ గూడి యలమేలుమంగ
రట్టుగా నానలఁ బెట్టీ నదె
గట్టిఁగా శ్రీవేంకటేశుఁడ నీతో
గుట్టు దగు సేసుకొన్నదానికి || ఎగ్గ || 495 ||

మాళవిగౌళ

ఇంకనైనా వుపదేశమిప్పించుకో యీాపెచే
సంకెలేక యిటువలె నటకాఁడవైతివి || పల్లవి ||

వెలలేనిమాఁటలెల్లా వేసరక నీవాడఁగ
సొలసి వేరొక్కతెకుఁ జూపీఁ జెలి
నెలకొని యీాకెవలె నేరవైతివి మోనము
కలకాలమును నిట్టె కతకారివైతివి || ఇంక ||

పచ్చిదేర నూరఁగలపనులెల్లా జేయఁగాను
చెచ్చెర నవ్వుల నన్నసేసీఁ జెలి
కొచ్చి నీవు నట్లానే గుట్టున నుండవైతివి
వచ్చి నేఁడు నీవుఁ గావడివాఁడవైతివి || ఇంక ||

కన్నచుట్టాలనెల్లాను కాఁగిలించుకొనఁగాను
మిన్నక యెక్కుడనైనా మెచ్చీఁ జెలి
అన్నిటా శ్రీవేంకటేశ యలమేలుమంగ నేను
నన్నుఁ గూడితివి యిట్టె నాటకుఁడవైతివి ||ఇంక||496||

మంగళకౌసిక

ఏమీ ననము నేము యిందుకు నిన్ను
దీమసాన నాపె గుట్టు తెలుసుకోవయ్యా || పల్లవి ||

చెప్పసిగ్గువడీ నదె చెలి నీతో మాఁటలు
అప్పుడే యేకతమున నడుగవయ్యా
తప్పగాదు మఱఁగున దండనే వుండేముగాని
చప్పుడుసేయ కిద్దరు సందించుకోరయ్యా ॥ ఏమి ॥

నవ్వఁగ లోఁగీ నదె నాతి నీ మొగము చూచి
అవ్వలను వెడ్డువెట్టి అరయవయ్యా
ముప్వంకలాను చెవులు మూసుకవుండేవుగాని
నివ్వటెల్ల నాసుద్దులు నీవు వినవయ్యా ॥ ఏమి ॥

సన్నలే చేసీ నదె సకియ నీకాఁగిటికి
మన్నించి కలసితివి మరుగవయ్యా
యిన్నిటా శ్రీవేంకటేశ యిందే యెనసేముగాని
పన్నిన మీ వలపులు పచారించరయ్యా ॥ ఏమి ॥ 497 ॥

రేకు 1684 శంకరాభరణం

మాన చెప్పుఁడీ నీ మతకములు
కానుకలిచ్చుట గరిసించుటలా ॥ పల్లవి ॥

మొగము చూచితే మొక్కఁగ వలదా
యెగసక్కెములని యెంచేవు
అగపడి తెలియక అడిగేనింతే
దగవులఁ బెట్టఁగఁ దలఁచితినా ॥ మాన ॥

వూరక పిలిచిన నూఁకొనవలదా
కేరడములనుచుఁ గెలసేవు
కారణము దెలిపి కప్పితి నింతే
గారవములే యివి కడు వెంగెములా ॥ మాన ॥

మెలుపునఁ గూడిన మెచ్చుఁగవలదా
చలములనుచుఁ గడు జరసేవు
యెలమితో శ్రీవేంకటేశ కూడితివి
అలమేల్మంగ నే అలయించితినా || మాన || 498 ||

ఆహిరినాట

అదేల నీవాపెచేత నాడించేవోయి
సదరానఁ దన్ను నేను సాదించితినా || పల్లవి ||

పైపై నిన్నే వెంగెములు పలికి దూరితిఁగాక
ఆపెనేమైనాఁ గోపించి అంటినా నేను
రావుల నిన్నే కొసరి రాయడించితిఁగాక
చాఁవుచుఁజేతులఁ దన్ను జరసితినా || అదే ||

తివిరి నీమేనునాఁట దిష్టించి చూచితిఁగాక
సవతెంటాఁ[1] గన్నులను జంకించితినా
పవళించుమని నిన్నే బలిమి సేసితిఁగాక
తవిలి కేరడముతో తన్ను నే నవ్వితినా || అదే ||

చలపట్టి నిన్నుఁ గోరి సన్నలు చేసితిఁగాక
తలకొసి చెల్లెలంటాఁ దడవితినా
నెలవై శ్రీవేంకటేశ నిన్ను నే మెచ్చితిఁగాక
అలమేలుమంగను నే వట్టి తప్పించితినా || అదే || 499 ||

దేసాళం

సేసవెట్టినాపె యేమిసేసివాఁ జెల్లు
రాపికెక్కె నీ సుద్దులు రావయ్య యింటికి || పల్లవి ||

---
[1] సవతి+అంటా (వా.శ్రీ.)

తమకించి పైకొంటేఁ దప్పులు వెదకరాదు
సముకానఁ గొసరితే జరయురాదు
నెమకి గోరనూఁదితే నేరము లెంచఁగరాదు
ప్రమదానఁ జే చాఁచితే పంతమాడరాదు || సేస ||

సొలసి కొంగువట్టితే సూదుకు దగులరాదు
తిలకించి చూచితేను దీఁకొనరాదు
వలచి తిట్టుదిట్టితే వానికిఁ బెనఁగరాదు
కలయుచు నవ్వితేను కాఁతాళించరాదు | సేస ||

రతుల నలఇంచితే రాఁపులు సేయఁగరాదు
సతమై పంగించితేను సాదించరాదు
ఇతవై శ్రీవేంకటేశ యే నలమేలుమంగను
అతివ లేమనినాను అవుఁగా దనరాదు | సేస 500 |

అహిరినాట

నీవు నేర్చితివో నెలఁతగుణములో
వేవేలు గనుఁగొని వెరగయ్యీని || పల్లవి |

సాములు సేయుచు సరసపు మాటల
ప్రేమ మిదెవ్వతె పెంచీని
దోమటి దొడికిన తొయ్యలి యుండఁగ
యీమగు వేఁటికే యిరవుకొనీని | నివు |

కానుక లొసఁగుచు కమ్మరఁ గమ్మర
తానెవ్వ రిచటఁ దగిలీని
తోనె పెండ్లి కూఁతురు నిలుచుండఁగ
అనుక నీకేల ఆసపడీని || నీవు ||

కలకలనవ్వుచు(చుఁ?)గదుఁ బానుపుపై
చెలుములు తానేల చేసీని
అలమేలుమంగ నీ కదె వురమెక్కఁగ
బలు శ్రీవేంకటపతి యిది యొకతె || నీవు || 501 ||

నాగవరాళి

ఇందుకుఁగానే యింత్తి యింత సేసెను
అందుకులోనైనఁగాని ఆయములు నాఁటవు || పల్లవి ||

పల వెంతగలిగినా వరునితోడుత సతి
చలపట్టి పెనఁగక చవిగాదు
సొలసి పాయఁగరానిచుట్టరికమైనాను
పిలిపించుకొన్నఁగాని ప్రియము లమరవు || ఇందు ||

చన వెంతగలిగినా సారెకు మాఁటలాడి
సొనిపి దూరక రతి సూటిగాదు
ననిచి ఎట్టుండినాను నవ్వుతాను
కొనగోర చెనకినఁగాని సొంపు చేకూడదు || ఇందు ||

తగు లెంతగలిగినా తమకము పెడరేఁచి
జగడించి కలయక చక్కఁగాదు
మగువఁ గూడెతి విట్టి మన్నించి శ్రీవేంకటేశ
అగపడియున్నఁగాని అనలు దైవారవు || ఇందు || 502 ||

హిజ్జిజి

తెలుసుకొంద మన్నియుఁ దెల్లమిగాను
కొలచి పెండ్లిపీఁటపైఁ గూచుండుమనవే || పల్లవి ||

మనసులోఁగలమేలు మాటలలోఁ గానరాదా
అననీవే నీవేల వద్దనే విపుడు
ననిచినతమకము నవ్వులలోఁ గానవచ్చీ
అనుమానా లిఁకనేల అండకు రమ్మనవే | తెలు |

జిగిగొన్నమన్ననలు చేఁతలలోఁ గానరాదా
మొగము చూడనియ్యవే మొక్కులమేల
మిగులాఁ గాఁక గలితే మేనిమీఁద గానవచ్చీ
వెగటు లిఁకనేఁటికి విడియ మిమ్మనవే || తెలు |

చొక్కపు వేడుకలెల్లా చూపులలోఁ గానరాదా
నిక్కి తెరదియ్యనీవే నేరమెంచక
యిక్కువ శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁగూడె
మిక్కిలి నివ్వెరగేల మేల మాడు మనవే || తెలు || 503 ||

రేకు 1685 రామక్రియ

అన్నిటా వంతగత్తెవై తేనేమి
నన్నలనే మోవిచూపి చవిగొనఁ గదవే || పల్లవి ||

చలము లేమిటికే సాదించనేమిటికే
వలపులఁ బెనగొన్నవనితవు .
పిలిచీ నిన్నతఁడు ప్రియముచెప్పీనతఁడు
మలసి యలుకలెల్లా మానవే యింతటను || అన్ని ||

వంతములాడఁగనేలే బలిమిచూపఁగనేలే
చెంతలఁ బెండ్లాడిన చెలియవు
కంతుని గురుఁడతఁ డక్కరైన పతి యతఁడు
చింతలెల్లఁ దీర సేవసేయవే యింతటను || అన్ని ||

కెరలించే విదేమే గేలిసేసేవేమే
మఱిగినయలమేలుమంగవు నీవు
సిరిగలవాఁ డతఁడు శ్రీవేంకటేశుఁ డతఁడు
నిరతిఁ గూడితి విందు నించవే యింతటను ||అన్ని||504||

తెలుఁగుఁగాంబోది

ఇంక నీ మనసు యెనసె నావలపు
ఉంకించినంతనే జల్లనె మేను || పల్లవి ||

తలఁపులోన నినుఁ దలఁచినమాత్రన
పులకల మొలకలు పొదలనివె
పిలిచి పేరుకొని ప్రియపడినంతనె
నిలువునఁ జెమటలు నిండె నివె || ఇంక ||

గుఱిగా నిను గనుఁగొనినయంతనె
గిఱిగొ(కొ?)న నూర్పులు కెరలె నివె
చిఱునవ్వులు గడుఁజిందినంతనె
వెఱగులు కన్నుల వెలసె నివె || ఇంక ||

కైవశమై నినుఁ గలసినంతనే
భావపుముదములు బలిసె విదె
శ్రీవేంకటేశ నే జిగి నలమేల్మంగ--
సేవల నారతు నెసగె నివె || ఇంక || 505 ||

నాదరామక్రియ

తెలిసితి నీగుణాలు తేటతెల్లమిగాను
చెలరేఁగి నాకేల చెప్పేవు నీవు || పల్లవి ||

తలవంపులే చెప్పీ దగ నీ సుద్దులెల్లా
పలికేయానతి[1] చెప్పీ బలునిందలు
అలి మైకాకలె చెప్పీ లాగుల నీ విరహము
పలుమారు నన్నే లోడఁబరచేవు నీవు || తెలిఉ ||

సెలవినవ్వులే చెప్పీ చిత్తములో యానందము
పులక జొంపాలే చెప్పీ బొందులెల్లాను
యెలమి శ్రీవేంకటేశ యిటు నన్ను నేలితివి
పొలపులేఁటికి తోడుచూపేవు నీవు || తెలి || 506 ||

తెలుఁగుఁగాంబోది

ఓరువఁగదవే వొకయించుకవడి
నీ రమణుఁడు మన్నించీ నిపుడు || పల్లవి ||

వెన్నెలలే పో వేసవియెండలు
వున్నతి భువి విరహాలకెల్లా
వన్నీరే వెంబాల వెల్లువలు
కన్నులెదుట నివి కాలమహిమలు || ఓరు ||

వడిఁ జిగురులెపో వజ్రాయుధములు
ఒడివాసినదంపతులకును
సుడిగొనుపుప్పొడి చొక్కుమందు లివి
కడకమెరసె నివె కాలమహిమలు || ఓరు ||

మొనసిన విరులే పో మోహనాస్త్రములు
చనవున నలిగిన జాణలకు

[1] ఆనతి = పద్ధతి, శోకువ; తడబాటు ఇత్యాదిగా కావచ్చు.

యెనసితి శ్రీవేంకటేశు నలమేల్మంగ
కనుఁగొన నింపాయ కాలమహిమలు || ఒరు || 507 |

ఛాయానాట

ఎంతవోరుపో నీది యేమి చెప్పేది
పంతాన జంకించితేను పచ్చినవ్వు ముంచెను || పల్లవి ||

చండిపెట్టి మాఁటలాడి సతి నిన్ను దూరఁగాను
నిండుకొనెఁ బులకలు నీ మేనను
కొండలవంటి చన్నుగుబ్బలు నిన్నొత్తగాను
అండనే నీమనసెల్లా నప్పుడే కరఁగెను || ఎంత ||

మునుకొని బలిమి నీ మోవి పిప్పి సేసితేను
తనివోని చెమటలు దైవారెను
పెనఁగి కరములను బిగ్గెఁ గాఁగిలించఁగాను
చెనకుల వలపులు చిమ్మిరేఁగె మీకును || ఎంత ||

కడలేనిరతులను కదిమి నిన్నుఁ గూడఁగా
బడిగొని సంతోసాలు జాజుకొనెను
అడరి శ్రీవేంకటేశ అంగన నిన్నుఁ గూడితే
కడు నీమోమునఁ జంద్ర కళలెల్లాఁ దేరెను ||ఎంత||508||

పాడి

అందరము నందరమె అవుఁగాదనఁగలమా
పొందులు గావించ నేర్చు పుష్పాస్త్రుఁ[1] డొకఁడె || పల్లవి ||

---

[1] 'పుష్పాస్త్రు' కావచ్చు

తలవంపులే చెప్పీ దగ నీసుద్దులెల్లా
పలికేయానతి[1] చెప్పీ బలునిందలు
అలి మైకాఁకలె చెప్పీ లాగుల నీ విరహము
పలుమారు నన్నే లోఁడఁబరచేవు నీవు || తెలిఉ ||

సెలవినవ్వులే చెప్పీ చిత్తములో యానందము
పులక జొంపాలే చెప్పీ బొందులెల్లాను
యెలమి శ్రీవేంకటేశ యిటు నన్ను నేలితివి
సొలపులేఁటికి తోడుచూపేవు నీవు || తెలి || 506 ||

తెలుఁగుఁగాంబోది

ఓరువఁగదవే వొకయించుకవడి
నీ రమణుఁడు మన్నించీ నిపుడు || పల్లవి ||

వెన్నెలలే పో వేసవియెండలు
వున్నతి భువి విరహాలకెల్లా
వన్నీరే వెంబాల వెల్లువలు
కన్నులెదుట నివి కాలమహిమలు || ఓరు ||

వడిఁ జిగురులెపో వజ్రాయుధములు
బడివాసినదంపతులకును
సుడిగొనుపుప్పొడి చొక్కుమందు లివి
కడకమెరసె నివె కాలమహిమలు || ఓరు ||

మొనసిన విరులే పో మోహనాస్త్రములు
చనవున నలిగిన జాణలకు

---

[1] ఆనతి = పద్ధతి, శ్లోకము; తడబాటు ఇత్యాదినా కావచ్చు.

యెనసితి శ్రీవేంకటేశు నలమేల్మంగ
కనుఁగొన నింపాయ కాలమహిమలు || ఓరు || 507 ||

ఛాయానాట

ఎంతవోరుపో నీది యేమి చెప్పేది
పంతాన జంకించితేను పచ్చినవ్వు ముంచెను || పల్లవి ||

చండిపెట్టి మాఁటలాడి సతి నిన్ను దూరఁగాను
నిండుకొనెఁ బులకలు నీ మేనను
కొండలవంటి చన్నుగుబ్బలు నిన్నొత్తఁగాను
అండనే నీమనసెల్లా నప్పుడే కరఁగెను || ఎంత ||

మునుకొని బలిమి నీ మోవి పిప్పి సేసేతేను
తనివోని చెమటలు దైవారెను
పెనఁగి కరములను బిగ్గెఁ గాఁగిలించఁగాను
చెనకుల వలపులు చిమ్మిరేఁగె మీకును || ఎంత ||

కడలేనిరతులను కదిమి నిన్నుఁ గూడఁగా
జడిగొని సంతోసాలు జాజుకొనెను
అడరి శ్రీవేంకటేశ అంగన నిన్నుఁ గూడితే
కడు నీమోమునఁ జంద్ర కళలెల్లాఁ దేరెను ||ఎంత||508||

పాడి

అందరము నందరమె అవుఁగాదనఁగలమా
పొందులు గావించ నేర్చు పుష్పాస్త్రుఁ[1] డొకఁడె || పల్లవి ||

---

[1] 'పుష్పాస్త్రు' కావచ్చు

బలిమికాఁడవు నీవు పొడుపుదాన నేను
    మెలుపురాలవంటివి మేఁటి చన్నులు
    తలపోయ నీకె మంచితనము లెట్టబ్బినో
    వలరాజొక్కఁడె నేర్పు వైపులుగావింపను అంద |

నాములెక్క నీ నవ్వులు నాతలము బెట్టదము
    గామిడి నా చూపులు కడు గబ్బిలు
    యేమని పొసఁగించే దెవ్వరిందు కోపుదురు
    కాముఁడొక్కఁడె నేర్పు కైవసము సేయను || అంద |

శ్రీవేంకటపతివి చేకొంటివి నీ దేవిని
    హావిరి నావలపది వలవంటిది
    చేవదేరేరతులను చిక్కుదేరే దేగతినో
    భావజుఁడొక్కఁడె నేర్పు పంత మీడేరించను |అంద||509||

రేకు 1686 శంకరాభరణం

తరుణి చిన్నగన తలవంచీ నిదె
    సరసములాడుచు చనవీరాదా | పల్లవి ||

పలచనియెలుఁగున బాడీఁ జెలి నిను
    వెలినుండె నీవు వినవయ్యా
    చెలఁగి నిన్నుఁగని సిగ్గువడీ నిదె
    నిలిచి కాఁగిటను నించఁగదయ్యా | తరు ||

వరుసఁ గరంబుల వ్రాసీ నీపేరు
    సరుసఁ గూర్చుకొని చదువవయ్యా
    గరిమ. నందుకే మరఁగున నవ్వీ
    తెర నీ. విప్పుడె తియ్యఁగదయ్యా || తరు ||

పొలయుచునుఁ దోఁగి చూచి నీ దిక్కు
జల జల నేసలు చల్లవయ్యా
కలసెను శ్రీవేంకటేశ నిన్నికె
మెలమి నీ కెమ్మోవి యియ్యఁగదయ్యా ॥ తరు ॥ 510 ॥

హిందోళవసంతం

మంచిదె నీ జన్మము మగువలలో నెల్లా
పెంచకె నీ కన్నులు పెద్దలాయఁగదవే ॥ పల్లవి ॥

మొక మిచ్చమాఁటలే మునుకొని ఆడియాడి
వెకలివైతివిగదె వెలఁదీ
వికవిక నవ్వి నీవు విభునిఁ జిమ్మిరేఁచఁగా
చికురము జారి కడుఁజీఁకటాయఁగదవే ॥ మంచి ॥

వుబ్బున నాతని దిక్కు వుడివోక చూచి చూచి
గబ్బివైతివి గదవే కలికి
నిబ్బరపు జవ్వనాన నీ వితని నొత్తఁగా నీ-
గుబ్బలు పోలించ పూవుగుత్తులాయఁగదవే ॥ మంచి ॥

వావులు చెప్పఁచు నీవు వరుసఁ గాఁగిట నించి
దేవులైతి గదె తెఱవ
యీవేళ శ్రీవేంకటేశుఁ డితఁ డిట్టె నిన్నుఁగూడె
వేవేళకు నీ మోవి విందులాయఁగదవే ॥ మంచి ॥ 511 ॥

బౌళిరామక్రియ

గరిమ మీవేళ మీరు కాచుకున్నారు
యిరవాయ వలపులు యేమిసేతురయ్యా ॥ పల్లవి ॥

పడఁతి యిచ్చకురాలు పైకొనీ నీకెప్పుడును
కడలేని నీవైతే కాతరీఁడవు
బడి బడి నిద్దరును పాయరాని బందుగులు
యెడపుల వత్తులెల్లా నేమిసేతురయ్యా || గరి ||

నెలఁత నీకు మేలుది నేమముతో నున్నది
నరి నీవైతే ప్రాణనాథఁ[1]
పొలసి మీకిద్దరికి పోరాని నేస్తాలు
యెలమి నంగడికాంత లేమిసేతురయ్యా || గరి ||

శ్రీమహాలక్ష్మి యీకె జిగి నీవురమెక్కెను
నేమపు శ్రీవేంకటేశ నీవు పతివి
ప్రేమాన మీ కిద్దరికి పెండ్లిసోబనము
యీ మగువలునుఁ గూడి రేమిసేతురయ్యా ||గరి||512||

నాదరామక్రియ

ఇదివో రమణుఁడ యెమ్మెలకు
సుదతి వేఁడుకొనీ సొమ్ములకు || పల్లవి ||

వెలఁది నిన్నుఁగని వేడుకమాటల
వలపులు చల్లీ వాడికెకు
తొలుకరిమెఱుఁగులు తొలఁకేటి చూపుల
సొలపులు నించీ సూటులకు || ఇది ||

కాంత నీ యెదుట కందువ నవ్వుల
వంతులు పెట్టీ వాసులకు

[1] 'ప్రాణనాథుఁడవు' వ్రాయఁదగిన తప్పు' (కా.శ్రీ.)

వింత బాగులను వేడుక చెనకుల-
సంతము చూపీ బలుములకు ‖ ఇది ‖

వనిత నీ కాఁగిట వ్రత్రువ చన్నుల-
మొన లటు చూపీ ముద్దులకు
మొనయుచు శ్రీవేంకటేశ నిను రతుల
వినయము చేసీ విందులకు ‖ ఇది ‖ 513 ।

దేవగాంధారి

వద్దనేమా నిన్ను నేము వట్టిగజ రీడనేల
తిద్దవదు[1] నీగుణాలు తెలుసుకోరాదా ‖ పల్లవి ‖

తెలివ కానుకంపగాఁ దెచ్చిన చెలుల మింతె
అలిముటి జాణతనా లాడనేఁటికి
తలఁగు మొఱఁగులేల దవ్వుగా దాపెకు నీకు
పిలిదియ్యకున్నదిదె పెనఁగఁగరాదా ‖ వద్ద

చెలిమారు వూడిగాలు సేయఁగవచ్చితి మింతె
బలిమిలో మాకొంగు పట్టనేఁటికి
కలగంప నటలేల కాచుకున్నదాకె నీకు
పలికి యూపె వొడఁబరచఁగరాదా ‖ వద్ద ‖

పడఁతివద్దికి నిన్ను బట్టి తీసితి నింతె
యెడచొచ్చి మమ్ము గూడ నింతయేఁటికి

[1] తిద్దు + అవదు = తిద్దవదు = దిద్దుపడదు కావచ్చు. 'అగు' ధాతువుపై వ్యతిరేకార్థమున 'అవదు' రూపము ఈ వాఙ్మయములో అపురూపమే. తిద్దవలదు, తిద్దవద్దు, తిద్దరాదు రూపములేమైనా వ్రాయునకానిచేతిలో పొరపాటైనవా?

కడఁగి శ్రీవేంకటేశ కలసితి వాకె నిట్టె
జడియకుండా మోవి లంచము లియ్యరాదా ||వడ్డ||514||

ముఖారి

ఇంచుకించుక వింటేని యేడా నాడా నాడుకోఁగా
కొంచించి నాతోఁ బలుకఁ గొంకేవు నీవు || పల్లవి ||

తత్తరించి లోలోనే తలపోయనేమిటికి
చిత్తములోఁ గలమాట చెప్పరాదా
గుత్తపు గుబ్బల నిన్ను కోమలి నాట నొత్తెనో
కొత్తగాఁగా సిగ్గువడి కొంకేవు నీవు || ఇంచు ||

దంటవై ధీమసమున దాఁచుకొననేమిటికి
నంటున వెల్లవిరిగా నవ్వరాదా
జంట (టు?) వంతపురతుల భామ నిన్నోడించెనో
గొంటవై వచారించక కొంకేవు నీవు || ఇంచు ||

తాటించి పరాకునేసి తలవంచనేమిటికి
సూటిగా నా మో మిట్టె చూడరాదా
యీటున శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
కూటమి నాకెఁ[1] గూడెనో కొంకేవు నీవు ||ఇంచు||515||

రేకు 1687

గౌళ

నీవేల కాఁతాళించి నెలఁతమఁ తిట్టేవు
నోవరిలో సిగ్గువడవొద్దా యీపెకును || పల్లవి ||

[1] 'ఆకెయుఁ' అనుదానిలో 'యు' లోపించిన రూపమేమో?

కొప్పుఁదువ్వుకొనఁగాను కొమరిఁ జూచి నీవు
చిప్పిలఁగ వెరగంది చెమరించేవు
గొప్పయైన పయ్యెదలో కుచములు గానరాఁగా
వొప్పుగా సిగ్గులు వడవొద్దా యీకెకును || నీవే ||

చీర గట్టుకొనఁగాను చెలియవద్దికి వచ్చి
వూరకే చొక్కుచు నిట్టూర్పు వుచ్చేవు
తోరమైన మెఱుఁగారుతొడలెల్లా గానరాఁగా
వోరుపుతో సిగ్గువడవొద్దా యీపెకును || నీవే ||

వలపుపైఁ బండుండఁగా వక్క నీవుఁ బవళించి
అలమిమరి రతిఁగూడి యలసేవు
మలసియు శ్రీవేంకటేశ మర్మములు గానరాఁగా
వొలుపుతో సిగ్గువడవొద్దా యీపెకును || నీవే || 516 ||

దేశాక్షి

ఏల వూరకుండానవు ఇద్దరముఁ జూచేము
మూలల నొదుగనేల మొక్కవే నీ పతికి || పల్లవి ||

చెంగావిచీర గట్టి చెమటలు గారఁగాను
అంగములయు వచ్చితి వద్దమరేయి
సంగతిఁ గొలువున్నాఁడు సవరాజ్యమేలుదువు[1]
ముంగై మురువులచేత మొక్కవే నీ పతికి || ఏల ||

నించినయామోదముతో నిద్దుర గంటఁబెట్టక
మంచమెక్కేవు కాఁదారి మాఁధారి పొద్దు
మించి మోవితేనె నీకు మీఁదెత్తుకొనున్నాఁడు
ముంచి కొలుదువుగాని మొక్కవే నీ పతికి || ఏల ||

---

[1] సవము + రాజ్యము = సవరాజ్యము అవియా?, లేక 'సర్వరాజ్య' శబ్దవికారమా?

సరసపురతులను సాముసెల్లాఁ జేయుచును
విరతిఁ గాఁగిలించేవు విశివేళను
అరిది శ్రీవేంకటేశుఁడట్టె మమ్మెల్లా నేలె
మురిపె మేమిటె కిఁక మొక్కవే నీపతికి ॥ ఏల ॥ 517 ॥

శంకరాభరణం

వినయమే మేలు విఱ్ఱవీఁగుకంటె
పెనుతమకాలు బేలవైతివి । పల్లవి ।
చెలరేఁగి నీకు సేవలెల్లాఁ జేసి
జలజాక్షి నిన్ను సాదించెను
పలుకుఁబంతము పడఁతి కీడేరె
బలిమికాఁడవై భ్రమసితివి ॥ విన ॥
చెంతనుండి యీకె సెలవుల నవ్వి
కాంత నీ మనసు కరఁచెను
శాంతముననే సకియ గెలిచె
వింత మదమున విరహివయితి ॥ విన ॥
చెలిమితోఁ గూడి శ్రీవేంకటేశ ని--
న్నలమేలుమంగ వలపించెను
చలువతోడనే సతి వురమెక్కె
తలపుల నాకు దక్కితివి ॥ విన ॥ 518 ॥

దేసాళం

మేలు మేలు[1] అన్నిటాను మెచ్చితి నిన్ను
నాలితో నూరకుండితే నవ్వినంతే ఫలము ॥ పల్లవి ॥

---

[1] ఈపాట పల్లవి, 1,3 చరణములందు కడపట 'అంతేఫలము' అని రెండవ చరణము కడపట 'అంతఫలము' అని రేకులోవున్నది. రెండవ చరణము కడపటమున్నదే సహజమని తోచుచున్నది.

నగుఁతానే వచ్చి నీవు నాకు నాపెకును నేఁడు
తగవులు చెప్పఁగానే తనిసితిని
మొగసక్కేలే లాడేను యేమి వచ్చీ నిందువంక
మొగము చూచితేను మొక్కినంతే ఫలము || మేలు ||

సమ్మతించ సిద్ధరికె సరికె బేసికె నీవు
నమ్మికలియ్యఁగానే ఆనందించితిని
కమ్మటినేలదూరేను కానవచ్చినపనికే
కమ్మి నావద్ద నుంటేనే కైకొన్నంత ఫలము || మేలు ||

వొట్టుక పానుపుమీఁద వొకరొకరిఁ దెలిపి
యిట్టె కాఁగిలించితేనే యిరవైతిని
నెట్టన శ్రీవేంకటేశ, నెమ్మది మమ్మేలితివి
అట్టె నేసచల్లితే పెండ్లాడినంతే ఫలము || మేలు | 519 |

ఆహిరినాట

చెలులాల యేమి బుద్ధిచెప్పేరే నాకు
పిలుచుకరాఁగదరే ప్రియుని నిక్కడికి || పల్లవి ||

తలఁపు లోలోననే దాఁచవచ్చుఁగాక మరి
వలపు దాఁచవచ్చునా వడి నెందైనా
చల మెప్పుడైనాను సాదించవచ్చుఁగాక
వలరాజు సాదించవచ్చునా పుడమిని | చెలు ||

వన్నె లెమ్మెలకుఁ జూపవచ్చుఁగాక తొడెఁబడ
చన్నులు చూపవచ్చునా సభలోనను
పన్నిన పంతమె కడుఁ బచారించవచ్చుఁగాక
సన్నల దమకము పచారించవచ్చునా || చెలు ||

వేడుకతో గొలువులో విడె మియ్యవచ్చుఁగాక
యేడనైనా మోవితేనె లియ్యవచ్చునా
యీడనె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
కూడుమనవచ్చుఁగాక కొంచుమనవచ్చునా ||చెలు||520||

బౌళి

మగవాఁ డెటుండినా నమరుఁగాక
తగవుదప్పవచ్చునా తరుణులకు || పల్లవి ||

కొలఁదితో కూరిములుగొసరుట యింతేకాక
బలిమిసేయుచు నిన్నుఁ బట్టవచ్చునా
వొలిసి నొల్లములైనా వొద్దనే వుండుట గాక
తలఁగ వచ్చునా మరి తరుణులకు || మగ ||

వొట్టినమోహముతోడ నొడఁబరచుట గాక
దిట్టతనము.. నిన్నుఁ దిట్టవచ్చునా
యెట్టు 'సేసినా మరి యిచ్చకమాడుటగాక
దట్టించి మీరవచ్చునా తరుణులకు || మగ |

మొక్కుచుఁ బ్రియముతోడ ముందర నుండుటగాక
వెక్కసమై నీపై తప్పువేయవచ్చునా
యిక్కువతో శ్రీవేంకటేశ నన్ను నేలితివి
తక్కి యులుగవచ్చునా తరుణులకు || మగ || 521 ||

రేకు 1688 శ్రీరాగం

యిట్టె నమ్మించవచ్చునే ఇప్పుడు నిన్ను
చుట్టి చుట్టి రమణుని సొలయవచ్చేవు || పల్లవి ||

ముసుఁగు దెరచి నీమో మితఁడు చూడఁగాను
కొసరే విదేమిటకే కొచ్చి కొచ్చి
యెసఁగి పానుపు మీఁద నిందాఁకా నిద్దిరించితే
పొసఁగ రతులయులవులని యాడేవు || ఎట్టు ||

మలఁగుపై నొరగుచు మాటలు నీతో నాడితే (?)
బలియుచుఁ జూచేవేమే పొంచి పొంచి
కొలువున నిందాఁకా కూచుండి వచ్చితేను
పొలసి యెవ్వతోచింతఁ బొరలే వనేవు || ఎట్టు ||

కడనుం డేతెంచి నిన్నుఁగాఁగిలించి కూడితేను
మెడయెత్తి నవ్వేవేమే మెచ్చి మెచ్చి
యెడయుక శ్రీవేంకటేశుఁ డిందాఁకా వచ్చితే
పడఁతి దొరకకుంటే పైకొనె వనేవు || ఎట్టు || 522 ||

పాడి

నవ్వేవారి నెఱుఁగవు నడుమ నిన్ను
రవ్వచేసి యింతేసి రాజసము చూపేమా || పల్లవి ||

వాసులకే వచ్చేవు వంతులకే పెనఁగేవు
నేసవెట్టితినంటానే చెలఁగేవు
నీసరివారమేకామా నేమెల్లా నాతనికి
ఆ సుద్దు లందరితోడా నాడుకొనేమా || నవ్వే ||

దగ్గరఁ గూచుండేవు దంటమాట లాడేవు
యెగ్గు సిగ్గులు నెంచక యెదిరించేవు
కగ్గని సవతులముకామా నీకు నేఁడు
వెగ్గళించి వంతములు వెదచల్లేమా || నవ్వే ||

చేవమీరఁ జూచేవు చిరునవ్వు నవ్వేవు
కావరించీతనిఁ గూడి కడు మించేవు
శ్రీవేంకటేశుఁ డీతఁడు చెనకుచు మమ్ము నేలె
యీవేళ మేనరికాన యెమ్మె చూపేమా ||నవ్వే||523||

అహిరి

అయనాయ నీ జాడల కడ్డాలాడేనా
రాయడించ కిఁకఁ గాతరాలేల యియ్యెడల || పల్లవి ||

కలికితనాల లేనికత గడియించనేల
కలసినదాఁకా నెక్కడిసటలే
లలి నింత చాలదా నీ లాగరిచేఁతెల్లాఁ గంటి
కల కల నగక ఇక్కడికి రారాదా || అయ ||

జగడా లదేలే నీ చక్కఁదనాలఁ జాటక
యెగ సక్కేలింతటనే హెచ్చె ననేరా
అగడాయఁ గటకటా అడానీడా నీ యాన
తెగనాడఁజెల్ల దిఁక తెరదియ్యరాదా || అయ ||

సరసాన సారెసారె చల్లనికాఁకలె
గరగరఁగా తరగరి తనాలా
అరసి శ్రీవేంకటేశ అట్టె నన్నేలితివి
కరకరి యేల చక్కటి నంటరాదా || అయ || 524 ||

సౌరాష్ట్రం

మనసుకు మనసే మరి సాక్షి
తనివోని తమక మింతటా రాసులాయను || పల్లవి ||

కల గని చెలితోను కామిని యాడుకొనఁగా
కళలు మోముననెల్లాఁ గదు నిండెను
యెలమి నాకెను నీవు యేమిసేసితివోకాని
వలుకరాక ముదము వచ్చిదేరె నదివో ॥ మన ॥

తనతలఁపులోరతి దండవారితోఁ జెప్పఁగ
తనువునఁ బులకలు దట్టమాయను
పొనుఁగనిమీలోనిభోగము లెటువంటివో
పెనఁగకే వలపులు పెనురాఁపు లాయను ॥ మన ॥

నిన్నుఁ జూచి మంతనాలు నెలఁతలతో నాడఁగ
చిన్ని నవ్వు సెలవులఁ జిందఁ జొచ్చెను
ఇన్నిటా శ్రీవేంకటేశ యీకె నెంత గూడితివో
యెన్నరాకె[1] నేరుపులు ఇటు వహి కెక్కెను ॥మన॥525॥

కాంబోది

ఏఁటికి వేఁగిరపడే విప్పడే నీవు
నూటిగా నిద్దరిదిక్కుఁ జూడఁగరాదా ॥ వల్లవి ॥

వెలయఁగ నే వెనక విన్నవించేఁగాని నీకు
చేలరేఁగి యీపెమాట చేప్పనీరాదా
తలకొని మరి నీవు దగవు దిద్దేవుగాని
వెలుచుక సుద్దులెల్లా వినరాదా ॥ ఏఁటి ॥

సిగ్గరిదానను మరి సేవలెల్లాఁ జేసేఁగాని
యెగ్గులే సంగతులెల్లాఁ దెలుసుకొనేవుగాని

[1] యెన్నరాకె = ఎన్నుటకు వీలుగానిది.

దిగ్గన సంగతులెల్లాఁ దేలుసుకొనేవుగాని
అగ్గమై మా కోరికె లడుగరాదా || ఏఁటి ||

కూడితి [1]శ్రీవేంకటేశ గురుతయ్యేఁగాని నేను
అడ నాపెఁగూడి గోర నదుమరాదా
జాడతో మాలో మమ్ము సంతము[1] సేసేవుగాని
పాడివంతా లొండొరులఁ బచారించరాదా ||ఏఁటి||526||

బౌళి

ఇంతటిది గలిగితే నీడేరు వలపులు
వింతతనముగానిదే వెస ఘనురాలు || పల్లవి ||

వొగ్గి రమణుఁడు తన వొడివట్టి తీసినాను
సిగ్గుతోడ నుండినదే చెలియ
కగ్గులేక యాతఁడే కాతరించి చెనకితే
అగ్గమై వోరిచినదే యున్నిటా నేరుపరి || ఇంత ||

కూరిమితోడుతఁ బతి కొంగువట్టి పెనఁగితే
మేరలు మీరనిదే మెలుఁత
కోరి మర్మములెల్లా కొనగోర నంటితే
ఆరీతి నాడుకోనిదే యున్నిటా నేరుపరి || ఇంద ||

కప్పి శ్రీవేంకటేశుఁడు కాఁగిలించి కూడితేను
వొప్పుకొని పాయనిదే వువిద
తప్పక వోచెలులాల తమలో నమ్మతులైతే
అప్పుడే గుట్టుసేసిన దన్నిటా నేరుపరి || ఇంత || 527 ||

[1] 'శాంత' శబ్దభవము కావచ్చు.

రేకు 1689 సామంతం

నే నటువంటిదాననా నిజమాడేదానను
తా నెట్టైనా నుండుఁగాక తలవంచనేఁటికే || పల్లవి ||

అన్నిటాఁ గొసరితేను అట్టె తనతోనే కాక
కన్నవారితోనెల్లా కారణమేమే
నిన్నటనుండి తన్ను నిందలాడితి ననీని
వన్నెకాఁడేమిసేసినా వట్టి వెరపేఁటికే || నేన ||

తతిఁ బంతము చూపినా తనవొద్దనేకాక
ఇతరకాంతలవద్ద నేమి గలదే
మితిలేక మాయింట నెమ్మెలు మెరసితిననీ
అతి రాజసపువాని కంత లోఁగనేఁటికే || నేన ||

కడు వలసినా తనకాఁగిటలోననే కాని
యెడసి తెరలో నుండనేమిటికే
బడి నన్ను శ్రీవేంకటపతి కూడిమెచ్చెననీ
యెడవాయకున్నవాఁడు యింతవేసా లేఁటికే ||నేన||528||

మాళవిగౌళ

మానటేలా[1] మీరేమైనా మగిడి మగిడి నేఁడు
గోన నానచేసి యేల కొంచేవు నీవు || పల్లవి ||

వేడుకకు నాకె నీపై వెనఁ జాఁచె నింతె చేయి
పాడిపంతా లిందుకేల పచారించేవు
ప్రోడగన యాపె నిన్ను భ్రొమ్మల జంకించితేను
వోడక ఇందుకునేల వొరసేవు నీవు || మాన ||

[1] ఇది వ్యావహారికరూపము కావచ్చు.

దిగ్గన సంగతులెల్లాఁ దెలుసుకొనేవుగాని
అగ్గమై మా కోరికె లడుగరాదా || ఏఁటి ||

కూడితి[1] శ్రీవేంకటేశ గురుతయ్యేఁగాని నేను
ఆడ నాపెఁగూడి గోర నదుమరాదా
జాడతో మాలో మమ్ము సంతము[1] సేసేవుగాని
పాడివంతా లొండొరులఁ బచారించరాదా ||ఏఁటి||526||

బౌళి

ఇంతటిది గలిగితే ఈడేరు వలపులు
వింతతనముగానిదే వెన ఘనురాలు || పల్లవి ||

వొగ్గి రమణుఁడు తన వొడివట్టి తీసినాను
సిగ్గుతోడ నుండినదే చెలియు
కగ్గులేక యాతఁడే కాతరించి చెనకితే
అగ్గమై వోరిచినదే యున్నిటా నేరుపరి || ఇంత ||

కూరిమితోడుతఁ బతి కొంగువట్టి పెనఁగితే
మేరలు మీరనిదే మెలుఁత
కోరి మర్మములెల్లా కొనగోర నంటితే
అరీతి నాదుకోనిదే యున్నిటా నేరుపరి || ఇంద ||

కప్పి శ్రీవేంకటేశుఁడు కాఁగిలించి కూడితేను
వొప్పుకొని పాయనిదే వువిద
తప్పక వోచెలులాల తమలో నమ్మతులైతే
అప్పుడే గుట్టుసేసిన దన్నిటా నేరుపరి || ఇంత || 527 ||

[1] 'శాంత' శబ్దభవము కావచ్చు.

రేకు 1689 సామంతం

నే నటువంటిదాననా నిజమాడేదానను
తా నెట్టైనా నుండుఁగాక తలవంచనేఁటికే || పల్లవి ||

అన్నిటాఁ గొసరితేను అట్టె తనతోనే కాక
కన్నవారితోనెల్లా కారణమేమే
నిన్నటనుండి తన్ను నిందలాడితి ననీని
వన్నెకాఁడేమిసేసినా వట్టి వెరపేఁటికే || నేన ||

తతిఁ బంతము చూపినా తనవొద్దనేకాక
ఇతరకాంతలవద్ద నేమి గలదే
మితిలేక మాయింట నెమ్మెలు మెరసితిననీ
అతి రాజసపువాని కంత లోఁగనేఁటికే || నేన ||

కడు వలసినా తనకాఁగిటలోననే కాని
యెడసి తెరలో నుండనేమిటికే
బడి నన్ను శ్రీవేంకటపతి కూడిమెచ్చెననీ
యెడవాయకున్నవాఁడు యింతవేసా లేఁటికే ||నేన||528||

మాళవిగౌళ

మాసటీలా[1] మీరేమైనా మగిడి మగిడి నేఁడు
గోస నానచేసి యేల కొంచేవు నీవు || పల్లవి ||

వేడుకకు నాకె నీపై వెసఁ జాఁచె నింతె చేయి
పాడిపంతా లిందుకేల పచారించేవు
ప్రోడగన యాపె నిన్ను బొమ్మల జంకించితేను
వోడక ఇందుకునేల వొరసేవు నీవు || మాస ||

---

[1] ఇది వ్యావహారికరూపము కావచ్చు.

తమకాన నొకమరి తడవె నింతె మాట
సముకాన సారె నేల సాదించేవు
అమరుఁ గనక ఇంతి ఆయములు ముట్టితేను
ప్రమదాన నింతేసి పరచేవు నీవు ॥ మాన ॥

తరుణి అడియాసల తప్పక చూచె నింతె
గరిమ నప్పటి నేల కాఁతాళించేవు
ఇరవై శ్రీవేంకటేశ యేరితి వాకె మొక్కితే
బెరసి యప్పటి నెంత వెనఁగేవు నీవు ॥ మాన ॥ 529 ॥

బౌళి

చెలులము నేమైనాఁ జెప్పవలె బుద్ధి నీకు
అలుకలు పనిలేవు[1] ఆఱడిఁ బెట్టకువే ॥ పల్లవి ॥

మంతనాననున్నవేళ మరి తగదే సిగ్గులు
పంతములాడేటివేళ భయములేల
సంతోషమైనప్పుడు చలపట్టఁగూడదు
రంతుల దూఱ, కతని రమ్మనవే ఇంటికి ॥ చెలు ॥

యెదురుబడివుండి యేల సాకిరు లడుగ
మదుటులు నెరపుతా నొద్దుకోవద్దు
చతురులాడేచోట[2] జగడాలు పనిలేవు
పదరనేల యిట్టె పతి కిచ్చలాడవే ॥ చెలు ॥

---

[1] 'పనిలేవు' అను బహువచనము అపుడుగా తోచుచున్నది.

[2] చతురులు = ఎగతాళి మాటలు; ఎత్తిపొడుపు మాటలు, వక్రోక్తులు ఇత్యాదిగా అర్థములలో మాండలికముగా ఈ పదము ప్రసిద్ధము.

కూడితిరి మీ రిద్దరు గుంపెన లింకనేంటికే
యీడైన చుట్టరికాన కెగ్గులేడవే
వేడుకతోడ నిన్ను శ్రీవేంకటేశుండు పెండ్లాడె
జాడతో యీతనిమీంద (ం) జల్లవే యీసేసలు ||చెలి||530||

సామంతం

మమ్ముం జూచి నీకేల మఱంగులు సేయ నింత
సమ్మతించి ఇంకనైనా చనవీయరాదా || పల్లవి ||

పరాకున నీవుండంగా పాదములొత్తినాకె
మరిగి ఇంకనైనా మాటాడరాదా
కరి కరింబెట్టరాదు కాంకల సొలయరాదు
తరుణి వినయానకే దయం జూడరాదా || మమ్ముం ||

పవళించి వుండంగాను బాగా లియ్యవచ్చి నాపె
అవల నేమి చూచేవు అందుకోరాదా
జవళి జండెపెట్టదు చలము సాదించదు
జవరాలివ్వాడిగము సారె మెచ్చరాదా || మమ్ముం ||

సిగ్గుతోడ నీవుండంగా చెనకవచ్చి నాపె
యెగ్గులేదు కాంగిటిలో పెనయరాదా
నిగ్గుల నిట్టె పొగడీ నిన్ను శ్రీవేంకటేశుండ
అగ్గవు టలమేల్మంగ నాదరించరాదా ||మమ్ముం||531||

బౌళి

విచారించుకో నీవే వెనకా ముందరా నించి
పచారించి విభుండవు[1] పంతమ్మాడవలెనా || పల్లవి ||

---

[1] 'విభుండవు' వ్రాయసగాని తప్పు (కా.శ్రీ.)

అండనుండి యిచ్చకములాడేవారము గాక
మెండుకొని నీమాట మీరేవారమా
నిండుకొనఁ బ్రియములు నెలఁతలు చెప్పితేను
కొండవంటిదొరకును కోపగించఁ దగదు || విచా ||

ననుపుతో మోముచూచి నవ్వేవారముగాక
కినిసి వూరకె తమకించేవారమా
తనవారైన యట్టితరుణులు విర్రితేను
ఘనుఁడైనవానికి కాదనఁగఁదగదు || విచా ||

సేవలెల్లాఁ జేసి బుద్ధి చెప్పేవారముగాక
వావాత దూరి నిన్ను వంచేవారమా
ఆవేళ నలమేల్మంగనయి నిన్నుఁ బెండ్లాడితి
శ్రీవేంకటేశ నీకు సిగ్గువడఁ దగదు || విచా || 532 ||

వరాళి

చెప్పవయ్యా ఇఁక నేమిసేతము మనము నేఁడు
చెప్పరానివలపులు చిగిరించఁ జొచ్చెను || పల్లవి ||

వేడుకకు వెల దేమి వెన్నెల చేతికి రాదు
ఆడేటిసవతిమాట[1] అందము కాదు
వీడె మియ్యవచ్చేవు విభుఁడవు నీవైతే
నీడనుండే యలసేను నే నిన్నుఁ జూచి || చెప్ప ||

కోరికె కేడ మొదలు కుచా లెప్పుడుఁ గదలు
సేరుపుతోడియాసలు నిండుపెదలు

[1] 'సవతి ఆడేటిమాట' అనుట సహజము.

చేరేవు నీవయితే సేనవెట్టినవాఁడవు
నీరులేక మునిఁగేను నిండుఁ జెమటలను || చెప్ప ||

సిగ్గుల కేడ నెలవు చేకొన నీవు గలవు
అగ్గమైన రతికి కాయమే వొళవు
నిగ్గుల[1] శ్రీవేంకటేశ నే నలమేలుమంగను
దగ్గరకే కూడితిమి తలఁపులో నిన్నును ||చెప్ప||533||

రేకు 1690 ఆహిరి

ఏమిసేతమె చెలి ఇవి నిన్నేఁచఁగఁ జొచ్చె
నీమగనిఁ దోడితెచ్చే నిమ్మలాన నుండవే || పల్లవి ||

చిత్తజునడిదాలైన చిగురాకులె మేయఁజొచ్చె
హత్తి కోవిలల కెందు నాజ్ఞ లేదు
బత్తిలేక వసంతుని వంటలెల్లా వీటిఁ బుచ్చె
కొత్తలైన చిలుకల కొవ్వు మాన్పలేరు || ఏమి ||

పోరుచుఁ జెఱకువింటి పూవుటమ్ము లంటఁ జొచ్చె
అరయ తుమ్మిదలకు నాజ్ఞలేదు
నేరుపుతో చందురువెన్నెలలు గ్రోలఁజొచ్చె
బీరవుఁ జకోరాలదింక ముదుపలేరు || ఏమి ||

మదనవేదాలెల్లా మాటల నమలఁజొచ్చె
అదె శారికల కెందు నాజ్ఞ లేదు

[1] ఈ మూఁడు, నాలుగు పాదములలో అన్నమయ్య తాను 'అలమేలుమంగ కావలెనను సంకల్పమును చెప్పకొనెనా? అనిపించుచున్నది. ఈ సంకల్పము యూతనికున్నట్లు పలుతావుల స్ఫురించుచున్నది.

అండనుండి యిచ్చకములాడేవారము గాక
మెండుకొని నీమాట మీరేవారమా

[illegible]

వరాళి

కలదిది సహజము కాంతలకు
నెలకొని యెటు కృప నించేవో కాని ॥ పల్లవి ॥

ంవము లెఱుఁగుదురు నేర్పు లెఱుఁగుదురు
పువము లెఱుంగుదు రువిదలు
ు మెఱుంగరు కాంతుని సొలతురు
ముపుడిఁక నీమన సెఱున్నదో ॥ కల ॥

కూరిమి మఱవరు కూటమి మఱవరు
వోరుపు మరవరు వువిదలు
పోరులు మఱతురు పొరిఁ బతిఁ గలతురు
చేరి యేమి ఇఁకఁ జేయఁగఁగలవో ॥ కల ॥

పొరుగుకు వత్తురు భోగించవత్తురు
వొరిమెకు వత్తురు వువిదలు
వెరవుతోడ శ్రీవేంకటేశ్వరుఁడ
యిరవుగఁ గూడితి వింపుమరేదో ॥ కల ॥ 535 ॥

భైరవి

ఏఁటికి నన్నేలయించి .యింత చేసేనే । తన-
కూటము. లబ్బినదాఁకా కొలువులు సేసేనే ॥ పల్లవి ॥

తమకించవద్దు గాని తనపనులు నామేను
చెమరించినందాఁకాఁ జేసేనే

వేసరించవద్దుగాని వేడుకతోఁ దా నాపై
    సెసవెట్టేనందాఁకాఁ[1] జేరి మొక్కేనే
పాసివుండవద్దుగాని బత్తిచేసినందాఁకా
    లాసి తనతోనే మేలగుబలాడేనే || ఏఁట ||

చలపట్టవద్దుగాని చనవిచ్చినందాఁకా
    కొలువులోఁ దొడమీఁదఁ గూచుండేనే
యెలమి శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁ గూడె
    వెలసినందాఁకాను వేడుకచేసేనే || ఏఁట || 536 |

బౌళి

ఏల సాదించీఁ దాను యెరఁగమి నేనుకొని
    వాలాయించి ఆ సుద్దులు వా(వ్రా?) సితినే నేను || పల్లవి ||

మూలనుండి తనతోను ముచ్చటకే ఘూడుకోఁగా
    ఆలకించి వింటినే యెపుడే నేను
కేలిసలుపుచు లోలోఁ గిలకిలనవ్వుకోఁగా
    వోలిఁ దమవాకిటనే వుండితినే నేను | ఏల ||

వట్టి మంచముపైఁ దాము పండుండఁగాఁ జెలులను
    అట్టె సాక్షిపెట్టితినే యెపుడు నేను
దిట్టలై వెరులు చిక్కుదీసుకోఁగా నాడ కేఁగి
    గుట్టున నెఱుకసేసుకొంటినే నేను || ఏల |

[1] 'సెసవెట్టేనందాఁకా' వ్రాయుటగాని తప్ప- (వా. ప్ర.)

కదిసి ఇంతలో శ్రీవేంకటేశుఁడు నిన్నుఁ గూడె
యెదిరించి వీరెల్లా నేమిఁజేయులేరు || ఏమి || 534 ||

వరాళి

కలదిది సహజము కాంతలకు
నెలకొని యెటు కృప నించేవో కాని || పల్లవి ||

ఁవము తెలుఁగుదురు నేర్పు తెలుఁగుదురు
వుపమ తెలుంగుదు రువిదలు
కపట మెఱుంగరు కాంతుని సొలతురు
యిపుడిఁక నీమన నెటువున్నదో || కల- ||

కూరిమి మఱవరు కూటమి మఱవరు
వోరుపు మరవరు వువిదలు
పోరులు మఱుతురు పొరిఁ బతిఁ గలతురు
చేరి యేమి ఇఁకఁ జేయుఁగఁగలవో || కల ||

పొరుగుకు వత్తురు భోగించవత్తురు
వోరిమెకు వత్తురు వువిదలు
వెరవుతోడ శ్రీవేంకటేశ్వరుఁడ
యిరవుగఁ గూడితి వింపుమరేదో || కల || 535 ||

భైరవి

ఏఁటికి నన్నెలయించి యింత చేసేనే | తన-
కూటము లబ్బినదాఁకా కొలువులు సేసేనే || పల్లవి ||

తమకించవద్దు గాని తనపనులు నామేను
చెమరించినందాఁకాఁ జేసేనే

భ్రమయించవద్దుగాని పక్కనఁదానామీఁద
మమత పుట్టెనందాఁకా మాటలాడేనే || ఏఁటి ||

వేసరించవద్దుగాని వేడుకతోఁ దా నాపై
సెసవెట్టెనందాఁకాఁ[1] జేరి మొక్కేనే
పాసివుండవద్దుగాని బత్తిచేసినందాఁకా
లాసి తనతోనే మేలగుబలాడేనే || ఏఁటి ||

చలపట్టవద్దుగాని చనవిచ్చినందాఁకా
కొలువులోఁ దొడమీఁదఁ గూచుండేనే
యెలమి శ్రీవేంకటేశుఁ డింతలోనె నన్నుఁ గూడె
వెలసినందాఁకాను వేడుకచేసేనే || ఏఁటి || 536 ||

బౌళి

ఏల సాదించీఁ దాను యెరఁగమి సేసుకొని
వాలాయించి ఆ సుద్దులు వా(వ్రా?) సితినే నేను || పల్లవి ||

మూలనుండి తనతోను ముచ్చటకే భూడుకోఁగా
అలకించి వింటినే యిపుడే నేను
కేలిసలుపుచు లోలోఁ గిలకిలనవ్వఁకోఁగా
వోలిఁ దమవాకిటనే వుండితినే నేను || ఏల ||

వట్టి మంచముపైఁ దాము పండుండఁగాఁ జెలులను
అట్టె సాక్షిపెట్టితినే యిపుడు నేను
దిట్టలై నెరులు చిక్కుదీసుకోఁగా నాడ కేఁగి
గుట్టున నెఱుకసేసుకొంటినే నేను || ఏల ||

[1] 'సెసవెట్టెనందాఁకా' వ్రాఁతపురాని తప- (వ్రా. ప్రతి

రంగుగఁ దామిద్దరును రతుల నలయఁగాను
అంగములు ముట్టితినే యపుడు నేను
అంగవించి శ్రీవేంకటాధీశుఁడె నన్నుఁగూడె
సంగడి నేసలు పైపైఁ జల్లితినే నేను ॥ ఏల ॥ 537 ॥

వరాళి

ఎందుకైనా నోపుదువు యేల బింకాలాడేవు
మందలించి చెనకితే మానుమనేవా ॥ పల్లవి ॥

పాలుగలయాకె నీతో పంతములే యాడెఁగాని
కాలు దాఁకించితే నీవు కాదనేవా
చేలకొంగు వట్టి నిన్ను సిగ్గులే పరచెఁగాని
వాలాయించి పెనఁగితే వద్దనేవా ॥ ఎందు ॥

తగవెఱిగినయాపె తప్పకె చూచెఁగాని
వొగి నొట్టువెట్టితే నోపననేవా
అగపడి యుప్పటిని ఆయములే ముట్టెఁగాని
తగిలి కొప్పువట్టితే తగదనేవా ॥ ఎందు ॥

గక్కనఁ గూడి యాపె కప్పురమె ఇచ్చెఁగాని
వొక్కటై విడెమిచ్చితే వొల్లననేవా
వుక్కున శ్రీవేంకటేశ వూరకె జంకించెఁగాని
వెక్కసాలేమియాడినా వినననేవా ॥ ఎందు ॥ 538 ॥

నాదరామక్రియ

చూచేయట్టి చెలులెల్లా సోద్యమందేరు
చేచేత మీమోహములే చెప్పిచూపేఁగదవే ॥ పల్లవి ॥

పంతము లాతఁ డాడఁగ పక్కన నీవు నవ్వఁగా
వింతగాఁ జెమట వెల్లివిరిసీఁగదె
మంతనపుఁజేఁత లివి మఱొక రెఱుఁగరాదు
బంతి మీ సరసములు వచ్చి. దేరీఁగదవే చూచే

చేరి యీతఁడు చూడఁగ సిగ్గులు నీవు చల్లఁగా
సారె మోమునఁ గళలు జడిసీఁగదే
తారుకాణఁ బెట్టరాదు తగవు దేరుచరాదు·
కూరిము లిద్దరివిని కుప్పలాయఁగదవే ||. చూచే |

శ్రీవేంకటేశుఁ డంటఁగా జిగిఁ జన్నుల నొత్తఁగా
కోవరపుతత్తరాలు గురిసెఁగదే
యీవేళఁ గూడితిరి యిమ్మేమీ ననఁగరాదు
తావుల మీరతులెల్లా దైవారీఁగదవే || చూచే | 539 ||

రేకు 1691 ముఖారి

ఆపెవద్దికేలంపుదు వద్దో మము సారె సారె
కైపుసేతు రాచెలికత్తేల నం (యం?) దరిని పల్లవి ||

పడఁతి మోనాన నవ్వి పక్కన దాఁచెఁగాని
వాడికాన విన్నపాన కుత్తరమీదు
నడుమ నెత్తుగన్నెర(రు?) ననలు పై వేసెఁగాని
బడి నీవు పిల్చేవంటే పక్కన రాదాయను || ఆపె ||

తగ నిన్నుఁ బేరుకొంటే తల దువ్వుకొనెఁగాని
అగపడి యిందుఁ గొంత యాస చూపదు
అగడుగాఁ బువ్వులగుత్తి యట్టె పై వేసెఁగాని
మగటిమి నీ కమ్మవు మారుగమ్మ పెట్టదు || ఆపె ||

మిక్కుటమై కేల యీతెమె[1] బెళ్లగముచేఁగాని
ఇక్కువ నీ సుద్దులకు నేమీ ననదు
అక్కర శ్రీవేంకటేశ ఆకె యలమేలుమంగ
ఇక్కడఁ గూడితివి నీవిట్టు నిందుకుండెను ఆపె |540||

దేసాళం

చిత్తగించవయ్యా యీ సిరుతెల్లాను
హత్తి నీ భాగ్యముతే అన్నిటా మెరసెను | పల్లవి
చక్కఁదనమే కాదా సతికి సింగారము
చెక్కిటి చెయ్యే కాదా చెలువమెల్లా
నిక్కఁజన్నులే కావా నిండినగంభీరములు
వొక్కటొక్కటే పొగడ నుదిదలవసమా | చిత్త
జవ్వనపొదుమె కాదా జడిగొన్న మోహనము
నవ్వేటి నవ్వులే కావా నానా భోగాలు
పువ్వుల కొప్పే కాదా పొందులెల్లా రేఁచేది
ఇవ్విధాన వర్ణించ నీ తరుణులవశమా | చిత్త
కన్నులచూపులే కావా కాఁగిటఁ గూడించినవి
సన్నలమోవులే కావా చవులయ్యేవి
అన్నిటా శ్రీవేంకటేశ అలమేల్మంగైనదికె
మన్ననమీరతు తెంచ మా బోంట్లు నేరుతురా |చిత్త |541|

పాడి

ఇటువంటిరమణుని నెంతసేసేవే
అటు నిటు నవ్వఁగాని అలుగఁడుగదవే | పల్లవి ||

---

[1] 'పీగ మెట్లుసాయికి' గ్రామవ్యవహారం. (కా. శ్రీ.)

వొడ్డారములాడఁడు వొడివట్టితీసె నిన్ను
    వెడ్డువెట్టి వేఁడుకొంటే వేసరనేలే
జిడ్డుదేర నీవతనిఁ జేసిన చేఁతల కెల్లా
    వొడ్డించుకొనీఁగాని వోపననఁడుగదే ॥ ఇటు

తత్తరించఁ దేమిటికి తములమొసఁగీ తాను
    బత్తి నీపైఁ జేయఁగాను పంగించనేలే
యెత్తినముదాన నీవు యెంత కరకరించినా
    హత్తుకవున్నాఁడు గాని అలయఁడు గదవే ఇటు

చండి చేసి పెనఁగఁడు సన్నలనే మోవి చూపె
    నిండుఁ గాఁగిటఁ గూడఁగా నివ్వెరగేలే
అండనె శ్రీవేంకటేశుఁ డతఁడు నీరతులను
    దండిగా మెచ్చీఁగాని తలఁకఁడు గదవే ॥ ఇటు ॥ 542.

సౌరాష్ట్రం

ఏమని విన్నవించేము యెందాఁకా నీతో
    దోమటి దొడుకవయ్యా తొలుసారె చెలిని ॥ పల్లవి ॥

చెప్పరానిమోహము చిత్తములో నున్నది
    కుప్పలించే మదమెల్లా గుబ్బలపై నున్నది
కప్పిన కాఁకలెల్లాను కాయముపై నున్నవి
    చొప్పుతోనే రావయ్యా చూతువు యీచెలిని ॥ ఏమ ।

ఘనమైన అడియాస కన్నులనే వున్నది
    మునుకొన్న సంతోసము మోముననే వున్నది
పెనగొన్న మాటలెల్లా పెదవిపై నున్నవి
    కనుగొందువు రావయ్యా కమ్మటి యీచెలిని ॥ ఏమ ।

కడలేనితమకము కాఁగిటిలో నున్నది
చిడుముడి సిగ్గులెల్లా సెలవుల నున్నవి
బడివే శ్రీవేంకటేశ భామ నిట్టె కూడితివి
యెడయకువయ్యా ఇట్టె యీ చెలిని | ఏమ || 543 ||

పాడి

మాయలేల చూపేవు మాముందరనే
నీయింపు లివియెల్లా నేనెరఁగనా | పల్లవి ||

వేడుకకు నాపె నీపై వేలఁగొని మీఁటితేను
పాడిపంతా లింతలోనే పచారించేవు
యీడ మాముందరఁ గాఁగా యెగ్గులువట్టేవుగాక
కూడె యేకతాననైతే కోపగించఁగలవా | మాయ ||

నవ్వుతా నప్పటి నాపె నంటున జంకించితేను
ఇవ్వల వాసులెంచేవు ఇప్పుడే నీవు
యెవ్వరైఁగా నాడేరంటా యేఁటికో లోఁగేవు గాక
పవ్వళించేపానుపుపై పట్టె పెనఁగేవా || మాయ ||

వలచినయాపై నిన్ను వడిఁ గాఁగిలించితేను
కలసితివి నన్నిట్టె కాతరాన
నిలిచి శ్రీవేంకటేశ నే నలమేలుమంగను
చెలఁగే విట్లా నందూఁ జిత్తగించిమెచ్చేవా ||మాయ| 544||

లలిత

చెలుల మిద్దరికిని సేవలుసేసేవారము
యెలమి నీతలఁ పానతియ్యవయ్య యిఁకను || పల్లవి ||

సోయగపుఁ జూపు చూచి సొంపులు వీకురేఁచి
పాయకున్నది నీవద్ద బడఁతి నేఁడు
మోయరాని మోపులాయ మోహములన్నియుఁగూడె
చేయఁగలవనుటిఁకఁ జెప్పవయ్య మాకును ॥ చెలు ॥

తమకపుమాటలాడి తనువుపై జేఁఱ వేసి
ప్రమదమె చల్లీ నీపై భామిని నేఁడు
గుమురులై పులకించె గుట్టున మతి గరఁగె
నముకాన నియ్యవయ్యా చనవులు మాకును ॥ చెలు ॥

సెలవుల నవ్వు నవ్వి సిగ్గులు వలచఁజేసి
మెలఁగుచుఁ గూడె నలమేలుమంగ
చెలరేఁగె వేఁడుకలు శ్రీవేంకటేశ్వర
కలకాలమును మేలే కదవయ్యా మాకును ॥చెలు॥545॥

రేకు 1692

రీతిగౌళ

కోరిన కోరిక లిట్టె కొనసాగక మానవు
నేరుపులెల్లా నేఁడే నించవలెఁగాని ॥ పల్లవి ॥

పొలఁతులెదుట నీవు పొద్దు వోనిమాటలాడి
వలపులు రేఁచితివి వాఁటముగాను
తలవంచుకొని ఇఁకఁ దప్పించుకొంటేఁ బోదు
వెలయు రతుల వెట్టువీఁగ వలెఁగాని ॥ కోరి ॥

సిగ్గువడేవారివద్దఁ జేయరానిచేఁత సేసి.
వెగ్గళము నవ్వితివి వేడుకగాను
బగ్గన నింతటిమీఁదఁ బరాకు సేయఁగరాదు
కగ్గులేక రతి కాడిగట్టవలెఁగాని ॥ కోరి ॥

చెలికత్తియలతోడఁ జేరి యేకతములాడి
చిలికితివి యాసలు శ్రీవేంకటేశ
అలమేలుమంగ నేరి తొంగాదనఁగరాదు
యిలమి రతికిఁ జనవియ్యవలెఁగాని || కొం || 546 ||

శుద్ధదేశి

ఆనతియ్యవయ్యా మాట అమర జోడించుకొని
వీనులారా నే నది విని మెచ్చేఁగాని || పల్లవి ||

పచ్చిదేర నవ్వి నీకుఁ బాదము లొత్తుచు నింతి
విచ్చనవిడి నన్నియు విన్నవించెను
కచ్చుపెట్టి నీవు నట్టె కన్నులా[1] నోరా వింటివి
హెచ్చి ఇందువంకను మేలేమి గంటివయ్యా || ఆన ||

చిమ్ముఁ జూపులనుఁ జూచి చేతివిడెమిచ్చి లేమ
యెమ్మెలఁ దనవలపు లెరుకసేసె
సమ్మతించితివి నీవు సరికి బేసికి నిట్టె
కమ్మర నీకేమి దారుకాణవచ్చె ననియా || ఆన ||

యేకతానఁ గాఁగిలించి ఇట్టె యలమేలుమంగ
దాకొని శ్రీవేంకటేశ తలఁపించెను
ఆకడ నన్నేలియును అవియు నియ్యకొంటివి
కైకొని అందునా నేమి గట్టుకొంటివయ్యా |ఆన||547|

పాడి

నే మెఱఁగమా యేమే నీ సుద్దులు
మాముందరనే యెంత మాయలు సేసేవే | పల్లవి ||

---

[1] నోరా=నోటినుండి వచ్చినట్టిమాటలను

బలిమిఁ గొంగువట్టితే పంతానకే పెనఁగేవు
చలమేల పతితోను సతులకును
తలఁపులో వలపులు దట్టమైవుండఁగాను
వెలిబింకాలేల పెంచి వింతలు సేసేవే ॥ నేమె ॥

చెక్కు నొక్కి వేఁడుకొంటే సిగ్గులనే పారలేవు
వెక్కసమింత యేఁటికే విభునితోను
పుక్కిట నీముచ్చటలు పురపురమనఁగాను
మొక్కలపుగుట్టుతోడ మోనమేల చూపేవే ॥ నేమె ॥

నంటునఁ గాఁగిలించితే నవ్వులే నవ్వేవు
వెంటనే వేసాలేల శ్రీవేంకటేశుతో
యింటనే యలమేల్మంగ వితనాలపైయుండఁగా[1]
దంటతనముల నెంత తరితీపు సేసేవే ॥ నేమె ॥ 548 ।

వరాళి

తగదని చెప్పరే తరుణులాల
వెగటుఁ జేఁతల లేనివేసాలు చేసేని ॥ పల్లవి ॥

సుద్దులడిగినవాఁడు సొరిది వినవలదా
వొద్దిక నేఁ జెప్పఁ బోతే నొద్దుకొనీని
అద్దుకొని తనమర్మమందు నేమైనా నున్నదా
ఘొద్దువోక తానే మాటపోలిక లెంచీని ॥ తగ ॥

సన్నలు చేసినవాఁడు చనవియ్యవలదా
చెన్నలర నే నంటితే సిగ్గువడీని

---

[1] ఇతని + అలవు

యెన్నరానిగిలిగింత లేమైనా నందున్నవా
తన్నుఁదానే విఱ్ఱవీఁగి తప్పించుకొనీని || తగ ||

చేరఁ దిలిచినవాఁడు చెక్కు నొక్కవలదా
తారి గుబ్బల నొత్తితేఁ దప్పించుకొనీ
ఆరీతి శ్రీవేంకటేశుఁ డలమేలుమంగ నేను
నేరుపుతో నన్నుఁగూడి నీటులు చూపీని || తగ || 549 ||

నాదరామక్రియ

నీవు మగవాఁడవు నెరజాణ వన్నిటాను
యే విధాన మన్నించినా నియ్యకొనేవారము || పల్లవి ||

యెక్కువ తక్కువలై యెటువలె నుండినాను
చక్కనే నీమాఁటలు సబలోనను
వక్కణ లడుగనేల వంకలొత్తి దిద్దనేల
నెక్కొని యాచరితలు నీకే తెలుసును | నీవు ||

నించిన చలముతోడ నేరిచినా నేరకున్నా
మంచివే నీచేఁతలు మహిమీఁదను
పొంచి యివి చూడనేల పోలిక వెదకనేల
అంచ నెట్టైనా నీ కన్నియు నమరును || నీవు ||

చెంది యెగసక్కెలైనా చిత్తము వచ్చినవైనా
అందములేని నవ్వులు అతివలకు
నిందలేల శ్రీవేంకటనిలయ నన్నేలితివి
కందువ నిదెల్లా నీకుఁ గలిగినగుణము || నీవు || 550 ||

మంగళకౌసిక

వట్టికాతరాన నీవు వసివాడే రింతేకాక
చుట్టరికము నెరపి సొంపులెల్లా. రేఁచద ‖ పల్లవి ‖

చెప్పినట్టు సేసేనని చిత్తము నీ సొమ్మని
అప్పుడే విన్నవించదా ఆపె నీతోను
యెప్పుడు నలుగనని. యిచ్చకము సేతునని
ముప్పిరి నొడఁబరచి మోహమెల్లాఁ జూపదా ‖ వట్టి ‖

తానే నీవై యుండేనని దక్క వలచితినని
ఆనలెల్లాఁ బెట్టదా ఆపె నీతోను
మానలేనిపొందులని మఱుఁగులు వెట్టనని
కానుకలు నీకు నిచ్చి కడు బత్తి సేయదా ‖ వట్టి ‖

వెంగెములాడనని వెస నిన్నుఁ బాయనని
అంగజ కేలిఁ గూడదా యాపె నీతోను
రంగుగా శ్రీవేంకటేశ రతికెక్క చనవని
సింగారించుకొని వచ్చి సేనలెల్లాఁబెట్టదా ‖ వట్టి ‖ 551 ‖

రేకు 1693 హిజ్జిజి

ఏల మమ్ము నొరసేవు యేలికవు నీవు మాకు
కోలుముందుగా మేలుకొద్ది చుట్టరికము ‖ పల్లవి ‖

మన్ననగల కొలఁదే మందెమేళమంతయును
చన్నులు వచ్చినయంతే జవ్వనము
కన్నులు గొప్పలయితే మొగము చక్కనైమించు
విన్నవించే నేర్పుగలితే వీనుల కింపౌను ‖ ఏల ‖

బలిమిగలయంతే పంతమెల్లా నీడేరు
వలచిన పాటే వాడికయును
సెలవినవ్వులలోనే చేఁతలెల్లా నేరుపడు
పిలుపులు చవులైతే ప్రియములు నాటును || ఏల ||

వేడుకతోడి లంకె వెక్కసపుఁదమకము
వూడిగమెంత అంతే వుబ్బుఁజెమట
కూడితిని నన్ను నేఁడు కొంకక శ్రీవేంకటేశ
యీడైనరతులైతే యిచ్చకమై వుండును || ఏల | 552 ||

ఆహిరి

ఏమని చెప్పఁదుమయ్యా ఇంతి నీపైగల బత్తి
నేమానఁ బూనుక వచ్చి నీకుఁ గానేయిపుదు | పల్లవి ||

నిడువాలుఁ జూపు చూచి నీమనసు నాటెనని
పొడిఁబడే నంతలోనె పొలఁతి
కడునవ్వఁగా నీకుఁ గాఁక రేఁగెనోయని
వుడివోని తలపోఁత నుస్సురనీని || ఏమ |

మచ్చిక మాటాడి నీమర్మము సోఁకెనోయని
కొచ్చి కొచ్చి లోలోనె కొంకీఁ జెలి
తచ్చి గుబ్బల నొత్తఁగా తనువు నొచ్చెనోయని
విచ్చనవిడి నవ్వడే వెరగందీని || ఏమ ||

నిన్ను వేగినంతాఁ గూడి నిద్దురలేదోయని
కన్నులు దేలగింపుచుఁ గాఁతాళించీని
ఇన్నిటా శ్రీవేంకటేశ యీపె నీవురమెక్కి
సన్నలా చాయలా నీకు సారె మొక్కీని || ఏమ | 553 ||

ముఖారి

ఎట్టు నేరుచుకొంటివే యెమ్మెలెల్లాఁ జూపఁగ
పెట్టిరా వెన్నతోడను పిన్ననాఁడే మీవారు || పల్లవి ||

ఇద్దరి మన తగవు దిద్ది తేరిచినవాఁడు
వొద్దనే వున్నాఁడుగదే వువిద
పెద్దరికే లింతులతో బెట్టుగా నాడుకొనేవు
సుద్దులు నీచేత విని సోద్యమయ్యాఁగదవే || ఎట్టు ||

జంటై మనమాటలకు సాకిరియైన చెలులు
వింటా నున్నారు గదవే వెలఁది
వెంటనే నే జాణనంటా వికవిక నవ్వేవు
కంటిమి నీగుణములు కతలాయఁగదవే || ఎట్టు ||

కందువ నిన్నూ నన్నుఁ గాఁగిటఁ గూడినవాఁడు
యెందును శ్రీవేంకటేశుఁ డితఁడే కదే
ముందే దొరతనాన మురిపెము చూపేవు
అందిపొంది నీవేసా లగడాయఁగదవే || ఎట్టు || 554 ||

కాంబోది

ఎటువంటిదానవే యేమే నీవు
సటలు సేసే వాతఁడు చనవియ్యఁగాను || పల్లవి ||

కన్నులనే సొలసేవు కాఁకలనే యలసేవు
మన్నించి యాతఁడు నీతో మాటలాడఁగా
సన్నలనే వొరసేవు సముకాన జరసేవు
మిన్నక యప్పటిఁ దాను మించి నవ్వఁగాను || ఎటు ||

కూరిములు గొసరేవు కుంచెవట్టి విసరేవు
చేరి యాతఁడే నిన్ను జెనకఁగాను
నేరుపులు చూపేవు నెపములే మోపేవు
కోరి నీకు విడెము గక్కున నియ్యఁగాను || ఎటు ||

పంతములే యాడేవు పదములు పాడేవు
యింతలో శ్రీవేంకటేశుఁ డెనయఁగాను
సంతోసాలు నెరపేవు చవులెల్లాఁగరపేవు
బంతినే రతులు తాను పచారించఁగాను || ఎటు || 555 ||

సాళంగం

చేకొని వ్వాడిగాలెల్లాఁ జేయింపుకొనవయ్యా
యీకడఁ గొలువవచ్చె నిదివో నిన్నును | పల్లవి ||

పంతగాఁడవై వొంటి నీపానుపుపై నుండఁగాను
మంతనమాడవచ్చెను మగువ
చెంతల నీ మేనెల్లాఁ జెమరించియుండఁగాను
ఇంతలో విసరవచ్చె నిదివో నీకును || చేకొ |

గరిమతో సంతోసానఁ గడుమించి నీవుండఁగా
సరసములాడవచ్చె సకియ
తరుణలపైఁ గాంక్ష తలపోయుచుండఁగాను
అరుదుగా నిన్ను బెండ్లాడవచ్చె నిపుడు || చేకొ ||

ఆదిగొని నిద్రలేచి ఆనందాన నుండఁగాను
పాదము లొత్తఁగ వచ్చెఁ బడఁతి
యీాదెస శ్రీవేంకటేశ ఇంతి నిట్టె కూడితివి
మోదముతోడుత నీకు మొక్కవచ్చెఁగూర్మిని ||చేకొ||556||

పాడి

ఇంతకంటె నేమిసేతు విఁక నీవు
పంతము చేకొంటివి పడఁతిచే నీవు || పల్లవి ||

వచ్చి వచ్చి నిన్నుఁ జూచి వలపులఁ గొసరఁగ-
నిచ్చితివి చనవు నీ వింతికిని
పచ్చిదేర నప్పటిని పానుపుపైఁ గూచుండి
మచ్చికనుద్దులు విని మరుగఁజేసితివి || ఇంత ||

సారె సారె జాజమాడి సరిఁ బొద్దుఁ గడపక
చేరి మన్నించితి విట్టె చెలియును
గారవించి యిప్పుడును కాయము గాయము సోఁక
పేరడి నీతో సరి పెనఁగఁజేసితివి || ఇంత ||

కూడి మాడి నీకాఁగిట గురుతులు ధరించఁగ
వోడక దొరఁ జేసితి వువిదను
యీడనె శ్రీవేంకటేశ యిట్టె నవ్వు నవ్వుచు
వేడుకైనరతులను వెలయఁజేసితివి || ఇంత || 557 ||

రేకు 1694 శుద్ధవసంతం

అప్పటి నీ సుద్దులెల్ల అడుగఁ బుత్తెంచె నన్ను
తప్పకచూచినవాఁడు తాఁగాఁడా || పల్లవి ||

నగుతా నందకు వచ్చి నాకు నాపెకును
తగవు చెప్పినవాఁడు తాఁ గాఁడా
జిగిమాపయ్యెద లంటి సిగ్గుల నేము నవ్వఁగ
అగడు సేసినవాఁడు అప్పటి తాఁగాఁడా || అప్ప. ||

జమళిపాముమీఁద సరపాన నాపె నన్నుఁ
దమిరేఁచినవాఁడు తాఁగాఁడా
ప్రమదాన నిద్దరికి పంతములు సరిచేసి
తమలమిడినవాడు తాఁగాఁడా ॥ అప్ప ॥

ఆరసి యక్కచెల్లెండ్లమైనమ మ్మింతలోనే
సరిచేర్చి కూడినాఁడు తాఁగాఁడా
యిరవై శ్రీవేంకటేశుఁ డింటిలోననే వుండి
తిరమై మన్నించినాఁడు దేవుఁడు తాఁగాఁడా ॥అప్ప॥558॥

ముఖారి

ఏల వాను లెక్కించేవు యెరఁగవా నీవేమైనా
గెలిసేసితే[1] నేమైనాఁ గేరడమే కాదా ॥ పల్లవి ॥

పంతమాడరాదుగాక బలుపైన నా చన్నులు
యెంతటి కొండలకైనా యెక్కుడే కాదా
వంతువెట్టరాదుగాక వాఁడినా కనుచూపులు
కంతునియమ్ములకంటె కడు వాఁడిగావా ॥ ఏల ॥

సరివెట్టరాదుగాక సంతతము నాతురుము
గరిమఁ జీఁకటికంటె ఘనమే కాదా
పురుడెంచరాదుగాక పొందైన నాకరములు
పొరిఁ దీగెలకంటె నబ్బురములే కావా ॥ ఏల ॥

రట్టు సేయరాదుగాక గుట్టున నాపిరుఁదులు
తొట్టి పులినాలకంటె దొడ్డలే కావా

[1] 'గెలిసేసితే' వ్రాయవలసి తప్పు (కా.శ్రీ.)

ఇట్టె శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
నెట్టన మనపొందులు నేరుపులే కావా ॥ ఏల ॥ 559 ॥

బౌళి

ఇప్పటివేడుకే చూచి నిదివో తాను
అప్పటప్పటికి తన కాఁడికలై వుండవా ॥ పల్లవి ॥

చేతులారాఁ జేసేచేఁత చెప్పితే సిగ్గయ్యీ నాకు
ఆతనినే యడుగరే అతివలాల
కాతరపు మగవాఁడు కాదు గూడదనరాదు
యీతల నెవ్వతె విన్నా నేతువలెత్తేడరా[1] ॥ ఇప్ప ॥

నోరునిండా మాటలాడె నొడుగరా దందరిలో
చేరి పతి నడుగరే చెలులాల
దూరినా నియ్యకొనఁడు తూరవలచినవాఁడు
కారణాలు చెప్పఁబొతే కడవారు నవ్వరా ॥ ఇప్ప ॥

అక్కు మోవఁ గాఁగిలించె నట్టె పెరగయ్యీని
మొక్కి తన్ను నడుగరే ముదితలాల
ఇక్కువ శ్రీవేంకటేశుఁ డీతఁడే నన్నుఁ గూడె
తక్కక ఇందు కిందరు తప్ప కిట్టె చూడరా ॥ఇప్ప॥560॥

కాంబోది

తరుణిచేసిన చేఁత తగవే కాదా
సరికి బేసికి నిన్నుఁ జలము సాదించెను ॥ పల్లవి ॥

ఇట్టె కానుకిచ్చి యాకె యెదుటనే వుండఁగాను
కట్టఁగడ యాపెనే చక్కఁ జూచేవు

[1] ఏతువలెత్తి + అడరా

దిట్టగనక యాకె నీ దిమ్మరి చేఁతలకు జేతఁ
బట్టిన నిమ్మపండు నీపై నిట్టె వేసెను || తరు ||

కేలువట్టుకున్నయాపె కిలకిల నవ్వఁగాను
మూలనున్న యాపెతోడ ముచ్చటాడేవు
తాలిమి గలదిగాన తగ నీ పరాకు దేర
కోలుముందుగా నిన్ను కొనగోర నొత్తెను || తరు ||

పొదిఁ గాఁగిలించినాపె పొంతనే వుండఁగాను
పాదమొత్తేయాపెను గొబ్బన గూడేవు
యీదెస శ్రీవేంకటేశ యీకె నేరుపరిగాన
మొదమున నీకు నిట్టె మొక్కు మొక్కి కూడెను ||తరు||561||

పాడి

నీవేల జంకించేవు నెలఁతలదిక్కు చూచి
కావరించి సవతులు కాఁతాళించవలదా | పల్లవి ||

సంగడి నుండి నీతో సరస మాకె యాడఁగా
అంగనలు దూరి నిన్ను నాడకుందురా
సింగారాలు చూపి చూపి చలరేఁగుచుండఁగాను
కొంగువట్టి తీశాకెతో[1] గుంపెంచకుందురా || నీవే ||

కొసరుచు నాకె నిన్ను కుచముల నొత్తఁగాను
కసరి ఇంతులు గొణఁగక వుందురా
మిసిమి దనసలిగె మెరయుచునుండఁగాను
పసగాఁ జేతులు చాఁచి పంతమాడ కుందురా || నీవే ||

---

[1] తీసి + ఆకెతో

కందువనుండి నిన్నాపె కైవసమై కూడఁగాను
అంది చెలులెల్లా సొలయుకవ్వుందురా
ఇందుకె శ్రీవేంకటేశ ఇంతులెల్లాఁగలసెరి
ముందరియూపెను ఇట్టె మోచి దించకుందురా |నీవే 562||

లలిత

ఔలే నిజము నిష్ఠూరమందురు లోకమువారు
నీలాగులు దడవితే నేఁడు సిగ్గయ్యీనా || పల్లవి ||

పచ్చల వోవరితోన బంగారు పీఁటల మీఁద
పచ్చిదేర నవ్వదా పడఁతి నీతో
తచ్చి నన్నెంత చూచేవు తలఁచుకో ఇంకా నీవే
అప్పటె సుద్ది చెప్పితే నాయుములు సోఁకెనా ఔలే

పరగఁ దెరమాటున పక్కనే పవళించి
సురటి విసరదా సుదతి నీకు
అరుదందనేల నీలో నన్నియును తెలుసుకో
ఇరవుగాఁ జెప్పితేనే యెగసక్కె మాయునా || ఔలే ||

వుడివోసి నీకాఁగిట వొద్దికైన రతులను
బడివాయక కూడదా భామం(ల?) తోను
అడరి శ్రీవేంకటేశ అట్టె నన్ను నేలితివి
వడి నిన్ను మెచ్చితేనే వలపులు రేఁగెనా | ఔలే 563 ||

రేకు 1695

రామక్రియ

ఈ పెకుఁ గలుగుటింక మేల నీకు రేదాయు
మాపుదాఁకా నీవెంత మనసు చూచేవు పల్లవి |

వొడ్డాఁ బెట్టా మాటలాడె వువిద జంకించఁగాను
వెడ్డువెట్టె నీవెంత వేఁడుకొనేవు
వడ్డివారీనా ఆపె వలపులేమైనాను
యెడ్డవై నేఁడాఁట దానికేల కిందుపడేవు ॥ ఈపె ॥

సరికి బేసికి నింతి చలము సాదించఁగాను
అరుదుగా నింతేసి ప్రియాలు చెప్పేవు
గరివడీనా తనకందుఁవైన నను పెల్లా
మరిగి యిల్లాలికేల మతిలోఁ గొంకేవు । ఈపె ।

కోరి వేఁడియాపె నిన్ను కుచముల నొత్తఁగాను
సారె సారె నీ వెంత చనవిచ్చేవు
యీరీతి శ్రీవేంకటేశ యేలితివి నన్ను నేఁడు
చేరి పెండ్లికూఁతు కెంత సేసేవు చవులు ॥ఈపె॥564॥

కేదారగౌళ

నేఁడు నాభాగ్యమే కాదా నీ చిత్తము వచ్చినది
పోఁడిమి నిందుకుఁగానే పొగడేము నిన్నును । పల్లవి ।

యెవ్వతె బుద్ధి చెప్పెనో ఇంటికి వచ్చి నాతోను
నవ్వి సరసమాడేవు ననుపుగాను
రవ్వైతి నన్నేలుమని రాముచేఁ జెప్పిపంపితి
చివ్వన నిన్నాళ్లు వచ్చితివా ఇయ్యెడకు । నేఁడు ॥

యేమి దలఁచుకొంటివో ఇట్టె నన్నొడఁబరచి
కామించి చూచేవు నన్నుఁ గాతరాననను
వేమారు నిన్నా మొన్నా విన్నపాలెల్లాఁ జేసితి
ప్రేమాన నిట్లాఁ దొల్లి పెట్టితివా నేస ॥ నేఁడు ॥

మనసెట్లు గలిగెనో మమకరించి[1] నీవు
మొనసేతి విటుఁ నన్ను ఇంతలోననె
అనువై శ్రీవేంకటేశ ఆసపడి నేనుండితి
తనిసే నందుండే యిపుడు తనిసితినా ॥ నేఁడు ॥ 565 ॥

పూర్వగౌళ

తానేల యెగ్గులువట్టీ తనమన సెరుఁగును
యే నెపము నెంచను యీడకు రమ్మనవే ॥ పల్లవి ॥

సవతిపై కాఁకల వేసారి తను దూరితి
వివరించి చూచుకొంటే వింతా తాను
సవరించినాఁడందుకు పక్కన జిన్నఁబోయి
ఇవలఁ దా మంచివాఁడే యీడకు రమ్మనవే ॥ తానే ॥

ఆకె యెమ్మెలెల్లాఁ జూచి ఆరడి తనుఁ బెట్టితి
పైకొని తెలుసుకొంటే పగలా తాను
దాకొని బాసలుచేసి తనలోనే కరఁగుచు
యేకపోఁ దనకునేల యీడకు రమ్మనవే ॥ తానే ॥

అక్కతోడి వరసలు నట్టె తన్ను నాఁగితి
ఇక్కువఁ దలఁచుకొంటే యెరవా తాను
చిక్కి నన్నుఁ గూడినాఁడు శ్రీవేంకటేశ్వరుఁడు
యిక్కడా నక్కడా నేల యీడకు రమ్మనవే ॥తానే ॥566॥

---

[1] 'మమకారము' 'మమకరమై' దానిపై చేసిన వింత నామధాతువు. సంబంధము లేకున్నా 'సవరించి' వలె కాబోలు.

భైరవి

వేడుకకాఁడవు నీకు వెరపేఁటికె
యీడువెట్టి నీ సుద్దుల కేమి ననుమయ్యా | పల్లవి |

ఇంటిలోన నాకె మాట యేమని చెప్పెనో నీకు
వెంటవెంట వచ్చి నన్ను వేఁడుకొనేవు
దంటమైనవాఁడవు దైన్యమేఁటికె నీకు
గొంటు నీసుద్దు లెవ్వతెకును జెప్పనయ్యా | వేడు ||

సరుగన నాకె యేమి సన్న సేసెనో నీకు
అరుదుగా నన్నుఁ గడు నాదరించేవు
ఓరుదుగలవాఁడవు ప్రియము చెప్పఁగనేల
యెరవుల నీసుద్దు లేడాఁ దడవమయ్యా | వేడు |

ఇష్ట డిచ్చె యాపె గుణమేమి నేర్చెనో నీకు
కుప్పళింపు జెమటతోఁ గూడితి నన్ను
వొప్పై శ్రీవేంకటేశుఁడ వొడ్డుకొనేఁటికె నీకు
కప్పి నీసుద్దులు నే మగడు నేయుమయ్యా |వేడు| 567||

వరాళి

పిలిచి నీరమణుఁడు ప్రియము చేకొనఁగదె
కొలచితేఁ దమకము కుప్పలై నిలుచును | పల్లవి ||

ఇచ్చకమెలుఁగనట్టె ఇంతి పొందు నేసితేను
మచ్చరము రేఁగును మగవానికి
పిచ్చపడె నూరకె వెంగెముతే యాడితేను
వచ్చి వచ్చి యేడాలేనివాసితే పుట్టును || పిలి ||

వెంతనుండె కూడని చెలితోడ నవ్వితేను
పంతములే మిగులును పతివద్దను
రంతుచేసి యేకతాలు రచ్చలవేసితేను
చింతతోడ మిగులాను సిగ్గులే నెరసును || పెలి ||

సమ్మతించఁజాలనిసతిఁ గాఁగిలించితేను
యెమ్మెలే మించు శ్రీవేంకటేశునకు
కమ్మి యాతఁడె నన్నేలె కతలిట్టె చెప్పితేను
నెమ్మన మలరఁ గడు నెయ్యములే పుట్టును ||పెలి||568||

కాంబోది

ఏఁటెకిఁ బొడేఁబడేవు ఇంతమనికితముతో
మూటగా వినేవారు చూచి ఇట్టె నవ్వరా || పల్లవి ||

కలలో నెవ్వతో నిన్నుఁ గాఁగిలించుకొనెనంటా
వెలయ మాతోఁ జెప్పేవు వేసాలకు
కలికిపై వల పింత గలిగినవాఁడవు
తొలుతె కాళ్లకు మొక్కి తోడి తెచ్చుకోరాదా || ఏఁటి ||

తరుణి యెవ్వతొ నీ తలఁపునఁ బారెనంటా
కెరలి మాతోఁ జెప్పేవు కేరడాలకు
మరిగి యాపెమీఁదను మచ్చిక గలవాఁడవు
ఇరవుగా బాస ఇచ్చి ఇంటఁబెట్టుకోరాదా || ఏఁటి ||

దేవులు యెవ్వతో నేఁడు దిష్టముగాఁ గూడెనంటా
శ్రీవేంకటేశుఁడ నన్నుఁ జేరి కూడేవు
తావున నాపెపై నింత తగులుగలవాఁడవు
[illegible] నాపె మెడ[illegible]రాదా || ఏఁటి || 569 ||

రేకు[1] 1696 వరాళి

నాకేల లోఁగేవు నడుమ నీవు
పైకొని నే నిందుకుఁగా పచారించేనా || పల్లవి ||

కలికిఁ బొరుగాపెనుఁ గని నామోము చూచేవు
వలచి తెచ్చుకోఁగాను వద్దనేనా
మొలకచన్నులు గదుమొనలంటాఁ బొగడేవు
కురికి పట్టిచూడఁగా కోపగించేనా || నాకే ||

సారె నాపె నవ్వఁగాను సన్నలఁ జూపవచ్చేవు
చేరి కాఁగిలించుకోఁగా చేయువట్టేనా
చేరఁ డేసె కన్నులంటా చిత్తగించి బ్రమసేవు
అరసి పెండ్లాడఁగా నొఁగాదనేనా || నాకే ||

వెస నాపె మాటాడఁగా వినుమని నన్నవేవు
వసముచేసుకోఁగాను వారించేనా
కొసరి శ్రీవేంకటేశ కూడితివి నన్ను నిట్టె
పసగాఁ జనవియ్యఁగా పంతమాడేనా | నాకే || 570 ||

మాళవిగౌళ

ఇంతిపైఁగలుగు బత్తి ఇఁక మాకుఁ జెప్పనేల
వింత నీ నవ్వులలోనే వెసఁ గానిపించెను || పల్లవి ||

గాఁటమై మాచెలిమీఁదఁ గలిగిన మోహమెల్లా
తేటలనీమోము చూచే తెలిసె మాకు

---

[1] ఈ రేకు రెండవ ప్రక్క 'బౌళి' రాగము పాట 1, 2 చరణాల మధ్య కొంచము పెల్లిపైకి లేచినది. అక్షరములకు ఇబ్బందిలేదు.

తాటించి నీ మనసులో తమకములెల్లాను
మాటలు నీవాడేయందే మరి తెల్లమాయను ॥ ఇంతి ॥

మలసి యాసకియును మన్నించేమన్ననలెల్లా
తిలకించి చూచినందే దిష్టమాయను
కలకాలమును నీవు కైవసమై వుండేదెల్లా
పలుమారు నీవున్నభావాననే తోఁచెను ॥ ఇంతి ॥

అప్పటి నీవాదరించే ఆదరము లెల్లాను
కప్పరమీఁగానే యెరఁగఁగ వచ్చెను
ఇప్పుడిట్టె శ్రీవేంకటేశ ఇంతి నేలితివి
వొప్పులు నీరతులలో నొగి సరివచ్చెను ॥ ఇంతి ॥ 571 ॥

పాడి

మమ్మేల సాదించేవు మాటెమాటకి
యెమ్మెల కాతఁడే నీ యెదుట నుండఁగను ॥ పల్లవి ॥

బలిమిగలదానవు పంతాన మగనితోనే
పిలిచి సాములుసేసి పెనఁగవమ్మా
చెలఁగి మాపైనేల చేతులు చాఁచేవు నీవు
కొలఁదిమీర నాతఁడే గురి నీవుండఁగాను ॥ మమ్మే ॥

బింకముగలదానవు బిగిసి యాతనితోనే
సుంకుమోపి నీవుదుటు చూపవమ్మా
మంకు నీపెద్దరికాలు మాతో నింత యేమిటికి
వంకలొత్త నాతఁడే నీవద్దనుండఁగాను ॥ మమ్మే ॥

నేరుపరిదానవు నేఁడు శ్రీవేంకటేశుతో
కూరిమిఁ గాఁగిట నించి కూడవమ్మా
సారె నన్నేలె నితఁడు సరిగెలు నెరపేవు
పోరచి నాతఁడే నీకు బుద్ధి చెప్పఁగాను ||మమ్మే||572||

ఆహిరి

నీమనసెట్టున్నదో నే నెరుఁగను
గామిడైనా నాయఁగాని కాంతతో నవ్వితిని || పల్లవి ||

సంగడి జాణతనాలు సతి నీతో నాడఁగాను
వెంగెమైనా నాయఁగాని వింటానుంటిని
సంగతిగా నెలుఁగెత్తి సారె నిన్నుఁబాడఁగాను
పంగెనైనా నాయఁగాని పైపై మెచ్చితిని || నీమ ||

ఆసరేఁచి ఆకె నీ యాయాలు ముట్టఁగాను
దోసమైనా నాయఁగాని తొంగి చూచితి
వోసరించ కప్పుడే నీ వూడిగాలు సేయఁగాను
వేసాలైనా నాయఁగాని వేడుకపడితిని || నీమ ||

నెమ్మది శ్రీవేంకటేశ నిన్ను నాకె గూడఁగాను
యెమ్మెలైనా నాయఁగాని ఇయ్యకొంటిని
కమ్మర నన్నేలితివి కందువ కాపె రాఁగాను
దొమ్మియైనా నాయఁగాని తొల్లె రమ్మంటివి ||నీమ||573||

రామక్రియ

నీవంటె వలపే కాదా నెలఁతలకెల్లాను
కావరించి సవతులఁ గాకు సేతురా || పల్లవి ||

రవ్వలేలసేసేరే రమణుని తోడత
అవ్వల నెవ్వతో మొక్కె నాతనికంటా
యివ్వలఁ గొలువులు నీ వితనికిఁ జేసేవేళ
నివ్వటెల్ల నాపెవచ్చి నిన్నుఁ జెంగ మాడెనా || నీవం ||

పంతములేలాడేవే పైకొని నీ వితనికి--
నింతలో నెవ్వతో విడెమిచ్చె నంటాను
కాంతవు నీ వితనికిఁ గాఁపురము సేసేవేళ
సంతనాన నాకె నీతో మచ్చరించ వచ్చేనా || నీవం ||

నెలవినేల నవ్వేవే శ్రీవేంకటేశ్వరుని
లలి నెవ్వతో యీతని లాలించెనంటా
కులికి మీ రిద్దరునుఁ గూడి రతిసేసేవేళ
చెలఁగి యీపె మిమ్ము సిగ్గులు వరచెనా ||నీవం||574||

పాళి

ఏఁటికెఁ బంతాలాడేవు యిప్పుడు మాతో
గాఁటపు నీ బలిమెల్లాఁ గానవచ్చె నిపుడె || పల్లవి ||

మచ్చిక నీకాఁగిటికి మనసువెట్టినయాకె
కొచ్చి కొచ్చి యెప్పుడునుఁ గూడకుండేనా
కచ్చుపెట్టి సారెసారెఁ గనుకలిచ్చిన యాపె
చొచ్చి చుట్టరికమెల్లాఁ జూపకుండేనా || ఏఁటి ||

చలముమెరసి నీతో సన్నలు చేసిన యాపె
సులభాన మోవి చవిచూడకుండేనా
వలపులు నీ మీఁద వదలక చల్లినాపె
చలివాయ నీపైఁ జేయి చాఁచకుండేనా || ఏఁటి ||

ననుపున నీ వద్ద నవ్వులు నవ్వినయాపె
అనువుగా నిన్నుఁ బెండ్లియాడకుండీనా
యెనసితి విటు చన్ను యిదివో శ్రీవేంకటేశ
కొనగొనలనే తానూఁ గొసరకుండీనా | ఏఁటి | 575 |

రేకు 1697 సామంతం

ఆయనాయ నుండరే యంగనలాల
పాయకువాని నంతేసి పరచఁగఁగలనా || పల్లవి

నిచ్చ నిచ్చ నాతనిపై నేరము లెంచేదాననా
మెచ్చి మెచ్చి వలపుల మెరతుఁగాక
రచ్చవేసి చెలులెల్లా రమణుని నాడేరేమే
విచ్చనవిడె నవ్వెల్లా వినఁగలనా | ఆయ ||

సారెసారె నాతని జరసేటిదాననా
చేరిచేరి కాఁగిటఁ జేకొందుఁగాక
తారుకాణఁ బతి నెంత తప్పులెంచే రిదియేమే
వూరకే నే నిందుకుఁగా వొడ్డారించఁగలనా ఆయ

నవ్వి నవ్వి శ్రీవేంకటనాయకుఁ దిట్టేదాననా
తవ్వి తవ్వి రతులెల్లా దాటింతుఁగాక
ఇవ్వల నన్నుఁ గూడెను యీతని సాదించేదేమే
వువ్విళ్లూర మీ బుద్ధుల కొడఁబడఁ గలనా ఆయ| 576

దేసాళం

మగువలఁ జేకొనక మానవచ్చునా
నిగిడి సరసముల నేరుపరి యీతఁడు పల్లవి |

దప్పిదేరీ మోవినంటా తప్పులెంచనేఁటికే
కొప్పు జారెనంటాఁ బతిఁ గొసరనేలే
రెప్పలు దేలించెనంటా రేసులు చూపకువే
యెప్పుడుఁ బదారువేల నేలినవాఁడతఁడు మగ

వాడె నలమోమనుచు వక్కణ లడుగకువే
తోడఁ జెమరించెనంటా దూరకువే
వేడుకకాఁడనుచు వెంగెము లాడకువే
మేడెపు గొల్లెతలకు మేఁటి మగఁడతఁడు మగ

నిట్టూర్పు లేడవని నేరము లెంచకువే
వొట్టీఁ బులకలనుచు నొరయకువే
పట్టపు దేవుళ్లను బహుసతిజనులను
వెట్టలేక కూడేటి శ్రీవేంకటేశుఁ డతఁడు మగ 577

పాడి

చెప్పఁ గొత్తలాయ నీ చేసేటి కాఁపురము
దప్పిదేరే మోవితోడ తలవంచకువే పల్లవి

కొడిమెలెన్నుచు నిన్నుఁ గోపగించి నంటాను
పడఁతికేల లోఁగేవు పంతగాఁడవు
అడరి నీ మర్మమెల్లా నాపెచేత నున్నదా
జడిశాపె[1] దిక్కే నీవు సారెకుఁ జూచేవు | చెప్ప |

యీవలా నావలా యేతువలెత్తినంటా
దేవులకేల కొంకేవు దిట్టవాఁడవు

---

[1] జడిసి + ఆపె దిక్కే.

భావించ నింతి నీపాలిటి దేవరాయునా
కావరించి మాట కతి కడవంగఁజాలవు చెప్ప ।

దంటతనమున నిన్ను దప్పఁగెంచినంటాను
ఇంటియాపెకేల వీఁగే వింతవాఁడవు
నంటున శ్రీవేంకటేశ నన్ను నేలితివి నేఁడు
అంటిముట్టి యాపెనే అప్పఁణడిగేవు । చెప్ప । 578

హిజ్జిజి

నీవంటిదే కాదా నెట్టన నేఁ డాపె యాస
ధేవులవైతే మరి తెలుసుకోరాదా పల్లవి ।

పతివద్ద నుండినభామ నేల పిలిచేవే
కుతిలకుడిచి వట్టి కుచ్చితాననుఁ
ఆతనిఁ గూడఁగ నీకు ననువు గావలసితే
వెతదీర నొకతెర వేసుకొనరాదా నీవం

యింతి విడెమియ్యఁగాను యేల సన్నచేసేవే
కాంతునిపై నీవు వట్టి కాతరాననుఁ
యింతవేడుకైతే నీవు నితనిపచ్చడములో
కాంతకు మఱుఁగుగాను కప్పఁకొనరాదా నీవం

పరగఁ దామిద్దరునుఁ బవళించియుండఁగాను
అరసేవేలే వట్టి యాగడాననుఁ
గరిమ శ్రీవేంకటేశుఁ గైకొనఁగ మనసైతే
నిరతి నావలిపక్క నీవుండరాదా నీవం । 579 ।

కన్నడగౌళ

ఎప్పుడు కరుణఁ జూచే వీయింతిని
కుప్పళించి మాఁటలనే కొసరీ నిన్నును || పల్లవి

చిక్కనితేనెలు మోవిఁ జిప్పిలఁగాఁ జెలి నిన్ను
పెక్కు ప్రియములు చెప్పి పిలిచీ నిదె
మిక్కిలి చెమటలెల్లా మేన నిట్టె తురుగఁగా
పిక్కటిల్ల రతులకుఁ బెనఁగీ నీతోను || ఎప్పు

తామెరలవాసనలు దట్టముగా దొలఁకఁగా
కోమలపుఁజేతులఁ జెక్కు నొక్కీ నిదె
కామించి కుచముల కాంతలు నీపైఁ గప్పఁగా
దీమసాన నొడివట్టి తీసీ నిన్నింటికె || ఎప్పు ||

నంటున నవ్వు వెన్నెలనాము నెలవి నిండఁగా
అంటి చెవిలో నేకతమాడీ నిదె
జంటల శ్రీవేంకటేశ సమరతి సేసె నిన్ను
వొంటె నలపార్చి యిప్పు డొడఁబరచీని || ఎప్పు | 580 |

ముఖారి

బతుకరయ్యా మీరు వచ్చిదేరను
కతలుఁ గారణాలుగాఁ గంటేఁగా యామేలు పల్లవి ||

యెలమి నేనుండఁగానే యాకె వచ్చి నీతోను
మలఁగుమఱుఁగుననే మాటలాడను
అలనీదేవులో యాకె ఆకె చెలికత్తెయో
కలిగె నీకు నేఁడు కంటేఁగా యామేలు || బతు |

దండ నేనుఁ జూడఁగానే తా వచ్చి నీమేను ముట్టి
చండిపెట్టి పెనఁగుతా సన్న చేసెను
మెండగు నీచుట్టమో మెలుత నీ పారుగాపో[1]
గండికాఁడ నీకు నబ్బెఁ గంటేఁగా యీమేలు బతు

నీతో నేనుఁ గూడఁగానే నెట్టన వచ్చి యీసతి
యేతుల నిన్ను నెనసి యింతచేసెను
జాతిగలకొలమాపో చనవరివెలయాలో
ఘాతల శ్రీవేంకటేశ కంటేఁగా యీమేలు బతు 581

రేకు 1698 ఆహిరి

ఏమేమి సేసినాను ఇతవే కాక
కామించి మీరును నిచ్చకము లాడవలదా పల్లవి

ఇద్దరిమాతలఁపులు నేకమై వుండఁగాను
సుద్దులేమి చెప్పేరే సుదతులాల
కొద్దిమీరి వలపులు కోటికొండలై వుండఁగా
అద్దో పాయవచ్చునా ఆలికి మగనికి ఏమే

యెప్పుడు నాతఁడు నేను ఇయ్యకొనివుండఁగాను
తప్పకచూచే రదేమే తరుణులాల
వొప్పగువేడుకలలో నోలలాడుచుండఁగాను
అప్పుడే దూరవచ్చునా ఆలికి మగనికి ఏమే

రవ్వ మొక్కరొకరము రతిఁ జొక్కియుండఁగాను
నవ్వేరేలే యిప్పుడిట్టె నాతులాల

[1] పారుగాపె + ఓ

ఇవ్వల శ్రీవేంకటేశుఁ డీతఁడు
అవ్వలేమి నెంచనేలే ఆలికి మగనికి ఏమే 582

బౌళి

అట్టు సేసుకొనకు మాఅడియేల నీకు నీవే
పట్టితినింతే నీకొంగు బయలీఁదనేఁటికే పల్లవి

అంటుకొని నీ వేపొద్దు నాపెవెంటఁ దిరుగఁగా
నంటున నీమోము చూచి నగరాదా
బంట (టు?) పంతమా యేమైనాఁ బచారించ నీతోను
అంటి నింతే సన్నకు సన్నంత కెక్కు డేఁటికి అట్టు

సంతము నీవు నాపె సరసము లాడఁగాను
మంతనాన నే నొక మాటాడరాదా
దొంతిపూఁటా యేమైనా తొడరి బలిమిసేయ
కొంత కొసరితి నింతే గురిసేయ నేఁటికి అట్టు

ఆరితేరి యాపె పెండ్లియాడి వచ్చియుండఁగాను
కూరిమి నీ కాఁగిట నేఁ గూడరాదా
మోరతోపా యేమైనా మొక్కితి శ్రీవేంకటేశ
తారుకాణించితి నింతే తమకించ నేఁటికి అట్టు 583

పాడి

ఆనతిచ్చితే నేమాయ నందుకేమే
వూని నేమెంతడిగినా నూరకుండేవేమే పల్లవి

చక్కఁగా నీయాతనిసందివావి యెట్టిదంటే
చెక్కుచేతితో సిగ్గున జెందేవేమే

పిక్కటిల్లి మీ మేనుల పెంజెమట గారీనంటే
తక్కక ఇంతటిలోనే తలవంచేవేమే ఆన ||

గట్టిగా నీతో నాతనికతలు నేఁ జెప్పఁగాను
గుట్టుతో నుందానవు వూఁకొనవేమే
జట్టిగా మీముందరను సరివిడేలు వెట్టితే
నట్టనడుమ నూరకె నవ్వు నవ్వేవేమే ఆన

తెలిసి చెలులమెల్లాఁ దెరమరఁగు వేసితే
చులుకఁగాఁ బెనఁగుచు సొలసేవేమే
యెలమి శ్రీవేంకటేశుఁ డింతలోనె నిన్నుఁగూడె
చలివాయఁ బొగడితే సారె మెచ్చేవేమే ఆన 584

కాంబోది

అడుగవే నాగుణము అది తానే యెరుఁగును
అడరి నేఁ గలపుకోలై వుండనటవే | పల్లవి |

పంతమాడవద్దుగాని పైకొని రమణుఁడు దా
వంతుకు నవ్వి తిట్టితే వద్దనేనటే
వింతసేయవద్దుగాని వేడుకతో నూడిగాలు
యెంత సేయించుకొన్నాను ఇచ్చుకొననటవే అడు

గుట్టుసేయవద్దుగాని కూడిమాడి నాతోను
గట్టిగాఁ బెనఁగితేను కాదనేనటే
రట్టుసేయవద్దుగాని యిట్టె రతి నేకతాన
యెట్టు సేయించుకొన్నాను యెగ్గులెంచేనటవే అడు

వాసి చూపవద్దుగాని వడి శ్రీవేంకటేశుఁడు
 ఆస నెంత గూడినాను అలసేనటే
 వేసరించవద్దుగాని వెలయ నన్నేలినాఁడు
 చేసిన మేలెల్లానుఁ జేకోనటవే ॥ అడు ॥ 585 ।

నట్టనారాయణి

ఏల వేసాలు చేసేవు యెఱుఁగనివానివలె
 ఆలేమ వదినెయంటా నానలు వెట్టేవు పల్లవి ।

నీవు నాపె యేకతాన నిలుచుండి నన్నుఁగని
 చేవమీర సన్నలేల సేసేవిపుడు
 దేవి దేవరావలె దిష్టముగా మిమ్ము గంటె
 కావరాన నే నేమైనా కాఁతాళించి తిట్టేనా ॥ ఏల

మేడమీఁద మీరిద్దరుఁ గూడియుండి నన్నుఁగని
 ఆడకేల పిలిచేవు అప్పటినన్ను
 వీడని దంపతులని వెస మిమ్ముఁ దెలిసితి
 పాడిదప్పి నిన్నేమైనాఁ బచ్చిసేయవచ్చేనా ఏల ॥

పీఁటమీఁద నొండొరులు పెనఁగుతా నన్నుఁగని
 మాటువెట్టి నన్ను నెంత మన్నించితివి
 చాటి శ్రీవేంకటేశ యీసతి లక్ష్మియనివింటి
 నీటున నిన్నేమైనా నేరములెంచేనా ॥ ఏల । 586 ॥

రీతిగౌళ

తమ జాడలేల మాను తతు లొనగూడితే
 మమకారములు నేసే మరిగేముగాక ॥ పల్లవి ॥

వెలయఁగ మదనునివింటినారిఁ దగిలితే
కలువ పువ్వులేకావా కాఁడిపారేవి
అలరి మిక్కిలివిరహపువేళ వచ్చితేను
చిలుకపలుకులే కావా చిమ్మిరేఁచేవి | తమ |

లావుగా వసంతకాలము లెదిరించితేను
కోవిలకూఁతలే కావా గురిదాఁకేవి
వావి గలపినచోట వలపులగ్గలమైతే
చేవైనమనసే కాదా చింతసేసేది | తమ

సటలకరిగినాను చెంద్రోదయమయితే
పటికపురాయే కాదా బాద(ధ?) పెట్టేది
యిటు శ్రీవేంకటేశుఁడు యేలినాడు నన్ను నేఁడు
అటు చల్లగాలే కాదా అలపార్చేది | తమ | 587 |

రేకు 1699 రామక్రియ

ఎంత వేగిరకాఁడ వేమయ్యా నీవు
వంతురాకతొలుతనే వలపు చల్లేవు | పల్లవి |

మొక్కేనని చేతులు మొగి నుద్యే(ద్యో?) గించఁగానే
దిక్కన నందుకు ముందే దీవించేవు
అక్కరతో నవ్వు నవ్వ నాఇతపడఁగానే
చక్కఁగా చేముంచి నీవు సరసమాడేవు || ఎంత |

తొడిఁబడ మాటలాడ దొరకొనే ననఁగానే
చిదుముడి నప్పుడే మెచ్చితిననేవు
అడరి నీమోము చూడ ఆసపడేననఁగానే
జడియక నామోము సారెఁ దోఁగిచూచేవు || ఎంత ||

చన్నుల నొత్తేనని సవరించుకొనఁగానే
వున్నతిఁ గొఁగిట నించి వొద్దికయ్యేవు
చెన్నుగా శ్రీవేంకటేశ సేసవెట్టేననఁగానే
నన్ను నేలి నీవు కంకణము గట్టేవు ఎంత ॥ 588

శుద్ధదేశి

ఏమిచెప్పే[1] వాకెసుద్ది యేరా నాతోను
నేమము గలదియైతే నిండుకొని యుండును పల్లవి

యెమ్మెలు చెప్పకొనేది యెందైనా నొకతెగాని
వుమ్మడి నిల్లాలైతే నూరకుండును
నమ్మిక బాసడిగేది నడుమంత్రపుదిగాని
ఇమ్ముల మేనదియైతే నెదురాడకుండును ఏమి

కోపగించుకొనియేది కోటికి నొకతెగాని
కాఁపురముసేసేదైతే కాఁగకుండును
అపసోపానఁబడేది అరడికత్తియఁగాని
వోపి బత్తి గలదైతే వొద్దికతో నుండును ఏమి

కావరించి తిట్టేది గయ్యాళి యొకతెగాని
వావివర్తనదియైతే వచ్చి మొక్కును
శ్రీవేంకటేశ నన్నుఁ జేరి కూడితివి నేఁడు
దేవులైనది యైతేను దీని కిట్టె మెచ్చును ఏమి 589

ఆహిరి

తరుణిఁ జూచి నాకు దయవుట్టెను
పరగ నెందాఁకా నెంత పరచితివయ్యా పల్లవి

---

1 ఈ పాటలో 'ఒకతెగాని' అనుదానికి 'ఎవ్వరోగాని' అను నర్థముగా తోచుచున్నది

నిలువునఁ బులకించె నిండాఁ జెమటగారె
చెలి నేమిసేసితివి చెప్పవయ్యా
అలకలెల్లాఁ జెదరె అధరములు గరఁగెను
సొలసి నీ బలిమెంత చూపితివయ్యా తరు

కన్నులకుఁ గెంపెక్కెఁ గడు నిట్టూర్పులు రేఁగె
కన్నె నవ్వ దేమంటివో కదవయ్యా
చెన్నుమీరె నలపులు సెలవుల సిగ్గుదేరె
మిన్నక నీ నేర్పు లెన్ని మెరయించితివయ్యా తరు

పఱపుపైఁ బవళించె పచ్చిదేరె మేనెల్లా
గుఱిగా నీసతినెట్లు గూడితివయ్యా
నెఱయ శ్రీవేంకటేశ నిండె కళలు మోమునఁ
జఱసి సరసమేమి జరపితివయ్యా తరు 590

సామంతం

ఎవ్వరుండే రెఱఁగరు యెదుట సిగ్గువడవు
పువ్వులనే వేసేవు పూఁచి పూఁచి పల్లవి

వెస నాపెమాటలు వినవేడుకయ్యానో
కొసరుచు నడిగేవు కొచ్చి కొచ్చి
యెసగ మోముచూడ నేఁకటతో నున్నాడవో
ముసుఁగువట్టి తీసేవు ముంచి ముంచి ఎవ్వ

మలసి సరసమాడ మనసాయనో నీకు
కెలయుచు నవ్వేవు కేరికేరి
చలివాసి మోవితేనె చవి నీకుఁ బుట్టెనో
పొలయుచు వేఁడేవు పొంచి పొంచి ఎవ్వ

అట్టె యాపె చన్నులపై ఆస నీకుఁ బుట్టెనో
గుట్టుతోడఁ గొలచేవు కోరి కోరి
నెట్టన శ్రీవేంకటేశ నేఁడలమేల్మంగ యాకె-
నిట్టె కూడి నన్నెలితి వెంచి యెంచి ఎవ్వ 591

కేదారగౌళ

నీ వొళ్ళిదే కల్లగాక నెలఁత యేమిచేసు
యేవిధమైనా నాయ నేమిసేయవచ్చును పల్లవి

గుట్టుతోడియాఁటదానిఁ గొంగువట్టి తియ్యఁబోతే
తిట్టవద్దా యాపె నిన్ను దిష్టముగాను
పొట్టఁ బొరుగాపెతోను పూఁచి నవ్వఁబోతేను
యెట్టు చేసినాఁ జేసె యేమి సేయవచ్చును నీవొ

వోరుపుది గలదియంటా వొకటొకటాడితేను
సేరవద్దా ఆపె నీ మై కేరడానను
వూరిలోనిసతి నీవు వొంటెనుండి పెర్చితేను
యేరీతి మీరినా మీరె నేమిసేయవచ్చును నీవొ

చెప్పినట్టు సేసునంటా సిగ్గులువరచితేను
తప్పలెంచవద్దా నిన్నుఁ దమకానను
అప్పడే శ్రీవేంకటేశ ఆపె నిట్టె కూడితివి
యెప్పుడు మెచ్చినా మెచ్చె నేమిసేయవచ్చును నీవొ 592

గౌళ

ఇందవయ్యా కానికె ని న్నింతి దోడితెమ్మనె
పొందైనచోటను పొసఁగఁగవలదా పల్లవి

వలచినదిగనక వనిత నిన్నుఁ బాసె
యెలమి దూరితే నెగ్గులేల పట్టేవు
చెలఁగి పెక్కుసతులఁ జేసుకొన్నవాఁడవు
పలుమారు మాఁటలఁబడ కేఁకఁబోవునా ఇంద

అనువైనదిగనక నగుతా నీతోఁ బెనఁగి
చెనకితే నాఁడేల సేయవచ్చేవు
వొనర నెందరికైనా నొడిగట్టినవాఁడవు
తనివోని చేఁతలకుఁ దప్పించుకోవచ్చునా ఇంద

పురముపైదిగనక పువిద నీరతులను
వొరసెకూడితేనేల వొద్దుకొనేవు
సరవి శ్రీవేంకటేశ జారపురుషుఁడవు
తిరమైన చన్నులతో దీకొనఁగవసమా ఇంద 593

రేకు 1700 ముఖారి

ఎంత వేసరించవచ్చు యేపొద్దు నిన్ను
పంతగాఁడ నీ చిత్తము భాగ్యము నాది పల్లవి

నిచ్చ నిచ్చ నీకు నవ్వు నేరుపఁగఁగలనా
కచ్చు పెట్టి నీయంతనే కలితేఁగాక
మెచ్చులుగా వలపులు మెడఁగట్టఁగలనా
పచ్చిగా నాయందు నీకు బత్తి గలితేఁగాక ఎంత

వొడివట్టి నిన్నొద్దఁ గూచుండఁ బెట్టఁగలనా
బడి నీయంతనే నన్నుఁ బైకొంటేఁగాక
గుడిగొనఁ జెమటలు కురియించఁగలనా
కడలేని తమితోడ గరఁగితేఁగాక ఎంత

మలసి బలిమిచేసి మరిగించఁగలనా
చెలిమి నీయంతనే చేసితేఁగాక
యెలమి శ్రీవేంకటేశ అలమేల్మంగనై నేను
కలసితి నింకా నీవే కరుణింతు గాక ఎంత 594

సాంళగం

ఎంతటివాఁడవు నీవు యేమని మెత్తుము నిన్ను
పంతములు చెల్లించి పైకొంటివి నన్నును పల్లవి

సన్న సేయవచ్చుఁగాక సంగతికి వచ్చితేను
యెన్నికతోడుతఁ జనవియ్యవచ్చునా
పన్ని నవ్వవచ్చుఁగాక పైకొని పెనఁగితేను
నిన్నువలెఁ కూరిములు నించవచ్చునా ఎంత

పొందు సేయవచ్చుఁగాక పొంతనుండి మొక్కితేను
చెంది చెప్పినట్టెల్లాను సేయవచ్చునా
అందుకొనవచ్చుఁగాక అట్టె వీడెమిచ్చితేను
యిందే నీవలెను మోవియ్యవచ్చునా ఎంత

చేయి వేయవచ్చుఁగాక చేరి కాఁగిలించుకొంటే
ఆయములంటుతు కలయఁగవచ్చునా
యీయెడ శ్రీవేంకటేశ ఇట్టె నన్ను నేలితివి
నాయమెరిఁగి నీవలె నమ్మించవచ్చునా ఎంత ‖ 595

బౌళి

ఇంతిపై మొగమోటాన నేల లోఁగేవు
సంతసాన నీవు నాపె సందిసేయరాదా | పల్లవి

చెలరేఁగి చెలరేఁగి సేసలు చల్లీ నాకె
సెలవి నవ్వి నీవేల సిగ్గువడేవు
నిలువ దమకములు నిండుకున్న వాకెమీఁద
పిలిచి సరికి బేసిఁ బెనఁగరాదా ఇంతి

వచ్చి వచ్చి నీ మీఁద వసంతమాడీ నాకె
తచ్చి తలవంచి యేల తడఁబడేవు
మచ్చికతోఁ బులకలు మలగొన్నవాకెమేన
పచ్చి సరసా లెదురుబడి నాడరాదా ఇంతి

సారె సారె నిన్ను గట్టిచన్నుల నొత్తీ నాకె
కూరిమి నీవేల యింకా గుట్టుచేసేవు
యీరీతి శ్రీవేంకటేశ యేలితి వాకె, కాఁగిట
మేరతోడ నీడుజోడై మెలఁగఁగరాదా ఇంతి 596

పళవంజరం

నిందుకొనియుండినదే నేరుపుగాక
కొందుక పాయపువానిఁ గోపగించవలెనా పల్లవి

యేదో సతులతో నీ వేలాటాలాడితివంటా
ఆడరానిమాటలు నే నాడవచ్చునా
వేడుకకానికి మరి వివరించ నేడ పాటి
చూడ నందుకుఁ దోదు నిష్ఠురము గావలెనా నిందు

చాయలఁ బొరుగాపెకు సన్నలు చేసితివంటా
చేయరానిసేఁతలు నేఁ జేయవచ్చునా
దాసుగాఁడైనవానికి దాక్షిణ్యమేమున్నది
రాయడి నిదీఁ గొంత రవ్వ సేయవలెనా నిందు

యెవ్వతెకైనా నీవు యిచ్చకముసేతువంటా
నవ్వరాని నవ్వులు నే నవ్వవచ్చునా
యివ్వల శ్రీవేంకటేశ యేలితివి నన్ను నిట్టె
అవ్వల నింకా రతి నలయించవలెనా నిందు 597

భైరవి

చెలువుఁడు చేసినట్టె సేయరాదా
సొలతురా నయములే చూపుదురు గాక పల్లవి

సరసమాతఁ డాడఁగా సణఁగు రాలుతురటె
వరుసతో నిచ్చగించవలెఁ గాక
శిరసెత్తి మాటాడఁగా సిగ్గులు వడుదురటె
సరగ మోహములు రేఁచఁగవలెఁగాక | చెలు

చెక్కులాతఁడు నొక్కఁగా నెలసి జంకింతురటే
వక్కణతోఁ గడుమెచ్చవలెఁగాక
దక్కి చేయిచాఁచఁగాను తప్పించుకోఁదగునటే
యెక్కువ నీమోవితేనే వియ్యవలెఁగాక | చెలు

కళ లాతఁ డంటఁగాను కాఁగిట మలతురటే
యలసినట్లాఁ గూడవలెఁగాక
యెలమి శ్రీవేంకటేశుఁ డేలె నలయింతురటే
కెలపు రతులనే చొక్కించవలెఁగాక చెలు 598 |

భౌళి

ఆతఁ డొక్కటి సేయఁగా అట్టె వొకటిసేయ-
కీతరిఁ జేకొనరాదా యెలయించనేఁటికి | పల్లవి ||

ముప్పిరి నీరమణుఁడు మోహములు చల్లఁగాను
రెప్పలెత్తి చూడరాదా రేసులేఁటికి
తెప్పలుగా నవ్వఁగాను తేనె మోవి ఇచ్చి నీవు
దప్పి దేరుచుఁగరాదా తప్పలెంచనేఁటికి ఆతఁ

చెలఁగి నీమేనబావ చెనకి పిలువఁగాను
పలుకరాదా వట్టిపంతాలేఁటికి
చెలిమి సేయఁగాను చేరి విడెమిచ్చి నీవు
అలపారుచఁగరాదా అడ్డమాడనేఁటికి ఆతఁ

శ్రీవేంకటేశుఁడు నిన్నుఁ జేకొని కలయఁగాను
సేవలు సేయఁగరాదా సిగ్గు లేఁటికి
యీవల నిన్నురమున యిడుకొని వుండఁగాను
-గావించి మెచ్చఁగరాదా పరవశమేఁటికి ఆతఁ 599

శ్రీః శ్రీః శ్రీః శ్రీః శ్రీః

1వ అనుబంధము
అకారాదిగ రాగ సంకీర్తన సంఖ్యాసూచి

రాగములు	—	సంకీర్తన సంఖ్యలు
ఆహిరి	..	17, 38, 64, 93, 103, 123, 139, 170, 199, 215, 251, 297, 336, 354, 364, 398, 399, 416, 423, 441, 467, 479, 524, 534, 553, 573, 582, 590
ఆహిరినాట	..	20, 29, 44, 95, 98, 143, 235, 272, 322. 330, 370, 451, 460, 499, 501, 520,
కన్నడగౌళ	..	82, 422, 580
కాంబోది	..	2, 14, 45, 67, 94, 126, 192, 249, 267, 289, 292, 300, 313, 316, 329, 376, 446, 458, 461, 483, 526, 555, 561, 569, 585,
కురంజి	..	237, 250,
కేదారగౌళ	..	68, 469, 565, 592
గుండక్రియ	..	178
గుజ్జరి	..	160, 198, 356
గౌళ	..	157, 212, 241, 260, 285, 324, 350, 362, 407, 516, 593


* * *

2వ అనుబంధము

అకారాదిగ సంకీర్తన రాగ సంఖ్యాసూచి

సంకీర్తనమొదలు	రాగము	సంకీర్తనసంఖ్య
అంగడిఁబడె	పాడి	177
అంగడిఁబెట్టు	వరాళి	15
అంటినా	ఆహిరి	139
అంతటి	సామంతం	274
అంతదొడ్డ	దేసాక్షి	75
అంతమమ్ముఁజెన	ముఖారి	135
అందరము	పాడి	509
అంధరి	దేవగాంధారి	443
అందరు	శుద్ధవసంతం	19
అందితిఁబొంది	సాళంగం	24
అందుకేతల్లడ	కాంబోది	446
అందుకేతా	పళవంజరం	145
అందుకేపో	ఆహిరి	103
అందువల్లఁగా	గౌళ	212
అట్టెకాస్	దేసాళం	334
అడుగరే	కాంబోది	313
అడుగరే	కాంబోది	376
అడుగరే	పాడి	78
అడుగరే	కాంబోది	585
అతివ	ముఖారి	70
అదరిపాటు	బౌళి	279
అదిలెస్స	గౌళ	260

* * *


A C No. 95976
హైదరాబాద్-5

T.T.D. Religious Series No -558 Price Rs. 32-00



Printed & Published by Shri M.K.R. Vinayak, I.A.S., Executive Officer. Tirumala Tirupathi Devasthanams and Printed at Triveni Offset Printers, Machilipatnam. Ph: 23888